శ్రీః

శ్రీరామావతారతత్త్వము

ఆఱవప్రకరణము.

ఇయ్యది

కడప మ్యునిసిపల్ హైస్కూలునందు ప్రధానాంధ్రపండితుండగు

కావ్యస్మృతితీర్థ:

జనమంచి శేషాద్రిశర్మ విరచితము.

౧

చెన్నపురి:

'వావిళ్ల' ముద్రాక్షరశాలయందు

ముద్రితము.

1934.

PRINTED BY
V. VENKATESWARA SASTRULU
OF V. RAMASWAMY SASTRULU & SONS
AT THE 'VAVILLA' PRESS,
MADRAS.—1934.

భద్రోదంతము.

సత్యమార్గాన్వేషణతత్పరులారా !

పరమేశ్వరు ననుకంపాతిశయమున శ్రీరామావతారతత్త్వమున నాఱవ ప్రకరణము తమయెదుట నిడి కృతకృత్యుండ నైతినని చెప్పుకొనుభాగ్యము నాకుఁ గల్గినది. మామూలుగ నిదియు నాలస్యముగనే వెలువడినది. ఈప్రకరణమున నారణ్యకాండమునఁగల ముప్పదినాలుగుసర్గముల కథాసంగ్రహముకలదు. ఆశ్రితత్రాణపరాయణత్వము ధర్మరక్షణతత్పరత్వము భగవంతునకుఁ బ్రధానములను విషయము నియ్యది దృఢపఱచుచున్నది. ఇంక ననేకవిషయములు చర్చింపఁబడినవి. ఆయాయితావుల వానిం జూడవచ్చును. అందలి నాభావములు పరిశీలింపఁదగినవియు. సర్వసమ్మతమగుమత మీలోకమున లేదని యందఱెఱుంగుదురు. శ్రీమద్రామాయణము శ్రీవైష్ణవులకొఱకే యేర్పడినదని యొకప్రవాదముగలదు. అయ్యది పొరపాటనియు, భగవంతు నారాధించుట కెల్లర కధికారము కలదనియు, (నీటిమట్టమువలె) భక్తిసమానమైనపుడు తత్కరుణ యెల్లరయందు సమానముగ వ్యాపించుననియు, జాతిమతభేదముల నాపరాత్పరుఁడు పాటింపఁడనియు నాదృఢవిశ్వాసము. దాని నూతఁగాఁగొనియే యాయాయితావులయందు మూలమున కర్థము వ్రాసితిని. అట్టితావులఁ బరిశీలించునపుడు మంచి యేమని కలదేని గ్రహించి నన్ను నోటికసితీఱఁ దిట్టక మన్నింతురని మహాజనులఁ బ్రార్థించువాఁడను. మూఢవాదములఁ ద్రోసిపుచ్చి "విషాదప్యమృతం గ్రాహ్యం బాలాదపి సుభాషితం, అమిత్రాదపి సద్వృత్తం" అన్న మనుస్మృతివాక్యము నాదరించి మంచియుండిన నంగీకరింతురని సుజనుల వేఁడుచున్నాఁడను. ఈమహాకార్యమునకుఁ దోడుపడి నామూలముననే యీగ్రంథభాగములను బూర్తిచేయింపుఁడని మహాజనులను బ్రార్థించుచు, సర్వవిధములఁ దోడుపడుచు నాకేవిధమగు నాధి గలుగనీయక కాపాడుచుండు మ॥రా॥శ్రీ, సంస్కృతాంధ్రగ్రంథోద్ధారకులగు వావిళ్ల వేంకటేశ్వరశాస్త్రులుగారిని స్మరించుచు నింతకంటెఁ దెలుపఁదగినవిశేషములు లేవని పాఠకమహాశయులకుఁ దెలుపుచు విరమించుచున్నాఁడను. ప్రమాదములు క్షంతవ్యములపండితాఖండలుల నర్థింపనేల ?

ఇట్లు సాధువిధేయుఁడు,

జనమంచి శేషాద్రిశర్మ.

ఉద్ధారకులు

దివాన్‌బహాదర్: బి. మునుస్వామినాయుడుగారు, బి. ఏ., బి. యల్., చిత్తూరు.
మ-రా-శ్రీ, మడిపల్లి సూర్యనారాయణమూర్తిగారు, ఆరవిల్లి, ప॥ గోదావరి.
,, అయ్యగారి బుస్సెట్టిగారు, కణేకల్లు, బళ్లారి.

పోషకులు

మ-రా-శ్రీ, అక్కెనప్రెగడ లక్ష్మీనారాయణరావుగారు,
బి. ఏ. బి. ఇ. ఇంజనీయర్‌గారు. బళ్లారి.
,, దేచిరాజు రామరావుగారు, గుంటూరు.
,, ఏ. టి. వి. ఆర్. నరసింహస్వామిగారు, ఉపాధ్యాయులు,
వాడపల్లి, ప॥ గోదావరి.
,, కలగ నరసింహముగారు, ఉపాధ్యాయులు, దొమ్మేరు.
,, నరసింహదేవర వేంకటశాస్త్రులుగారు, ,,
,, పైడా రామకృష్ణయ్యగారు, జమీందారులు, కాకినాడ.
,, బొమ్మిసెట్టి లక్ష్మీనరసింహస్వామిగారు, నెల్లూరు.
,, వెలంపల్లి రామకృష్ణమ్మశ్రేష్ఠిగారు, ,,
,, వవ్వేటి విశ్వనాథరావుగారు, బి. ఏ., బి. యల్., ,,
,, పత్తి గురుమూర్తిశ్రేష్ఠిగారు, కుల్లూరు.
,, దరిమడుగుల చలమయ్యగారు, ,,
,, కోట వేంకటరామయ్యగారు, ,,
,, బచ్చు చంద్రమౌళిగారు, ముసునూరువారిపాలెము.
,, అల్లాడి జగన్నాథశాస్త్రులుగారు, బి. ఏ., ఎల్. టి., హెడ్మాస్టర్,
వి. ఆర్. హైస్కూల్, వేంకటగిరి టౌన్.
,, జంగా లక్ష్మీనరసింహశాస్త్రులుగారు, ఉపాధ్యాయులు, [illegible]
,, పత్తి రాఘవులుశ్రేష్ఠిగారు, ,,

మ-రా-శ్రీ, గార్లదిన్నె రామేశ్వరరావుగారు, బి. ఏ., బి. యల్., అడ్వకేటు, కడప.

,, బత్తులపల్లె శేషగిరిరావుగారు, రామరాజుపల్లె, కడప.

,, కాట్రపాటి చలపతిరావుగారు, కడప.

,, సముఖము శ్రీనివాసులునాయుడుగారు, ఇంగ్లీషు హెడ్ అకౌంటెంటు.

,, దేవరకొండ సుబ్రహ్మణ్యముగారు, పాటూరు.

,, పుట్టము రెడ్డి చలమారెడ్డిగారు, పంచాయతిప్రెసిడెంటు, మండపము పల్లె.

,, ఆకేపాటి తిరుమలరెడ్డిగారు, గ్రామమునిసిఫ్.

,, పురిగండ్ల చెంగయ్యగారు, నాజర్, సెందలూరు.

,, యాదాళ్ల బాలసుబ్బయ్యశ్రేష్ఠిగారు, బెడుసుపల్లి.

,, నిట్టూరు లక్ష్మీనారాయణరావుగారు, బి. ఏ., ప్లీడర్, గుత్తి.

,, సిద్ధవరము వేంకటసుబ్బయ్యగారు, బి. ఏ., ప్లీడర్, ,, [గుత్తి

,, వి|| కొప్రేశాచార్యులుగారు, బి. ఏ., బి. ఇ. డి. ఉపాధ్యాయులు.

,, ఆర్కాటు వెంకోబరావుగారు, పెక్షనర్ ,,

,, కాన్గోవి నరసింగరావుగారు, పెక్షనర్ ఉపాధ్యాయులు, గుత్తి.

,, ఉప్పర్లపల్లె రంగాచార్యులుగారు, తెలుగుపండితులు, హైస్కూల్, గుత్తి.

,, వై|| కొండల్రావుగారు, ఉపాధ్యాయులు ,,

,, ఓ. వి. కొరిరెడ్డిగారు, ఎమ్. ఏ., బి. యల్., వకీలు, గుత్తి.

,, కే. వేంకటరావుగారు, అనుంపల్లె.

,, బంబులపాడు పెద్దవెంకటప్పగారు, ధర్మపురి, గుత్తితాలూకా.

,, ములకతాళ్ల చిన్నపుల్లయ్యగారు, గాండ్లపాడు.

,, రాచర్ల తిప్పయ్యగుప్తగారు, పటుగుప్ప.

,, కరణము కృష్ణరావుగారు, బెవిసహళ్లి, అనంతపురంజిల్లా.

,, బి. రంగాచార్యులుగారు, ఠిరిగర ,,

,, కే. లింగప్పగారు, ఠిరిగర ,,

మ-రా-శ్రీ, గాదంసెట్టి సుబ్బయ్యశ్రేష్ఠిగారు, కిరికెర, అనంతపురంజిల్లా.

,, కట్టా ఆత్మారామయ్యశ్రేష్ఠిగారు, హిందూపురము.

,, కట్టా మాధవయ్యగారి నారప్పశ్రేష్ఠిగారు, ,,

,, మాకము సీనయ్యగారి నారాయణయ్యశ్రేష్ఠిగారు ,,

,, కంబము శ్రీనివాసరావుగారు, రిటైర్డు హుజూర్ ట్రెజరర్, బుక్కరాయసముద్రము.

,, యాడాటి తిమ్మయ్యగారు, అనంతపురము.

,, కే. యన్. రాఘవాచార్యులుగారు, బి. ఏ., బి. యల్., వకీలు, అనంతపురము.

,, మానేపల్లి నారాయణరావుగారు, వకీలు, అనంతపురము.

,, శ్రీకంఠము సుబ్బయ్యగారు, ఆంధ్రవిశ్వకళాపరిషత్సభ్యులు, అనంతపురము.

,, అంగడహాళ్లి కృష్ణమూర్తిరావుగారు, వకీలుగుమస్తా, ,,

,, విట్టా శేషప్పశ్రేష్ఠిగారు, బళ్లారి.

,, రావుసాహేబు జే. పాపయ్యశ్రేష్ఠిగారు ,,

,, పిళ్లారిసెట్టి రంగబ్రహ్మనాయుడుగారు, బి. ఏ., తహసీలుదారు, బళ్లారి.

,, చెరుకూరు భీమప్పగారు, బళ్లారి.

,, శ్రీమతి వై. ఛాయాంబగారు, ,,

,, జిడ్డు లింగయ్యగారు, బి. ఏ., బి. యల్., అడిషనల్ మునసిఫ్, గుంటూరు.

,, పర్వతము రాజేశ్వరరావుపంతులుగారు, బెజవాడ.

,, పుల్లెల వేంకటరమణయ్యగారు, ఇచ్ఛాపురము.

,, కట్టా జోగయ్యగారు, మదరాసు.

,, దోగుపర్తి వేంకటసుబ్బారావుగారు, మదరాసు.

విషయసూచిక

శ్రీః.

శ్రీరామావతారతత్త్వము

ఆరణ్యకాండము.

షష్ఠప్రకరణము.



శ్లో. శ్రీరాంభోనిధిమధ్యవర్తిని సితే ద్వీపే సువర్ణాచలే
రత్నోద్యత్సితకల్పభూరుహతలే జాంబూనదే మండపే,
తేజోభ్రాజితవేదికే సువిదితే మాణిక్యసింహాసనే
హేమాంభోరుహకర్ణికోపరిగతే వీరాసనస్థం భజే.

దోర్దండేన చ పుండరీకనయనః కోదండదండాగ్రగ
త్రిర్ఘాత చపేటకోటితుల్యనిశితప్రత్యగ్రనుత్యస్త్రతః,
సుగ్రీవాదిసమస్తవానరవరానాహ్లాదయంతం గిరా
ప్రత్యర్థీన్ తాడయ తాడయేత్యనుదినం శ్రీరామచంద్రం భజే.

భూకంపం జనయన్ నభో విదళయన్ స్వమ్భోనిధిం శోషయన్
దైతేయాంశ్చ విమర్దయన్ గిరివరాన్ ఛిందన్ దిశః పూరయన్,
వైదేహీమభిమోదయన్ సకలగీర్వాణాన్ భృశం రంజయన్
కల్యాణో రఘురామబాణవిలసత్కోదండచండధ్వనిః.

విమలకమలనేత్రం విస్ఫురన్నీలగాత్రం
తపనకులపవిత్రం దానవధ్వాంతమిత్రం,
భువనశుభచరిత్రం భూమిపుత్రీకళత్రం
దశరథవరపుత్రం నౌమి రామాఖ్యమిత్రం.

జననీ జానకీ సాక్షాజ్జనకో రఘునందనః,
లక్ష్మణో మిత్రమస్మాకం కో విచారః? కుతో భయం?
(శ్రీరామకర్ణామృతము.

విజ్ఞానధనులారా! ఉదారాశయులారా!

శ్రీరామావతారతత్త్వము నైదవ ప్రకరణమును గాని కగాఁ దమసన్నిధి నర్పించుకొనఁజాలినంతటి మహాభాగ్యము పరమేశ్వరానుగ్రహాము నాకుఁ గలిగినది. ఆ ప్రకరణమునందు శ్రీరామచంద్రుఁడు సీతాసౌమిత్రులంగూడి గంగాతరంగిణీ ప్రాంతమునఁ బర్ణశయ్యాలం బన్వాళించుట మొదలు దండకారణ్యమునకుఁ బయనము సాగించునంతదనుకఁ గలకథా విశేషములు చూపట్టు. వానినెల్ల సావధానముగాఁ బఠించితిరి. అందుఁ గలవిశేషాంశముల నెఱింగితిరి. మహాత్ముఁడగు శ్రీరామచంద్రునియాశయ మెట్టిదని మీ రెఱింగియే యుందురు. భరతశత్రుఘ్నులవిషయమున శ్రీరాముఁ డెట్లు ప్రవర్తించెనో భరతుఁడు శ్రీరామునివిషయమున నెట్లు ప్రవర్తించెనో యాభాగమునుండి స్పష్టమయ్యెఁగదా. లోకోపకారతత్పరత్వమున భగవంతుఁ డెట్లు ప్రవర్తించె ననువిషయమునే మన మెఱుంగవలయును. మానవులట్లే పరోపకారతత్పరులు గావలయుననియే భగవత్ప్రవర్తనము తెలుపుచుండును. స్వార్థపరత్వ మేమాత్రము పనికిరాదనియుఁ బరోపకార మొనర్పఁ బ్రయత్నించుటయే మానవజాతిధర్మమనియు మన మెఱుంగవలయును. ఎల్లరకు నీభావము ననుసరించి ప్రవర్తింప సాధ్యమా యని ప్రశ్నింపరాదు.

"ప్రయత్నాద్యతమానస్తు యోగీ సంశుద్ధకిల్బిషః,
అనేకజన్మసంసిద్ధస్తతో యాతి పరాం గతిమ్." ౪౫ గీ. ౬ అ.

అను భగవద్వాక్యము కలదు కదా. ప్రయత్నించుచుండిన నెప్పటికేని గమ్యస్థానమును మానవుఁడు చేరఁగలుగుననుట సిద్ధాంతము. అది యసాధ్యమని యూరకుండుట మానవ ధర్మము కాదు. శక్త్యనురూపముగ భగవత్సేవయుఁ బర హితకరణమును జేయుచుండవలయును. అది యేజన్మము నందైన ఫలింపక పోదు.

శ్రీరాముఁడు భరతుఁడు మెలంగినవిధము పరికింపఁగా, సోదర ప్రవృత్తి యట్టులుండవలయునని తేలుచున్నది. అట్లు మెలంగుటకే మానవులు ప్రయత్నింపవలయును. ఈకాల మున సోదరప్రీతి "జ్ఞాతిశ్ఛేదనలేన కిమ్" అనున్యాయము ననుసరించి తఱచుగ నుండుటంజేసి గగనకుసుమాయమాన మయ్యెఁగదా. స్వార్థపరత్వమే కదా యిన్నియిడుములకు మూలకందము. దానిని బరిత్యజింపవలయును. అది సాధ్యమా యని ప్రశ్నింపరాదు. ఓపినకాలందిని దానికిఁ బ్రయత్నించిన నేనాఁటికైన నది కలుగక పోదు. భగవద్గీతావాక్యము పైన నుదాహరింపఁబడియెఁ గదా. ఈరీతిగా సోదరప్రీతి యడుగంటగా నిఁక బంధుప్రీతి యెట్లుండును? పిదప నితరులపైఁ బ్రీతి యెట్లు కుదిరినదని ప్రశ్నింపనవకాశ మెక్కడిది? ప్రాయిక ముగాఁ బరస్పరముగ నుండఁదగిన మైత్రి మతములమూల మునఁ జెడుచున్నదనుట సిద్ధాంతము. మతము లట్టివా యని యడుగువా రుండకపోరు. సత్యముగ నాలోచించిన మతము లట్టివి కానే కావు. అన్యోన్యప్రీతిఁ గూర్చి తరింపఁ జేయుటకే యవి యేర్పడినవి కాని యిప్పుడవి మానవులమూలమున స్వాశయములఁ గోలుపోయినవి. పరస్పరద్వేషమును వృద్ధి

చేయుటకే యవి పాటుపడుచున్నవి. ఇంతకన్న దుష్కార్యము మేది యుండునని విచారపడవలసి యున్నది.

పరమశివశబ్దమునకుఁ గొందఱు పెద్దనక్క యని యర్థము చెప్పిరి.

"స్త్రియాం శివా భూరిమాయు గోమాయుమృగధూర్తకాః,
శివా గౌరీ ఫేరవయోః." అనియు నమరకోశమునం దెలుపు.

"క్లీబే శివం భద్రసుఖోదకేషు ద్రవ్యే త్రిషు స్యాద్గిరిశే పుమాన్,
శివా భవేదామలకీ భవానీ హరీతకీ సక్తుఫలాస్వృగాలః."
నానార్థరత్నమాల.

"శివో మోక్షే మహాదేవే కీలకగ్రహయోగయోః. [illegible]
వాలుకే గుగ్గులౌ వేదే పుండరీకద్రుమే పుమాన్,
సుఖక్షేమజలే క్లీబం శివాద్ధాటామలౌషధౌ. [illegible]
అభయామలకీ గౌరీ ఫేరుసక్తుఫలాస్వపి." [illegible]కోశము.

ఇట్లు కోశములయందు విశేషార్థములు కనుపట్టుచున్నవి. ఇటి ప్పుడు శివశబ్దమునకు జంబుకార్థము కలదని యొప్పుకొందము. అంతమాత్రము శివశబ్దము జంబుకార్థమునందు రూఢమగున వచ్చునా ? అదేటి పాండిత్యము ?

"యమానిలేంద్రచంద్రార్కవిష్ణుసింహాంశువాజిషు,
శుకాహికపిభేకేషు హరిర్నా కపిలే త్రిషు.
హర్యక్షః కేసరీ హరిః." అమరము.

"హరిశ్చంద్రార్కవాతాశ్వశుకభేకయమాదిషు. [illegible]
కపౌ సింహే హరేఽజేఽశౌ శక్రే లోకాంతరే పుమాన్."
మేదినీకోశము.

"హరిర్యమార్కాశ్వాగ్నీందువిష్ణ్వింద్రాంశుశుకేషు నా,
వాయుభేకాహిసింహేషు కపౌ చ కపిలే త్రిషు." నానార్థరత్నమాల.

ఇట్లు హరిశబ్దమున కర్థములు గలవు. హరిశబ్దము చిలుకయందో కప్పయందో అశ్వమునందో రూఢమని యేల వచింపరాదో. వా రిపుడేమందురు? ఇట్లు దుర్మతాభిమానమూని పండితులు కొందఱు పాషండు లగుచున్నవారనవలయు.

"సర్వశ్శర్వశ్శివస్థాణురీశ్వరో విక్రమీ ధన్వీ, రుద్రో బహుశిరాబభ్రు
ర్హిరణ్యనాభస్సుతపాః."

అనువిష్ణుసహస్రనామములయందుఁ గలశివశబ్దము నక్కయందే రూఢమా? శివసహస్రనామములయందుఁ గలహరిశబ్దము కప్పయనునర్థమందు రూఢమా? అక్కటా! ఇట్టికుపండితుల దుర్దశ యేమనవచ్చును?

"హరాయ హరిరూపాయ నమస్తే తిగ్మతేజసే.

... ...

ఏ ను వాక్యైస్త్వాం విభూహా తేజోను స్తోతుం ప్రశస్యయాత్,
కస్య వా స్ఫురతే జిహ్వా స్తోతుం స్తుతిమతాం వర.
క్షమస్వ భగవన్ దేవ భక్తోఽహం త్రాహి మాం హర,
సర్వాత్మన్ సర్వభూతేశ త్రాహి మాం సతతం హర.
రక్ష దేవ జగన్నాథ లోకాన్ సర్వాత్మనా హర,
త్రాహి భక్తాన్ సదా దేవ భక్తప్రియ సదా హర." ౩౮

హరివంశము. భవిష్యపర్వము ౮౭ అ.

అని శ్రీకృష్ణుఁడు శంకరు వినుతించెను. శంకరుఁడు హరికి వరమిచ్చెను. ఇందు హరి శివుని వినుతించెనుగదా. నక్కను గుఱించియా విష్ణువు తపస్సుచేసినది? ఏటి కీతుచ్ఛవాక్కు

లుపయోగించి పాపము కట్టుకొందురో తెలియఁజాలకున్న వాఁడను.

"అవిద్యామోహితాత్మానః పురుషా భిన్నదర్శినః,
వదంతి భేదం పశ్యంతి చావయోరంతరం హర." ౪౮

విష్ణుపురాణము. ౫ అంశము ౩౩ అ.

అజ్ఞానులే శివవిష్ణువులకు భేదముఁ గాంతురని శ్రీకృష్ణుఁడు పలికెను.

"త్వమేకస్సర్వజగతామీశ్వరో బంధమోక్షయోః,
తం త్వామర్చంతి కుశలాః ప్రపన్నార్తిహరం గురుం. ౨౨
గుణమయ్యాం స్వశక్త్యాస్య సర్గస్థిత్యప్యయాన్ విభో,
ధత్సే యయా సదృగ్భూమన్ బ్రహ్మవిష్ణుశివాభిధాం. ౨౩
త్వం బ్రహ్మ పరమం గుహ్యం సదసద్భావభావనం,
నానాశక్తిభిరాభాతస్త్వమాత్మా జగదీశ్వరః." ౨౪

శ్రీభాగవతము. ౮ స్కం. ౭ అధ్యా.

ఈభాగవతప్రమాణవాక్యములం బరిశీలించితిమేని శివకేశవులు మఱియు బ్రహ్మయు నొక్కతత్త్వమునుండియే పుట్టినవారనియు, నాతత్త్వమునకు శివకేశవాదినామములెల్లఁ జెల్లుననియుఁ దేలెడిని. ఇట్టు లుండఁగా శివకేశవులలో నొకఁడు భగవంతుఁడనియు నొకఁడు కాఁడనియు వాదించుట కేవల దౌష్ట్యమునఁ గాక మఱేమగును? అట్టివారి పొల్లుమాటలకు మోసపోయి వారియనుచరులు కొందఱు పరస్పరము దూషించుకొనుచుఁ గాలము పుచ్చుచుందురు. ఇది దుర్మతాభిమానఫలముగాక మఱేదగును? అట్టిదుర్మతాభిమానమును వదలి సర్వశబ్దవాచ్యునిగా సర్వమతశరణ్యునిగా సర్వధర్మరక్ష

కునిగా సర్వభక్తార్తిభంజనునిగా దేవాదిదేవు నారాధించి తదనుగ్రహమునకుం బాత్రుల మగుటయే మానవులకు విధి. అదియే భవజలధితరణోపాయ మనవలయును.

కొందఱు మధ్వవైష్ణవులు కపటనాటకసూత్రధారులై "శ్రీరామరామరామేతి" యనుశ్లోకమును బార్వతికి శంకరుం డుపదేశించెననియు, శ్రీమహావిష్ణువే రామనామమున నవతరించెనుగాన శ్రీరాముండే భగవంతుం డనియు, శంకరుండు రామభక్తుండనియు శిష్యుల కుపదేశింతురు. వారు పామరులగుట శిరఃకంపమొనరించి యదియే తత్త్వమనుకొని వారే తరింపం జేయువారని నమ్మి ధనమిచ్చి సత్కరింతురు. ఆగురువులు సంతృప్తులగుదురు. శంకరుండు పార్వతికి శ్రీరామప్రభావమును దెలిపెననుట నిర్వివాదాంశము. అట్లే శ్రీకృష్ణమూర్తి

"న గతిః కర్మణాం శక్యా వేత్తుమీశస్య తత్త్వతః,
హిరణ్యగర్భప్రముఖా దేవాస్సేంద్రా మహర్షయః. ౨౨
న విదుర్యస్య భవనమాదిత్యాస్సూక్ష్మదర్శినః,
స కథం నరమాత్రేణ శక్యో జ్ఞాతుం సతాం గతిః. ౨౩
తస్యాహమసురఘ్నస్య కాంశ్చిద్భగవతో గుణాన్,
భవతాం కీర్తయిష్యామి వ్రతేశాయ యథా తథమ్." ౨౪

శ్రీమహాభారతము. అనుశాసనికపర్వము ౧౪ అధ్యా.

ధర్మరాజునకు శివప్రభావమును దెలిపెను. ఆకారణమున విష్ణువు శివభక్తుండనియే తేలెడినిగదా. శివుండు రామభక్తుండని పలికిననోట రాముండు శివభక్తుండని పలుకవలసియున్నది. అట్లేల చేయరో తెలియదు. అట్టివారినువాదము లంగీకారము లెట్లగును ? వారు భక్తు లెట్లగుదురు ? వేషధారులే యగుదు రనుట కేశంకలుండవుకదా ? శంకరాచార్యస్వాములు విష్ణు

భక్తులనియుఁ, గావున విశిష్టాద్వైతమతమే వారికి సమ్మత మనియు, నద్వైతమనునది పైకిఁ గనఁబఱచినదనియు దేవానాంప్రియులు కొందఱు పలుకుదురు. ఏమి వారిదుష్కల్పనము! శంకరభగవత్పాదులు కేశవాదిదివ్యనామములెల్ల నొక్కభగవంతునకే చెల్లుననియు, బాహ్యచిహ్నములు నిష్ఫలము లనియు, వాని వదలి సర్వవ్యాపకునిగా భగవంతు నారాధింపుఁడనియు బోధించిరి.

"అలింగకమచక్రాంగమజటాస్థ్యసురామిషం,
అరక్తకమనొచ్ఛిష్టం షడస్మాభిరనుష్ఠితమ్."

అని షణ్మతసిద్ధాంతములం దెప్పిరి. సర్వమతములు లోకోపకారములే యనియుఁ, గొన్ని దురాచారము లవ్వానియందుఁ గల్పింపఁ బడినవనియు, వానిని వదలిన నన్నియు భగవంతునే ప్రతి పాదించుననియు వారు వెల్లడించిరి. వారు విశిష్టాద్వైతులో యనువారిపుడేమనఁగలరు? విష్ణుశబ్దము భగవంతునకు లేదనువారుండరు. ఈయుపన్యాసకు లనుకొను [illegible] త్రిమాతండు కాఁడు సర్వవ్యాపకుఁడు. సర్వాంతర్యామి. అతఁ డెవ్వఁడు? పరమాత్మయే. కార్యార్థము నానారూపములం దాల్చును. అట్లే శ్రీరామరూపమున నవతరించును. ఇది సర్వ సమ్మతసిద్ధాంతము. సకలశ్రుతిస్మృతిపురాణేతిహాససారము.

బాహ్యచిహ్నములగు నూర్ధ్వపుండ్రాదులు మానవుల కొకవిధమగు నమ్మకమును గల్పింపఁజాలునేమో యని యేర్ప ఱుపఁబడినవే కాని వేఱొక ప్రయోజనము వానినుండి కలుగదు. అవియే ప్రధానములని యవి లేనంతమాత్రమున నరకముల పాలగుదురనుట కంటె హాస్యాస్పదము వేఱొకటి గానరాదు.

"మయ్యావేశ్య మనో యే మాం నిత్యయుక్తా ఉపాసతే,
శ్రద్ధయా పరయోపేతాస్తే మే యుక్తతమా మతాః. ౨
యే త్వక్షరమనిర్దేశ్యమవ్యక్తం పర్యుపాసతే,
సర్వత్రగమచింత్యం చ కూటస్థమచలం ధ్రువమ్. ౩
సన్నియమ్యేంద్రియగ్రామం సర్వత్ర సమబుద్ధయః,
తే ప్రాప్నువంతి మామేవ సర్వభూతహితే రతాః. ౪
యే తు సర్వాణి కర్మాణి మయి సన్న్యస్య మత్పరాః,
అనన్యేనైవ యోగేన మాం ధ్యాయంత ఉపాసతే. ౬
తేషామహం సముద్ధర్తా మృత్యుసంసారసాగరాత్,
భవామి న చిరాత్పార్థ మయ్యావేశితచేతసామ్. ౭
మయ్యేవ మన ఆధత్స్వ మయి బుద్ధిం నివేశయ,
నివసిష్యసి మయ్యేవ అత ఊర్ధ్వం న సంశయః." ౮ గీత. ౧౨ అ.

అను నీ శ్రీకృష్ణవాక్యములు ఈ విషయమునే తెలుపుచున్నవి. ఇంద్రియనిగ్రహము, శ్రద్ధ మొదలగునవి ప్రధానములనియు, నవి గలవారే నాభక్తులనియు భగవంతుఁడు తెలిపెఁగాని, యూర్ధ్వపుండ్రాదులు ప్రధానములని కాని తుదకవి యుండిన నించుకంతయైన మేలు గలదనిగాని పలుకలేదు. మనస్సే ప్రధానమని సారము. ఈచిహ్నములు తొలుదొలుత నించుక యుపయోగకరములుగాఁ దోఁచును. ఆవల నిరర్థకములే యని తోఁచును. అవి లేకున్న భగవంతునియనుగ్రహము కలుగనే కలుగదనువాదము దుర్వాదమనుట నిస్సందేహము. సమాధినిష్ఠగలవారెంతకాలమో యట్లే యుందురు. వారు స్నానాదికృత్యముల నాచరింతురా? భగవద్భావములయందుఁ జిత్తముంజేర్చి యట్లే ధ్యానించుచుందురు. వారు భక్తులు కారా? నామతీర్థము పుచ్చుకొన

కున్న ముక్తి లేదనుట వారియం దెట్లు సమన్వయము చేయఁ దగును? అనఁగా నట్టియోగుల కెట్టికర్మములు లేవనియు సర్వకర్మఫలమే యాయోగాభ్యాసమనియు మన మెఱుంగ వలయును. అప్పుడీబాహ్యచిహ్నము లప్రధానములని తోఁచును.

భగవంతు నారాధించుమార్గము లనేకములు గలవు. అందు ముఖ్యతమము ధ్యానము దానింబోలు నారాధన విశేషము వేఱొండు కానరాదు. దానికి నిర్మలచిత్తమే కావలయుఁగాని వేఱు పరికరము లక్కఱలేదు. సకలసత్కర్మ ఫలమే కదా నిర్మలమనస్సు నెలకొనుట. అనఁగా నన్నియు జన్మములయందు ఫలములను గోరనిసత్కర్మముల నాచరింపఁగా వానికి ఫలముగ భగవంతుననుగ్రహమున నిర్మలమగు మనస్సు గలుగునని సారము అట్టిమనస్సు కుదురఁగా భగవంతు నారాధించుమార్గమేది? కేవల ధ్యానముననే. వేఱొక్కమార్గము లేదు. ధ్యానమహిమము నాలకింపుఁడు.

"హృత్పుండరీకమంతస్థమూర్ధ్వనాళమధోముఖం,
ధ్యాత్వోర్ధ్వముఖమున్నిద్రమష్టపత్రం సకర్ణికం,
కర్ణికాయాం న్యసేత్సూర్యసోమాగ్నీనుత్తరోత్తరం. ౩౬.
వహ్నిమధ్యే స్మరేద్రూపం మమైతద్ధ్యానమంగళం,
సమం ప్రశాంతం సుముఖం దీర్ఘచారుచతుర్భుజం. ౩౭.
... ...
ధ్యానేనేత్థం సుతీవ్రేణ యుంజతో యోగినో మనః,
సంయాస్యత్యాశు నిర్వాణం ద్రవ్యజ్ఞానక్రియాభ్రమః." ౪౬.

శ్రీభాగవతము ౧౧ స్కం. ౧౪ అధ్యా.

అని యుద్ధవునకు శ్రీకృష్ణమూర్తి యుపదేశించెను. ఈసారము నే

"తపస్విభ్యోఽధికో యోగీ జ్ఞానిభ్యోఽపి మతోఽధికః,
కర్మిభ్యశ్చాధికో యోగీ తస్మాద్యోగీ భవార్జున." ౪౬

అని గీతాశాస్త్రమునందు నర్జునున కుపదేశించెను. యోగాభ్యాసము లేక చచ్చువేదాంతవాక్యములఁ బల్కువారు భగవత్కరుణకుఁ బాత్రులు కాఁజాలరనియే దీనిసారము. ఇది భగవంతుఁడు తెలిపినమాటలే కాని వేఱుగాఁ గాదని నమ్మవలయును. ఇట్లు యోగము నభ్యసించి ధ్యానమున భగవంతు నారాధించి భగవంతునను గ్రహమునకుఁ బాత్రులము కావలయునని మనము సర్వథా సర్వదా ప్రయత్నింపవలయును. అంతటిశక్తి మనకుఁ గలుగునా యని సందియపడఁదగరాదు.

"శనైశ్శనైరుపరమేద్బుద్ధ్యా ధృతిగృహీతయా,
ఆత్మసంస్థం మనః కృత్వా న కించిదపి చింతయేత్. ౨౫
యతో యతో నిశ్చరతి మనశ్చంచలమస్థిరం,
తతస్తతో నియమ్యైతదాత్మన్యేవ వశం నయేత్. ౨౬ అధ్యా. ౬
అభ్యాసయోగయుక్తేన చేతసా నాన్యగామినా,
పరమం పురుషం దివ్యం యాతి పార్థానుచింతయన్." ౮
గీ. ౮ అధ్యా.

అని భగవంతుఁడు సులభోపాయమును బోధించెను. ఇట్లేగాఁ బ్రయత్నించిన నది సాధ్యము కాకపోదు. సర్వకాలము ఉత్త మాటలు చెప్పుచుండిన నేలాభము లేదా [illegible]ములు మునఁ గాలము పుచ్చుచుండక మానవుఁడు భగవంతుని సుస్థిర

మార్గమున నారాధించి తత్కృపకుఁ బాత్రుఁడై తరింప వలయును. అంతియ కాని వేఱొండు త్రోవ కానరాదు. ధనార్జనముకొఱకుఁ దిరుగుచుఁ గపటవేషధారులయి భక్తుల వలె నుండు వంచకులమాటలకు మోసపోరాదు.

ఇట్లు భగవంతు నారాధించుమార్గము నెఱింగి దాని మూలమున నరిషడ్వర్గములకు లోఁబడక ధనమే ముక్తిసాధన మను మూఢవిశ్వాసమును మది నునుపక శివుఁ డెక్కువ విష్ణువు తక్కువ యనిగాని విష్ణు వెక్కువ శివుఁడు తక్కువ యనిగాని తలంపక శివవిష్ణ్వాదు లెందఱో పరమేశ్వరునంశములని నమ్మి యట్టిపరమాత్మను జక్కఁగా సేవింపవలయును. ప్రకృతకథామూలభూతుఁడగు శ్రీరాముని యందే భక్తి నెలకొలుపుదము. కార్యార్థమాపరమేశ్వరుఁడు భూలోకమున శ్రీరామనామమును ధరించి యవతరించెననియుఁ, బ్రకృతి సీతారూపమున నవతరించెననియు, వారిచర్యలఁ బఠించుటయే మనకుఁ దరణోపాయమనియు నమ్మవలయును. వాను రులంబోలి వారు చరించుచు నుత్తమధర్మములను లోకులకుఁ దమప్రవృత్తిమూలమునఁ దెలుపుచుఁ దిరుగుటనే మనము తెలిసికొనవలసినవిషయము. వారిచరితమును మాత్ర మెఱింగినఁ జాలదు. వారిచూపినమార్గము ననుసరించి మనము కూడ శక్తికిం దగినరీతిఁ బ్రవర్తింపవలయును. శ్రీమద్రామాయణమును బఠించిన దానికంటె దానియర్థ మెఱుంగుటయు, నద్దానికంటె నాయర్థము మది నిలుపుకొనుటయు, నంతకంటె నద్దాని ననుసరించి ప్రవర్తించుటయు ముఖ్యములులై యుండు. ఎన్నిసారులు రామాయణమును బఠించినను దద్రీతిఁ బ్రవర్తింపమేని తత్ఫలము చక్కఁగాఁ గలుగదు.

కావున శ్రీరాముని ప్రవర్తనమును బరికించి [illegible]
మైనను మన ప్రవర్తనమునఁ గలుగఁజేసి [illegible]
శ్రీ రాముని యరణ్యగమనమునందు మహర్షి [illegible]
మేశ్వరుఁడు చేసిన మహాకార్యములను [illegible]

శ్రీ రామాదులు దండకారణ్యముఁ బ్రవేశించుట.

* మహాధీరుఁడగు శ్రీ రాముఁడు [illegible]
దండకారణ్యమును బ్రవేశించి యందలి [illegible]
ములం జూచెను. వానియందంతటను [illegible]
బడుచుండెను. మహాత్ముల యపార తేజో విశేషము [illegible]
జేసి యవి సూర్యమండలమువలె [illegible]
నుండెను. వానియందు [illegible]
కోటులను వాసస్థానములుగ [illegible]
గలవారలుగ నుండిరి. [illegible]
ననేకమృగము లందుఁ గనంబడుచుండెను. [illegible]
విశేషించి యుండెను [illegible]
సచ్ఛరమిన్న లగుచెంచి [illegible]
వృక్షము లందుఁ గనఁబట్టుచుండెను. [illegible]
వైశ్వదేవాదులచేఁ [illegible]
దేవతారాధనార్థ పుష్పవిశేషములు [illegible]
వెలయ నాభూభాగమునందు [illegible]
నుండెను.

అందు వనస్థలములలో [illegible]
గలిగి వల్కలాజినములఁ దాల్చి సూర్యాగ్ని [illegible]

---

* ఇది యారణ్యకాండమునఁ బ్రథమసర్గము.

వృద్ధమహామునులు కాఁపురముండిరి. నియతాహారులగుమహర్షులు నందు వెలయుచుండిరి. బ్రహ్మలోకముం బోలుచు నాయాయికర్మకాలములయందు వేదమంత్రధ్వనులు చెలరేఁగుచుండ బ్రహ్మజ్ఞానసంపన్నులగు బ్రాహ్మణు లుండుటం బవిత్రమై యున్న యాయాశ్రమసమూహమును గాంచి మహాతేజుఁడా రాముఁ డెక్కుపెట్టిన కోదండమును డించి యామున్యాశ్రమములకు నెదురు పోయెను. దివ్యజ్ఞానసంపన్నులగు నామునివరులు విశేషప్రీతిగలవారలై శ్రీరామచంద్రుని యశస్వినియగు వైదేహిని దర్శించి యెదురుగఁ బోయిరి. ధర్మమునే ప్రవర్తించువారును నియతవ్రతులు నగు మునిశ్రేష్ఠులు ఉదయించుచంద్రునిం బోలియున్న శ్రీరాముని లక్ష్మణుని యశస్వినియగు వైదేహిని దర్శించి మంగళాశిషముల నొసంగుచుఁ బిలుచుకొనిపోయిరి. వనవాసులగునామునులందఱు రూపసంహననమును శృంగారసంపదను సౌకుమార్యమును సువేషతను జక్కఁగాఁ గాంచి యచ్చెరువందిరి. మఱియును సీతారాములను లక్ష్మణుని గన్నులారఁ గాంచి యత్యాశ్చర్యంబగు తద్దర్శనమున కద్భుతంపడుచు నిలింపులవలె నుండిరి. సకలభూతహితైకపరాయణుఁడగు శ్రీరాముఁ డతిథిగ రాఁగా వారెల్లరు నతని సాధ్వీసోదరులతోఁ దమయాశ్రమములకుఁ బిలుచుకొనిపోయి యిందు నిలువఁదగునని ప్రార్థించిరి. అగ్నింబోలి ప్రకాశించునామునులు ధర్మయుక్తముగా వారిని గుశలంబడిగి యాతిథేయసత్కారముల నాచరింపఁ గోరి జలమును దెచ్చిరి. వన్యములగుపుష్పఫలములను మూలములను దమపర్ణశాలలను జూపి మహాత్ములారా! యివన్నియు మీవియే కనుక యథేచ్ఛముగా నుపయోగించుకొనుఁ డని

నివేదించి యంజలిబంధమ్ము లొప్ప రామచంద్రు నిట్లు ప్రార్థించిరి. మహాయశా! వర్ణాశ్రమధర్మపాలకుఁడవు కదా నీవు. మునిజనశరణ్యుఁడవు. దేవతవలె నారాధింపఁదగుదువు. మహారాజుగా భావించియు సన్మానింప నర్హుఁడవు మహాత్మా! రాజు దుష్టుల నిగ్రహించువాఁడు. గురువు. రాజనఁగా భూలోకమున నింద్రునిచతుర్థాంశమునను దక్కినదిక్పతులయంశమునను బుట్టినవాఁడు ప్రజారక్షకుఁడు. కనుకనే యర్హోత్తమభోగముల ననుభవించును. లోకనమస్కృతుఁడు నగు. శ్రీరాఘవా! ఆర్తులమగు మేమెల్లరము నీదేశమున నుండువారము. కాన మమ్మెల్ల రక్షింపఁదగినవాఁడవు నీవే. పురమున నున్న వనముల నున్నను బ్రభుఁడవగు నీవే మాకు దిక్కు. జితేంద్రియులమగు మేము కోపవిశిష్టులము గారాదు. దానఁ దపోనాశము గల్గును. ఆభయమునఁ గ్రోధమువదలి యున్నవారము. కావునఁ గ్రోధమూనిశపించి దుష్టుల దండించుమార్గమునకు దూరముగా నున్నవారము. తపోనిరతులము. నీబిడ్డలము. మమ్మెపుడును గాపాడఁ దగినవాఁడవు నీవే. అని వచియించి వారెల్ల వన్యఫలాదులచేతను సంకల్పసంభవములగు నితరపదార్థములచేతను శ్రీరామాదుల నర్చించిరి. అందు వేంచేసియుండు నితరమహర్షులు న్యాయమునను సరించి లోకప్రభువగు శ్రీరామచంద్రుని వినుతుల నారాధించిరి.

మహాశయులారా! ఈభాగమున ననేకవిషయములు మనము పరిశీలింపఁదగినవి కలవు. శ్రీరామాగమనమును గోరువారలు మునులే. దుష్టరాక్షసులబాధల ననుభవించువారు మునులే కదా. దివ్యజ్ఞానమున శ్రీరామునియవతారము నెఱుంగుదురు. మఱి యేల యీయుపచారవాక్యములందు

రేమో. ప్రభువునారాధించుపద్ధతులను లోకులకు బోధించు టకే యని మన మెఱుంగవలయును. కనుక నిట్టిసూక్తములను విమర్శించి యందుఁ గల సారమును గ్రహించి దానిఁ దృప్తి నొందక యందుఁ గొంతమాత్రమే నాచరణమునం దునుప వలయును. అదియే ఫలప్రదము. లేకున్న నేకొంచెము ఫలమో కలుగును. ఇఁక నీభాగమును విమర్శింతము.

"మృగైర్బహుభిరాకీర్ణం పక్షిసంఘైస్సమావృతం,
పూజితం చ ప్రనృత్తం చ నిత్యమప్సరసాం గణైః." 3

అని మూలము. మహర్షులయాశ్రమవర్ణనమే యిది. మృగములనఁగా నిందు హారిణములని యర్థము గ్రహించుట యుక్తము. మునులు జింకలఁ బెంచుట ప్రాచీనాచారము.

"తదంకశయ్యాచ్యుతనాభినాళా కచ్చిన్మృగీణామనఘా ప్రసూతిః."

అని కాళిదాసు వచించెను. పక్షులం బెంచుటయును మునుల యలవాటులలో నొక్కటి. ఏల? శ్రావ్యనాదములు సంతృప్తి యానందమును గలిగించుచుండును. మనస్సు నిర్వికారముగా నుండవలయునన్న నానందము నార్జింపవలయు. అది యుండినఁ గాని దుఃఖములు పాఱిపోవు. సాధుమృగస్పర్శము సంతత నానందజనకమే. సర్వసంగపరిత్యాగు లయ్యు మునులు హారిణ ములను బక్షులను బెంచుచుందురు. అదియుఁ గూడ మౌని యొందో గుహాలలోఁ గూరుచుండువారును గలరు. వారలు నిర్వికల్పసమాధినిష్ఠు లనంబడుదురు. యోగులనఁగ వారే. వారికి నిత్యనైమిత్తికకర్మములు లేవని మన మెఱుంగవల యును. అచ్చరమిన్న లేతెంచి మునులయాశ్రమములముంగ దాడుచుంబాడుచుందురని వాల్మీకి యిందు వక్కాణించెను.

మనోవైకల్యహేతుభూతలు కదా యచ్చరలు. వారేల నచ్చుచుందురని ప్రశ్నింపరాదు. వారిరాక మునుల పరీక్షను చేయును. రూపవిలాసముల మయిలుగొలుపు ననసిజనయనలాటలంబాటలఁ గంటిమేయానందమును గల్పించుచుండు నాయానందము మనోవికారజనకమై యుండ నద్దానికి లోఁబడని వైరాగ్యము నభ్యసించుటయు నయ్యది దృఢముగలదా కాదా యని పరీక్షించుకొనుటయు నను నీకార్యములను నచ్చరలే యవకాశమిచ్చువారు. సాన్నిధ్యబల మపారము. దానిని గూడ జయించుటకు మనోదార్ఢ్యము కావలయును. అట్టిది కలదా లేదా యని పరీక్షించుకొనుటయే వారికిం గల కార్యములలోఁ బ్రధానము. అచ్చరలకన్నను మహాత్ముల నాటలంబాటలం జేయించుటయే తరణోపాయము. అంతియ కాని వేఱు మార్గము వారికి లేదని మన మెఱుంగవలయును. మునులు తఱచుగా దేవతోపాసకులు. ఉపాసకులు సంగీతాద్యభ్యాసములకు విముఖులు కారాదని తంత్రములు తెలుపుచున్నవి. ఈశ్వరోపాసనమునందు నృత్యము ప్రధానమని మన మెఱుంగవలయును.

"నృత్తావసానే నటరాజరాజో ననాద ఢక్కాం నవపంచవారం,
ఉద్ధర్తుకామస్సనకాదిసిద్ధానేతద్విమర్శే శివసూత్రజాలమ్."

అని సూక్తి ప్రసిద్ధము కదా. శ్రీకృష్ణభక్తులు శంకరభక్తులు నృత్తగీతముల కభిముఖులు కావలయునని పురాణములు తెలుపుచున్నవి. గాన మద్భుతానందజనకము.

"వీణావాదనతత్త్వజ్ఞః శ్రుతిజాతివిశారదః,
తాలజ్ఞశ్చాప్రయాసేన మోక్షమార్గం..."

అని యాజ్ఞవల్క్యస్మృతి తెలుపుచున్నది. ఏల? గానము భగవత్స్వరూపమని యేకదా దానిభావము. కనుకనే మునుల యాశ్రమములయందు దుఃఖజనకములగు విషయములు లేక యానందజనకములగు విషయములే కలిగియుండుటచేతను నయ్యవి తపోభంగమునకుఁ గారణములు కానవని విశేషించి యానందజనకము లనియు మనము తెలిసికొనవలయును. మనుజులసంగతి మాత్రమే తపోభంగహేతువగుట నిర్వివాదము. నిర్మానుష్యభాగము తపోయోగ్యము. కాని మృగపక్షివిహీనము తపోయోగ్యము కాదు.

"స దృష్ట్వా రాఘవశ్శ్రీమాన్ తాపసాశ్రమమండలమ్ ।
అభ్యగచ్ఛన్మహాతేజా విజ్యం కృత్వా మహద్ధనుః ॥"

అని మూలము. "శ్రీమాన్" అనువిశేషణము మహర్షి [illegible] నుపయోగించెను. సీతాయుతుఁడని కదా యర్థము. ప్రకృతి సర్వకార్యనిర్వహణమునందు దక్షత నొప్పుచుండును. దానితోనుండువాఁడగుభగవంతుఁడు తనసర్వసాక్షిత్వము ప్రకటించుచుండెనని మనము గ్రహింపవలయును. కనుకనే "విజ్యం కృత్వా మహాద్ధనుః" అని కవి ప్రయోగించెను. ఎక్కుపెట్టియున్న ధనుస్సును సడలించెనని యర్థము కదా. మహారణ్యమున మహర్షుల యాశ్రమము లున్నందున నందు ధనుఃకృత్యము లేదని యట్లు చేసెను. ఘోరారణ్యములయందు మునులుండుటేల? అని ప్రశ్నింపరాదు. మనుజులసందడి లేనిచోట్లే తపోయోగ్యములు. అందు దుష్టులబాధ లుండినను సహనశక్తియు గలవార లవ్వానిని లెక్కింపరు. నిరంతరము గ్రామమున మనుజులవలనిబాధలకంటె నెప్పుడో యొకప్పుడు కలుగు దాడుల బాధలే క్షంతవ్యములని యెఱుంగవలయును. సంసారబాధలు

దుష్టమృగరాక్షసబాధలకంటె మిగుల శ్రమదాయకము లనియు
యిందుఁ గలసారము.

"దివ్యజ్ఞానోపపన్నాస్తే రామం దృష్ట్వా మహర్షయః. ౧౦
అభ్యగచ్ఛంస్తథా ప్రీతా వైదేహీం చ యశస్వినీం,
తే తం సోమమివోద్యంతం దృష్ట్వా వై ధర్మచారిణః. ౧౧

లక్ష్మణం చైవ దృష్ట్వా తు వైదేహీం చ యశస్వినీం,
మంగళాని ప్రయుంజానాః ప్రత్యగృహ్ణన్ దృఢవ్రతాః." ౧౨

అని మూలము. శ్రీరామావతారతత్త్వ మెఱింగినమహాత్ములు శ్రీరాముని అట్లే యశస్విని యగు సీతను గాంచి యెదుర్కొనిరి. "యాదృశీ భావనా యత్ర సిద్ధిర్భవతి తాదృశీ" అన్నయట్లు వారు మనస్సరసిజముల నిలిపి ధ్యానించు ప్రకృతి పూరుషులు సాక్షాత్కరింపఁగా మహానందమును బడసిరి. ఏల యనఁగా దివ్యజ్ఞానసంపన్నులు గనుక. ఇందు సీతను "యశస్వినీమ్" అను విశేషణము ప్రయోగింపఁబడినది. యశస్సు కలది. అనఁగా సర్వజగత్సృష్టిపాలనసంహారకారిణి యను ఖ్యాతి గలదని భావము. ఆమునులు ధర్మచారులు నియత వ్రతులు కావుననే శ్రీరాముని సమయమునఁ బ్రసన్నులఁ గాంచిరని సామాన్యార్థము. "సోమమివోద్యంతమ్" అని చూపిన సాదృశ్యమువలన నున్నవానినిగాఁ జూచిరని విశేషార్థము. దుష్టరాక్షసులఁ బోలియుండు నంధతమసముఁ బార దెంచినట్లు వేంచేసిన శ్రీరాముని గాంచిరని సారాంశము. సర్వలోకభయంకరులగు రాక్షసుల నిర్మూలించుట నిశ్చయమని యెఱింగిరని యే భావము. భగవంతుఁడు రామరూపమున నీశ్వరకార్యమును జేయఁ బూనియున్నట్టు లెఱింగిరనియు

యుందలి సారము. ఇందును "యశస్వినీ" అను [illegible] సీతకు నీయఁబడినది. తత్త్వనిష్ఠయగు నా[illegible] సర్వ కార్యముల నొనరించుననియే యుండుఁ [illegible] మెఱుంగవలయును. అట్టివారి నాశీర్వదించుట లోక[illegible] పరిపాలనార్థమే కాని వేఱొండు కాదు. [illegible] కాలములఁ జేయఁదగిన కార్యముల ననుసరించి [illegible] గుణములను బ్రధానముగా ధరియించుననియు [illegible] తీఱినవెంటనే ప్రకృతి తనయందు విలీన[illegible] డుగ నుండుననియుఁ బ్రధానార్థము. [illegible] సునఁ బదులముగా నెఱిఁగించిన దేవతాదు[illegible] కాశమే యుండదు. శివకేశవాదు [illegible] దేయును. అది తెలిసినఁగాని దు[illegible] బుద్ధి యున్నయంతకాలము నిర్మలజ్ఞాన[illegible] వడినఁగాని భగవదుపాసనము [illegible] పరతత్త్వవిషయకవిచారము [illegible].

"ధర్మపాలో జనస్యాస్య శరణ్యస్త్వం [illegible],
పూజనీయశ్చ మాన్యశ్చ రాజా దండధరో గురుః. [illegible]
ఇంద్రస్యేహ చతుర్భాగః ప్రజా రక్షతి [illegible],
రాజా తస్మాద్వరాన్ భోగాన్ భుంక్తే లోకనమస్కృతః. [illegible]
తే వయం భవతా రక్ష్యాః భవద్విషయవాసినః,
నగరస్థో వనస్థో వా త్వం నో రాజా జనేశ్వరః." [illegible]

అని మూలము. ఇందు రాజమాహాత్మ్యము వర్ణింపఁబడినది. ఇంద్రునినాలవభాగముకలవాఁడు రాజని యిందుఁ జెప్పఁ బడినది.

"వస్తుతస్తు ఇంద్రశబ్దోఽయం పరమాత్మపరః. ఇది పరమైశ్వర్యే ఇతి ధాతోః తత్రైవ ముఖ్యత్వాత్. ఇంద్రో మాయాభిః పురురూప ఈయతే ఇతి శ్రుతిప్రయోగాచ్చ. ఇంద్రస్య పరమాత్మనః చతుర్భాగశ్చతుర్థాంశః తేన తదాత్మభూతే వ్యక్తిచతుష్టయే. ఏతద్వ్యక్తిభూతాః నృపాః భోగాన్ భుంక్త ఇత్యర్థః. పూర్వాపరశ్లోకానుగుణ్యాచ్చాయమేవార్థః. న హ్యస్య ఋషయః ప్రాంజలయో భవంతి; న చాత్ర యం నివేదయంతి; కింతు నిగ్రహసమర్థత్వం వదంతి." అని గోవిందరాజవ్యాఖ్య.

ఈయర్థము పూర్వాపరశ్లోకానుగుణ్యమని వారు వ్రాసిరి కదా. దీనితరువాతిశ్లోకమున "భవద్విషయవాసినః" అనుదానికి "భవద్విషయవాసిన ఇతి భవద్దేశవాసిత్వమేవ భవద్రక్ష్యత్వే హేతుః నాన్యః" అని వ్రాసిరి. భగవంతున కొకదేశమని నియమము కలదా? ఒక్కదేశమునకే ప్రభువగునేని భగవంతుఁడే కాఁడు. కావున నీయర్థ మసంగతమనవలసివచ్చునేమో. వైకుంఠలోకాధిపతి విష్ణువనువారు కావునఁ దదనుగుణముగా నెట్లో శ్రమపడి యర్థము చెప్పుదురు. భగవంతుఁడు సర్వబ్రహ్మాండాధిపతి యనువారి కీయర్థ మెట్లు సరిపడును? అది యుండనిండు. రాజపక్షమున నీశ్లోకము స్మృతివిరుద్ధముగాఁ గనంబడుచున్నది.

"ఇంద్రానిలయమార్కాణామగ్నేశ్చ వరుణస్య చ,
చంద్రవిత్తేశయోశ్చైవ మాత్రా నిర్హృత్య శాశ్వతీః. ౪
యస్మాదేషాం సురేంద్రాణాం మాత్రాభ్యో నిర్మితో నృపః,
తస్మాదభిభవత్యేష సర్వభూతాని తేజసా. ౫
బాలోఽపి నావమంతవ్యో మనుష్య ఇతి భూమిపః,
మహతీ దేవతా హ్యేషా నరరూపేణ తిష్ఠతి. ౮

"స్వే స్వే ధర్మే నివిష్టానాం సర్వేషామనుపూర్వశః,
వర్ణానామాశ్రమాణాం చ రాజా సృష్టోఽభిరక్షితా." ౩౫

మను. ౭ అధ్యా.

అను నీమనుస్మృతికిని రామాయణమునకును గల భేదము పరిశీలింపుఁడు. విషయాంతరమును దడవక ప్రకృతము నడియెదము. మునులకుఁ గల రాజభక్తి సూచింపఁబడెను. వర్ణాశ్రమధర్మపాలకుఁడు రాజు గావున నతఁడు గురువని మునులెంచిరి. అట్టిరాజభక్తి వారలకుఁ గల్గినందుననే వారు పేరుగా నుండిరి. రాజభక్తి లేనివారలకు సుఖమే లేదు. ఆ రాజున్న దేశమున సుఖమనునది శశవిషాణతుల్యముగా నుండును. ఈశ్లోకము లన్నియుఁ బ్రపత్తిని సూచించునటుల నిశ్చయించిరి. ఋషులు శ్రీరామాగమనమును బ్రశంసించి తామిపుడు చేయఁదగు కార్యమును సూచించిరి. నీవరణ్యమున నున్నను నయోధ్య యందుండినను సమానమే. ప్రజారక్షణము నీవు విధింపని వారిభావమును దెల్పిరి.

"న్యస్తదండా వయం రాజన్ జితక్రోధా జితేంద్రియాః,
రక్షితవ్యాస్త్వయా శశ్వద్గర్భభూతాస్తపోధనాః." [illegible]

అని మూలము. ఇది ఋషులస్వభావమును దెలుపుచున్నది. తపశ్శక్తిగలవారల కితరుల రక్షింపనవసర మేమి కలదను నాశంక కిది సమాధానము. శాపమొసంగి యితరుల దండింపశక్తి మానవలయు క్రోధము నిలుపుకొనరాదు. ఇంద్రియనిగ్రహ మావశ్యకము. కావునఁ దల్లి పిల్లల రక్షించునట్లు తపోధనులు రక్షింపఁదగినవారు. కనుకనే రాజక్షేమమును తాపసులు కోరుచుందురు. వారు చేయుసత్కర్మఫలములఁ గొంతభాగము

రాజునకుం జేయుచుండు. మునులకు [illegible]
వారితపస్సుల కంతమాత్రము భంగము [illegible]
టయే గాని వేఱుమార్గములఁ గాదు. [illegible]
కదా. అట్లు రాజు పాలించుచుండు దేశము [illegible]
బడును ఎల్లమానవులు సమ్మతిగ [illegible]
వాల్మీకథను బఠించి యందలి విశేషముల [illegible]

విరాధసమాగమము.

* శ్రీరామమూర్తి యమ్మునులవలన [illegible]
రములఁ బడసి సూర్యోదయ మయినంతనే [illegible]
ములను దీసుకొని వారియనుమతిఁబడసి [illegible]
శించెను. అది విశేషించి మృగభయంకరము. [illegible]
మిక్కిలి తిరుగుచుండును. మార్గము [illegible]
గుల్మములు నిండియుండును. [illegible]
యసహ్యము లైయుండును. [illegible]
బతులు నిశ్శబ్దముగ నుండెను. [illegible]
మూయుచుండెను. [illegible]
పోవుచు నాయడవిని [illegible]
రమువలె సత్త్వగానుండి [illegible]
వారికిం గనంబడెను. [illegible]
విశాలతనువు [illegible]
యతఁడు భయము గొలుపుచుండెను. [illegible]
రక్తమాంసములు [illegible]

*[illegible]
బిమిడియుండును.

సేవగింపు కలుగుచుండెను. రక్తమాంసములు గల పులిచర్మ మును ధరించి బెదరుగొలుపునట్లు నోరు తెఱచుకొని యముఁడో యన వాఁడు కనఁబడుచుండెను. వానియినుపగుదె యకు సింహములు మూఁడును, బెబ్బులులు నాలుగును, దోఁడేళ్లు రెండును, జింకలు పదియు, మదపుటేనుంగు తల యొకటియుఁ గ్రుచ్చఁబడియుండెను. వానిధ్వని బెదరుపుట్టించు చుండెను.

వాఁడు సీతారామలక్ష్మణులం గాంచి భరింపరానిక్రోధ మునఁ బ్రళయకాలపుయమునిచందమున వారిపైఁ గవిసెను. గట్టిగా నార్చి వాఁడు సీతను బట్టుకొని చంక నునిచికొని కొంచెము పోయి నిలిచి సోదరులంగని మీరు జడలను వల్కలములను గట్టి యొకయాఁడుదానిని వెంటనిడుకొని ధనుర్బాణములను దాల్చి ఖడ్గములను బూని మీకు నాయుస్సు నశించుటం జేసి యీదండకారణ్యమునకు వచ్చితిరి. ఇఁక మీకాయుస్సు దక్కదు. మీరు మునులే కదా. స్త్రీనేల కూడియున్నారు? మునివృత్తికి విరుద్ధముగా విల్లులోనగువానిని ధరించి యధర్మము నాచరించుచున్న పాపులగు మీరెవ్వరు? నాపేరు విరాధుఁడని ఆయుధములను బట్టుకొని మునులను బట్టుకొని వారిమాంస ములఁ దినుచు నీగహనమునఁ దిరుగుచున్నవాఁడ. ఈవనిత నాకు భార్య కాఁగలదు. యుద్ధమునఁ బాపాత్ములగు మీరక్త మును ద్రాగుదును. అని యాదురాత్ముఁడు పలుకఁగా విని జానకి కలవిలంపడుచు భయమున నరఁటిచెట్టునలె వడంకెను.

శ్రీరాముఁడు విరాధుని చంకం జిక్కియున్న జానకిం గాంచి నోటితడి యాఱఁగా సోదరా! పాతివ్రత్యములోనగు సద్గుణము లెన్నియేనిగల యీజానకి నేఁ జూచుచుండ విరా

ధునిచంకం జిక్కి వగచుచున్నదే. చూడుమా. కైక మనయం దేయభిప్రాయము గలిగి యున్నదో. వరవ్యాజమున దేనిని యాచించినదో అదియంతయు నీతరుణమున నామెను లభించినది. దూరదృష్టి గలిగి కొమరునకు లభించిన రాజ్యముతో సంతృప్తినొందని నామధ్యమాంబ యగు కైకవాంఛితము నేటికి ఫలించినది. పరపురుషుఁడు జానకిని స్పృశించుటం జేసి కలిగినంతదుఃఖము పితృవియోగరాజ్యనాశనములచేఁ గలుగ లేదు. అని రామమూర్తి వగచి కన్నీరు వదలఁగా శోకాతిరేకమునఁ గుందుచున్నను గని సౌమిత్రి కోపగించి మంత్రబద్ధ భుజంగమువలె నిట్టూర్పులు వదలుచు నన్నా! సకలలోకనాథ నాథుఁడు. దేవేంద్రతుల్యుఁడవు చెప్పినపని చేయ నే నుండనే యున్నాఁడను. ఇట్లుండ నేల పరితపించెదవు? క్రోధమూని నే నిపుడు బాణమున వీనిం ద్రుంచి వీనిరక్తము భూమికిఁ ద్రాగనిచ్చెదను. రాజ్యవాంఛగలభరతునిపై నాకుఁ గలకోపమంతయు నింద్రుఁడు కొండలపై వజ్రమును వైచునట్లు వీనిపైఁ గ్రుమ్మరింతును. ఆకర్ణాంతముగా లాగి వైచిననాబాణము వీనిపృథువక్షమును జీల్చి దేహమునుండి ప్రాణములఁ బాఱఁదోలఁగా వీఁడు తిరుగుచు నేలంబడుఁగాక. అని పలికెను.

మహాశయులారా! ఈభాగమునఁ గొన్నివిషయములు విమర్శింపఁదగినవి కలవు. వానిం బరిశీలింతము.

"స కృత్వా భైరవం నాదం చాలయన్నివ మేదినీం।
అంకేనాదాయ వైదేహీమపక్రమ్య తతోఽబ్రవీత్,"

అని మూలము.

"అత్ర విరాధేన సీతాగ్రహణం స్వాఘౌఘపరిహారార్థమేవ. న తు దారబుద్ధ్యా. తదుక్తం స్కాందే. సోఽపి తాం జానకీం దృష్ట్వా శీఘ్రం సంజాత విక్రమః, ఇయం పరా మహాశక్తిస్సేయం స్వర్గస్య కారణం. అస్యా విబోధో మోక్షేఽపి కారణం బంధనేఽపి చ, తస్మాదిమాం భజిష్యామి దిష్ట్యా ప్రాప్తం హి దర్శనం. ఇతి దర్శనమాత్రేణ విముక్తాఘౌఘపంజరః, భక్తియుక్తో జహౌ రైనాం సీతాం చైతన్యరూపిణీమ్" అని తిలకవ్యాఖ్య.

సీతారామలక్ష్మణు లడవులం బ్రవేశించిరి కదా. సృష్టిస్థితిలయకర్త్రియగు మహాప్రకృతి సీతారూపమున వెలసెననియు నిర్లిప్తుఁడగు భగవంతుని సాన్నిధ్యమునఁ దానే యెల్లకార్యములు చేయుననియు నీగ్రంథమునఁ బెక్కుతావులందుఁ దెలుపఁబడినది కదా. ప్రకృతి తాఁ జేయఁబూనినపనియం దిది తొలికార్యము. శాపవశమున మహాసురుఁ డయి శాపమోక్షకాల మాసన్నము కాఁగా శ్రీరామాదులం గాంచెను. ఇఁక క్షణకాలమునకు స్వశరీరము కలుగఁబోవుచుండఁగా నాతని చిత్తవృత్తి యించుక పక్వము కాక యథాపూర్వముగా నుండునా? కనుక నిత్యసేవ్యురాలగు సీతను శరణుసొచ్చెను. కాముఁడని యేల యనరాదని ప్రశ్నింపరాదు. "అంకే నాదాయ" యని కదా మూలము. కటిప్రదేశమునం దాజననిం జేర్చెను. మదోన్మత్తుఁడగువానికృత్యములు వేఱని వేఱుగాఁ జెప్పవలయునా? అవ్వల నించుకదూరము తొలఁగి రామాదులం బల్కరించెను. సకలకార్యకర్త్రి యని ప్రకృతి యని స్కాందపురాణమే కాక

"మయాధ్యక్షేణ ప్రకృతిస్సూయతే సచరాచరం,
హేతునానేన కౌంతేయ జగద్విపరివర్తతే." ౧౦ గీ. ౯ అ.

అనునీ భగవద్గీతావాక్యము కూడఁ దేటపఱచుచున్నది. ఈ భావమునే శ్రీశంకరభగవత్పాదులుగారు

"శివశ్శక్త్యా యుక్తో యది భవతి శక్తః ప్రభవితుం,
న చేదేవం దేవో న ఖలు కుశలస్స్పందితుమపి."

అను నీసౌందర్యలహరీశ్లోకమూలమునఁ దేటపఱచిరి. భగవతి మహామాయ తానొనరింపఁబూను కార్యములలో నిది మొదటి దగు దుష్టశిక్షణరూపకార్యమని మన మెఱుంగవలయును.

కథం తాపసయోర్వాం చ వాసః ప్రమదయా సహ. ౧౧
అధర్మచారిణౌ పాపౌ యువాం చ మునిదూషకౌ". ౧౧౪

అనునిది విరాధప్రశ్నము. విరాధుఁ డిపుడు స్వరూపప్రాప్తికి సమీపమున నున్నాఁడు కావున నట్టివానినోటనుండి మహాత్ముల యొకనీతిని దెలుపుచున్నాఁడు. తఱచుగా మునులకు స్త్రీవార్తావిరహితులనియే లోకప్రతీతి. స్త్రీని గూడి సంచరించుచున్నవారు కావున మీరు పాపాత్ముల రనియు మునుల యాచారములకు దూషకులనియు విరాధుఁ డాక్షేపించెను. స్త్రీసన్నిధి మునులమనస్సులను గూడఁ జలింపఁజేయఁ జాలు ననియు నద్దానికి దూరముగా నుండుటచేఁ గొందఱు మునులు నూర్ధ్వరేతస్కులగువారు చిరకాలము జీవించి బుద్ధిబలము గల వార లగుదురనియు నిందుండి మన మెఱుంగఁదగును.

"అసంశయం మహాబాహో మనో దుర్నిగ్రహం చలం,
అభ్యాసేన తు కౌంతేయ వైరాగ్యేణ చ గృహ్యతే. ౩౫
అసంయతాత్మనా యోగో దుష్ప్రాప ఇతి మే మతిః,
వశ్యాత్మనా తు యతతా శక్యోఽవాప్తుముపాయతః. ౩౬" గీ. ౬. ౩౬.

అను నీశ్రీకృష్ణవాక్యములు మనోనిగ్రహమునే బోధించును.

అట్టిమనోనిగ్రహమునకు స్త్రీసన్నిధి పరమశత్రుప్రాయమని యీభాగము మనకు బోధించుచున్నది.

"అహం వనమిదం దుర్గం విరాధో నామ రాక్షసః. ౧౨
చరామి సాయుధో నిత్యమృషిమాంసాని భక్షయన్,
ఇయం నారీ వరారోహా మమ భార్యా భవిష్యతి. ౧౩
యువయోః పాపయోశ్చాహం పాస్యామి రుధిరం మృధే."

అని మూలము. ఇవియు విరాధునిమాటలే. ఆతనిదేహము నశింపవలయును. శ్రీరామునకుఁ గోపమును గల్గింపవలయును. తన్మూలమునఁ గాని శాపవిముక్తి కానేరదు. ఆతనువు వినశ్యము. తత్ప్రియత్నమునే యతఁడు చేసెను. శ్రీరామా! ఈదుర్గమారణ్యమున నాయుధముల ధరించి మునిమాంసముల భక్షించుచున్నాను. ఈపురంధ్రీమణి నాకు భార్య కాఁగలదు. భా = కాంతిచే, ఆర్యా = పూజ్యురాలు. నిరుపమానతేజోవిరాజితయగు నీజానకి "మమ భవిష్యతి" నాకు రక్షకురాలు కాఁగలదు. ఈమెమూలముననే నాకు శాపవిముక్తి కలుగఁగలదు. ఎట్లు? రామలక్ష్మణులకు నాగ్రహము కలిగింపఁగా వారు వధింతురు. ఆకార్యమునకే మీరక్తమును ద్రాగుదునని వాఁడు పల్కెను పరదేవీసందర్శనము వ్యర్థమగునా?

"అవిద్యానామంతస్తిమిరమిహిరద్వీపనగరీ
జడానాం చైతన్యస్తబకమకరందస్రుతిఝరీ,
దరిద్రాణాం చింతామణిగుణనికాజన్మజలధౌ
నిమగ్నానాం దంష్ట్రా మురరిపువరాహస్య భవతి."

అను నీశంకరభగవత్పాదాచార్యకృతభగవతీస్తుతి పైవిషయమునే తెల్పుచున్నది. విరాధుఁడు పరమేశ్వరి యగుసీతాదేవిని

శరణు సొచ్చి శ్రీరామునిమూలమున శాపవిముక్తిని గాంచ
నెంచెనని భావము. ఇంతజ్ఞానము వానికిం గలదా? యని
ప్రశ్నింపవచ్చును. ఆతనిదుష్కర్మము నశించు కాల మాసన్న
మయ్యెను. సత్కర్మము ఫలోన్ముఖమయ్యెను. అట్టితరి నాతని
సంభాషణము లెట్లుండవలయునో యోచించిన నీయర్థ మసంగ
తము కాదనియు సుసంగతమే యగుననియుఁ దెల్లమగును.
సాధువుల హింసించుస్వభావముగల యీపాడుదేహము
వదలఁ జేయుమా యనియే కర్మప్రేరణాసమయమున విరాధుఁడు
పలుకఁగలిగెనని మన మూహింపవలయును.

"పశ్య సౌమ్య నరేంద్రస్య జనకస్యాత్మసంభవాం,
మమ భార్యాం శుభాచారాం విరాధాఙ్కే ప్రవేశితాం. ౧౮
అత్యంతసుఖసంవృద్ధాం రాజపుత్రీం యశస్వినీం."

అని మూలము. "అత్యంతసంవృద్ధాం, యశస్వినీం, విరాధాఙ్కే
ప్రవేశితాం" = అనునీవిశేషణములు సాభిప్రాయములు. సీత
సర్వకారణస్వరూపిణి యనుభావమును దెలుపుచున్నవి.
రాక్షసునంకమున సంకటపడు భార్యను జూచి త్వరగా బాణ
ప్రయోగము నొనరింపక యీవినుతి యేల? అనఁగా ధీమం
తుఁడగులక్ష్మణునకుఁ దన్మాహాత్మ్యమును దెలుపుచున్నాఁడు.
యశస్వినీమ్. ఇయ్యది శౌర్యాదులనుండి కలిగిన ప్రఖ్యా
తినే తెలుపును. కీర్తి యనునది దానాదులచేఁ గలుగుప్రఖ్యా
తినే తెలుపును

"దానాని ప్రభవా కీర్తిః శౌర్యప్రభవం యశః." ఇతి నిఘంటుః.

ఇందు శ్రీరామమూర్తి కీర్తిశబ్దము నుపయోగింపక యశ
శ్శబ్దము నుపయోగించుట సాభిప్రాయమనియే బోధించు
చున్నది. శౌర్యవంతురాలయ్యు మిక్కిలి సుఖానుభూతికలది

యయ్యు విరాధునికటిభాగమున నున్నది చూడుమా. అనఁగా వీఁడు నాభక్తుఁడు. నీమూలమున నీశరీరమును వదలఁ గోరుచున్నాఁడని సీత యభిప్రాయమని శ్రీరామమూర్తి తమ్మునకుఁ దెలిపెను. మహాక్రూరుఁ డెత్తుకొనిపోవుచుండఁగాఁ జూచి ప్రతిక్రియ వెంటనే చేయఁబూనక కైకావృత్తాంతమును గూడఁ జెప్పఁబూను టేల? విరాధశాపవిముక్తి నెఱింగియే యనక తప్పదు. దాని నంగీకరింపనిచో వాల్మీకిమహాముని సమయజ్ఞుఁడు కాఁడనవలసివచ్చును. కావుననే పైని వ్రాసినయర్థము సుసంగతమే యని యంగీకరింపవలయును.

"యదభిప్రేతమస్మాసు ప్రియం వరవృతం చ యత్. ౧౮
కైకేయ్యాస్తు సుసంపన్నం క్షిప్రమద్యైవ లక్ష్మణ,
యా న తుష్యతి రాజ్యేన పుత్రార్థే దీర్ఘదర్శినీ. ౧౯
యయాఽహం సర్వభూతానాం హితః ప్రస్థాపితో వనం,
అద్యేదానీం సకామా సా యా మాతా మమ మధ్యమా. ౨౦
పరస్పర్శాత్తు వైదేహ్యా న దుఃఖతరమస్తి మే,
పితుర్వియోగాత్సౌమిత్రే స్వరాజ్యహరణాత్తథా." ౨౧

అని మూలము. సామాన్యార్థము సుగమము. విశేషార్థ మీభాగమున నేది యని విమర్శింపకపోయిన శ్రీరాముఁడు లోకసామాన్యుఁడే యగును గాని లోకాతీతగుణోత్తరుఁడు కాఁడు. అట్టివాఁడు కావలదా యన్న నీమాటలలో నామహనీయుని భావ మేమని యాలోచింపవలయును. కైక యేకార్యమునకై వరము లడిగి నన్ను నడవులకుం బంపెనో యాకార్య మిపుడే నెఱవేఱినది. సకలభూతహితుఁడ నగుననన్నేల యడవులకుఁ బంపినదో యనఁగా నెన్నియో ప్రాణికోటులహితము గోరుదు

నని యెఱింగియే పంపినది. దుష్టరాక్షసు లుండు [illegible] రణ్యములు కాన నచ్చటి కరిగి యందలి దుష్టుల సంహరించి శిష్టులను రక్షించుటకొఱకే. కాన నా కార్య మిప్పుడే ఫలించి నది. మునిమాంసభక్షకుఁడు మనకుఁ దొరకినుద్ధ [illegible]. దీర్ఘదర్శినీ = అనఁగా దూరపుటాలోచనము గల్గునది యని యర్థము. యా పుత్రార్థే రాజ్యేన న తుష్యతి = పుత్రునకు రాజ్యము లభించినదని సంతోషింపదు. మఱియెట్లు సంతోషిం చును ? సర్వభూతములకు హితము గోరు నే సత్పురుషు లుండు టకే సంతోషించును. కనుకనే సౌమిత్రీ ! [illegible] దీర్ఘదర్శిని యగు. మమ యా మధ్యమా మాతా అద్య [illegible] సకామా. అనఁగా నామె దూరమాలోచించి యీదేశమునకు నన్నుఁ బంపెనుగదా యని యెంచితివి కదా. ఏ [illegible] నాకు నన్నుం బంపెనో యాయుపాయ మిదిదే ఫలించినది. దుష్ట క్రూరాత్ముల వధించుటకే సుమీ నన్నుఁ బంపినది. అని తెలిపి సౌమిత్రిని బుజ్జగించుచున్నాఁడు [illegible] కంటె రాజ్యచ్యుతికంటె సీతను బరపురుషుఁడు స్పృశించు టయే దుఃఖముగా నున్నది. అనఁగా [illegible] వలయుననియు నీసీతయే నాకుఁ బ్రధాన [illegible] లనియుఁ దండ్రియు రాజ్యము [illegible] నీసీత నన్నెడఁబాయనిదనియు ననఁగా [illegible] శ్రీరామమూర్తి తెలుపుచును. దీని [illegible] కెంతయో తోడ్పడెననియు నామె పుత్రు [illegible] సంతోషించునది కాదనియు సర్వభూత [illegible] వాసమునకే యానందించునది యని [illegible] శ్రీ [illegible] నను నీసారమును మన మెఱుంగవలయును. [illegible]

శ్రీరాముఁడు మనుష్యసామాన్యుఁ డనునర్థమే రామాయణము బోధించునని మన మంగీకరింపవలసి యుండును గదా.

అనాథ ఇవ భూతానాం నాథస్త్వం వాసవోపమః,

మయా ప్రేష్యేణ కాకుత్స్థ కిమర్థం పరితప్యసే. ౨౩

అనునివి లక్ష్మణవాక్యములు. సౌమిత్రి యాశ్రీరామునాశ్రయము కనుఁగొనఁ జాలక పురికొలుపుచున్నాఁడు. సకలభూతములను గాపాడఁజాలిన నీవశక్తునివలె నేల పరితపింతువు? నావంటివాఁడు సేవకుఁడుగ నుండగా ననఁగా సీతని వధించుటకు నన్నుం బంపుమాయని భావము. భగవత్సన్నిధిని వసించు టూరకపోదు. తెలియకపోయినను లక్ష్మణునినోట శ్రీరాముఁడు పరాత్పరుఁ డనునర్థము గలపదములు వెలువడినవి. ఇట్టులీభాగము మనకు శ్రీసీతారాముల ప్రకృతిపురుషతత్త్వమును బోధించుచున్నది ఇట్టు లీభాగమును బఠించి భక్తితాత్పర్యములచే వారి నారాధింపవలయును ఇఁకఁ దరువాతికథను బఠింతము.

విరాధుఁడు రామలక్ష్మణుల నెత్తుకొని పోవుట.

* ఇట్లు పలికి సౌమిత్రి విరాధునిం గని నవ్వుచున్నట్టులే యోరీ! ఇమ్మహాటవి స్వేచ్ఛముగాఁ దిరుగుచున్నాఁడవే? ఎవ్వఁడవు? అని ప్రశ్నింపఁగా వాఁడు మహాధ్వని గావించి మీవార్తల నే నడిగితిఁ గదా. తెల్పుఁడు మీ రెవ్వరు? ఎందుఁ జనుచున్నారు? అని యడిగెను. మహాతేజుఁడగు రాముఁ డంతటఁ గ్రూరవీక్షణముల నుండెపడుచు వాఁడట్లడుగఁగాఁ దమవృత్తాంతమునంతయుఁ జెప్పఁబూని యయ్యా!

* ఇయ్యది మూఁడవ సర్గమునఁ గలదు.

మేము రాజులము. సదాచారసంపన్నులము.
ఇఁక నీవార్త వినిపింపుము. అని యడిగెను.
రామునిం గాంచి రాజా! నేను జయుని
శతహ్రద. నన్నిందుఁ గలరాక్షసు లందఱు
తురు. నేను తపముచేసి బ్రహ్మవలనను
దాన నన్ను శస్త్రమునఁ జంపఁ దరముగాదు
కాదు. ఛేదింపనలవియే కాదు. మీయిద్దఱి
పాలిపొండు. మంచి కాంత దొరకినందున
వదలెద ననెను. అమ్మాటలను శ్రీరాముఁడు
ష్టుఁడై వికారరూపు నారక్కసుంగని
ఛీ! నీచకార్యమునకుం బూనితివి.
దాని వెదకుచున్నాఁడవు యుద్ధమున
చును. నిలువుము. నాబారిం బడి
డము సజ్యముచేసి తీవ్రనారాచములు
వైచెను. అవి గరుడానిలవేగముగలవి
పత్త్రాంకితములగు నారాచములు
గ్రక్కుచు నారక్కసుని దేహమును
రాకముందే వెడలిపోవుటం జేసి
నేలంబడెను.

విరాధుఁ డా దెబ్బలకుం గొంత
మెత్తుకొని సోదరులకుఁ గవిసెను
ధ్వజమురీతి నుండుశూలముఁ
యమునిరీతిఁ జూపఱులకుం గనంబడు
వాఁడు వచ్చుటం జేసి సోదరు
బాణముల నొప్పింపఁ జాలిరి. వాని

కాలమున భూతములఁ జంపుజమునిరీతినుండు నాతనిపై వర్ష ధారలవలె నుండెను. విరాధుఁడు "వీరునా కెంతమాత్రము" అని తలంచుచు నావులించుచు శరీరమును విఱుచుకొను చుండఁగా నందు నాటుకొనియుండునంబులు వీడి క్రిందఁ బడియె. వరప్రభావమున వాఁడు నిర్భయుఁడై బలమలర శూలముఁ దాల్చి వారిపైకి వచ్చెను. కోదండదీక్షాగురుం డగు శ్రీరాముఁడు నిప్పువలె మండునాశూలమును రెండు నారాచముల ఖండించెను. అది తుంటలై నేలంబడియెను. వాఁడు తమమీఁదికి వచ్చుచుండు టెఱింగి వారిరువురు త్రాఁచుఁబాములవలె నుండుఖడ్గములచే వాని నొంచిరి. వాఁ డంతమాత్రమునఁ బట్టు వదలక మహాబలుల వారిని బట్టి బాహువులఁ గౌఁగిలించుకొని యెత్తుకొని పోఁజూచెను. వనాంతరమునకుఁ దమ్ము నెత్తికొనిపోవనున్నాఁడని గ్రహించి రాముఁడు లక్ష్మణా! ఇంక నూరక యుండఁదము. మనము పోఁదగుమార్గముననే వీఁడు మనల మోచికొని పోవుఁగాక వీఁడు కోరినట్లే మోచికొని పోనిత్తము. వనములకే మనము పోవుచున్నారము. మనకు మార్గము తెలియదు. వీఁడు మార్గదర్శకుఁ డైనట్లగును. అనుచుండ నారక్కసుఁడు వారం గీకరించిన కతన తనగురుబలమలర శిశువులంబోలె వారి నెత్తు కొని మూఁపులపై నుంచుకొని పెడబొబ్బలిడుచుఁ దానూహిం చినవనమునకుఁ బోయెను. వాఁడంత నొకమహాభయంకరా రణ్యముం బ్రవేశించెను.

మహామతులారా! ఈఘట్టమున ననేకవిషయములు విమర్శింపఁదగినవి కలవు. పరిశీలింతము.

"ఇత్యుక్త్వా లక్ష్మణశ్శీఘ్రమాగ్ రాక్షసం ప్రహసన్నివ,
కో భవాన్ వనమభ్యేత్య చరిష్యసి యథాసుఖం."

అను నీమూలము ప్రక్షిప్తముగాఁ బరిగణింపఁబడినది. గోవిందరాజులు వ్యాఖ్యానము వ్రాయక వదలిరి. మహేశ్వరతీర్థులు వ్రాసిరి. ఇంచుక బుద్ధిబలమును వ్యయించి పరిశీలింతము. రెండవసర్గమునంతమున లక్ష్మణుఁడు రామచంద్రునితోఁ గొన్నిమాటలు పలికి విరాధు నాబాణములు వధించుననియు. అని యున్నది. ఈసర్గాదియం దీశ్లోకము లేక,

"అథోవాచ పునర్వాక్యం విరాధః పూరయన్వనమ్,
ఆత్మానం పృచ్ఛతే బ్రూతం కౌ యువాం క్వ గమిష్యథః."

అనియే యున్న "తీర్థమునకుఁ దీర్థము ప్రసాదమునకుఁ బ్రసాదము" అన్నట్లుండును. కావున నిది యుండఁదగినదియే. పూర్వాపరసంబంధమును దెలుపునదియుఁ గథను సవిస్పష్టముగ నున్నయది కదా. ఇందొక్కవిషయమును బ్రశ్నింతము. సమాధాన మిట్లుండఁ దగుననియు నరయుదము.

విరాధుఁడు క్రూరరాక్షసుఁడు. దండకారణ్యము మొదటనే వసించువాఁడు. అందనేకమునులు నుండ నున్నవారు. శ్రీరామాదులు నాచోటు చేరిరి. విరాధుఁడు శ్రీరామాదుల నాక్షేపించి కొన్నివిషయములఁ బ్రశ్నించెను. వారును బదులు చెప్పిరి. వీరెల్ల రేభాషతో మాటలాడిరి? సంస్కృతభాషతోఁ బ్రశ్నోత్తరములు వారివి సాగినవా? లేక దేశభాషతో సాగినవా? అనునదియే యిందుఁ గల ప్రశ్నము. సుందరకాండమునందు నీప్రశ్నమున కవకాశము కలదు. ప్రతిస్థలమున నీప్రశ్నమునకు సందు కలదనియే పలుకవచ్చును. సంస్కృతభాషయే యప్పుడు దేశభాషగానుండెనని

కొందఱందురు. సంస్కరింపఁబడినకాల మెప్పుడను ప్రశ్నము వచ్చును. ప్రాకృతభాషనుగదా సంస్కరించిరి అదియే సంస్కృతమనంబడియె. గీర్వాణభాషయు నిదియే యగునను వారును గలరు. అపుడు సంస్కర్త లెవ్వరు? అన్న ప్రశ్నము రాక మానదు. దేవతలే యగుదురన్న చో నావాదము నిలువదు. మానవులే యగుదురన్న నే యావాదము కొంత బాగుండును. విరాధునిమాటలను శ్రీరామాదు లెఱింగిరి కదా. రామాదులయుత్తరములను విరాధుఁ డెఱింగెను. ఆటవికులకు నాగరికులకు సమానముగా నొకభాష యుండవలయు. అందుత్తమమధ్యమాధమనామక భేదము లుండవలయును. ఆభాష వానరములుకూడ నెఱుంగఁజాలినదియు నగునవలయు. దానిని బరిశుద్ధముగాఁ గొందఱు, నించుక భేదముగా ననఁగా మధ్యమభాషగాఁ గొందఱును, కేవల గ్రామ్యపదభూయిష్ఠముగాఁ గొందఱును మాటలాడుచుందురు. ఉత్తమపద్ధతిగా మాటలాడువారు తక్కుంగల మార్గముల మాటలాడువారితోఁ దదుచితముగా మాటలాడుదురనియు నూహింపవలయును. అది యిప్పటి ప్రాకృతాది భేదములలో నొక్కటిగాఁ బరిగణింపఁదగినదై యుండును. అని యిట్టులా కాశపంచాంగమురీతి నూహించి మదికి సరిపడినట్లు తలంపవలయును. గత్యంతరము దొరకినంతదనుక నిట్లే యూహించి మంచిమార్గము దొరకినదని నిశ్చయించి సంతృప్తులము కావలయును. ఇక్కాలమునం దున్నయట్లు గాక యేదేనొకభాష భారతమునందంతటను వ్యాపించి యుండవలయును. యుద్ధములయం దట్టిభాషయే లేకున్న నెట్లు పని

సాగును? ఇంతమాత్రపుఁ జర్చచే నిపుడు సంతృప్తినంది మఱి యొకచో నింకొక్కరీతి విమర్శింతము.

"తమువాచ విరాధస్తు రామం సత్యపరాక్రమం,
హంత వక్ష్యామి తే రాజన్ నిబోధ మమ రాఘవ." ౪

అని మూలము. "సత్యపరాక్రమమ్" అను దానికి నిచ్చోట "సతి అపరాక్రమమ్." సజ్జనునివిషయమునఁ బరాక్రమము చూపని వాఁడని భావము. అనఁగాఁ దనయందుఁ బరాక్రమమునుపయోగించువాఁడనియే విరాధుఁడు గ్రహించెను. "హంత" అను నవ్యయము నాయీతుచ్ఛవార్తను నీమ్రోల వచింపవలసి వచ్చెఁ గదా యనుదానవునివిచారమును దెలుపునది. గర్వమున విఱ్ఱవీఁగుదానవుఁ డిట్లు భావించునా యని యడుగుదు రేని తనతపోవృత్తాంతము నాతఁ డాసమయమునఁ దెలిపి యుండునా యనియు నడుగవచ్చును. తన్నుఁ దరింపఁజేయు వాఁడగు శ్రీరాముని దర్శనమున మనస్సు మార్పునొందఁగా నతఁడు నిలువంబడి మాటలాడఁ గలిగెను. లేకున్న నింతసేపు మాటలాడునా? కనుక నిట్లు గ్రహించుట పొరపాటు గాదు. "రాజన్ రాఘవ" యను నీరెండుపదములు నీయర్థమునే సూచించుచున్నవి. క్షత్రియులమనియే రాముఁడు తెలుపఁగా నాదానవుఁడు రాఘవ యని సంబోధించెను. అనఁగాఁ బరిపక్వమై యంతఃకరణము విలసిల్లనున్నదని మన మూహింపవలయును.

"పుత్రః కిల జయస్యాహం మమ మాతా శతహ్రదా,
విరాధ ఇతి మామాహుః పృథివ్యాం సర్వరాక్షసాః. ౫
తపసా చాపి మే ప్రాప్తా బ్రహ్మణో హి ప్రసాదజా,
శస్త్రేణావధ్యతా లోకేఽచ్ఛేద్యాభేద్యత్వమేవ చ. ౬

ఉత్సృజ్య ప్రమదామేనామనపేక్షౌ యథాగతం,
త్వరమాణౌ పలాయేథాం న వాం జీవితమాదదే." ౭

అని మూలము. ఇది విరాధునివృత్తాంతము. బ్రహ్మానుగ్రహమున నవధ్యత్వాచ్ఛేద్యాభేద్యత్వములు తనకు లభించినవని యతఁడు చెప్పెను. ఈజ్ఞానము భగవత్సందర్శనజనితమని యెఱుంగవలయును. కేవల తమోగుణప్రధానుఁడగు నతఁడింతసేపు మాట్లాడుట యెట్లు?

"న హ్యమ్మయాని తీర్థాని న దేవా మృచ్ఛిలామయాః,
తే పునంత్యురుకాలేన దర్శనాదేవ సాధవః." ౮

అన్న భారతభాగవతసూక్తి యెల్ల రెఱింగినదియే. సాధుసందర్శనమే యట్టిది కాఁగా నిఁక భగవత్సందర్శన మనంతఫలప్రదము కాకపోవునా? తత్ఫలమే యాతనిసంభాషణమని మనము నమ్మవలయును. "న వాం జీవితమాదదే" యని యేల పలికెను? అనరాదు. సీతామూలముననే యతనికిఁ దరణోపాయము కలుగవలయును. శ్రీరామునకుఁ గ్రోధమంకురించినఁగాని తనకుఁ దరణోపాయము దొరకదు. అందులకై యాతఁడు ప్రయత్నించెనని యెఱుంగందగు. క్రింది శ్రీరామునియుత్తరమే యీవిషయమును దేటపఱచును.

"క్షుద్ర ధిక్త్వాం తు హీనార్థం మృత్యుమన్వేషసే ధ్రువం,
రణే సంప్రాప్స్యసే తిష్ఠ న మే జీవన్ గమిష్యసి." ౯

అనునది శ్రీరామునివాక్యము. ఓరీ! మృత్యువును వెదకుచున్నాఁడవు. నిజము. అనఁగా మృతి యెపుడు కల్గునను చున్నాఁడవనికదా దీనిభావము. దానినిరణమునఁబొందఁగలవు. ప్రాణము లీదేహమున నుండఁగా నాయెదుటఁ బోవఁజాలవు.

అనఁగా నిన్నుఁ బ్రాణములతో వదలనని శ్రీరాముఁ డనుగ్రహించెనని మన మెఱుంగవలయు.

"తస్యాభిప్రాయమాజ్ఞాయ రామో లక్ష్మణమబ్రవీత్,
వహ త్వయమలం తావత్పథానేన తు రాక్షసః. ౨౨
యథా చేచ్ఛతి సౌమిత్రే తథా వహతు రాక్షసః,
అయమేవ హి నః పంథా యేన యాతి నిశాచరః." ౨౩

అని మూలము. శ్రీరాముఁడా రాక్షసు ననుగ్రహించు చున్నాఁడు. సీత మహారణ్యమున నొంటిగా నుండునని యొఱింగియు లక్ష్మణా! మనల మోచికొని వీఁడు పోయిన మంచిదే యనునా? సీతకుఁ గ్రూరమృగబాధ కలుగకుండునా? సర్వ మెఱింగినవాఁడుగావున నతని యారాధనవిశేషము ననుగ్రహింపఁ దలఁచియే లక్ష్మణుఁడు శస్త్రములఁ బ్రహరించు నేమో యని యూహించి క్షణకాలసేవాఫల మనుగ్రహింపఁ గాంక్షించి యిట్లు పలికెను. ఇదియే కదా లక్ష్మణా మన మార్గము. అనఁగా వీనివలె మనల సేవించినవారి ననుగ్రహించుటయే మనమార్గము. అవతారఫలమన నిదియే యని శ్రీరామునిభావము.

"అపి చేత్సుదురాచారో భజతే మామనన్యభాక్,
సాధురేవ స మంతవ్య స్సమ్యగ్వ్యవసితో హి సః. ౩౦
మాం హి పార్థ వ్యపాశ్రిత్య యేఽపి స్యుః పాపయోనయః,
స్త్రియో వైశ్యాస్తథా శూద్రాస్తేఽపి యాంతి పరాం గతిమ్." ౩౨
గీ. అ ౯.

అను నీగీతావాక్యములభావమే యిందు శ్రీరామునిచేఁ జెప్పఁబడినది. మనల నించుకసేపు మోచిన నదియొక సేవ యగును.

దాననే యీతని ననుగ్రహింపవచ్చుననియే యిట శ్రీరాముని సదాశయము. ఇట్టు లీభాగము భగవంతునియాశ్రితరక్షాపరత్వమును వెల్లడించుచున్నది సార మేమనఁగా నెంతపాపాత్ముఁడైన నంత్యకాలమునఁ దపేకనిష్ఠచే సర్వేశ్వరు నించుకయే నారాధించిన వాఁడు కృతపుణ్యునివలెఁ దదనుగ్రహపాత్రుఁ డగుననునదియే. ఇఁకఁ దరువాతికథ నారయంజను.

విరాధునకు శాపవిముక్తి కలుగుట.

* శ్రీరామలక్ష్మణులను విరాధుఁడు కొనిపోవుటంగని దుఃఖాతిరేకమునఁ జేతులు పిసికికొనుచు గట్టిగా సకలసద్గుణమణిఖని యగు నీరామచంద్రుని లక్ష్మణునితోడ నీక్రూరుఁడు పట్టుకొనిపోవుచున్నాఁడే దైవమా! ఇఁకేమి గతి? ఓ రాక్షసవర్యా! నన్నిందుఁ గ్రూరమృగములు పట్టుకొని భక్షించును. అవి యేల నన్నుఁ దినవలయును. నీ కిదె నమస్కరించెదను. వారిని విడిచి నన్నుఁ బట్టుకొని పొమ్మా యని విలపించెను. సీత యార్తస్వరము నాలకించి యాదురాత్ముని వధింపఁ దలంచిరి. లక్ష్మణుండు సవ్యహస్తమును శ్రీరాముఁడు కుడిచేతిని ఖండించిరి వాఁ డంత భయంపడి వజ్రాయుధనిపాతమగు భూధరముభంగి నేలంబడియెను. సోదరులిరువురు వానిని బిడికిటిపోటులను మోఁకాలిపోటులను బాదఘాతములను ముద్దగావించిరి. ఎంత బాధించినను వాఁడు చావఁడయ్యెను. శ్రీరాముఁడు శస్త్రాదుల వానికిమృతి కలుగదని యెఱింగి లక్ష్మణా! వీఁడు తపస్సు చేసినవాఁడు కాన నాయుధములఁ జంప నలవి కాదు. వీని నేలఁ బూడ్తుము. అనుమాటల నాల

* ఇది నాల్గవసర్గమునఁ గలదు.

కించి యావిరాధుఁడు వినయముతో నోపరమపురుషా! మహా బలశాలివగునీవు నన్నుఁ బొలియించితివి. ఇంతకు ముందు నే నజ్ఞానమూలమున నీవు భగవంతుఁడవని యెఱుంగనైతిని. ఇపుడు కౌసల్యానందనుఁడవగు శ్రీరామచంద్రుఁడవని యెఱిం గితిని. మహాభాగ్యవతియగు సీతాదేవి తత్త్వము లక్ష్మణుని సారము తెలిసికొనఁ గల్గితిని. ఇంతదనుక నేల తెలిసికొనఁ జాలనైతివందువేమో నావార్త నాలకింపుము.

నేను దుంబురుఁ డనుగంధర్వుఁడను. కుబేరశాపమున నీభయంకరరాక్షసాకృతిని బొందితిని. తొల్లి రంభయందా సక్తుఁడనై కుబేరునకుఁ గొలువు సేయకుంటిని. ఆతఁడు మిగులఁ గోపగించి రక్కసుండవు కమ్మని శపించెను. నేను మిక్కిలి వేఁడుకొనఁగా దశరథకుమారుఁడు నిన్నెపుడు రణమున వధించునో యప్పుడు నీపూర్వరూపము నొందఁగలవని శాపవిముక్తిఁ దెలిపెను. మహాత్మా! నీయనుగ్రహమున శాప విముక్తి నందఁ జాలితిని. నాలోకమునకుఁ బోవ ననుమతిఁ గోరెద. మీకు శుభంబగుఁగాక. ఇచ్చోటికి సార్ధయోజన మాత్రదూరమున మహానుభావుఁడగు శరభంగముని యున్న వాఁడు ఆమునిపతి నీకు మేలు చేకూర్చును. శ్రీరామా! పల్లము ద్రవ్వి యందు నన్నుఁ బూడిచి పిదప నరుగుమా ప్రాణముల వదలినరాక్షసుల నిట్లు భూమియందుఁ బూడ్చుట పూర్వకాలమునుండి వచ్చునాచారము ఇదియు నొకధర్మము. భూమియందుఁ బూడ్వఁబడినశరీరములు గలరక్కసులకు శాశ్వతపుణ్యలోకములు కలుగును జుమీ యని ప్రార్థించెను. ఇట్లు వేఁడి బాణప్రపీడనమున నాతఁడు శరీరమును వదలి తనలోకమునకుఁ బోఁజాలెను.

శ్రీరాముఁ డంత సౌమిత్రీ! వీనిభూరిశరీరమునకుఁ దగినంతలోఁతు గలగర్తమును ద్రవ్వుమా, యని తెలిపి వానింగదలనీయక కంఠమును గాలనదిమి పట్టి నిలిచియుండెను. సౌమిత్రి వానిప్రక్కనే యొకబిలమును బెద్దదిగాఁ ద్రవ్వెను. శ్రీరాముఁడు సౌమిత్రియు వాని నందుఁ బడవైచిరి. వాఁడు ధ్వనిచేయుచునే యుండెను. వాఁడాయుధములచేఁ జావఁడని యెఱింగి యందుఁ బడవైచి పూడ్చిరి. వాఁడసువుల వదలి తనలోకమున కరిగెను. విరాధుఁడే యిట్లు పూడ్పుఁడని కోరినందున వారట్లు చేసిరి. వాఁడాయడవియంతయు మాఱు మ్రోఁగ నఱచుచుఁ బ్రాణములం బాసెను. వారవ్వనమున మహానందమున నుండి యాతనిశరీరమునకు జంతుబాధలు కలుగకయుండఁ బాషాణముల నాచ్ఛాదించిరి. పిదప వారు జానకింగూడి సంతుష్టులై యందే విహరించుచుండిరి.

మహామతులారా! ఈఘట్టమున నేమివిశేషము లున్న వని విమర్శింతము.

"మాం వృకా భక్షయిష్యంతి శార్దూలా ద్వీపిన స్తథా,
మాం హరోత్సృజ్య కాకుత్స్థౌ నమస్తే రాక్షసోత్తమ." 3

అని మూలము. సీతావాక్యమిది. రాక్షససంహారమునకు రామలక్ష్మణులను సీత పురికొల్పుచున్నది. "రాక్షసోత్తమ! తే నమః" అనియెఁ గదా. ఏల? ఇంతకుముందు నీచరాక్షసుఁడవే. ఇపుడుత్తముఁడ వైతివి. మానుషాచారము నీమూలమున ననుసరించుచు నుత్తములు దేవతలుగాన వారికి నమస్కరింపవలయు ననుసదాచారమునే సీతాదేవి తెలుపుచున్నది. భగవత్సేవాపరాయణు లెవ్వారలైన నుత్తములే యని భావము.

రక్కసులందఱు దుష్టులు కారు. దేవతలెల్లరు నుత్తములు కారు. అందునిందు నుత్తము లున్నవారు. ఎవ్వార లుత్తములో వారికి నమస్కరింపవలయును. నీచమనస్కులగుట గాదు. తన్ను రామలక్ష్మణులను స్పృశించి విగతపాపుఁడగు విరాధుఁ డుత్తముఁడు గాక మఱెవ్వరని సీతావాక్యమే తెలుపుచున్నది. ఈసీతావాక్కులు రామలక్ష్మణులను శీఘ్రముగా నాతని వధింపుఁడని పురికొలుపునని యాక్రింది శ్లోకమే తెలుపుచున్నది.

"తస్యాస్తద్వచనం శ్రుత్వా వైదేహ్యా రామలక్ష్మణౌ,
వేగం ప్రచక్రతుర్వీరా వధే తస్య దురాత్మనః." ౪

ఈమూలముం గాంచిన పైని వ్రాసినదే సీతాభావమని తేటపడును. ప్రకృతి ప్రోత్సాహమే పురుషులను మిగుల సాయము చేయును.

"హతోఽస్మి పురుషవ్యాఘ్ర శక్రతుల్యబలేన వై,
మయా తు పూర్వం త్వం మోహాన్న జ్ఞాతం పురుషర్షభ. ౧౨
కౌసల్యాసుప్రజా రామ తాత త్వం విదితో మయా,
వైదేహీ చ మహాభాగా లక్ష్మణశ్చ మహాయశాః." ౧౩

అనునివి విరాధవాక్యములు. ప్రాణములు పోవునపుడును నీ పూర్వస్మృతి కలుగుట కేమి కారణమని మనము యూహింపవలయు. భగవంతుఁడు స్వాభిన్నరూపవిశిష్టుఁడుగ ప్రత్యక్షముగా దర్శనమిచ్చినపుడు పూర్వజన్మజ్ఞానము కలుగుట స్వాభావికమే నేల యనుభావమే సమాధానము. ఆరాక్షసుఁడు శ్రీరామ పాదస్పర్శమునఁ బవిత్రుఁడయ్యెను. మహర్షులకైన సాధ్యముగా లభింపనియాదేవాదిదేవుని దివ్యపాదారవిందస్పర్శము. ఈ

వనితలంపుగ నెన్నియోసారులు శరీరమున సోఁకుట కంటెఁ బుణ్యమేమున్నది? సకలాంగకముల నాపాదసరోజరజము సోఁకినకారణమున నతనికి దివ్యజ్ఞానము కలిగెను. కనుకనే కౌసల్యాగర్భమునుండి యవతరించిన భగవంతుఁడవని యెఱుంగఁ జాలెను. ప్రకృతితత్త్వము లక్ష్మణునిసారమునుగూడఁ దెలిసికొనఁగల్గెను. ఏవాఁడుగాని ప్రాగ్జన్మసుకృతవిశేషమున భగవంతుని ధ్యానించిననే నిర్మలజ్ఞానము కల్గుననఁగాఁ బ్రత్యక్షమున నెట్టిజ్ఞానము గలుగునో వచింపవలయునా? విరాధుఁడెంత దుర్వృత్తిగలవాఁడైనను భగవంతుని యనుగ్రహమునకుఁ బాత్రుఁడయ్యెను.

"తవ ప్రసాదాన్ముక్తోఽహమభిశాపాత్సుదారుణాత్. ౧౭
భువనం స్వం గమిష్యామి స్వస్తి వోఽస్తు పరంతప,
ఇతో వసతి ధర్మాత్మా శరభంగః ప్రతాపవాన్. ౧౮
అధ్యర్ధయోజనే తాత మహర్షిస్సూర్యసన్నిభః,
తం క్షిప్రమభిగచ్ఛ త్వం స తే శ్రేయో విధాస్యతి." ౧౯

అనునివియు విరాధునివాక్కులే. నీయనుగ్రహమువలన భయంకరశాపవిముక్తుఁడనైతిని. మీకు మేలు గలుగుఁగాక. ఒకటిన్నరయామడదూరమున శరభంగముని యున్నవాఁడు. మీకు శ్రేయస్సు గలిగింపఁగలఁడు. అనియు నాతఁడు తెలుపఁగల్గెను. మునిమాంసభక్షకుఁడగునాతఁడాశరభంగముని నేల చంపి తినలేదని ప్రశ్నింపరాదు విరాధునిచే మృతినొందఁదగుప్రాణులే యతనిబారి కగ్గమగుదురు తక్కినవారు కనంబడిన నాతనిమది వధేచ్ఛ జనింపదు. "గహనా కర్మణో గతిః" అన్నసూక్తిని మఱువకయున్న నీశంకలు జనింపవు. జంతువు

కర్మనిబద్ధము. మృత్యువాసన్నమైనపుడే దాని [illegible] దానిని గనంబఱచును. లేకున్న నట్టిది [illegible] యొదవదు. ఔరా! కర్మసిద్ధాంత మెంత బలవత్తరము! శర భంగముని మీకు శ్రేయస్సు గలిగించునని గాక భూమియు! తన్మూలమున మీకు లోకమునఁ బ్రఖ్యాతి గలుగునని [illegible] మీకరుణకుం బాత్రుఁడు నావలెనే శరభంగమునియును గల డని యాతఁడు సూచించెను.

"అవటే చాపి మాం రామ ప్రక్షిప్య కుశలీ వ్రజ,
రక్షసాం గతసత్త్వానా మేష ధర్మస్సనాతనః. ౨౦
అవటే యే నిధీయంతే తేషాం లోకాస్సనాతనాః."

అని మూలము. భూమిని త్రవ్వి [illegible] పూడ్చుఁడని యతఁడు కోరెను. ఇది [illegible] నుండి వచ్చుచున్న సదాచార మనిగొ. భూస్థాపితు [illegible] లగుదురో వారి కక్షయలోకము లందుఁ గలుగునని [illegible] బోధించెను. ఏల? అగ్నిదగ్ధు లగుటకంటె [illegible] దాని నేల యతఁ డంగీకరింపలేదు! [illegible] టుచితము కాదు. తపస్సు చేసి జ్ఞానము సంపాదించిన [illegible] లౌకికాగ్నిదగ్ధులు కారాదు.

"యథైధాంసి సమిద్ధోఽగ్నిర్భస్మసాత్కురుతేఽర్జున,
జ్ఞానాగ్నిస్సర్వకర్మాణి భస్మసాత్కురుతే తథా. ౩౭
న హి జ్ఞానేన సదృశం పవిత్రమిహ విద్యతే,
తత్స్వయం యోగసంసిద్ధః కాలేనాత్మని విందతి." [illegible]

అని భగవంతుఁ డుపదేశించెను. సకలపాపకర్మములను భస్మము చేయఁజాలినది జ్ఞానాగ్నియే కదా. దానిచే దహింపఁబడి [illegible]

వానిని లౌకికాగ్ని చే మరలఁ గాల్పఁబూనరాదు. సన్న్యాసు లను గాల్పకుండుటకుం గలకారణ మిదియే. విరాధుఁడు శాప వశమునఁ గ్రూరుఁడైనను స్వభావమున నుత్తముఁడే కదా. కావున నాతనికి నగ్నిదాహ మక్కఱ లేదని తోఁచుట యుక్తమే.

"ననందతుర్వీతభయా మహావనే శిలాభిరంతర్దధతుశ్చ రాక్షసం." 30

ఆర్తత్రాణపరాయణత్వమే మహాత్ములకు హర్ష కారణము. ఉత్తమప్రకృతికుఁడైనను దుష్కర్మలేశమునఁ గ్రూరతనువు లభింపఁగాఁ గుందుచున్న విరాధునకు యథాపూర్వమగు లోకనివాసమును గల్పించుటే సంతోషము. పరోపకార మొనరించుటకన్న నుత్తమకార్యము సంతోషప్రదమైనదియు వేఱొండు లేదని మన మెఱుంగవలయును. ఇదియే దండ కారణ్యప్రవేశమున శ్రీరామచంద్రుఁ డొనరించినమహా కార్యము. దీనిచేఁ గర్మగతి దురవగాహమని తేటపడును. కావున దీనింబఠించి యావిరాధునకు ముక్తి నొసంగిన శ్రీ రామభద్రుని సీతాసమేతుని జక్కఁగ నారాధించి మనము కూడ సంసారసాగరమునుండి తరింపవలయును. ఇఁకఁ దరు వాతికథాభాగమును బరికింతము.

శరభంగుని శ్రీరాముఁ డనుగ్రహించుట.

* శ్రీరాముఁడు విరాధు ననుగ్రహించి సీత నాశ్వా సించి లక్ష్మణునింగని ప్రియానుజా! యీయరణ్యము దుర్గ మము. విశ్రమింప నర్హముకానిది. మనకరణ్యావాసము వాడుక పడినది కాదు. కాన నిందుండక శీఘ్రముగా శరభంగముని

---

* ఇది యైదవ సర్గమునఁ గలదు.

యాశ్రమమునకుం బోవుదము. అని సీతాలక్ష్మణులం గూడి శరభంగమునిపర్ణశాలకుం బోయెను. శ్రీరాముఁ డామునిసమీపమున మిక్కిలి ప్రకాశించుతేజస్సుచే సూర్యాగ్నుల వలెఁ గనఁబడు నొకవ్యక్తిని గాంచెను. తాను దగ్గరకు వచ్చుటం బట్టి రథమునుండి దిగి భూమిని స్పృశింపక దేవతలు కొలువ శరభంగముని చెంత నున్న దేవేంద్రుని గాంచెను. ఇంద్రునిరూప మత్యద్భుతము. కూడనున్నవారు నట్టిరూపము కలవారే. ఆయాశ్రమము చెంతఁ బచ్చనిగుఱ్ఱములను బూన్చిన యరదము మధ్యాహ్నభాస్కరునిచందమున మెఱయుచు నంబరమున నుండఁగా రాముఁడు చూచెను. చంద్రబింబముం బోలి శ్వేతచ్ఛత్రము రామునకుం గనంబడియెను. వింజామరలు దాల్చి యుత్తమకాంత లాయింద్రునిశిరమున వీచుచుండిరి. ఆయింద్రుఁడు శరభంగునితో మాటలాడుచుండఁగా శ్రీరాముఁడు సౌమిత్రి కతని జూపుచు వత్సా! అంబరమున నున్నరథ మెంత మనోజ్ఞముగ నున్నదో చూడుము. యాగము చేయువా రింద్రునశ్వముల భక్షింబిలువఁగా ముచ్చు వినియున్నాము కదా. అవియే యివి వచ్చియున్నవి. నిశ్చయము. మహారథికులు దీని చుట్టును బలసియున్నవారు. వీరే దేవతలు. వీరియురముల దివ్యమణిహారములు గలవు. వీరెల్లరు నిరువదైదుసంవత్సరములవయస్సుగలిగి యున్నారు. దేవతల కెల్లప్పుడు నింత వయస్సే యుండును. దేవతలందఱు నిట్లే ప్రకాశించుచుందురు. నీవిందే జానకితో నుండుము. నేను బోయి యితఁ డెవ్వఁడో స్పష్టముగాఁ దెలిసికొని వచ్చెదను. అని వెంటనే వచ్చు లక్ష్మణుని మరల నిందే యుండుమని నిలిపి తానాశ్రమమునకుఁ బోయెను.

ఇంద్రుఁడా రాముఁడు వచ్చుటం గని మునిచెంత కరిగి రహస్యముగా నిదిగో శ్రీరాముఁడు వచ్చుచున్నవాఁడు. నా తోడ రామమూర్తి మాటలాడకమునుపే తనయవతారఫల మును సాధింపవలయును. ప్రతిన నెఱవేర్చి పిదప నన్నితఁడు చూడవచ్చును. ఈరామచంద్రుఁడు రావణు నిర్జించి దేవతా కార్యమును సాధించినమీఁద నేనే యాతనిం జూచెదను. అనన్యసాధ్యమగుమహాకార్యము నీరాముఁడు సాధింపవలసి యున్నది కదా. ఆవల నన్నుఁ జూచుట మంచిది. ఇట్టులా శ్రీ రాముని సమ్మానించి శరభంగుని బూజించి వీడుకొని రథ మెక్కి దేవపతి స్వర్గమునకుం బోయెను. అంత శ్రీరాముఁడు సీతాలక్ష్మణులతో మునికడ కరిగెను. ఆసమయమున నాముని యగ్నిఁ బ్రవేశింపఁ బూని యాదేవు నారాధించుచుండెను. ఈమువ్వురు నామునిపాదములకు నమస్కరించిరి. ఆముని సంజ్ఞ చేయఁ గూర్చుండిరి. రాముఁ డమ్మునితో నింద్రాగమన నిర్గమనములఁ బ్రశ్నించెను. ఆవిషయమెల్ల నమ్ముని తెలుపం బూని శ్రీరామా! నాతపోనియతికి మెచ్చి వరము లీయఁ గోరి యింద్రుఁడు వచ్చి యాత్మవిదులకుఁ బొందశక్యముగాని బ్రహ్మలోకమునకు నన్నుఁ గొనిపోవఁ గోరెను. నీవీచెంతనే యున్నందునఁ బ్రియాతిథివగు నిన్నుఁ జూడక పోవరాదని బ్రహ్మలోకమునకుఁ బోవక నిలిచితిని. ధార్మికాగ్రగణ్యుఁ డవై సత్యశీలుండవగు నిన్ను దర్శించి తరువాత బ్రహ్మలోక మున కరుగ నున్నాఁడను. బ్రహ్మస్వర్గలోకముల నక్షయభోగ ములను దపోనియమమున నార్జించితిని. వానినెల్ల నీకు సమ ర్పించెదను. ప్రతిగ్రహింపుమా యని ప్రార్థించెను.

సర్వశాస్త్రవేత్తయుఁ బురుషోత్తముఁడు నగు శ్రీరాముఁ డామునిపలుకులాలకించి మహాత్మా! నీవర్పించినలోకములనెల్లఁ బరిగ్రహించితిని. నా కీమహారణ్యమున నీవు చూపినచోటున నుండఁగోరెదను. అనఁగా నాముని శ్రీరామచంద్రా! ఈయడవి యందే సమీపమున సుతీక్ష్ణుఁ డనఁబడు మహర్షి గలఁడు. ఆముని నీకు మేలు చేకూర్చు. కాన నామునికడ [illegible] ఆముని పరమపావనస్థలము గనఁబడుచు. అందు నీవు నివసింపుము. ఇదిగో మందాకినిం బోలుపుణ్యనది ప్రవహించుచున్నది. ఇది ప్రాగ్వాహిని. దీని కెదురుగాఁ బడమటి దెసకుఁ బోవుత్రోవ ననుసరించి యరుగుము. త్రోవ [illegible]ముగా నుండును. మార్గమది యిదియేసుమీ. మహాత్మా! [illegible] నిలిచి నన్నుం జూడుము. కుబుసమును సర్పము [illegible] యీశిథిలశరీరమును వదలుదును అని [illegible] నమ్ముని సవిధిగా నగ్నిపూజ యొనరించి బ్రహ్మ[illegible]లను జపించుచు హోమముచేసి యాయగ్ని [illegible]శించెను. అందమ్మునిశిరోజములు, జీర్ణచర్మము, [illegible] మాంసము దగ్ధమయ్యెను. వానిం దిలకించి సీతా[illegible]లచ్చెరువందిరి. అంత నాముని యగ్నివలనే [illegible] ముప్పదియేండ్లుగలవానివలెం గానవచ్చి యాయగ్నినుండి లేచి సర్వలోకంబులను దాఁటి బ్రహ్మలోకమునకుం బోయెను. అచట నాపరమేష్ఠిం గాంచెను. అతఁ డమ్మునిని సత్కరించి స్వాగత[illegible] బ్రశ్నించెను.

మహాశయులారా! ఈభాగమున న[illegible] విమర్శింపఁ దగినవి కలవు. శరభంగముని మహా[illegible] సిద్ధినొందినవాఁడు. పాంచభౌతికశరీరమును వదలఁ దగిన సమ[illegible]

యమున నుండెను. శ్రీరామదర్శనము చేయుకర్మము నతఁడు చేసియుండెను ఆసమయమునకే శ్రీరాముఁడు లచ్చోటి కరిగెరి. అపుడే యింద్రుఁ డమ్మునికడ కరుదెంచి యుండెను. ముని స్వర్గాదిలోకముల మించి బ్రహ్మలోకమున కరుగఁ దగినవాఁడు. అట్టివాని నాదరించుట కింద్రాదులు వచ్చుట యొక యలవాటు. అపుడే రాముఁడు పోయి దూరమున లక్ష్మణుని సీత నుండుఁడని తాను బోయెను. శ్రీరామునితో నింద్రుఁడు మాటలాడుట కిది యదనుకాదని యెఱింగి మునితో నావార్తం దెలిపి రాముఁడచటికిఁ బోవకమునుపే తానరిగెను. ఇందు

"ఇహోపయాత్యసౌ రామో యావన్మాం నాభిభాషతే,
నిష్ఠాం నయతు తావత్తు తతో మాం ద్రష్టుమర్హతి. ౨౨
జితవంతం కృతార్థం చ ద్రష్టాహమచిరాదిమం,
కర్మ హ్యనేన కర్తవ్యం మహదన్యైస్సుదుష్కరం. ౨౩
నిష్పాదయిత్వా తత్కర్మ తతో మాం ద్రష్టుమర్హతి."

అని మూలము కన్పట్టెడు. ఇతరులకు సాధ్యముగాని మహాకార్యము నొనరించినపిదప సఫలమనోరథుఁడనై నేను శ్రీరామునిం జూడఁగలను. శ్రీరాముఁడు నన్నుఁ జూచుననఁగా భావమేమి? దేవకార్యమును దీర్ప నవతరించితివి. కాన నీవా కార్యము ననఁగా దుష్టదానవనిగ్రహమును జేయుమని రామునకుం దెల్పుమని శరభంగునిఁ బ్రోత్సహించెననియే కదా. రావణాదివధానంతరము శ్రీరామునిఁ దాను దర్శించి వినుతించి కృతార్థుఁడనయ్యెదననియుఁగదా. దీనిచేత శ్రీరాము నింద్రుఁడు చూడకపోవుటచేత భావికష్టములు సూచింపఁ

బడియెడిని. దేవతాదర్శనము సకలాపత్పరిహారదక్ష మనుప్రాచీనసూక్తి మన మెఱుంగవలయు. దాని కన్యథాత్వము కలుగఁగూడదనియే యింద్రుఁడు పోయెనని మన మీభాగమునఁ గలసారమును గ్రహింపవలయు. శరభంగముని యింద్రపూజితుఁ డయ్యెననుటంజేసి స్వర్గాదిలోకసుఖములకంటె నుత్తమలోకసుఖంబుల నొందఁదగిన ఫలమునొసంగు సత్కర్మముల నాతఁ డొనరించెననియు మన మూహింపవలయును.

"మామేవ వరదో రామ బ్రహ్మలోకం నినీషతి. ౨౮
జితముగ్రేణ తపసా దుష్ప్రాపమకృతాత్మభిః,
అహం జ్ఞాత్వా నరవ్యాఘ్ర వర్తమానమదూరతః. ౨౯
బ్రహ్మలోకం న గచ్ఛామి త్వామదృష్ట్వా ప్రియాతిథిమ్,
త్వయాహం పురుషవ్యాఘ్ర ధార్మికేణ మహాత్మనా. 30
సమాగమ్య గమిష్యామి త్రిదివం దేవసేవితమ్.

అని మూలము. శరభంగముని మహత్తరతపోనియతి స్వర్గాదిలోకముల జయించి బ్రహ్మలోకవసతిఁ గల్పింపఁజాలు సత్తపము నొనరించితిననియు బ్రహ్మాజ్ఞచే నింద్రుఁడు తనను బ్రహ్మలోకమునకుఁ దీసికొనిపోవ నరుదెంచెననియుఁ దెల్పుచు సమీపముననే వచ్చుచున్న ప్రియాతిథివగు నిన్నుఁ జూడక బ్రహ్మలోకమునకుఁ బోనొల్లక నిలిచితిననియు రామునకుఁ దెల్పెను. ఇచ్చట,

"దేవసేవితం యత్ర పూర్వే సాధ్యాస్సంతి దేవా ఇత్యుక్తరీత్యా నిత్యసూరిసేవితం త్రిదివం త్రిపాద్విభూతిం బ్రహ్మలోకానుత్క్రమ్య ప్రాప్తం గమిష్యామి. బ్రహ్మలోకం న గచ్ఛామి త్రిదివం దేవసేవితమిత్యనేనాయమర్థోఽవగమ్యతే"

అని గోవిందరాజులు వ్యాఖ్య వ్రాసిరి.

వైకుంఠమునకుం బోవుదుననియే శరభంగముని యాశయమని గోవిందరాజులభావమని మన మూహింపవలెను. వైకుంఠలోకమున దేవశబ్దవాచ్యులగు నిత్యసూరు లుండురని విశిష్టాద్వైతమతానుయాయులసిద్ధాంతము. వారు సారూప్యముక్తివాదులు కదా. వైకుంఠ మొకలోకము. అందొక పెద్ద సౌధము. దానిచుట్టు తులసీవృక్షములు లోనగునవి కలయారామము. అందు ననేకకమలాకరములు. వానిచుట్టు నిత్యసూరులకు విహారస్థానములు. మందమలయానిలములు. ఆలోకము చుట్టు పాలసముద్రము. (అనఁగా నావులు పాలీయక తన్నుచుండుతఱి నాసముద్రమున నొకటియో రెండో తులసీదళములు వైచి పాలు తెచ్చి చక్కెరపొంగలి చేయుచు నాదేవదేవునకుఁ జూపి తామారగించుటకుఁగానని భావము) లోనగునవి కలవని వారినమ్మకము. అందుండు వారందఱు మహావిష్ణువుంబోలి శంఖచక్రగదాపద్మములను ధరించి యుందురు. పొంగలి భుజించునపుడు మాత్రము క్రిందిచేతులలోని యాయుధములఁ బాఱవైతురు. "శతం విహాయ భోక్తవ్య"మ్మను ప్రాచీనసూక్తి కలదు కదా. దానిని సార్థకము చేయవలదా. విష్ణువునకు వీరికిని భేదము లక్ష్మీసాహచర్యవిషయముననే. అది తప్పఁ దక్కినరూపమున నొక్కవిధముగనే యుందురు. మఱొక్క రహస్యము. ఆనిత్యసూరు లార్తత్రాణమునఁ బనికిరారు. దుష్టసంహారమున నసమర్థులే. వైకుంఠమున నుండి వండని కూడు వడకని బట్టలు దొరకుటంబట్టి యూర్ధ్వపుండ్రములు ధరించి యేకర్మములు లేక హాయిగాఁ బ్రసాదమును దినుచు "నోం నమో నారాయణాయ" యనుకొనుచు నుందురు. వారికాధివ్యాధులు లేవు. వేయిగాళ్లమండపము లనేకము లుండుటం

బట్టి శయనమున కేబాధయు లేదు. అట్టిపరమపదమనంబడు వైకుంఠలోకమునకుఁ బోవుదునని శరభంగముని యాశయ మనియే కదా వ్యాఖ్యానాభిప్రాయము. ముక్తిస్థాన మదియే యనియుఁ దత్కర్తయాశయ మనంజను.

ప్రాయికముగా నపునరావృత్తికము బ్రహ్మలోకమనియే పూర్వులయాశయ మనంజను. "పునరావృత్తి రహితశాశ్వత బ్రహ్మలోకనివాససిద్ధ్యర్థ"మ్మని కన్యాదానకాలమునఁ బలుకుదురు. మర్త్యలోకమునఁ జేయు సత్కర్మములకు ఫలభూతములనంబడు సుఖానుభూతులకు బ్రహ్మలోకము పరమావధి యనియే పై మాటలలోనిసారము. ముక్తిస్థానము వైకుంఠమనుట పొరపాటే. ఒక్కలోకము దానియందిట్టి సుఖములు కలవు. అనుమాట ముక్తికిం జెల్లదు. ముక్తుఁ డనుభవించుసుఖము లివి యని యెందును గానరాదు. సుఖానుభూతివాంఛయు ముక్తి కాదు. ముక్తుఁ డుండఁదగు లోక మిది యని యెందు వెదకినను గానరాదు. ఒక్కలోకమున కధిపతి యనఁబడువాఁడు సర్వవ్యాపియగు భగవంతుఁడు కానేరఁడు. సర్వలోకాధిపతియు, నిరంజనుఁడు, సర్వభూతాంతర్యామియు నగువాఁడే పరమాత్మ. అతని కొక్క లోకమే ముఖ్యనివాసమనుట యొకలోపము ఒక్క కార్యము చేయునధికారముకలవాఁడు భగవంతుఁడు కాఁడు. అతఁడు ప్రకృతిబద్ధుఁ డనంబడఁదగినవాఁడు. త్రిమూర్తులనంబడు బ్రహ్మవిష్ణుమహేశ్వరు లధికారపురుషులు. ప్రకృతిబద్ధులు. ప్రకృత్యతీతులు కాఁజాలరు. రూపనామక్రియాశూన్యుఁ డనంబడుచు నాయాయికాలములందుఁ బ్రకృతిమూలమున (ఇచ్ఛాశక్తిద్వారా) సర్వకార్యములను జేయించుచుఁ

దా నెద్దాని నంటక సాక్షిభూతుఁడై యుండువాఁడే. భగవంతుఁ డనియుఁ బరమాత్మ యనియుఁ జెప్పఁబడువాఁడు. ఆ తత్త్వము నెఱింగి సర్వదా తలపోయుచు ఫలాభిసంధిరహిత సత్కర్మముల నాచరించుచు వైరాగ్యసంపదగలిగి ద్వంద్వములకు లోఁగక యుండువాఁడే ముక్తుఁ డనంబడువాఁడు. ఆతని పాంచభౌతికశరీరము నశింపఁగా నందున్న జ్యోతి దివ్యజ్యోతియందు లీనమగుటయే ముక్తి. వేఱులోకమున కరుగుట, అందు సుఖముల ననుభవించుట, అందొక దేహమును దాల్చి దేహిని బూజించుట యను నూహాలు నిరర్థకములు. ఈవ్రాఁత వైకుంఠ ముత్తమోత్తమలోకమనుట కడ్డు పడునది కాదు. అందుఁ జొచ్చినవారు మరల రానుట మాత్ర మసంగతప్రసంగము. అపక్షమునఁ గైలాసము సత్యలోకము నట్టివే యనవలసివచ్చును. అన్నను బాధ యేమను దురే నవి సమానములే యనవలయు. అందొక్కటి యుత్తమ మనుటయే యందుఁ గల లోపము. ఈమూఁడును బునరావృత్తిరహిత నిత్యానందప్రదములు కాఁజాలవు.

ప్రకృత మనుసరింతము. శరభంగముని బ్రహ్మలోకమున కరిగెనని యీమూలము తెల్పుచున్నది.

"స చ పావకసంకాశః కుమారస్సమపద్యత,
ఉత్థాయాగ్నిచయాత్తస్మాచ్ఛరభంగో వ్యరోచత. ౪౨
స లోకానాహితాగ్నీనామృషీణాం చ మహాత్మనాం,
దేవానాం చ వ్యతిక్రమ్య బ్రహ్మలోకం వ్యరోహత. ౪౩
స పుణ్యకర్మా భవనే ద్విజర్షభః పితామహం సానుచరం దదర్శహ,
పితామహశ్చాపి సమీక్ష్య తం ద్విజం ననంద సుస్వాగతమిత్యువాచహ."

ఈమునివాక్కులంబట్టి యూహించిన శరభంగముని ముక్తి నొందెనని చెప్ప వలనుపడదు.

"బాలోఽథ పంచదశభిస్త్రింశద్భిస్తు కుమారకం".

అను ప్రమాణమును బట్టి ముప్పదియేండ్ల యీడుగల వాఁడై బ్రహ్మలోకమునకుం బోయి యందు బ్రహ్మను దర్శించెననియు నాతఁడు స్వాగతము నిచ్చెననియు నీరామాయణ భాగమే తెల్పుచున్నది. "అత్ర పితామహశబ్దోఽపి సవిగ్రహపరమాత్మపరః." అని గోవిందరాజులు వ్రాసిరి. ముక్తుఁడు ముప్పదియేండ్లవయస్సును గనఁబఱచు రూపముగలవాఁడై పోవుటకంటె నచ్చెరువేది గలదు? మతాభిమానపిశాచావేశమున దోఁచినట్లు వ్రాయుట యెల్లరకు నైజమే. వీరి భావము కూడ నట్టిదే యని యెంచవలయును. శరభంగముని మహోత్తరసత్కర్మముల నాచరించి యందులకు ఫలముగా శ్రీరామమూర్తిని దర్శించి తత్సాన్నిధ్యమున నగ్నింబడి ప్రాణముల వదలి దేవత్వము నొందెననియే యిచ్చటం గల యథార్థము. సంస్కారవశమున నాముని యగ్నినారాధించి తన్మూలముననే పాంచభౌతికశరీరమును వదలెను. అగ్నిప్రవేశమాత్మహత్యకాదా యన్న,

"వృద్ధశ్చాచక్రియాలుప్తః ప్రత్యాఖ్యాతభిషక్క్రియః,
ఆత్మానం ఘాతయేద్యస్తు భృగ్వగ్న్యనశనాదిభిః".

అను ప్రమాణము ననుసరించి శరభంగముని యాత్మహత్య చేసికొన్నవాఁడు కాఁడని మహేశ్వరతీర్థులు వ్రాసిరి. యోగాభ్యాసాదులమూలమునఁ గుండలినీశక్తి నుద్దీపింపఁజేసి యాయగ్నిజ్వాలలచే శరీరము దహింపఁబడఁగా యోగి దివికేగు

ననుట శాస్త్రసిద్ధము. అట్టివా రాత్మహత్యాదోషమునకుఁ బాత్రులు కారని యెఱుంగవలయును.

"అక్షయా నరశార్దూల మయా లోకా జితాశ్శుభాః. 30
బ్రాహ్మ్యాశ్చ నాకపృష్ఠ్యాశ్చ ప్రతిగృహ్ణీష్వ మామకాన్."

అనియు,

"అహమేవాహరిష్యామి సర్వలోకాన్మహామునే. 33
ఆవాసం త్వహమిచ్ఛామి ప్రదిష్టమిహ కాననే."

అనియు మూలములు కనంబడుచున్నవి. వీనింబట్టి ముని చిత్తవృత్తిని మన మూహింపవచ్చును. పెక్కుపుణ్యలోకములు నాచే నార్జింపఁబడినవి. వానినెల్లఁ బరిగ్రహింపుమా యని శ్రీరాముని బ్రార్థించెను కాని

"సమాగమ్య గమిష్యామి త్రిదివం దేవసేవితమ్."

అని మాత్రము పలికెను. తానార్జించిన పుణ్యలోకముల శ్రీరామునకు సమర్పించెను. మరల నగ్నిపూజ చేసి తనువు హోమముచేసి బ్రహ్మలోకమున కరిగెను. కావున ముక్తికర్హుఁడు కాఁడనియు బ్రహ్మలోకమున వసియింప నర్హములగు సత్కర్మముల నాచరించిన మహాపుణ్యాత్ముఁడనియు మన మూహింపవలయును. సత్కర్మముల నాచరించునపుడే స్వార్థమును గోరక పరమేశ్వరార్పణబుద్ధితోఁ జేసినవారు నాపుణ్యలోకముల నీకొసంగెదననుమాటలఁ బలుకఁజాలరు. ముందే భగవంతునకవి యర్పింపఁబడినవి కదా.

"త్యక్త్వా కర్మఫలాసంగం నిత్యతృప్తో నిరాశ్రయః,
కర్మణ్యభిప్రవృత్తోఽపి నైవ కించిత్కరోతి సః. 20
నిరాశీ ర్యతచిత్తాత్మా త్యక్తసర్వపరిగ్రహః,

శారీరం కేవలం కర్మ కుర్వన్నాప్నోతి కిల్బిషమ్. ౨౧
యదృచ్ఛాలాభసంతుష్టో ద్వంద్వాతీతో విమత్సరః,
సమస్సిద్ధావసిద్ధౌ చ కృత్వాపి న నిబధ్యతే." ౨౨ గీ. ౪అ.

అను నీగీతావాక్యము లిప్పట్టున స్మర్తవ్యములు. పుణ్య కర్మములకు ఫలము భగవత్సందర్శనముగాని భగవద్ధ్యానము కాని కలుగునన్న సూక్తికి శరభంగమునిచరిత్రము దృష్టాంతము. భక్తరక్షణదీక్షాపరతంత్రుఁడగు శ్రీరాముఁడు తానే శరభంగమునికడ కరిగి దర్శనమొసంగి కృతకృత్యునిగా నొనరించెను. కావున మనమాపరమేశ్వరుని శ్రీరాముని సర్వవ్యాపకునిగా భావించి ధ్యానించిన నామహాత్ముని కృప మనపైఁ గలుగును. నిశ్చలభక్తియే భగవత్కృపాపాత్రులనుగా మనలఁ జేయఁగల్గును. భేదబుద్ధి వదలి మనమాపర మాత్మ నారాధింపవలయును. ఇఁకఁ దరువాతికథను మర లుదము.

శ్రీరాముఁడు మునుల కభయదానము చేయుట.

* శరభంగముని బ్రహ్మలోకమున కరిగినపిదప మును లందఱు వచ్చి శ్రీరాముని దర్శించిరి. అందు బ్రహ్మనఖసంభవులగు వైఖానసులును, బ్రహ్మరోమజనితులగు వాలఖిల్యులును, శరీరాంతర్భాగమును జలముచే సంక్షాళనము చేయు నలవాటుగల మునులును, సూర్యచంద్రులకిరణముల నాహారముగాఁ గైకొని కాలముపుచ్చువారును, శరీరమును బాషాణఘాతముల నొప్పించుకొనువారును, పర్ణభక్షకులును, ధాన్యములను దంతముల నమిలి పొట్టు వదలి గింజలు దిను

* ఇది యాఱవ సర్గమునఁ గలదు.

వారును, కంఠదఘ్న జలములనుండి తపము చేయువారును, శరీరమందే హృదయము మీఁదఁగాని, భుజముమీఁదఁగాని తలయుంచుకొని నిదురించువారును, శీతకాలమున బయలనుండి తపస్సుచేయువారును, జలము మాత్రమే త్రాగి యుండువారును, నిరాధారముగా నాకాశమున నుండువారును, భూశయనము చేయువారును, వ్రతముకొఱకు నిరంతరోపవాసము చేయుచునే యాహారము లేక యుండువారును, జితేంద్రియులును నార్ద్రవస్త్రధారులును బహువిధమంత్రజపము చేయువారును, వేదపారాయణపరాయణులును, గ్రీష్మర్తువునఁ బంచాగ్నిమధ్యమున నుండి తపముగావించువారు నుండిరి. శరభంగాశ్రమమున నుండు శ్రీరాముని దర్శించి యాతనితో మహారథా! దేవతల కింద్రుఁ డెట్లో యిక్ష్వాకువంశ సంభవులకు నీవు నట్లే ప్రధానుఁడవు భూమండలమున కెల్ల నాథుండవు. శరభంగు ననుగ్రహించుట విరాధుని సంహరించుట యను మహాకార్యముల చేత ముజ్జగములఁ బ్రఖ్యాతిఁ గాంచితివి. నీపితృభక్తి పరమపావనము. నీ ప్రతిజ్ఞ నిర్మలమైనది. ధర్మము నీయందుఁ గొఱఁత లేక నిలిచియున్నది. శరణ్యుఁడవగు నిన్నొక్కటి యాచింప వచ్చితిమి. నిన్ను శరణు వేఁడుటయే మాకు ఫలసిద్ధి. అయినను మాబాధలు విశేషించి యున్నందున విన్నవించుకొందుము క్షమింతువు గాక. మహాత్మా! ఆఱవపాలు పన్ను గ్రహించి ప్రజలను బుత్త్రులభంగి బోషింపనిరాజునకు మిగుల నధర్మము కలుగును. ప్రజలను న్యాయమార్గమునఁ బోషించురాజున కత్యంతకీర్తి కల్గును. తుది బ్రహ్మలోకమున నతఁడు సత్కృతుఁడై యుండును.

ఋషులమగు మేము ఫలమూలములు లాహారములుగా
నాచరించుధర్మమునందుఁ గూడ ధర్మాత్ముఁడగు రాజునకు నాల్గవ
భాగము కలదు. కాన మమ్ముఁ గూడఁ గాపాడవలసియే
యున్నది. ఈవచ్చినవానప్రస్థులంజూడుము. ప్రాయికముగా
నిందెల్లరు బ్రాహ్మణులే. నాథుఁడవై నీవుండియు నీరెల్లరు
దుర్భరబాధల పాలగుచున్నారు. వధింపఁబడుచున్నారే.
శ్రీరామా! కొంచెమావలకు రమ్ము ఆత్మధ్యాననిష్ఠులగు
మునులు రాక్షసులచే బహుభంగులం జంపఁబడిరి వారి
దేహములు పడియున్నవి చూడుమా. రాక్షసులు చెలరేఁగి
పంపాసరోవరమందాకినీతీరవాసులగుమునులను జిత్రకూట
వాసులను భయంకరముగా హింసించుచున్నారు. వారిదుష్కృ
త్యములు భరింపరానివిగా నున్నవి. శ్రీరామా! అకారణ
మున మేమందఱము రక్షణార్థము సర్వశరణ్యుఁడవగు నిన్ను
శరణు వేఁడుచున్నవారము. మమ్ము రాక్షసులు వధింపక
యుండఁ గాపాడుము. వీరాగ్రణీ! నీకంటె మాకు గత్యంతర
మెచ్చటను గానఁబడదు. ఈబాధలనుండి తొలఁగించి
మమ్మెల్ల రక్షింపుమని యభ్యర్థించిరి. ధార్మికోత్తముఁడగు
శ్రీరామచంద్రుఁడు తపోధనుల పలుకు లాలకించి వారలం
గని మహాత్ములారా! నన్నింతగా ప్రార్థింపనేల? ఈకార్య
మొనరింపుమని యాజ్ఞాపింపుఁడు, ప్రార్థింపకుఁడు. రాక్షసబాధల
నుండి మమ్ముఁ దొలఁగించునది నాకృత్యమే. నే నందులకే
యడవికి రావలసివచ్చినది. దైవికముగాఁ దండ్రిమాటను
బాలింపవలసి రాఁగా నానెపమున మీకార్యమును దీసి నెఱ
వేర్పఁ గాంక్షించియే వనమున కరుగుదెంచితిని. అందు నిచ్చట
కేతెంచుట యందులకే. నే నిందుందును. మీకు మేలు కలు

గును. తపస్విజనవిరోధులగు రాక్షసులఁ జంపఁ గోరు చున్నాను. నావీర్యమును నాతమ్ముని శౌర్యమును దపోధను లెల్లరుఁ గనుఁగొందురుగాక. ఇట్టులా రామమూర్తి వారల కభయ మొసంగి లక్ష్మణుని సీతాదేవిం గూడి సుతీక్ష్ణముని యుండుచోటికిం బోయెను.

మహామతులారా! ఈభాగమున శ్రీరామమూర్తి తన యవతారఫలమును దేటపఱచెను. మహర్షులు భగవంతుని దర్శించి తమయాపత్సంతతుల విన్నవించుకొనిరి. కావున నీభాగమున ననేకవిషయములు పరిశీలింపఁదగినవి కలవు.

"వైఖానసా వాలఖిల్యాస్సంప్రక్షాళా మరీచిపాః,
అశ్మకుట్టాశ్చ బహవః పత్రాహారాశ్చ ధార్మికాః. ౨
దంతోలూఖలినశ్చైవ తథైవోన్మజ్జకాః పరే,
గాత్రశయ్యా అశయ్యాశ్చ తథైవాభ్రావకాశకాః. ౩
మునయస్సలిలాహారా వాయుభక్షా స్తథాపరే,
ఆకాశనిలయాశ్చైవ తథా స్థండిలశాయినః. ౪
వ్రతోపవాసినో దాంతా స్తథార్ద్రపటవాససః,
సజపాశ్చ తపోనిత్యా స్తథా పంచతపోఽన్వితాః. ౫
సర్వే బ్రాహ్మ్యా శ్రియా జుష్టా దృఢయోగాస్సమాహితాః,
శరభంగాశ్రమే రామ మభిజగ్ముశ్చ తాపసాః." ౬

అని మూలము.

వైఖానసులు లోనగువారు లరుదెంచి శ్రీరాముని దర్శించిరి. వీరెల్లరు మునిశబ్దమున కర్హులే. కాని బహు విధతపోభేదములఁ బరమేశ్వరు నారాధించువారని మన మూహింపవలయును. ఇందేది యుత్తమమార్గ మనునదియే

యుట విమర్శింపఁదగినవిషయము. యోగము లనేక ఫలము లుగ నుండును. వారివారి కర్మానుసారముగ నాయాయి ఫలములు వారలకు నిష్టపడును. అన్ని వ్రతము లందఱకు నిష్టపడవు. కర్మానుసారమే వ్రతాసక్తియుఁ గలుగునని యింతటి సారము. వైఖానసులనఁగా బ్రహ్మనఖములనుండి పుట్టినవారనునర్థము సాధారణము.

"అకృష్టపచ్యౌషధీభి ర్గ్రామబహిష్కృతాభిరగ్నిహోత్రాది సంస్థితః"

అని సర్వతంత్రసిద్ధాంతపదార్థలక్షణసంగ్రహమునఁ గలదు. తమయంతనే మొలిచి పెరిగిన యడవియందుఁ గలయోషధులచే నగ్నిహోత్రాదికర్మముల నాచరించు వానప్రస్థులని తాత్పర్యము. "విఖనసం బ్రాహ్మణం వేత్తి తేనాసౌ వైఖానసః. వానప్రస్థః." అని శబ్దకల్పద్రుమము. "విఖనసామునినా ప్రోక్తం సూత్ర మధికృత్య తన్మార్గానుసారిణో వైఖానసాః" అని మహేశ్వరతీర్థులవ్యాఖ్య. సత్కృత్యనిరతులు నగరములనుండి సంసారమును త్యజించువారని దీనిభావము. తపోనిరతులని సారము. వానప్రస్థాశ్రమధర్మములు నడుపునట్టి వారు కారు. అందొక తెగవారు. వీరని మనము గ్రహింపవలయు. ఏలయనఁగా వరుసగా బ్రహ్మచర్య గృహస్థాశ్రమములు నడపి మూఁడవదగు వానప్రస్థాశ్రమమును నడపువారు వీరు కారు. తపోనిరతులు. కర్మానుష్ఠానతత్పరులుగ నుందురు. కొంద ఱగ్నిహోత్రాదులను గాని కేవలతపోనిరతులుగాని వారు కలరు. వారు మును లనఁబడుదురు. వీరును క్రమముగ మునులగుదురు. అని మన మెఱుంగవలయును.

"న ఫాలకృష్టమశ్నీయా దుత్సృష్టమపి కేనచిత్,

న గ్రామజాతాన్యార్తోఽపి మూలాని చ ఫలాని చ. ౧౬
అగ్నిపక్వాశనో వా స్యాత్కాలపక్వభుగేవ వా,
అశ్మకుట్టో భవేద్వాపి దంతోలూఖలికోఽపి వా. ౧౭
సద్యః ప్రక్షాలకో వా స్యాన్మాససంచయికోఽపి వా,
షణ్మాసనిచయో వా స్యాత్సమానిచయ ఏవ వా. ౧౮
నక్తం చాన్నం సమశ్నీయాద్దివావాహృత్య శక్తితః,
చతుర్థకాలికో వా స్యాత్స్యాద్వాప్యష్టమకాలికః. ౧౯
చాంద్రాయణవిధానైర్వా శుక్లకృష్ణే చ వర్తయేత్,
పక్షాంతయోర్వాప్యశ్నీయాద్యవాగూం క్వథితాం సకృత్. ౨౦
పుష్పమూలఫలైర్వాపి కేవలైర్వర్తయేత్సదా,
కాలపక్వైస్స్వయం శీర్ణైర్వైఖానసమతే స్థితః. ౨౧
భూమౌ విపరివర్తేత తిష్ఠేద్వా ప్రపదైర్దినం,
స్థానాసనాభ్యాం విహరేత్సవనేషూపయన్నపః. ౨౨
గ్రీష్మే పంచతపాస్తు స్యాద్వర్షా స్వభ్రావకాశికః,
ఆర్ద్రవాసాస్తు హేమంతే క్రమశో వర్ధయంస్తపః. ౨౩
ఉపస్పృశం స్త్రిషవణం పితౄన్ దేవాంశ్చ తర్పయేత్,
తపశ్చరం శ్చోగ్రతరం శోషయే ద్దేహమాత్మనః. ౨౪
అగ్నీనాత్మని వైతానాన్ సమారోప్య యథావిధి,
అనగ్ని రనికేతస్స్యాన్ముని ర్మూలఫలాశనః." ౨౫

మను. ౬ అధ్యా.

"దాంతస్త్రిషవణస్నాయీ నివృత్తశ్చ ప్రతిగ్రహాత్,
స్వాధ్యాయవాన్ దానశీలః సర్వసత్త్వహితే రతః. ౪౮
దంతోలూఖలికః కాలపక్వాశీ వాశ్మకుట్టకః,
శ్రౌతం స్మార్తం ఫలస్నేహైః కర్మ కుర్యాత్తథాక్రియాః. ౪౯
చాంద్రాయణై ర్నయేత్కాలం కృచ్ఛ్రైర్వా వర్తయేత్సదా,

పక్షే గతే వాప్యశ్నీయా స్నానేవాహనివా గతే.   ౫౦
యః కంటకైర్వితుదతి చందనైర్యశ్చ లింపతి,
అక్రుద్ధోఽపరితుష్టశ్చ సమస్తస్య చ తస్య చ."   ౫౩
యాజ్ఞవల్క్యము. ప్రాయశ్చిత్తకాండము.

అను నీ స్మృతులవాక్యములు పైనివ్రాసినభావమునే తెలుపును. వీనిభావ మేమని విచారింతము. మానవుఁడు తొలుదొలుత ఫలమునుగోరియే కర్మముల నాచరించును. సత్కర్మాచరణమునఁ గ్రమముగా ఫలాకాంక్ష నశించును. ఫలాభిసంధిరహితముగా లోకోపదేశార్థము సత్కర్మములను జేయునూహ కలుగును. కొంతకాల మట్లు లాచరించుచు సర్వసంగపరిత్యాగము చేయుశక్తి గలుగ నిస్సంగుఁడై

"సర్వభూతస్థమాత్మానం సర్వభూతాని చాత్మని,
ఈక్షతే యోగయుక్తాత్మా సర్వత్ర సమదర్శనః.

అను గీతాశాస్త్రముచొప్పున సర్వకర్మాచరణఫలభూతమగు సమదర్శనత్వమునకుఁ బాత్రుఁడగును. ఒక్కజన్మమున నింతటిజ్ఞానము కొందఱకుం గలుగకపోనచ్చును. జన్మాంతరమున నదియు లభించును. కాని చేసినకృషిమాత్రము వ్యర్థము కాదు. ఈవైఖానసులు లోనగువారు కర్మఠు లనంబడుదురు. పూర్ణజ్ఞానము కలవారు కారు. అది లభించుటకే తమతమ యోగ్యత ననుసరించి పాటుపడు వారు.

దీనిసార మేమి? శ్రీరాముని దర్శించినవారెల్ల ననేకవిధములగునియమములకు లోనై కర్మముల నాచరించువారు. ఇందేది యుత్తమ మనుప్రశ్నము చేయరాదు. వారివారి కర్మము ననుసరించి యొక్కొక్కటి వారికి హితముగాఁ

దోఁచును. కాని తమకు హితముగఁ దోఁచినదియే యంద ఱకు హితముగఁ దోఁచునని భావింపరాదు. ఇతరుల కింకొక మార్గము హితముగఁ దోఁచునని బుద్ధిమంతుఁ డూహింప వలయును. ఏమార్గమైనను సమానమే. యథావిధిగ నద్దానినే యనుసరించిన ఫలము గలుగును. ఉద్దేశము మంచిదిదైన నేది యైననేమి? ఫలము సమానమే. పౌండరీకమను యజ్ఞవిశేష మును ఫలమును గోరక చేయుసద్బ్రాహ్మణునకును, అశ్వ మేధము నొనరించురాజునకు, కల్లమున భక్తిశ్రద్ధలచే యథాశక్తిన్యాయము ననుసరించి ధాన్యదానము చేయు శూద్రునకు భగవదనుగ్రహరూపఫలము సమానముగనే కలుగును. ఇందేదిగాని భక్తిశ్రద్ధలులేక యాచరింపఁబడు నేని నిష్ఫలమే యగును గదా. ఇట్లనుటంజేసి యెవ్వారు భక్తి శ్రద్ధలచేఁ దమశక్తి ననుసరించి భగవంతు నారాధించిన నతని కరుణకుం బాత్రులగుదురని యెఱుంగవలయు ననునదియే ముఖ్యము.

పూర్వ మెవ్వారుగాని విగ్రహమును బూజించువారు మునులలో లేరని తేలెడిని. కర్మరూపమున భగవంతు నారా ధించుచుఁ గ్రమముగా జ్ఞానము పూర్ణము కాఁగా మానస వీథిని బ్రహ్మమును నెలకొల్పి తద్దర్శనమున నవ్యయానందము ననుభవించు చుందురనియే స్పష్టమగును. అట్టిమార్గమునఁ బ్రవర్తించువారు తక్కువ కాఁగా ననఁగాఁ బామరులసంఖ్య వృద్ధికాఁగా విగ్రహపూజ యారంభింపఁబడి దానియందైనను శ్రద్ధాభక్తులు కుదిరినఁ బురోవృద్ధి కది దారిచూపునని యూహించి పెద్దలు దేవాలయముల నిర్మించిరని యూహింపఁ దగును. ఇపు డదియే ప్రధానమై పురోవృద్ధిమార్గమను

మాట విస్మృతిగాంచ నవకాశమిచ్చుచున్నది. విగ్రహార్చన మే ప్రధానమని బోధించు కపటనాటకసూత్రధారులు వృద్ధిగనిరి. వారివలనఁ గలుగుచుండు చెడుగు లసంఖ్యలు కాని యవియే తరణోపాయములని భావించువార లెంతపామరులో వేఱుగాఁ జెప్పవలయునా ? భక్తిమార్గము లనేకవిధములున్న నందు

"మహాత్మానస్తు మాం పార్థ దైవీం ప్రకృతిమాశ్రితాః,
భజంత్యనన్యమనసో జ్ఞాత్వా భూతాది మవ్యయం. ౧౩
సతతం కీర్తయంతో మాం యతంతశ్చ దృఢవ్రతాః,
నమస్యంతశ్చ మాం భక్త్యా నిత్యయుక్తా ఉపాసతే. ౧౪
జ్ఞానయజ్ఞేన చాప్యన్యే యజంతో మాముపాసతే,
ఏకత్వేన పృథక్త్వేన బహుధా విశ్వతోముఖం. ౧౫
అహం క్రతురహం యజ్ఞస్స్వధాహ మహమౌషధం,
మంత్రోఽహ మహమేవాజ్య మహమగ్నిరహం హుతం. ౧౬
... ...
యత్కరోషి యదశ్నాసి యజ్జుహోషి దదాసి యత్,
యత్తపస్యసి కౌంతేయ తత్కురుష్వ మదర్పణం. ౨౭ గీ. ౯ అ.

అను నీశ్రీకృష్ణోక్తి ననుసరించి సర్వదేవతామయునిగా నభీష్టదైవమును ధ్యానించు టుత్తమమని గ్రహింపవలయును. మార్గభేదము లెన్నియున్న గమ్యస్థాన మొక్కఁడే యగుట నెవరి కేది రుచించునో దానినే యాతఁడు పాటింపవచ్చును. దానినే శ్రద్ధాభక్తులతో నాశ్రయించిన ఫలము సమానమే. అను నీవిషయము శ్రీరామాయణభాగమునుండి తెలియును. ఎన్నెన్నియో భేదములగు వ్రతము లాచరించు మునులకు భగవంతుఁడు దర్శన మొసంగెను. ఎల్లరకు నారామమూర్తి సమానులే. కాని శ్రీరామదర్శనజనితఫలము వారందఱును

సమానము కాదు. అయ్యది వారివారిభక్తిపై నాధారపడి యుండును. ఎల్లరు దృఢభక్తులే యైనఁ దత్ఫలముకూడ సమానమే యగును సామాన్యధర్మములకన్న విశేషధర్మము లుత్తమములు. ఇందుల కొక్కయుదాహరణము నాలకింపుఁడు. తడిబట్ట కట్టుకొనుట యనాచారము. దశవిధనగ్నులలో (దిగంబరులలో) నతఁడు నొక్కఁడు. అయ్యది విశేషవిధి ననుసరించి సదాచారమగును. "ఆర్ద్రవాసాస్తు హేమంతే" అనుమనుస్మృతివాక్యమును బరికింపుఁడు. హేమంతర్తువునందుఁ దడిబట్టగట్టుకొని భగవంతు నారాధింపవలెను అనఁగా భావమేమి? దిగంబరుఁడై భగవంతు నారాధించుటుత్తమము కాఁగా నితరకాలముల నయ్యది సదాచార మేల కాదు? ఇందలిసార మే మనఁగా శరీరకష్టములను మఱచి మనస్సు సత్కార్యాచరణమునకుఁ గడంగవలయును. అపుడే తన్మయత్వము సిద్ధించును. సామాన్యశాస్త్రము ననుసరించిన నయ్యది దురాచారమే యనవచ్చును. కాన యట్లనరాదు.

"త్వా మాసాద్య మహాత్మానం ధర్మజ్ఞం ధర్మవత్సలం,
అర్థిత్వా న్నాథవక్ష్యామ స్తచ్చ నః క్షంతుమర్హసి." ౧౦

అని మూలము. ఇది యామునులమాటలు. దివ్యదృష్టిగలవారలుగాన మునులు శ్రీరాముని భగవంతునిగా నెఱింగియు మే మొక్కటి కోరుదుము. అది యపరాధమే యగును. ఐనను క్షమింపుమనిరి. ఇందపరాధ మేది? సర్వజ్ఞుఁడు భగవంతుఁడు కదా. ఎవ్వరెవ్వరి కేదేది కావలయునో యాతఁ డెఱుంగును. అట్టివానిని మరల నడుగు టేల? ఇదియే యిందలియపరాధము. అనఁగా నో శ్రీరామా! నీవు భగవంతుఁడవు. మాకొఱంతలు

దీర్చి యనఁగా దుష్టదానవుల సంహరించి తన్మూలమున నధర్మము నడంచి ధర్మము నుద్ధరింపనే యవతరించితివని భావము. అట్టి నీమ్రోల నిలువఁబడుటయే (సత్సు కార్యవతాంపుంసాంమలమే వాగ్రతస్స్థితిః అనున్యాయము ననుసరించుటయే) చాలును. అది చాలక నిన్నడుగుట నీసర్వజ్ఞత్వము నడంచినట్లగును. ఇంతకంటె మహాపరాధమేది? కావున దానిని క్షమింపుమనిరి. ఈవిషయమునే శ్రీశంకరభగవత్పాదులు

“త్వద్యాత్రయా సర్వగతాహతా తే ధ్యానేన చేతః పరతాహతా తే,
స్తుత్యానయా వాక్పరతాహతా తే క్షమస్వ శంభో త్రివిధాపరాధమ్.”

అనుదాని మూలమునఁ దేటపఱచిరి. పురుషప్రయత్నము చేయక భగవంతుఁడు ఫలము నీఁబూనఁడనియు నయ్యది న్యాయ్యముగ నుండవలయుననియు నీభాగమునుండి తేలెడి సారమని మన మూహింపవలయును. ఈమునులు ముముక్షువులే యైనను లోకోపకారమునకై యిట్లు ప్రార్థించిరనియు మన మెఱుంగుట తెఱంగు.

“సోఽయం బ్రాహ్మణభూయిష్ఠో వానప్రస్థగణో మహాన్,
త్వన్నాథో నాథవద్రామ రాక్షసై ర్బాధ్యతే భృశం. ౧౫
ఏహి పశ్య శరీరాణి మునీనాం భావితాత్మనాం,
హతానాం రాక్షసైర్ఘోరై ర్బహూనాం బహుధా వనే. ౧౬
పంపానదీనివాసానా మను మందాకినీమపి,
చిత్రకూటాలయానాం చ క్రియతే కదనం మహత్. ౧౭
ఏవం వయం న మృష్యామో విప్రకారం తపస్వినాం,
క్రియమాణం వనే ఘోరం రక్షోభి ర్భీమకర్మభిః. ౧౮
తతస్త్వాం శరణార్థం చ శరణ్యం సముపస్థితాః,
పరిపాలయ నో రామ వధ్యమానా న్నిశాచరైః. ౧౯

పరా త్వత్తో గతిర్వీర పృథివ్యాం నోపపద్యతే,
పరిపాలయ నస్సర్వాన్ రాక్షసేభ్యో నృపాత్మజ." ౨౦

అని మూలము. ఇందలిచరిత్రవిషయము మనకిపు డావశ్యకము. రక్కసులు పంపామందాకినీచిత్రకూటాదిప్రాంతముల నివసించినమునులను వధించిరి. ఆకళేబరము లందందుఁ గనఁబడుచుండెను. వానిని శ్రీరామునకుం గనఁబఱచిరి. అనఁగా రక్కసులు మునులను జంపుట మాంసలోభమునఁ గాదనియు నీర్ష్యచేతనే యనియు నాయీర్ష్య మునులమూలమునఁ దమకు విరోధులగుదేవతలకు బలముగలుగుచున్న దనుకారణముననే యనియు భావము. మునులం జంపి విసరివైవఁగా నాకళేబరము లందందుఁ బడియుండెను. అట్టియన్యాయప్రవర్తకులం బొలియింపుమా యని శ్రీరాముని బ్రార్థించిరి. నీకంటె నుత్కృష్టగతి వేఱొండు లేదనిరి. అనఁగా భూభారహరణధర్మసంస్థాపనార్థ మవతరించిన సగుణబ్రహ్మము వీవే యని వారిభావము. ప్రకృతిపురుషులకంటె వేఱొకయుత్తమరక్షకస్థానమే లేదని దీనిహృదయము.

రామాయణము భారతమునకుఁ బిదప జరగినకథను దెల్పునన్న వాద మొక్కఁడందందు మ్రోఁగెడిని. ఇట్టి దుష్కార్యములు మహాభారతకాలమునఁ దఱచుగా లేవనవలయును. అప్పుడును గొలఁదిగ రక్కసు లుండిరి. మానవులను వారును జంపి భక్షించుచుండిరి కాని ధర్మధ్వంసనార్థము మానవవర్యుల వధించువారు కారని సామాన్యదృష్టిం బలుకవచ్చును. రామాయణకాలమునఁ జిత్రకూటము మహారణ్యమధ్యస్థము. ప్రయాగము నగరము కాదు. కేవల భరద్వాజాశ్రమమే. భారతకాలమునఁ బ్రయాగాదులు నగరములు.

దండకారణ్యము దేశముగ మార్పునొందియుండెను. కావున రామాయణకథాకాలము ప్రాచీనమనియే తేలెడిని. ఏవో నాలుగుయుక్తులు పన్నినంతమాత్రమున నిట్టివిషయములు సిద్ధాంతములు కానేరవు. శ్రీరామాయణకాలమున మహారణ్యములు మహర్షిభూయిష్ఠములై యుండె ననువిషయము మనము మఱువరాదు. వారిధర్మకార్యములను రూపుమాపఁగోరి రక్కసులు వేనవేలు దండకారణ్యమున నుండిరి. జనస్థానమన్న నదియేకదా. అరణ్యములు దేశములుగా మాఱుట స్వభావముగాని దేశము లరణ్యములుగా మాఱుట స్వభావ మనరాదు. హాతవాదులు ప్రాచీనౌన్నత్యవిషయకవార్తాద్వేషులు దేశము లరణ్యములే యగునన్నచో మనపంటివా రూరకుండవలసినదేకాని బదులు పలుకరాదు. రాజమూలమున నే యాకాలపుఁ బ్రజలు తమయిక్కట్టులఁ దీర్చుకొనుచుండిరి. అనఁగా రాజభక్తిప్రపూర్ణహృదయులే యాకాలపు మానవులని భావము. బహునాయకత్వ మప్పటివారికి రుచింపదనియుఁ దేటపడును. కావుననే వారు నిశ్చింతముగ నుండఁగల్గిరి.

"పరా త్వత్తో గతిర్వీర పృథివ్యాం నోపపద్యతే"

ఈభూలోకమున నీకన్న నుత్కృష్టశరణ్యము వేఱొండు లేదు. అనఁగా నిన్నారాధించుటకంటె నుత్తమకర్మము వేఱొండు లేదని తాత్పర్యము ఇయ్యది "యజ్ఞానాం జపయజ్ఞోఽస్మి" అన్నగీతావాక్యమునర్థమునే తెలుపుచున్నది. నిన్నుపాసించుటయే యత్యుత్తమమార్గమని సారము. "నృపాత్మజ, వీర" అను రెండువిశేషణములు మునులుపయోగించిరి.

ఏల? రాజపుత్త్రుఁడవుగా నవతరించి పరాక్రమమును జూపక యూరకుండరాదని మునులు హెచ్చరించిరి. పరాక్రమము ప్రదర్శించుకాల మాసన్నమైనదని దీనిహృదయము.

"నైవమర్హథ మాం వక్తు మాజ్ఞప్తోఽహం తపస్వినాం,
కేవలేనాత్మకార్యేణ ప్రవేష్టవ్యం మయా వనం. ౨౨
విప్రకారమపాక్రష్టుం రాక్షసై ర్భవతామిమం,
పితుస్తు నిర్దేశకరః ప్రవిష్టోఽహమిదం వనం. ౨౩
భవతామర్థసిద్ధ్యర్థ మాగతోఽహం యదృచ్ఛయా,
తస్య మేఽయం వనేవాసో భవిష్యతి మహాఫలః. ౨౪
తపస్వినాం రణే శత్రూన్ హంతుమిచ్ఛామి రాక్షసాన్,
పశ్యంతు వీర్యమృషయ స్సభ్రాతుర్మే తపోధనాః." ౨౫

అని మూలము. ఇది శ్రీరాముఁడు మునుల కొసఁగినయభయ ప్రదానము. మునులారా! నాకార్యము కొఱకుఁగా నిచ్చటికి రాలేదు. నాకుఁ గోరఁదగిన దేదియు లేదని భావము. తపోనిరతులకుఁ గలుగు నపకారములఁ దొలఁగించుటకే. తండ్రి యాజ్ఞను సాగించుట యొకవ్యాజము. తన్మూలమున ధర్మద్వేషుల నిర్మూలించుటకే వచ్చితిని. అందు నీయడవియందే వసింతును. దాన మహాఫలము మీకుఁ గలుగఁగలదు. నాపౌరుషమును జూతురుగాక. సీతాపహరణము కాఁగా రక్కసుల నిర్మూలింతునన్నభావ మీవాక్యములచే సూచింపఁబడినది. సీతాపహరణమే నాపౌరుషప్రదర్శనమునకు మూలము. ప్రకృతిమూలముననే నాకార్యములు సాగునని సారము.

"పరిత్రాణాయ సాధూనాం వినాశాయ చ దుష్కృతాం,
ధర్మసంస్థాపనార్థాయ సంభవామి యుగేయుగే."

అన్నది కదా భగవంతుని ప్రతిజ్ఞ. అదియే యిందును గలదు. నిస్సంగుఁడనైనను బ్రకృతింగూడి మహాకార్యములు చేయువాఁడననియు నాకార్య మీయరణ్యమున నుండుటం జేసి సాగఁగలదనియు నవ్వల నాచేయు శత్రుధ్వంసనము మీరే చూతురుగదా యనియు నిందుఁగల సారతరార్థము. ఉపాసకుఁడు రూపనామక్రియావంతునిగ భగవంతు నారాధింపవలయు ననుభావ మీమూలమున మనము గ్రహింపవలయును. ఈవిషయమునే శ్రీశంకరభగవత్పాదులు

"శివశ్శక్త్యా యుక్తో యది భవతి శక్తః ప్రభవితుం
న చేదేవం దేవో న ఖలు కుశలస్స్పందితుమపి,
అతస్త్వామారాధ్యాం హరిహరవిరించాదిభిరపి
ప్రణంతుం స్తోతుం వా కథమకృతపుణ్యః ప్రభవతి.
త్వదన్యః పాణిభ్యా మభయవరదో దైవతగణ
స్త్వమేకా నైవాసి ప్రకటితవరాభీత్యభినయా,
భయాత్త్రాతుం దాతుం ఫలమపి చ వాంఛాసమధికం
శరణ్యే లోకానాం తవ హి చరణావేవ నిపుణౌ."

అను నీశ్లోకములమూలమునఁ దేటపఱచిరి. ప్రకృతి నుపాసించుటయే భగవంతు నారాధించుట యనియు వేఱుగా వారినిరువురి నుపాసించుట కవకాశమే లేదని ప్రకృతిపురుషుల వేఱుచేయ సాధ్యమే కాదనియు సారము.

"వాగర్థావివ సంపృక్తౌ వాగర్థప్రతిపత్తయే,
జగతః పితరౌ వందే పార్వతీపరమేశ్వరౌ."

అని కాళిదాసమహాకవియు స్పష్టపఱచెను. ఇట్టు లీసర్గమున భగవంతునాశయ మిట్టిదని గ్రహింపందగును. ఇఁకఁ దరువాతి చరిత్రము నరయుదము.

శ్రీరాముఁడు సుతీక్ష్ణమునిం గాంచుట.

* శ్రీరాముఁ డామునులంగూడి సుతీక్ష్ణముని యాశ్రమమునకుం బోవుచు జలములు నిండఁగలిగిన పెక్కుమహానదుల నుత్తరించి యొకపర్వతమును దాని చెంతనున్న మహారణ్యమును జూచెను. పూవులు పండ్లు నిండియుండఁ గనంబడు మహావృక్షములం గాంచుచుఁ బోయిపోయి వల్కలములు వరుసఁగాఁ గట్టియున్న యాశ్రమము నాయడవియం దొకభాగమునఁ గాంచెను. అందు సుఖాసీనుఁడై యున్న ముని రామునకుం గనంబడియెను. అభ్యంగాది సంస్కారములు లేమి నాతని దేహము దుమ్ముఁగప్ప జడలు కనఁబడ నుండెను. వృద్ధువగుట నమ్ముని కన్నులు తెలియరామి నూరకుండఁగా రాముఁడు విధిమంతముగా నమ్మునితో మహానుభావా! తపోధనా! నేను శ్రీరాముఁడను. నిన్ను దర్శింప నరుదెంచితిని. నమస్కరించుచున్నాఁడ నని మ్రొక్కెను. ధర్మజ్ఞుఁ డగునాముని ధార్మికోత్తముఁ డగురాముని గాంచి కౌఁగిలించుకొని వీరవర్యా! శ్రీరామచంద్రా! నీకు స్వాగతము. నీయాగమనమున నీ యాశ్రమము నాథవంతము. నీ వరుదెంతువని నిన్ను దర్శింతునని నేను సదా నిన్నే ధ్యానించుచు వేచియున్నవాఁడను. నీదర్శనమగునని యే శరీరమును వదలకయున్నవాఁడను. చిత్రకూటమును నీవు చేరిన దాదిగా నీవార్త నాలకించుచున్నవాఁడను. నాస్వర్గగమన ప్రసక్తి నాలకింపుము. శరభంగమునికొఱకు వచ్చినయింద్రుఁడు నన్నుఁ జూడ వచ్చి పుణ్యకర్మములచేత సమస్తలోక

* ఇది యేడవసర్గమునఁ గలదు.

ములు జయింపఁబడినవని నాకుం దెల్పి పోయెను. శ్రీరామా! నా ప్రసాదమున నీవు సీతను సౌమిత్రినిఁగూడి తపస్సమార్జితములగు నాలోకములందు సుఖముగాఁ గ్రీడింపుమని ప్రార్థించెను.

శ్రీరాముఁ డామహామునిం గాంచి నేను నాయంతన లోకముల నార్జించుకొనియెదను. కాని యీయడవియందు మాకు నివసింపఁదగినచోటునుమాత్రము నీవు నిర్దేశింపందగుదువు. శరభంగమునివరుఁడు మీయోగ్యతను దెలిపెను. అనఁగానే మహానందమున మునిఁగి మంచిమాటలతో మహానుభావా! ఇందుఁ బెక్కండ్రుమును లుందురు. ఫలమూలములు వలసినన్ని కలవు. ఇది గుణవంతమగు నాశ్రమము. ఇందే యుండుము. విఖ్యాతిం గాంచిన యో శ్రీరామా! మృగములు గుంపులుగాఁ జేరి భయంపడక యీయాశ్రమమునఁ దిరుగుచు వింతవింతరంగులుగల తమ శరీరములచే మాకెంతో యాసలు గల్గించి మాసమాధికి భంగము కల్గించుచుండును. ఈమృగబాధతప్ప వేఱొండుబాధ యిందు లేదు. అనఁగా శ్రీరామమూర్తి కోదండము సజ్యముచేసి మునివర్యా! నే నిందే యుండినయెడల మృగములు రాఁగా వధింతును. దాన నీకు విషాదము కలుగకమానదు. నే నపరాధినగుదును. అది నాకు మహాకష్టము గాదా. కాన నిందుఁ జాలకాలము నివసింపఁదలంపను. అని యమ్ముని యనుమతి నొంది సంధ్య నుపాసింప నందలి సరోవరము చెంతకుంబోయి జపించుచుఁ బిదప నాయాశ్రమమున నారాత్రి సీతాసౌమిత్రులం గలిసి నివసించెను. రాత్రి యరుదెంచెను. మహామునియు వారల బహూకరించి మునిజనయోగ్యములగు ఫలమూలములను దానే యార్జించి వారికి నొసంగెను.

మహాత్ములారా! ఇందలివిశేషముల నరయుదము.

"ప్రతీక్షమాణస్త్వామేవ నారోహేఽహం మహాయశః,
దేవలోకమితో వీర దేహం త్యక్త్వా మహీతలే.
చిత్రకూట ముపాదాయ రాజ్యభ్రష్టోఽసి మే శ్రుతః,"

అను నీమూలము సుతీక్ష్ణమునివాక్యంతతికలది. చిత్రకూటము చేరినదిమొదలు నీరాజ్యభ్రంశమును విన్నాఁడను. అనఁగాఁ గోసలదేశము పొలిమేర చిత్రకూటముదనుకనని యర్థముకదా. రాజ్యభ్రంశము రాజ్యమును వదలి యన్యరాష్ట్రమునఁ బ్రవేశించుట యనికదా భావము. పాంచభౌతిక శరీరమును వదలి స్వర్గమున కరుగ మాని నీరాకనే వేచియున్నాఁడను. అనఁగా నాయురంతము పామరులకుంబోలె యోగులకు లేదనియు వారెంతకాలమైన శరీరమున నసువిసరమును నిలుపుకొనఁజాలుదురనియు భావము. కావుననే "తస్మాద్యోగీ భవార్జున" అని శ్రీకృష్ణమూర్తి తెలిపెను. యోగమహాత్వమపారమని యిందుమూలమున మన మెఱుంగవలయును. నిన్ను దర్శించి పిదప శరీరమును వదలఁ దలఁచియున్నాఁడను. అనఁగా స్వర్గసుఖము నీదర్శనజనితమహానందానుభవమునకంటె నల్పమని భావము ఉపాసకుఁడు స్వేష్టదేవతాసాక్షాత్కారమే తపస్సిద్ధియని భావించును. తన యిష్టదేవతాదర్శనమే మహానందజనకము ఈయానంద మవిచ్ఛిన్నము. స్వర్గవాసానంద మల్పకాలికము. కావున జ్ఞానులెందుండిన నానందమునే యనుభవింపఁజాలుదురు. అజ్ఞానులు స్వర్గమునే కోరుదురు. ఫలాభిరహిత సత్కర్మానుష్ఠానమే సంతృప్తిని మహానందమును గల్పించునని మన కీభాగము తెల్పుచున్నది. సత్కర్మములనఁగా విధివిహితములని యర్థము.

అంతియకాని తమకు బాగని తోఁచినవి కావు. అందు జపయజ్ఞము ముఖ్యతమమని గీతోపనిషత్తు బోధించుచున్నది కదా. కాయికములగు కర్మములకంటె మానసికములగు కర్మము లుత్తమములనియే యిట సారము. కాఁబట్టియే విగ్రహారాధనము లోనగునవి యల్పతమ ఫలదములనియు మానసికపూజాదు లుత్తమోత్తమఫలదంబులనియు భగవంతుఁడు వాక్రుచ్చెను.

"ధ్యానేనేత్థం సుతీవ్రేణయుంజతో యోగినో మనః,
సంయాస్యత్యాశు నిర్వాణం ద్రవ్యజ్ఞానక్రియాభ్రమః." ౪౬

శ్రీ భాగ. ౧౧ స్కం. ౧౪ అధ్యా.

"నిర్విణ్ణానాం జ్ఞానయోగోన్యాసినా మిహ కర్మసు,
తేష్వనిర్విణ్ణచిత్తానాం కర్మయోగస్తు కామినాం. ౭
యదృచ్ఛయా మత్కథాదౌ జాతశ్రద్ధస్తు యః పుమాన్,
న నిర్విణ్ణో నాతిసక్తో భక్తి యోగోఽస్యసిద్ధిదః. ౮
తావత్కర్మాణి కుర్వీత న నిర్విద్యేత యావతా,
మత్కథాశ్రవణాదౌ వా శ్రద్ధా యావన్న జాయతే." ౯

శ్రీ భాగ. ౧౧ స్కం.

ఈప్రమాణములు పైనవ్రాసినభావమును దృఢపఱచుచున్నవి కదా.

"ఉపాసకానాం కార్యార్థం బ్రహ్మణో రూపకల్పనా"

అనువాక్యము భగవంతునియాకారమహత్త్వమును దెలుపును. ఈప్రమాణములన్నియు ధ్యానయోగ ముత్తమమనియు నెవ్వఁడేరూపమున భగవంతుని ధ్యానించినను దద్రూపమున నతనికిం బ్రత్యక్షమగుననియు సిద్ధాంతము

చేయుచున్నవి. వైకుంఠమే భగవంతునకు స్థానమనువాదము దుర్వాదమని తెలుపుటకే యిన్నిపురాణములు మహర్షిప్రణీతములయ్యెననియు సర్వలోకములాపరాత్పరునకు నివాసస్థానములే యనియు సర్వభూతముల నాతని తేజస్సు గలదనియు మన మెఱింగిన మతద్వేషముల కించుకంతయే నవకాశము గలుగదు.

"తేషు దేవర్షిజుష్టేషు జితేషు తపసా మయా,
మత్ప్రసాదా త్సభార్య స్త్వం విహరస్వ సలక్ష్మణః. ౧౩
అహమేవాహరిష్యామి స్వయంలోకాన్ మహామునే,
ఆవాసం త్వహమిచ్ఛామి ప్రదిష్టమిహ కాననే." ౧౪

అని మూలము. ఇయ్యది ముని సర్వకర్మములను భగవంతున కర్పించుట. వానిని భగవంతుఁ డంగీకరించుట యను కార్యమును దెలుపుచున్నది.

"చేతసా సర్వకర్మాణి మయి సన్న్యస్య మత్పరః,
బుద్ధియోగ ముపాశ్రిత్య మచ్చిత్త స్సతతం భవ." ౫౭
గీ. ౧౮ అధ్యా.

అను నీభగవద్వాక్యతాత్పర్యమే యీ రామాయణమునందును గలదు. శ్రమించిచేసిన సర్వకర్మముల భగవంతున కర్పించుటయే మహాత్యాగము. అదియే భగవద్దాస్యము. నిస్సంగత్వమన నదియే. అట్టివారినే భగవంతుఁడు కరుణించునని మన మెఱుంగవలయును.

"ఇమమాశ్రమమాగమ్య మృగసంఘా మహాయశః,
అటిత్వా ప్రతిగచ్ఛంతి లోభయిత్వాకుతోభయాః. ౧౮

నాన్యో దోషో భవేదత్ర మృగేభ్యోఽన్యత్ర విద్ధివై."

అని మూలము. మృగములు గుంపులుగా నరుగుదెంచి రూప కాంతిగతిచేష్టావిశేషములచే మాసమాధికి భంగముగావించి నిర్భయముగాఁ దిరుగుచుఁ బోవుచుండును. అని ముని తెల్పెను. దీనిభావమేమి? తపోవిఘ్న మనేకమార్గముల సాగుచుండును. వానికి జంకక నియతి సాగింపవలయును. ఇంద్రియవిజయమే తపఃఫల మనందగును. మనోనిగ్రహము లేనితపస్సు స్వల్ప ఫలదమే యగును. యోగము నభ్యసించి మనస్సును వశమునం దుంచుకొనిననే తపఃఫలము సమగ్రముగాఁ గలుగును. అంతరాయములకు నెవ్వనితపస్సు లొంగునో యతఁడు జితేంద్రియుఁడు కాఁడని స్పష్టముగా నెఱుంగఁదగును. బాహ్యదృష్టి నెన్నివిఘ్నములుగలిగినను లెక్కింపక భగవంతు నారాధించువాఁడే యోగి.

"న ప్రహృష్యేత్ప్రియం ప్రాప్య నోద్విజేత్ప్రాప్య చాప్రియం,
స్థిరబుద్ధి రసమ్మూఢో బ్రహ్మవిద్బ్రహ్మణి స్థితః. ౨౦
బాహ్యస్పర్శేష్వసక్తాత్మా విందత్యాత్మని యత్సుఖం,
స బ్రహ్మయోగయుక్తాత్మా సుఖమక్షయ మశ్నుతే. ౨౧
యేహి సంస్పర్శజా భోగా దుఃఖయోనయ ఏవ తే,
ఆద్యంతవంతః కౌంతేయ న తేషు రమతే బుధః. ౨౨
శక్నోతీహైవ యస్సోఢుం ప్రాక్ఛరీరవిమోక్షణాత్,
కామక్రోధోద్భవం వేగం స యుక్తస్స సుఖీ నరః." ౨౩

గీ. ౫ అధ్యా.

అనునీ శ్రీకృష్ణోపదేశమే పైవిషయమును దృఢపఱచుచున్నది.

"తానహం సుమహాభాగ మృగసంఘాన్ సమాగతాన్. ౨౦
హన్యాం నిశితధారేణ శరేణాశనివర్చసా,
భవాంస్తత్రాభిషజ్యేత కిం స్యాత్ కృచ్ఛ్రతరం తతః. ౨౧
ఏతస్మిన్నాశ్రమే వాసం చిరంతు న సమర్థయే."

అను నీవాక్యములు శ్రీరామమూర్తివి. ప్రతీతికార్థము సులభము. విశేషార్థము నరయుదము. మృగసంఘముల వధింతును. కాని దాన మీమనస్సు నొచ్చును. అదియే నాకు విశేషవిషాదజనకము. కాన నిందుఁ జిరకాలము నివసింపననికదా రామచంద్రుఁడు పలికెను. దుష్టమృగవధము రాజధర్మము దుష్టమృగహింసారతి విప్రధర్మము కాదు. అనఁగాఁ దన్ను బాధించుజంతువులకుంగూడ హాని కోరరాదని విప్రధర్మము తెలుపుచున్నది.

"అహింసయైవ భూతానాం కార్యం శ్రేయోనుపాలనమ్,
వాక్చైవ మధురా శ్లక్ష్ణా ప్రయోజ్యా ధర్మమిచ్ఛతా. ౧౫౯
యస్య వాఙ్మనసీ శుద్ధే సమ్యగుప్తే చ సర్వదా,
సవై సర్వమవాప్నోతి వేదాంతోపగతం ఫలమ్." ౧౬౦

అధ్యా. ౨

"అహింసా సత్యమస్తేయం శౌచమింద్రియనిగ్రహః,
ఏతం సామాసికం ధర్మం చాతుర్వర్ణ్యేఽబ్రవీన్మనుః." ౬౩

అధ్యా. ౧౦

అని మనుస్మృతి హెచ్చరించుచున్నది.

"సింహవ్యాఘ్రగజాదీని లోకహింసాకరాణి తు,
నృపో హన్యాచ్చ సతతం దేవార్థే బ్రాహ్మణార్థకే. ౫౦
... ...

ఏతద్గృహాశ్రమస్థానాం క్రియాఫల మభీప్సతాం,
పశుయజ్ఞో న చాన్యేషా మిష్టాపూర్తికరం భవేత్. ౭౯
జపహోమార్చనాద్యైస్తు తేషా మిష్టం హి సిద్ధ్యతి,
భగవంత్సర్వమాఖ్యాతం హింసాఘస్య తు లక్షణం." ౭౦

లలితోపాఖ్యానము. ౨ అధ్యా.

"అహింసా సత్యమస్తేయం శౌచమింద్రియనిగ్రహః,
దానం దమో దయాక్షాంతిస్సర్వేషాం ధర్మసాధనమ్. ౧౨౨
వయోబుద్ధ్యర్థవాగ్వేషశ్రుతాభిజనకర్మణాం,
ఆచరేత్సదృశీంవృత్తి మజిహ్మామశఠాం తథా." ౧౨౩

యాజ్ఞవల్క్యము.

ఈ ప్రమాణములన్నియు విప్రున కహింసావ్రతమే యుత్తమోత్తమమని శాసించుచున్నవి. కనుక మునియగుసుతీక్ష్ణుఁడు మృగబాధ తెల్పినను శ్రీరామమూర్తి భగవంతుఁడు కాన నతని మనోభావము నెఱింగి క్రూరమృగముల నేను వధించినచో నీవు వెతచెందుదువు. అయ్యది నాకు శ్రమముం గల్గించును. కాన నిందుండనని యుత్తరమొసఁగెనని మన మెఱుంగవలయు. అన్నివ్రతములకంటె భూతహింసఁ గోరకుండుటయే యుత్తమమనియు నెవ్వఁడు భూతము హింసింపఁబడఁగా వెత నొందఁడో యతఁడు బ్రాహ్మణధర్మరహితుఁడనియు మనకీభాగమున శ్రీరామోపదేశము బోధించుచున్నది.

"తతశ్శుభం తాపసభోజ్యమన్నం స్వయం సుతీక్ష్ణః పురుషర్షభాభ్యాం,
తాభ్యాంసుసత్కృత్య దదౌ మహాత్మా సంధ్యానివృత్తౌరజనీమపశ్య." ౨౮

అని మూలము. భగవదారాధనమునకు భక్తి యెట్లు ప్రధానమో యట్లే శ్రమించి తాను సంపాదించినవస్తువులు కూడఁ

ప్రధానములనియు భక్తిశ్రద్ధావిరహితులు తెచ్చిన యవి నిష్ఫలములనియు మన కీభాగము తెల్పుచున్నది. కొందఱు పూజార్థము విపణివీథినుండి పూవులందెప్పించి యుపయోగింతురు. ఎందఱో వాసనచూడఁగా నవి యయోగ్యములయి యుండును. కాన వానిచేఁ బూజింపరాదు. ఫలములో యని ప్రశ్నింతురేమో. ఫలములు పరిమళప్రధానములు కావు. భక్షితావశిష్టఫలభాగము లెట్లు పనికిరావో యట్లే వాసన చూడఁబడినపూవులు పనికిరావనియే తాత్పర్యము. కనుకనే యమ్ముని శిష్యులు తెచ్చినవానింగాక తానే యడవి కరిగి దొరకినఫలముల నాశ్రీరాముని కొసంగెను. కనుక మనము కూడ నట్టిసదాచారమును నేర్చుకొనవలయును. ఇఁకఁ దర్వాతిచరిత్రముఁ బరికింతము.

శ్రీరాముఁ డాశ్రమమండలములం గాంచఁబోవుట.

*రాఘవు లందారాత్రి గడపి ప్రభాతమున మేల్కాంచిరి. రామమూర్తి జానకింగూడి కలువపూవులపరిమళములఁ గలిసినశీతలోదకములస్నానము గావించెను మున్నే సౌమిత్రి స్నానముచేసియుండెను. అంత వారు మువ్వురు తత్కాలార్హమగునగ్నికార్యమును సాధించి భగవంతు నుపాసించి రవి యుదయింపఁగాఁ గాంచి మునికడ కరిగి మధురవాక్కులతో మహాత్మా! తమదయచే నీరాత్రి యిందు సుఖముగాఁ బుచ్చితిమి. ఇఁకఁ బనివిన వచ్చినారము. మావెంటవచ్చినమౌనులు మమ్ముఁ ద్వరపెట్టుచున్నారు. ఈయడవింగలమునులయాశ్రమములఁ జూచుకోరిక గలదు. మహాత్ములగు నీమునులు మేము

---

* ఇది యెనిమిదవసర్గమునఁ గలదు.

నీయాజ్ఞను బొందఁగోరితిమి. దుర్వంశమున నుద్భవించి సాధు
సంగతిలేనివిభుఁడన్యాయమున నైశ్వర్యము నార్జించి గర్వించు
నట్టు లీసూర్యుఁడు పొడసూపి యాతపమును భీతిగొలుపఁ
జూపఁగలఁడు. కాన ముందే పయనము సాగింపఁగోరుదుము.
అని నమస్కరింప వారిని లేవనెత్తి కరుణాపాలయఁ గౌఁగిలించు
కొని శ్రీరామా! తోడునీడవలె నున్న జానకిని లక్ష్మణునిం
గూడిపొమ్ము. నీకుఁ ద్రోవ నిరుపద్రవమగుంగాక. తపోధనుల
యాశ్రమములం గనుఁగొనుము. ఇందలిమును లాత్మధ్యాన
నిరతులు పరిపక్వాంతఃకరణులు సుమీ! వారుండువనములు
మనోహరములు. మృగము లెన్నియే నందుండును. పక్షులు
పరస్పరవిరోధములేక యుండును. సరసులు కమలాలయములే.
జలము నిర్మలము. జలపక్షు లందుఁ గోలకోలఁ గూయుచుం
డుటంజేసి మనోహరముగా నుండును. లక్ష్మణా! శ్రీరాముని
గూడి పొమ్ము. శ్రీరామా! మరల నొక్కపర్యాయ మీ
యాశ్రమమునకు రావలయుఁ జుమీ. అనఁగా శ్రీరాముఁ
డందుల కంగీకరించి వలగొని మ్రొక్కి పయనముచేయుచుండ
సీతాంబయు నాసోదరుల కిరువురకు మేటియమ్ములపొదులను
ధనుస్సులను మంచిపిడులుగలఖడ్గముల నందిచ్చెను. అంత
వారు ప్రయాణము సాగించిరి. జానకియు వారివెంబడిఁ
బోయెను.

బుద్ధిసంపన్నులారా! ఈభాగమునఁ గలవిశేషముల
నెమకుదము.

"అథ తేఽస్మిం సురాంశ్చైవ వైదేహీ రామలక్ష్మణౌ,
కాల్యం విధివదభ్యర్చ్య తపస్వీశరణే వనే. 3

ఉదయంతం దినకరం దృష్ట్వా విగతకల్మషాః,
సుతీక్ష్ణమభిగమ్యేదం శ్లక్ష్ణం వచనమబ్రువన్." ౪

అని మూలము సూర్యోదయము కాకమునుపే యగ్నిపూజ దేవతోపాసనాదులు జరపిరనియు నుదయించురవిని గాంచి పయనమునకు సన్నద్ధులైరనియు నిందుఁ బోడకట్టెడు.

"వశే కృత్వేంద్రియగ్రామం సంయమ్య చ మనస్తథా,
సర్వాన్ సంసాధయేదర్థానక్షిణ్వన్ యోగతస్తనుం. ౧౦౦
పూర్వాం సంధ్యాం జపంస్తిష్ఠే త్సావిత్రీమార్కదర్శనాత్,
పశ్చిమాం తు సమాసీన స్సమ్యగృక్షవిభావనాత్." ౧౦౧

అనియు,

"ఏతదక్షరమేతాం చ జపన్వ్యాహృతిపూర్వికాం,
సంధ్యయోర్వేదవిద్విప్రో వేదపుణ్యేన యుజ్యతే. ౭౮
విధియజ్ఞా జ్జపయజ్ఞో విశిష్టో దశభిర్గుణైః,
ఉపాంశుస్స్యాచ్ఛతగుణస్సాహస్రో మానసస్స్మృతః. ౮౫
యే పాకయజ్ఞాశ్చత్వారో విధియజ్ఞసమన్వితాః,
సర్వే తే జపయజ్ఞస్య కళాం నార్హంతి షోడశీం. ౮౬
జప్యేనైవ తు సంసిద్ధ్యేద్బ్రాహ్మణో నాత్ర సంశయః,
కుర్యాదన్యన్నవా కుర్యా న్మైత్రో బ్రాహ్మణ ఉచ్యతే." ౮౭

మనుస్మృతి. ౨ అధ్యా.

అని స్మృతి తెలుపుచున్నది. విషయమును విమర్శింతము. ఉషఃకాలమున స్నానముచేసి సంధ్య నుపాసింపవలయు. సంధ్యావందనమనునది వేదవిహితకర్మము. అది నిత్యము. ఆసంధ్యాకర్మము భాగత్రయాత్మకము. అందర్ఘ్యప్రదానముదనుక నిత్యము. జపోపస్థానములు నైమిత్తికములు. ఆశౌచముఱాఁగా నర్ఘ్యప్రదానముదనుక నొనరించి యవ్వల మానసికముగా

స్మరింపవలయును. అనఁగా నది నిత్యము కాదని తాత్పర్యము. గాయత్రీజపము నియతసంఖ్యాకము కాదు. యథాశక్తి న్యాయము ననుసరించి యది యుండును. అనధ్యాయముల యందది,

"అష్టావింశత్యనధ్యాయే స్వాధ్యాయే తు యథేచ్ఛయా."

అనుసూక్తి ననుసరించి యనధ్యాయములందు నిరువదెనిమిది పర్యాయములే జపము చేయవలయును. అమానయందు దశ వారములనియే పెద్దలు పలుకుదురు. ఉషఃకాలమున స్నానము చేసినవాఁడు సూర్యోదయముదనుక నేమి చేయవలయు నన్న ప్రశ్నము సముచితమే కదా. కొందఱు గాయత్రి గాక తక్కినమంత్రముల నుపాసింపరాదందురు. సర్వమంత్రములు గాయత్రి కంగములగును. కావున నా కాలమున నేవియే మంత్రముల నుపాసింపవచ్చును. ఇచట గాయత్రీజపము సర్వమంత్రజపోపలక్షణమని గ్రహింపవలయును. ఇఁక నగ్ని పూజ యెట్టులనఁగా "ఉదితే సూర్యే ప్రాతర్జుహుయాత్. అనుదితే సూర్యే ప్రాతర్జుహుయాత్" అని రెండువిధముల శ్రుతులు కనంబడుచున్నవి. వేదద్వైవిధ్యమున నెవరి యాచారమును వా రవలంబింపవచ్చును. శ్రుతిస్మృతిపురా ణేతిహాసము లుత్తరోత్తరన్యూనప్రమాణములు. శ్రుతివిధిం పనితఱి స్మృతియే ప్రమాణము: అది లేనిచోఁ బురాణము. ఇట్లే ఇతిహాసము. ఇందేదిగాని రెండుతెఱఁగులఁ బ్రతిపాదించు నేని అపు డిచ్ఛానుసారముగా దాని నాచరింపవచ్చును. శిష్టా చారమనునది,

"శిష్టాచారః పరిగ్రాహ్యశ్శ్రుతిస్మృత్యోరభావతః".

అను ప్రమాణము ననుసరించి శ్రుతిస్మృతిపురాణేతిహాసములు విధింపని విషయమునఁ బెద్దలయాచారము ప్రమాణముగ గ్రహింపఁదగును. శాస్త్రవిరుద్ధముగ శిష్టాచారముండునే నది భ్రష్టాచారమే యగును. ప్రకృతము సీతారామలక్ష్మణులు వారివంశమునఁగల యాచారము ననుసరించి యది శ్రుతి సమ్మతమే గాన సూర్యోదయమునకు ముందే యుపాసనాది కార్యములు ముగించి యగ్ని నారాధించిరనియు నది శాస్త్ర సమ్మతమే యనియు మన మెఱుంగవలయు. మఱియు నొక్క విషయము నెఱుంగవలయు. ప్రభాతకాలము ధ్యానమునకు నుత్తమోత్తమకాలము. లోకప్రవర్తనమున మనస్సు సంబంధము గలుగఁజేసికొనక యుండుతఱినే ధ్యానము ముఖ్యము. బహువిధముల మనస్సు పరుగిడుచుండఁగాఁ జేయుధ్యానము వ్యర్థమే యగును.

"న హి ధ్యానేన సదృశం పవిత్రమిహ విద్యతే,
శ్వపాకేష్వపి భుంజానో ధ్యానేనైవాత్ర లిప్యతే.
ధ్యానమేవ పరో ధర్మో ధ్యానమేవ పరం తపః,
ధ్యానమేవ పరం శౌచం తస్మాద్ధ్యానపరో భవేత్.
సర్వపాపప్రసక్తోఽపి ధ్యానం నియతమభ్యసేత్,
సర్వదా ధ్యానయుక్తశ్చ తపస్వీ పంక్తిపావనః."

ఆత్రేయస్మృతి ౪ అధ్యా.

అను నీస్మృతివాక్యములఁబట్టి ధ్యాన ముత్తమోత్తమమని తేలెడిఁగదా. అట్టి ధ్యానము మనస్సాధ్యముకదా. అయ్యది కడుంగడుం జంచలము. కావున నయ్యది ప్రభాతమున నించుక స్థిరతం గాంచఁ గల్గుననియు నాకాలమే ముఖ్య

మనియుఁ బెద్దలందురు. శాస్త్రములు నట్లే విధించును. కావున భగవంతుని ధ్యానించుటయే తపస్సు. విగ్రహారాధన మధమాధమమే యని మన మెఱింగిన మేలుగాంతుము. మధ్యవైష్ణవులయు వేషధారులయుఁ గపటనాటకసూత్రధారులయు వంచకాగ్రేసరులయు బాహ్యాచారనిరతులయు మాటల నాలకించిన నధోగతియే యని మన మెఱుంగవలయును.

"అవిషహ్యాతపో యావత్సూర్యో నాతి విరాజతే,
అమార్గేణాగతాం లక్ష్మీం ప్రాప్యేవాన్వయవర్జితః." ౮

అని మూలము. ఇందు సూర్యుఁడు దుష్ప్రభువుతోఁ బోల్పఁబడియెను. నీచకులసంభవుఁడై యన్యాయమార్గమున నార్జించిన లక్ష్మినొందిన దుష్టప్రభు వితరులకు బాధాకరుఁడే యగును. అట్లే సూర్యుఁడు కూడఁ దనయాతప మితరులకు నోర్వరానిదగురీతి వ్యాపింపఁజేయును పరులబాధించుట యను నది యిరువురకు సమానధర్మము. ఇట్లు శ్రీరాముఁడు పోల్చుటంజేసి యిందేదో నీతియొక్కఁ డుండక తప్పదు. అది యేది? అన్యాయమార్గమున మహర్షులకు బాధలఁ గల్గించుచుఁ గులాచారముల మానిన రాక్షసు లిందున్నవారు కదా. వారి ప్రతాప మింకను వేండ్రముగాక ముందే పయనము సాగింతుమనుభావమే యిందుఁ గలవిశేషము. అనఁగా నధర్మవృద్ధికరులగురాక్షసు లింక నెక్కొనఁజాలరని శ్రీరాముఁడు మునికి నభయదానముచేసె నను విషయము మన కీభాగము బోధించుచున్నది.

"అరిష్టం గచ్ఛ పంథానం రామ సౌమిత్రిణా సహ,
సీతయా చానయా సార్ధం ఛాయయేవానువృత్తయా." ౧౧

అనునిది సుతీక్ష్ణమునివాక్యము. నీకు మార్గ ముపద్రవములేక యుండుఁగాక అనునది సామాన్యార్థము. విశేషార్థ మేమనఁగా, ఓశ్రీరామా! నీడవలె ననువృత్తురాలగు నీసీతంగూడి లక్ష్మణుని తోడ న్యాయమార్గమునఁ బొమ్ము. రిష్టమన నుపద్రవము. అరిష్ట మనుపద్రవము. ఎం దుపద్రవము లుండవు? న్యాయ మార్గముననే. ఇట్లనుటచే నొకవిశేషార్థ మిందు మునిచే నుప దేశింపఁబడియెను. నీడ మన కగపడిన నగపడకయున్న మనల ననుసరించియే యుండును. అట్లే మహాప్రకృతి పరమేశ్వరు ననుసరించియే యుండును. వారి కెడఁబాటు గల్గింప బ్రహ్మా దులకేఁ దరంబుగాదు. అగ్నికి నుష్ణమునకును, జంద్రచంద్రి కలకు, సూర్యాతపములకు నెట్లు వేఱుపాటు గల్గింప శక్య మగును? అట్లే ప్రకృతిపురుషులకు నని భావము. దీనిచే సీతా రాముల కెడఁబాటు కలుగనేరదనియు రావణుఁడు సీత నప హరించుట లోకసామాన్యదృష్టికే యనియు వాస్తవముగా సీత శ్రీరామునికడనే యుండుననియుఁ దేలెడిని. అనఁగా నామహాప్రకృతి లోకులకు ధర్మ ముపదేశింపఁబూని యధర్మ ప్రవర్తకులకుం గల్గుపాట్లు తెలుపుటకై యొకశరీరమును గల్పించి రావణునిదృష్టి కామె సీతయే యని తోఁపఁజేసి తదప హరణమున నాతని శ్రీరామునిమూలమున వధించెనని సారము. అట్లు గానిచో శ్రీరాముఁడు భగవంతుఁ డనుట చెల్లదు. సీత యయోనిజాత యనుటయు నసంగతమగును. కనుకఁ బైన వ్రాసినదే వాస్తవార్థము. ఇట్లు ముని పలుకుటంబట్టి యూహిం పఁగా సీత సర్వకార్యనిర్వాహకురాలగు ప్రకృతి యనియు శ్రీరాముఁడు సర్వసాక్షియగు భగవంతుఁ డనియుఁ దేలు చున్నది. ఈయర్థమునే శ్రీశంకరభగవత్పాదులు,

"త్రయాణాం దేవానాం త్రిగుణజనితానాం తవ శివే
భవేత్పూజా పూజా తవ చరణయోర్యా విరచితా,
తథా హి త్వత్పాదోద్వహనమణిపీఠస్య నికటే
స్థితా హ్యేతే శశ్వన్ముకుళితకరోత్తంసమకుటాః. ౨౫
విరించిః పంచత్వం వ్రజతి హరిరాప్నోతి విరతిం
వినాశం కీనాశో భజతి ధనదో యాతి నిధనం,
వితంద్రీ మాహేంద్రీ వితతిరపి సమ్మీలితదృశా
మహాసంహారేఽస్మిన్ విహరతి సతి త్వత్పతిరసౌ." ౨౬

అను నీశ్లోకములమూలమునఁ జేటపఱచిరి. అనఁగా త్రిమూర్తులనఁబడు బ్రహ్మవిష్ణుమహేశ్వరులు కూడ మహాప్రళయమున నశింపఁ బ్రకృతిపురుషులు మాత్రమే యవ్యయానందమున నుందురని భావము. ఇట్లనుటంజేసి సీతాపహరణము లోకసామాన్యదృష్టికి మాత్రమే తోఁచునదియనియే సారము. అని మన కీభాగము బోధించుచున్నది.

"తతశ్శుభతరే తూణీ ధనుషీ చాయతేక్షణా,
దదౌ సీతా తయోర్భ్రాత్రోః ఖడ్గౌ చ విమలౌ తతః. ౧౮
ఆబధ్య చ శుభే తూణీ చాపౌ చాదాయ సస్వనౌ,
నిష్క్రాంతావాశ్రమాద్గంతుముభౌ తౌ రామలక్ష్మణౌ. ౧౯
శ్రీమంతౌ రూపసంపన్నౌ దీప్యమానౌ స్వతేజసా,
ప్రస్థితౌ ధృతచాపౌ తౌ సీతయా సహ రాఘవౌ." ౨౦

అని మూలము.

"ఆశ్రమప్రవేశే కిమస్మాకమాయుధైరితి మన్యమానా సీతా ఆయుధాని మునిగృహే క్వచిత్సన్నిహితవతీ. అథ అమార్గేణేత్యాది రామవాక్యేన అరిష్టం గచ్ఛేత్యాది మునివాక్యేన చ తయోర్హృదయం విదిత్వా స్వయమేవాదాయ పునర్దత్తవతీతి."

అని గోవిందరాజులు వ్రాసిరి. ఈయూహ సీతకుం గల్గుట యీ యాశ్రమమునందే కాఁబోలు. ఆయుధములను దాఁచిపెట్టుట మరల నిచ్చుట సీతకే యధికారము కాఁబోలు. ఇది సుసంగతముగాఁ దోఁచదు. వాస్తవార్థ మేమనఁగా దండకారణ్యమున నింతదనుక రాక్షసవీరులు కనఁబడలేదు. విరాధుఁడు రక్కసుఁడు కాఁడు. శాపవశమున నట్లయ్యెను. ఇఁకఁ దమయవతారఫలమగు రాక్షససంహారము కానున్నది. జనస్థాన మా చెంతనే కలదు. ఖరదూషణాదులసంహారము కావలయును. ప్రకృతియగు సీత తానుగా యుద్ధముచేయఁదగిన యవతార మిది కాదు. శ్రీరామునిమూలమునఁ జేయించి లోకమున గృహస్థులకుధర్మమురీతి నెఱిఁగింపవలయును. కావున సర్వజ్ఞురాలగు నాదేవి యుద్ధసాధనములను వారి కొసంగెను. ఇట్లర్థమును గ్రహించిననే యసంగతము లుండవు. భగవంతుని సర్వసాక్షిత్వమున కించుకంతయు బాధ రానేరదు. ఇఁక నవ్వాలిచరిత్రమును బరింతము. అం దీయాశయము స్పష్టము కాఁగలదు.

శ్రీరామునిశపథము, సీతాప్రార్థనము

* మునియనుమతినొంది పయనము సాగింపఁగా నాథుం గాంచి సీతాంబిక హితములు ప్రియములు నగుపలుకుల నిట్టులడిగెను. శ్రీరామభద్రా! నీవనుష్ఠించు నీమునిధర్మ ముత్తమమైనది. ఈధర్మమును సూక్ష్మమార్గమున విచారించి ధర్మనిరతులు గైకొందురు. ఆమార్గ మెద్దియనఁగా, స్వకామజనితములగువ్యసనముల విసర్జింపవలయును. అట్టివారే దీని నార్జింపశక్తులగుదురు. అత్యంతకామజనితములగు వ్యసనములవి

* ఇది తొమ్మిదవ సర్గమునఁ గలదు.

మూఁడే యున్నవి. అసత్యభాషణము గొప్పవ్యసనమే యగు. పరభార్యాగమనము వైరము లేక హింసచేయుట యను నీరెండును దానిని మించినవియే యగును. మహాత్మా! ఇంత దనుక నబద్ధము నీవు పలుకలేదు. ఇఁక ముందును బలుకవు. అధర్మరూపమగు పరభార్యాభిలాషము నీకుం గలుగదు. అయ్యది యిపుడు లేదు. పూర్వము కలుగలేదు. భావికాలము నందును గలుగఁబోదు. దీనికి హేతువు కలదు. నీవు నిరంతరము భార్యయందే యాసక్తికలవాఁడవు. పరమధర్మాత్ముఁడవు. సత్యవచనుఁడవు. కనుకఁగదా పితృవాక్యము నెఱవేర్చితివి. వైరాగ్యమున సౌమిత్రికంటె నధికుఁడవు. ధర్మము సత్యము నీయందే నిలిచియున్నవి. ఐశ్వర్యవైరాగ్యప్రముఖములు నిన్నే యాశ్రయించి యున్నవి. ఇట్టివన్నియు జితేంద్రియుల యందే యుండుఁగాని యితరులయం దుండఁజాలవని నే నెఱుంగుదును. నీవు జితేంద్రియుఁడవని నే నెఱుంగుదును. ఇందులకు శుభతమమగు నీరూపమే ప్రమాణము. వైరములేక యొరులప్రాణములను హింసించుట మహారౌద్రవ్యసనము. దానిని పామరులే యాచరింతురు. అది యిత్తఱి నీవు చేయఁ దగియున్నది. దండకారణ్యమున నుండుమునులను రక్షింప రాక్షసుల నందఱ వధింతునని శపథము చేసితివి కదా. మునుల వేఁడికోలు లేకయే సోదరుంగూడి శరశరాసనములఁ దాల్చి యిచటి కరుదెంచితివి. ఇపుడు నీ కీవ్యసనజనితకష్టములు వదలి సుఖ మెట్లు కలుగును? తత్సాధనము లిందేమి కలవు? అని యాలోచింపఁబూన నామనస్సు చింతాసాగరనిమగ్న మగుచున్నది. ఇఁకను ముందున కరుగ నాకిష్టము కలుగకున్నది. ఏల యన్న వచింతును.

ధనుర్బాణముఁ దాల్చి సోదరుంగూడియున్న నీవిందుఁ గనఁబడు రాక్షసులపై శరవర్షముఁ గురియింపకుందువా? అగ్నికి దారువులు చెంతనున్న నెట్లో రాజులకుఁ దగ్గర ధనుస్సున్నఁ దేజోబలములు వర్ధిల్లును. ఒక్కకథ నుదాహరణముగా వినిపింతును మున్నొక్కతఱి మృగపక్షులు హాయిగా నుండు నొకయడవియం దొకముని యుండెనఁట. సత్యవాదియుఁ బరమపావనుఁడు నతఁ డగునఁట. ఇంద్రుఁ డాతని తపమును బాడుచేయఁ బూని భటరూపమును దాల్చి ఖడ్గహస్తుఁడై యతనికడ కరుదెంచెను. తనఖడ్గమును గొంత కాలము దాఁచియుంచి నాకిమ్మని వినయమునఁ బ్రార్థించి యమ్ముని సమ్మతింపఁగా నతఁ డరిగెను. ఆముని దానిం గాపాడుటయందు హెచ్చరిక కలిగి దానిం బట్టుకొనియే తిరుగుచుండెను. ఫలమూలాదులం దెచ్చుటకుఁ బోయినపుడును దానిని వదలకయుండెను. దాన నతనికిఁ గ్రమముగాఁ దపోనిరతి తొలఁగి యాయుధధారులకుం గల్గురౌద్రబుద్ధి కల్గుడు నాతఁడు నరకకూపమునఁ బడియెను. ఆయుధసంబంధమున మున్నిట్టివృత్తాంతము సాగెను. అగ్నిసంబంధ మెట్లో ఆయుధ సంబంధ మట్టిదియే యని యార్యులందురు. నీయందుఁ గలప్రీతిం బట్టియు నాయందు నీకుండుగౌరవమునుబట్టియు నీవెఱింగిన దానినే జ్ఞాపకముచేయుచున్నాను. అంతియగాని వేఱుగాదు. నిరపరాధులను బగలేక చంపరాదు. దండకారణ్యమున వసించు మునులు బాధింపఁబడుదురేని వారికి బాధగల్గించువారిని దఱిమి మునులఁ గాపాడుటయే వీరక్షత్రియులధర్మము ధనుః కృతకార్య మదియే. అంతియగాని యాబాధకులనెల్ల హింసించుట న్యాయ్యముకాదు.ధనుర్ధారణము రాజ్యపాలనకాలమున

నొప్పును. అడవిఁ దపము సేయుతఱి రాజధర్మమునను నూని
యగుధనుర్ధారణ మెందులకు? ఇది విరుద్ధముకదా. మన మిప్పు
డెందున్నామో దానికిఁ దగినధర్మమునే పాటింపవలయును.
ఈదేశమునకుఁ దగినది తపస్సే. మహాత్మా! ఆయుధధారణమున
బుద్ధి తాఱుమాఱగును. కనుక దాని మాని తపము నూనుము.
మరల నయోధ్యకుం బోయినతఱి నాయుధధారణముఁ
గావింపవచ్చును. ఇఁక నీవెప్పటికిని రాజ్యము వలదని సర్వదా
మునివృత్తి నుందువేని అత్తయగు కైకకు మామయగు దశరథు
నకు నవ్యయానందము కలుగును. నీబుద్ధియు నిర్మలమై
యుండును. ధర్మమే సుఖజనకము. సర్వము ధర్మసంభవము
కదా. కనుక నీలోకమునకు ధర్మమే సారము. సుశీలురగు
వారు చాంద్రాయణాదివ్రతములఁ దనువును గృశింపఁజేసి
ధర్మము నార్జింతురు. ఏకాలమునఁగాని సుఖమువలన సుఖము
కలుగదు. కాన నిరంతర మీతపోవనములనుండి ధర్మము
నాచరింపుము. త్రిజగద్వృత్తాంతములు నీకెఱుంగనివి లేవు.
స్త్రీసహజమగుచాపలమున నే నిట్లు పలికితిని. సర్వవిదుఁడవగు
నీకు ధర్మము తెలుపువాఁ డెవఁడు? నీబుద్ధినే సాధనముగాఁ
గొని లక్ష్మణునితో నాలోచించి యిచ్ఛానుసారముగా నాచ
రింపుము.

ఆర్యులారా! ఈభాగమున విశేషము లెన్నియో కలవు.
వానిని విమర్శించి కనుఁగొందము. పూర్వాధ్యాయమున సీత
యాయుధముల నొసంగి శ్రీరాముని పురికొల్పెనని తెలిసి
కొంటిమి. దానికి విరుద్ధముగా సీతోపదేశ మిందుఁ గలదని
సామాన్యదృష్టికిం దోఁచు. నిక్కమేమి యని పరికించుటయే
మనపని. ధర్మస్వరూప మిందుఁ గలదు. శ్రీరామునకు సీత

ధర్మ ముపదేశించుట స్థూలదృష్టికిని లోకాచారమునకు విరుద్ధముగా నుండును. కాని సూక్ష్మదృష్టిం బరికింప నయ్యది న్యాయ్యముగఁ దోఁచును. శ్రీరాముఁడు పరమేశ్వరుఁడనియు సీత ప్రకృతియనియు నీగ్రంథమున మొదటనుండి మనము విమర్శించుచున్నాము. పరమాత్మ నిర్గుణుఁడు. నిర్లిప్తుఁడు. సర్వసాక్షి. ప్రకృతియే సర్వకార్యనిర్వాహకురాలు. తత్సాన్నిధ్యమున నేయసాధ్యకార్యమునైన సాధించును. భగవత్సాన్నిధ్యము లేనిచో నశక్తురాలగుఁగదా యని ప్రశ్నించువారనభిజ్ఞులు. వారి కవినాభావసంబంధము కదా. ఎడఁబాయుటెట్లు? ఇఁక మూలమును విమర్శింతము.

"త్రీణ్యేవ వ్యసనాన్యత్ర కామజాని భవంత్యుత,
మిథ్యావాక్యం పరమకం తస్మాద్గురుతరావుభౌ. 3
పరదారాభిగమనం వినా వైరం చ రౌద్రతా."

అని మూలము ప్రాయికముగా నిందలిధర్మములు క్షత్రియోచితములే. మునులకు నుచితములు కావు.

"కామజేషు ప్రసక్తో హి వ్యసనేషు మహీపతిః,
వియుజ్యతేఽర్థధర్మాభ్యాం క్రోధజేష్వాత్మనైవ తు. ౪౬
మృగయాక్షో దివాస్వప్నః పరివాద స్త్రియోమదః,
తౌర్యత్రికం వృథాట్యాచ కామజో దశకో గణః. ౪౭
పైశున్యం సాహసం ద్రోహ ఈర్ష్యాసూయార్థదూషణం,
వాగ్దండజం చ పారుష్యం క్రోధజోఽపి గణోఽష్టకః. ౪౮
పానమక్షాః స్త్రియశ్చైవ మృగయా చ యథాక్రమం,
ఏతత్కష్టతమం విద్యా చ్చతుష్కం కామజే గణే. ౫౦
దండస్య పాతనం చైవ వాక్పారుష్యార్థదూషణే,
క్రోధజేఽపి గణే విద్యా త్కష్టమేత త్త్రికం సదా. ౫౧

సప్తకస్యాస్య వర్గస్య సర్వత్రైవానుషంగిణః,
పూర్వం పూర్వం గురుతరం విద్యాద్వ్యసనమాత్మవాన్. [illegible]
వ్యసనస్య చ మృత్యోశ్చ వ్యసనం కష్టముచ్యతే,
వ్యసన్యధోఽధో వ్రజతి స్వర్యాత్యవ్యసనీ మృతః." [illegible]

మనుస్మృతి ౭ అ. [illegible]

అని మనుస్మృతి బోధించెడిని. దీనికి విరుద్ధముగా నీరామాయణమునఁ జెప్పఁబడెనది కదా. ఇందేది గ్రాహ్య మనునదియె యెట్లుండఁదగినది. సీత అసత్యభాషణపరదారాభిగమన నిర్నిమిత్తరౌద్రతలు కామజములగువ్యసనములని యీరామునకు నొక్కిచెప్పెను. ఇది స్మృతివిరుద్ధము కాదా యన్నఁ గాదని వలయు. ఏలయనఁగా సామాన్యమానవధర్మములు భగవదవతారమునం దన్వయింపవు. ప్రస్తుతము సీత శ్రీరాములు ప్రోత్సహించునెపమున లోకులను ధర్మము నుపదేశించుచున్నది. ఈయవతారమునఁ బరదారాభిగమనము, అసత్యభాషణము, నిష్కారణరౌద్రత్వము ననువానికిఁ దగినశిక్షలు విధించి వాని నడంప నూహించెను. కనుకనే యీమూఁటిని బేర్కొనెను. క్రమముగా వైరములేక పగవానిని నొంప మానుట. పరభార్యను గవయఁగోరుట. అసత్యము మాటలాడుట యొకదానికంటె నొకటి యల్పపాపములని సీత వక్కాణించెను. అనఁగాఁ బరహింసయుఁ బరభార్యారతియు నసత్యభాషణము దుష్కార్యములనియే సీతోపదేశసారము. కావున స్మృతి విరుద్ధమని మనము తలంపరాదు.

"మిథ్యావాక్యం న తే భూతం న భవిష్యతి రాఘవ. ౪
కుతోఽభిలాషణం స్త్రీణాం పరేషాం ధర్మనాశనం,
తవ నాస్తి మనుష్యేంద్ర న చాభూత్తే కదాచన. ౫

మనస్యపి తథా రామ న చైతద్విద్యతే క్వచిత్,
స్వదారనిరతస్త్వం చ నిత్యమేవ నృపాత్మజ. ౬
ధర్మిష్ఠ స్సత్యసంధశ్చ పితుర్నిర్దేశకారకః,
సత్యసంధ మహాభాగ శ్రీమన్ లక్ష్మణపూర్వజ. ౭
త్వయి సత్యం చ ధర్మశ్చ త్వయి సర్వం ప్రతిష్ఠితం,
తచ్చ సర్వం మహాబాహో శక్యం ధర్తుం జితేంద్రియైః. ౮
తవ వశ్యేంద్రియత్వం చ జానామి శుభదర్శన."

అనునివి సీతావాక్యములు. సీత యీవాక్యములమూలమున శ్రీరామప్రవృత్తిం దెలుపుచు లోకులకు ధర్మ ముపదేశించుచున్నది. ఎవం డసత్యము పలుకలేదో యింకం బలుకకుండం గలండో ఎప్పుడుగాని పరభార్యలధర్మము ననంగాం బాతివ్రత్యమునకు భంగము గల్గించునభిలాషము నూనండో వాండే యుత్తమపురుషుండు. స్త్రీలయందుంగూడ నిది యన్వయింపవలయు. మనోవాక్కాయకర్మములయందుం బరపురుషుని గోరక దబ్బఱలాడకయుండుస్త్రీ యుత్తమస్త్రీ యనంబడునని భావము. శ్రీరామావతారమునందు భగవంతుండు మహాప్రకృతియు నీపాపాచారములను మూండింటిని స్వప్రవృత్తిమూలమున నడంపంబూనిరి. ఉపదేశించునవతార మిది కాదు. అది సులభము. తమరు నిర్దుష్టముగాం బ్రవర్తించి తన్మూలమున లోకులు సత్ప్రవర్తనముగలవార లగునట్లు చేయుట మహాకష్టకార్యము. కాని యపుడపుడు లోకులకుం బ్రస్తావవశమున స్వప్రవృత్తినే తెలుపుచు బుద్ధిమంతులు దానిసారమెఱుంగునట్లుచేయుటయు నీయవతారమునం గలదు. ఆపద్ధతియే యిందు ననుసరింపంబడినది. ఎన్నిధర్మము లాచరించినను బైని బేరుకొనిన మూండింటిని మానరేని వారు ధర్మము నాచ

రించినవారు కానేరరు. హింసాకర్మమును మాని [illegible]
రతిని వదలి క్రోధ మూనకయుండువారే ధర్మాత్ములని సీతా[illegible]
దేశమును దానిని మన మెఱుంగవలయును. రామా! నీయందు
సత్యధర్మములు ప్రతిష్ఠింపఁబడినవి. ఇవి జితేంద్రియులకే
శక్యములు. నీయందుఁగల వశ్యేంద్రియత్వము నే నెఱుంగు
దును. అని సీత పలికెను. జితేంద్రియులు కానివారలు సత్య
ధర్మములను జక్కఁగా ననుష్ఠానమున నిలుపుకొనఁజాల
రనియేకదా భావము. భగవంతునిదగు శక్తి నెఱుఁగఁజాలు
వా రెవరు? భగవతియగు మహాప్రకృతియే. అను [illegible]
యము సీత మనకు బోధించెను. దీనిచే సీతారాముల [illegible] గల
ప్రేమము లోకాచారానుసారము కాదనియు [illegible]
లకు నుపదేశింపఁ గనఁబఱుపఁబడినదనియు [illegible]
లనఁగా నవినాభావసంబంధము కలవారనియు [illegible]
మున నే సృష్టిచేయువారే కాని మైథున[illegible] గాద
నియు మన మిందలి సారమని తెలిసికొనవలయును. లోకమున
భార్యాభర్తలు కూడ

“ఇయ మంబా జగద్ధాత్రీ పురుషోఽయం సదాశివః.
పంచవింశతి తత్త్వానాం ప్రీతయే [illegible],
ఏతన్మంత్రానుభావస్య [illegible] క్రియతే యతః.
తావుభౌ పుణ్యకర్మాణౌ న దోషో విద్యతే తయోః.”

అనుసూక్తి ననుసరించియే ప్రవర్తింపవలయునని [illegible]
ప్రవర్తింప నలవాటు చేసికొనువారలకుఁ [illegible]
వాంఛయే నశించుననియు సీతాదేవి మనను [illegible]
మన మూహించి యట్టి సదాచారవంతులము [illegible].
ఈసంభాషణమూలమున సీతారాములను [illegible]

భవమని తేలెను. దీనిని మనము మఱువకయుండినయెడల సీతాపహరణాదులు కల్పితములనియే స్పష్టములగును. ప్రకృతి పురుషులనుగా సీతారాములను మనము ధ్యానించుటయే రామాయణపారాయణఫలము.

"తృతీయం యదిదం రౌద్రం పరప్రాణాభిహింసనం. ౯
నిర్వైరం క్రియతే మోహాత్తచ్చ తే సముపస్థితం,
ప్రతిజ్ఞాతస్త్వయా వీర దండకారణ్యవాసినాం. ౧౦
ఋషీణాం రక్షణార్థాయ వధస్సంయతి రక్షసాం,
ఏతన్నిమిత్తం చ వనం దండకా ఇతి విశ్రుతం. ౧౧
ప్రస్థితస్త్వం సహ భ్రాత్రా ధృతబాణశరాసనః,
తతస్త్వాం ప్రస్థితం దృష్ట్వా మమ చింతాకులం మనః. ౧౨
త్వద్వృత్తం చింతయంత్యా వై భవేన్నిశ్శ్రేయసం హితం,
న హి మే రోచతే వీర గమనం దండకాన్ ప్రతి." ౧౩

అని మూలము. ఈసీతోపదేశముపూర్వము పల్కినదానికి విరుద్ధముగాఁ దొలుతఁ దోఁచును. కాని విమర్శించిన న్యాయ్యముగానే తోఁచును. ఎట్లనఁగా వినుఁడు. మునులు ప్రార్థింపఁగా రామమూర్తి రక్కసుల వధింతుననియె కదా. ఆప్రతిన సామాన్యధర్మము ననుసరించి యోజింపఁగా నధర్మమనియే తేలును. విశేషధర్మము ననుసరించియే మనము విమర్శింపవలయు. ఈవాక్కులనుండి తేలెడుధర్మ మేది యనుటయే మనవిమర్శమునకు ఫలముగా నుండవలయు.

"అదీర్ఘసూత్ర స్మృతిమానక్షుద్రోఽపరుషస్తథా,
ధార్మికోఽవ్యసనశ్చైవ ప్రాజ్ఞశ్శూరో రహస్యవిత్." ౩౧౦

అను యాజ్ఞవల్క్యస్మృతి ననుసరించి
సనిత్యము రాజధర్మములు. ఇట్టివి
చిన నవిరెండు విపరీతములగునని
ములు మానవులకు శ్రీరామునివలె
జేయుటయే సీతాంబికకార్యము.
ప్రవేశము నే నిష్టపడనని చెప్పెను.
స్సును గలవరపెట్టుచున్నవని
మునఁ గలసార మేమనఁగా,
ధర్మము ననుసరించువారలు
వారిపై నాగ్రహము పూనరాదని
పలుకరాదనియు నిష్కారణముగ
నార్జించిన యశస్సు
వలయును పతి దుష్ప
యాక్షేపించి హితము
పతి కెదురాడ రాదన్న ధర్మము
మెఱుంగవలయును.
మానుపఁ బ్రయత్నించుచున్న
మన మెఱుంగుటయే మేలగు.

సీత యిట్లు చెలుపు
మున్నే వ్రాయఁబడియున్నది.

"నిత్యం శస్త్రం పరిపహా

చకార రాత్రిం స్వాం బుద్ధ్యా

తతస్స రాత్రేఽభిరతః ప్రసక్తో"

తస్య శస్త్రస్య సంవాసాత్

... ...

VI—7

అగ్నిసంయోగవద్ధేతుశ్శస్త్రసంయోగ ఉచ్యతే,
స్నేహాచ్చ బహుమానాచ్చ స్మారయే త్వాం న శిక్షయే. ౨౪
అపరాధం వినా హంతుం లోకాన్ వీర న కామయే,
క్షత్రియాణాం తు వీరాణాం వనేషు నిరతాత్మనాం. ౨౬
ధనుషా కార్య మేతావదార్తానా మభిరక్షణం,
క్వచ శస్త్రం క్వచ వనం క్వచ క్షాత్రం తపః క్వచ. ౨౭
వ్యావిద్ధ మిదమస్మాభి ర్దేశధర్మస్తు పూజ్యతాం,
తదార్య కలుషాబుద్ధి ర్జాయతే శస్త్రసేవనాత్. ౨౮
పునర్గత్వా త్వయోధ్యాం క్షత్రధర్మం చరిష్యసి."

అని మూలము. దీనిసారమేమి? హింసాకర్మము నాచరింపకుండుటయే కాక దాని కనుకూలమగుసాధనముల దగ్గరఁగూడ నుండరాదు. వానిసాంగత్యము శాంతము నడంచి క్రూరకర్మాభిరతిని బుట్టించును. కావున బుద్ధిమంతులు హింసాకర్మానుకూల వస్తువుల చెంతఁగూడ నుండరాదు. పూర్వార్జితపుణ్యకర్మఫలములుగూడ నశించును. క్రూరవస్తుసంసర్గ మగ్నిసంసర్గమువలెఁ గాల్చివేయును. అనునదియే కదా. మఱొక్కవిషయ మీ మూలమున సీతాదేవి స్త్రీలకుఁ దెలుపుచున్నది. పతి దుర్వృత్తి నాచరించునపుడు భార్య యిది తప్పని శాసింపక మరియాదగా మైత్రి నెఱపుచుఁ బలుకవలయునే కాని దండించునట్లు పలుకరాదను సదాచారమును స్త్రీలు నేర్చుకొనవలయును.

"సత్యం బ్రూయాత్ప్రియం బ్రూయాన్న బ్రూయాత్సత్యమప్రియం,
ప్రియం చ నానృతం బ్రూయా దేష ధర్మస్సనాతనః."

అన్న మనుస్మృతిధర్మము ననుసరించి నిజము పల్కినను హితముగాఁ బలుకవలయును. ఇది భార్యకే కాదు. భర్తయు భార్య

యజ్ఞానమున నొకయపరాధముగావించుచో హితమితోక్తులచే స్నేహము నెఱపుచుఁ దెలుపవలయునే కాని పరుషవాక్యములఁ బలుకరాదు. ఈధర్మము స్త్రీపురుషులకు సమానమే యగును. అంతియగాని పురుషులకు వారిభార్యలు ధర్మము తెలుపఁ గూడదనుట యజ్ఞానమూలమే యగును. "బాలాదపి సుభాషితమ్'' అను మనుస్మృతివచనము వ్యర్థము కారాదు.

''అక్షయా తు భవేత్ప్రీతిశ్శ్వశ్రూశ్వశురయోర్మమ. ౨౮
యది రాజ్యం పరిత్యజ్య భవేస్త్వం నిరతో మునిః."

అని మూలము. ఈమాట సీత పలుకుటంజేసి అత్తయందు మామయందామె కసూయ యున్నదని కొందఱూహింప నవకాశము కలదు. తత్త్వ మయ్యది కాదు. దశరథుఁడు మృతుఁడగుట సీత యెఱుఁగునుగదా. అట్టి మామప్రస్తావ మేలచేసెను? అనఁగా నాలకింపుఁడు. పుత్త్రశోకమున మృతుఁడగుదశరథుఁ డుత్తమలోకమున కరిగి యందు దేవతాకార్యమునకై శ్రీరాముఁ డడవుల కరుగుట నాలకించి రాజ్యవియోగదుఃఖము పోవఁగా నానందించును. ఆయానంద మతిశయము. ఏల? భగవంతుఁడు తనకొడుకుగా నవతరించెనని తెలియుటంజేసి యవ్యయప్రీతి కలుగును. శ్రీరాముని సత్యసంధత్వభ్రాతృవాత్సల్యాదిసద్గుణముల నెఱింగి వనవాసము లోకోపకారకమని తెలిసికొని కైక యానందించును. అనియు సీత యీమాటలు పలికెను. మహాప్రకృతియగుసీత కైకేయిహృదయము నెఱుంగఁజాలదా. తనప్రోత్సాహముననే [illegible] యవ్వారముల నడిగెనని తా నెఱుంగునుగదా. కావున శ్రీరామా! నీవనవాసము తల్లిదండ్రులకే యానందకరముగ నుండు నిఁక దేవమానులకు నానందజనకమే యని వేఱుగాఁ జెప్ప

వలయునా? అని సీతాదేవ్యభిప్రాయమని మన మెఱుంగ వలయును.

"ధర్మాదర్థః ప్రభవతి ధర్మాత్ప్రభవతే సుఖం. 30
ధర్మేణ లభతే సర్వం ధర్మసారమిదం జగత్,
ఆత్మానం నియమైస్తైస్తైః కర్శయిత్వా ప్రయత్నతః. 31
ప్రాప్యతే నిపుణై ర్ధర్మో న సుఖా ల్లభ్యతే సుఖం,
నిత్యం శుచిమతిస్సౌమ్య చర ధర్మం తపోవనే." 32

అని మూలము. ధర్మమే సర్వసంపన్మూలమని సీత యిందుమూలమున నెల్లరకు నుపదేశించుచున్నది పెక్కునియమములచేం దనను గృశింపంజేసి (అనంగాం గామసంకల్పములను క్షీణింపంజేసి యని యర్థము) యోగులు ధర్మము నార్జింతురు. సుఖము వలన సుఖము కలుగదు. అనంగా శ్రమించినంగాని సుఖము లభింపదని భావము. కుడిచి కూరుచుండి చచ్చువేదాంతపు మాట లుపదేశించుచుండు కపటయోగులకు వేషధారులకు ధనార్జనాసక్తులకుం దుదకు దుఃఖమే కాని శాంతరూపసుఖ మేలాగు లభించును? నియమములకు లోనై యోగము నభ్యసించి జితేంద్రియుండైనవానికే సుఖము అనంగా మనశ్శాంతి లభించునని భావము. ధర్మార్జనమనంగా భగవంతు నార్జించుట. అనంగా భగవత్కరుణకుం బాత్రులమగుట యనియే దీని సారము.

"వృషో హి భగవాన్ ధర్మ స్తస్య యః కురుతే హ్యలం,
వృషలం తం విదుర్దేవా స్తస్మా ద్ధర్మం న లోపయేత్. 16
ఏక ఏవ సుహృద్ధర్మో నిధనే ప్యనుయాతి యః,
శరీరేణ సమం నాశం సర్వమన్యద్ధి గచ్ఛతి." 17

మను. 8 అధ్యా.

అని స్మృతి బోధించునర్థమే యీరామాయణముకూడఁ దెల్పుచున్నది.

"సుఖం త్విదానీం త్రివిధం శృణు మే భరతర్షభ,
అభ్యాసాద్రమతే యత్ర దుఃఖాంతం చ నిగచ్ఛతి. ౩౬
యత్తదగ్రే విషమివ పరిణామేఽమృతోపమం,
తత్సుఖం సాత్త్వికం ప్రోక్తమాత్మబుద్ధిప్రసాదజం. ౩౭
విషయేంద్రియసంయోగాద్యత్తదగ్రేఽమృతోపమం,
పరిణామే విషమివ తత్సుఖం రాజసం స్మృతం. ౩౮
యదగ్రే చానుబంధే చ సుఖం మోహనమాత్మనః,
నిద్రాలస్యప్రమాదోత్థం తత్తామసముదాహృతం." ౩౯

భగవద్గీత. ౧౮ అధ్యాయము.

"న సుఖాల్లభ్యతే సుఖమ్" అను సీసీతోపదేశార్థసారమే యీ గీత బోధించెడిని. ధర్మాచరణశ్రమాంతమే సుఖమని భావము. ఓరామా! నిరంతరము శుచిమతివై అనఁగా మానసశౌచము మానుమని భావము. తపోవనమున ధర్మమునుగుఱించి యాచరింపుము. ఏధర్మమునకై యవతరించితివో యాధర్మమును స్థాపింపఁ బ్రయత్నింపుమని సీత హెచ్చరించెను. ధర్మము నుద్ధరింపఁ బ్రయత్నింపుమని సారము. శ్రీరామున కీవిషయము తెలియదా యందురేమో. ప్రకృతిమూలముననే సర్వకార్యములు సిద్ధింపఁజేయుటయే పరమేశ్వరుని నైజము. కావునఁ దనపనిని దాఁ జేయఁబూని యాసీత హెచ్చరించెనని మన మూహింపవలయును. సర్వజ్ఞుఁడగుపరమేశ్వరుఁ డిచ్ఛామాత్రమున నెల్లకార్యములు సిద్ధింప నిర్లిప్తుఁడై సాక్షిమాత్రుఁడై మహానందము ననుభవించుచుఁ దననుదానే ధ్యానించుచు నీ సర్వకార్యముల నాసక్తి నొనరించునట్లు నటించుచుండును.

"సర్వం హి విదితం తుభ్యం త్రైలోక్యమపి తత్త్వతః,
స్త్రీచాపలాదేతదుదాహృతం మే ధర్మం చ వక్తుం తవ కస్సమర్థః,
విచార్య బుద్ధ్యా తు సహానుజేన యద్రోచతే తత్కురు మాచిరేణ." ౩౩
అని మూలము. సర్వేశ్వరత్వసర్వజ్ఞత్వములుగలవాఁడు శ్రీరాముఁడని సీత తెలుపుచున్నది. నీవెఱుంగునదియే యిది యంతయు అనఁగా మనము చేయఁబూనునదంతయు నింతకు ముందే నిశ్చితముకదా. తెలుపున దెందులకందువో. స్త్రీసహజమగు చాపలమున నీమాటలు తెలిపితిని. ధర్మము నీకుఁ దెలుప నెవఁడు సమర్థుఁడగును? అనఁగా ధర్మస్వరూపుఁడవే నీవగుదువని భావము. సోదరునితో నాలోచించి యేది యెట్లుచేయ సమ్మతమో దాని నట్లే యొనరింపుము. జాగుచేయవలదు. అనఁగా బాహ్యదృష్టికి నింకఁ గొంతకాలము నే నుండనట్లుండునుగదా. సోదరునితో యోజించి గ్రొడ్డలి నానపెట్టున ట్లూరకుండక త్వరపడి కార్యమును సాగింపుము. అనుటంజేసి లంకానివాసము నాకుఁ గలుగునపుడు దుఃఖాభినయనమునఁ గార్యము లొనరింపఁబూనకుందువేమో. చేయఁదగినకార్యము లనేకములు గలవు. వానినెల్ల సత్వరుఁడవై యొనరింపుము. అనఁగా మనవలన ముక్తులు కాఁదగినవారు పెక్కండ్రు గలరు గదా. వారికి సకాలమున నుచితరీతి నుపకారము చేయుమా యని హెచ్చరించెను. భార్య భర్తకుఁ దెలుపఁదగినపద్ధతి యిందుఁ గలదు. పతి ప్రమాదంపడి యకార్యము చేయుచుండుతఱి భార్య హితము తెలుపవలయును. కాని యూరకయుండరాదు. ఆపద్ధతి యిందు సీత శ్రీరాములకుఁ దెలిపినట్టులుగ నుండవలయును. కాని శాసించిన ట్లుండరాదనువిషయ మీభాగము నుండి మన మెఱుంగవలయును.

ఇంతదనుకఁగల యీకథను నధ్యాత్మ రామాయణమునందు గలకథకు విశేషభేదము కానరాదు. సుతీక్ష్ణముని సంభాషణము నందించుక విశేష మందుఁగలదు. దాని నుదాహరించెదను.

"త్వం సర్వభూతహృదయేషు కృతాలయోఽసి
త్వన్మంత్రజాప్యవిముఖేషు తనోషి మాయామ్।
త్వన్మంత్రసాధనపరేష్వపయాతి మాయా
సేవానురూపఫలదోఽసి యథా మహీపః॥ ౨౯
విశ్వస్య సృష్టిలయసంస్థితిహేతురేక
స్త్వం మాయయా త్రిగుణయా విధిరీశ విష్ణూన్।
భాసీశ మోహితధియాం వివిధాకృతిస్త్వం
యద్వద్రవిస్సలిలపాత్రగతోఽప్యనేకః॥ ౩౦
ప్రత్యక్షతోఽద్య భవతశ్చరణారవిందం
పశ్యామి రామ తమసః పరతస్థ్సితస్య।
త్వద్రూపత స్త్వమసతామవిగోచరోఽసి
త్వన్మంత్రపూతహృదయేషు సదా ప్రసన్నః॥ ౩౧
పశ్యామి రామ తవ రూప మరూపిణోఽపి
మాయావిడంబనకృతం సుమనుష్యవేషమ్।
కందర్పకోటిసుభగం కమనీయబాణ
చాపం దయార్ద్రహృదయం స్మితచారువక్త్రమ్॥ ౩౨
సీతాసమేతమజనాంబరమప్రధృష్యం
సౌమిత్రిణా నియతసేవితపాదపద్మమ్।
నీలోత్పలద్యుతిమనంతగుణం ప్రశాంతం
మద్భాగధేయమనిశం ప్రణమామి రామమ్॥ ౩౩
జానంతు రామ తవ రూపమశేషదేశ
కాలాద్యుపాధిరహితం ఘనచిత్ప్రకాశమ్।

ప్రత్యక్షతోఽద్య మమ గోచర మేత దేవ
రూపం విభాతు హృదయే న పరం వికాంక్షే. 34

... ...

మునే జానామి తే చిత్తం నిర్మలం మదుపాసనాత్. 35
అతోఽహం మాగతో ద్రష్టుం మద్భక్తే నాన్యసాధనం,
మన్మంత్రోపాసకా లోకే మా మేవ శరణం గతాః. 36
నిరపేక్షా నాన్యగతా స్తేషాం దృశ్యో హమన్వహం,
స్తోత్ర మేతత్పఠేద్యస్తు త్వత్కృతం మత్ప్రియం సదా. 37
సద్భక్తి స్తే భవేత్తస్య జ్ఞానం చ విమలం భవేత్."

అధ్యాత్మ. అరణ్య. 3 సర్గము.

ఇందలిసార మిదియే. సూర్యుఁడు స్థలభేదమున ననేకరూపములఁ గనంబడినట్లు సర్వకారణకారణుఁడవైన (సర్వకారణము ప్రకృతి. దానికిం గారణము భగవంతుఁడని భావము) నీవు సర్వత్ర వెలయుచుందువు. త్రిగుణాత్మికయగుమాయచేఁ గల్పింపఁబడిన బ్రహ్మవిష్ణుమహేశ్వరులుగా నీవే తోఁచుచుందువు. అనఁగా భావ మేమి?

"మయాధ్యక్షేణ ప్రకృతిస్సూయతే సచరాచరం,
హేతునానేన కౌంతేయ జగద్విపరివర్తతే."

అన్న గీతావాక్యము ననుసరించి త్రిమూర్తులు శాశ్వతులు గారనియుఁ బ్రకృతిసంభవులనియు వారికిని బ్రకృతికిని మించినతత్త్వ మొకఁడుకలదనియు నదియే సర్వకారణకారణ మనియు సారముగదా. త్రిమూర్తులు నందు విష్ణువే శాశ్వతుఁడనువా రెంతవారో వచింప నలవిగాదు. ఒక్కొక్క బ్రహ్మాండమునకు నధికారపురుషులుగా నీత్రిమూర్తు లుందురు.

ఏ బ్రహ్మాండమున నుండువిష్ణువు శాశ్వతుఁ డనఁబడును? ఇది వెఱ్ఱివెంగళప్పవాదము.

"ప్రకృతిం పురుషం చైవ విద్ధ్యనాదీ ఉభావపి,
వికారాంశ్చ గుణాంశ్చైవ విద్ధి ప్రకృతిసంభవాన్." ౧౯
అధ్యా. ౧౩.

అని గీతాశాస్త్రమున శ్రీకృష్ణమూర్తి తెలిపినయట్లు రూప నామక్రియావంతమగునదంతయుఁ బ్రకృతికల్పితమే యగు నని తేలెడింగదా. ప్రకృతిపురుషు లిరువురే శాశ్వతులు. తక్కినభూతకోటియంతయు నస్థిరమే. స్థిరాశబ్దము భూమి యందు, అచలశబ్దము పర్వతమునందు రూఢమైనట్లు, శాశ్వత శబ్దము విష్ణ్వాదులయందు రూఢమని యెఱుంగవలయును. అశ్వత్థామాదులు చిరకాలజీవులుకదా. అట్లే విష్ణ్వాదులునని తెలిసికొనుటుత్తమము. శాశ్వతతత్త్వ మొక్కటియే అది ప్రకృతిమిశ్రము. అవినాభావసంబంధముగలది. తద్భిన్న మంతయు నస్థిరమే.

శ్రీరామా! అరూపుఁడవైనను నీరూపమును జూడఁ గంటినని ముని యనియెఁగదా. "ఉపాసకానాం కార్యార్థం బ్రహ్మణో రూపకల్పనా" యన్న యుపనిషద్వాక్యము ననుసరించి యెవ్వరెవ్వ రేయేరూపముల నాత్మయం దాభగవంతుని ధ్యానింతురో వారి కారూపముల నాపరాత్పరుఁడు తోఁచును. దానిచే నతని కొక్కరూపము నియతము కాదని యర్థముకదా కావున నీయిప్పటి సీతాసమేతమై రామనామమునఁ బిల్వఁ బడు నీరూపమే నామనస్సునందు నెల్లపు డుండుఁగాక. మఱొకవాంఛ నాకు లేదని ముని పలికెను. దీనిభావమేమి?

సర్వకర్మఫలత్యాగమే కదా. భగవదర్థమై చేసినతపస్సు ఫలిం పఁగా ననఁగా నభీష్టదేవతాదర్శనము కాఁగా నంతకంటె నుత్కృష్టఫలము గోరువాంఛ యడంగును. కోరఁదగినది తత్సందర్శనమే. అదియే యవ్యయానందమిచ్చును.

"ధన్యానాం గిరికందరే నివసతాం జ్యోతిపరం ధ్యాయతాం,
మానందాశ్రుకణాన్ పిబంతి శకునా నిశ్శంకమంకేశయాః."

అన్న భర్తృహరిసూక్తి యీవిషయమునే కదా తెల్పుచున్నది. దీనింబట్టి యూహింపఁగా సర్వవ్యాపకుఁ డగుభగవంతుని నొక్కరూపవంతునిగా భావించి భక్తుఁడు నిశ్చలభక్తి నుపాసించిన నాపరతత్త్వ మారూపముననే తోఁచును. తద్దర్శనమే మహానందప్రదమగును. ఓమునీ! నీవు నిర్మలమనస్కుఁడవు నాయుపాసనమున నైతివని యెఱింగి నిన్నుఁ జూడవచ్చితినని శ్రీరాముఁడు పలికెను. వీనిహృదయమేమి? శ్రీభగవత్కథా శ్రవణాదులకంటె ధ్యానముత్తమోత్తమమనియు నయ్యదియే భగవంతుని సంతుష్టుని జేయఁజాలుననియు బాహ్యపూజాదు లంతగా తృప్తినొందఁజేయఁజాలవనియు నియతమనస్కుఁడై ధ్యానయోగమున భగవంతు నారాధించువాఁడే సంపూర్ణ ఫలము నొందఁజాలుననియు నీరామవాక్యసారమని మన మెఱుంగవలయునుగదా. ఈయుపదేశానుసారము కాయకర్మ మునకంటె మానసికకర్మ ముత్తమోత్తమమని యర్థము.విగ్రహ పూజ యధమమనియే యిందుఁగలసారము. ఆమంత్రోపాసన మునందును ఫలముగోరు టధమపక్షము. నిరపేక్షుఁడై భగ వంతు నారాధింపవలయుననుటయే యీభాగమునుండి మన మెఱుంగఁదగినవిషయము. ఇఁకఁ దరువాతికథను బఠింతము.

శ్రీరాముఁడు సీతాప్రశ్నములకు సమాధానము చెప్పుట.

* సీతాదేవి ప్రీతిపురస్సరముగా నిట్లు తెల్పినమాటల నాలకించియు శ్రీరాముఁడు ధర్మము విడనాడువాఁడు కాఁడు కాన నామె సంశయముల నడంచి యామూలమున లోకులకు నీతిఁ దెల్పం దలంచి యిట్లు పలికెను. జానకీ! నీవు ధర్మజ్ఞురాలవు. కనుక హితవాక్యములం బల్కితివి. నీసద్వంశమర్యాద వెల్లడియయ్యెను. ఇఁక నాయభిప్రాయము నాలకింపుము. ఆర్తుల రక్షింప రాజులు ధనుస్సుల ధరింతురని పల్కితివికదా. నియతవ్రతులై శరణ్యులై దండకాటవిం గలమునులు వారుగా నాకడకు వచ్చి శరణుచొచ్చిరి. ధర్మపరాయణులై ఫలమూలాశనులై యుండుమునులు క్రూరరాక్షసులకు భయంపడి సుఖము నొందనేరకున్నవారు. మాంసాహారప్రియులగు రక్కసులు విచ్చలవిడి యిందుఁ దిరుగుచు మునులంబట్టి భక్షించుచున్నారు. వారిబాధలకుఁ దాళఁజాలక నాకడకు వచ్చి మమ్ముఁ గరుణింపుమని వేఁడుకొనిరి. వారలకు నమస్కరించి నేనే వచ్చి మిమ్ము సేవింపఁదగినవాఁడను. మీరే దయచేసి నన్ను వేఁడుట నాకే లజ్జగా నున్నది. నేనేమి చేయవలయు నని పల్కితిని. వారీయడవినుండు కామరూపరాక్షసులనుండి మమ్ముఁ గాపాడుమా యని వారివెతలఁ దెల్పిరి. తపఃప్రభావమున వారల మునులు చంపఁజాలుదురు. ఐన శ్రమించి చేసిన తపఃఫలము నశించునని వారట్లు శపింపరు. సీతా! తపస్సు చేయు టత్యంతకష్టము. విఘ్నము లనేకములు దానికిం

* ఇది పదియవసర్గమునుండి గ్రహింపఁబడినది.

గలుగు. కాన వాని నన్నింటి నడంచి చేసినతపస్సును దప్పిం
జంపుచున్నను రక్కసుల శపించి వ్యయింపంబూనకున్న వారు.
కాంబట్టియే మనలను దిక్కుగా నమ్మి ప్రార్థించిరి. నేను వారలం
గాపాడుదునని మాటయిచ్చితిని. నామేనం బ్రాణము లుండంగా
నామాటను నెఱవేర్పక వదలంజాలనుజూమీ. సత్యము సర్వ
కాలముల సర్వావస్థల నాకుం బ్రియమని నీవెఱుంగుదువుకదా.
ప్రేయసీ! ప్రాణముల లెక్కింపక వదలుదును. నిన్నైనను
సౌమిత్రినైన వదలుదును. కాని యిచ్చినమాటను వదలను.
విశేషించి మునులకడం జెప్పినమాట విడువనని చెప్పవలయునా
వారు తెలుపకపోయినను నే నవశ్యము వారిని రక్షింప
వలసినదే. వారు ప్రార్థించి నేను శపథముచేసి వదలందగునా!
నాకు నీయందుం గలస్నేహము నీకు నాయందుంగలయను
రాగము నను వానిమూలమున నీమాటలు తెల్పితివి. సంతో
షించితిని. లోకమునం బ్రీతిపాత్రమగుచోటనే యుపదేశిం
తురు. నీమాట నీమనస్సునకుం దగినదే. నీవంశమున కనురూప
మైనది. నీవు నాప్రాణాధికురాలవు. అయినను నే నేయేధర్మ
ములను సంకల్పింతునో నీవును వానినే సంకల్పింపవలయును.
వేఱుమార్గము కూడదు. అని జానకికి స్వాభిప్రాయముం దెల్పి
కోదండమును బూని సౌమిత్రి వెంటరా జానకిం గూడి తపో
వనములకుం బయనము సాగించెను.

మహాశయులారా! ఈభాగము చాల ముఖ్యమైనది.
అనేకవిషయము లిందు విమర్శనార్హములు గలవు. వానిని
బరిశీలించి యథాశక్తి న్యాయము ననుసరించి కనుంగొం
దము. ఇందు సీత తనను బ్రశ్నించుట లోకుల కుపకారకమని
శ్రీరాముం డెఱింగి తనయాశయమును దెలుపుచున్నాండు.

శ్రీరాముఁడు సీతాప్రశ్నములను సమాధానము ...

ప్రధానముగా సత్యధర్మపరుఁడనే యి ...
రామోపదేశ సారము మఱియు నా ...
యనియునగు. అనపరాధుల వధింపఁబూనుట ప్ర ...
యని సీత ప్రశ్నించెను? ఈ ప్రశ్నము ...
నకే యనుకూలము గాఁ గలదని ప్రశ్నించెను.

"సమోఽహం సర్వభూతేషు న మే ద్వేష్యోఽస్తి న ప్రియః
యే భజంతి తు మాం భక్త్యా మయి తే తేషు చాప్యహం
అపి చేత్సుదురాచారో భజతే మామనన్యభాక్
సాధురేవ స మంతవ్యః సమ్యగ్వ్యవసితో హి సః"

అను భగవద్వాక్యము ననుసరించి శ్రీ ...
డెవ్వఁడు లేఁడు. మిత్రుఁడును లేఁడు. ...
సములే. ఐన నేల యీ ...
సారము వారువారి ఫలములను ...
జము వలయునుగాన దాని ...
కార్యము. దుష్కర్మములను ...
నుండువారిం గాంచినఁగాని ...
మానరు ఆనీతిని లోకులకుఁ జెప్పుటకే ...
గలిగినది. కనుక నీసీతాప్రశ్నము ...
మూహింపవలసినదియే. ఇపుడు శ్రీరాముని ...
చెప్పవలసియున్నది. ఆసమాధానము ...
లోకుల కుపకరింపవలయును. ...
భవము తప్పదు. భక్తులను ...
భగవంతుఁడే వోలఁగించును. ...

ఫలములను లోకు లెఱుంగవలయు. అనునవియే యామూఁడు విధములు.

"వసంతో ధర్మనిరతా వనే మూలఫలాశనాః,
న లభంతే సుఖం భీతా రాక్షసైః క్రూరకర్మభిః. ౫
కాలే కాలే చ నిరతా నియమైర్వివిధైర్వనే,
భక్ష్యంతే రాక్షసైర్భీమైర్నరా మాంసోపజీవినః. ౬
తే భక్ష్యమాణా మునయో దండకారణ్యవాసినః,
అస్మానభ్యవపద్యేతి మామూచుర్ద్విజసత్తమాః. ౭

... ...

ప్రసీదంతు భవంతో మే హ్రీరేషా హి మమాతులా,
యదీదృశైరహం విప్రైరుపస్థేయైరుపస్థితః. ౯

... ...

అర్దితాస్స్మ దృఢం రామ భవాన్నస్తత్ర రక్షతు.
హోమకాలేషు సంప్రాప్తాః పర్వకాలేషు చానఘ,
ధర్షయంతి సుదుర్ధర్షా రాక్షసాః పిశితాశనాః. ౧౨
రాక్షసైర్ధర్షితానాం చ తాపసానాం తపస్వినాం,
గతిం మృగయమాణానాం భవాన్నః పరమా గతిః. ౧౩
కామం తపః ప్రభావేన శక్తా హంతుం నిశాచరాన్,
చిరార్జితం తు నేచ్ఛామస్తపః ఖండయితుం వయం. ౧౪

... ...

రక్ష నస్త్వం సహ భ్రాత్రా త్వన్నాథా హి వయం వనే. ౧౬
అప్యహం జీవితం జహ్యాం త్వాం వా సీతే సలక్ష్మణాం,
న తు ప్రతిజ్ఞాం సంశ్రుత్య బ్రాహ్మణేభ్యో విశేషతః." ౧౯

అని మూలము. ఇందలిసార మేమని విచారింతము. హింసాకర్మమును మాని మూలఫలాదికముల భక్షించువారు

మునులు. అనగా దనకొఱకు నితర ప్రాణుల [illegible]
రాదనియే నీతి. అహింసావ్రతనిరతులు [illegible]
పాత్ర మగునని సారము. అట్టిసాధుపురుల [illegible]
రాక్షసులు. భగవదారాధనమునకు [illegible]
దుష్టులు. వారు వధ్యులగుదురు. మాంసభక్షణ [illegible]
నొరులను హింసించుట తపోవిఘ్నముగా [illegible]
బాధించుట యనునివి దుష్కృత్యములని సా[illegible]

"యోఽహింసకాని భూతాని హినస్త్యాత్మసుఖేచ్ఛయా,
స జీవంశ్చ మృతశ్చైవ న క్వచిత్సుఖమేధతే.
యో బంధనవధక్లేశాన్ ప్రాణినాం న చికీర్షతి,
స సర్వస్య హితప్రేప్సు స్సుఖమత్యన్తమశ్నుతే.
యద్ధ్యాయతి యత్కురుతే ధృతిం బధ్నాతి యత్ర చ,
తదవాప్నోత్యయత్నేన యో హినస్తి న కించన.
నాకృత్వా ప్రాణినాం హింసాం మాంసముత్పద్యతే క్వచిత్,
న చ ప్రాణివధస్స్వర్గ్య స్తస్మాన్మాంసం వివర్జయేత్.
సముత్పత్తిం చ మాంసస్య వధబంధౌ చ దేహినామ్,
ప్రసమీక్ష్య నివర్తేత సర్వమాంసస్య భక్షణాత్.
స్వమాంసం పరమాంసేన యో వర్ధయితుమిచ్ఛతి,
అనభ్యర్చ్య పితౄన్ దేవాం స్తతోఽన్యో నాస్త్యపుణ్యకృత్.
ఫలమూలాశనైర్మేధ్యై ర్మున్యన్నానాం చ భోజనైః,
న తత్ఫల మవాప్నోతి యన్మాంసపరివర్జనాత్."

అను మనుస్మృతివాక్యములు [illegible]
బోధించుచున్నవి. పవిత్రాహారము [illegible]
నొందుదురో దానిని మాంసము [illegible]

దురు. మహాదుష్కార్యము మాంసభక్షణమని దీనిసారము. ప్రాణిహింస స్వర్గప్రాప్తిప్రతిబంధకము. అను నీభావమునే శ్రీరాముఁడు తెలిపెను. హింసాకర్మము నాచరించుచు సత్కర్మముల నాచరించుటకంటె దానిమానినవాఁడే యుత్తముఁడనికదా దీనిసారము. సర్వమానవసోదరత్వము మాంసభక్షణరూపమున నశించుట సిద్ధాంతమనునదియే యిందలి నిశ్చితార్థము. హింసాకర్మము నిష్కరుణాహృదయమునకు దృష్టాంతముకదా.

శ్రీరామా! హోమాది సత్కర్మముల నాచరించు కాలమున మాంసలుబ్ధులగు దానవులు మమ్ము బాధించుచున్నారు. దిక్కెవరని వెదకు మాకు నీవే పరమగతివి. వేఱొండు లేదని మునులు తన్ను వేఁడినట్లు సీతకు రాముఁడు తెలిపెంగదా.

"క్షత్రియాణాం తు వీరాణాం వనేషు నిరతాత్మనాం,
ధనుషా కార్యమేతావదార్తానామభిరక్షణమ్."

అని పూర్వసర్గమున సీత శ్రీరామునకుఁ దెల్పెను. దానికే యీయది యుత్తరమగును. సీతా! యిపుడు మునులు నన్ను ననాథరక్షకునిగా నెఱింగి వేఁడుచున్నారే. వారి రక్షింపవలయునా? నాకపకారము చేయలేదే యని యూరకుండవలయునా? అని రాముఁడు ప్రశ్నించుచున్నాఁడు. అనఁగా క్షత్రియధర్మములకు నితరజాతులకు విధించినధర్మములకును జాలభేదము కలదు. లోకరక్షణము సామాన్యకార్యము కానేరదు. దానియందే నియతిగలరాజులు చేయుకార్యములు కొందఱకు బాధాకరములు కావచ్చును. కాని లోకరక్షణైకదృష్టిగలరాజు లట్టివానిని లెక్కింపరాదు.

"అదండ్యాన్ దండయన్ రాజా దండ్యాంశ్చైవాప్యదండయన్,
అయశో మహదాప్నోతి నరకం చైవ గచ్ఛతి. ౧౨౮
వాగ్దండం ప్రథమం కుర్యాద్ధిగ్దండం తదనంతరం,
తృతీయం ధనదండం చ వధదండ మతఃపరం. ౧౨౯
"వధదండో నామ తాడనాంగచ్ఛేదనరూపమ్" అని వ్యాఖ్య.
మను. ౮ అధ్యా.

దశబ్రాహ్మణభృత్యర్థ మేకం హన్యాద్ద్విజం నృపః,
శతబ్రాహ్మణభృత్యర్థం బ్రాహ్మణో బ్రాహ్మణాం తు వా. ౪౨
పంచబ్రహ్మవిదామర్థే వైశ్యమేకం తు దండయేత్,
వైశ్యం దశవిశామర్థే విశం వా దండయేత్తథా ౪౩
తథా శతవిశామర్థే ద్విజమేకం తు దండయేత్,
శూద్రాణాం తు సహస్రార్థే దండయేద్బ్రాహ్మణం తు వా. ౪౪
తచ్ఛతార్థే తు వా వైశ్యం తద్దశార్థే తు శూద్రకం."
లలితోపాఖ్యానము. ౨ అధ్యా.

అను నీ ప్రమాణములు శిక్షాభేదములను వాని కారణములను దెలుపుచున్నవి. కనుక క్షత్రియధర్మము లితరుల ధర్మములతో సమానము లనరాదు. ఆ కారణమున రాముఁడు సీత ప్రశ్నమునకు సమాధానము చెప్పఁబూని ఎవఁడు నీవే నాకు రక్షకుఁడవని వేఁడునో వానిం గాపాడుటకే యీశస్త్రధారణమని యెఱుంగుమనియె. అనఁగా నీవు తెలిపినట్లే యార్తులగుమునులం గావఁబూని యీశస్త్రమును బట్టితినని పలికెను.

"పరిత్రాణాయ సాధూనాం వినాశాయ చ దుష్కృతాం,
ధర్మసంస్థాపనార్థాయ సంభవామి యుగే యుగే."

అనునదికదా నాశపథమని హెచ్చరించెను. ఈభావమునే మహాకవి కాళిదాసు

"ఆర్తత్రాణాయ వశ్శస్త్రం న ప్రహర్తు మనాగసి."

అనుశ్లోకరూపమున బోధించెను. దీనిసారమేమి? రాజు తన కపకారముచేయకున్నను ధర్మమునకుంగాని తత్కర్తలకుంగాని యపకారముచేయువారిని వధింపవలయుననియు నయ్యది పాప కారణము కాదనియు నిందలిముఖ్యార్థము.

ఓరామా! సోదరుంగూడి మమ్ముఁ గాపాడుము నీవే మాకు రక్షకుఁడవు. అని మునులు ప్రార్థింప నట్లే యని యంగీకరించితిని. నేను జీవించి యుండునంతదనుక నాశపథ ముసు మానుకొనను. ఏలయనఁగా నాకు సత్యమే సర్వదా యిష్టమగునది. అని సత్యమునందుఁ గల తనప్రీతిని దెలిపెను. అనఁగాఁ బ్రాణములకంటె నెక్కుడుగ సత్యమును ప్రేమింప వలయుననియే దీనిసారము.

ఓసీతా ! ప్రాణములనైన వదలుదును. లక్ష్మణుని నిన్నును వదలుదును. కాని పలికి బొంకనని రాముఁడు తెలి పెను. తనకంటెఁ బ్రాణాధికురాలగు భార్యకంటె సోదరుని కంటె నుత్కృష్టప్రేమాస్పదమైనది సత్యమని భావించి ప్రవ ర్తింపవలయునని శ్రీరాముఁడు సీతోపదేశరూపమున లోకు లకు బోధించెనని మన మెఱుంగవలయును.

"మమ స్నేహాచ్చ సౌహార్దాదిదముక్తం త్వయానఘే,
పరితుష్టోఽస్మ్యహం సీతే న హ్యనిష్టోనుశిష్యతే. ౨౧
సదృశం చానురూపం చ కులస్య తవ చాత్మనః,
సధర్మచారిణీ మే త్వం ప్రాణేభ్యోఽపి గరీయసీ." ౨౨

అని మూలము. సీతాప్రశ్నములకు సంతోషించినట్లు తెలుపుచున్నాఁడు. నీకుఁ గులమునకు నీమాట తగినది. బదులు పలుకక నాధర్మమునే యనుసరింపుము. ప్రాణాధికురాలవు కదా యనియెను. దీనిసారమేమి? మానవులకు వంశమునఁ గలమర్యాదలు కొన్ని యనుసరించును. తమకర్మము ననుసరించి కొన్నియాచారము లలవడును. వానిని వలదన్నను వదలవు. ఎన్నికులములలోఁ గలిసినను స్వకులాచారములు గొన్నియైన నుండక మానవు. కులములే వలదన్నవాఁడు దీర్ఘాలోచనము లేనివాఁ రనవలయునని యీభాగమే తెల్పుచున్నది.

"సహజం కర్మ కౌంతేయ సదోషమపి న త్యజేత్,
సర్వారంభా హి దోషేణ ధూమేనాగ్నిరివావృతాః. ౪౮
అసక్తబుద్ధిస్సర్వత్ర జితాత్మా విగతస్పృహః,
నైష్కర్మ్యసిద్ధిం పరమాం సన్న్యాసేనాధిగచ్ఛతి." ౪౯

గీత. ౧౮ అధ్యా.

అను నీశ్రీకృష్ణోపదేశము శ్రీరామోపదేశమునే తెలుపుచున్నది. అనఁగా సాధారణబుద్ధికి దోషములుగాఁ దోఁచినను జన్మకర్మములు వదలరానివి. కులధర్మములు సర్వదా పరిపాలింపఁదగినవియేకాని త్రోసివేయరానివి. మూర్ఖులు కులధర్మము లేలయని తూలనాడిన నలవాటులు కొన్నియైన వదలక వారినంటియుండును. వానిస్వరూపము లిట్టివని తెలిసికొననివారే పామరులు. ఈవిషయము నీరామునివాక్కులే తెలుపుచున్నవి. నే నేయేధర్మముల నాచరింతునో నీవట్టివానినే యనుసరింపుమని సీతకు శ్రీరాముఁ డాజ్ఞాపించెను. అనఁగాఁ బ్రకృతిపురుషుల మగుమన మెట్టివర్తనముకలవార

మగుదుమో యట్లు మానవులు (స్త్రీపురుషులు) వర్తింపవలయు నని శ్రీరామునిహృదయమని మన మెఱుంగవలయును. సహధర్మచారిణి యనఁగా నర్థ మియ్యదియే.

"పతిం యా నాభిచరతి మనోవాగ్దేహసంయతా,

సా భర్తృలోకానాప్నోతి సద్భిస్సాధ్వీతి చోచ్యతే." ౯ అధ్యా. ౯.

అన్న మనువాక్యమే రామాయణమునఁ గలదని మన మెఱుంగవలయును. దంపతులకు సదాచారాదరణమునకు నుదాహరణము ప్రకృతిపురుషులగుసీతారాములుగాక మఱెవ్వరు కలరు? శ్రీరామోపదేశమునకంటె శ్రేష్ఠము వేఱెద్ది కలదు? భర్త యే ధర్మము నాచరించునో యద్దానిని భార్యయు ననుసరింపవలసినదే. ఒకప్పుడు భర్త దురాచారనిరతుఁడైన భార్యయు నట్టిదియే కావలయునా? అన్నచో నది విశేషవిధింబట్టి వదలవలయును. భార్యను భర్త యేకారణములంబట్టి వదలవలయునో భార్యయు నట్టికారణములంబట్టియే పతిని వదలవలయునని యూహింపవలయును. ఈత్యాగ మిరువురకు సమానమేనా యన్న నించుక భేదముగలదిగా నుండు ననవలయును. వేఱొక్కతరుణమున దీనిని విమర్శింతము. ఇఁకఁ దరువాతి చరిత్రమునకు మరలుదము.

శ్రీరామాదులు యాయామునులయాశ్రమములంగాంచుట.

* అంత శ్రీరాముఁడు సీతయు లక్ష్మణుఁడును వరుసఁగా నొకరివెంట నొకరుగాఁ బయనము సాగించుచు మునులును వెంటరాఁగాఁ బర్వతసానువులను వనములను నదులను, నందలి పక్షులను, వన్యమృగవిశేషములను జూచుచుం బోయిరి. చాల

* ఇది పదునొకండవ సర్గమునఁ గలదు.

దూరము పోయి సూర్యుఁ డస్తమింప నున్నతఱి విశాల తడాకము నొక్కచోఁ గాంచిరి. జలమృగపక్షు లందుండెను. జలపుష్పము లెంతో వింతగొలుపుచుండెను. తేటనీటితో నది చెలువారుచుండెను. ఆకొలఁకుననుండి గీతవాద్యములచప్పుడు వినవచ్చెను. కాని యం దెవ్వరును గానరారైరి. అంత రాఘవు లిరువురును సంతోషమున దానిమహిమమును వినఁగోరి తమ వెంటనున్న ధర్మభృతుం డనుముని నిట్లు ప్రశ్నించిరి. మహాత్మా! ఈధ్వని యచ్చెరువు కలిగించెడిని. కాన దీనింగూర్చి వినఁ గుతూహల ముదయించెడిని. వివరింపుము. ఇది వచింపఁదగిన దేని పరమరహస్యము కాదేని తెల్పుము. ఆప్రశ్నమున కానం దించి తద్వార్త నెఱిఁగించుతలంపున నమ్ముని యిట్లనియె. శ్రీ రామా! ఈతడాకము పంచాప్సర మనుపేరఁబరఁగు. సర్వదా యిట్లే గీతవాద్యధ్వనులుగలిగియే యిది యుండును. మాండ కర్ణి యనుముని దీని నిర్మించెను. ఆముని యయుతవత్సరములు వాయుభక్షకుఁడై తానిర్మించిన యీతడాకోదకములనుండియే ఘోరతపం బొనరించెను. అగ్ని లోనగుదేవతలు దానిచే వ్యథితులై యొండొరులంగూడి యిట్లు చెప్పుకొనిరి ఈముని మనలో నొకరిస్థానమును బడయఁగోరుచున్నవాఁడు. అనుచుఁ గొందలంపడిరి. అంత వారందఱు మేటియచ్చర యనుఖ్యాతిని గాంచువారి నైదుగురినచ్చరల నాతనితపోవిభూతి నడంప నియోగించిరి. వారును దేవకార్యము నెఱవేర్పఁగోరి జీవాత్మ పరమాత్మలను జూడఁజాలినవాఁడైన నమ్ముని నెట్లో కామ వశంగతునిగా నొనరించి లోఁబఱచుకొనిరి. వారైదుగు రాత నికి భార్యలైరి. ఇం దాతరుణులకు గృహము లోపలనే నిర్మింపఁ బడినది. ఆగృహమున వారంద అమ్మునింగూడి సుఖముగా

నివసించుచుఁ దపోబలమున జవ్వనుఁడగునామునికి సుఖసంతో
షములఁ గూర్చుచున్నారు. వారు క్రీడించుచుండఁగా వారి
భూషణధ్వనులం గలిసి గీతవాద్యధ్వని వినంబడుచున్నది.

ధర్మభృతుఁ డిట్లు పలికినమాట నాలకించి వారిరువురు
మహాశ్చర్య మిది యని యంగీకరించిరి. అంత నారాముఁడు
మునులయాశ్రమములం బోఁడఁగాంచెను. అందు నందఱుం
బ్రవేశించి పూజితులై హాయిగ నుండిరి. ఆయాశ్రమముల
నివసించి శ్రీరాముఁడు రాక్షసబాధలుగల్గుచో మరలఁ బోయి
వానినడంచుచు నొక్కయాశ్రమమునఁ బదుమూఁడునెలలును,
వేఱొకపర్ణశాలయం దొకవత్సరమును, ఇంకొక్కయెడ
నాలుగునెలలును, వేఱొక్కచోట మాసపంచకమును,
మఱియు నొక్కతావున నాఱునెలలును, వెండియు నొక్క
యుటజమున సప్తమాసములును, ఒక్కయెడ సపాదమాస
మును, ఒక్కచోట నొక్కపాదము తక్కువగా మాసమును,
మఱొకచోటఁ ద్రిమాసములు, ఇంక నొకమునివాసమున మా
సాష్టకమును హాయిగా నివసించియుండెను. ఒక్కొక్కచో
ద్వివారములు నివసించుచు సుఖముగా శ్రీరామాదులుండఁగాఁ
బదిసంవత్సరము లయ్యెను. సీతాలక్ష్మణాదులంగూడి యారాఘ
వుఁడు మరల సుతీక్ష్ణాశ్రమమునకు మరలి వచ్చెను. సత్కార
ముల నందుచు నందుఁ గొంతకాల ముండెను. ఒకనాఁడు
రాముఁ డమ్మునిం గని మహాత్మా! ఇవ్వనమునందే భగవంతుఁ
డగునగస్త్యమునివరుఁ డున్నవాఁడని వినుచున్నాఁడను. ఈ
తపోవనము విరివిగలది. ఇందమ్ముని యెచ్చో నున్నవాఁడో
కనుంగొనుట కష్టము. ఆయాశ్రమ మెందుండునో తెల్పితి రేని
సీతాసౌమిత్రులంగూడి వారిని సేవింపఁబోయెదను. వారికి

శుశ్రూష చేయుకోరిక నాకు మిక్కిలి కలదు. అని శ్రీరాముఁడు పలుకఁగా సుతీక్ష్ణముని యానందించి భగవంతుఁడా! సీతాసహితముగా నగస్త్యముని దర్శింపఁబొమ్ము. ఈవార్త మీకెల్లరకుఁ దెలుపవలయునని నేనే తలంచియుంటిని. దైవికముగా నీవే నన్నడిగితివి. ఆయాశ్రమమును దెలిపెదను. ఇందుండి దక్షిణమునకు యోజనచతుష్టయ మరుగవలయు అందుఁ దదనుజాతుఁ డగుసుదర్శనముని యాశ్రమము గలదు. అది స్థలీప్రాయముగా నుండును. పిప్పలీవనమున నాపర్ణశాల యుండును. సరస్సులు విశేషించి కలవు. అందొక్కరాత్రియుండి తెల్లవాఱఁగాఁ బయనముసాగింపుము. అందుండి మఱియు దక్షిణదిక్కుం గుఱించి వనములకుఁ బ్రక్క నోరగా నొకయోజనమాత్రము పోవఁగా నగస్త్యాశ్రమ మున్నది. ఆవనము సర్వర్తుపుష్పఫలమూలసాంద్రము. సీతాదేవింగూడి నీ వందుండవచ్చును. మునివరు నాతని దర్శింప వాంఛగలదే నిపుడే తరలిపొమ్ము.

శ్రీరాముఁ డది విని సీతాసౌమిత్రులంగూడి పయనము సాగించెను. ముని చెప్పినచొప్పుననే పోయి వనసరస్సులు లోనగునవి సంతసము రెట్టింపఁజేయఁగా సౌమిత్రిం గాంచి తమ్ముఁడా! ఇదిగో అగస్త్యమునిసోదరుఁ డగుసుదర్శనముని యాశ్రమము. సంశయమే లేదు. అది యిదియే. సుతీక్ష్ణముని చెప్పినగుఱుతులన్నియు నిందుఁగలవు. పిప్పలీవృక్షములయందు దట్టముగా నున్నపండ్లవగరువాసన లివిగో గాలిమూలమునఁ దెలియవచ్చుచున్నవి. మునులు కూర్చిపెట్టియున్నకట్టెలు రాసులుగా నందందుఁ గనఁబడుచున్నవి. వైదూర్యమణుల రంగుగల దర్భలమొక్కలు మునులు కోయఁగా నున్నవి. చూడుము. నల్లనిమేఘాగ్రముభంగి హోమధూమముచివర

యదిగో గనఁబడుచున్నది. మునులు స్నానము చేసి పూవులు గోసి వానిచే బలికర్మము నాచరించుచున్నవారు. ముని చెప్పినట్లే యగస్త్యానుజుని యాశ్రమ మిదియే. పుణ్యకర్మముల నాచరించినయగస్త్యముని లోకహితార్థము తపోవిభూతిచే వాతాపి, ఇల్వలుఁ డనునిరువురరాక్షసులం జంపి, వారి బాధలు నశింపఁగా నీదిక్కు వాసయోగ్యము గావించెను. ఆరాక్షసు లిరువురు పూర్వము బ్రాహ్మణుల వధించుచుండిరి. అందు నిల్వలుఁడు దయయే లేక విప్రరూపమున సంస్కృత భాషం బలుకుచు శ్రాద్ధము పేరుచెప్పి బ్రాహ్మణులం బిల్చును. అంత నాయిల్వలుఁడు మేఁకవంటి యాకారముదాల్చిన యనుజుఁ డగువాతాపిం జంపి వండి శ్రాద్ధవిధానమున విప్రులకుం బెట్టును. భోజనము కాఁగా నిల్వలుఁడు వాతాపీ! వెడలి రమ్మాయని పెద్దగొంతుకతోఁ బిల్చును. వాఁ డంత మేఁకవలె నఱచుచు వారికుక్షులను భేదించుకొని వెడలి వచ్చును. కామరూపులు మాంసలుబ్ధులు నగువారిరువురు ప్రతిదిన మీరీతిఁ బెక్కండ్రను విప్రులను వధించిరి. దేవత లంత నగస్త్యముని వేఁడఁగా నతఁ డాతఁడు పిలువ నంగీకరించి శ్రాద్ధమున నాక్రూరుని వాతాపిని భక్షించెను. ఇల్వలుఁడు తృప్తియైనదికదా యన నైనదని యతఁడు పలుక నుత్తరాపోశనమిచ్చి వెడలిరమ్మా యని వాతాపిం బిలిచెను. బుద్ధిమదగ్రేసరుం డగుముని తమ్మునిం బిలుచు నాయిల్వలుం గని పరిహాసము నొనరించుచు నీతమ్ముఁడు మేఁకవంటిరూపమును దాల్చి వాఁడు నాకడుపున జీర్ణించి యమునియింటఁ జేరినవాఁడుగదా వాఁడిఁక నెట్లు రాఁగలఁడు? వాఁ డమ్మాటల కలిగి సోదరమృతికై వగచి యమ్మునిని హింసింపం దల

పడియెను. క్రోధారుణితనయనంబుల వాని నమ్ముని చూడ నాయగ్నిజ్వాలలు వాని భస్మముగావించెను. అట్టి దుష్కర కార్యమున మహోపకారము గావించిన మునితమ్మునియాశ్రమమే యిది. అనుచుండఁగాఁ బ్రొద్దు గ్రుంకెను. సంధ్య వార్చి యమ్ముని యాశ్రమముం బ్రవేశించెను. ఆమునికి నమస్కరించి యామునిపూజించి ఫలమూలముల నొసంగ భుజించి యారేయి యందుండెను. తెల్లవాఱఁగా భానుఁడు పూర్వాద్రిపయిం జూపట్టుడు మహర్షిని బ్రార్థించి సెలవంది పోవుతలంపున నోమహాత్మా! నమస్కారము. రాత్రి సుఖముగా నిందుఁ గడపితిమి. మీకు గురువు నన్నయునగు నగస్త్యమునిని దర్శింపఁగోరెదను. సెలవే. అన నమ్మునియు నంగీకరింప నారామమూర్తి యామహావనమును గాంచుచు సుతీక్ష్ణముని తెల్పినమార్గముననే యందఱుగూడి పోయెను. త్రోవయందు నీవారధాన్యములను, బనసలను దక్కుంగల ఫలవృక్షములను వాని నల్లుకొని పూచియున్నలతావితతు లను గాంచెను. కొన్ని చెట్లందు నేనుఁగులచే విఱువఁబడి యుండెను. వానరము లందందు విహరించుచుండెను. సరోవరములు పెక్కుతావులఁ గనఁబడుచుండెను. జలవిహంగమము లందుఁ గూయుచు నాడుచుండెను.

అంత శ్రీరాముఁడు సౌమిత్రిం గని సోదరా! ఈవృక్షములు పూచి కాచియుండుటయు మృగపక్షులు శాంతములై యుండుటయుఁ బరిశీలింపఁగా మహర్షియాశ్రమ మిం చెంతనే యున్నదని తోఁచెడిని. వింధ్యపర్వతము పొంగునడంచిన స్వకార్యముననే యగస్త్యుఁడను లోకప్రసిద్ధింగాంచిన యామాననీయునియుటజ మిదిగో చూపట్టుచున్నది. మార్గా

యాసము నీయది తోలఁగించునట్టిదియే. హోమధూమము లే యెల్లయెడల వ్యాపించియున్నవి. నారచీరలోలిఁ గట్టఁబడి యున్నవి. చూడంజూడఁ గన్నులకు హాయిని గూర్చుచున్నవి. మృగములు శాంతమును వహించియున్నవి. పక్షిరుతములు శ్రవణానందమును గూర్చుచున్నవి. రక్కసు లీమునివరు ప్రభావమున దక్షిణపుదిక్కును భీతిచేఁ జూచుచుందురుగాని నిర్భయముగాఁ జూడఁజాలరు. అట్టి మునిపతి యాశ్రమమే యిది. ఈమహాత్ముఁ డీదిక్కునకు వచ్చినదిమొదలు రక్కసులు మునులపై వైరములు వదలి శాంతులైరి సుమా. అగస్త్యుని పేరనే యీదిక్కు ప్రఖ్యాతిగాంచియున్నది. వింధ్యాద్రి సూర్యగమనము నడ్డగింపఁబూనియు నెవ్వనియానతికి లోనై యట్లే నిలిచియున్నదో యా శ్రీమంతునిదే యీయాశ్రమము. మనకీమహర్షి శ్రేయస్సుల నొడఁగూర్చును సోదరా! ఈమహర్షిని సేవించుచు వనవాసశేషదినముల నిందే పుచ్చుట కుద్దేశించితిని. దేవత లీమహర్షికడ నుందురు. అనృతవాది, క్రూరుఁడు, వంచకుఁడు, ఘాతుకుఁడు, శాస్త్రదూరవర్తనుఁడు నీయాశ్రమమున బ్రదుకఁడు. ఈముని నారాధించుచు దేవత లెందఱో యున్నవారు. అనేకు లిందుఁ దపోనిరతిం బూని దివ్యదేహములఁ దాల్చి స్వర్గమునొందిరి. ఇందుఁ దపస్సొనరించువారలకు దేవతలు దేవత్వాదు లొసంగుదురు. ఆశ్రమమునకు వచ్చితిమి. సీతంగూడివచ్చిన నారాక నీ వామహర్షికిం దెలుపుమా యని యాజ్ఞాపించెను.

మహాశయులారా! ఈభాగమునుండి తెలిసికొనఁదగిన విషయము లనేకములు గలవు తొలుతఁ జరిత్రాంశములను గనుఁగొందము. సుతీక్ష్ణముని యగస్త్యాశ్రమమునకు మార్గము

రామునకుం దెల్పెను. నాలుగుయోజనము లరిగిన నందు నా యగస్త్యముని తమ్మునియాశ్రమ మున్నదనియె. దానిరీతియుం దెల్పెనుగదా. ఆమాటలంబట్టి యూహింపఁగా రామాయణ కాలమున దేశస్థితి తెలియవచ్చెడిని. పదాఱుక్రోశములదనుక మునులయాశ్రమములు కూడ లేవు. మహారణ్యమే. మార్గము మానవులు సంచరించుటంజేసి సుబోధముగా లేదు. కొండలు వృక్షరాజములు మార్గమును దెలుప గుఱుతుగాఁ జూపఁబడు చుండెను. ఎందేనాశ్రమమున్నయెడల దానిచెంత ఫలవృక్షములు లతావిశేషములు మెండుగా నుండును. సరోవరములు తటాకములు నెల్లయెడల నుండును. మృగములు మత్తిల్లి తిరుగాడుచుండు ననుటంజేసి మానవసంచార మరుదనికదా తేలెడిని. వనగజములసంచారము తఱచుగా నుండుట మిక్కిలి ప్రాణాపాయకరముగా నుండును. కాన నెప్పుడో యెట్లో మును లందందుఁ దిరుగాడుచుందురు. మునులుండుతావుల వన్యఫలములు మూలములు కందములు పూవులు సమృద్ధిగా నుండును. కావున వా రాహారవస్తువులను సంపాదింప దూరము పోవనక్కఱలేదు. వర్షములకుఁ గొఱంతలేదు. మును లందందు నేకరించినయెండుకట్టెలు ప్రోవులుగా నున్న వను నీ

"తత్రతత్ర చ దృశ్యంతే సంక్షిప్తాః కాష్ఠసంచయాః,"

మూలము మునులసదాచారమును దెలుపుచున్నది.

"ఇంధనార్థమశుష్కాణాం ద్రుమాణా మవపాతనమ్."

అనుమనుస్మృతివాక్యము ననుసరించి పచ్చిచెట్లను ఛేదింపక యెండినవృక్షములు పడిపోవఁగా వానిని సంగ్రహించి కొని

పోయి యగ్నికృత్యము నొనరించుచుండిరి. అనఁగా నాకాలమున నగ్నిపూజయే ప్రధానముగా నుండెనని తేటపడుచున్నది. "అగ్నిముఖా వై దేవాః" అన్న శ్రుతి ననుసరించి యగ్ని నుపాసించుచుండిరని మన మెఱుంగవలయు. "దీపం వినా పూజన మప్రశస్త" మ్మను ప్రాచీనసూక్తి వినఁబడుచుండుఁగదా. షోడశోపచారములలో దీపము ప్రధానమనుటకుఁ గారణమేమి? భగవంతుని దేజోరూపునిగా ధ్యానించుట మునులయాచారమని స్పష్టమగును. భగవదాగమనమునకు ముందుగాఁ దేజోరాశి కనఁబడెనని పురాణములయం దెన్నియో యుదాహరణములు కనఁబడుచున్నవి కదా.

"ధ్యేయస్సదా సవితృమండలమధ్యవర్తీ నారాయణః"

అనుటం జేసి భగవంతుఁడు తేజోరూపుఁడని స్పష్టమగును. మునులు యజ్ఞరూపమునఁ గొందఱును, సేవలోపాసనరూపమునఁ గొందఱును భగవంతు నారాధించువారని తెల్లమగుచున్నది. విగ్రహములఁ బూజించువారు మునులయందుఁ దఱచుగా లేరనియే మన మెఱుంగవలయును. "యజ్ఞానాం జపయజ్ఞోఽస్మి" అనుగీతావాక్యము జపయజ్ఞప్రాశస్త్యమును వెల్లడిచేయుచున్నది.

"ప్రాజ్యధూమాకులవన శ్చీరమాలాపరిష్కృతః." ౭౦

అనుమూలమువలన హోమధూమము చెట్ల నావరించియున్నదనియు నారచీరలు వరుసగా వృక్షశాఖలకుఁ గట్టఁబడియున్నవనియుఁ దెలియవచ్చును. సాయంప్రాతఃకాలములయందు హోమకార్యము సాగించు టగ్ని నారాధించుటగాక మఱేమగును? అగ్గిపుల్లలు లేవుకాన నిప్పును సర్వదా రక్షించు

చుందురని యొక్కకొందఱు పలుకుదురు. కాని హోమధూమ మనుదాని కది యర్థము కానేరదు. "స్థితస్య గతిశ్చింతనీయా" యన్నట్లున్న మూలము ననుసరించి యర్థము చెప్పవలయును. తోఁచినట్లు పలుకరాదు. భారతమునకు వెనుకనే రామాయణకథ యనువాదమును దృఢపఱుపం బూని తోఁచినట్లు వ్రేలుట న్యాయ్యమా. రెండు గ్రంథము లసత్యములన్నచో వారి వాదము సరిపడునేమో యని యూహించెదను. ఎవ రేతెంబోయినను ఆతిథ్యము సాగుచుండె ననుటంబట్టి వలసినప్పుడెల్లఁ బూవులు ఫలమూలాదికములు దొరకుచుండెననియుఁ దృణధాన్యములు లోనగునవి కొఱంత లేక యుండెననియుఁ దెల్లమగును. పండ్రెండునెలలయందును బుష్పించులతాద్రుమములు ఫలవృక్షములు వలసినన్ని యుండెననియే దీని సారము. నారచీరలు కొఱంత లేక యుండెను. వానిని దడిపి యాఱవేయుచుందురు. అనఁగా నావస్త్రములు నేయఁబడినవియే యని యూహింప నవకాశము కలదు. ఒక్కజాతివా రప్పని చేయుచుందురు. అల్పమూల్యమునకో రాజాజ్ఞంజేసి మూల్యము గొనకయో మునుల కవి లభించుచుండుననియుఁ దోఁచుట వింతగాఁబడదు. నారనుండి తంతువులఁదీసి నేయు వస్త్రములకు నారచీరలని పేరయి యుండవచ్చును. జాతికి వృత్తికల్పన మాకాలముననున్న మంచియాచారము కదా. ఈలోనగువిషయములంబట్టి చూడఁగా దండకారణ్యము మనుష్యాకీర్ణము కాకుండుటయే గాక నిర్మానుష్యమనియుఁ జెప్పవచ్చును. ఎందరో మహాత్ము లుందురు. వారు కూడఁ బ్రాణములు కరతలములయందుండ భగవంతునే నమ్మి వైరాగ్యసంపత్తుచేఁ గాలము గడపుచుండిరని తోఁచెడు. కావున మహారణ్యము

లచే దేశము చాలభాగ మావరింపఁబడియున్నదని స్పష్ట మగును. భారతకాలమున నీదండకారణ్యభాగము చాల వఱకు గ్రామసంయుతమే. కావున రామాయణకాలము ప్రాచీనమని సిద్ధాంతితమగుచున్నది.

పంచాప్సరము.

"ఇదం పంచాప్సరో నామ తటాకం సార్వకాలికమ్."

అని మూలము. ఆతటాకమునడుమ ననఁగా నీటిలోపల దివ్య హర్మ్యము. అందైదుగురు దేవకన్యకలతో ముని విహరించుట యను నీకథ సామాన్యదృష్టిం బరికింపఁ బరిహాసపాత్రముగాఁ దోఁపకపోదు. ఇంచుక దూరదృష్టిం బరికించిన నది యల్ప కార్యముగనే తోఁచును. వినుఁడు. మునివరుఁడు మాండ కర్ణి తీవ్రతపస్సొనరింప నగ్నిలోనగు దేవతలు భయంపడి దానికి నంతరాయమును గల్పింపఁబూనిరఁట. ఇందు నచ్చెరువుగ నుండున దేమున్నది? లోకసహజకార్యమే యిది. అసూయ దేవతలయందుఁగూడ గన్పట్టుననుట కిదియు నొకయుదాహ రణము. వా రచ్చరలం బంపుటయు వాడుకయే కదా.

"అప్సరోభి స్తతస్తాభిర్మునిర్దృష్టపరావరః. ౧౬
నీతో మదనవశ్యత్వం సురాణాం కార్యసిద్ధయే,
తాశ్చైవాప్సరసః పంచ మునేః పత్నీత్వమాగతాః. ౧౭
తటాకే నిర్మితం తాసా మస్మిన్నంతర్హితం గృహం,
తత్రైవాప్సరసః పంచ నివసంత్యో యథాసుఖం. ౧౮
రమయంతి తపోయోగాన్మునిం యౌవనమాస్థితం,
తాసాం సంక్రీడమానానా మేష వాదిత్రనిస్వనః. ౧౯
శ్రూయతే భూషణోన్మిశ్రో గీతశబ్దో మనోహరః."

అని మూలము. మహాజ్ఞానసంపన్నుఁడైనను ముని యాయచ్ఛ రలకు లోనై కాముకుఁడయ్యెను. వారు మునికి భార్యలైరి. అనుటయం దచ్చెరువేదియుఁ గానరాదు. ఫలాభిసంధిరహిత సత్కర్మముల నాచరించువారే కామమును జయింపఁజాలు దురు ఫలాభిసంధిసహిత కర్మాచరణపరాయణులు కామమును జయింపఁజాలరు. ఈముని నిష్కామకర్మము నాచరించువాఁడని స్పష్టమగుచున్నది. కనుకనే యాతనితపము పరుల కీర్త్యాజనక మయ్యెను. విఘ్నములకు లోనుగాఁడ నయ్యెను. అతితుచ్ఛ సుఖము నది యీయఁజాలెను. జితాత్ముఁ డగువానితపస్సు సర్వజనానందకమే యగును. అది విఘ్ననిహన్యమానము కాఁజాలదు.

"యదా వినియతం చిత్తమాత్మన్యేవావతిష్ఠతే,
నిస్పృహస్సర్వకామేభ్యో యుక్త ఇత్యుచ్యతే తదా. ౧౮
యథా దీపో నివాతస్థో నేఙ్గతే సోపమా స్మృతా,
యోగినో యతచిత్తస్య యుఞ్జతో యోగమాత్మనః. ౧౯
యత్రోపరమతే చిత్తం నిరుద్ధం యోగసేవయా,
యత్ర చైవాత్మనాత్మానం పశ్యన్నాత్మని తుష్యతి." ౨౦

గీత. ౬. అధ్యా.

అను సీశ్రీకృష్ణోపదేశము ననురించి యోజింపఁగా మాండ కర్ణిముని నిర్జితేంద్రియుఁడు కాక యేదోఫలమును గోరియే తపమొనరించెననియు నయ్యది యంతరాయములపాలయ్యె ననియు స్పష్టమగును. చేసినది విఫలము కాదుగాన నతిస్వల్ప ఫలమే కలిగెను. ఇందు విశ్వాసపాత్రము గానివిషయ మేమి కలదు? భగవదారాధనముచేసి దానికి ఫలముగా జవ్వనము

నెవఁడు కోరునో వాని కది తప్పక ఫలించును. తపస్సున కిది యత్యల్పఫలముకదా. తటాకోదకములనడుమ నితరాదృశ్యముగ నొకభవనము నిర్మింపఁబడియెనని యున్నది ఇది నమ్మఁదగినదా యని ప్రశ్నించువారు కలరు. వారి కీసమాధానము తగును. ఇంద్రజాలమని మహేంద్రజాలమని రెండువిద్యలు గలవు. ఇంద్రజాలము మర్త్యలోకవస్తువుల నంతర్హితములఁ జేయుట. అచ్చటలేనివానిం గనఁబఱచుట లోనగునచ్చెరువుఁ గల్పించుకార్యములఁ జేయఁజాలు. మహేంద్రజాల మిట్లే లోకాంతరగతవస్తువులను జేయఁజాలును. అందు జలస్తంభనాదు లొకభాగమున నుండునవి. క్షుద్రమంత్రోపాసకులే యిట్టియద్భుతకార్యము లొనరించుచుండఁగా నిఁకఁ దపోనిరతులగువారల కీసిద్ధులు గల్గుట యొకగొప్ప గాదు. మన బోంట్ల కవ్విషయమే తెలియదుకాన విశ్వాసము కలుగలేదు గాని యించుక యాలోచించినచో నిట్టి సిద్ధు లల్పములని స్పష్టమగును. భగవదారాధనము చేయుచుండుముని కామము నకు లోఁబడెఁగదా యనునదియే వగపునకుఁ గారణమగును. ఇఁక విశేషముల నెమకుదము.

"అగ్రతః ప్రయయౌ రామస్సీతా మధ్యే సుమధ్యమా,
పృష్ఠతస్తు ధనుష్పాణి ర్లక్ష్మణోఽనుజగామ హ." ౧

అని మూలము.

"అనేన శ్లోకేన ప్రణవార్థః ప్రకాశిత ఇతి సంప్రదాయః. తత్ర అగ్రత ఇతి అవర్ణ ప్రాథమికత్వం. అగ్రతః ప్రయయావిత్యర్థః. ప్రాథమ్యం రామ ఇతి సత్తాసంపాదనరక్షణాదినా రమయతీతి కారణత్వేన రక్షకత్వేచ రమాసంబంధిత్వేన శ్రీశత్వం చ. సుమధ్యమేతి ప్రణవద్వితీయవర్ణశ్చ. మధ్య ఇతి తస్య వర్ణద్వయమధ్యవర్తిత్వమ్. సీతా మధ్యే ఇతి లక్ష్మ్యాః పురుషకారత్వం.

లక్ష్మణ ఇతి. మన శ్శ్వాసే ఇతి ధాతోః అసాధారణధర్మవత్త్వం. ధనుష్పాణిరితి నిరంతరకైంకర్యవత్త్వం. అనుజగామేతి అహంకార మమకార విరహేణానుసరణం. పదాంతమకారేణ ప్రణవతృతీయవర్ణశ్చ వ్యజ్యత ఇతి సంక్షేపః. తా పశ్యమానావిత్యాదినా. నారాయణపదార్థః ప్రకాశిత ఇతి సంప్రదాయః."

తనిశ్లోకి.

ఇందుఁ బ్రణవాక్షరములు గలవనియు నిందేమో సంప్రదాయార్థము గలదనియు వ్యాఖ్యాతృభావము. ఇది రామాయణకావ్యమున నాల్గువేదము లిమిడియున్నవనువారు చెప్పినట్లున్నది. ప్రతిశ్లోకమునందును దఱచుగా అకారము ఉకారము మకారము లుండును. అన్నియుఁ బ్రణవార్థబోధకము లేల కావు? ఇట్లే నాల్గువేదములు నాఱుశాస్త్రములు నింకను బురాణేతిహాసములు నిందుఁ గలవనవచ్చును. వలసిన తావులనుండి వర్ణముల ననియమముగా గ్రహింప నన్నియుఁ దేలును. ఈరామాయణమునమాత్రమే కాదు. పెద్దబాలశిక్షయనుపొత్తమునుండియుఁ దేలును. ఇట్టి యసంగతార్థముల బోధించుచు నీకావ్యము విశిష్టాద్వైతపరమని వాదించుటకంటెఁ బరిహాసపాత్ర మింకొక్కటి లేదు. సర్వమతానుష్ఠేయసామాన్యధర్మము లిందుఁ గలవన్న నౌననవలయును. అంతియకాని మతాభిమానమున నితరమతముల కీరామాయణమున ననుకూలధర్మములు లేవన్నచో నిది ప్రమాణగ్రంథమే కాకపోవును. ఏదో పాండిత్యము చూపఁబూనుట "వినాయకం ప్రకుర్వాణో రచయామాస వానరమ్" అన్నట్టులగును. వినాయకునిఁ జేయఁబోయినఁ గోఁతియాయె నన్నట్లే. సర్వత్ర విమర్శించిన నిట్టియర్థములనే యీతనిశ్లోకి తెలుపుచుండు ననుటకంటె మిక్కిలి యనఁజాలము. "తేభ్యోఽతి.

దృగ్భ్యో నమః" అన్నట్లు వీరిని సమ్మానించి విషయాంతరమును దడవి విశేషముల నరయుదము.

"ఏవం కథయమానస్య దదర్శాశ్రమమండలం. ౨౧
కుశచీరపరిక్షిప్తం బ్రాహ్మ్యా లక్ష్మ్యా సమావృతం,
ప్రవిశ్య సహ వైదేహ్యా లక్ష్మణేన చ రాఘవః." ౨౨

అని మూలము. ఇందలి విశేషమేమి? శ్రీరామచంద్రుఁడు మాండకర్ణిచరిత్రము నాలకించి యవ్వలంబోయి మునుల యాశ్రమమండలముం గాంచెను. మాండకర్ణి కేవలలైహిక సుఖాభిముఖుఁడని యెఱింగి రాముఁ డవ్వలం బోయెను. అనఁగా నతనికి దర్శన మీయఁబూనఁడయ్యెను. ఏల? అపరిపక్వాంతఃకరణులకు భగవద్దర్శనము కాదు. శ్రీరామునిం జూచినవారెల్లఁ బరిపక్వాంతఃకరణులా యనుదురేమో. కారు. మునియయ్యుఁ దీవ్రతపోనిరతుఁడయ్యుఁ దుదకు నాఁడువారికి లోఁబడియెఁగదా. అట్టివానికి దర్శనమిచ్చి లాభము లేదు. ఆతుచ్ఛసుఖములనుండి ముని విముఖుఁడై వైరాగ్యసంపదను బూనినపుడే దర్శనమీయ నగునని యే రాముఁడు తలంచెనని మన మూహింపవలయును ఎవ్వారు శ్రీరాముని భగవంతునిగ భావింతురో వారలకే దర్శనఫలము సంపూర్ణముగ లభించును. రాజకుమారుఁడనిగాని సుందరాకారుఁడనిగాని భావించి చూచినవారల కట్టిఫలమే లభించును. "యాదృశీ భావనా యత్ర సిద్ధిర్భవతి తాదృశీ" అన్న సూక్తి యందఱెఱింగినదియే కదా.

"యే యథా మాం ప్రపద్యంతే తాంస్తథైవ భజామ్యహం,
మమ వర్త్మానువర్తంతే మనుష్యాః పార్థ సర్వశః." ౧౧

శ్రీరామాదు లాయూమునులయూ శ్రీ [illegible]

అన్న గీతా వాక్యము పరిశీలించిన సియ్యా సూ [illegible] నని తేలెడిని. మునులయూ శ్రీ [illegible] చూచినపు డందు దర్భలు [illegible] బంధి లక్ష్మి నిండియుండెను. [illegible] నని యర్థము. ఆశ్రను వెలుపు [illegible] విముఖతనే బోధించునని [illegible] సంపద కనఁబడునో [illegible] యని [illegible] నిలయముల నొక తేజస్సు [illegible] కరణ లుండుతాపులనే యని [illegible] లను జూచినపుడు మానసములు [illegible] ములై నూతనానందమును [illegible] తేజస్సుండునని మన [illegible] కనఁబడుననియు నా [illegible] గొందలు పెద్దలు [illegible] దృష్టికిఁ గోచరించునా? [illegible] రాముఁడు గాంచి యుం [illegible] మముల నట్టి తేజస్సా [illegible] స్థలముల నా తేజస్సు వెలయు [illegible] లమై భగవంతు నారాధించిన [illegible] యరుదెంచి దర్శనమిచ్చి [illegible] మన మీ భాగమునుండి గ్ర [illegible] త్నింపవలయును.

"తథా సంవస [illegible]
రమత [illegible]"

అని మూలము. చిత్రకూటవాసమాదిగా నింతదనుకఁ బది సంవత్సరము లయ్యెనని యెఱుంగందగు. కిష్కింధాకాండమున నీవిషయము స్పష్టము కాఁగలదు. పదిసంవత్సరములు మునులసంగతి మెలంగుచు వారికష్టసుఖముల తెఱం గెఱుంగుచు సీతారాములు లక్ష్మణునింగూడి యుండిరనియు విరాధుఁడు తప్పఁ దక్కినవిఖ్యాతరాక్షసులు వారికంటఁ బడ లేదనియు మన మెఱుంగవలయును. "గహనా కర్మణో గతిః" అను గీతాప్రమాణము ననుసరించి దండకారణ్యవాసులగురక్కసులకు ఖరదూషణాదులకు సమయము సమీపింపనందున సీతారాములు వారిచెంతకుం జేరక యందందుఁ గాలముఁ బుచ్చుచుండిరి. కర్మసిద్ధాంత మెంత బలవత్తరమో దీనిచే స్పష్టము కాఁగలదు. భగవంతుఁడు స్వాజ్ఞారూపములగు కర్మముల ప్రకారమే ప్రవర్తింపఁ దలంచుచుండఁగా నిఁక మానవులు వాని నతిక్రమించి యేకార్యమునైన సాధింపఁగలరా యను సందియమెుంద నక్కఱలేదు. కర్మబద్ధులయియే ప్రవర్తింతురని మన మెఱుంగవలయునని యీభాగము తెల్పుచున్నది.

వాతాపి, ఇల్వలుఁడు.

వీరు సోదరులు. కరుణాలేశములేనిక్రూరులు ఇల్వలుఁడు విప్రరూపమును ధరించి సంస్కృతభాష నుచ్చరించుచు శ్రాద్ధభోజనమునకు రావలయునని విప్రులం బిలుచును. వా రంగీకరింతురు. వాతాపి మేఁక యగును. దానిం జంపి వండి వారలకుం బెట్టి భుజించినపిదప "వాతాపీ! రమ్మా" యని పిలుచును. వారికుక్షులం జించుకొని వాఁడు రాఁగా నావిప్రులమాంసమును భక్షింతురు. ఇట్లు పెక్కువేలవిప్రులఁ జంపిరి. వారిం

పొలియింపఁబూని దేవత లగస్త్యుని బ్రార్థింప నందుల కంగీకరించి యాత్రోవంబోయి యథాపూర్వ మతఁడు పిలువ నంగీకరించి భుజించి వాతాపీ! యని యిల్వలుఁడు పిలువ నిం కెట్లు రాఁగలఁడు? జీర్ణించెనని ముని బదులుచెప్పి క్రోధాగ్ని నిల్వలునింగూడఁ బొలియించెను. అని రాముఁడు సౌమిత్రికిం దెలిపెను. రక్కసు లిరువురు మార్గమున నిలిచి పోవువారిని వచ్చువారిని శ్రాద్ధమునకు రమ్మని పిలుతురు. ఏల? వారు మాంసాశనులుగాన వారిం జంపియే తినఁగూడదా? వాతాపి మేషరూపముం దాల్ప వానిం జంపనేల? వాఁడు వారిపొట్టలం జించుకొని రానేల? రెండుమూఁడురూపములుగా వాఁ డెట్లు రాఁగలిగెను? ఇంత శ్రమంపడ నేల? ఒక్కసారియే వారిని జంపి భుజింపరాదా? అను శంకలు గలుగక మానవు. సమాధాన మేమనఁగా నాలకింపుఁడు.

వచ్చుచుంబోవుచునుండు వారిని బట్టి చంపుచుండిన మునులు శపింతురు. కనుక నారీతి వారి కనుకూలము కాదు. అనుమానింప నవకాశము లేనిమార్గ మేదియని యాలోచించి యీకపటముం బన్నిరి. ఆకాలమునఁ బంక్తిపావనులగువిప్రుల శ్రాద్ధభోజనమునకు నియమించు టాచారము. ప్రార్థించినచో వలదనరాదను నియమము కలదు. వైదికకర్మములు శ్రమములు కదా. అట్టివానియం దయోగ్యుల నియమింపరాదు.

“అపాంక్త్యోపహతా పంక్తిః పావ్యతే యైర్ద్విజోత్తమైః,
తన్నిబోధత కార్త్స్న్యేన ద్విజాగ్ర్యాన్ పంక్తిపావనాన్. ౧౮౩
అగ్ర్యాః సర్వేషు వేదేషు సర్వప్రవచనేషు చ,
శ్రోత్రియాన్వయజాశ్చైవ విజ్ఞేయాః పంక్తిపావనాః. ౧౮౪

త్రిణాచికేతః పంచాగ్ని స్త్రిసుపర్ణ షడంగవిత్,
బ్రహ్మదేయాత్మసంతానో జ్యేష్ఠసామగ ఏవ చ. ౧౮౫
వేదార్థవిత్ప్రవక్తా చ బ్రహ్మచారీ సహస్రదః,
శతాయుశ్చైవ విజ్ఞేయా బ్రాహ్మణాః పంక్తిపావనాః. ౧౮౬
పూర్వేద్యురపరేద్యుర్వా శ్రాద్ధకర్మణ్యుపస్థితే,
నిమంత్రయేత త్ర్యవరాన్ సమ్యగ్విప్రాన్ యథోదితాన్. ౧౮౭
నిమంత్రితో ద్విజః పిత్ర్యే నియతాత్మా భవేత్సదా,
న చ ఛందాంస్యధీయీత యస్య శ్రాద్ధం చ తద్భవేత్. ౧౮౮
నిమంత్రితాన్ హి పితర ఉపతిష్ఠంతి తాన్ ద్విజాన్,
వాయువచ్చానుగచ్ఛంతి తథాసీనానుపాసతే. ౧౮౯
కేతితస్తు యథాన్యాయం హవ్యకవ్యే ద్విజోత్తమః,
కథంచిదప్యతిక్రామన్ పాపస్సూకరతాం వ్రజేత్. ౧౯౦

మనుస్మృతి. 3 అధ్యా.

అను నీమనుస్మృతి నిమంత్రణీయబ్రాహ్మణస్వరూపము. అతఁడుండవలసినపద్ధతి. నియమాతిక్రమణమునఁ గలుగుపాపము తెటపఱచుచున్నది కావున నాయిరువురుదనుజులు శ్రాద్ధపద్ధతుల నెఱింగినవారు కావున నీమార్గము నవలంబించిరి.

పూర్వకాలమున బ్రాహ్మణులు కూడ దేవపితృకార్యములయందు మాంసమును భక్షించువారలని స్మృతిపురాణములు తెల్పెడిని. అందు మేధ్యమాంసములే భక్ష్యములు.

"నాత్మార్థం పాచయేదన్నం నాత్మార్థం పాచయేత్పశూన్,
దేవార్థే బ్రాహ్మణార్థే వా పచమానో న లిప్యతే."

పురాణము.

"మున్యన్నాని పయస్సోమో మాంసం యచ్చానుపస్కృతం,
అక్షారలవణం చైవ ప్రకృత్యా హవిరుచ్యతే. ౨౫౭

హవిర్యచ్చిరరాత్రాయ యచ్చానంత్యాయ కల్పతే,
పితృభ్యో విధివద్దత్తం తత్ప్రవక్ష్యామ్యశేషతః. ౨౬౬
తిలైర్వ్రీహియవైర్మాషైరద్భిర్మూలఫలేన వా,
దత్తేన మాసం తృప్యంతి విధివత్పితరో నృణాం. ౨౬౭
ద్వౌ మాసౌ మత్స్యమాంసేన త్రీన్మాసాన్ హారిణేన తు,
ఔరభ్రేణాథ చతురః శాకునేనాథ పంచ వై. ౨౬౮
షణ్మాసాం ఛాగమాంసేన పార్షతేన చ సప్త వై,
అష్టావేణస్య మాంసేన రౌరవేణ నవైవ తు. ౨౬౯
దశమాసాంస్తు తృప్యంతి వరాహమహిషామిషైః,
శశకూర్మయోస్తు మాంసేన మాసానేకాదశైవ తు. ౨౭౦
సంవత్సరంతు గవ్యేన పయసా పాయసేన చ,
వార్ధ్రీణసస్య మాంసేన తృప్తిర్ద్వాదశవార్షికీ. ౨౭౧
కాలశాకం మహాశల్కాః ఖడ్గలోహామిషం మధు,
ఆనంత్యాయైవ కల్ప్యంతే మున్యన్నాని చ సర్వశః. ౨౭౨
యత్కించిన్మధునా మిశ్రం ప్రదద్యాత్తు త్రయోదశీం,
తదప్యక్షయమేవ స్యాద్వర్షాసు చ మఘాసు చ." ౨౭౩

మనుస్మృతి ౩ అధ్యా.

"దశమాసా నాం[illegible]" అని వ్యాఖ్య. కొందఱు "వారాహ[illegible]" అనుచోట గల మహిషశబ్దమును గాంచి [illegible] ఘటించు నాచారము పూర్వమే [illegible] శ్య లనుచున్నారందురు. [illegible] ప్రకరణమునుబట్టియు [illegible] మేలు స్మరింపఁ లయును? వ్యాఖ్యా[illegible] బోలు. ఈభాగమునఁ [illegible]

మాంసములు తెలుపఁబడినవి. నిమంత్రితుఁడగుబ్రాహ్మణుఁ డెట్లుండవలయునో యిందుఁ గనఁబడును. నిమంత్రితుఁ డగు విప్రుఁడు విధి నించుకంతయు మీఱరాదనియు నతిక్రమించిన సూకరయోనిం బుట్టుననియు స్మృతి చాటుచున్నది. కావున మునులు పితృకార్యనిమంత్రితులై విధి నతిక్రమింపక యుందురు. అది యెఱుంగుదురు కాన వాతాపీల్వలులు వారిని శ్రాద్ధభోజనమున కాహ్వానించు చుండిరి. ప్రార్థితుఁడై రానరాదు. కనుక యోగ్యవిప్రు లప్పని కంగీకరించుచుండిరి. వా రాకపట మెఱింగి శపించునంత యవకాశము లేదు. వాతాపీ యని పిలువఁగా నతఁడు వారిపొట్టలు చీల్చుకొని వచ్చువాఁడు. కాన వారీవిషయ మెఱింగి శపించునంత యవకాశము నొందఁజాలక మృతులగుచుండిరి. ఇంద్రజాల మహేంద్రజాలములవంటివిద్య లెన్నియేని గలవు. వానినెల్ల నేర్చిన వాతాపి యొక్కసారి యిరువురమూవుర పొట్టలు చించుకొనివచ్చుట గొప్పవిషయము కానేకాదు. ఈవృత్తాంతము నెఱింగి దేవత లగస్త్యునిం బ్రార్థించిరి. ఆమునియు నామార్గముననే పోయి వారియాహ్వానము నంగీకరించి భుజించి "వాతాపీ! రమ్మా" యని యిల్వలుఁడు పిలువఁగానే ముని నవ్వుచు

"కుతో నిష్క్రమితుం శక్తిర్మయా జీర్ణస్య రక్షసః,
భ్రాతుస్తే మేషరూపస్య గతస్య యమసాదనమ్." ౬౫

అని బదులు పలికెను. భుజింపఁగనే యగస్త్యముని జీర్ణించుఁ గాక యనుకొన్నంత నతఁడు జీర్ణించెను. ఇల్వలుఁ డాగ్రహించి పైఁబడ రాఁగాఁ జుఱుకుఁజూపుల దహించెను. ఈ కథను బఠించినఁ బ్రాచీనకాలమునఁ గలదురాచారములు

మహర్షులతపశ్శక్తియు మనకుఁ దేటపడఁగలవు. ఆధర్మము ననుసరించి యిపుడేల బ్రాహ్మణులు మాంసమును భుజింపరా దని ప్రశ్నింపరాదు. మహర్షులతపశ్శక్తి యిపుడేల లేవనియే ప్రశ్నింపవలయును.

"అగస్త్య ఇతి విఖ్యాతో లోకే స్వేనైవ కర్మణా,
ఆశ్రమో దృశ్యతే తస్య పరిశ్రాంతశ్రమాపహః. ౧౦

అని మూలము.

"అగం వింధ్యపర్వతం స్యతి స్తంభయతీత్యగస్త్యః"
అని వ్యుత్పత్తి. తనకర్మప్రభావముననే యీముని యగస్త్యుఁ డను పేరు గాంచెనని శ్రీరాముఁడు పలికెను. ఈపేరు నడుమ వచ్చిన దనవలయు. తొలుతఁ గుంభసంభవుఁడనియే. దాని కంటె నిది లోకములఁ బ్రసిద్ధిగాంచెను.

వింధ్యపర్వతగర్వాపహరణము.

వింధ్యపర్వతము సూర్యున కడ్డముగాఁ దనమేను పెంచెననియు దాన రవిగతి యడ్డిపోఁగా దేవత లద్దానిఁ దీర్పఁజాలక యగస్త్యమునిని బ్రార్థింప నతఁడు తనశిష్యుఁ డగు వింధ్యపర్వతముకడకు రాఁగా నతఁడు మ్రొక్కఁగానే మరలివచ్చునంతదనుక నీవిట్లే యుండుమని యాజ్ఞయొసఁగి పోయి మరల రాఁడయ్యెననియుఁ దదాదిగా నాపర్వతము వంగియున్నదనియు నితిహాసము. దీనిం జదివినవెంటనే నవ్వు రాకమానదు. ఇట్టి యసంగతకథలు కల్పించుట పూర్వులకు నైజమనియుఁ దోఁపకపోదు. దీనిమూలమున నన్నికథలు నిట్టివే యనుభావ ముదయింపకపోదు. కాని యంతమాత్ర మున మనము పూర్వకథల దూషింపరాదు. ఈకల్పనయందుఁ

గలరహస్య మేమని తెలుసుకొనుటకు దర్శింపవలయును. అసత్య కథలఁ బెద్దలు వ్రాయుదురా యనియు నూహింపవలయును. సమాధాన మిఁక నాలకింపుఁడు. చంద్రబుధశుక్రరవిమండల ములు వరుసఁగా నొకదానికంటె నొకటి భూమికి దూరముగా నుండును. వానిని నిరోధింప నెవ్వారికిని దరముకాదు. భగవంతుఁడు సంకల్పించినచో నాపని సాగును. పరిదృశ్య మానము లగుచంద్రబుధశుక్రరవిమండలములు లోకములే. భూలోకమువంటివే. బ్రహ్మాండ మనవచ్చును. ఆమండలము లను బురుషులనుట వ్యవహారార్థమే కాని వేఱు కాదు. ఒక్కొక్కలోకమున కధిష్ఠాత యొకఁడు గలఁడు. భూమండ లాధిదేవత భూదేవి. చంద్రమండలాధిదేవత చంద్రుఁడు. ఇట్లే తక్కినవారు నని యెఱుంగవలయును. మనము నివసించు భూమి యెట్లు భూదేవి కాదో యట్లే సూర్యమండలము సూర్యుఁడు కాఁడు.

"తేజసాం గోళకస్సూర్యో గ్రహర్క్షాణ్యంబుగోళకాః"

అనికదా ప్రమాణము. చంద్రాదిసప్తగ్రహలోకములకు నీ భూమికి సంబంధము కలదు. కాననే వానినిమాత్రమే మన మెఱుంగుదుము. అనేకబ్రహ్మాండములు మనకు నక్షత్రరూప ములఁ గనఁబడుచున్నవి. భూలోకమునఁగల యోషధులకు వనస్పతులకుఁ బర్వతములకు నధిదేవతలు గలరు. వింధ్యపర్వ తాధిదేవతయే వింధ్యుఁ డనంబడును. సాగరాధిదేవతయే సముద్రుఁడు జలములు పురుషుఁడు కాదు. శ్రీరామునకు సలిల మధ్యముననుండి కనఁబడి ప్రార్థించినపురుషుఁడే సాగరాధి దేవత యగుసముద్రుఁడు. వింధ్యపర్వతాధిదేవత రవిమండలాధి

దేవతపై ద్వేషమూనెను. దేవతలాండోరులపై నీసుపూనుట భూలోకవాసులకు మేలు కాదు. కావున నతనికి గురువగు నగస్త్యముని దేవతలప్రోత్సాహమున నతని శాంతిల్లఁజేసెను. అంతియ యిందలి రహస్యము. "కథాచ్ఛలేన బాలానాం నీతిస్తదిహ కథ్యతే" అన్నసూక్తి కలదు కదా. నీతి కథారూపమునఁ దెలిపిననే యెల్లరకు మనస్సుల నాటునని పూర్వు లిట్టి చమత్కారముగనుండుగాథలం గల్పింతురు. ఎంతవాఁడైనను బరులకుఁ గష్టములఁ గల్గించిన నవమానమునొందు నను నీతి మన కీకథ బోధించుచున్నది. బలదర్పముల విఱ్ఱవీఁగువారి నవిలేనిసాధువు లడంతురనువిషయము మన మెఱుంగవలయు. రజోగుణాటోపము సత్వగుణముకడఁ బనికిరాదనునీతి నీకథ మనకు బోధించుచున్నది. ఇట్లే మన మసంగతము లనుకొను గాథ లిట్టివిశేషనీతులను మనకుఁ దెల్పఁజాలియుండును కావున నట్టివానిని ద్రోసిపుచ్చక యందలి విశేషములఁ బరిశీలించి యెఱుంగవలయును.

"యదాప్రభృతి చాక్రాంతా దిగియం పుణ్యకర్మణా,
తదాప్రభృతి నిర్వైరాః ప్రశాంతా రజనీచరాః. ౮౩
నామ్నా చేయం భగవతో దక్షిణా దిక్ప్రదక్షిణా,
ప్రథితా త్రిషు లోకేషు దుర్ధర్షా క్రూరకర్మభిః." ౮౪

అని మూలము. అగస్త్యుఁడు దక్షిణదిశ నాశ్రయించినది మొదలందలిరాక్షసులు విరోధబుద్ధిని మాని శాంతము గలిగియుండిరి. క్రూరకర్మములు చేయువారు భయపడుచున్నవారని శ్రీరాముఁడు పలికెను. మునిచెంతనుండురక్కసులు తపఃప్రభావమునఁ బ్రశాంతచిత్తులైరి అనఁగాఁ దనపై విరోధమూని

మృతిగాంచి ముక్తులు కాఁదగినవారు తప్ప మిగిలినవారెల్లరు శాంతమూని పూర్వము చేయుదుష్కార్యములను మానిరని శ్రీరాముఁడు తెలిపెను. అనఁగాఁ దాఁ జంపఁదగిన రాక్షసులు మిగిలియున్నవారనియుఁ దక్కుఁగలవారు స్వప్రవృత్తిని మానిరని యీభాగము తెలుపుచున్నది.

"అత్ర దేవాస్సగంధర్వాస్సిద్ధాశ్చ పరమర్షయః,
అగస్త్యం నియతాహారం సతతం పర్యుపాసతే. ౮౯
నాత్ర జీవేన్మృషావాదీ క్రూరో వా యదివా శఠః,
నృశంసః కామవృత్తో వా మునిరేష తథావిధః. ౯౦
అగతాస్త్వాశ్రమపదం సౌమిత్రే ప్రవిశాగ్రతః,
నివేదయేహ మాం ప్రాప్తమృషయే సీతయా సహ." ౯౪

అని మూలము. నియతాహారుఁ డగునగస్త్యుని దేవతలెందఱో సేవించుచున్నవారని రాముఁ డనియెను. ముని యోగనిరతుఁడు. కాననే యుక్తాహారుఁడై యుండెను. యోగి సర్వోత్కృష్టుఁడు కనుక నతని నెల్లరుఁ గొలుతురు.

"నాత్యశ్నతస్తు యోగోఽస్తి న చైకాంతమనశ్నతః,
న చాతిస్వప్నశీలస్య జాగ్రతో నైవ చార్జున. ౧౬
యుక్తాహారవిహారస్య యుక్తచేష్టస్య కర్మసు,
యుక్తస్వప్నావబోధస్య యోగో భవతి దుఃఖహా. ౧౭
యదా వినియతం చిత్త మాత్మన్యేవావతిష్ఠతే,
నిస్స్పృహస్సర్వకామేభ్యో యుక్త ఇత్యుచ్యతే తదా. ౧౮
తపస్విభ్యోఽధికో యోగీ జ్ఞానిభ్యోఽపి మతోఽధికః,
కర్మిభ్యశ్చాధికో యోగీ తస్మాద్యోగీ భవార్జున." ౪౬

గీత. ౬ అధ్యా.

అను నీశ్రీకృష్ణోపదేశములు యోగిమహత్త్వమును వెల్లడించుచున్నవి. వేయిశాస్త్రములు పఠించుటకంటె యోగాభ్యాసమొనరించు టుత్తమము. కనుకనే ఆతనిచెంత నసత్యవాదిలోనగువా రుండఁజాలరని శ్రీరాముఁడు తెల్పెను. ఆతని దివ్యతేజస్సు వారిని భయభ్రాంతులఁ జేయునని దీనిభావము. సీతతోడనే వచ్చితినని లక్ష్మణాముని కెఱిఁగింపుమని రాముఁడు సౌమిత్రిని బంపెను. దేవకార్యమును సమగ్రముగా సాధింప ననువుగా సీతాదేవింగూడియే వచ్చితినని తెల్పుమని శ్రీరామునిభావము. దానవసంహారరూపమగు నీమహాకార్యము సీతాప్రధానముగనే సాగవలయునని శ్రీరాముఁడు ముని కెఱింగించెననియుఁ దగినపరికరములు దయచేయవలయునని హెచ్చరించుటకే యీసందేశమనియు మన మూహింపవలయును. ఇట్టు లీభాగము మన కనేకవిషయరత్నముల నొసంగుచున్నది. భగవంతు నారాధించుపద్ధతిని దెల్పుచున్నది. యోగమహత్త్వమును గొనియాడుచున్నది. ఆహారనియమమును దేటపఱచుచున్నది. ఇఁకఁ దరువాతిభాగమును బఠింతము.

అగస్త్యమునిని శ్రీరాముఁడు దర్శించి వైష్ణవచాపాదులఁ గైకొనుట.

* అంత సౌమిత్రి యాశ్రమముఁ బ్రవేశించి మునిశిష్యుంగాంచి దాశరథి జానకింగూడి మునిని దర్శింప వచ్చియున్నవాఁడు. నే నతనిసోదరుఁడ. లక్ష్మణుఁడని నన్నుఁ బిలుతురు. తత్ప్రియార్థము వచ్చినాఁడ. తం డ్రియానతి సీతా

* ఇయ్యది పండ్రెండవ సర్గమునఁ గలదు.

రాములంగూడి వనములకు వచ్చితిమి. మారాక మునికిం దెల్పుమా. అన నతఁ డగ్నిశాలకుంబోయి వార్తం దెల్పెను. మహాత్ములరాక నెఱింగి నాభాగ్యము ఫలించుటంజేసి సీతా రామసౌమిత్రు లరుదెంచిరి. వారిరాకనే కోరుచుందును. అని సంతసించి వత్సా! త్వరగఁ జని పూజార్హులగువారిం గొని రమ్మా. తొలుతనే పిలుచుకొని రాక యాలస్య మేల చేసితి వయ్యా. అనఁగా నతఁడు మ్రొక్కి పోయి లక్ష్మణా! శ్రీ రాముఁడు ముని దర్శించుఁగాక. వెళ్లుట కభ్యంతరమేమి గలదు? అన సౌమిత్రి యతనిం బిలుచుకొనిపోయి రాముని గనఁబఱచెను. ఆశిష్యుఁడు శ్రీరాముని సత్కృతులం దనిపి పిలుచుకొనిపోయెను.

శ్రీరాముఁడు సీతాలక్ష్మణులతో నందుఁ జొచ్చుచు నాటలందేలు హరిణశాబకములం దిలకించుచు నందొక్కచో బ్రహ్మావీతిహోత్రులయు, విష్ణుదేవేంద్రులయు, సూర్యచంద్రులయు, భగకుబేరధాతృవిధాతృవాయుశేషానంతగాయత్రి వసువరుణకుమారధర్ములయుస్థానములను గాంచుచుంబోయెను. మహర్షియు శిష్యులతో శ్రీరామున కెదురు రాఁగా నాతని దమ్మునకుం జూపి రాముఁ డదిగో మహానుభావుఁడు వచ్చుచున్నాఁడు. కనుమా యాతని దివ్యతేజస్సును. అనుచుఁ దా నతనిం జేరఁబోయి భక్తిమెయి నమస్కరించెను. సీతాలక్ష్మణులును మ్రొక్కిరి. లేచి మువ్వురు నంజలిబంధముల నిలువఁ బడిరి. మునియు నాతిథేయముల నాచరించి కుశలమడిగి కూరుచుండ నియమించి ఫలమూలములను వానప్రస్థధర్మమురీతి నొసంగెను. ధర్మవేత్తయగు నమ్ముని తొలుదొలుతఁ దాఁగూరుచుండి శ్రీరామా! వైశ్వదేవకర్మము నాచరించి యన్యు

మొసంగి యతిథులఁ బూజింపవలయు. ఋషి యీరీతి నొనరింపక పోయినఁ గూటసాక్షివలెఁ బరలోకమున స్వమాంసభక్షకుఁ డగును. శ్రీరామచంద్రా! సర్వజ్ఞాదిలక్షణములుగల నీవు ప్రియాతిథి వైతివి. విశేషించి నిన్నుఁ బూజింపవలయు. అని ఫలమూలాదుల మరలఁ బూజించి పరమేశ్వరా! సువర్ణమయమై రత్నఖచితమై దివ్యమునగు నీచాపవర్యము విష్ణుదేవునిది. విశ్వకర్మ నిర్మించినది. సూర్యతుల్యమగు నీబాణ మమోఘము. ఇది బ్రహ్మదత్తము. అగ్నివలె మండుబాణముల నిండియుండు నీయక్షయతూణీరములు రెండు నింద్రదత్తములు. ఒఱ బంగారుదిగాఁగలిగి స్వర్ణలిప్తమగు నీఖడ్గము నింద్రదత్తమే. మున్ను శ్రీవిష్ణు వీచాపమూనియే యసురులఁ జంపి దేవతలకు రాజ్య మొసంగెను ఇంద్రుఁడు తనవజ్రాయుధమును బ్రతిగ్రహించుచందమున శత్రుజయార్థము వీనిం బ్రతిగ్రహింపుమూ. అని ప్రార్థించి యాయగస్త్యమహాముని వాని నొసంగి మరల నిట్లు ప్రార్థించెను.

పరమసాధువులారా! ఇం దనేకవిషయములు గలవు. అందుఁ గొన్నియే విమర్శించి సారమును గ్రహింతము.

“రాజా దశరథో నామ జ్యేష్ఠస్తస్య సుతో బలీ,
రామః ప్రాప్తో మునిం ద్రష్టుం భార్యయా సహ సీతయా. 2
లక్ష్మణో నామ తస్యాహం భ్రాతా త్వవరజో హితః,
అనుకూలశ్చ భక్తశ్చ యది తే శ్రోత్రమాగతః.” 3

అను నీవాక్యములు సౌమిత్రివి. ఇందొక్కవిశేషము గలదు. అది వాల్మీకిముని లక్ష్మణునిమాటలమూలమున మనకుఁ దెలిపెను. “రామః సీతయా భార్యయా సహామునింద్రష్టుంప్రాప్తః”

అని యన్వయక్రమము. "జానక్యా" అని ప్రయోగింపక 'సీతయా' యనుటంజేసి యుత్పత్తిలయశూన్యురాలని యర్థము సూచింపఁబడుచున్నది. "భార్యయా" యనుటచేఁ దేజస్సుచేఁ బూజ్యురాలగు ననుభావము వెల్లడియగుచున్నది. "రామః" అనుటచేత విహరించువాఁ డనునర్థ మగుచున్నది. తెజస్స్వరూపిణియగు మహాప్రకృతింగూడి వేడుకగా నొకరూపమును బూని మునికి దర్శనమీయ వచ్చె ననుభావము వెల్లడియగుచున్నది. అనఁగా బహుజన్మసుకృతఫల మీదర్శనము. దానిం బొందుయోగ్యతగలవాఁడు మీగురువు. నేను వారి కనుకూలుఁడను. భక్తుఁడను. నీవీవార్తను వినియుందువు. అనఁగా వారిని సేవించుచు వచ్చినాఁడను. శ్రీరాముని తమ్ముఁడను. అనఁగా మామూపురిరాక మహర్షి యెఱుంగందగును. ఈ వార్తచే వారు తమకృత్యము నెఱుంగఁగలరు. అను నీభావ మీభాగమునఁ గలదని యెఱుంగవలయును.

"తే వయం వనమత్యుగ్రం ప్రవిష్టాః పితృశాసనాత్,
ద్రష్టుమిచ్ఛామహే సర్వే భగవంతం నివేద్యతామ్." ౮

అని మూలము. ఆ మేము భయంకరమగు నీదండకారణ్యముం బ్రవేశించితిమి. మూపురము వారిని జూడఁగోరుచున్నాము. భగవంతుఁ డగుమునికి మారాక విన్నవింపుము. అని లక్ష్మణుఁడు పలికెను. భీకరారణ్యమునకు వచ్చితిమి. అనుటంజేసి యీయాత్ర కనుకూలమగుకార్యము మునివలనఁ గాఁదగియున్నదనియు నది సర్వజ్ఞుఁడుగాన నతఁడే యెఱుంగుననియు లక్ష్మణుఁడు సూచించెనని మన మూహింపవలయును.

"దిష్ట్యా రామశ్చిరస్యాద్య ద్రష్టుం మాం సముపాగతః,
మనసా కాంక్షితం హ్యస్య మమాప్యాగమనం ప్రతి." ౧౧

అనునిది మునివాక్యము. ఇయ్యది పైన వ్రాసినభావమును దృఢపఱచుచున్నది. ఎట్లనఁగా: నాభాగ్యవశమున శ్రీరాముఁడు నన్నుఁ జూడఁ జిరకాలమున కరుదెంచెను. నేనును శ్రీరామాగమనమును మనస్సుచేఁ గోరుచునే యున్నాఁడను. అనఁగా భావమేమి? ఎంతకాలమునుండియో నాచేయు తపస్సు ఫలింప ననువగుకాల మిది. కాననే రామమూర్తి దర్శనమీయ నరుదెంచెను. మనస్సుచే ననఁగా మనోదృష్టిచే దానినే కోరుచున్నాఁడను. అని. లక్ష్మణుఁడు భగవంతున కెఱిఁగింపు మన్నభావమే యిమ్మునియు మనస్సునఁ గోరుచున్నాఁడ ననియె సారమిందేది? చిరకాలము భగవంతుని నిష్కల్మషస్వాంతమున నారాధింపఁగాఁ దత్ఫలముగా నభీష్టదేవత. భక్తకాంక్షానురూపమగుమూర్తిని ధరించి ప్రత్యక్షమగును. ఏనాఁటి కాతపస్సు పరిపక్వమగునో యాసమయముననే దర్శనమిచ్చుట భగవంతునిస్వభావము. మనస్సు నిర్మలము కాదేని ఫలము శూన్యము. ఇది ఫలాభిసంధిసహితమగు సత్కర్మము కాదా యని కొందఱనవచ్చును. కాని భగవద్దర్శనము కోరఁదగినది. అది నిరీహులకుఁగూడఁ గోరఁదగినదే. అది దుర్వాంఛయనువా రజ్ఞానులు.

"వాంఛాసజ్జనసంగతౌ పరగుణే ప్రీతిర్గురౌ నమ్రతా
విద్యాయాం వ్యసనం స్వయోషితి రతిర్లోకాపవాదాద్భయం,
భక్తిశ్శూలిని శక్తిరాత్మదమనే సంసర్గముక్తిః ఖలే
యేష్వేతే నివసంతి నిర్మలగుణాస్తేభ్యో నరేభ్యో నమః." ౬౨

నీతిశతకము

అని భర్తృహరి తెల్పెను.

"అనన్యచేతాస్సతతం యో మాం స్మరతి నిత్యశః,
తస్యాహం సులభః పార్థ నిత్యయుక్తస్య యోగినః. ౧౪
మాముపేత్య పునర్జన్మ దుఃఖాలయమశాశ్వతం,
నాప్నువంతి మహాత్మానస్సంసిద్ధిం పరమాం గతాః. ౧౫
అధ్యా. ౮.

అనన్యాశ్చింతయంతో మాం యే జనాః పర్యుపాసతే,
తేషాం నిత్యాభియుక్తానాం యోగక్షేమం వహామ్యహం. ౨౨
పత్రం పుష్పం ఫలం తోయం యో మే భక్త్యా ప్రయచ్ఛతి,
తదహం భక్త్యుపహృతమశ్నామి ప్రయతాత్మనః." ౨౬
గీత. ౯ అధ్యా.

అను నీభగవద్వాక్యములు వాంఛాదులు భగవద్విషయమున నుండఁదగినవనియే బోధించుచున్నవి. అగస్త్యమునియుఁ జిరకాల మాచరించిన తనతపస్సునకు ఫలముగా శ్రీరాముఁడు దర్శనమీయ నరుదెంచుట మనకుఁ దపోనియతిం దెల్పుచున్నది.

"స తత్ర బ్రహ్మణస్థానమగ్నేః స్థానం తథైవ చ. ౧౭
విష్ణోస్స్థానం మహేంద్రస్య స్థానం చైవ వివస్వతః,
సోమస్థానం భగస్థానం స్థానం కౌబేరమేవ చ. ౧౮
ధాతుర్విధాతుస్స్థానే చ వాయోస్స్థానం తథైవ చ,
నాగరాజస్య చ స్థాన మనంతస్య మహాత్మనః. ౧౯
స్థానం తథైవ గాయత్ర్యా వసూనాం స్థానమేవ చ,
స్థానం చ పాశహస్తస్య వరుణస్య మహాత్మనః. ౨౦
కార్తికేయస్య చ స్థానం ధర్మస్థానం చ పశ్యతి."

అని మూలము. ఇందు వెదకి తెలిసికొనఁదగిన విషయములు లేవు. కాని యొకవిచిత్రవృత్తాంత మిందుఁ గలదు. దానిని

దెలిసికొను టత్యుత్తమము. ఈసర్గము నారంభమునే గోవింద రాజులు "రుద్రస్యాపూజ్యత్వమాహ స ప్రవిశ్యేత్యాది" అని వ్రాసిరి. "సతత్ర" అనునది యారంభముగా "ధర్మస్థానంచ పశ్యతి" అనునంతవఱకుం గలశ్లోకచతుష్కమునకు వ్యాఖ్య యిట్లు వ్రాసిరి.

"ఇమే బ్రహ్మాదయః పూర్వసర్గే ఫలప్రదత్వేనోక్తాః. అన్యే అగస్త్యోపాసకత్వేనోక్తాః. ఏతే బ్రహ్మాగ్నివిష్ణుమహేంద్రవివస్వత్సోమభగకుబేరధాతృవిధాతృవాయ్వనంతగాయత్రీవసువరుణకార్తికేయధర్మాఖ్యాస్సప్తదశ దేవాః. యో వై సప్తదశమిత్యనువాకోక్త సప్తదశాక్షరదేవతాః యాయజూకేన మునినా పూజార్థం ప్రతిష్ఠితా ఇతి బోధ్యం. అత్ర పూజ్యదైవతేషు రుద్రస్యానుపాదానాదపూజ్యత్వముక్తం. అధునా జనైః కైశ్చిత్పూజ్యమానతా తు తామసశాస్త్రానురోధేనేతి బోధ్యం. నను విష్ణోస్థానం మహేశస్యతి పాఠాత్ స్థానానుక్త్యసంభవ ఇతి చేత్. తదా పూర్వం రామేణ "అగస్త్యం నియతాహారం సతతం పర్యుపాసత" ఇత్యుక్తావపి స్థాననిర్దేశే ఉపాస్యోపాసకయోరుభయోరపి నిర్దేశో న విరుధ్యతే. యద్వా ఉపాసనం సమీపావస్థానం. తత్త్వారాధనం. ధర్మమారాధయిష్యవ ఇత్యుక్తేః. ధర్మస్యారాధనం పరిపాలన మేవ."

అని గోవిందరాజులభావము. ఇప్పట్టున

"తత్రాగస్త్యాశ్రమే సః శ్రీరామః బ్రహ్మాదిదేవతాస్థానాని పశ్యతీత్యన్వయః".

అని మహేశ్వరతీర్థులు వ్రాసిరి.

మహాశయులారా! ఇచ్చో నిష్పక్షపాతబుద్ధిని విమర్శింతము. సర్గప్రారంభమున రుద్రునకు నపూజ్యత్వ మిందు జెప్పంబడునని వ్రాసిరిగదా. ఇది దుర్మతాభిమానపిశాచ మింతింతనావహించుటం జేసి కాక వేఱుకారణ మేమి కలదు? ఇంతేకా

ముందే వీరివ్రాంత లెట్టివో తెలిపియే యున్నాను. మరల నిచ్చోఁ దెలిసికొందము. పూర్వసర్గమునందు,

"అత్ర దేవాస్సగంధర్వా స్సిద్ధాశ్చ పరమర్షయః,
అగస్త్యం నియతాహారం సతతం పర్యుపాసతే." ౭౯

అనియు,

అత్ర దేవాశ్చ యక్షాశ్చ నాగాశ్చ పతగైస్సహ,
వసంతి నియతాహారా ధర్మమారాధయిష్ణవః. ౮౧

యత్ర త్వమమరత్వం చ రాజ్యాని వివిధాని చ,
అత్ర దేవాః ప్రయచ్ఛంతి భూతై రారాధితాశ్శుభైః." ౮౩

అనియుఁ గలదు. పూర్వసర్గమున బ్రహ్మాదిదేవతలు ఫలప్రదులుగాఁ జెప్పఁబడిరనియు నితరు లగస్త్యు నుపాసింప నున్నవారనియుఁ జెప్పఁబడిరని వీరు వ్రాసిరి. ఈ బ్రహ్మాది దేవతలు పదునేడుగురు యజ్ఞములుచేయుఁమునిచే స్థాపింపఁ బడిరనియు వ్రాసిరి. వీరియందు రుద్రుఁడు చెప్పఁబడకపోవుటంజేసి పూజార్హుఁడు కాఁడని యెఱుంగవలయునని చక్కఁగా వ్రాసిరి. అంతతోఁ దృప్తినొందక "విష్ణోస్స్థానం మహేశస్య" అనుపాఠము కలదుకదా యని కొందఱందురని యూహించి రుద్రుఁడు పూజార్హుఁడనువారు తామసశాస్త్రము ననుసరించువారని తెగించి వ్రాసిరి. ఉపాసనమనఁగా సమీపమున నుండుట యనియేగాని యారాధనము కాదనియు, ధర్మారాధనమనఁగాఁ బరిపాలనమే యనియు వ్రాసిరి. అక్కటా! వీరిమౌగ్ధ్యమునకు మనము చింతింపవలసియున్నది. శాస్త్రములలోఁ దామసశాస్త్రములని చెప్పఁబడలేదు. వీరిభావము శాస్త్రములనఁగా నాగమములనియు నందు శైవాగమములు తామసములనియు వైష్ణవాగమములు సాత్త్వికములనియు

నైయుండనోపు. శైవాగమములు తామసములని వైష్ణవాగమములయందుఁ బ్రమాణము లుండుననుకొందము. వైష్ణవాగమములు తామసములని శైవాగమములయం దుండకమాన దనుకొందము. ఈరెండింటిలో నేది ప్రమాణము? ఏది యప్రమాణము? ఈరెండును బ్రమాణములే కావని త్రోసివైచి మఱికొన్ని ప్రమాణముల నరయుదము. కారణములేని కలహమునకుఁ గాలుద్రవ్విన వీరు పాషండులుగాక మఱేమగుదురు? ఇందుఁ బేర్కొనినపదునేడుగురు దేవతలను బూజార్థముముని ప్రతిష్ఠించెనని యెఱుంగవలయుననిరి. ప్రతిష్ఠించెననఁగా శిలావిగ్రహముల నిర్మించి దేవాలయములఁ గట్టిరని వీరిభావమని యూహించుట పొరపాటుగాదు. అగస్త్యునివంటి మహాజ్ఞాని పామరులంబోలి విగ్రహముల నారాధించు నను టుచితము కాదు. ప్రాయికములుగా మునులుచేయునవి సత్రయాగములు. యాయజూకు లెందుఁ గాని తమగృహములయందిన్ని మందిరములు కట్టించుకొన్నజాడ గానరాదు. వీరెల్లరకు హవిర్భాగములు కలిగియున్న నుండుఁగాక. ఈదేవతలనామములందు రుద్రనామము లేనందున నీశ్వరునకు పూజ్యత్వము పోసంగుననను టత్యంతానుచితము. శివునకు యజ్ఞమున భాగములేకయుండఁజేసిన దక్షుఁ డేఫలమును మూటఁగట్టుకొనియెనో భాగవతము బోధించుచున్నది. యజ్ఞభాగము వేదప్రతిపాదితము. దానిమార్ప నెవ్వారికిని దరముకాదు. కనుక గోవిందరాజు లీవిషయమున మహావిద్వాంసులయ్యును బాషండత్వమున నకృతజ్ఞానులైరి. యజ్ఞము చేయువారలీపదునేడుగురనుమాత్రమే ప్రతిష్ఠింతురన్నయుక్తి యెగిరిపోయెను. దీనివాస్తవ మేమనఁగా మునియాశ్రమమునఁ

బెక్కండ్రుమును లున్నవారని రామాయణమే తెల్పుచున్నది. ప్రతిమునియు నొకదేవతనే యుపాసించువాఁడుగ నుండును. ఎవ్వాని కేదేవతయందు భక్తియుండునో వాఁడద్దేవత నుపాసించును. ఇది సర్వపురాణేతిహాససమ్మతము. అగస్త్యునికడ నుండువారు పైఁ బేర్కొనినదేవతల నుపాసించువారు. వారికి నియతస్థానములే యవి. భూతశుద్ధులెట్లో యాసనశుద్ధియునట్లే యని యెఱుంగవలయు. ఒక్కొక్కరొక్కొక్కచోటఁ గూరుచుండి నియమానుసార మభీష్టదేవతామూర్తిని మది నిడుకొని ధ్యానింతురు. అంతియకాని పాషాణవిగ్రహములఁ జేయించి యాగమానుసారము ప్రతిష్ఠించి దానికడఁ గూరుచుండి యుపాసింపరు. విగ్రహపూజానిరతు లత్యంతబాలిశులు. ధ్యాననిరతులు మహాత్ములు.

"యే హి సంస్పర్శజా భోగా దుఃఖయోనయ ఏవ తే,
ఆద్యంతవంతః కౌంతేయ న తేషు రమతే బుధః. ౨౨
శక్నోతీహైవ యస్సోఢుం ప్రాక్శరీరవిమోక్షణాత్,
కామక్రోధోద్భవం వేగం స యుక్తస్స సుఖీ నరః. ౨౩
యోఽన్తస్సుఖోఽన్తరారామ స్తథాంతర్జ్యోతిరేవ యః,
స యోగీ బ్రహ్మనిర్వాణం బ్రహ్మభూతోఽధిగచ్ఛతి. ౨౪
లభంతే బ్రహ్మనిర్వాణమృషయః క్షీణకల్మషాః,
ఛిన్నద్వైధాయతాత్మానస్సర్వభూతహితే రతాః. ౨౫
భోక్తారం యజ్ఞతపసాం సర్వలోకమహేశ్వరం,
సుహృదం సర్వభూతానాం జ్ఞాత్వా మాం శాంతిమృచ్ఛతి." ౨౯
గీత. ౫ అధ్యా.

అను నీశ్రీకృష్ణవాక్యములు అంతర్బాహ్యోపాసనాభేదముల సూచించుచున్నవి. కావున నీపదునేడుస్థానము లాయాదేవతో

పాసకులకు నియతస్థానములని యెఱుంగుట మంచిది. ఏచోట నెవం డేదేవత నుపాసించునో యాచోటునం దాదేవతా తేజస్సు వ్యాపించియుండుననుట యోగమతము.

ఇంక రుద్రున కపూజ్యత్వము ప్రతిపాదిత మనువిషయ మును బరిశీలింతము. గోవిందరాజు లెంతపండితుం డైనను బూర్వదుష్కర్మవశమునం బాషండత్వ మలవడంగా శివదూష ణమున కారంభించెను.

"తదాదిమధ్యాంతవిహీనమేకం విభుం చిదానందమరూపమద్భుతం. ౫
ఉమాసహాయం పరమేశ్వరం ప్రభుం త్రిలోచనం నీలకంఠం ప్రశాంతం,
ధ్యాత్వా మునిర్గచ్ఛతి భూతయోనిం సమస్తసాక్షిం తమసఃపరస్తాత్. ౬
సబ్రహ్మా సశివస్సేంద్రస్సోఽక్షరః పరమస్స్వరాట్,
స ఏవ విష్ణు స్సప్రాణ స్సకాలోఽగ్ని స్సచంద్రమాః. ౭
స ఏవ సర్వం యద్భూతం యచ్చ భవ్యం సనాతనం,
జ్ఞాత్వా తం మృత్యుమత్యేతి నాన్యః పంథా విముక్తయే." ౮

కైవల్యోపనిషత్తు.

"యో రుద్రో అగ్నౌ యో అప్సు య ఓషధీషు యో రుద్రో
విశ్వాభువనావివేశ తస్మై రుద్రాయ నమో అస్తు."

యజుర్వేదము.

"తస్యాశ్శిఖాయా మధ్యే పరమాత్మా వ్యవస్థితః,
స బ్రహ్మా సశివ స్సహరిస్సేంద్రస్సోఽక్షరః పరమస్స్వరాట్." ౩౦

నారాయణోపనిషత్తు.

"అవిద్యామోహితాత్మానః పురుషా భిన్నదర్శినః,
వదంతి భేదం పశ్యంతి చావయోరంతరం హర. ౪౯
ప్రసన్నోఽహం గమిష్యామి త్వం గచ్ఛ వృషభధ్వజ."

విష్ణుపురాణము. ౫ అం. ౩౩ అధ్యా.

పై శ్రుతులు త్రిమూర్తుల కాదియగు తత్త్వము గలదని తేట పఱచుచున్నవి. విష్ణుపురాణమున శ్రీకృష్ణుఁడే శివునితో మన కిరువురకు భేదమును గల్పించువా రజ్ఞానులని పలికెను. కావున నీగోవిందరాజులమతము పాషండమతముగాక మఱే మగును? ఈపదునేడుగురు సామాన్య దేవతలనియు సదా శివుఁడు వీరలకుఁ బ్రభువుగాన నిందుఁ జెప్పఁబడలేదనియుఁ గొంద ఱర్థము తెల్పుదురు. అదియుఁ బాషండమతవాదమే యని మన మూహింపవలయు.

"గుణమయ్యాం స్వశక్త్యాస్య సర్గస్థిత్యప్యయాన్ విభో,
ధత్సే యయా సద్భుగ్భూమన్ బ్రహ్మ విష్ణు శివాభిధాం. ౨౩
త్వం బ్రహ్మ పరమం గుహ్యం సదసద్భావభావనం,
నానాశక్తిభిరాభాతస్త్వమాత్మా జగదీశ్వరః." ౨౪
శ్రీభాగవతము ౮ స్కం. ౭ అధ్యా.

"ఆదావభూచ్ఛతధృతీ రజసాస్య సర్గే
విష్ణుస్స్థితౌ క్రతుపతిర్ద్విజధర్మసేతుః,
రుద్రోప్యయాయ తమసా పురుషస్సఆద్య
ఇత్యుద్భవస్థితిలయాస్సతతం ప్రజాసు."
౧౧ స్కం. ౪ అధ్యా.

"యోఽసృజద్దక్షిణాదంగా ద్బ్రహ్మాణం లోకసంభవం,
వామపార్శ్వాత్తథా విష్ణుం లోకరక్షార్థమీశ్వరం. ౩౫౧
యుగాంతే చైవ సంప్రాప్తే రుద్రమీశో జగత్ప్రభుః." ౩౫౨
శ్రీమహాభారతము. అనుశాసనికప. ౧౪ అధ్యా.

విష్ణుకృతశివస్తుతిః.—
"త్వం వై బ్రహ్మా చ రుద్రశ్చ వరుణోఽగ్నిరనుర్భవః,

ధాతా త్వష్టా విధాతా చ త్వం ప్రభుస్సర్వతోముఖః." ౪౧౩
అను. ౧౪ అధ్యా.

"త్రయాణా మేకభావానాం యో న పశ్యతి వై భిదాం,
సర్వభూతాత్మనాం బ్రహ్మన్ స శాంతి మధిగచ్ఛతి." ౫౪
శ్రీ భాగవతము. ౪ స్కం. ౭ అధ్యా.

"బ్రాహ్మణాస్సాధవశ్శాంతా నిస్సంగా భూతవత్సలాః,
ఏకాంతభక్తా అస్మాసు నిర్వైరాస్సమదర్శినః. ౨౦
సలోకలోకపాలాస్తాన్ వందంత్యర్చంత్యుపాసతే,
అహంచ భగవాన్ బ్రహ్మా స్వయంచ గిరిశ్వరః. ౨౧
న తే మయ్యచ్యుతేఽజే చ భిదామణ్వపి చక్షతే,
నాత్మనశ్చ జనస్యాపి తద్యుష్మాన్వయమీమహి." ౨౨
శ్రీ భాగ. ౧౨ స్కం. ౧౦ అధ్యా.

అను నీపురాణములు త్రిమూర్తులను గల్పించినవాఁ డొక్కఁడు కలఁడనియు వీరు తదంశములే యనియుఁ దేటపఱచుచున్నవి. కావున గోవిందరాజులుగారిభావము సమంజసముకాదనియే స్పష్టము. "కొందఱు రుద్రుఁడు పూజార్హుఁడందురు. వారు తామసశాస్త్రము నమ్మువారలు" అని గోవిందరాజులు వ్రాసిరి. వీరు ప్రమాణములను భాగవతవిష్ణుపురాణములందే ప్రమాణములు గలవుకదా. ఇపుడు వీరివాదము దుర్వాద మనవచ్చునుగదా. ఏవిధమున నూహించినను వీరు పాషండులలో నొక్కరని స్పష్టమయ్యెడిని. "అవిద్యామోహితాత్మానః పురుషా భిన్నదర్శినః" అను విష్ణుపురాణవచనమునకు వీ రుదాహరణభూతులే యగుదురు. ఇంక నీవిషయమును

వదలుదము. విషయాంతరమును విమర్శించి యందలిసారమును గ్రహింతము.

"అగ్నిం హుత్వా ప్రదాయార్ఘ్యమతిథిం ప్రతిపూజయేత్,
అన్యథా ఖలు కాకుత్స్థ తపస్వీ సముదాచరన్. ౨౯
దుస్సాక్షీవ పరే లోకే స్వాని మాంసాని భక్షయేత్,
రాజా సర్వస్య లోకస్య బ్రహ్మచారీ మహారథః. ౩౦
పూజనీయశ్చ మాన్యశ్చ భవాన్ ప్రాప్తః ప్రియాతిథిః."

అని మూలము. నియమము నతిక్రమింపక యథాశాస్త్రము గనే యతిథిపూజచేయవలయు ననునాచార మీభాగము మనకుఁ దెలుపుచున్నది. వైశ్వదేవముచేసి యర్ఘ్యమొసఁగి యతిథిని బూజింపవలయునన్నశాస్త్రమర్యాదను దపస్వి మీఱ రాదనియు, అట్లు మీఱినఁ గూటసాక్షివలె నరకమునొందు ననియు దీనిభావము. ఇది మనుస్మృతికి విరుద్ధముగ నున్నది.

"న బ్రాహ్మణస్య త్వతిథిర్గృహే రాజన్య ఉచ్యతే,
వైశ్యశూద్రౌ సఖా చైవ జ్ఞాతయో గురురేవ చ. ౧౦౦
యది త్వతిథిధర్మేణ క్షత్రియో గృహమావ్రజేత్,
భుక్తవత్సు చ విప్రేషు కామం తమపి భోజయేత్." ౧౧౧

మను. ౩ అధ్యా.

అని మనువు తెల్పెను. ఇందేది ప్రమాణమని శంకింపరాదు. మనువాక్యము క్షత్రియపరము. శ్రీరామాయణవాక్యము భగవదవతారపరము. మునివరుఁడు శ్రీరామునితత్త్వ మెఱుంగును గదా. సర్వశాస్త్రములు భగవత్పరమున విసంవాదులుగఁ దోఁచినను వాని నతిక్రమించి భగవంతు నారాధింపవచ్చునని మన మెంచవలయును. "భవాన్ ప్రాప్తః ప్రియాతిథిః"

అను మునివాక్యమే యీయర్థమును సూచించుచున్నది. నీవు అనఁగాఁ బరమేశ్వరుఁడు ప్రియాతిథిః అనఁగా ప్రియమును గల్గించుచుఁ జాలకాలము నిలువనివాఁడవు. ప్రాప్తః=వచ్చితివి నీవంటి యతిథివచ్చుటయే తపఃఫలమని మునియాశయము.

“త్వం రజోగుణతో బ్రహ్మా జగతస్సర్వకారణం. ౨౮
సత్వాద్విష్ణుస్త్వమేవాస్య పాలకస్సద్భిరుచ్యసే,
లయే రుద్రస్త్వమేవాస్య త్వన్మాయాగుణభేదతః. ౨౯
జాగ్రత్స్వప్నసుషుప్త్యాఖ్యా వృత్తయో బుద్ధిజైర్గుణైః,
తాసాం విలక్షణో రామ స్త్వం సాక్షీ చిన్మయోఽవ్యయః. ౩౦

... ...

కిం రామ బహునోక్తేన సారం కించిద్బ్రవీమి తే,
సాధుసంగతిరేవాత్ర మోక్షహేతు రుదాహృతా.
సాధవస్సమచిత్తా యే నిస్స్పృహా విగతైషణాః,
దాంతాః ప్రశాంతా స్త్వద్భక్తా నివృత్తాఖిల కామనాః,
ఇష్టప్రాప్తివిపత్త్యోశ్చ సమాస్సంగవివర్జితాః,

... ...

అద్య మే సఫలం జన్మ భవత్సందర్శనాదభూత్,
అద్య మే క్రతవస్సర్వే బభూవుస్సకలాః ప్రభో,
దీర్ఘకాలం మయా తప్త మనన్యమతినా తపః,
తస్యేహ తపసో రామ ఫలం తవ యదర్చనం.
సదా మే సీతయా సార్ధం హృదయే వస రాఘవ,
గచ్ఛత స్తిష్ఠతో వాపి స్మృతిస్స్యాన్మే సదా త్వయి.”

అధ్యాత్మరామాయణము. ఆరణ్యకాం. 3 అధ్యా.

అను నీభాగము శ్రీరామతత్త్వమును శివకేశవాభేదమును సీతామాహాత్మ్యమును దెలుపుచున్నవి. ఈభాగము గోవింద

రాజులమతము న్యాయ్యము కాదనియే దృఢపఱుచుచున్నది. దుర్మతాభిమానపిశాచ మావహించినచో భేదబుద్ధి పొడమక మానదుకదా. దాని నడఁగించుసత్కర్మముల నాచరించి భగవంతు నారాధింపవలయును.

— శ్రీరాముఁడు పంచవటికిఁ బోవుట. —

*శ్రీరామా! సౌమిత్రీ! మీరు సీతాదేవియు నాకు మ్రొక్క నిచటికి వచ్చితిరి. పరమానందమందితిని. మార్గాయాసమున శ్రమంపడితిరి జానకి విశ్రాంతిని గోరుచున్నట్లు స్పష్టమగుచున్నది ఎన్నఁడు నిట్టిశ్రమముల నొందినది కాదు. పతివగు నీయందుఁగలస్నేహమున దోషాలయమగునడవికి వచ్చినది. అట్టి యీసాధ్వి యాశ్రమమున నెట్లు సుఖముగా నుండునో యట్లు గావింపుము నీవెంటవచ్చుటం జేసి దుష్కరకార్యముచేసిన దనవలయును. శ్రీరామా! స్త్రీలు పెనిమిటిని భాగ్యదశయందు సంతోషపెట్టుదురు. విషమావస్థయందుండు తఱి నతని విడనాడుదురు. ఇది యనాదిగా స్త్రీలకు సహజమైనదిగా నమ్ముము. స్త్రీలమనస్సు శంపాలతికవలెఁ జంచలతమముగ నుండును. చిరకాలకృతస్నేహమునైన వదలుదురుగాన వారిచిత్తము శస్త్రమువలెఁ దీక్ష్ణముగ నుండును. ముందువెనుక లాలోచింపక యెట్టిపనికైన సాహసించుఁగాన వారిమనస్సు గరుడపవమానులకంటె వేగవంతమనందగు. నీసహధర్మచారిణికన్నచో యట్టిదోషము లేమియుఁ బొసఁగవు. అంతమాత్రమేకాక యీజానకి స్తుతి కర్హురాలు. అరుంధతీదేవిరీతిఁ బతివ్రతలలో మేలుబంతియని గణింపఁదగినదియే

---

*ఇయ్యది పదుమూఁడవ సర్గమునఁ గలదు.

యగు. నీ వీసీతాసౌమిత్రులతోవచ్చి నివసించుటంజేసి మా యీయాశ్రమప్రదేశ మలంకరింపఁబడినదే. అని పలికెను.

అగస్త్యముని యిట్లు పలుక శ్రీరాముఁ డంజలింబట్టి నాసోదరునియు నాకళత్రమగుసీతవియు గుణములను నాగుణములను మహాత్ముఁడవగునీవు కాంచి సంతోషించితివి కావున నేను ధన్యుఁడనేనైతిని అనుగ్రహింపఁబడితిని. ఇఁక నేనెందుండి నిరంతరానందమును గాంతునో యట్టి వాసార్హస్థలము నుపదేశింపుము. జలసమృద్ధిగలిగి వనరాజి వెలయఁగా నాయది యుండందగు. అనఁగా నాధర్మాత్ముఁడు విని కాఁగలవిషయములఁ దలంచి యించుక చింతించి చక్కఁగా నిశ్చయించి వత్సా! యిచ్చోటికి రెండుయోజనములదవ్వున ఫలమూల జలసమృద్ధిగలిగి మృగసముదయజుష్టమై సిరుల కాటపట్టగు పంచవటి యనుస్థలము గలదు. అందు నీరింగూడి నీవాశ్రమముఁ గల్పించుకొని తండ్రియానతిం బాలించుచుఁ గ్రీడింపుము. దశరథునిసమయముచొప్పున వనవాసమున గడపఁదగిన పదునాలుగేండ్లకాలమునఁ జాలభాగము చెల్లెను. సమయము నెఱవేర్చి రాజ్యమునొంది సుఖింపఁగలవు. యయాతి తనతనయుని మూలమున నెట్లో యట్లే దశరథుఁడు నీమూలమునఁ బ్రతినదీర్చుకొనియె. తపోమహత్త్వమున నంతయు నెఱింగియే యున్న వాఁడను. మఱియు నీమనస్సంకల్పమునుగూడఁ దెలిసికొంటిని. కావునఁ దొలుత నిందు నీవుండ నంగీకరించియు నిపుడు పంచవటికిఁ బొమ్మనుచున్న వాఁడను. ఆస్థలము మనోహరము గాన సీత యందు వేడుకగ నుండఁగలదు. శ్లాఘ్యమగు నాస్థలము దాపుగాఁగూడ నున్నది. గౌతమి యచ్చటికి దాపున నున్నది. సీత యానదిదాపున విహరింపఁగలదు. అందు ఫల

మూలాదులు సమృద్ధిగ నుండును. మీనివాసమున కాపంచవటి మిక్కిలి తగియున్నది. శ్రీరామా! నీ వాపన్నులఁ గాపాడఁ జాలినవాఁడవౌట నందుండినఁ దపస్వులను రక్షింపఁగలవు. ఈ చెంతనే యిప్పచెట్లవన మగపడుచున్నది. చూడుము. అందుండి యుత్తరముగఁ బోయిన వటవృక్ష మగపడును. ఆమూలముననే పోవఁగా నున్నతస్థలము కనఁబడును. దాని నెక్కిన నొకకొండ యాదండ కనంబడు. దానికి దాపుగనే పంచవటి కలదు. పుష్పితారణ్యము లందుఁగలవు. అని తెలుపఁగా నాయగస్త్యముని నారాధించి సెలవంది పాదవందన మాచరించి సీతాసహితముగాఁ బంచవటికిఁ బోయిరి. ధనుర్బాణములం దాల్చి మహర్షి చెప్పినత్రోవనే పోయిరి.

మహామతులారా! ఇందలివిశేషములఁ బరిశీలింతము.

"ప్రాజ్యదోషం వనం ప్రాప్తా భర్తృస్నేహప్రచోదితా. ౩
యథైషా రమతే రామ ఇహ సీతా తథా కురు,
దుష్కరం కృతవత్యేషా వనే త్వామనుగచ్ఛతీ. ౪
ఏషాహి ప్రకృతిస్త్రీణామాసృష్టే రఘునందన,
సమస్థమనురంజంతి విషమస్థం త్యజంతి చ. ౫
శతహ్రదానాం లోలత్వం శస్త్రాణాం తీక్ష్ణతాం తథా,
గరుడానిలయోశ్శైఘ్ర్య మనుగచ్ఛంతి యోషితః. ౬
ఇయం తు భవతో భార్యా దోషైరేతైర్వివర్జితా,
శ్లాఘ్యాచ వ్యపదేశ్యాచ యథా దేవీ హ్యరుంధతీ." ౭

అని మూలము. ముని గూఢార్థముగలపల్కుల శ్రీరామునకు సీతామహత్త్వమును దెలుపుచుఁ దన్మూలమున స్త్రీధర్మముల నుపదేశించుచున్నాఁడు. శ్రీరామా! నీయందుఁగల స్నేహముచేఁ బురికొలుపఁబడి యనఁగా నీకు నీలోకమున ఖ్యాతిని

గల్గించుకోరిక తన్ను నడవులకుఁ బొమ్మని త్వరపెట్టఁగా మహాదోషములుగల యీయడవుల కరుదెంచెను. కావున నేవిధమున నీవు వర్తించిన నీదేవి యానందించునో యట్లు వర్తింపుము. అనఁగా నిర్లిప్తుఁడవగు నీవామె యానందింపఁగాఁ గాంచుటయే నీ కానందము. ఆమె యానందించునట్లు చేయుమనఁగా నామెచెప్పినట్లు వర్తింపుము. దీనిచే సీతారాములు ప్రకృతిపురుషులనుభావము సూచితము. ప్రకృతిబద్ధుఁడే భగవంతుఁడు. భగవదిచ్ఛయే ప్రకృతి. ప్రకృతి యంతర్లీనమైన భగవంతుఁడు స్థాణువగును. ఈయర్థమునే

"శివశ్శక్త్యా యుక్తో యది భవతి శక్తః ప్రభవితుం
న చే దేవం దేవో నఖలు కుశలస్స్పందితుమపి,
అతస్త్వామారాధ్యాం హరిహరవిరించాదిభిరపి,
ప్రణంతుం స్తోతుం వా కథ మకృతపుణ్యః ప్రభవతి."

అని శ్రీశంకరాచార్యులుగారు తెలిపిరి. రామా! ఈసీత దుష్కరకార్యమును జేసినదగును. అనేక్యమునఁ దగిన కార్యమును సాధించినదగు. ఎపుడు? నిన్ననుసరించినప్పుడు. అనఁగా నీవెంటవచ్చుచున్నదియైనను మహాకార్యమును సాధించినదగును. నిన్ననుసరించినట్లు నటించుచు ననేకకార్యముల నొనరించినదే యగునని భావము. రాఘవా! ప్రాయికముగా సృష్ట్యాదిగా స్త్రీలు ధనధాన్యాదిసమృద్ధుఁడగు భర్తను రంజింపఁజేయుదురు. అవి లేనివానిని వదలిపెట్టుదురు. ఏలయనఁగా వారిమనస్సులు మెఱపుఁదీఁగలవలె నిలుకడలేనివి. చిరకాలాగతస్నేహమును వదలుదురని భావము. కనుకనే శస్త్రముల వాడిగలవి. గరుడునియు పవనునియు వేగమును మించునవి.

అనఁగాఁ ద్వరపడి విచారింపకయే కార్యమును జేయునవని భావము. ఇది లౌకికస్త్రీలధర్మము సుమా. ఈ సీభార్యయన్ననో సాధ్వీమణులలోఁ దొలుత లెక్కపెట్టఁదగినది. పైఁజెప్పిన దోషములు లేనిది. కనుకనే శ్లాఘ్య యగును. అనఁగా వినుతి కర్హురాలని భావము. లోకములోని స్త్రీలవంటిది కాదనియు మహాప్రకృతియనియు నిందలిసారము. ఈభాగము మనకు

"పౌంశ్చల్యాచ్చలచిత్తాచ్చ నైస్నేహాచ్చ స్వభావతః,
రక్షితా యత్నతోఽపీహ భర్తృష్వేతా వికుర్వతే. ౧౫
ఏవం స్వభావం జ్ఞాత్వాసాం ప్రజాపతినిసర్గజం,
పరమం యత్నమాతిష్ఠేత్పురుషో రక్షణం ప్రతి. ౧౬
నాస్తి స్త్రీణాం క్రియామంత్రైరితి ధర్మే వ్యవస్థితిః,
నిరింద్రియా హ్యమంత్రాశ్చ స్త్రియోఽనృతమితిస్థితిః." ౧౮

మను. ౯ అధ్యా.

అను నీమనుస్మృతివాక్యలయాశయమునే బోధించుచున్నది.

"మాం హి పార్థ వ్యపాశ్రిత్య యేఽపి స్యుః పాపయోనయః,
స్త్రియో వైశ్యాస్తథా శూద్రాస్తేఽపి యాంతి పరాం గతిం." ౩౨

గీత. ౯ అధ్యా.

అను నీభగవద్గీతాభిప్రాయముకూడ స్త్రీలస్వభావమును దేటపఱచుచున్నది. స్త్రీలమనస్సు చంచలమనియు స్నేహమును ద్వరగ వదలుట వారిస్వభావమనియు నైశ్వర్యమునే ప్రేమించుట వారినైజమనియు నట్టి యసంగతగుణములులేనివారే పతివ్రతలనియు సీతను స్త్రీసామాన్యమున గణింపరాదనియు దుష్కరకార్యముల నొనరించు నేర్పుకలమహాప్రకృతియనియు శ్రీరాముఁడు నిర్లిప్తుఁడై సాక్షిమాత్రుఁ

డగుభగవంతుఁ డనియు నగస్త్యముని మనకుఁ దెలిపెనని మన మెఱుంగవలయును.

"తతోఽబ్రవీన్మునిశ్రేష్ఠశ్శ్రుత్వా రామస్య తద్వచః,
ధ్యాత్వా ముహూర్తం ధర్మాత్మా ధీరో ధీరతరం వచః." ౧౨

అనునిది మునివిషయము. నివాసార్హమగుస్థలముఁ దెల్పుమని రాముఁ డడిగెను. మునియు ముహూర్తము ధ్యానించి ధర్మాత్ముఁడు ధీరుఁడునగుట ధీరతరమగుపలుకు తెలిపెను. భావికార్యములకు ఫలము నొసంగఁజాలుస్థాన మెద్దియని యాలోచించెనని కదా దీనిభావము. దివ్యజ్ఞానముచే మునులకుఁ గృత్య మిద్దియని తోఁచును. జ్ఞానదృష్టికి నెఱుంగరానివిషయము లుండవు. ధ్యానమూదృష్టికిం బ్రధానము. బాహ్యపూజలు దేవాలయములు గట్టించి మహోత్సవములుచేయుట లోనగుకార్యము లప్పనికిఁ బనికిరావు. ధ్యానమునకు నిశ్చలమనస్సు గావలయును. వేఱుపరికరము లక్కఱ లేదు. ఇతరుల సాయము వాంఛింపఁబని లేదు. నిర్మలమనస్సు దొరకుభాగ్యము బహుజన్మకృతసత్కర్మమూలమునఁ గాని కలుగదు. ఆకర్మములు కూడఁ బ్రతిఫలములఁ గోరకయే చేయఁబడియుండవలయు. అట్లు లొనరించువారికి నిశ్చలమనస్సు కుదిరి ధ్యానముచేయుపుణ్యము గలుగును. ధ్యానముచే సకలవృత్తాంతము లెఱుంగందగును.

"తత్ర ప్రత్యయైకతానతా ధ్యానమ్." ౨

"యత్ర ధారణావిజాతీయవృత్తిపరిహారేణ ... భవతి. "తత్ర" ఏవమ్యాప్రత్యయానాం వృత్తీనాం ఏకతానతా యన్నమనాపేక్షైకవిషయతా తత్ ధ్యానమ్. ఇత్యర్థః." అని మణిప్రభ.

"తదేవార్థమాత్రనిర్భాసం స్వరూపశూన్యమివ సమాధిః. 3
త్రయమేకత్ర సంయమః. ౪
తజ్జయాత్ప్రజ్ఞాలోకః. ౫
తస్య భూమిషు వినియోగః. ౬
పరిణామత్రయసంయమాదతీతానాగతజ్ఞానమ్. ౧౬
ప్రత్యయస్య పరచిత్తజ్ఞానమ్." ౧౯

పాతంజలదర్శనము. విభూతిపాదము.

అను నీయోగశాస్త్రము ధ్యానమహిమమును త్రికాలజ్ఞానము గలుగుపద్ధతిని దేటపఱచుచున్నది.

"నైతే సృతీ పార్థ జానన్ యోగీ ముహ్యతి కశ్చన,
తస్మాత్సర్వేషు కాలేషు యోగయుక్తో భవార్జున. ౨౭
వేదేషు యజ్ఞేషు తపస్సు చైవ దానేషు యత్పుణ్యఫలం ప్రదిష్టం,
అత్యేతి తత్సర్వమిదం విదిత్వా యోగీ పరం స్థానముపైతి చాద్యం." ౨౮

భగవద్గీత. ౮ అధ్యా.

అను నీ శ్రీకృష్ణోపదేశము యోగమహిమమును దెల్పుచున్నది. మహర్షి యగు నగస్త్యుఁడు యోగబలమున ముహూర్తకాలము ధ్యానించి రాఁగల కాలఫలముల నెఱింగి రామునకు నుత్తరము పలికెనని యిందుఁగలయర్థము. శాస్త్రపఠనముచేఁగాని నిరంతర బాహ్యపూజాపురాణపారాయణలచేతఁగాని జ్ఞానదృష్టి లభింపదని యోగాభ్యాసముచేతనే యది కలుగునని యోగి కానివాఁడు నిర్మలాంతఃకరణుఁడు కాఁడని యిందుఁగలసారమని మన మెఱింగి తదనురూపముగాఁ బ్రవర్తింపవలయును.

"యం లబ్ధ్వా చాపరం లాభం మన్యతే నాధికం తతః,
యస్మిన్ స్థితో న దుఃఖేన గురుణాపి విచాల్యతే. ౨౨
తం విద్యాద్దుఃఖసంయోగవియోగం యోగసంజ్ఞితం,
స నిశ్చయేన యోక్తవ్యో యోగో౽నిర్విణ్ణచేతసా. ౨౩
సంకల్పప్రభవాన్ కామాంస్త్యక్త్వా సర్వానశేషతః,
మనసైవేంద్రియగ్రామం వినియమ్య సమంతతః. ౨౪
శనైశ్శనైరుపరమేద్బుద్ధ్యా ధృతిగృహీతయా,
ఆత్మసంస్థం మనః కృత్వా న కించిదపి చింతయేత్. ౨౫
యతో యతో నిశ్చరతి మనశ్చంచలమస్థిరం,
తతస్తతో నియమ్యైతదాత్మన్యేవ వశం నయేత్. ౨౬
ప్రశాంతమనసం హ్యేనం యోగినం సుఖముత్తమం,
ఉపైతి శాంతరజసం బ్రహ్మభూతమకల్మషం." ౨౭

గీత. ౬ అధ్యా.

అను నీశ్రీకృష్ణోపదేశవాక్యములు పైనవ్రాసినవిషయములనే తేటపఱచుచున్నవి.

"ధన్యస్తే జనకో రామ స రాజా రఘునందన. ౧౬
యస్త్వయా జ్యేష్ఠపుత్త్రేణ యయాతిరివ తారితః,
విదితో హ్యేష వృత్తాంతో మమ సర్వస్తవానఘ. ౧౭
తపసశ్చ ప్రభావేన స్నేహాద్దశరథస్య చ,
హృదయస్థశ్చ తే ఛందో విజ్ఞాతస్తపసా మయా. ౧౮
ఇహ వాసం ప్రతిజ్ఞాయ మయా సహ తపోవనే,
అతశ్చ త్వామహం బ్రూమి గచ్ఛ పంచవటీమితి." ౧౯

అను నీమూలము పూర్వోక్తభావము సిద్ధాంతము చేయుచు యోగమహిమమును వెల్లడించుచు ముని యాశయమును దేటపఱచుచున్నది. తపోదృష్టిచే నీమనోభావము నెఱింగి

తిని. అనఁగా ఖరాదిదానవులం జంపి తన్మూలమున రావణా దులం బొలియింపఁ జేయవలయు ననునీభావము నెఱింగితినని కదాభావము. కనుకనే యిందుండఁ గోరినందులకుఁ దొలుత సమ్మతించియు నిపుడు పంచవటికిఁ బొమ్మనుచున్నాఁడనని ముని తెలిపెను. మహర్షులకెల్ల శ్రీరాముని ప్రవృత్తి తెలిసియే యున్న దనియు దానిని దెలుపకయుండిరనియు మన మెఱుంగవల యును. దీనిచేత సీతాపహరణము బాహ్యదృష్టికిం దోఁచు నదియే యనియు స్పష్టము. తపఃప్రభావ మనుపమానమని మన కీభాగము బోధించుచున్నది. సీతాపహరణాదులు శ్రీ రామునకుఁ దెలియనివి కావనియు దుఃఖించుట లోనగునవి నటనరూపములే యనియు నవ్వానిమూలమునఁ బామరులకు లోకప్రవృత్తిని బోధించుటకే రాముఁ డట్టులొనర్చెననియు మన మెఱుంగవలయును. జ్ఞానులకు దురూహములు లేవని మన మెఱుంగుటయే రామాయణపారాయణ ఫలమనుటయే యిందుండి గ్రహింపఁదగినసారము. "రామ తే జనకః ధన్యః" అనుచో శ్రీరామా! నీతండ్రి ధన్యుఁడు. అనఁగాఁ గైక కిచ్చినవరములమూలమున నిన్నడవులకుం బంపి దేవకార్య మును సాధించి ధర్మసంస్థాపనము చేసిన కారణమునఁ గృతకృ త్యుఁడే యయ్యెను. అనునర్థముసూచింపఁబడియెనని యెఱుంగ వలయును.

"భవానపి సదారశ్చ శక్తశ్చ పరిరక్షణే. ౨౨
అపి చాత్ర వసన్ రామ తాపసాన్ పాలయిష్యసి."

అని మూలము. ఇందొకవిశేషము గలదు. భార్యతోఁగూడిన నీవును రక్షింప శక్తుఁడవు నగుదువు. అనఁగా నో శ్రీరామా! సర్వసాక్షివై నిస్సంగుఁడవగునీవు ప్రకృతిం గూడినపుడే లోక

రక్షణాదికృత్యముల సమర్థుఁడవగుదువు. ప్రకృతి బహిర్గత మగుచు సృష్టియగును. భగవంతునియందది లీనమగుచు లయం బగు. కావునఁ బ్రకృతింగూడిన సగుణబ్రహ్మమా! పంచవటి యందుండి తాపసుల రక్షింపుము. ఖరాదిఘోరదానవవినాశన మూలమునఁగాని ధర్మరక్షణరూపమగు కార్యము సాగదను నర్థము సూచింపఁబడినది. ఇందొక్కవిశేషము కలదు. తాప సుల రక్షింపవలయునని యక్కతావులం గనఁబడియెడిని. అదేల యను ప్రశ్నము రాఁగలదు. కారణ మాలకింపుఁడు. సర్వకాలసర్వావస్థలయందు భగవంతునే యారాధించుచు లోకక్షేమమును ధర్మవృద్ధిని గోరువారు మహాత్ములు వారిని రక్షింపకయున్న రాజు చేయఁదగిన మహాకార్య మిఁకేమి కలదు? వారికొఱకే దేవతలు పాటుపడుదురు. కావున నేకాల మునఁగాని యట్టి సాధువులను సర్వవిధములఁ గాపాడవల యును. "బ్రాహ్మణాన్ భర రాజేంద్ర పునశ్చ బ్రాహ్మణాన్ భర" అన్నసూక్తియే యిందులకు నిదర్శనము. పూర్వకాలము బ్రాహ్మణులు తమ్ముఁగలజాతులవారి యోగక్షేమములకొఱకు భగవంతు నారాధించుచుండిరనియు వారల నెల్లను రక్షించు చుండిరనియు నంతకంటె మంచిపని లేదని భావించుచుండి రనియు నాకారణమున జాతివైరములు లేక సుఖముగాఁ గాలముపుచ్చుచుండిరనియు మన మెఱుంగవలయును.

"దేవాన్ భావయతానేన తే దేవా భావయంతు వః,
పరస్పరం భావయంతశ్శ్రేయః పరమవాప్స్యథ. ౧౧
ఇష్టాన్ భోగాన్ హి వో దేవా దాస్యంతే యజ్ఞభావితాః,
తైర్దత్తానప్రదాయైభ్యో యో భుంక్తే స్తేన ఏవ సః." ౧౨

గీత. 3 అధ్యా.

అను నీగీతావాక్యము లీయర్థమును సూచించుచున్నవి. ఎవ్వారు లోకక్షేమమును గోరువారో వారికంటెఁ బూజ్యు లెవరు గలరు? అట్టివారలయం దగ్రగణ్యులు మునివర్యు లగుదురు. కావుననే "తాపసాన్ పాలయిష్యసి." అన్న వచనము యుక్తమే యని మన మెఱుంగవలయును.

"గృహీతచాపౌ తు నరాధిపాత్మజౌ విషక్తతూణౌ సమరేష్వకాతరౌ,
యథోపదిష్టేన పథా మహర్షిణా ప్రజగ్మతుః పంచవటీం సమాహితౌ." ౨౭

అని మూలము. అగస్త్యునిపల్కులంగల గంభీరార్థము నెఱింగి రామలక్ష్మణులు తదనురూపము లగుసన్నాహములు గలవార లైరి. ముని యెట్లు పంచెనో యట్లే యనఁగా నామార్గముననే నడువ జతనముంబూనిరి. నిశ్చలమనస్కులైరి. అనఁగాఁ దమ ధర్మమును నెఱవేర్ప మనోబలము ప్రధానము కావున దానిని సంపాదింపఁబూనిరి. బహువిషయములయందు మనస్సును బ్రవర్తింపఁజేయక మనస్సును నిగ్రహింపఁ బూనిరని భావము. మహాకార్యములను సాధింపఁగోరువారు మనస్సును నియమించి మనోబలము వృద్ధికాఁగా నారంభించిన కార్యమును సాగింతురు. మనోబలము లేక యేపనిని సాధింపఁ దరము కాదనియే యిందుండి గ్రహింపవలయును.

"శ్రుత్వా తదాగస్త్యసుభాషితం వచస్స్తోత్రం చ తత్త్వార్థసమన్వితం విభుః,
మునిం సమాభాష్య ముదాన్వితో యయౌ ప్రదర్శితం మార్గమశేషవిద్ధరిః."
అధ్యాత్మ. అరణ్యకాం. 3 స.

అను నీయధ్యాత్మరామాయణవాక్యముగూడఁ బైనవ్రాసిన దాని నే స్పష్టీకరించుచున్నది. "అశేషవిత్. హరిః." సర్వజ్ఞుఁడగు శ్రీహరి సంతసమునఁ జనియెనని యర్థము. ముని యెఱిఁగించిన

విషయము స్తోత్రము నాలకించి సర్వజ్ఞుఁడు కావున మునియ తీంద్రియజ్ఞుఁడని తలంచి సంతోషించుచుంబోగును. అనఁగాఁ దాసంకల్పించినదే ముని తెలిపినదగుట నానందమునకు హేతువు. భగవంతుని యాశయము సన్ని గ్రంథములొక్కరీతిగాఁ దెల్పుచుండును. దానియర్థమునఁ గలవిశేషములను గ్రహింప వలయును. దుర్మతాభిమానము లేకయున్న సన్నియు నొక విధముననే తెల్పుచున్నవని యర్థమగును. దుర్మతాభిమాన తిమిర మడ్డుపడఁగా వేఱువిధముగా నర్థమగుచుండును. కనుక దురభిమానమును వదలుటయే యుత్తమము. ఇఁకఁ దరువాతికథను బఠింతము.

శ్రీరామాదులు పంచవటిని జేరుట.

* శ్రీరాముఁడు సీతాసౌమిత్రులంగూడి పోవుచు మార్గమునదుము భయంకరశరీరముగల యొక పద్దగ్రద్దను గాంచెను. అది యగస్త్యముని చెప్పిన వటవృక్షమున నుండెను. వారు దానిం గని రక్కసునిగ భావించి నీ వెవఁడవని యడిగిరి. అయ్యది నెయ్యము తీయఁదనము గలపలుకు లలర శ్రీరామునిం గని తండ్రీ! మీతండ్రి దశరథునకు నేఁ జెలికాఁడను. అన్యుఁడఁ గానని తలంపుము. అనఁగ నమ్మాటలచేఁ దండ్రికి మిత్రమని గుఱింగి మర్యాదచేసి దాని కులనామములఁ బ్రశ్నించెను. ఆపక్షి సృష్ట్యాదిఁగఁ గలచరిత్రమును దెల్పుకోరికతో శ్రీరామా! మున్ను బ్రజాపతు లనఁబడువారెవ్వారలుండిరో వారిని దొలుతనుండి వచియింతు. వారిలోఁ దొలివాఁడు కర్దముఁడు. తరువాతివాఁడు వరుసఁగా విక్రీతుఁడు,

* ఇది పదునాలవసర్గమునఁ గలదు.

శేషుఁడు, సంశ్రయుఁడు, స్థాణుఁడు, మారీచియు, నత్రియుఁ, గ్రతువు, పులస్త్యాంగిరసులు, ప్రచేతసుఁడు, పులహుఁడు, దక్షుఁడు, వివస్వతుఁడు ననఁ బ్రసిద్ధులు. అరిష్టనేమి యను రెండవ పేరుగల కాశ్యపుఁడు ప్రజాపతి యనునధికారి య య్యెను. దక్షునకు నఱువదిసంఖ్యగలతనయ లుండిరనుట ప్రసిద్ధమే కదా. వారిలో దితి, అదితి, దనువు, కాళిక, తామ్ర, క్రోధవశ, మనువు, అనల అనువారల నెనమండుగురఁ బెండ్లి యాడెను. ప్రీతుండై యమ్ముని వారలతో నన్నుఁబోలిన కుమారులను ద్రిలోకమును బాలించువారలగుధీరులంగనుఁడు. అనఁగా నదితియు దితియుఁ గాళియు నందులకు సమ్మతించిరి. తక్కినవారు సమ్మతింపరైరి. అదితి ద్వాదశాదిత్యులను వసువుల నెనమండ్ర, నేకాదశరుద్రులను అశ్విదేవత లిరువురను గలిసి ముప్పదిమూవురఁ గాంచెను. దితి దైత్యులను గనియె. వనసాగరములంగూడిన యీభూమియెల్ల నాదైత్యులవశమున నుండెను. దనువు హయగ్రీవుఁ డనువానిం గాంచెను. కాళిక నరక కాళికులను గనియెను. తామ్ర యనునంగన క్రౌంచి, భాసి, శ్యేని, ధృతరాష్ట్రి, శుకి యను నేవురుకన్యకలం బ్రసవించెను. అందుఁ గ్రౌంచి యులూకములం గాంచెను. భాసి భాసపక్షులం గనియెను. శ్యేనికి డేగలు గ్రద్దలు గలిగెను. ధృతరాష్ట్రికి హంసకలహంససముదయము గల్గెను. ఆధృతరాష్ట్రికి మఱియుఁ జక్రవాకము లుదయించెను. శ్రీరామా నీకు భద్రములు గలుగుఁగాక శుకినత యనుదానిం గాంచెను. ఆమె వినతను గనియెను. క్రోధవశకు మృగి, మృగమంద, హరి, భద్రమద, మాతంగి, శార్దూలి, శ్వేత,సురభి,సురస, కద్రువ యనుకుమారీదశక ముద్భవించెను.

వారిలో మృగికి జింకలు గలిగెను. మృగమందకు నెలుఁగు బంట్లును, సృమరములను మృగములును, చమరీమృగములును బుట్టెను. హరి యనునది సింహములను, వానరములను గని యెను. భద్రమద యిరావతి యనుసుతను గాంచెను. ఆయి రావతి యైరావతమను మహాగజమును గనిగొను. మాతంగి కేనుఁగులు గల్గెను. శార్దూలి గోలాంగూలములను వ్యాఘ్రము లను బ్రసవించెను. శ్వేత దిగ్గజములఁ గనియెను. సురభియను కశ్యపపత్ని రోహిణిని గంధర్విని గాంచెను. రామా! నీకు మేలు గలుగుఁగాక. రోహిణి గోవులం గాంచెను. గంధర్వ యశ్వములఁ బుట్టించెను. సురస పెక్కుతలలు గల నాగములం గనియెను. క్రోధవశ సర్పములను జనయిత్రి యయ్యెను. మనువను కాశ్యపుని పత్ని బ్రాహ్మణ క్షత్రియ వైశ్య శూద్రులను పేరఁ బరఁగిన మనుష్యులం గాంచెను. అనల యను నింతి ఫలవృక్షములఁ గనియెను. శుకి యనుదాని మనుమ రాలు వినత. కద్రువ సురసకుఁ జెల్లెలు. అంతఁ గద్రువ సహస్ర ఫణామండితుఁడగు నాదిశేషుని గాంచెను. వినత గరుడుని, ననూరుని గాంచెను. శ్రీరామా! జటాయువను నే నాయనూ రునకు శ్యేనియందుఁ గల్గినకుమారుఁడను. మాయన్న సంపాతి యనువాఁడు. నీ వంగీకరించిన వనవాసమందు నీకు నే సహా యుఁడనుగా నుండును. ఈయడవియందుఁ గ్రూరమృగము లుండును. రాక్షసు లట్టివారుగ నుండుదురు. కనుక నిదిభయంకర గహన మనంబడు. నాదుసాయమున నీకుఁ బ్రయోజనము కలదు. సౌమిత్రియును నీవు మృగయావిహారార్థ మెందే సరిగిన నేను జానకి రక్షింతును. అనఁగా శ్రీరాముఁ డాతని బహూ కరించి సంతోషభరమునఁ గౌఁగిటం జేర్చుకొని తండ్రికి సఖ

నికిం గలనెయ్యము నతఁడు తెలుపఁగా నాలకించుచు నతనికి మ్రొక్కెను. సీతారక్షణ మాజటాయువున కప్పగించెను. జటాయువు సౌమిత్రియుఁ దోడుగ నుండ శలభముల నగ్ని కాల్చునట్లు శత్రువులను దహింపఁ గోరుచుఁ బంచవటిం బ్రవేశించెను.

మహానుభావులారా! ఈభాగమున ననేకసంశయములు గలుగవచ్చును. కొన్నివిషయము లిందు నసంగతములే యనియుఁ గొందఱకుం దోఁపవచ్చును. కనుక నించుక విమర్శింతము. తొలుత భగవంతుఁ డవతరింపఁగా నామహాత్మునకుఁ దోడ్పాటుచేయఁగోరి భూలోకమునఁ బెక్కుప్రాణులవతరించెననుదానిని మాత్రము మఱువకుఁడు. ఆవల సిద్ధాంతములం బరిశీలింతము.

"తం దృష్ట్వా తౌ మహాభాగౌ వటస్థం రామలక్ష్మణౌ,
*మేనాతే రాక్షసం పక్షిం బ్రువాణౌ కో భవానితి." ౨

అని మూలము. సీతాపహరణనాటకమున కిది ప్రస్తావన మన వచ్చును. పంచవటికిఁ బోవుచుండువారు మఱ్ఱిచెట్టుపై నొక పక్షి భయంకరాకారము గలిగియుండఁగా రాక్షసుఁడే యని తలంచి యెవఁడవు నీవని ప్రశ్నించిరని యర్థము. పక్షిశబ్దమికారాంతముగా నిందుఁ బ్రయోగింపఁబడినది. ఛాందసమగు రూపమని వ్యాఖ్యాత వ్రాసెను. ఒక్కచోఁ దాళపత్రగ్రంథము నేను బఠించుచుండ "ఖేటమ్"=అని కనఁబడినది. అపశబ్దమేల యుండవలయునని మార్చిరో తెలియ వలనుపడదు. కామరూపులు రాక్షసులని యెఱింగినవారు కాన నట్లు

* మేనాతే రాక్షసం ఖేటం బ్రువాణౌ కో భవానితి. అని పా.

పక్షిరూపమునఁ బాంధుల మోసపుచ్చి భక్షింప రక్కసుఁడున్నవాఁ డని భావించిరని తాత్పర్యము. ఎవరు నీవని ప్రశ్నించిరని మూలమునఁ గలదుకదా! ఏభాషతోఁ బ్రశ్నించిరి? పక్షులభాష వీరికిఁ దెలియునా ? దేశభాషలు పక్షులకు వచ్చునా యనువిషయము చర్చింపఁదగనిది కాదు. పురాణములయందుఁ బక్షులు మానవులు పరస్పరము మాటలాడినట్లు పెక్కుతావులం గలదు. లోకమున లేనియాచార మున్నయట్లు కల్పింపఁజాలరు. ఉన్నదానిని లేనట్లు చెప్పవచ్చును. గోరంతదానిని గొండంతచేసి చెప్పవచ్చును.అంతియకాని సృష్టిలేనిదానిని గలిగినట్లు పలికినవారు కానరారు. ఇక్కాలమునఁ గల పక్షిసర్గమునకుఁ బూర్వకాలిక పక్షిసర్గమునకుఁ జాల భేదము కలదు. ప్రాయికముగా మనము చూచుపక్షులకుఁ బూర్వమున్నయట్లు పురాణములయందుఁ జేర్కొనఁబడిన పక్షులకుఁ జిహ్వాములయం దెంతయో భేదము కలదు. ఉడుతలను జంతువులను మనము చూచుచున్నాముకదా. పక్షములు వానికి నుండెనని యెవ్వరేఁ జెప్పిన విశ్వసింతుమా? అది దబ్బఱయందుము. మహాత్తరహిమాలయ శిఖరమునఁ (ఎవరెస్టు అనుదానియందు) బక్షము లుడుతలకుఁ గలిగి యున్నయట్లు పరీక్షించిన తెల్లదొరలు వ్రాయఁగా నిపు డౌనని తలలూఁచుచున్నాము. వానిభేదము లెన్నియో కలవఁట. ఆవిషయమే పురాణములయం దుండినయెడలఁ జప్పరింతుము. ఏల ? లోకసృష్టిప్రకారము మన మెఱుంగక యుండుట వలన నవక తప్పదుకదా. నిన్నగాక మొన్న సాగరమునడుమ నొక్కయెడ డెబ్బదిరెండుమూరలపొడవు రెండుమూరల వెడలుపుగలిగి చిత్రవర్ణములుగలిగి యెవ్వరే నింతదనుకఁ

జూచి యెఱుంగనిజంతు వొక్కటి కనఁబడియెనని తెలియ వచ్చెను. అది యేజాతిలోఁ జేర్పఁదగినదో నిర్ణయింప వలను పడదనిరి. తుదకు సర్పజాతిలో దానిని జేర్చిరి. లోకమున సృష్టిభేదవైచిత్ర్యము తర్కింపఁదరము కానిదని యిదియే మనకు బుద్ధిగఱపుచున్నదికదా. కొంతకాలముక్రింద "ఈజిప్టు" అను దేశమున నొకచోట భూగర్భశోధకులు త్రవ్వుచుండఁగా నిసుకలో నొకపక్షికాలు కనఁబడియెననియు దానిపొడవు రమారమి నెనుబదిమూరలని తెలియవచ్చెను. దానికిం బూర్వము గండభేరుండములనుపక్షులు గలవనియు నవి యేనుఁగలను గోళ్లతోఁబట్టుకొనిపోవు ననుసూక్తుల నాలకించి నపుడు చప్పరింపనివారును మాఱుతి త్రిప్పనివారును బురాణముల దూషింపనివారును లేకుండిరి. ఈపక్షివిధము తెలియ రాఁగా నూఁ ఆఁ అనక యూరకుండక తప్పకపోయెను. మన కున్నయల్పజ్ఞానము సృష్టివైచిత్ర్యముల నెఱుంగఁజాలదని యంగీకరించిన నిట్టిపాట్లు రాకయుండుఁగదా. కనుక నిప్పటి కాలలక్షణములంబట్టి సృష్ట్యాదినుండి యీలక్షణములే యున్నవనియు వానికి మార్పే లేదనియు వాదించుట మొండివాదు గాక మఱేమగును?

చాలకాలముక్రిందఁ బక్షులు మానవులు ప్రాయికముగా నన్యోన్యస్నేహసంబంధము కలవారుగనుండిరి. పక్షులు మాటలాడుచుండును మానవులభాషయే వానిభాషయు నై యుండెను. ఇతరేతరసాహాయ్యముకూడఁ గలుగుచుండెను. కాల వైపరీత్యమున నాహారాదులు మాఱుట మానవులు మాంసలుబ్ధులగుట యనులోనగు కారణములమూలమున నాసంబంధము తొలఁగెను. వానిభాష వేఱుగ నేర్పడియెను. ఇప్పటి

కిని జిలుకలు లోనగువానికి నేర్పిన మనభాష కొంత యలవడు చున్నదికదా. గరుడజాతిపక్షులమాటలధ్వని కృష్ణా యన్నట్లు తెలియవచ్చుచున్నదికదా.

తే. "ప్రమదమునఁ దేఁటవెలుఁగెత్తి పాడుచోట
శారిక లనంగశాస్త్రముల్ చదువుచోటఁ
గీరకలకంఠములు క్రొవ్వి కేరుచోటఁ
బావురము లారజంబులు పలుకుచోట"

అని మనుచరిత్రమునఁ గలదు కదా.

"పృచ్ఛంతీ వా మధురవచనాం శారికాం పంజరస్థాం,
కచ్చిద్భర్తుస్స్మరసి రసికే త్వం హి తస్య ప్రియేతి." ౨౫
ఉత్తరమేఘము.

అని కాళిదాసు చెప్పెను. ప్రాయికముగాఁ బక్షులలోఁ గొన్ని మానవభాష నేర్వఁజాలునవి కలవని యిట్టివి తెల్పుచున్నవి. గరుడజాతులు దేవయోనివిశేషములలో లెక్కింపఁబడుట యేటికి? ఉత్తమజాతిపక్షులు మానవులతోటి నెయ్యము నెఱపుచు వారికిఁ దోడుపడుచుండెనని విదితమయ్యెడిని. దేవకాంతలకుం గొందఱకుఁ బక్షులు సంతతిగా నున్నయట్లీసర్గమున నే మనము చదివితిమికదా. ఈకాలమునఁ గలవాడుకలంబట్టియే పూర్వకాలమున నిట్లే యుండెనని సిద్ధాంతముచేయుట పొరపాటనవచ్చును. శ్రీరామసౌమిత్రులు పక్షిని గని నీవెవ్వఁడవని ప్రశ్నించిరనుట సుసంగతమే కాని యసంగతము కాదని మన మెఱుంగవలయును.

"స తౌ మధురయా వాచా సౌమ్యయా ప్రీణయన్నివ,
ఉవాచ వత్స మాం విద్ధి వయస్యం పితురాత్మనః." 3

అని మూలము. మంచిమాటలచే వారల నానందింపఁజేయు నట్లు వత్సా! యని సంబోధించి మీతండ్రియగుదశరథునకు నన్ను మిత్రునిగా నెఱుంగుఁడని పలికెను. రామసౌమిత్రులు దాశరథులని యెట్లు గుఱుతించె ననుశంక కలుగకపోదు. ఒక్కవిషయము నవధరింపుఁడు. ఇక్కాలమునఁగూడ నొక పక్షి తెల్లవాఱుజామున శకునములఁ దెల్పునది కలదు.

"జరగుగుబ్బిలికాఁడు సకినాలు వెలయించు
పక్కి పగటిచీకు పైఁడికంటి."

అని సాంబనిఘంటువునఁ గలదు. ఆపక్షి భావిఫలములఁ బలుకుచుండునని వానియర్థ మెఱింగినవారు పలుకుదురు. రేపల్లెగ్రామమున వాపికాజలంబులంబడి యొకవనిత మృతి నొందునని యాపైఁడికంటిపక్షి తెలిపెనని యొకఁడు తెలిపెను. ఆదిన మల్లే మంచినీళ్ళకుఁబోయిన యామె యందుం బడి మృతినొందెను. ఈవిషయము నేనే యెఱుంగుదు. గౌళి యను తెగబల్లి శకునములు తెలుపునని యావిధముఁ దెలుపు శాస్త్ర మొకఁడు పొడకట్టెడు. దేవయోనిభేదములకుఁ జేరిన పక్షులకు జ్ఞానము మెండుగనుండునని కొందఱందురు. అదియు గ్రాహ్యమే యనవచ్చును. భగవద్దర్శనము కాఁగానే ప్రాగ్జన్మ సుకృతవిశేషమున నల్పజ్ఞానము కలవారలకు విజ్ఞానము కలుగు టచ్చెరువు కాదుకదా. అందును దశరథుని చెలిమి కలిగియుండుట భావిఫలముగ శ్రీరామదర్శనమూలమున ముక్తి కలుగనుండుట యనునవిగలయాపక్షికి నీపాటిజ్ఞానము కలుగుట యొకవిశేషము కాదు.

"ధృతరాష్ట్రీ తు హంసాంశ్చ కలహంసాంశ్చ సర్వశః.
చక్రవాకాంశ్చ భద్రం తే విజజ్ఞే సాపి భామినీ,
మాతంగీమపి శార్దూలీం శ్వేతాం చ సురభిం తథా.

అపత్యం తు మృగాస్సర్వే మృగ్యా నరవరోత్తమ,
ఋక్షాశ్చ మృగమందాయాస్సృమరాశ్చమరాస్తథా. ౨3
హర్యాశ్చ హరయోऽపత్యం వానరాశ్చ తరస్వినః."

అని మూలము. దక్షప్రజాపతిదుహిత లఱువదిసంఖ్యగలవారు గలరనియు వారలలోఁ గొంద ఱెందుఁ బేర్కొనఁబడిన మృగపక్షివానరాదులఁ బ్రసవించిరని తెలియనయ్యెడు. ఇది యచ్చెరువు కల్గింపకయు ననుమానము పెంపొందింపకయు మానదు. ఇది యిట్లు సాగియుండదనియే కొందఱు పలుకుదురు. పరికింతము. సృష్టియందుఁ దొలుత నిన్నిజాతులపురుషులు స్త్రీలుండినఁగదా యీసృష్టిభేదము లుప్పతిల్లవలయు. ప్రళయమున కపు డర్థమే వేఱుగాఁ జెప్పవలసియుండును. వారివారి కర్మానుసారముగా వెలువడుచుందురు. స్వేదజాదు లెట్లు గల్గినవి? అదియే భగవచ్ఛక్తి మనోగమ్యము కానిది. తొలుదొలుత దేవతాస్త్రీలమూలముననే వృక్షాదులుకూడ వెలసెను. తరువాత సృష్టిభేదమే యిప్పటివిధముగా నుండునది. ఇందు విశేషించి సంశయింపఁదగిన దేదియులేదు. బీజవృక్షములలో నేది ముందని కొందఱు వాదులాడుట జ్ఞానముననే యనవలయుఁగదా. పాషాణాంతర్భాగమున మండూకముండుటం గన్నారముకదా. దానిజననీజనకనామముల నెవ్వారు నిర్ణయింపఁగలరు? ఈశ్వరేచ్ఛ దుర్జ్ఞేయమని యెఱింగినవారల కీస్వల్పసంశయము లుండఁజాలవు. "ఇచ్ఛామాత్రం ప్రభోస్సృష్టిః" అను నానుడి కలదుకదా. భగవంతుఁ డిచ్ఛ యింతనే బ్రహ్మాండములు వెలయుట యడఁగుట సాగును. ఈవిషయమునఁ బ్రశ్నించువారు "నెమిళ్లకంఠముల కన్నిరంగు లెవరు పూసిరి." అనువారివంటివారలే.

"జగత్సూతే ధాతా హరిరవతి రుద్రః క్షపయతే
తిరస్కుర్వన్నేతత్స్వమపి వపురీశ స్తిరయతి,
సదా పూర్వస్సర్వం తదిదమనుగృహ్ణాతి చ శివ
స్తవాజ్ఞామాలంబ్య క్షణచలితయోర్భ్రూలతికయోః." ౨౪

అను నీశంకరభగవత్పాదోక్తి నెఱింగినవారల కిందలివిషయమున నేశంకలు పొడసూపవు.

"తస్యాజ్జాతోఽహమరుణాత్సంపాతిస్తు మమాగ్రజః,
జటాయురితి మాం విద్ధి శ్యేనీపుత్త్రమరిందమ, 3౨
సోఽహం వాససహాయస్తే భవిష్యామి యదీచ్ఛసి,
ఇదం దుర్గం హి కాంతారం మృగరాక్షససేవితం. 33
సీతాం చ తాత రక్షిష్యే త్వయి యాతే సలక్ష్మణే."

అని మూలము. శ్రీరామా! నీ వంగీకరించిన నిందు నివసించు నీకుఁ దోడ్పడుదును. ఇది క్రూరమృగరాక్షససేవితము. మీ రిరువు రెందేనేగిన సీతాదేవిని రక్షించుచుందును. అని జటాయువు పలికెను. 'మృగరాక్షససేవితమ్' అనుసాభిప్రాయ విశేషణము దైవికముగా నతనినోటినుండి వెలువడియె. మారీచుఁడు రావణుఁడు నిట సూచింపఁబడిరి. 'సలక్ష్మణే త్వయి యాతే' అనుటంజేసి మీరిరువురు నింట లేనితఱి సీతను రక్షింపఁగలననియె. దీనిచే భావికార్యము సూచింపఁబడియెనని యెఱుంగవలయు.

"పితుర్హి శుశ్రావ సఖిత్వమాత్మవాన్ జటాయుషా సంకథితం పునః పునః,
స తత్ర సీతాం పరిదాయ మైథిలీం సహైవ తేనాతిబలేన పక్షిణా. 3౫
జగామ తాం పంచవటీం సలక్ష్మణో రిపూన్ దిధక్షన్ శలభానివానలః."

అని మూలము. 'ఆత్మవాన్' అనఁగా స్వకార్యము నెఱింగిన వాఁడని యర్థము. దశరథునకుఁ దనకుఁ గల్గిన స్నేహసంబంధము నాజటాయువు చెప్పుచుండఁగా విని స్వకార్య మిదియే కదా యని యెఱింగెను. అనఁగాఁ దండ్రికిఁ దాను దగ్గరనుండి సంస్కారము చేయకపోయినను దన్మిత్రునకుఁ దా నాకార్యము చేయ ననువుపడు నెఱింగెనని భావము. రిపూన్ దిధక్షన్ అనలశ్శలభానివ=పంచవటికిఁ జెంతనుండుదుష్టులరక్కసులనిర్మూలింపఁదలంచెను. అనఁగా నిశ్శేషముగా శత్రువితతి నొనరింపఁ దలంచెనని భావము. పంచవటీప్రవేశము జనస్థానవాసులగు ఖరదూషణాదులవినాశనార్థమే యనియు వారికి భగవంతుని చే మృతినొందవలసినతరుణము సమీపించుచున్న దనియుఁ గర్మము శ్రీరాముని బురికొలిపి తోడితెచ్చెననియు మన మెఱుంగవలయును. జటాయువుకూడ నందుఁ జేరుటచేఁ బరికరములన్నియు సిద్ధములయ్యెనని తెలిసికొనుటయే మనపని. ఈభాగమున నధ్యాత్మరామాయణమునందు "లక్ష్మణునితో శ్రీరాముఁడు మృగభక్షకుఁడగునీరాక్షసుని బొలియింతు ననఁగా నేను నీపితృసఖుఁడనుగాన నవధ్యుఁడనని జటాయువు పలికెనని యున్నది. విశేష మీభాగమున నెక్కుడుగఁ గాన రాదు. ఇఁక ననంతరభగవచ్చరిత్రమును బఠింతము.

పంచవటియందు శ్రీరామాదులు నివసించుట.

*అనంతరము శ్రీరామచంద్రుఁడు నానావిధదుష్టమృగనిబిడమగుపంచవటిం జేరి సోదరా! అగస్త్యముని తెల్పిన యీ భాగముం జేరితిమి. ముని తెల్పినగుఱుతు లిందుఁ గన్పడుటం

* ఇది పదునైదవసర్గమునఁ గలకథాభాగము.

జేసి యిదియే పంచవటియగు. తగినచోట నాశ్రమము నిర్మింప నీవెఱుంగుదువు. అందు నీకుఁ గౌశలము మెండు. మనకంద ఱికిఁ దగిన దేప్రదేశమో కనుఁగొనుము. సరసులు చెంత నుండుట మంచిది. ఫలవృక్షములు గలిగి మెత్తనియిసుకగలిగి సమస్థలముగా నుండవలయుఁ గదా. చెంతనే వలయుపరికర ములు దొరకునట్లుండవలయు. అని యన్న తెలుపఁగా సౌ మిత్రి సీతాదేవియెదుటనే శ్రీరామునితో మహాత్మా! నీవిందు నూఱేండ్లు నివసించినను నీయధీనుఁడనుగానుండి పనులు చేయుదును. ఏచోటు నీకు నింపుగా నుండునో యందే యాశ్రమము నిర్మింతును. అను లక్ష్మణునిమాటల నాలకించి సంతసించి చక్కఁగా యోజించి సమస్తగుణములుగల యొక స్థలము నారసి సౌమిత్రి యంజలిం దనచేతఁ బట్టుకొని ప్రియ సోదరా! యీభాగ మన్నివిధముల బాగున్నది. పుష్పములు గలచెట్లు గలవు. ఇందు యథాశాస్త్రముగ నాశ్రమము నిర్మిం పుము. సరోవర మత్యంతరమణీయమై చెంతనే కనఁబడు చున్నది. ముని చెప్పినట్లే యిదిగో గోదావరి గనంబడుచున్నది. పుష్పములు పక్షులు దానియందుఁ గనంబడియెడు. ఆహా! ఎంతయో మనోహరముగా నీచోటున్నది. మిక్కిలి చెంత దూరముననుగాక యున్నతపర్వతములు కనఁబడియెడు. మృగ ములు గుంపులుగాఁ దిరుగుచున్నవి. నెమిళ్లు కేకారవములు చేయుచున్నవి. గుహలెన్నియో కనఁబడుచున్నవి. పలువిధము లగువృక్షములు సాంద్రముగా నున్నవి. కనుక నిది పరమ పావనము. ఇం దీపక్షివర్యుని గూడి యుందము.

శ్రీరామమూర్తి యీరీతిం బలుకఁగా సౌమిత్రి తదను సారముగా నాశ్రమమును నిర్మించెను. అది వెదుళ్లచేఁ గట్టఁ

బడి యన్నివిధముల నివాసార్హముగ నుండెను. సీతారాములం గూడి గౌతమీనదికిం బోయి స్నానముచేసి కమలములు గొని వచ్చి వాస్తుకల్పము ననుసరించి పూజగావించి శాంతిప్రక్రియ జరపి సౌమిత్రి యాశ్రమమును శ్రీరామునకుం గనఁబఱచెను. ఆతఁడు పరితుష్టుఁడై తమ్మునిఁ గౌఁగిలించుకొని చక్కని కార్య మొనరించితివి. నీయెడ నత్యంతప్రీతుఁడనైతిని. ఈకార్యము నకుగాఁ బారితోషిక మీయాలింగనమని యెఱుఁగుము. లక్ష్మణా! నాయాశయముల నెఱింగి నాకుఁ గావలసినపనుల నెఱవేర్చుచు ధర్మవిదుఁడవై పుత్త్రశబ్దమున కుదాహరణభూతుఁ డవయి నీవుండుటం జేసి తండ్రి మృతుఁడుగాక జీవించియున్నట్లే యున్నది. అని పలికి యాావాసస్థానమున మనశ్చింతలు లేక హాయిగా నుండెను. ఇంద్రునివలె సుఖములఁ గాంచుచుండెను.

మహనీయులారా! ఈభాగమున విశేషములు విశే షించి లేకున్నను గొన్నిభాగములు విమర్శింపవలసివచ్చినది. పరిశీలింతురుగాక.

"ఏవముక్తస్తు రామేణ లక్ష్మణస్సంయతాంజలిః,
సీతాసమక్షం కాకుత్థ్సమిదం వచనమబ్రవీత్. ౬
పరవానస్మి కాకుత్థ్స త్వయి వర్షశతం స్థితే,
స్వయం తు రుచిరే దేశే క్రియతామితి మాం వద." ౭

అని మూలము. దీనికి తనిశ్లోకివ్యాఖ్యయు గోవిందరాజులు తోఁచినరీతి విశేషార్థములు వ్రాయుచుఁ గైంకర్య మిటఁ బ్రతి పాదింపఁబడిన దనిరి. 'సీతాసమక్షం కాకుత్థ్సమ్' అనుటం జేసి ప్రకృతిం గూడియున్నరాముని నిట్లు ప్రార్థించెను. సేవాంజలి సగుణబ్రహ్మమునకే యని భావము. సర్వవ్యాపకునకు నమస్క రించు టెట్లు? రూపవంతునకే నమస్కారము. భగవంతుఁడు

నామరూపయుతుండయి సగుణబ్రహ్మ మనఁబడును. కనుకనే సౌమిత్రి 'త్వయి పరవానస్మి' అనియెను. 'వర్ష శతం స్థితే' అనఁగా బహుకాలమని యర్థము ఇట్లెంతకాలముందువో అనఁగా మహాప్రకృతింగలిసి యీరూపమున నీవెన్ని నుందువో యని యర్థము. అంతదనుక నీవశమున నుందును. ఏచోటు నీకనుకూలమో యాచోట నాశ్రమముం గల్పింపుమని నా కాజ్ఞాపింపుము. నీకేది సమ్మతమో యది నాకు సమ్మతమని భావము.

"భావజ్ఞేన కృతజ్ఞేన ధర్మజ్ఞేన చ లక్ష్మణ,
త్వయా పుత్త్రేణ ధర్మాత్మా న సంవృత్తః పితా మమ." ౨౯

అని మూలము. శ్రీరాముఁడు తనకుఁ దగినయట్లు పర్ణశాలను నిర్మించినసోదరుని గొనియాడునెపమున సత్పుత్త్రలక్షణములు మనకుఁ దెలుపుచున్నాఁడు. పెద్దలభావముల నెఱిఁగి వారి వలనఁ గలిగినమేలెఱింగి దాఁజేయఁదగిన దెట్లని విచారించి మనస్సు ధర్మమునందే నిలుచునట్లు చేయువాఁడే సత్పుత్త్రుఁడు. అట్టికుమారుని గన్నతండ్రి మృతజీవుఁడే యగును. అనఁగా నెంతయో పుణ్యము నాచరించియుండినఁగాని సత్పుత్త్రుఁడు కలుగఁడు. పుణ్యకర్మఫలము పుత్త్రుఁడే యని తాత్పర్యము. ఇఁకఁ దదనంతరకథాభాగమును బఠింతము.

{ భరతుని నైకను నిందించులక్ష్మణునకు రాముఁడు హిత ముపదేశించుట. }

*శ్రీరాముఁడు లందు హాయిగా నుండఁగా శరదృతువుపోయి సర్వమనోహరమగు హేమంతసమయము వచ్చెను.

---

*ఇది పదునాఱవసర్గమునఁ గలదు.

ఒక్కనాఁడు తూర్పు తెలతెలవాఱుచుండఁగా శ్రీరాముఁడు స్నానమునకై గోదావరికిఁ బోయెను. సీతయు వెన్నాడి పోవుచుండ లక్ష్మణుఁడు కలశమెత్తుకొని యన్నవెంటఁ బోవుచు నిట్లు పలికెను. ప్రియంవదా! శ్రీరామా! నీకేది ప్రీతిపాత్రమో సంవత్సరమునకంతయు నలంకారమేదియో యట్టిహేమంతర్తువువచ్చినది. ఈతరుణమునందే యెల్లరశరీరములుహిమముచేఁ గాఠిన్యము వహించియుండును. భూమి యుర్వరయను తన పేరు సార్థకముగనుండును. జలము స్పృశింప నలవిగాకున్నది. అగ్ని యెంతయు నింపుగానున్నది సాధుపురుషులు నూత్న ధాన్యముల ననుభవించుటకు ముందుగ నొనరింపవలసిన "ఆగ్రయణ" మనుయజ్ఞవితతిచేఁ బితృదేవతలను బూజించి విగతపాపులై యొప్పుదురు. ఇక్కాలమున జానపదులు కాముకులై గోక్షీరసమృద్ధిగలవారలై యుందురు. రాజులు జైత్రయాత్రారతిగలిగియుందురు. దక్షిణభాగమున సూర్యుఁడుండుటంజేసి సౌమ్యదిక్కు ముఖాలంకారముగుతిలకము లేనినారివలె నేమాత్రము ప్రకాశింపకున్నది ఇక్కాలమున మంచు ఘనీభవించియుండును. ఇక్కాలమున నయ్యది దూరమున సూర్యుఁడుండుటచే మిగుల నధికమై హిమవంతమనుపేరు సార్థముగఁ గల్గియున్నది ఇది సత్యము. మధ్యాహ్నసమయములే యిపుడు బాగుగ నుండును. రవియు నింపుగనే యుండును. ఛాయయు జలము మఱింత శీతలముగానుండుటంజేసి యింపుగూర్పఁజాలవు. భానుఁ డుష్ణరశ్మిమంతుఁడుగాక మృదువుగ నుండును. భాస్కరు నావరించి హిమము మిక్కిలిగాఁ గురియుచున్నది. శీతవాతములు వీచుచున్నవి. ఆటవికులు వెలుపలఁ దిరుగఁజాలకయున్నందున సందడిలేకున్నది. వెలుపలి

భాగములు మంచుచేఁ గప్పఁబడుటం జేసి జనులు శరీరములను ముడుచుకొని పెంపుమానియున్నారు. ఇప్పటిరాత్రులయందు నాచ్ఛాదనములేని బహిర్భాగముల నెవ్వరు శయనింపరు. పౌషమాసము సమీపించినది. పుష్యనక్షత్రయుతపూర్ణిమ ముఖ్యము. రాత్రికాలము మంచుచే బూడిదరంగు గలిగిన ట్లుండును. రాత్రులందు జాములు మిక్కిలి పొడవుగా సాగు చుండును. చంద్రునకుఁ గలసొంపు సొగసు నిక్కాలమున సూర్యునకుఁ జిక్కియున్నవి చంద్రుఁడవ్వానింబోఁగొట్టుకొని మంచుచేఁ దనబింబ మావరింపఁబడి యొట్టగాఁ గనంబడ నిట్టూర్పుపోఁకుటం జేసి మెఱయనియద్దమువలె నున్నాఁడు. పున్నమరేయిగూడ మంచుచే నలరారకున్నది. ఎండ సోఁకి నల్లఁబాఱినసీతవలెనే యది కనఁబడుచున్నది. కాని సీతాదేవి వలె సొబగులేకున్నది. పశ్చిమవాయువు నైజముగాఁ జల్లగా నుండును. అది యిక్కాలమున హిమస్పర్శమునఁ బ్రాతః కాలమునందు ద్విగుణీకృతశీతలత్వముగలిగి వీచుచున్నది. రవి పొడసూపఁగా వనము లావిరితోఁ గూడి యవలు లోనగుధాన్యములు మెండుగ నుండఁగాఁ గ్రౌంచాదిపక్షులు సొంపుగాఁ గూయుచుండఁగా వింతగా నున్నవి శాలిసస్యములు పండుటం జేసి బంగరురంగుగలిగి వెన్నులబరువునఁ గొంత వంగి వింతగా నున్నవి. మంచుతోఁటికాంతులు చల్లగా నుండ రవి పొడసూపి యాకసమునఁ జాలదూరము ప్రాఁకియుఁ జంద్రునిభంగిఁ జల్లఁగనే కనంబడుచున్నవాఁడు. పగటి తొలి భాగమున నెండ వేండ్రముగ నుండక చంద్రికవలె నుండి రెండవభాగమున శరీరమున సుఖముగఁ దాఁకుచు భూతల మున నించుక యొట్టగా నుంత తెల్లగాఁ గాయుచున్నది. అడ

వులయందు భూతలము మంచుచేఁ దడిసిన పచ్చికపట్లు గలిగి పైన లేయెండ పొలయఁగా వెలయుచున్నది. వనగజము దప్పిగొని చల్లని తేటనీటిని దాఁకి దానిచల్లఁదనమునకుఁ దాళఁజాలక తొండమును వెనుక కీడ్చుకొనుచున్నది. ధీరులుగాని వారు రణమునకుఁ బూననిరీతి జలములఁ దిగుననివియేయైన నీపక్షులు నీటిచెంతఁ గూరుచుండియు శీతమునకు భీతిల్లి జలముల దిగఁజాలకున్నవి. వనములు చీఁకటిరీతి దట్టముగా మంచునీరుపడుటచేఁ బల్లవములు ముడుచుకొని కట్టువడి కదలలేక పూవులులేక దట్టపుగువస్త్రము కప్పుకొని నిదురించువారివలెఁ గనంబడుచున్నవి.

ఇక్కాలమున నదీజలము లావిరిచేఁ గప్పఁబడియున్నవి. మంచు మిక్కిలి యావరించుటం జేసి యందుఁగలసారసాది పక్షులు కానరాక వానిరుతములంబట్టియే తెలియఁదగియున్నవి. మంచు విశేషించి వ్యాపించుట సూర్యునికిరణములు నాత్యుష్ణములై యుండుట శీతము మిక్కిలి గల్గుట యను నీకారణములఁ జేతఁ బర్వతోపరిభాగములందలి శిలాతలములంగల జలము కూడ విషమురీతిఁ బానముచేయఁ దరముగాకున్నది. పద్మపత్రములు రాలిపోవుటంబట్టి కాడలుమాత్రమే మిగిలియుండఁ సరస్సులు సంతోషమును జూచువారలకుఁ గల్గింపఁజాలక యున్నవి.

ఇట్టితఱి ధర్మాత్ముఁడగుభరతుఁడు నీవిరహమువలన వ్యథ చెంది నీయందుఁ గలభక్తితో నయోధ్యాపురమునఁ దపము సల్పుచున్నవాఁడు. ఆతఁడు రాజత్వమును, రాజాభిమానమును, నానావిధభోగములను వదలి మునివేషధారియై జటాజినవల్కలముల ధరించి ఫలమూలముల భక్షించుచు బాహ

స్థలముల శీతవాతాతపములకు లోనై భూతలమున శయనించి యుండువాఁడు. ఇప్పు డతఁడు స్నానార్థము సేవకులు వెంట రాఁగా సరయూనదికిఁ బోవును. గోమునఁ బెరిఁగినవాఁడు సుకుమారుఁడు. సుఖార్హుఁడు నగుట నిట్టి యపరరాత్రముల యందు లేచి సరయూజలంబుల నెట్లు మునుంగును? మహా పురుషలక్షణలక్షితుఁడు సత్యాత్ముఁడు నగుభరతుఁడు తాఁ జేయరాని కార్యములయందు లజ్జపూనువాఁడు. జితేంద్రి యుఁడు నగుట నానావిధభోగముల వదలి యున్నవగు నిన్నే యనుకరించువాఁడు. శ్రీరామా! మహాత్ముఁడైన నీప్రియ సోదరుఁడు నీవడవియందు మునివేషధారివై యున్నను దానును నీవలె వేషమును ధరించుటంజేసి స్వర్గమును గూడ లభింప నున్నను వదలును జుమీ. ప్రాయికముగా మానవులు తల్లి నైజము ననుసరించువారుగాని జనకస్వభావము ననుసరించు వారుకా రనుకింవదంతి కలదుకదా! మనభరతుఁ డట్లుగాక పితృస్వభావము ననుసరించుటచే నాకింవదంతిని వ్యర్థముచేసిన వాఁడయ్యెను. దశరథుఁడు పతి, భరతుఁడు కొడుకు గాఁగల యాకైక యేల యిట్టిక్రూరస్వభావము కలదయ్యెనో తెలియ రాకున్నది.

అని ధర్మాత్ముఁ డగుసౌమిత్రి యీరీతి నన్నయందుఁ గలనెయ్యమునఁ బలుకుచుండఁగా శ్రీరాముఁడు కైకను నిందించుటకు నోర్వక సౌమిత్రిం గని యిట్లు పలికెను. వత్సా! మధ్యమాంబ నిట్లు నీవు దూలనాడరాదు సుమీ. ఇంతకు మును చెప్పినట్లు భరతునిగూర్చియే ముచ్చటింపుము. నేను దృఢవ్రతుఁడనై వనవాసనిరతిం బూనియున్నను భరతుని యందుఁగల నెయ్యమున వానిని స్మరించినపుడెల్ల నాయంతః

కరణము చంచలతఁ గాంచుచున్నది. ఆసోదరునిమాటలు ప్రియములై శ్రుతికటువులుగాక మధురములై హృదయము నుండి యెడఁబాయకుండును. మఱియు నమృతధారలవలె హితములై మనస్సును వికసింపఁజేయుచున్నవి. రఘువంశాభరణా! మహాత్ముఁడగుభరతుని శత్రుఘ్నుని వీరుఁడవగునిన్ను జానకిని నొక్కటిగాఁగూడి యెప్పుడుందును? అని యీరీతి భరతునియందుఁ గలప్రీతిచేఁ బెక్కుభంగుల వగచుచు గౌతమికింబోయి సీతాసౌమిత్రులం గూడి స్నానము గావించెను. పితృదేవతలకుఁ దర్పణములు గావించి భాస్కరుని సంధ్యాధిదేవతలను నియతిమీఱఁ బ్రార్థించిరి. శ్రీరాముఁడు స్నానము చేసి నందీశుని బార్వతిని గూడియుండు పరమశివునిరీతిఁ బ్రకాశించెను.

మహాత్ములారా! ఈభాగమునఁ గలవిశేషములఁ బరికింతము. ఈభాగము హేమంతకాలవర్ణనము ప్రధానముగాఁ గలది. లక్ష్మణుఁడు హేమంతర్తువును వర్ణించుచుఁ గైకను దూషించెను. మహారణ్యమున నుండులక్ష్మణుఁడు

"ఖర్జూరపుష్పాకృతిభిశ్శిరోభిః పూర్ణతండులైః,
శోభంతే కించిదానమ్రాశ్శాలయః కనకప్రభాః." ౧౭

అని వరిపైరు నెట్లు చూపఁగల్గెనో యనుశంక పొడమును. ఆమహారణ్యమునఁ గృషీవలులుండి రనరాదుకదా. ఆటవికులేల యుండఁగూడదందు రేని వారు రక్కసులుగా నుందురు. మానవులుకూడ ననఁగా మునులుకానివా రందుండరాదా యందు రేని వారు కృషీవలులే యైనచో నది దుర్గమారణ్యము కాక పల్లియలు గ్రామములుగలదిగా నుండవలయును. రాక్షసు

లొక్క మూలయందుఁ గృషికు లింకొక్క మూలయందు మును లొక్క భాగమునందు నుండరనవలయు. సాధారణారణ్యమే యది యపుడగును కాని నిర్జనారణ్యమనరాదు. రాజసంచారము కలదనియే చెప్పవలయును. దండకారణ్య మట్టిది కాదు. వాల్మీకి లక్ష్మణునిమాటలమూలమున మనకు హేమంతకాల లక్షణములను దెలిపెనని యెఱింగిన నేయాక్షేపము లుండవు.

"వాపీ కాపి స్ఫురతి గగనే తత్పరం సూక్ష్మపద్యా
సోపానాళీమధిగతవతీ కాంచనీమైంద్రనీలీ,
అగ్రే శైలా సుకృతిసుగమా చందనచ్ఛన్నదేశా
తత్రత్యానాం సులభమమృతం సన్నిధానాత్సుధాంశోః."

అని కువలయానందమున నుదాహరించిన ప్రకార మీభాగ మునఁ గలవర్ణనములంబట్టి యర్థాంతరములను గల్పించి గోవిందరాజులు వ్రాసిరి. కాని యట్టియర్థము లెచ్చోటనైనఁ జెప్పవచ్చును. దానిచే రామాయణమునకుఁ గలయుత్కృష్టత్వ మేదియో దోఁచకున్నది ఐనను జమత్కారముగా మాత్ర మది యుండక మానవు. వానిని బాటింపక యిందుఁ గలసార మేమనిమాత్రమే మనము ప్రధానముగా గ్రహింతము.

"స కదాచిత్ప్రభాతాయాం శర్వర్యాం రఘునందనః,
ప్రయయావభిషేకార్థం రమ్యాం గోదావరీం నదీం."

అని మూలము. "భాతుమ్ ప్రవృత్తం ప్రభాతమ్" ప్రకాశింప నున్నది "ప్రకృష్టం భాతం దీప్తిరత్రేతి ప్రభాతమ్" అని సమాసము. విశేషించి చీఁకటిలేకయుండుకాలమని తాత్పర్యము. అంతకుముందే యనఁగా బ్రాహ్మముహూర్తమున లేచి ధ్యానాదికృత్యములు సలిపి స్నానార్థము పోవుసమయమని యాశ

యము. ఒక్కనాఁటియుషఃకాలమున శ్రీరాముఁడు సీతా సౌమిత్రులంగూడి గౌతమీనదికి స్నానార్థ మరుగుచుండెనని దీనిభావము నదీస్నాన ముత్తమమనువిధి ననుసరించి రాముఁ డరిగెను సమీపమున సరస్సులుండినను నదీస్నాన మారోగ్య ప్రదమనియే రాముఁ డరిగె ననవలయును. "ఆచారః ప్రథమో ధర్మః శరీరమాద్యం ఖలు ధర్మసాధనమ్" అనునీవిధులు పరస్పరము తోడ్పడుచుండును. సదాచారమనునది యారోగ్యము ప్రధానముగాఁగలదిగ నుండును. సూర్యకిరణములు జలముల సోఁకకముందే శీతోదకముల స్నానముచేయవలయునన్న శాస్త్ర మారోగ్యమార్గమునుగూడ బోధించుచున్నదికదా. శిరస్స్నానమే ప్రధానమని "స్నానం మూర్ధ్ని బలప్రదమ్" అనువైద్య శాస్త్రోక్తి తెలుపుచున్నదికదా. సీతారాములు మహత్తరశీత కాలమున స్నానార్థము గోదావరీనది కరుగుట

"యద్యదాచరతి శ్రేష్ఠ స్తత్తదేవేతరో జనః,
స యత్ప్రమాణం కురుతే లోక స్తదనువర్తతే."

అనుగీతాశాస్త్రోక్తిని బలపఱచుచు లోకులకు సదాచారము నేర్పుటకే యని మన మెఱుంగవలయు. శ్రీరామావతారమున నుపదేశము లేక స్వాచారమూలముననే ధర్మము నేర్పుటయేకదా ప్రధానకార్యము.

"అయం స కాలస్సంప్రాప్తః ప్రియో యస్తే ప్రియంవద,
అలంకృత ఇవాభాతి యేన సంవత్సరశ్శుభః." ౪

అని మూలము. లక్ష్మణుని యీవాక్యములమూలమున వాల్మీకి మనకు శ్రీరామునాశయ మిదియని వెల్లడించుచున్నాఁడు. సామాన్యార్థము స్పష్టమే. విశేషార్థమేమనఁగా. ఆశ్రితులకుఁ

ప్రియముగమాటలాడు నో రామచంద్రా! ఏది నీకుఁ బ్రియమో ఆకాల మిదిగో వచ్చినది. ఏ కాలముచేత ననఁగా నే ఋతువుచేత సంవత్సరమెల్ల శుభములఁగల్గించుచు నలంకారముపలె నుండునో. అనఁగా నీయవతారమునకు ఫల మీావత్సరమే. దీనినేకదా నీవు కోరుచుందువు. దుష్టరాక్షసవధరూపమున ధర్మస్థాపనమున కనుకూలమగుకాల మిదియే. వచ్చినది. దేవమునులు లోనగుసాధువులమానసము లలంకరింపఁబడినట్టులుండును. సీతాపహరణరావణాదివధముల కిదియే ప్రోత్సాహమును గలిగించుకాలము. కనుక దీనినే నీవు కోరుచుందువు. అదియు వచ్చినదను నీయర్థమే యిందుఁ బ్రతిపాదింపఁబడినదని మన మెఱుంగవలయును. లక్ష్మణునకు భావికార్యములు తెలిసినవా యని యడుగరాదు. వాల్మీకి యట్టియర్థముగల మాటలచే మనకుఁ దెలిపెను. దీనిచే శూర్పణఖరాకయు ననంతరకార్యములు శ్రీరామావతారఫలములు చేకూరనున్నవనుట సూచింపఁబడినవి.

"నవాగ్రయణపూజాభి రభ్యర్చ్య పితృదేవతాః,
కృతాగ్రయణకాః కాలే సంతో విగతకల్మషాః." ౬

అని మూలము. ఆగ్రయణమనునది హావిర్యజ్ఞము. క్రొత్తధాన్యము ఫలింపఁగా నానిని భుజించుటకుముందే యీయాగ్రయణకర్మము నొనరింపవలయును. ఈహావిర్యజ్ఞముచే దేవతలను దృప్తిపఱచి పితృకర్మములఁ బితరులను దృప్తులనుజేసి విగతకల్మషులు కావలయును. క్రొత్తవస్తువులు రాఁగా దేవతలకుఁ బితృదేవతలకు నివేదింపక భుజింపరాదనునియమము కలదు. ఆయజ్ఞము మూఁడువిధములుగ నుండును.

"వ్రీహ్యాగ్రయణం యవాగ్రయణం శ్యామాకాగ్రయణం చేతి. ఏషాం కాలశ్చ్రుతౌ గృహమేధీ వ్రీహి యవాభ్యాం శరద్వసంతయోర్యజేత. శ్యామాకైర్నీవారై ర్వర్షాస్వాపత్కాలేనాన్యేన పురాణైర్వా ఇతి. ఆపస్తంబోఽపి. వర్షాసు శ్యామాకైర్యజేత శరది వ్రీహిభిర్వసంతే యవైర్యథర్తు వేణుయవైరితి."

అని ధర్మశాస్త్రమునఁ గలదు. ఈయజ్ఞము చేయనిచోఁ బ్రాయశ్చిత్తము చెప్పఁబడినది.

శ్లో. "నిత్యయజ్ఞాత్యయే చైవ వైశ్వదేవద్వయస్య చ,
అనిష్ట్వా నవయజ్ఞేన నవాన్నప్రాశనే తథా,
భోజనే పతితాన్నస్య చరుర్వైశ్వానరో భవేత్."

అని. ఈయజ్ఞ మొనరింపఁ దాత్పర్య మేమనఁగా:

"ఇష్టాన్ భోగాన్ హి వో దేవా దాస్యంతే యజ్ఞభావితాః,
తైర్దత్తానప్రదాయైభ్యో యో భుంక్తే స్తేన ఏవ సః. ౧౨
యజ్ఞశిష్టాశినస్సంతో ముచ్యంతే సర్వకిల్బిషైః,
తే త్వఘం భుజతే పాపా యే పచంత్యాత్మకారణాత్." ౧౩

అను గీతాశాస్త్రము ననుసరించియుఁ బైనఁ బేర్కొనఁబడిన స్మృతుల ననుసరించియు యోజింపఁగా భగవదంశములై మనకు సర్వథోపకారులగు దేవతలకుఁ బితరులకు సమర్పింపకయే యాత్మవస్తువును గ్రహింపరాదనియుఁ గృతజ్ఞత వదలరాదనియుఁ దేటపడియెడిని. ఇట్లు భగవదర్పణము చేయునలవాటు గలిగియుండుట స్వాహంకారనివృత్తికి హేతువనువిషయము మనము మఱువరాదు.

"జ్యోత్స్నాతుషారమలినా పౌర్ణమాస్యాం న రాజతే,
సీతేవ చాతపశ్యామా లక్ష్యతే న తు శోభతే." ౧౪

అని మూలము. విశేషార్థమేమి? తుషారమలినా జ్యోత్స్న= మంచు కప్పఁగా మలినముగాఁ దోఁచువెన్నెల పున్నమయందుఁ బ్రకాశింపకున్నది. మానవులదృష్టులకు నించుక యడ్డముగా నుండునది మంచు. పరిశీలించిన నది చుట్టుకొనియున్నవస్తువగపడును. అట్లే సీతాదేవి పామరులదృష్టులకు నీచెంతలేనియట్లగపడును. నిన్ను వదలియుండ దనువిజ్ఞానముగలవారలకుఁ గనఁబడుచుండునని భావము. అజ్ఞానమునఁ బరిశీలించుశక్తి లేనిపామరులకుఁ గనఁబడకపోఁగా నపహరింపఁబడినయట్లు దోఁచును. వాస్తవమేమని పరిశీలించు జ్ఞానముగలసాధువులకుఁ గనంబడుచుండునని సారము.

"ప్రకృతిం పురుషం చైవ విద్ధ్యనాదీ ఉభావపి,
వికారాంశ్చ గుణాంశ్చైవ విద్ధి ప్రకృతిసంభవాన్. ౧౯
య ఏనం వేత్తిపురుషం ప్రకృతిం చ గుణైస్సహ,
సర్వథా వర్తమానోఽపి స యోగీ మయి వర్తతే." ౨౩

అనుగీతావాక్యముల ననుసరించి యోజించిన నీకును సీతకును వియోగము సంభవింపదు. కాని పామరు లావిషయ మెఱుంగఁజాలరు. "ఆతపశ్యామా సీతేవ దృశ్యతే" అనఁగా నెండసోఁకుటంజేసి నల్లఁబాఱినసీతవలె నిది కనఁబడుచున్నది. రావణుఁడు కొనిపోయినవ్యక్తి సీతవలెనే కనఁబడును. కాని సీతవలెఁ బ్రకాశింపదు. దుఃఖమునఁ గుందినట్లు తోఁచుచుండును. ఆమెకు దుఃఖ మెక్కడిది? అనుటంజేసి సీతావియోగము కల్పితమే కాని నిక్కము కాదనునర్థ మిటఁగలదని లక్ష్మణుని వాక్యములమూలమున మహాజ్ఞాని వాల్మీకి మనకుఁ దెలిపెను. హేమంతవర్ణనానంతరము లక్ష్మణుఁడు భరతునిగూర్చి తెలిపిన విషయము లసూయను వెల్లడింపవు.

"న పిత్ర్య మనువర్తంతే మాతృకం ద్విపదా ఇతి,
ఖ్యాతో లోకప్రవాదోఽయం భరతేనాన్యథాకృతః. 38
భర్తా దశరథో యస్యాస్సాధుశ్చ భరతస్సుతః,
కథన్ను సాంబా కైకేయీ తాదృశీ క్రూరశీలినీ." 39

అని మూలము. తఱచుగా మానవులు తల్లినే యనుకరించువారు తండ్రిస్వభావము ననుకరింపరు. అను లోకప్రవాదము కలదని లక్ష్మణుఁడు తెల్పెను. ఈప్రవాద మాకాలమున నుండెనేమోకాని యీకాలమునఁ గానరాదు. ఈమిషచేఁ గైకను దూషింపఁబూని తొలుతనే దూషించిన శ్రీరామునకుఁ గోపమువచ్చునేమో యనుసందియమున భరతునియందుఁగల సద్గుణములఁ బొగడి పిదపఁ దల్లిస్వభావము ననుసరింపక భరతుఁడు లోకప్రవాదమును వ్యర్థముచేసెనని తేటపఱచి మనస్సునఁ గలయీసునఁ గైక నాక్షేపించుచున్నాఁడు. దశరథునివంటియుత్తమశ్లోకుఁడు భర్త.సాధుమతియగుభరతుఁడు కుమారుఁడు. ఇట్టి సౌభాగ్యముకలిగియుఁ గైకయెందుచేఁ గ్రూరస్వభావము కలదయ్యెను? అని ప్రశ్నించెను. మహాపుణ్యాత్ములగుదశరథభరతులు పతిపుత్త్రులుగాఁగల యామధ్యమాంబయేల క్రూరస్వభావురాలయ్యె నను లక్ష్మణుని ప్రశ్నమునుబట్టి యొకరికర్మఫలముల వారే యనుభవింతురుగాని సాహచర్యమున నవి యితరులకుఁ గలుగవనుకర్మసిద్ధాంతము స్పష్టమగుచున్నది. ప్రాయికముగా "ప్రారబ్ధ మనుభోక్తవ్యమ్" అను సిద్ధాంతమునకు మార్పు గలుగదుకదా.

"ఇత్యేవం లక్ష్మణే వాక్యం స్నేహాద్బ్రువతి రాఘవే,
పరివాదం జనన్యాస్తమసహన్ రాఘవోఽబ్రవీత్. 36

న తేంఽబా మధ్యమా తాత గర్హితవ్యా కథంచన,
తామేవేక్ష్వాకునాథస్య భరతస్య కథాం కురు.” ౩౭

అని మూలము. శ్రీరామునివాక్యములసార మేమని పరిశీలింతము. తనయందలి నెయ్యముననే తమ్ముఁడిట్లు పలికెనని రామమూర్తి యెఱింగెను. కాని కైకస్వభావ మెట్టిదని యెఱుంగఁడయ్యెఁగదా యనువిచారమున బదులు పల్కుచున్నాఁడు. ఎపుడుగాని మధ్యమాంబ యగుకైకను దూషింపకుము. అనిమాత్రమే తెలిపి యామెయాశయ మెట్టిదని తెలుపక భరతునిం బొగడుమనియె. ఏల? కైకయాశయ మిదియని తమ్మునకుఁ దెలుపరాదు. అందులకు సమయ మిది కాదు. అనఁగా నామెమూలముననే మనపుట్టుకకు ఫలము కలుగును. ఈవిషయమును నీవెఱుంగవు. కావునఁ జిత్రకూటమున ననుభవించిన భరతునిస్వభావమును వర్ణింపుమని తెలిపి కైకను దూషించుపద్ధతిని మానిపించెను.

“సమోఽహం సర్వభూతేషు న మే ద్వేష్యోఽస్తి న ప్రియః,
యే భజంతి తు మాం భక్త్యా మయి తే తేషు చాప్యహం.” ౨౯

గీ. ౯ అ.

అనుగీతావాక్యమును సార్థకముచేసెనని మన మెఱుంగవలయును.

“సంస్మరామ్యస్య వాక్యాని ప్రియాణి మధురాణి చ,
హృద్యాన్యమృతకల్పాని మనః ప్రహ్లాదనాని చ.” ౩౯

అని మూలము. భరతవాక్యప్రశంసచే సాధువులవాక్యము లుండుపద్ధతిని శ్రీరాముఁడు తెలుపుచున్నాఁడు. ప్రియాణి, మధురాణి, హృద్యాని, అమృతకల్పాని, మనఃప్రహ్లాదనాని చ

అస్య భరతస్య వాక్యాని సంస్కరామి అని యన్వయము. హృద్యాని మనః ప్రహ్లాదనాని అనుచో హృదయము మనస్సు అను వానిని దెలుపుటకుంగల కారణమేమి? అని మన మూహింపవలయును ఇందవస్థాభేదము కలదు. మనస్సు చంచలమందుము. హృదయము చంచలమనుట తఱచుగా లేదు.

"చంచలం హి మనః కృష్ణ ప్రమాథి బలవద్దృఢం,
తస్యాహం నిగ్రహం మన్యే వాయోరివ సుదుష్కరమ్. 34
ఈశ్వరస్సర్వభూతానాం హృద్దేశేఽర్జున తిష్ఠతి,
భ్రామయన్ సర్వభూతాని యంత్రారూఢాని మాయయా."

అనియు గీతావాక్యములు కనఁబడుచున్నవి. హృదయదౌర్బల్యము మనశ్చంచలత్వము అనునవి వాడుకలో నున్నవి. "హృదయకమలమధ్యే నిర్వికారం నిరీహం" అని ధ్యానించుట యోగులవాడుక. మనస్సునకుఁ జాంచల్యము లేకయుండుటకై హృదయకమలమున నుపాస్యదేవతా తేజోరూపమును నిలిపి ధ్యానింపవలయుననుట యోగమతము.

"యతో యతో నిస్సరతి మనశ్చంచల మస్థిరం,
తత స్తతో నియమ్యైతదాత్మన్యేవ వశం నయేత్." ౨౬

గీ. ౬ అధ్యా.

మనస్సు చలింపకయుండ నియమించి యాత్మ వశ్యమగునట్లు చేయవలయుననఁగా భావమేమి? "ఏవం యోగాభ్యాసబలాద్యోగిన ఆత్మన్యేవ ప్రశామ్యతి మనః" అని శంకరభాష్యము. మనస్సు ఆత్మయనునవి దేహమునఁగలభాగములు కావని యెఱుంగవలయు. చంచలత్వరహిత మగుకాలముననే యద్దాని నాత్మ యనవచ్చును.

"ఇంద్రియాణి పరాణ్యాహురింద్రియేభ్యః పరం మనః,
మనసస్తు పరా బుద్ధిర్యో బుద్ధేః పరతస్తు సః. ४౨
ఏవం బుద్ధేః పరం బుద్ధ్వా సంస్తభ్యాత్మానమాత్మనా,
జహి శత్రుం మహాబాహో ! కామరూపం దురాసదమ్." ४3

గీత. 3 అధ్యా.

అనునీగీతావాక్యమె పైదానిని దృఢపఱచుచున్నది. కావున హ్రాదయంగమములనఁగాఁ బలుమాఱు తలంపఁదగినవి. మనః ప్రహ్లాదనములనఁగా మనోదోషముల నడంచునవిగ సాధు వాక్యములుండును. ఎవరివాక్కుల నాలకించిన మనోదోషములు తొలఁగి భగవంతుని ధ్యానించుట కవకాశము కలుగునో అట్టివాక్యములు భక్తులవాక్కులు అట్టిమాటలంబల్కువారే భక్తులని శ్రీరాముఁడు మనకుఁ దెలిపెనని మన మెఱుంగవలయును. లక్ష్మణా ! నీవన్నమాటలు కైకదూషణమువలన మనశ్చాంచల్యమును వృద్ధిచేయుచున్నవి. కాన నింక నట్టివానిం బలుకకుమా యని శాసించెను. పరదూషణమాత్ర శాంతికే హానికరమని శ్రీరామునియాశయము. ఇట్టులుండ మధ్యవైష్ణవులు దేవతాంతరదూషణము గావింతురు కదా. అది యెంత నీచఫలదమో వర్ణింపఁదరమా? వారికేజన్మమునన్నైన నది వదలినదాఁక భగవదనుగ్రహము కలదా? అన్న నది సున్నయనియే తేలెడిని. వార లట్టినీచభావముల మాని సర్వదేవతాస్వరూపునిగా భగవంతుని ధ్యానింతురు గాక.

"చక్రేఽభిషేకం కాకుత్థ్సస్సానుజస్సహ సీతయా. ४౧
తర్పయిత్వాథ సలిలైస్తే పితౄన్ దైవతాని చ,
స్తువంతి స్మోదితం సూర్యం దేవతాశ్చ సమాహితాః." ४౨

అని మూలము. సకాలమున గోదావరికిం బోయి సీతాలక్ష్మ ణులంగూడి స్నానమొనరించెను. వారు మూవురు జలములఁ బితృదేవతాతర్పణములు చేసిరి. పిదప నుదయించినసూర్యుని స్తుతించిరి. నిర్మలమనస్కులై దేవతలను స్తుతించిరని దీని యర్థము. ఇందుఁ దర్పణము చెప్పఁబడినది. పితృదేవతలకును, దేవతలకును ఉపలక్షణవిధి ననుసరించి ఋషులకును జలతర్పణ ముచేసిరనికదా దీనితాత్పర్యము.'తే' అనుబహువచనముంబట్టి మూవురు ననియే యర్థము. తర్పణము స్త్రీలకుం గలదా యను శంక కలదు. సూర్యుఁ డుదయించుటకుముందే దేవర్షి పితృ తర్పణములు చేయవచ్చునా? అనునవి ప్రశ్నింపరానివి కావు కదా. మనుస్మృతియందు,

"యదేవ తర్పయత్యద్భిః పితౄన్ స్నాత్వా ద్విజోత్తమః,
తేనైవ కృత్స్నమాప్నోతి పితృయజ్ఞ క్రియాఫలమ్., ౨౮౩
అధ్యా. ౪

అమంత్రికా తు కార్యేయం స్త్రీణామావృదశేషతః,
సంస్కారార్థం శరీరస్య యథాకాలం యథాక్రమమ్. ౬౬
వైవాహికో విధిస్త్రీణాం సంస్కారో వైదికస్స్మృతః,
పతిసేవా గురౌ వాసో గృహార్థోఽగ్నిపరిక్రియా. ౬౭
అధ్యా. ౨

నాస్తి స్త్రీణాం క్రియా మంత్రైరితి ధర్మే వ్యవస్థితిః,
నిరింద్రియా హ్యమంత్రాశ్చ స్త్రియోఽనృతమితి స్థితిః." ౧౮
అధ్యా. ౯

అనుప్రమాణములు కన్పట్టుచున్నవి. శ్రీరామాదులు చేసిన తర్పణములు సంధ్యాంగతర్పణములందురేని అవియు స్త్రీలకుం గలవా యనుసందియమునకు మనుస్మృతి బదులుచెప్పుచున్నది.

శ్రీరాముఁడు తర్పణము చేయుచుండఁగా సీతయుఁ బతివలె నీళ్లు వదలుచుండెననుట యుక్తియుక్తము కాదు. కావున నిట సామాన్యవిధుల నతిక్రమించి విశేషవిధి ననుసరించి లోకరక్షణార్థ మవతరించిన ప్రకృతిపురుషు లగుసీతారాములు లోకులకు స్వప్రవర్తనమున సదాచారముల నేర్పఁబూనినవారు కావున సకలక్రియలు భర్తకడనుండి భార్య పతివలెఁ జేయవలయునని నేర్పుటకై యట్టులొనరించిరనుట సముచితముగఁ గనంబడుచున్నది. స్త్రీలకుఁ దర్పణాదికార్యములు లేవనుటయే సిద్ధాంతము. "సమాహితాసూన్సర్వ్యం దేవతాశ్చ స్తువంతిస్మ" అనుటం జేసి జపము స్తుతులు లోనగునవియన్నియు నిశ్చలమనస్సు గలిగియుండినపుడే ఫలమునిచ్చునని మనము గ్రహింపవలయును. సమాహితచిత్తుఁడు కాక యనఁగా యోగాభ్యాసమున మనశ్చాంచల్యమును బోఁగొట్టుకొనక జపము చేసిన నది యత్యల్పఫలదాయకమే యని తేలెడిని. సర్వధర్మక్రియామూలము యోగవిద్యయనియే యిటఁగల సారము.

"కృతాభిషేకస్స రరాజ రామస్సీతాద్వితీయస్సహ లక్ష్మణేన,
కృతాభిషేకో గిరిరాజపుత్ర్యా రుద్రస్సనందీ భగవానివేశః." 43

అని మూలము.

"రుద్రస్సనందీత్యుపమయా దుష్ప్రధర్షణత్వముచ్యతే. రుద్రస్సవిష్ణుర్భగవా నివేశ ఇతి న క్వచిదపి కోశే దృశ్యతే. క్వచిద్దృశ్యత ఇత్యాహ.తదా అభూతోపమేతి యుక్తమితి జ్ఞేయమ్."

అని గోవిందరాజులు. ఈతనికింబట్టిన దుర్మతాభిమాన పిశాచ మింకను వదలలేదు. సీతారాములు స్నానాదికృత్యములందీర్చి భగవంతుఁడై నందీశ్వరునింగూడి పరభయంకరుఁడై

యుండు శంకరుఁడు పార్వతింగూడియున్న చందమునఁ బ్రకా శించిరి. అని యుండఁగా పార్వతీపరమేశ్వరసామ్యము, అందు "భగవానీశః" అనుశివవిశేషణములు సీతని కోర్వరానివగుచ్ను. కనుకనే అభూతోపమ యని వాక్రుచ్చెను.

"త్రయాణామేకభావానాం యో న పశ్యతి వై భిదాం,
సర్వభూతాత్మనాం బ్రహ్మన్ స శాంతి మధిగచ్ఛతి."

స్కం. ४. అధ్యా. ౭

బ్రాహ్మణాస్సాధవశ్శాంతా నిస్సంగా భూతవత్సలాః,
ఏకాంతభక్తా హ్యస్మాసు నిర్వైరా స్సమదర్శినః.
సలోకలోకపాలాన్ స్తాన్ స్తువంత్యర్చంత్యుపాసతే,
అహం చ భగవన్ బ్రహ్మా స్వయం చ హరిరీశ్వరః.
న తే మయ్యచ్యుతేఽజే చ భిదామణ్వపి చక్షతే,
నాత్మనశ్చ పరస్యాపి తద్యుష్మాన్ భయమీమహే."

స్కం. ౧౨. అధ్యా. ౧౦

అను నీశ్రీభాగవతప్రమాణములను,

"అవిద్యామోహితాత్మానః పురుషా భిన్నదర్శినః,
వదంతి భేదం పశ్యంతి చావయోరంతరం హర."

అను విష్ణుపురాణప్రమాణమును గోవిందరాజులు పఠించి బుద్ధిమంతులకడ వానియర్థముల నెఱింగియుండిన నిట్టిపాషండత్వము వదలియుండునుగదా. ఈభాగమున నధ్యాత్మరామాయణమునఁ గలవిశేషములం బరికింతము.

"ఏకదా లక్ష్మణో రామమేకాంతే సముపాస్థితం,
వినయావనతో భూత్వా పప్రచ్ఛ పరమేశ్వరమ్.

భగవన్ శ్రోతుమిచ్ఛామి మోక్షస్యైకాంతికీం గతిం,
త్వత్తః కమలపత్రాక్ష సంక్షేపాద్వక్తుమర్హసి.

... ...

తస్య జీవస్య విజ్ఞానే సాధనాన్యపి మే శృణు,
మానాభావ స్తథా దంభహింసాదిపరివర్జనం. 3౧
పరాక్షేపాదిసహనం సర్వత్రావక్రతా తథా,
మనోవాక్కాయసద్భక్త్యా సద్గురోః పరిసేవనం. 3౨
బాహ్యాభ్యంతరసంశుద్ధిస్థిరతా సత్క్రియాదిషు,
మనోవాక్కాయదండశ్చ విషయేషు నిరీహతా. 33
నిరహంకారతాజన్మజరాద్యాలోచనం తథా,
అసక్తిస్స్నేహశూన్యత్వం పుత్రదార ధనాదిషు. 3౪

... ...

చిదాత్మాహం నిత్యశుద్ధో బుద్ధ ఏవేతి నిశ్చయం,

... ...

అతో మద్భక్తియుక్తస్య జ్ఞానం విజ్ఞానమేవ చ,
వైరాగ్యం చ భవేచ్ఛీఘ్రం తతో ముక్తిమవాప్నుయాత్.

... ...

న వక్తవ్యమిదం యత్నాన్మద్భక్తివిముఖాయ హి,
మద్భక్తాయ ప్రదాతవ్య మాహూయాపి ప్రయత్నతః."

అరణ్య కాం. ౪ సర్గము.

నేను నిత్యశుద్ధబుద్ధముక్తుఁడను. నన్నాశ్రయించుమార్గములనేకములు. బాహ్యాభ్యంతరశుద్ధి నిరహంకారత్వము సత్క్రియాశూరత్వము లోనగుమార్గములు ముఖ్యములు. నాభక్తునకు వైరాగ్యము కలుగును. దాన ముక్తి కలుగును. అనునవియే శ్రీరామోపదేశమున నిట ముఖ్యములు. ఇందుఁ జెప్పఁ

బడిన వందలకుఁ గావలసినవియే. దీనిచేత మధ్వవైష్ణవులకుఁ గలవాదలాభ మించుకంతయుఁ గానరాదు.

పంచవటి యిపు డెద్ది?

అను ప్రశ్నము కలదు. దానింగూర్చి నాల్గుమాటలు వ్రాసెదను. చిత్రకూటమునుండి శ్రీరామాదులు పయనమై మునుల యాశ్రమములను జూచుచు నగస్త్యముని యుండుతావు చేరెను. అందు మునితో నాకు నివాసార్హమగు ప్రదేశమును దెల్పుమని యడుగ నమ్ముని యిట్లు తెలిపెను.

"గోదావర్యాసమీపే చ మైథిలీ తత్ర రంస్యతే. ౨౦
ఏతదాలక్ష్యతే వీర మధూకానాం మహద్వనం. ౨౩
ఉత్తరేణాస్య గంతవ్యం న్యగ్రోధ మభిగచ్ఛతా,
తతస్స్థల ముపారుహ్య పర్వతస్యావిదూరతః. ౨౪
ఖ్యాతః పంచవటీత్యేవ నిత్యపుష్పితకాననః.
౧౩ సర్గము.

తం దృష్ట్వా తౌ మహాభాగౌ వటస్థం రామలక్ష్మణౌ,
మేనాతే రాక్షసం పక్షిం బ్రువాణౌ కో భవానితి." ౨
౧౪ సర్గము.

అనుమూలములు కనుపట్టుచున్నవి. దండకారణ్యమున నగస్త్యాశ్రమ మెందున్నదని విచారింపవలయును. ప్రాయికముగా మునులయాశ్రమములు శ్రీరాముఁ డేయేయాశ్రమములకుం బోయినదియు నేదిక్కుగాఁ బయనము చేసినదియు స్పష్టముగా రామాయణమునుబట్టి నిర్ణయింప నవకాశము లేదు. కొంద ఱిప్పచెట్లయడవిమీఁదుగాఁ బొమ్మని యగస్త్యముని తెల్పినందున భద్రాచలమున నా చెట్లు సమృద్ధిగానున్నందున నా

పంచవటి భద్రాచలమే యందురు. పంచవటి నాసిక యనఁ బడుపురమునకుఁ జెంతనున్నది. నాసికాచ్ఛేదకారణమున దాని కా పేరుగల్గెనని పలుకుదురు. ఇప్పచెట్లు త్రేతాయుగమునాఁటివి నశింపకుండ నవి లేకున్నను వానిసంతతియు నున్నదనుట విశ్వాసపాత్రమా యని సంశయించుచున్నాఁడను. నాసికకుఁ బడమట త్ర్యంబకమనుమహాస్థలము కలదు. దానిపశ్చిమభాగమునఁ గొండఁగలదు దానియందే గోదావరి యుత్పత్తిస్థానము కలదు. పంచవటికిఁ జెంతనే గోదావరి ప్రవహించుచున్నది. దీని నేను గన్నులారఁ జూచితిని. నాసికకు మూఁడు క్రోశములదూరమున ఖరదూషణాదులవధించినస్థలము కలదు. అందుఁ ద్రవ్విన శల్యము లగపడును. ఆస్థలముకూడ దర్శించితిని. భద్రాచలమునందు నీగుఱుతులనఁగా గుహాలోనగునవి కలవందురు. ఆచోటున నున్న వారలకు గోదావరియుండు దిక్కు గపడును. ఇట్టిగుఱుతుల నటుండనిచ్చి పూర్వులవాడుకం బట్టి యాలోచించినను బంచవటికి భద్రాచలమునకు సంబంధమే లేదు. భద్రాచలమునకు దాపున సీతస్నానము చేసినసరస్సు కలదు. అది యుష్ణకుండ మనఁబడును. ఉదక ముష్ణముగనే యుండును. ఈగుఱుతు ముఖ్యము కాదా యందురు. ఇట్టి పామరులయూహాల కంతము లేదు.

"చక్రేఽభిషేకం కాకుత్స్థస్సానుజస్సహ సీతయా." సర్గము. ౧౬

హేమంతర్తువున నుష్ణకుండమున స్నానము చేయక సీత గోదావరికి స్నానార్థముపోవుట విచిత్రముగనే యుండును. మండు వేసవిదినములలో నుష్ణకుండమున స్నానము చేయుం గాఁబోలు. బదరీనారాయణక్షేత్రమున నుష్ణకుండము కలదు. అందుఁగూడ సీతయో అట్టి సాధ్వియో స్నానము చేసెఁ గాఁ

బోలు. వీనిమాట యటుండ నిత్తము రామదాసు కాలముననే భద్రాచలము ప్రసిద్ధికెక్కెను. మహారాజాశ్రయమున నది ప్రబలెను. పంచవటియే యిదియని భావించినఁ బాపము లేదు. కాని చారిత్రవిషయసిద్ధాంతమున నది యొప్పదు. దీనింగూర్చిన చర్చ మఱొక్కపర్యాయము చేయఁదలఁచినవాఁడఁగాన నిపు డింతటితో ముగింతును. ఈచర్చలమూలమున నీ నా ప్రయత్నమునకుం గల్గులాభముకూడ నుండదు. రామాయణకావ్యమే యసత్యమనుమహాత్ములముం దిట్టివి చేయుటయు హాస్యాస్పదమే.

కొందఱు రామాయణమునఁ గలసీతాపహరణమునకు రహస్యార్థము కలదనియు సీత యనఁగా లాంగలపద్ధతి కాన సీతాపహరణమనఁగా దక్షిణదేశమున వ్యవసాయ మాకాలమున నారంభింపఁబడినదని గ్రహింపవలయుననియు నిదియే యిందలిపరమార్థమనియు నీరహస్యమును వెలిపుచ్చక రావణుఁడు సీత నపహరించెనని కావ్యరూపమున వెలయించిరనియుఁ బలుకుదురు. ఇంతటిరహస్యమును గనుఁగొన్నందులకు మన మెంతయు సంతసింపవలసినదే. అట్టివారు నాస్తికులవంటి వారు. భగవద్భక్తులంబోలి నటింతురు. స్వానుష్ఠానమున భక్తిలేకున్న నుపన్యాసవేదికలం దద్దాని గ్రుమ్మరింతురు. వారి పల్కులు వేదవాక్కులంబలెఁ గొందఱు గ్రహింతురు. అంతటి రహస్యపరమార్థములు మనకు వలదు శ్రీరాముఁడు భగవంతుఁడని సీత ప్రకృతియని భావించి వారికార్య మగుధర్మ రక్షణమునకుఁ దోడ్పడ నవతరించినదేవతలే వానరభల్లూకములని నిశ్చయించి వారిప్రవృత్తిని బరిశీలించినచో మనకుఁ గీడు రాఁబోదు. 'నాస్తి చేన్నాస్తి మే దోష అస్తి చేన్నాస్తికో హతః" అనుశంకరోక్తిని స్మరించుచు భగవంతుఁడగుశ్రీ

రాముని దివ్యచరిత్రమును బఠించి దానిని స్మృతులతో సమన్వయము చేసికొని దానియం దేలేశమాత్రమైనను మన మనుసరింప వలనుపడు నేనట్టులాచరింతము. దాననే మనకు నుత్తమ జన్మము లభించును. అంతియ కాని యిట్టి యవకతవకగా నర్థములు గ్రహించి మనభావముల వెలిపుచ్చి లోకము నుద్ధరింత మని ప్రయత్నింపఁదగినవారము కాము. ఇఁక నవ్వలిదగు శ్రీరామచంద్రునిచరిత్రమును బరికింతము.

శూర్పణఖ వచ్చి శ్రీరాముని భర్తగాఁగోరుట.

* శ్రీరామాదులు పర్ణశాలకుంబోయి ముందుఁ గూరుచుండిరి. రామసౌమిత్రులు బ్రహ్మాయజ్ఞము లోనగు పగటియందుఁ దొలియర్థభాగమునఁ జేయఁదగువాని నొనరించి లోపలఁ బ్రవేశించిరి. దర్శింపవచ్చినమహర్షులు రాము నారాధించిరి. సోదరునితో విలాసముగ మాటలాడుచు సీతంగూడియున్న రాముఁడు చిత్రానక్షత్రయుతశీతాంశునిబోలి వెలయుచుండెను. వినోదకథాగోష్ఠినుండు శ్రీరామచంద్రునికడకుఁ దనదారినఁబోవుచు నొక్కరక్షోవనిత వచ్చెను. అది శూర్పణఖ యనఁబరఁగునది. రావణుని చెల్లెలు. పేరుచేతనే యామె యందము స్పష్టమగును. అట్టి యారక్కసి దేవతాప్రతిముఁడగు శ్రీరామునిం గాంచి చెంతకుం బోయెను. ఆరాముని రూపము కన్నులపండువు చేయంజూచెను. సకలమహారాజలక్షణము లాశరీరమున ముద్రింపఁబడినట్లుండెను. కావున నాదివ్యసుందరవిగ్రహుని జూడఁగనే యామెచిత్తము చంచలించి మరులు గలుగఁజేసెను. ముద్దుమోము గుండ్రనినడుము

* ఇది పదునేడవసర్గమునఁ గలదు.

విశాలనయనములు మృదువులును బొడవులు నగు వెండ్రుకలును నోహారగళస్వనము వయస్సూన్ఫూర్తియు మధురవాక్చమత్కృతి సదాచారనిరతి యనునవిగల్గిన శ్రీరామునిశరీరమును వికారపు ముఖము పృథూదరము, వికారపుఁగన్నులు కుఱచవై యెఱ్ఱగ నుండు వెండ్రుకలు వికటరూపము భీతినిగొలుపుకంఠధ్వనియు ముదుసలితనము వికటవాక్కులు చెడునడత, ఏవగింపుగలిగించునాకారము లోనగుచిహ్నములుగల యాశూర్పణఖ చూచి మన్మథుఁడు మదిఁ గొందలంపఱుప నిట్లు పలికెను.

ఓయీ! మునివేషమున జడలుదాల్చి యున్నాఁడవు. కాముకునివలె భార్యంగూడి యున్నాఁడవు. క్షత్రియునిచందమున ధనుర్బాణములఁ బూనియున్నావు. ఇట్టి నీవీరాక్షసనివాసమునకు నేల వచ్చితివి? ఏపనికొఱకు వచ్చితివి? నిజము చెప్పుము. అనఁగా నాపరంతపుఁడు బుద్ధియందించుకంతయుఁ గపట మెఱుంగనివాఁడు కావునఁ దన వృత్తాంతమంతయుఁ జెప్పఁబూనెను. అసత్యముపలుకు తలంపు గూడ లేని యారాముఁ డోయబలా! దశరథరాజేంద్రుని కుమారుఁడను. రాముఁడని నన్నందఱుం బిలుతురు. ఇతఁడు నాయనుజుఁడు. లక్ష్మణుఁడను పేరుగలవాఁడు. నన్నెడఁబాయకయుండును. నాతండ్రి నియోగింపఁగాఁ దల్లియుఁ బురికొలుపఁగా ధర్మాచరణపరాయణుఁడనై మునివేషమున వచ్చితిని. ఇది నావృత్తాంతము. ఇఁక నీవార్తఁ దెలియఁగోరెద. నీపేరేమి? నీతల్లిదండ్రు లెవరు? ఇంతమనోహరములగు దేహభాగములుగల నీవు రక్కసివిగాఁ దోఁపలేదు. ఏల యిచ్చటికి వచ్చితివి? యథార్థమంతయుఁ దేటపఱుపుము. అమెయుఁ గామపరవశయై శ్రీరామా! శూర్పణఖ యనుదానవాంగ

నను. కామరూపిణిని నాపేరువిన్నంత నెల్లవారు భీతినొందుదురు. ఒంటిగా నీయడవిఁ గ్రుమ్మరుచుందును. విశ్రవసి పుత్త్రుఁడు శూరుఁడునగు రావణుఁడు నాకు సోదరుఁడు నీవాతని వినియే యుందువనుకొందును. సదా నిదురించుచుండు కుంభకర్ణుఁడును నాసోదరుఁడే. ధర్మాత్ముఁడగు విభీషణుఁడు కూడ నాసహోదరుఁడే. కాని యతని కించుకంతయు రక్కసులచర్య లలవడినవి కావు రణశూరులని పేరుగన్న ఖరదూషణులు నాసోదరులే. ఇట్టివారు నాకుఁ సోదరులనిమాత్రము భీతిల్లకుము. వారియానతికి లోఁబడక యిచ్ఛానుసారముగా వర్తించుచుందును. ఇపుడు వారినివదలి యపూర్వదర్శనుఁడవు, పురుషోత్తముఁడవు నగునిన్ను నామదిఁ బతిగాఁ దలంచితిని. సీత యున్నదనుకొనకుము. మహాప్రభావముగలిగి స్వేచ్ఛాప్రవర్తకురాల నగునాకుఁ జాలకాలము భర్తవుగా నుండ నంగీకరింపుము. దీనితో నీకుఁ బనియేమి? ఈసీత వికారముగా రూపవిహీనగా నున్నది. కాన నిట్టిది నీకుఁ దగదు. నేనే నీకర్హురాలను. భార్యనుగా నన్నుఁ గాంచుము. రూపము ఆచారము చక్కఁగా లేని యీమనుష్యకాంతను నీసోదరునితోడ భక్షింతును. కాంతుఁడా! తరువాత నీవు నన్నుంగూడి పర్వతశిఖరములను దివ్యతరారామములను జూచుచు నీయరణ్యమున విహరింపఁగల్గుదువు. మాటనేర్పరి యగురాముఁడు దానిమాట లాలకించి యిట్లు బదులుచెప్పెను.

మహాశయులారా! ఈభాగము శ్రీరామావతార ప్రయోజనమును మానవలోకమునకుఁ గల్గించునది. కాన నిందలిరహస్య మెఱుంగఁదగినదియే. ఇంతదనుక వనవాసమున శ్రీరామాదులు పదుమూఁడువర్షములు గడపిరి. అందును

బంచవటీనివాసమున మూఁడువత్సరములు నివసించిరి. కాని మహాకార్యము లింతదనుక సాగింపక వారు నియతులై యుండిరి. పంచవటియందు నంతకుముందు మునులయాశ్రమముల యందును శ్రీరాముఁడు సీతయు సహారయోగనిష్ఠనుండి స్వాభిన్నమూర్తులం దలంచుకొనుచుండిరి. ఒక్కసంవత్సరము వనవాసనియమమునఁ గలదు ఇంతదనుక నేల తమయవతార ఫలములను సీతారాములు లోకమునకుఁ గల్పింపరైరని ప్రశ్నింపరాదు. కర్మసిద్ధాంతమును గల్పించినవారే దాని నతిక్రమింపరాదుగదా. ఎవ్వరెవ్వరి కేయేసమయముల దేహ పతనము కావలయునో యాసమయములకే కారణాంతరము లచే నిమిత్తమాత్రులై కార్యమొనరింతురు. ఖరాదిదుష్టుల దానవుల కాయురంతము సమీపించెను. వారికిదియే శూర్పణ ఖను బ్రోత్సహించి శ్రీరాముని చెంతకుం గొనివచ్చెను. "మహా కారణం వినా కార్యస్యోత్పత్తిః" అను న్యాయము సుప్రసిద్ధము కదా. శూర్పణఖరాకకై యానాఁడు శ్రీరాముఁడు వేచి యుండెను. నాఁటి శ్రీరామునాకారమత్యద్భుతముగనుండెను. దర్శనమాత్రమున మనస్సు మాఱునట్లు చేయఁజాలినదియుండెను. ఆవిధమే యీభాగమునఁ గలదు. కనుక నాయాశ్లోకములఁ బరికింతము.

"స రామః పర్ణశాలాయా మాసీన స్సహ సీతయా,
విరరాజ మహాబాహుశ్చిత్రయా చంద్రమా ఇవ. ౪
తథాసీనస్య రామస్య కథాసంసక్తచేతసః,
తం దేశం రాక్షసీ కాచిదాజగామ యదృచ్ఛయా." ౫

అని మూలము. ఎపుడెపుడు తమకార్యములను నుపకరణభూత యగుశూర్పణఖ యరుదెంచునా యని సీతారాములు కాచి

యుండిరి. కాలక్షేపమున కేవో కథల నాలకించుచు శ్రీరాముఁ డుండెను. "చిత్రయా చంద్రమా ఇవ విరరాజ." అనుచోఁ జిత్రానక్షత్రము పొత్తుగలచంద్రుఁడువలె రామమూర్తి ప్రకాశించెను. సీత చిత్రానక్షత్రముతోఁ బోల్పఁబడినది. ఏల? చిత్రానక్షత్ర మల్పప్రకాశము కలది. స్వాతి యద్దానికంటె మిక్కిలి ప్రకాశముకలది. కావునఁ జిత్రతో సీతను బోల్చుటంజేసి యామె యాసంవత్సరకాల మల్పప్రకాశముకలదిగా నొరులకుఁ దోఁపవలయుఁగాననంతకుఁబూర్వమువలెఁ బ్రకాశింపక తనకిరణము లడంచుకొనియుండెనని యీ భాగము సూచించుచున్నది. శ్రీరాముఁ డెంతయుఁ బ్రకాశించుచుండె ననుటంజేసి ముందు ఖరదూషణాదుల వధింపవలయునుగాన నందులకుం దగినయట్లు ప్రకాశించెనని మన మెఱుంగవలయును. ఇద్దానిచే నితరులకుఁ దెలియకయుండ సీత శ్రీరామునికడ నుండెననియు ఛాయారూపమున లంకకుం బోవుననియు మన మెఱుంగవలయును. ఈయర్థమును మనము మఱచిన "విష్ణోరేవానపాయినీ" అన్నసూక్తి యేటగలియును.

"ప్రకృతిం పురుషం చైవ విద్ధ్యనాదీ ఉభావపి,
వికారాంశ్చ గుణాంశ్చైవ విద్ధి ప్రకృతిసంభవాన్."

అన్నగీతావాక్యము వ్యర్థమగును. అంతియకాక

"వాగర్థావివ సంపృక్తౌ వాగర్థప్రతిపత్తయే"

అన్నసూక్తియు సార్థకము కానేరదు. అగ్నికి దాహికాశక్తికి నభేదమున్నయట్లు భగవంతునకు మహాప్రకృతికి ననపాయిత్వము సిద్ధింపవలయును. లోకదృష్టికే భేదము గనంబడును గాని జ్ఞానదృష్టికి భేదమే కానరాదు. ఇంద్రజాలము చేయు

వానిమాయాసృష్టితద్రహస్యవిదునకుఁగనఁబడనట్టులు ప్రకృతి పురుషులకు వియోగము గనంబడుననియే మన మెఱుంగ వలయును.

"మహీం మూలాధారే కమపి మణిపూరే హుతవహం
స్థితం స్వాధిష్ఠానే హృది మరుతమాకాశముపరి,
మనోఽపి భ్రూమధ్యే సకలమపి భిత్వా కుళపథం
సహస్రారే పద్మే సహ రహసి పత్యా విహరసి."

అనుశంకరభగవత్పాదోక్తి యిట ధ్యేయము. బాహ్యదృష్టికే సీత యల్పతేజస్సుగలదిగా నుండెనని మన మీభాగమునుండి యెఱుంగుటయే తెఱంగు. ఆప్రదేశమున నొకానొకరాక్షసాంగన యాదృచ్ఛికముగా వచ్చెననఁగాఁ గర్మప్రేరితురాలై యరుదెంచెనని భావము. మార్గమున నెచ్చటికో పోవుచు నచ్చటికే తెంచెననియే సారము.

"సా తు శూర్పణఖా నామ దశగ్రీవస్య రక్షసః,
భగినీ రామమాసాద్య దదర్శ త్రిదశోపమం. ౬
సింహోరస్కం మహాబాహుం పద్మపత్రనిభేక్షణం,
ఆజానుబాహుం దీప్తాస్యమతీవ ప్రియదర్శనం. ౭
గజవిక్రాంతగమనం జటామండలధారిణం,
సుకుమారం మహాసత్త్వం పార్థివవ్యంజనాన్వితం. ౮
రామమిందీవరశ్యామం కందర్పసదృశప్రభం,
బభూవేంద్రోపమం దృష్ట్వా రాక్షసీ కామమోహితా." ౯

అని మూలము. ఆమె పేరు శూర్పణఖ. చేఁటలవంటిగోళ్లుగలది. పేరుచేతనే యాపె సౌందర్యము తేటపడియెడిని. రావణునకుఁ జెలియలు. ప్రాయికముగా దానవులరూపము కురూపమే. అట్టి యారాక్షసి 'త్రిదశోపమం దదర్శ' నిర్జరసమానుఁ డగు

రామునిం గాంచెను. "త్రిదశోపమమ్" అనునది సాభిప్రాయ విశేషణము. త్రిదశులకు దానవులకు సహజశత్రుత్వము. తమపగవానివంటివానిని గాంచెననఁగాఁ దనకోరికకుఁ బ్రతికూలుఁడగురామునిం గాంచెనని యర్థము. అనఁగాఁ దన కోరిక నన్యథాకరించువాఁడని యెఱుంగక పోయెనని భావము. పదుమూఁడుసంవత్సరములు వనవాసముచేసినను దీసిపోవని శరీరకాంతి యలరనుండెను. "పార్థివవ్యంజనాన్వితమ్" = రాజలక్షణములతోఁ గూడినవాఁడు. అనఁగాఁ దనమహత్త్వమును మఱుఁగుపఱిచి రాజపుత్త్రునివలెఁ గనఁబడుచుండెనని భావము. "ఇంద్రోపమం దృష్ట్వా రాక్షసీ కామమోహితా బభూవ." ఇంద్రుఁడు తమజాతికిఁ బరమశత్రువు. అట్టివానితో నుపమింపఁదగిన శ్రీరాముని గని కామమోహిత యయ్యెను. అనఁగా భావమేమి? తనకామము స్వాపకారకము. అయినను గర్మము పురికొలుప నకార్యమును గార్యముగా నాపె యెంచెను. దీనిచే నకార్యకరణము హానికరమనియే తేలెడిని. కర్మము బలవత్తరమగుట దానికి లొంగనివారే లేరని మన మెఱుంగవలయు. శూర్పణఖామూలమునఁ బ్రకృతి రామమూర్తిచే ధర్మరక్షణము చేయింప నెంచెననియే యిందలి సారము. 'ప్రకృతేః పరః' అన్న ప్రమాణము వ్యర్థముకాదా యందురేమో. ఇపుడు భగవంతుఁడు ప్రకృతికి లోఁబడినవాఁడే. ప్రకృతివిశిష్టుఁడని భావము. నిర్లిప్తుఁ డను పేరునకుఁ దగినయవస్థ యిది కాదు. ప్రకృతి ప్రోత్సహించెననఁగా నా మహనీయుఁడు తలంచెననియేకదా తాత్పర్యము. ఇచ్ఛయే కదా ప్రకృతి. వేఱొకవ్యక్తి కాదు. ఇందలికర్మసిద్ధాంతమునే యీక్రిందిశ్లోకములు దృఢపఱచుచున్నవి.

"సుముఖం దుర్ముఖీ రామం వృత్తమధ్యం మహోదరీ,
విశాలాక్షం విరూపాక్షీ సుకేశం తామ్రమూర్ధజా.
... ...
తరుణం దారుణా వృద్ధా దక్షిణం వామభాషిణీ.
... ...
శరీరజసమావిష్టా రాక్షసీ వాక్యమబ్రవీత్."

అని మూలము. లోకసామాన్యదృష్టిచేఁ బరికించినను శ్రీరాముని శూర్పణఖ కోరఁదగదని తేలెడిని. వయస్సుగలవాఁడు రాముఁడు విగళితవయస్క రాక్షసి. ఆమెకు నతఁడు లభించుననునాశయుఁ బుట్టరాదు. కర్మము క్రూరఫలము నీయఁగోరియే యిట్టిదుస్సంకల్పములఁ బుట్టించును. ఇచ్చోట వాల్మీకిమహర్షి కావ్యమును జక్కఁగా నలంకరించి తన్మూలమున "గహనాకర్మణోగతిః" అనుసిద్ధాంతమును వెల్లడించెను. ఇందు "శరీరజసమావిష్టా" అను ప్రయోగము కలదు. శరీరజుఁడు అనఁగా మన్మథుఁడని యర్థము గ్రహింపవలయును. 'శరీరజో మన్మథః' అని గోవిందరాజులు. 'శరీరజసమావిష్టా మదనాకులా' అని మహేశ్వరతీర్థులు వ్రాసిరి. లక్షణచే శరీరమనఁగా శరీరాంతర్గతమనస్సు అని యర్థము గ్రహింపవలయును. 'గంగాయాం ఘోషః' అనుచో నిట్లేకదా యర్థము గ్రహించిరి.

"జటీ తాపసరూపేణ సభార్యశ్శరచాపధృత్,
ఆగతస్త్వమిమం దేశం కథం రాక్షససేవితం. ౧౩
కిమాగమనకృత్యం తే తత్త్వమాఖ్యాతుమర్హసి."

అని మూలము. శూర్పణఖమనస్సు తాఱుమాఱయ్యెను. శ్రీరామదర్శనమున సకలపాపములు నశింపవలయుఁ గదా. ఆ

కార్యమునకు హేతువు కావలయును. దుష్కర్మఫలము లను భవమునఁగాని తొలంగ వనుసిద్ధాంతమునకు భంగము కలుగ రాదు. భగవద్దర్శనము వృథ కారాదు. కోరరానికోరికలు కోరువారలకు నాపదలు తప్పవను పెద్దలపలుకు లసత్యములు కారాదు. కావున నాముదుసలిమనస్సు మార్పునొంద నిట్లు లడిగెను. తపస్విచిహ్నము లగపడుచున్నవి. తద్విరుద్ధచిహ్నము లగపడుచున్నవి. ఇది రాక్షసు లుండుతావు. ఏటికి వచ్చితివి? వచ్చినపని యేమి? అనఁగా దేనిని సాధింప వచ్చితివి? 'తత్ త్వమ్ ఆఖ్యాతు మర్హసి' తత్ అవ్యయము. తస్మాత్ అని యర్థము. ఇది సామాన్యార్థమునఁ జేయఁదగుపదవిభాగము. తత్వమ్ తత్త్వమును వాస్తవమును. వచింపఁదగుదువు. అనఁగా దాఁపక యున్నదున్నట్లు వచింపుమని భావము. మహాత్మా! నేనిందుల కరుదెంచినది యీకార్యము సాధించుట కని నాకుఁ దెలుపుమా యని యామె తద్దర్శనసంజనితజ్ఞాన మునఁ బ్రార్థించెనని సారము. ఈయాశయమును

"ఋజుబుద్ధితయా సర్వమాఖ్యాతు ముపచక్రమే."

అను మూలము దృఢపఱచుచున్నది. కుటిలచిత్తురాలైనను నా దర్శనమున భాగ్యవతియే యైనదనుభావముచేఁ దనకార్య ములనెల్ల వచింపఁ దలఁచెననికదా దీనిభావము.

"అనృతం న హి రామస్య కదాచిదపి సమ్మతం. ౧౫

విశేషేణాశ్రమస్థస్య సమీపే స్త్రీజనస్య చ."

అను నీవాక్యము వాల్మీకిది. కథకు సంబంధములేనిది. అయి నను శ్రీరాము నాశయములన నిట్టివని మనకుఁ దెలుపవలయు ననియే మునియాశయము ఎట్టికట్టడిసమయములయందుఁగాని యబద్ధము శ్రీరామునకు సమ్మతము కాదు. ఆశ్రమమున నున్న

వానికి సమ్మతమగునా? అంతియగాక స్త్రీజనసమీపముననున్న రామునకు సమ్మతమగునా? అని ముని తెలిపెను. ఆశ్రమవాసము స్త్రీసమ్ముఖము లేనిచో సమ్మతము కావచ్చునేమో యనుశంక పొడమగలదు. కావున నింతటియల్పవాక్కు మునివరునినోటి నుండి వెలువడునా? ఇందేదో యొకవిశేషము గలదనియే నమ్మవలయును. ఇది వాల్మీకి యుపదేశము. ఎపుడుగాని యసత్య మాడరాదు. అది శక్యముకానిదని తోఁచుదుర్బలమనస్కుఁడు ఆశ్రమమనఁగా సత్కర్మానుష్ఠానయోగ్యస్థలము. అందైనఁ బలుకకుండుట మంచిది. అనఁగా విశేషించి జాగరూకుఁడై సత్యవిషయమున నట్టి స్థలముల నుండవలయునని భావము. స్త్రీజనస్య చ. అనుచోఁ గల చకారముచేత విశేషించి యను నర్థము గ్రహింపవలయునని తెలియవలయును. స్త్రీలకడ నసత్యము పలుకరాదు. ఏల?

"సూక్ష్మేభ్యోఽపి ప్రసంగేభ్యస్స్త్రియో రక్ష్యా విశేషతః,
ద్వయోర్హి కులయోశ్శోకమావహేయురరక్షితాః. ౫
ఇమం హి సర్వవర్ణానాం పశ్యంతో ధర్మముత్తమం,
యతంతే రక్షితుం భార్యాం భర్తారో దుర్బలా అపి. ౬
స్వాం ప్రసూతిం చరిత్రం చ కులమాత్మానమేవ చ,
స్వం చ ధర్మం ప్రయత్నేన జాయాం రక్షన్ హి రక్షతి. ౭
పౌంశ్చల్యాచ్చలచిత్తాచ్చ నిస్స్నేహాచ్చ స్వభావతః,
రక్షితా యత్నతోఽపీహ భర్తృష్వేతా వికుర్వతే. ౧౬
అపత్యం ధర్మకార్యాణి శుశ్రూషారతిరుత్తమా,
దారాధీనస్తథా స్వర్గః పితౄణా మాత్మనశ్చ హ." ౧౮

మను. ౯ అధ్యా.

"స్త్రీషు దుష్టాసు వార్ష్ణేయ జాయతే వర్ణసంకరః." గీత.

అనువానింబట్టి యాలోచింప సంసారయాత్ర స్త్రీప్రధాన మనియే తేలెడిఁగదా. అట్టియుభయకులాధారభూతలగుస్త్రీల యెదుట నసత్యమాడుట విశేషించి యాపత్కరమని భావము. ఆశ్రమములయం దెట్లో వనితలసమక్షమున నిట్లే యసత్య మాడరాదని భావము. వారిచిత్తము లత్యంతచంచలములు గావున నట్టివానియం దసత్యబీజమును బురుషుఁడు నాటరాదని తాత్పర్యము. మహర్షి యెట్టినీతి నుపదేశించెనో తెలిసికొని యానందింపవలయును. ఒకానొకచో రాముఁ డసత్యము పలుకునని గ్రహింపరాదు. అనృతము సర్వథా సర్వదా పలుక రాదనియే భావము. ఒకప్పు డట్టుచేయఁజాలని చంచలాత్మ లిట్టితావులనైనఁ బలుకకుండిన మేలని మనకు ముని తెలిపెను.

"ఇయం భార్యా చ వైదేహీ మమ సీతేతి విశ్రుతా,
నియోగాత్తు నరేంద్రస్య పితుర్మాతుశ్చ యంత్రితః. ౧౮
ధర్మార్థం ధర్మకాంక్షీ చ వనం వస్తుమిహాగతః,
త్వాం తు వేదితు మిచ్ఛామి కథ్యతాం కాసి కస్యవా. ౧౯
న హి తావన్మనోజ్ఞాంగీ రాక్షసీ ప్రతిభాసి మే,
ఇహ వా కిన్నిమిత్తం త్వమాగతా బ్రూహి తత్త్వతః." ౨౦

అని మూలము. ఇందు 'భార్యా చ' అనుచోఁ గలచకారము విశేషార్థద్యోతకము. మహాకవికదా వాల్మీకి. "విగతః దేహో యస్య స విదేహః. స ఏవ వైదేహః. తస్యాపత్యం స్త్రీ వైదేహీ" దేహము లేనివానికూఁతురు. అనఁగా నయోనిజ. తనంతన తానైనదని భావము. కనుకనే 'సీతేతి విశ్రుతా' నాఁగటి చాలునఁ గనఁబడినదని ప్రసిద్ధమయ్యెను. అట్టి 'ఇయం' ఈ నా చెంతనుండు నీయంగన 'మమ భార్యా చ' నాకు భార్యయు

నయ్యెను. అనఁగా నేను భరింపఁ దాను మెలఁగఁదగినట్లున్న దని భావము. ఇది వ్యపదేశమే కాని వాస్తవము కాదు. అనఁగా నన్నుఁ బోషించునదియే ప్రకృతి. నే నామెను బోషించు టెట్లు? అభిమానశూన్యుఁడనగు నేను భరింపవలసిన వాఁడ ననునభిమానము గలవాఁడ నగు టెట్లు? రూపనామ క్రియాశూన్యుఁడనగు నేనీమెమూలమున రూపనామక్రియా వంతుఁడ నగుదును. కాన నిది వ్యపదేశమే యని భావము.

"శివశ్శక్త్యాయుక్తో యది భవతి శక్తః ప్రభవితుం,
న చేదేవం దేవో న ఖలు కుశలస్స్పందితుమపి." ౧

అనియు,

జగత్సూతే ధాతా హరిరవతి రుద్రః క్షపయతే
తిరస్కుర్వన్నేతత్స్వమపి వపురీశస్తిరయతి,
సదా పూర్వస్సర్వం తదిదమనుగృహ్ణాతి చ శివ
స్తవాజ్ఞామాలంబ్య క్షణచలితయోర్భ్రూలతికయోః." ౨౪

అను శ్రీ శంకరభగవత్పాదాచార్యులవారివాక్కు లీయర్థ మునే తెలుపుచున్నవి. నేను సాక్షిమాత్రుఁడనుగా నున్న వాఁడను. నా యీపురుషరూపము కల్పితము. సర్వరూపములు గలవాఁడనగుట యీప్రకృతిమూలముననే యని యెఱుం గుము. అనఁగా నాకు నీమెకు వేఱుగా నుండునవస్థ యసత్య మైనను గల్పితమయ్యెనని సారము. అని గూఢముగా స్వాభి ప్రాయమును దెలిపి మరలఁ బలుకుచున్నాఁడు. "నరేంద్రస్య పితుర్మాతుశ్చ నియోగాద్యంత్రితః, ధర్మార్థం ధర్మకాంక్షీచ వస్తుం వనమిహాగతః" తండ్రియొక్కయుఁ దల్లియొక్కయు నియోగమునఁ గట్టుపడినవాఁడనై ధర్మమునే కాంక్షించునేను

ధర్మసంస్థాపనముకొఱకు వనమున నివసింప నిచ్చటికి వచ్చితిని. అనఁగా ధర్మరక్షణమే నాకాకాంక్షగాన దానికొఱకు వననివాసముచేయ నిచ్చటికే తెంచితినని భావము. ధర్మమనఁగా ధనుస్సు దానినిగోరి. అనఁగా నగస్త్యమునికడనుండ నాదగుచాపమును గైకొని దానిచే ధర్మము నిలుపఁగోరుచు ననఁగా దుష్టధ్వంసనముచేయుచు నిందు వసింపవచ్చితిననియే శ్రీరామాశయము. ఇంతసొగసుగా నుండునవయవములు కలదానవగుట రక్కసివని యూహింపను. ఎవ్వతెవు? ఎవ్వారు నీతల్లిదండ్రులు? ఎందుల కిచ్చటికి వచ్చితివి? సత్యము వచింపుము. అనఁగా నింతయందముగా నీశరీరము లేదనియు, దీనింబట్టి నీవు రక్కసిగా నాకుఁ దోఁపకయున్న దానవనఁగా నీయందము కేవల కల్పితమే యని రామునభిప్రాయము. తత్త్వము వచింపుము. నేను వచించినట్లే గూఢము పనికిరాదు. మఱుఁగుపఱచియు లాభము లేదు. దీనింబట్టి యాలోచింపఁగా రామసాన్నిధ్యమునఁ గామరూపిణి కావున హృద్యశరీరముగలదిగా నగపడెననియు నావిధ మెఱింగియు నెఱుంగనియట్లు శ్రీరాముఁడు ప్రశ్నించెననియు మన మూహింపవలయును.

"శ్రూయతాం రామ వక్ష్యామి తత్త్వార్థం వచనం మమ. ౨౧
రావణో నామ మే భ్రాతా బలీయాన్ రాక్షసేశ్వరః,
వీరో విశ్రవసః పుత్త్రో యది తే శ్రోత్రమాగతః. ౨౩
ప్రవృద్ధనిద్రశ్చ సదా కుంభకర్ణో మహాబలః,
విభీషణస్తు ధర్మాత్మా న తు రాక్షసచేష్టితః. ౨౪
ప్రఖ్యాతవీర్యౌ చ రణే భ్రాతరౌ ఖరదూషణౌ,
తానహం సమతిక్రాంతా రామ త్వా పూర్వదర్శనాత్. ౨౫
సముపేతాస్మి భావేన భర్తారం పురుషోత్తమం,"

అని మూలము. తత్త్వము పలుకుమా యని రాముఁ డాజ్ఞా పింపఁగాఁ దద్వాక్యములచేఁ గపటము నశింపఁగా నిట్లుపలికెను. రావణకుంభకర్ణులయు విభీషణునియు స్వభావములఁ దెలిపెను. ఖరదూషణులశక్తియుఁ దెలిపెను. వారియానతి మీఱుదు ననియుఁ దేటపఱచెను. దీనిభావమేమి? 'ధర్మార్థం ధర్మకాంక్షీచ' అని రాముఁడు తెలిపియుండెను గదా. కాన రాక్షస చర్యలు లేనిధర్మాత్ముఁడు విభీషణుఁడని తెలుపుటం జేసి యాతఁడే మీకను గ్రాహ్యుండనియుఁ దక్కినవారు నిగ్రాహ్యులనియు వారియానతి మీఱివర్తింతుననఁగా నాకు వారికినిగల యీశరీరసంబంధము తీఱునుగాన నిఁక ముందు నాయంతన వర్తింపఁగలదాన నగుదుననియు భావము. తొలుత నిన్ను దర్శింపఁగనే భావముచేతనే భగవంతుఁడ వగు నీవే నన్ను భరింపవలసినవాఁడవని యాశించితినని యను. అనఁగా నన్యచింతలు నాకుఁ గలుగవు. నీవే రక్షకుఁడవు. అను భావము నాకుఁ గలిగెననియే యామెభావము. భగవద్దర్శన మునఁ దెలియకయే యామె యీభావమును వెల్లడించెనని మన మూహింపవలయును.

"చిరాయ భవ మే భర్తా సీతయా కిం కరిష్యసి.
వికృతా చ విరూపా చ న చేయం సదృశీ తవ. ౨౭
అహమేవానురూపా తే భార్యారూపేణ పశ్య మాం.
ఇమాం విరూపామసతీం కరాళాం నిర్ణతోదరీం. ౨౮
అనేన సహ తే భ్రాత్రా భక్షయిష్యామి మానుషీం."

అని మూలము. చిరకాలమునకు భర్తవు గమ్ము. అనఁగా శ్రీ కృష్ణావతారమున నేను కుబ్జ నగుదును. అప్పుడు నావాంఛి తముఁ దీర్పుము. అప్పుడు సీతతోఁ బనియుండదు. ఈసీత

వికారరూపముగలది. మహాకాళి చండి లోనగు నవతారములనెత్తి లోకులకు భయముగల్గించును. నీకు సమానురాలు కాదాయేమి? అని కాకువు. నీకీమెయే సమానురాలనిసారము. 'భార్యారూపేణ పశ్య మాం' భార్యనుగా నన్నుఁ గనుము. నీవు తలంచినంతన నాకు రూపమనఁగా మూఁడువంకరలుగల నాశరీరము నశించును. అపుడు నీకు నేనే తగినదాననగుదును. తక్కినభార్యల మించినయందము గలదాననగుదునని భావము. భావిజ్ఞానము గలదా యన్నఁ బరమేశ్వరుదర్శనమున నది కలుగు టాశ్చర్యము కాదనియే సమాధానము. 'మాం పశ్య' అన్నంతనే శ్రీరాముఁడు మరల మాయచే నాచ్ఛాదించెననియుఁ గనుకనే సీతాలక్ష్మణులను మ్రింగుదుననియె ననియు నెఱుంగవలయును. ఇట్లు ప్రతిక్షణవిలక్షణములగువాక్కుల నామె పలికెను. సీతయు వికారము లేక యాలకించుచుండెను. కర్మగతుల నెఱుంగుజాణగదా మహాప్రకృతి. ఆమెకేల భయము గలుగును? అధ్యాత్మరామాయణమున నీభాగమున నింతదనుకఁ గలకథాభాగమున విశేషములు లేవు.

శూర్పణఖాగర్వభంగము.

*ఆమాట లాలకించి కామపాశనిబద్ధురాలగు శూర్పణఖం గని శ్రీరాముఁడు తేటగా నర్థముతోఁచునట్లు మధురవాక్కులఁ జిఱునవ్వు మోమునఁ దోఁపఁగా నిట్లనియె. ఆర్యా! నేనొకతుకం బెండ్లియాడితిని. భార్యపై నాకత్యంత ప్రీతి గలదు. నీవంటి యుత్తమాంగనలకు సపత్ని యుండుట కష్టము కాదా. ఇతఁడు నాయనుజుఁడు. లక్ష్మణుఁడనువాఁడు.

* ఇది పదునెనిమిదవ సర్గమునఁ గలదు.

సదాచారవంతుఁడు, రూపవంతుఁడునగు. శ్రీమంతుఁ డగువీఁ డిపుడు భార్యాసుఖ మెఱుఁగనివాఁడు. పరాక్రమశాలి. ఇతనికి భార్య యిపుడు కావలసియున్నది. ప్రాయముగలవాఁడు. కనుక నీకనురూపుఁడగు భర్త కాఁగలఁడు. సుందరీ! మేరువు రవికాంతినొందునట్లు నాతమ్ముని బెనిమిటినిగఁ బొందుము. నీకు సపత్నులు లేక సుఖముగ నుందువు. అనఁగానే యా శూర్పణఖ కామమోహితయగుట నతని వదలి సౌమిత్రికడ కరిగి యిట్లనియె. ఆర్యా! నీకుఁ దగినభార్య నగుదును. సుందరాకృతిగలదానను. నన్నుఁగూడి యీయడవులయందెల్ల విహరింపుము. అనఁగా నాలకించి మాటాడునేర్పుగలయాతఁ డిట్లు బదులు పలికెను. సుందరీ! నేను దాసుఁడను. నాకు భార్యవైన దాసివి కావలయును. అద్దాని గోరనేల? నేను శ్రీరాముని కు లోఁబడి యుండువాఁడను. విశాలాక్షీవగునీవు సంసిద్ధసర్వార్థుఁడగు నాయార్యునే చేపట్టి వాంఛలు ఫలింప రెండవ భార్యవై యుండుము. విరూపయు నసతియుఁ గరాళయు నిర్ణతోదరియు వృద్ధయునగు నాభార్యను వదలి నిన్నే యార్యుఁడు సమ్మతించును. నీవుత్తమాంగనవు నీరూపాతిశయము నెఱిఁగినవాఁ డెవ్వఁడు మానవకాంతను గోరును? అని సౌమిత్రి పలుక భీకరాకారయగు నారక్కసి విని పరిహాసమనఁగా నెట్టిదో తెలియనియజ్ఞురాలుగాన నాపలుకులన్నియు యథార్థములనియే తలంచి వాంఛలు పయింబయిం బొలయఁగాఁ బర్ణశాలయందు సీతాయుక్తుఁడై నిర్భరప్రతాపశాలియుఁ బరంతపుఁడు నయియున్న రామునిం గాంచి శ్రీరామా! వివిషయమునను గొఱగాని యీముదుసలిభార్య యుండుటవలన నన్ను మన్నింపకయున్నాఁడవు. నీవు చూచుచుండ నీమానవ

స్త్రీని బట్టుకొని భక్షించెదను. అంత సపత్నీసహాయము లేక నిన్నుంగూడి నేను హాయిగా విహరించెదను. అని కన్ను లెఱ్ఱగాఁజేసి ప్రళయకాలోల్కారోహిణి పైఁబడునట్టులు హరి ణాక్షియగు సీతాదేవిపైఁ బడవచ్చెను. మృత్యుపాశమువలె భీతికరముగవచ్చుచున్న యాక్రూరరాక్షసిం గాంచి కుపితుఁడై యడ్డముగ నిల్చి యామె వేగమును నిలిపి సౌమిత్రిని గాంచి సౌమ్యా! క్రూరదుష్టస్వభావముగలవారలతోఁ బరిహాసము పనికిరాదు. సీత యీరక్కసి దౌష్ట్యమును గాంచియు నెట్లో మనసును నిలువఁబెట్టుకొని యున్నది. నీవును జూడుము. మొదలే వికృతస్వరూపురాలగు దీనిని మఱింత విరూప యగునట్టు లొనర్పుము.

అను శ్రీరాముని మాటలాలకించి క్రుద్ధుఁడై తత్పార్శ్వ ముననున్న కృపాణమును గైకొని శూర్పణఖ ముక్కును జెవులను గోసివైచెను. ఆకార్యము ముగియఁగనే యారక్కసి వికారస్వరూపముతోఁ గూయుచు వచ్చినచొప్పుపట్టుకొని పాఱిపోయెను. ఇట్లు వికృతతరాకారముగలదిగాఁజేయంబడి రక్తసిక్తాంగియై వానకాలమున మబ్బువలె నెన్నియోవిధ ముల నాక్రోశించెను. రక్తము ప్రవహించుచుండఁ జేతులు పైకెత్తుకొని యార్చుచు మహారణ్యముం జొచ్చెను. అట్లు పోయి జనస్థానమున ననేకరాక్షసులు తన్నుంగొలువ భయం కరుఁడుగఁ గన్పట్టు సోదరుని ఖరుని గాంచెను. పిడుగుపడి నట్లు తటాలున వానిముందు వ్రాలెను. రక్తధారలొలుకు చుండఁగా నాక్రూరచిత్త సోదరునితో రాముఁడు సీతతో నడ వులకువచ్చుటయుఁ దనను వికృతాకారముగలదానినిగా నొన రించుట లోనగువార్తలం దేటపడ నెఱిఁగించెను.

మహాత్ములారా! ఈభాగమునఁ గలవిశేషముల నెఱుంగఁ గమకింతమని చెప్పనక్కఱయే లేదుకదా. అవతారఫలమును లోకులకుం గల్గింప నదనొదవెను. కర్మసిద్ధాంతము ననుసరించి ఖరాదుల కాయువు ముగియుకాలము సమీపించెను. వారి కర్మము ఘోరఫలము నీయఁబూనియున్నది. దానికై వేచి యున్నపరమేశ్వరుఁడు సమయానుకూలముగాఁ గార్యము నిర్వహించి శేషించినభాగమును బూర్తిచేయఁబూనెను. ఈ భాగమును విమర్శించునపుడు ముందుగా నొక్కవిషయమును దలపోయుదము. పంచవటికి జనస్థానమునకు నెన్నియో యోజనములదూర మున్నయట్లు కథాధోరణింబట్టి కానరాదు. మునుల బాధింపఁ గడుంగడుం బూనియున్నఖరాదులు పంచవటియం దించుమించుగా మూఁడుసంవత్సరములు కాఁపురమున్నశ్రీరామాదులం గనఁజాలకపోయిరి శ్రీరాముఁ డెందో యొకగుహాలో డాఁగియుండ లేదు కదా. ఆశ్రమము నిర్మించుకొని సరస్సులయందు గోదావరియందు విహారములు సలుపుచున్నవాఁడు. లక్ష్మణుఁ డాయడవిం దిరిగి కందమూలములం దెచ్చుచున్నవాఁడు.

"ఉవాస సుఖితస్తత్ర పూజ్యమానో మహర్షిభిః."

అనుపదునేడవసర్గమునఁగల వాక్యముంబట్టి యాయాశ్రమమునకు మునులు వచ్చుచుం బోవుచున్నట్టు తెలుచున్నదికదా. శూర్పణఖ మహారణ్యమును జొచ్చెనని యున్నది. అందే ఖరాసురుని వాసస్థానమగుజనస్థానము గలదు. ఇట్లుండఁగా మూఁడు సంవత్సరము లందుండు శ్రీరామాదులను ఖరాదులు కనుఁగొనఁజాలరనుట వింతగాఁ దోఁపకపోదు. రాక్షసుల కందగమ్యస్థలములుండుటయు విచిత్రమే యనవలయును. ఈప్రశ్న

ములకు సమాధాన మొకకర్మసిద్ధాంతమే కాని వేఱుగాన రాదు. ఎవరిమూలమున నెవరెవరికి మేలుగాని కీడుగాని కలుగవలయునో యాసమయము వచ్చినంతదనుక నెంతచెంత నున్నను గనుఁగొనఁజాలరు. "గహనాకర్మణోగతిః" అన్న శ్రీ కృష్ణవాక్యమే యిందులకుఁ బ్రమాణము. ఇఁకఁ బరిశీలింతము.

"తతశ్శూర్పణఖాం రామః కామపాశావపాశితాం,
స్వచ్ఛయా శ్లక్ష్ణయా వాచా స్మితపూర్వ మథాబ్రవీత్." ౧

అని మూలము. సీత విరూప యని వృద్ధురాలని తాను సురూప యని తరుణి నని పలికిన శూర్పణఖమాటలకు శ్రీరాముఁడు నవ్వవలసినవాఁడయ్యెను. కామిలారోగికిఁ దెల్లనివస్తువులు పచ్చగాఁ గనంబడినట్లు సీతాదేవి యసదృశలావణ్య మారక్కసికి వేఱుగాఁ గనంబడియెను. దుష్కర్మఫలానుభవము కానున్నను దానిం దెలియఁజాలకపోయినందులకే రామునకు నవ్వువచ్చెను. కర్మ మెంతబలవత్తరమని యచ్చెరువంది శ్రీరాముఁడు తేటతెల్లముగా నిట్లు పలికెను. పదుమూఁడుసంవత్సరములు దాఁటగనే తనయవతారఫలమును లోకములకుఁ గల్గింపవచ్చినశూర్పణఖం గాంచినంతనే సంతోష మబికెను. గూఢార్థము లేకయుండునట్లే మాటలాడెను. శూర్పణఖ మాటలాడుభాషయు శ్రీరామునిభాషయు నొకటియే కావలయుఁగదా. ప్రాకృతాదులలో నేదో యొకటిగ నది యుండవచ్చును. సాధారణముగా నెల్లచోటులఁ దెలియఁదగినభాష యొకటి యుండె ననవలయును. అది యిదియే యని నిర్ణయింప వలనుపడదనుటయు సిద్ధాంతమే కదా.

"కృతదారోఽస్మి భవతి భార్యేయం దయితా మమ,
త్వద్విధానాం తు నారీణాం సుదుఃఖా ససపత్నతా." ౨

అని మూలము. భవతి యనుసంబుద్ధి మర్యాదను దెలుపును. అసత్కార్యము చేయఁబూనినను బరస్త్రీలయందు శ్రీరాము నకుఁ గోపము లేదని యిదియే తెలుపుచున్నది. ఆర్యా! యని దానియర్థము. ఇయం భార్యా మమదయితా=చెంతనే యున్న యీభార్య నాప్రీతికిఁ బాత్రము. సవతిపోరు నీవంటిస్త్రీలకుఁ దుఃఖము గల్గించునది కానఁ బనికిరాదు. అనఁగా నా యీ భార్యకు నీవంటివారు సపత్నులుగా నుండఁదగరని భావము. భవతి యనుసంబోధనముచేత నన్నుఁ గోరుట నీకుఁ దగదని తేలెడిని. లోకాచారము ననుసరించి పెండ్లిచేసికొంటిని. నేను భరించునదిగా నీప్రియురాలున్నది. ఈమెకంటెఁ బ్రియమైన వస్తువు నాకు లేదని తాత్పర్యము.

> "అనుజస్త్వేష మే భ్రాతా శీలవాన్ ప్రియదర్శనః,
> శ్రీమానకృతదారశ్చ లక్ష్మణో నామ వీర్యవాన్. ౩
> అపూర్వభార్యయా చార్థీ తరుణః ప్రియదర్శనః,
> అనురూపశ్చ తేఽభర్తా రూపస్యాస్య భవిష్యతి." ౪

అని మూలము. ప్రాతీతికార్థము స్పష్టము. భగవంతుఁ డబద్ధ మాడునా? వ్యర్థవాక్కు పలుకునా? కావున నామె వరిశీలించిన మంచియర్థము తేటపడునట్లుగను, బరిశీలించనిపోయిన దుష్కర్మానురూపమగునర్థము తోఁచునట్లు పలికెను శ్రీమాన్= బుద్ధిమంతుఁడు. శీలవాన్=సదాచారసంపన్నుఁడు. ప్రియదర్శనః మంచినే చూచువాఁడు. ఈపలుకులంబట్టియే యామె నిరంకుశు రాలు కావచ్చును. అయినను మఱియుఁ బలుకుచున్నాఁడు. అకృతదారశ్చ = కృతదారుఁడు కానివాఁ డకృతదారుఁడు. అనఁగాఁ బరదారను గోరనివాఁడు. చెంత భార్య లేనివాఁ

డనియు నర్థమగును. 'అపూర్వభార్యయా చార్థీ' = అనియుఁ బాఠము కలదు. ప్రథమభార్యచేతనే చరితార్థుఁడైనవాఁడు. రెండవభార్యను గోరువాఁడు కాఁడని యర్థము. అల్పదృష్టికిఁ గ్రొత్తభార్యను గోరువాఁ డనునర్థ మగును. ఇట్టి యతఁడు తే భర్తా=నీకు భర్త. తే అభర్తా=నీకు భర్తకాఁడు. అనునర్థములుగలుగ మాటలాడెను. తొలుతనే యేల మమ్ముఁ గోరక పొమ్మనరాదు? అని ప్రశ్నింపరాదు. లక్ష్మణునిమూలమున వికృతరూపముగలదిగాఁ గావలయునని కర్మము నాశయము. కావున లక్ష్మణుఁడు నిరపరాధి కపకారముచేయరాదుకదా. కర్మానుభవకాలము దాఁపుననున్నందున నంతదనుకఁ గాలముఁ బుచ్చుటకై రాముఁ డామెతో సంభాషించెననియు నారక్కసి క్రూరకార్యమునకుం బూనఁగా నద్దానికిఁ బొచితముగా నాజ్ఞాపించెననియు మన మెఱుంగవలయును.

"ఏనం భజ విశాలాక్షి భర్తారం భ్రాతరం మమ,
అసపత్నా వరారోహే మేరుమర్కప్రభా యథా." 8

అని మూలము. 'విశాలాక్షి'=అనునది సాభిప్రాయవిశేషణము. పొడవులగుకన్నులుగలదని యర్థము నిటగాదు. వెడలుపుగా నున్నకన్నులుగలది. కుత్సితరూపవతిగదా యాదనుజాంగన. లక్షణచే నక్షిపదమునకు దృష్టియని యర్థము చెప్పవలయును. గొప్పచూపుగలదానా యనఁగా దూరదృష్టిగలదానవైన యెడల ననునర్థము గ్రాహ్యము. మమ భ్రాతరమేనం భజ=నా సోదరుఁడగు నీతని సేవింపుము. అనుగ్రహింపుమని ప్రార్థింపుమని భావము. అసపత్నా=సవతిలేనిదానివై, అనఁగా నీతనిఁ బతిగా భజింతువేని సపత్ని కలదు కాన దానిమాని రక్షకునిగా నాశ్రయింపుమని తాత్పర్యము. సూర్యకాంతి మేరు

పర్వతమునొందినట్లు, అనఁగా స్థిరచిత్తుఁడగు నాసోదరునికడ కీయభిలాషమునఁ బోయి మరలుదువని హెచ్చరించెను. సూర్యకాంతి మేరువునొంది తనకుఁదానే నివర్తించునుగదా. అట్లే నీవుకూడ నని శ్రీరాముశాశయము.

"కథం దాసస్య మే దాసీ భార్యా భవితుమిచ్ఛసి,
సోఽహమార్యేణ పరవాన్ భ్రాత్రా కమలవర్ణిని. ౯
సమృద్ధార్థస్య సిద్ధార్థా ముదితామలవర్ణినీ,
ఆర్యస్య త్వం విశాలాక్షి భార్యా భవ యవీయసీ. ౧౦
ఏనాం విరూపామసతీం కరాళాం నిర్ణతోదరీం,
భార్యాం వృద్ధాం పరిత్యజ్య త్వామేవైష భజిష్యతి. ౧౧
కో హి రూపమిదం శ్రేష్ఠం సంత్యజ్య వరవర్ణిని,
మానుషీషు వరారోహే కుర్యాద్భావం విచక్షణః." ౧౨

అని మూలము. లక్ష్మణుఁడు తొలుత స్పష్టార్థముగా మాటలాడి యవ్వల గంభీరార్థము గలపలుకులఁ దనభావమును దెలుపుచున్నాఁడు. కమలవర్ణిని కమలమనఁగా జలమనునర్థమిట గ్రహించుట సరసము. జలమునకు వర్ణము లేనట్లు నీకును వర్ణము నిలుకడగాలేదని భావము. నీచవర్ణముకలదానా యని లక్ష్మణునిభావము. మహాత్ముఁడగు శ్రీరామమూర్తికి లోఁబడినవాఁడను. దాసుఁడను. నాకు భార్యవై దాసిగా నేల కాఁగోరుదువు ? నన్నుఁ గోరిననీకు లాభము లేదు. నీకుఁ గలుగఁగలలాభము శ్రీరామునివలనఁ గాఁదగినది. దాసుఁడ ననుటచే శ్రీరాము నాశ్రయింపుమని కాని చేయును సాఁధనసనిపానము. మరల నచటికింబోయినఁగాని తత్ఫలము సిద్ధింపదని లక్ష్మణుని యాశయము. పూజ్యుఁడగుమాయన్న సమృద్ధార్థుఁడు. సక

లార్థసమృద్ధిగలవాఁడని భావము. పరమేశ్వరుఁడని తాత్ప ర్యము. ఆర్యస్య=పూజ్యునకు సకలలోకగురువు సుమీ యని భావము. సిద్ధార్థా=నివృత్తి సిద్ధముగాఁగలదానవు. అనఁగా మరలించుకొనఁదగిన కోరికగలదానవని భావము. అముదితా=మలవర్ణినీ=సంతోషము లేనిదానవు. దుఃఖభాగినివని భావము. మంచివర్ణముకూడ లేనిదానవు యవీయసీ = అధమురాలవు. కనుకనే భార్యా భవ = తేజస్సుచేఁ బూజ్యురాలవు కమ్ము. తేజస్సు సత్కర్మానుష్ఠానముననే వెలయును. అట్టికార్యము చేసి తేజస్సు నార్జించి పూజ్యురాలవు కమ్ము. అనఁగా నిట్టి దుర్వాంఛలు వదలిపెట్టుమని యిట సౌమిత్రియాశయము. సీతంగూర్చి యిట్లే పలుకుచున్నాఁడు. శూర్పణఖ కొకయర్థ మగును. బుద్ధిబలముగలవారికి వేఱొకయర్థమగును. రాము నకు భార్యగలదు కాన నన్నతఁడు గ్రహించునా యని సంది యము గల్గకుండఁ దనయాశయమును దెలుపుచున్నాఁడు. విరూపాం=ప్రతీతికార్థము స్పష్టమే. కాన దానిని వ్రాయను. విశేషార్థ మిట్లు గ్రహింపవలయును. విశేషరూపముకలది. అనఁగా ఇట్టిరూప మెవ్వారికి లేదని భావము. అసతీం=సాటిపతి వ్రతలేనిదనుట. శాశ్వతమగు పతిసంబంధముకలదని భావము. కరాళాం=విశాలమైనది. అనఁగా సర్వత్ర వ్యాపించునదని భావము. నిర్ణతోదరీమ్=అగాధమగునుదరముగలది. అనఁగా సకలలోకముల నుదరమున నుంచుకొనునదని భావము. వృద్ధామ్ జ్ఞానశీలప్రముఖగుణములచే నధికురాలనుట. అట్టి 'ఏనాం పరిత్యజ్య ఏషత్వాం భజిష్యతి' = అని కాకువు. అట్టి యీ ప్రకృతిని వదలి నిన్ను నంగీకరించునా యని భావము. అని మరల నామె రాముని చెంతకుఁ బంపందలంచి యిట్లు పలికెను.

ఇట్టి చక్కని రూపమును వదలి మానవస్త్రీలయం దెవ్వఁ డభి ప్రాయము నునుచును? అని పరిహాసముగాఁ బలికెనని మన మెఱుంగవలయును. ఇట్లు శ్రీరామలక్ష్మణు లసత్యములు పలుకనివారలైనను వ్యర్థములగుమాటలాడనివారైనను దాని మనస్సు నొవ్వకుండఁ బలికి చూతమని పలుకుటచేత వారి యాశయములు తమ్ము దర్శించినవారలకుఁ బ్రాయికముగా దుఃఖము గలుగరాదనుభావము గలవారలనియే మనము నిర్ణయింపవలయును. అంతియకాని పరకాంతలతో వేడుకగా మాటలాడువారని గ్రహింపరాదు.

"అద్యేమాం భక్షయిష్యామి పశ్యతస్తవ మానుషీం,
త్వయా సహ చరిష్యామి నిస్సపత్నా యథాసుఖం. ౧౭
ఇత్యుక్త్వా మృగశాబాక్షీమలాతసదృశేక్షణా,
అభ్యధావత్సుసంక్రుద్ధా మహోల్కా రోహిణీమివ." ౧౮

అని మూలము. సీతామూలముననే రామచంద్రునకుఁ దన యందుఁ బ్రీతి కలుగలేదని నమ్మి యాదుష్టరాక్షసి యీమానవ కాంతను నీవు చూడఁగ భక్షింతును. సవతిపోరు లేక నిన్నుఁ గూడి విహరింతును. ఎట్లు ఎట్లు సుఖముగల్గునో యట్లు. భగవద్దర్శన సంభాషణము లూరకపోవుగదా. పాపములకుఁ బ్రాయశ్చిత్తము. భావిభాగ్యోదయము గల్గఁజేయునవియే యగును. క్రూరకర్మఫలము పక్వమైనది. కావున నది పురికొలుపు నాదానవి యాతురపడెను. భగవంతున కాగ్రహమునుగూడ దానికర్మమే కల్పింపవలయును. "న మే ద్వేష్యోఽస్తి న ప్రియః" అను భావముగలభగవంతునకుఁ గల్గుకోపము నటనరూపమనియే గ్రహింపవలయును. అలాతసదృశేక్షణా = క్రూరదృష్టిగల

దయ్యెనని భావము. కోపావేశమున నయనము లగ్నిరూపము లయ్యెననికదా దీనిసారము. సుసంక్రుద్ధా=సువర్ణ మధిక మే. ఐన నోడలేటుఁగని దయ్యెనని యీయది తెలుపును. మహోల్కా రోహిణీమివ = చంద్రునకుఁ బ్రియపత్ని రోహిణి. దాని నలముకొనఁబోవు క్రూరగ్రహమువలె సీతచెంతకుం బరుగిడెను. అనఁగా శ్రీరామునకు సీత ప్రియపత్ని యని యెఱుంగక పోవునంతకోపము తన్నలముకొనఁగాఁ బరుగిడెనని తాత్పర్యము.

"అత్యుత్కటైః పుణ్యపాపైరిహైవ ఫలమశ్నుతే."

అన్నసూక్తి ననుసరించి శీఘ్రమే కర్మఫలము ననుభవింప నట్టి దుష్కార్య మొనరించెననియే యిటఁగలసారము.

"క్రూరైరనార్యైస్సౌమిత్రే పరిహాసః కథంచన,
న కార్యం పశ్య వైదేహీం కథంచిత్సౌమ్య జీవతీం. ౧౯
ఇమాం విరూపామసతీమతిమత్తాం మహోదరీం,
రాక్షసీం పురుషవ్యాఘ్ర విరూపయితుమర్హసి." ౨౦

అని మూలము. వచ్చినది శూర్పణఖ. అయినను శ్రీరాముఁడు లోకులకు హితము దెలుప మర్యాదలేక క్రూరులగుజనులతోఁ బరిహాసము పనికిరాదనెను. అనఁగా వేడుకమాటల కిది కాలముకాదు. త్వరపడవలయును. సమయము సమీపించెను. అని లక్ష్మణునకుఁ గోపము గల్గింపఁబూని జానకి యెట్లో జీవించియున్నదనియె. మనకన్నులయెదుట నిది యిట్టి దుర్వృత్తి నవలంబింపఁ జూచుచుండరాదని భావము. ఏమి చేయుదునని యతఁ డడుగునంత యవకాశము లేదు. కావునఁ బురుషవ్యాఘ్ర యని సంబోధించెను. వెనుక ముందు లాలో

చింపరా దనునర్థ మీసంబోధనమే తెలుపుచున్నది. తొలుతనే విరూపయగు దీనిని మఱింత విరూపగా నొనరింపుమని హెచ్చరించెను. ఎవ్వారిమూలమున నేకార్యము కావలయునో వారిమూలముననే యాపని సాగించుటయే కర్మసిద్ధాంతము. కావున లక్ష్మణునిమూలమున నామెను ఫలము గ్రహింప భగవంతుఁడు పూనెనని మన మెఱుంగందగు.

"తస్మాత్త్వముత్తిష్ఠ యశో లభస్వ
జిత్వా శత్రూన్ భుంక్ష్వ రాజ్యం సమృద్ధం,
మయైవైతే నిహతాః పూర్వమేవ
నిమిత్తమాత్రం భవ సవ్యసాచిన్."

అను భగవద్గీతావాక్యము మన సిద్ధాంతమును బలపఱచు చున్నది. ఆమె దుష్కర్మ.

"ఇత్యుక్తో లక్ష్మణస్తస్యాః క్రుద్ధో రామస్య పార్శ్వతః,
ఉద్ధృత్య ఖడ్గం చిచ్ఛేద కర్ణనాసం మహాబలః." ౨౧

అని మూలము. 'విరూపయితుమర్హసి' అని శ్రీరామునాజ్ఞ. సౌమిత్రి రామపార్శ్వమున నుండుఖడ్గము నెత్తి యామెచెవులను ముక్కును గోసివైచెను. విరూపకరణమనఁగా చెవులు ముక్కు కోయుటయే యని శ్రీరాము నాశయమని మన మూహింపవలయును. స్త్రీలకుఁ దాటంకములు ప్రధాన భూషణము లని ప్రాచీనమగు నాచారము.

"సుధామప్యాస్వాద్య ప్రతిభయజరామృత్యుహరిణీం
విపద్యంతే విశ్వే విధిశతమఖాద్యా దివిషదః,
కరాళం యత్క్ష్వేళం కబళితవతః కాలకలనా
న శంభోస్తన్మూలం తవ జనని తాటంకమహిమా." ౨౨

అని శ్రీశంకరాచార్యులవారు తేటపఱచిరి. శూర్పణఖ గతభర్తృక కాన సౌభాగ్య మామెకు లేదనవచ్చును. స్త్రీ సౌందర్య సౌభాగ్యములు తాటంకాధీనములని పూర్వులభావము. కనుకనే వాల్మీకిమహర్షి కర్ణపదము తొలుతనే తెలిపెను. కర్ణచ్ఛేదమున విరూపత్వము స్త్రీల కలవడునని మన మెఱుంగవలయు. సౌభాగ్యమనునది దీనికి లేకుండుఁగాక యనియే యతఁ డట్టు లొనరించెను. సౌందర్యము నాసికామూలమునఁ దుడుచుకొనిపోవుననియు నతనిభావము ఇఁకమీఁద నిట్టి మాటలు వెలువడకుండవలయునని ముక్కును, సౌభాగ్యము లేకుండుఁగాక యని చెవులను ఛేదించెనని మన మెఱుంగందగు. ఎవరిని గామింపకయుండను, ఎవరుగాని దానిమోమైనఁ జూడకయుండను జేసెనని దీనిభావము

"ఉపేత్య తం భ్రాతరముగ్రదర్శనం
పపాత భూమౌ గగనాద్యథాశనిః." ౨౫

అని మూలము. "గగనాదశనిరివ భూమౌ పపాత" అని యన్వయము. ఆకసమునుండి పిడుగుపడఁగనే యపాయమును గల్గును. దాని ప్రకాశము క్షీణించును. ఖరునిముందు శూర్పణఖ వ్రాలుట స్వబాధాపూర్వకపరబాధాకల్పనార్థమని తేలెడిని. తనకు నాతనికిఁ దన్మూలమున దానవులకందఱకు హాని గల్గింపఁ బడియెనని భావము. నామూలముననే మీరు నశింతురని తెలుపుటకే దానిపాటని మహర్షి మనకుం దెల్పెను.

"తతస్సభార్యం భయమోహమూర్ఛితా
సలక్ష్మణం రాఘవమాగతం వనం,
విరూపణం చాత్మని శోణితోక్షితా
శశంస సర్వం భగినీ ఖరస్య సా." ౨౬

అని మూలము. భార్యతోఁ గూడి తమ్ముని వెంటనిడుకొని రాముఁడు వచ్చెనని, తన్ను విరూపగా నొనరించెనని పొగడెను. శశంస=శంసు స్తుతౌ. అని ధాతువు. విశేషించి తెలపనని తాత్పర్యము. పొగడిచెప్పిన మఱింత రామునిపై ఖరుఁడాగ్రహించునని యామె భావము. భగవద్దర్శనరూపసత్కర్మ ఫలమే యది యని వాల్మీకిభావము. శ్రీకృష్ణావతారకాలమున నీమెయే కుబ్జగాఁబుట్టి భగవంతునే వాంఛించి తత్కృపకుఁ బాత్రురాలగును గావుననే యిపుడు తెలియకపోయిన నామెనోటినుండి శ్రీరామస్తుతి వెలువడెనని మనము నిశ్చయింపవలయును. అన్నిసర్గములకు ఫలముల వ్రాయక యీసర్గమునకే మహేశ్వరతీర్థులు ఫలస్తుతి వ్రాసిరి.

"కర్ణనాసాపహారం చ శృణ్వతాం పఠతామపి,
న జాతు మానభంగస్స్యాద్రఘునాథప్రసాదతః." స్కాందము.

వైష్ణవులు మధ్వవైష్ణవులును దామసపురాణములని తూలనాడుచు వలసినపుడెల్ల నందుండి భాష్యములు లోనగువాని యందుఁ బ్రమాణము లుదాహరించుకొనుట యెంత మర్యాదయో వచింపవలయునా? ఏవిషయమునందు దానినే సర్వోత్కృష్టముగా వచించు టుత్తమముగాని పక్షపాతముగాని విషయాంతరముల నిందించుచు నొకవిషయమును భూషించుచుండుట పురాణములలక్షణమే కాదు. స్కాందమహాపురాణము ప్రధానస్థానము నాక్రమించునని వేఱుగాఁ జెప్పవలయునా? ఈసర్గమునకే యేల ఫలస్తుతి తెలుపఁబడినదని యించుక విచారింతము. దుష్టనాశనకర్మమూలమున ధర్మసంస్థాపనమునకు భగవంతుఁడు పూనెను. కాన దీనిని బఠించి

నను వినినను శ్రీరాముఁ డనుగ్రహించి యట్టిమానభంగము వారికిఁ గలుగకుండఁ జేయు ననఁగా భావమేమి? 'రఘునాథ ప్రసాదతః' అనఁగా శ్రీరామానుగ్రహమునకుఁ బాత్రుఁడైన వార లట్టిదుష్టఫలముల నొందరు. ఎవ్వారు రామహాత్ము నను గ్రహమునకుఁ బాత్రులగుదురు? నిష్కామకర్మాచరణపరాయణులు. శూర్పణఖ కాముకురాలు. అట్టివారు కారాదు. అనఁగా నేకోరికలు లేక సాధుకర్మముల నాచరించువారలు శ్రీరామచంద్రానుగ్రహమునకుఁ బాత్రులగుదురు. వారికేల మానభంగముకలుగును? ఎందును గలుగదని భావము. మధ్వవైష్ణవులీయర్థము స్కాందోక్తముగాన నంగీకరింపరు కాఁబోలు. సకలపురాణములు ప్రమాణములే యని సకలదేవతలు భగవదంశములే యని సకలరూపములు తద్రూపములే యని సకలనామము లాపరాత్పరునివే యని భావించువారలే భగవద్భక్తులు.

"సర్వభూతస్థమాత్మానం సర్వభూతాని చాత్మని,
ఈక్షతే యోగయుక్తాత్మా సర్వత్ర సమదర్శనః. ౨౯
యో మాం పశ్యతి సర్వత్ర సర్వం చ మయి పశ్యతి,
తస్యాహం న ప్రణశ్యామి స చ మే న ప్రణశ్యతి. ౩౦
సర్వభూతస్థితం యో మాం భజత్యేకత్వమాస్థితః,
సర్వథా వర్తమానోఽపి స యోగీ మయి వర్తతే. ౩౧
గీత. ౬ అధ్యా.

మత్కర్మకృన్మత్పరమో మద్భక్తస్సంగవర్జితః,
నిర్వైరస్సర్వభూతేషు యస్స మామేతి పాండవ." ౫౫
అధ్యా. ౧౧

అను నీగీతావాక్యములే పైనవ్రాసినభావమును విశదీకరించు చున్నవి. 'నిర్వైరః' అనునది చక్కఁగాఁ దెలుపఁబడినవిష యము. ఇట్లు పురాణములన్నియు రీతిభేదములచేత నొక్క తత్త్వమునే బోధించునని మనము నమ్ముటయే తరణోపాయమగు నెమకుట యని నిశ్చయింపనలయును. ఇట్లు లంతయు శ్రీరామాయణమున విశేషముల గ్రహించిననే [illegible] ఫలము. లేకున్నఁ గాలక్షేపమే ఫలమగును. అధ్యాత్మ రామా యణమున నీవిషయమున విశేషములు గానరావు. ఇఁక [illegible] వాతిభగవచ్చరిత్రమును బఠింతము.

ఖరుఁడు రామునిపైకి రక్కసులం బంపుట.

* అంతట ఖరుండు విరూపయై రక్తమునఁ దడిసియున్న సోదరిం గాంచి క్రోధావేశమున నగుచు సోదరీ! లెమ్ము లెమ్ము. తొలుత నీవార్త నెఱిఁగింపుము. మూర్ఛ మునుంగి యుండుట. తత్తఱపాటు వదలుము. ఈరీతిగా నిన్ను విరూపఁగా నొన రించినవాఁ డెవ్వఁడు? దంష్ట్రలయందు విషముపొంగుచున్న సర్పము తన్నించుకంతయుఁ గారింపక గొదుగుగా ముట్టఁగా విలాసముగా దానిఁ గొనవ్రేలితో నెవ్వఁడు కొట్టు చున్నాఁడు? తెలియక కంఠభాగమున మృత్యుపాశముం దగి లించుకొని యెవఁడూరకయున్నాఁడు? నీకిట్టి [illegible] భీకరవిషము నెవ్వాఁడు త్రావినాఁడు? బలపరాక్రమములు గలదానవుకదా నీవు. కామగతిగలదానవు. కామరూపము నలరుదానవు. మృత్యువుతో నీడు [illegible]. ఇట్టి నిన్నెవ్వఁ డీదురవస్థలపాలుగా నొనరించెను? దేవగంధర్వ

* ఇది పందొమ్మిదవ సర్గమునఁ గలదు.

భూతములలోను, మహర్షులలోను మిగులఁ బరాక్రమము గలవాఁ డెవఁడు నిన్నిట్లవమానించినాఁడు? లోకములయందుఁ బాకవైరియగు సహస్రాక్షుఁడు తప్ప నాకు నపకారము చేయువాఁ డెవఁడును లేఁడు. సారసమనుపక్షి నీటితోఁగూడిన పాలు త్రాగురీతిఁ బ్రాణములఁ దీయు నాబాణములచే వాని ప్రాణములఁ దీయుదును. నాబాణఘాతముల మర్మములు భేదిల్లగాఁ బడిపోవఁగా స్రవించురక్తమును నురుఁగులతోడ భూమి త్వరలోఁ బానము చేయఁగలదు. రణమున నాచే హతుఁడై కూలఁగాఁ బక్షులు సంఘముగఁ జేరి వానిశరీరము నుండి మాంసమును లాగుకొని వేగమ భక్షింపఁగలవు. ఇపుడే నేను వానిని రణమునకుఁబిలువఁగా దేవగంధర్వాదులు గాపాడఁజాలరని నమ్ముము. పరాక్రమమున నెవ్వఁ డడవుల నిన్నిట్లు చేసినాఁడో తెలివిం దెచ్చుకొని వాని నాకుం దెల్పుము.

అని యిట్లు నిర్భరాగ్రహమున సోదరుఁడు పలుకఁగా నాలకించి యాక్రూరరాక్షసి నేత్రములనుండి యుదకధారలు నిరంతరము స్రవింపఁగా నిట్లనియె. దాశరథులు రామలక్ష్మణులను నిరువురు గలరు సోదరులు. యుక్తవయస్కులు. సుందరాకారులు. సుకుమారగాత్రులు. మహాబలసంపన్నులు. పుండరీకనయనులు. వారిరువురు వల్కలాంబరముల ధరించి కృష్ణాజినములను దాల్చి ఫలమూలాశనులై జితేంద్రియులై మునివృత్తిం గైకొని ధర్మాచరణమున నాసక్తులై యున్నవారు. గంధర్వరాజునకు సాటి చేయందగి రాజలక్షణలక్షితులై వారున్నవారు. వారు దేవతలో మానవులో తెలపోసి నిశ్చయింపఁజాలను. నిండుజవ్వనము కనంబడఁగా సౌందర్యరాశియై సకలభూషణభూషితాంగియై యొకనారీమణి వారిరువు

రనడుమ నుండఁగాఁ గనుఁగొనినదాన. ఆమెకొఱకు వారియప్పు రొక్కమాటగా నన్నునాథరీతిని గులటవలె నిట్టి దురవస్థపాలు గావించిరి. ఆదుర్వృత్తరక్తమును రణనిహతులగు వారిరక్తమును వేఁడి నురుఁగులతోఁ ద్రావ నాశించెద. ప్రియసోదరా! నేను యుద్ధమునందు వారియందఱరక్తమును బానముచేయవలయు ననునిదియే నాప్రథమవాంఛ. దీని నీవు సఫలము చేయవలయును. అని యాపె తెలిపినంతనే ఖరాసురుఁడాగ్రహించి బలవంతులు యమతుల్యులు నగుపదునల్వురు రాక్షసులం జూచి యిరువురుమానవు లాయుధములఁ దాల్చి నల్లనిజినములనుధరించి యొకస్త్రీని వెంటనిడుకొని యీదండకారణ్యమును జొచ్చిరి. వారినెల్లరఁ బొలియించి తేవలయును. నాతోఁబుట్టువు వారిరక్తమును బానముచేయును. ఈమెకోర్కె నాకుసమ్మతమే. మీరిపుడే పరాక్రమము నెఱపి వారిఁ జంపి యీమెవాంఛను ఫలవంతముగాఁ జేయవలయును. అని యిట్లు తీవ్రకోపమున మండిపడుచు నాజ్ఞాపింపఁగా వారాతని యానతిం గొని శూర్పణఖ త్రోవ చూపఁగా వాయుప్రేరిత మేఘములరీతి నతిజవమున రాముఁడున్నతావున కరిగిరి. నిశితాశుగములు గలవారలయ్యును దమ్ముం గాంచినంతనే మహాతేజమున నెదుర్కొను శ్రీరాముని గని వనగజములు దవదహనుం గని భయంపడునట్లు భీతిల్లి త్వరగ నతని నొప్పింపఁజాలక యూరకుండిరి.

మహామహులారా! ఈభాగమున విశేషములుండునా యని సంశయింపనక్కఱలేదు. పరిశీలించి గ్రహింతము.

"న హి పశ్యామ్యహం లోకే యః కుర్యాన్మమ విప్రియం,
అంతరేణ సహస్రాక్షం మహేంద్రం పాకశాసనమ్." 2

అని మూలము. ఖరాసురునివాక్య మిది. ఇంద్రుఁడుతప్ప నాకపకారముచేయువానినిగానను, అనఁగా ఖరునిదృష్టి కింద్రుఁడే యధికుఁడని తోఁచినది. గర్వమున నొకప్పు డింద్రుఁ డపకారము చేసినఁ జేయుఁగాక. ఇతరుఁ డెవఁ డట్టివాఁడున్నవాఁడు? అని యతఁడు ప్రశ్నించెను. ఎవనినో యొకదానవుని వధించితినని పరమైశ్వర్యము కలవాఁడనని, వేయిగన్నులు గలవాఁడనని గర్వించి యొకప్పు డతఁడు చేసినఁజేయుఁగాక యని యాతని యాశయము. అజ్ఞానమున నంతకంటె నధికులున్నట్లుకూడ నతఁడెన్నినవాఁడుకాఁడు. ఇంద్రునిమించినవాఁడైనచో జయింపఁగలనను ధైర్యముకూడ వానికి లేదు. కనుకనే వాఁడు నోటికి వచ్చినట్లు ప్రేలెను.

"తరుణౌ రూపసంపన్నౌ సుకుమారౌ మహాబలౌ,
పుండరీకవిశాలాక్షౌ చీరకృష్ణాజినాంబరౌ. ౧౪
ఫలమూలాశనౌ దాంతౌ తాపసౌ ధర్మచారిణౌ,
పుత్త్రౌ దశరథస్యాస్తాం భ్రాతరౌ రామలక్ష్మణౌ. ౧౫
గంధర్వరాజప్రతిమౌ పార్థివవ్యంజనాన్వితౌ,
దేవౌ వా మానుషౌ వా తౌ న తర్కయితుముత్సహే. ౧౬
తరుణీ రూపసంపన్నా సర్వాభరణభూషితా,
దృష్టా తత్ర మయా నారీ తయోర్మధ్యే సుమధ్యమా. ౧౭
తాభ్యాముభాభ్యాం సంభూయ ప్రమదామధికృత్య తాం,
ఇమామవస్థాం నీతాహం యథానాథాఽసతీ తథా." ౧౮

అని మూలము ప్రత్యక్షరమున కొక్కయర్థముగల్గునట్లు నుడివిన యర్థముల మాని యిందలిసార మేమని పరికింతము. శూర్పణఖ సీతారాముల దర్శించెను. సంభాషించెను. ఆసంభాషణమున శ్రీరామునిసౌహార్ద మెఱింగెను. కర్మానురూపమగు

ఫలమును గాంచెను. కావున భగవద్ద్వేషులు
కర్మఫలానుభవమునఁ గేవలపరిశుద్ధాంతః
జన్మాంతరముననుగూడ నించుక యనుభవించ
శేషమున వారల హింసింపఁ బ్రయత్నించెను.
మేశ్వరదర్శనభాగ్యమున నొడలు తెలియక
వర్ణనము ఖరున కాగ్రహము గలిగించెనని
వచ్చును. లేక తద్దర్శనభాగ్యమునఁ
నుండవచ్చును. సర్వకార్యములకు ముఖ్య
యామె వారి వధింప నతనిఁ బురికొల్పెను
భగవదుద్దేశమనియు మన మెంచవచ్చును.
వర్ణించెను.

"ప్రమదాం తా మధికృత్య
అసతీ యథా"

అని తుదను వచించెను. కోపావేశమున
యామెనోట సత్యమే వెలువడినది. ఆసీత
ణఖ నిట్టులు విరూపగా నొనరించిరి.
నిమిత్తము. సర్వకారణభూత
రాముఁ డవతరించినది. దుష్ట
మూలముననే సాగును. కావున
యకయో యెట్లు చెప్పినను యథార్థమే
వెలువడెనని మన మూహింపవలయును.
యథా' దిక్కుమాలినదానికి దుర్గతి
మర్యాద నాకు జరిగెననియు.

రామాజ్ఞాప్రకారము సౌమిత్రి
న్యాయ్యమా కాదా యని తర్కింతము.

స్త్రీని దండింపరాదనునియమము కలదు. అది స్మృతిసిద్ధమే యనవలయు. కాని విశేషవిధులం బరిశీలింపక వదలరాదు కదా.

"పితాచార్యస్సుహృన్మాతా భార్యా పుత్త్రః పురోహితః,
నాదండ్యో నామ రాజ్ఞోఽస్తి యస్స్వధర్మే న తిష్ఠతి." 335
మను. ౮ అధ్యా.

"ఏతైస్సమాపరాధానాం తత్రాప్యేవం ప్రకల్పయేత్,
బాలవృద్ధాతురస్త్రీణాం న దండస్తాడనం దమః.
స్త్రీబాలోన్మత్తవృద్ధానాం దరిద్రాణాం చ రోగిణాం,
శిఫావిదళరజ్జ్వాద్యైర్విదధ్యాన్నృపతిర్దమః."
"దరిద్రోఽత్ర కర్మణ్యశక్తో నిర్ధనః." అని వివాదరత్నాకరము.
"స్త్రీధనం దాపయేద్దండం ధార్మికః పృథివీపతిః,
నిర్ధనా ప్రాప్తదోషా స్త్రీ తాడనం దండమర్హతి."

"యది ధనవతీ స్త్రీ. తదా దోషే ధనం దండః. అధనాయాస్తు తాడనమేవేత్యర్థః." వివాదరత్నాకరము, కాత్యాయనస్మృతి.

ఇవి విశేషవిధులు. సామాన్యవిధు లెవ్వియనఁగా.

"అదండ్యౌ మాతాపితరౌ స్నాతకపురోహితౌ పరివ్రాజకవానప్రస్థౌ జన్మకర్మ శ్రుతశీల శౌచాచారవంతశ్చ ఏ తేహి ధర్మప్రతికరారాజ్ఞః స్త్రీబాలవృద్ధాస్తపస్వినస్తేభ్యః క్రోధం నియచ్ఛేత్." శంఖలిఖితస్మృతి.

వీనిని బరికించినయెడల సామాన్యశాస్త్రము ననుసరించి స్త్రీలు దండింపఁదగరనియు విశేషశాస్త్రము ననుసరించి పరిశీలించిన దండింపఁదగినవారనియు స్పష్టమగును. ధనహీనురాలగుస్త్రీ యపరాధ మొనరించినచోఁ గశాదులచేఁ గొట్టవలయునని తేలెడిని. స్వధర్మమున నిలువనియెడల స్త్రీలు రాజుచే దం

డింపఁ దగుదురు. అంతియకాని వదలరాదని మనుస్మృతి శాసించుచున్నది యాజ్ఞవల్క్యస్మృతియు నీయర్థమునే యనుసరించుచున్నది. లక్ష్మణుఁడు రామాజ్ఞచే దండించెననఁగా నాలుగుదెబ్బలతో సాగనంపక ముక్కుచెవులుకోయుట యేటి శాస్త్ర మనవచ్చును?

"ఆత్మానం హంతుమారబ్ధం బ్రాహ్మణం క్షత్రియంవిశం,
గాం వా తురంగమన్యం వా హత్వా దోషైర్న లిప్యతే."

అను ప్రమాణము ననుసరించి శూర్పణఖ యొనరింపఁబూనిన యపరాధము తాడనములకుఁ దగినది కాదనియే తేలెడిని. వధింపవలసినదేకదా. ఐనను భగవంతుఁడు శ్రీరాముఁడును తన్నది యాశ్రయించినది కామపరతంత్రయగుటను, పూర్వావతారమున నది కోనసాగఁజేయ ననువుపడమిని, భావిజన్మమున దాని ననుగ్రహింప నవకాశము కలుగుటంబట్టియును "విరూపయితుమర్హతి" అని యాజ్ఞాపించెను. శ్రీరామానుజ్ఞయే లక్ష్మణునిం బురికొలిపి యారీతిగాఁ జేయించెను. కావుననే భవిష్యజ్జన్మమున నది త్రివక్రగా జన్మించును. కుబ్జ యనునది యదియే. కర్మగతుల ననుసరించియేకదా భగవంతుఁ డాజ్ఞాపించుచుండును. కనుక నీవిషయమును దలంచినయెడల నీదండనము న్యాయ్యమే యని స్పష్టమగును.

"ఇతి తస్యాం బ్రువాణాయాం చతుర్దశ మహాబలాన్,
వ్యాదిదేశ ఖరః క్రుద్ధో రాక్షసానంతకోపమాన్." ౨౧

అని మూలము.

"ఇతి తస్యాం బ్రువాణాయాం రామవృత్తాంత మితి శేషః. [illegible]

'తస్మాద్యః క్రూరరూపేణ దేహేన హరతామృతం,
విష్ణుర్దాశరథిర్భూత్వా మోక్షయిష్యతి సువ్రత.'

ఇతి శివశాపాద్రాక్షసత్వం ప్రాప్తయాజ్ఞవల్క్యసుతశ్చంద్రకాంత ఇత్యర్థః. అత ఏవ శూర్పణఖాముఖా ద్రామవృత్తాంతశ్రవణానంతరం విష్ణుత్వేన జ్ఞాత్వా సపరివారస్య స్వస్య రామహస్తా ద్వధేచ్ఛు స్సన్ భగినీ ప్రియ ఇవ రామేణ సహ యుద్ధార్థం రాక్షసాన్ వ్యాదిదేశేత్యర్థః. అస్మిన్నర్థే శేషధర్మే భీష్మయుధిష్ఠిరకథానుసంధేయా. భీష్మః.—యాజ్ఞవల్క్యసుతా రాజన్ త్రయోవై లోకవిశ్రుతాః, చంద్రకాంత మహామేధ విజయా బ్రాహ్మణోత్తమాః. ఖరశ్చ దూషణశ్చేతి త్రిశిరా బ్రహ్మవిత్తమాః, ఆసన్ తేషాం చ శిష్యాశ్చ చతుర్దశ సహస్రధేతి. అత ఏవ బాహ్యదృష్ట్యా పరుషోక్తివత్ప్రతీయమానాని తస్య వాక్యాని సౌమ్యరూపాణ్యేవ తథా వ్యాఖ్యాస్యామః."

అని మహేశ్వరతీర్థులు. ఈఘట్టమున నీశ్వరప్రస్తావము కలదు కనుక గోవిందరాజులు శివద్వేషి కాన నూరక వదలెను.

యాజ్ఞవల్క్యుని పుత్రులు మూవురు. చంద్రకాంతుఁడు, మహామేధుఁడు, విజయుఁడు అని వారి పేరులు. వారలు శివశాపమువలన ఖరదూషణత్రిశిరసు లైరి. వారి శిష్యులు పదునాలుగువేవురును రాక్షసులైరి. మొదటివాఁడు చంద్రకాంతుఁడే ఖరుఁడు. ఆతనికి శివుఁడు దశరథకుమారుఁడుగ విష్ణుమూర్తి యవతరించినపుడు శాపమోక్షమును బ్రసాదించెను. కనుకనే యతఁడు శూర్పణఖ రామవృత్తాంతము నెఱిఁగింపఁగనే శాపవిముక్తి కాలముగాన నంతరంగమున నాగ్రహము లేకున్నను జెల్లెలికిఁ దృప్తిగలిగించుపొంటె నట్లు పలికెను. తదనుసారముగా నర్థము కనఁబడుచున్నదని మహేశ్వరతీర్థులు వ్రాసి శేషధర్మములను బ్రమాణములుగాఁ జూపిరి.

ప్రాయికముగా భగవదవతారములు [illegible] రాక్షసశరీరు లగువారిం బొట్టఁబెట్టుటకే [illegible] తోడ్పడ దేవతలు స్వాంశముల నా [illegible] నట్లు ప్రాణికోటులఁ బుట్టఁజేయుదురు. [illegible] త్కార్యమునకు సాయముచేయువా [illegible] లేకున్న నీమహాకార్యములమూలమున [illegible] కవకాశమే కలుగదు. ఇరుదెగలవారును [illegible] పాత్రులే. కానిఫలానుభవమునఁ బద్ధతులు [illegible] ఖరాదిదానవేంద్రులు మూఁపురు [illegible] శివునిశాపమున రాక్షసత్వ మొందిరి. [illegible] పదునాలుగువేలసంఖ్యచే వారుండిరి. ఖ [illegible] నాథులు. శాపవిముక్తియు శ్రీరామ [illegible] శంకరుఁ డనుగ్రహించియే యుండెను. [illegible] పించెను. వారిసత్కర్మము శూర్పణఖను [illegible] దుష్కర్మముకూడ దానికిఁ దోడ్పడియెను. [illegible] జేయఁబడి ఖరునికడ కరిగెను. శ్రీ [illegible] మునకుఁ జెంతనే మూఁడుసంవత్సర [illegible] సంఘర్షణము కలుగలేదు. [illegible] కాయురంతము దాపునకు రాలేదు. [illegible] శూర్పణఖవచ్చుటయు నామె శ్రీరాముని [illegible] వారు దానికిఁ బ్రాయశ్చిత్తముగాఁ [illegible] టయు ననుకార్యములు సాగెను.

"సదృశం చేష్టతే స్వస్యాః ప్రకృతే [illegible],
ప్రకృతిం యాంతి భూతాని నిగ్రహః [illegible]"

అనుగీతావాక్యము సార్థకము కాకపోవునా. మనము ఖరాదుల నూరక దూఱక వారును భూభారహరణమహాకార్యమునకు సహాయభూతులనియే భావించి వారిచరిత్రములఁ బరికింతము.

"మానుషౌ శస్త్రసంపన్నౌ చీరకృష్ణాజినాంబరౌ,
ప్రవిష్టౌ దండకారణ్యం ఘోరం ప్రమదయా సహ. ౨౨
తౌ హత్వా తాం చ దుర్వృత్తామపావర్తితుమర్హథ,
ఇయం చ రుధిరం తేషాం భగినీ మమ పాస్యతి. ౨౩
మనోరథో౽యమిష్టో౽స్యా భగిన్యా మమ రాక్షసాః,
శీఘ్రం సంపాద్యతాం తౌ చ ప్రమథ్య స్వేన తేజసా." ౨౪

అని మూలము. మానవశరీరముల ధరించి యాయుధములఁ దాల్చి నారచీరలు జింకచర్మములు వస్త్రములుగాఁ గలిగి యొక ప్రమదతో ఘోరారణ్యమును దీనిఁ బ్రవేశించిరి ఈవర్ణన మేల? శాపవిముక్తికాల మాసన్నమయ్యెను. భగవద్దర్శనము కానున్నది.

"సతాం హి సందేహపదేషు వస్తుషు ప్రమాణమంతఃకరణప్రవృత్తయః."
అనుసూక్తి యేనాఁటికిని వ్యర్థము కాదుకదా. అట్లుండఁగా ఖరునిచిత్తము మార్పునొంది దానికనుగుణముగా భావములు మాఱుటలో నచ్చెరు వేమున్నది? ఇయం 'భగినీ ప్రమథ్య మమ రుధిరంచ పాస్యతి.' అని యతనిభావము. ఈనాతోఁబుట్టువు నన్ను మథించి యనఁగాఁ బురికొలిపి నారక్తమును ద్రాఁగఁ గలదు. అనఁగా నన్నుఁ జంపింపఁగలదని సారము కావున

"రాక్షసాః తయోస్సమీపం గత్వా స్వేన తేజసా శీఘ్రం తౌ సహోదరౌ రామలక్ష్మణౌ దుర్వృత్తాం దుర్లభం వృత్తం ఆచారో యస్యాస్సా తాం సీతాం చ హత్వా జ్ఞాత్వా అపావర్తితుం ప్రతినివర్తితు మర్హథ. అయం మమ భగిన్యాః ఇష్టః మనోరథః."

అని యన్వయము. ఓ రాక్షసులారా! మీరు వారికడ కరిగి స్వకీయతేజస్సుచేఁ ద్వరగఁబోయి సోదరులగు నాదాశరథులను లోకాతీతాచారవంతురాలగు నాసీతను దెలిసికొని యనఁగా సామాన్య మానవాకృతుల నున్నను నావంటిదుష్కృత్యులను దరింపఁజేయ నవతరించినవారిగా నెఱింగి మరలి రాఁదగుదురు. ఇదియే నాతోఁబుట్టువు నిష్టము. 'హత్వా' వధించి యను నది సామాన్యార్థము. 'హన హింసాగత్యోః' అనియు 'హన గతిభక్షణయోః' అనియు ధాత్వర్థములు గలవు. కావునఁ దెలిసికొని యని యర్థము చెప్పఁబడినది. అనఁగా మీరింత కంటెఁ జేయఁదగిన దందేదియు లేదు. ఈమె మనోరథమునుండ నిట్టిదే. కావునఁ గూడఁబోయి దర్శించి మరలి రండు. అని ఖరుని భావమని మహేశ్వరతీర్థులు వ్రాసిరి. కాలాంతమునందు దాని కనుగుణముగా బుద్ధి మాఱుచుండుట స్వభావము కాని యచ్చెరువుగాదు. రాఁగలశుభకర్మము ననుసరించి మానవుల బుద్ధులు మాఱుచుండుట గాసమా. ఇట్లు మన మర్థమును గ్రహించినచోఁ గర్మసిద్ధాంతమునకు ననుకూలముగనే యుండును. భగవన్నామస్మరణమున సకలపాపములు తొలఁగు ననువారు లేకుండరు కదా. అట్టివార లీసిద్ధాంతమును గూడ నంగీకరింపవలసినదే.

"తతస్తు తే తం సముదగ్రతేజసం తథాపి తీక్ష్ణప్రదరా నిశాచరాః,
న శేకురేనం సహసా ప్రమర్దితుం వనద్విపా దీప్తమివాగ్నిముత్థితం."

అని మూలము. ఖరుని భావము నీమూలము వ్యక్తపఱచుచు న్నది. శూర్పణఖం గూడిపోయిన పదునల్వురు రాక్షసులు శ్రీరాముని మార్కొనఁజాలక పోయిరి. ఎట్లు? 'సముదగ్ర

తేజసం తం' = మహాతేజోరాశిగా శ్రీరాముఁడు వారికిం దోఁచెను. పాపకర్మములు దారువులతోఁ బోల్పఁబడును. జ్ఞానమగ్నితోఁ బోల్పఁబడును.

"జ్ఞానాగ్నిస్సర్వకర్మాణి భస్మసాత్కురుతే తథా."

అన్న గీతోక్తి స్పష్టమే కదా. వారిదుష్కర్మదారువుల దహింప భగవంతున కదియే సమయము. కావున శ్రీరాముఁ డత్తఱి వారికన్నులకుఁ దేజోరూపుఁడుగా నగపడెను. ఈయర్థమునే యిందుత్తరార్ధమున "వనద్విపా దీప్తమివాగ్నిముత్థితం" అను దానిచే మహాకవి సూచించెను. దావాగ్ని ప్రజ్వరిల్లఁగా నడవియేనుఁగులు చూచి భయంపడునట్లు తత్తేజోరాశిం గాంచి భీతినొందిరని భావము. ప్రథమదర్శనమున వారినయనము లాతేజస్సును జూడఁజాలకపోయెననియే సారము.

"తస్య మధ్యే మహానగ్ని ర్విశ్వార్చి ర్విశ్వతోముఖః."

అనుశ్రుతి భగవద్రూపము తేజస్సని తెలుపుచున్నది.

"న తు మాం శక్యసే ద్రష్టు మనేనైవ స్వచక్షుషా,
దివ్యం దదామి తే చక్షుః పశ్య మే యోగమైశ్వరం."

అన్న గీతావాక్యము ననుసరించి యారక్కసు లాపరమేశ్వరుని తేజోరూపమును జూడఁజాలక భయంపడిరనఁగాఁ గన్నులు మూసికొనిరని భావము. దీనింబట్టి వారిదుష్కర్మనాశనమునకు సమయము చేరువకు వచ్చెనని మన మూహింపవలయును. భగవంతుని దేజోరూపునిగా నుపాసించినవారలకుఁ బ్రాగ్దుష్కర్మములు నశించుననియే యిటఁగలసారము. తేజోరూపునిగా నుపాసించు టెట్టులని ప్రశ్నించువారుందురు. తేజోరాశిని ధ్యానించి తన్మధ్యమున స్వాభిమతరూపమును గల్పించు

కొని దానియందు మనస్సును నెలకొలిపి యందుండి వచలనే రనిరీతిని బంధించి దానినే గాంచుచు నుండుటయే యుపాసన మని భావము.

"తస్యాశ్శిఖాయా మధ్యే పరమాత్మా వ్యవస్థితః,
స బ్రహ్మ ... ..."

అన్నశ్రుతి యీయర్థమును దెలుపును.

"ధన్యానాం గిరికందరే నివసతాం జ్యోతిః పరం ధ్యాయతా
మానందాశ్రుకణాన్ పిబంతి శకునా నిశ్శంకమంకేశయాః."

అన్నభర్తృహరిసూక్తియు నీయర్థమునే విశదీకరించుచు న్నది. కనుక మనవంటివారెల్లరు విగ్రహాదిపూజలు మాని పరమేశ్వరుని జ్యోతీరూపునిగా ధ్యానించి తదానందము ననుభవింపఁ బ్రయత్నము చేయవలయునని యీభాగమునుండి గ్రహింపవలయును. అధ్యాత్మరామాయణమునం దీభాగము నుండి వ్రాయఁదగినవిశేషము లేవియును లేవు. ఇఁకఁ దరు వాతి శ్రీరామచరిత్రమును బఠింతము.

శ్రీరాముఁడు దానవులం జంప శూర్పణఖ మరలి ఖరునికడ కరుగుట.

*అంత భయంకరరూపము గలశూర్పణఖ రామునాశ్రమమున కేతెంచి సీతారామలక్ష్మణులను వారలకు జూపెను. ఆరక్కసులు సీతంజూచి మోహమును శ్రీరాము నందుఁ గాంచిరి. శ్రీరాముఁడును జుప్పనాతిని రక్కసులను జూచి మహాతేజుఁడగులక్ష్మణునితో నిట్లనియె. లక్ష్మణా! నే నంత సేపు నీవు సీతయొద్ద నుండుము. దీనిమాటల వినివచ్చిన సేన

* ఇది యిరువదవ సర్గమునఁ గలదు.

బోలియించెద. అనఁగాఁ జెప్పినదానితత్త్వ మెఱుంగు నాసౌమిత్రి యట్లే యనియె. రామమూర్తి ధనుస్సు నెక్కిడి రక్కసుతో మేము దాశరథులము. సహోదరులము. రామలక్ష్మణులను పేరులఁ బిల్వఁబడువారము. ఈకాంత సీత. ఈమెతోడ నీమహారణ్యమునకు వచ్చితిమి. ఫలమూలాశనులమై జితేంద్రియులమై తపోనియతిగలిగి ధర్మము నాచరించుచు నిందున్నారము. ఇట్టి మమ్మేల హింసించెదరు. నేనో మహార్షులయానతిమెయి ధర్మాత్ముల హింసించు మిమ్ము వధింపఁబూనియే శరశరాసనములఁ దాల్చి యిచ్చోటికి వచ్చితినని నమ్ముఁడు. పరమదుర్మార్గులరగు నోరక్కసులారా! అందే యుండుఁడు. ఈవలకు రావలదు. పరుగెత్తరాదు. ప్రాణములపై నాశ మీకుఁ గలదేని దొలఁగిపొండు. అని పలుకఁగనే బ్రాహ్మణులహింసించు నాపదునలువురు కోపమునఁ గన్నులెఱ్ఱవాఱఁగాఁ బలికిన శ్రీరాముని పలుకు లాలకించి శూలములు చేతులఁ గంపింపఁగా మిక్కిలి క్రుద్ధులై యిట్లు పలికిరి. మహాత్ముఁడై మా ప్రభువగు ఖరునకుఁ గోపము గల్గించితివి. కనుక నిపుడు సంగరమున నీవే మాచే వధింపఁబడుదువు. నీవొక్కడవే. మే మనేకులము. మాముందు నిలువఁదగినబలము నీకెక్కడిది? ఇంక యుద్ధము మాతో నెట్లు చేయఁగలవు? రణమునకు రమ్ము. మాయాయుధముల వ్రేటులకు ధనుస్సు వదలి ప్రాణముల వదలఁ గలవు.

అని పలుకుచుఁ గోపము దీపింపఁగా వారు దుర్జయుఁడని యెఱింగియు శ్రీరామునిపైఁ దమశూలముల వైచిరి. ఆదాశరథి బాణముల వానినడుమన ఖండించి క్రుద్ధుఁడై సూర్యప్రకాశముగల వాడిబాణములఁ బదునాలుగింటిని

న్నైకొని సంధించి యాకర్ణాంతముగ జ్యాలత నాకర్షించి లక్ష్య శుద్ధి యలరారఁ బ్రయోగించెను. అవి వారిని ఛేదించి క్షిప్తములై యవ్వలికిం బోయెను. పెద్దధ్వనితో నవి క్రిందఁ బడియెను. వారాదెబ్బలకుఁ దాళఁజాలక మూలచ్ఛేదముగఁ బడువృక్షములవలె నవనింబడిరి. వారిపాటు గని శూర్పణఖ నాతి పట్టరానికోపముకలదయ్యు నేమియుఁ జేయఁజాలక గట్టిగాఁ గూయిడెను. త్వరగఁ బరుగిడి ఖరునికడ కరిగి నేలం బడియెను. రోదనముచేసెను. అశ్రుధారల వదలెను. దానవుల చావు లోనగు నచ్చటివార్తలం దెలిపెను.

మహాశయులారా! లోపల వ్రాసినవిషయమునకు దీని కెట్టిసంబంధముకలదని యించుక విమర్శింతము.

"తతశ్శూర్పణఖా ఘోరా రాఘవాశ్రమమాగతా,
రక్షసామాచచక్షే తౌ భ్రాతరౌ సహ సీతయా." ౭

అని మూలము. పర్ణశాలకుం బోవఁగనే కనఁబడువారు మానవుల వారెటుంగఁజాలరా? ఆతేజోరాశిక ట్రోఁబడి వారుపోయి కుండిరి. శూర్పణఖ వారల వారికిం దెల్పెను. అనఁగా హెచ్చరించెనని యర్థము. భయాంతిరేకమున వారి పేరు తెలియకుండఁగా నామె వారల మేలుకొల్పెనని చెప్పఁబడెను. ఈశ్లోకములోపల వ్రాసినభావమునకుఁ బ్రోత్సాహకము కాఁదగిన వలనుపడునా?

"ముహూర్తం భవ సౌమిత్రే సీతాయాః ప్రత్యనంతరః,
ఇమానస్యావధిష్యామి పదవీమాగతానిహ." ౪

అని మూలము. శాపవిముక్తి శ్రీరామునిమూలమునఁ గావలయుననియే శంకరాజ్ఞకదా. శూర్పణఖను విరూపను గా

జేయుమన్న శ్రీరాముఁడు లక్ష్మణునితో వీరిం బొలియింపుమని యేల పలుకలేదు? వారికర్మము శ్రీరామునిం బ్రేరేపించె ననియు దాన నాతఁడు తానే వారిని జంపం దలంచెననియు మన మెఱుంగవలయును. లక్ష్మణా! క్షణకాలము సీతచెంత నుండుము. దీనివారలగువీరిని వచ్చినవారలను వధించెదనని రాముఁడు పలికెను. శాపవిముక్తికాల మెంతదూరముననో లేదు. దగ్గరకు వచ్చినది. కనుకనే ముహూర్తమాత్ర మని రాముఁడు పలికెను. అంత చాలక 'ఇహ' ఇందే యనియే. వారిశరీరపతనస్థల మదియే యని భావము. ఇది రాముని వాక్యములఁ బరికించిన నింకను దేటపడఁగలదు.

"పుత్రౌ దశరథస్యావాం భ్రాతరౌ రామలక్ష్మణౌ,
ప్రవిష్టౌ సీతయా సార్థం దుశ్చరం దండకావనం. ౨
ఫలమూలాశనౌ దాంతౌ తాపసౌ ధర్మచారిణౌ,
వసంతౌ దండకారణ్యే కిమర్థ ముపహింసథ." ౩

అని మూలము 'నపితథాపరిహాసకథాస్వపి" అనియు, "అనృతం నోక్తపూర్వం మే నచ వక్ష్యే కదాచన" అనియుఁ దాను జేసిన ప్రతిజ్ఞలను సిద్ధాంతము చేయుచు శ్రీరాముఁడు తెలిపినమాట లివి. లేకున్న సీగోడవ యేటికి? తమప్రవృత్తిని దెలిపి ప్రాగ్జన్మ శాపమును స్మృతికిఁ దెచ్చుచున్నవాఁడు. దానిచే వారికిఁ గర్మ పరిపాకమునఁ గోపము హెచ్చును. తన్నుం బ్రహరింతురు. వారిం జంప ననువగును. అనుభావము శ్రీరామునకుఁగల దని తేటపడును. "ప్రవిష్టౌ సీతయాసార్థమ్"=అనుటం జేసి ప్రకృతియే యిన్నింటికిం గారణభూతరా లనుభావము తేలును. ఫల 'మూలాశనౌ' అనులోనగువిశేషణములచే నెట్టివారికిఁ జేయు

హింస మహాఘోరపాపమో యనువిషయమును దేటపడఁ జేయును. ధర్మచరులకుఁ జేయుహింస మహాపాపమనియుఁ దానికిఁ బాచితము దెల్పుటకే మేమిందున్నవారమనియుఁ దోఁచును. ఏల మమ్మును మావంటిధర్మవృత్తులను హింసించెదరు? అనుటచే దాన నించుకయు మీకుపకారము కలుగదని భావము. ఇట్టి సంభాషణమున భగవంతుఁ డగుశ్రీరాముఁడు కపటమున నేకార్యము చేయరాదనియు నయ్యది నిరర్థకమగుటయేగాక దుష్ఫలమునుగూడ నీఁజాలుననియు మనకుఁ దెలిపెనని మన మెఱింగి యట్టి దుష్కార్యముల నొనరింపక యుండవలయును.

"యుష్మాన్ పాపాత్మకాన్ హంతుం విప్రకారాన్ మహావనే,
ఋషీణాం తు నియోగేన ప్రాప్తోఽహం సశరాయుధః." ౯

అను నీమూలము భగవంతుని ప్రతిజ్ఞ యగు

"అజోఽపి సన్నవ్యయాత్మా భూతానామీశ్వరోఽపి సన్,
ప్రకృతిం స్వామవష్టభ్య సంభవామ్యాత్మమాయయా. ౬
యదా యదా హి ధర్మస్య గ్లానిర్భవతి భారత,
అభ్యుత్థాన మధర్మస్య తదాత్మానం సృజామ్యహం. ౭
పరిత్రాణాయ సాధూనాం వినాశాయ చ దుష్కృతాం,
ధర్మసంస్థాపనార్థాయ సంభవామి యుగే యుగే." ౮

గీత. ౪ అధ్యా.

అను నీవాక్యజాలమునే తెలుపుచున్నది. మునివర్యులు నియోగింపఁ బాపాత్ములు సదా పరాపకారతత్పరులనగుమిమ్ము యుద్ధమున వధించుటకే శరశరాసనముల ధరించి యీ యడవిం బ్రవేశించితిని. ధర్మరక్షణార్థమే యవతరించితిని గానఁ దద్ధననకర్మవ్యాపృతుల వధింతుననికదా శ్రీరాముఁడు

పలికెను. సజ్జనరక్షణమే పరమధర్మమని తాత్పర్యము. ఈపలుకులు సామాన్యనరపతిపలుకులు కావనియు భగవంతుఁడననుభావమునే తేటపఱచునవనియు మన మెఱుంగవలయును.

"సమోఽహం సర్వభూతేషు న మే ద్వేష్యోఽస్తి న ప్రియః,
యే భజంతి తు మాం భక్త్యా మయి తే తేషు చాప్యహం."

అన్నగీతోపనిషత్తునందలి భగవద్వాక్య మీరామవాక్యమునకు విరుద్ధముకాదా యనరాదు. సత్యమున కాపరమాత్మున కెల్లరు సమానులే. అందఱను రక్షించుమార్గము మాత్ర మొక్కవిధముకాదు. సర్వజనుల రక్షించుటయే భగవంతునాశయమని మన మెఱుంగవలయు. వారివారికర్మము ననుసరించి మార్గములు కాలము వేఱుగా నుండును. ప్రకృత మారాక్షసులకు శాపవిముక్తి ననుగ్రహించుటకే వారిభీతి మాన్పి క్రోధ ముద్దీపింపఁజేసెనని మన మెఱుంగుటయే మంచిది. ఈపైని వ్రాసినభావమునే యీక్రింద నుదాహరించినమూలము వెల్లడించుచున్నది.

"తిష్ఠతైవాత్ర సంతుష్టా నోపావర్తితు మర్హథ,
యది ప్రాణైరిహార్థో వా నివర్తధ్వం నిశాచరాః." ౧౦

అని. 'సంతుష్టాః' అని గోవిందరాజులపాఠము. 'సందుష్టాః' అని మహేశ్వరతీర్థులపాఠము. 'సంతుష్టాః' అభీతా ఇతియావత్' అని గోవిందరాజులు. 'హేసందుష్టాః అతిదుష్టాః' అని మహేశ్వరతీర్థులు వ్రాసిరి. అభిప్రాయ మొక్కటియే కాని భేదము లేదు. దుష్టులఁ జేరనీయరాదన్న న్యాయమును బరిపాలింపఁ గోరి రాముఁ డిట్టు లనియెను. అందే నిలువుఁడు దగ్గఱకు రావలదు. రానర్హులు కారు. సహచరులగుయోగ్యత మీ కీ

పుట్టువునందు లేదని భావము. ఇంకను బ్రదుకవలయు నన్న యపేక్ష మీకుండినఁ దొలఁగిపొండు. అనుటచే మీరు శాపమున దుష్టులగుటఁ జెంతకు రాఁదగరనియుఁ బురుషులనైన యుద్ధముచేయుఁడనియు రామభద్రుఁడు వారలం బురికొలిపెను. క్రోధోద్దీపకములగుమాటలాడుట భగవంతునకు న్యాయమా యని ప్రశ్నింపరాదు. వారల శాపాపవిశిష్టజన్మమును దొలఁగించుటకే యా ప్రయత్నము. అది కరుణయే కాని మఱొకటి కాదని మన మెన్నఁదగును.

"క్రోధముత్పాద్య నో భర్తుః ఖరస్య సుమహాత్మనః,
త్వమేవ హాస్యసే ప్రాణానద్యాస్మాభిర్హతో యుధి." ౧౨

అని మూలము. శాపవిముక్తికాల మాసన్నముకాఁగా శ్రీరాముఁడు కోపముగల్గఁ బురికొలుపఁగా వారలు భీతివాసి యాగ్రహమున యుద్ధముచేయ నుంకించిరి. రాముని దివ్య తేజస్సును జూడఁజాలకయుండి క్రమముగా నారూపము సౌమ్యము కాఁగా భీతి వదలి యథాపూర్వస్థితినొంది యెదిరించిరి. కర్మ మెంత బలవత్తరమో దీనిమూలమునఁ దెలియఁగలదు. "సుమహాత్మనః భర్తుః ఖరస్య క్రోధముత్పాద్య అస్మాభిర్హతః త్వం ప్రాణాన్ నో హాస్యసే ఏవ" అని యన్వయము. మావిభుఁడగుఖరునకు నాగ్రహము కల్గించి యతనిసేవకులమగు మాచేఁ గొట్టఁబడినను నీవు ప్రాణముల వదలవనుట నిజము. అని యర్థము గ్రహింపందగు

"కా హి తే శక్తిరేకస్య బహూనాం రణమూర్ధని,
అస్మాకమగ్రతస్స్థాతుం కిం పునర్యోద్ధుమాహవే." ౧౩

అను నీమూలమునకు వాస్తవార్థము

"రణమూర్ధని ఏకస్య తే అగ్రతః స్థాతుం బహూనామప్యస్మాకం కా శక్తిః? బాహుప్రయుక్తైః పరిఘైః శూలపట్టిసైః అస్మాకం ప్రాణాన్ వీర్యం చ త్యక్ష్యసి."

అని యన్వయము. యుద్ధమునందు నద్వితీయుఁడవగు (భగవంతుఁడవగు) నీయెదుటఁ బెక్కండ్రమైనను మాకు నిలువ శక్తి యెక్కడిది? లేదనుట నిక్కము. ఖరునియాజ్ఞపై వచ్చి యాయుధములతోఁ గూడిన మాప్రాణముల వదలింపఁగలవు. నిస్సంశయము. నీతో యుద్ధము చేయుట మాకుఁ బ్రాణాపాయముకొఱకే అని వారిభావము. తెలియక చెప్పిరనియే మనము గ్రహింపవలయును. కాని వారిమనసులు పరవశములై భావికర్మఫలప్రచోదితములైనవి కావున వారు భగవంతునిం గాంచుచు నట్లు పలికిరని యంగీకరించిననే ప్రాయశ్చిత్తము రాదు. ఇట్లు మహేశ్వరతీర్థులు వ్రాసిరి. ఇది యితర పురాణకథకు ననుకూలము. కర్మసిద్ధాంతసమ్మతము. రామాయణతత్త్వమున కిద్దానిమూలమున మహోపకార మేదియుఁ గలుగదు. రామనిహతులగురక్కసు లెల్లరు సకారణముగ రామునితో ద్వేషించినవారలే కాని వేఱుగాదు. ప్రాక్కర్మఫలములు శ్రీరామునిమూలమున వారలకుఁ జావు గల్గింపఁబూనినవి. వారల నుద్ధరించుకొఱకే శ్రీరాముఁ డవతరించెననుట సర్వజనాంగీకృతవిషయముకదా. అధ్యాత్మరామాయణమున నిందు విశేషములు లేవు.

శూర్పణఖ ఖరునకు రక్కసులమృతిని దెల్పుట.

* శూర్పణఖ పరుగున వచ్చి నేలంబడియుండఁ గాంచి ఖరుఁడు క్రుద్ధుఁడై రాక్షసుల నశింపఁజేయ వచ్చిన యామెతో నిట్లు పలికెను. సోదరీ! ఇపుడే నీకుఁ బ్రీతిని గూర్పఁగోరి క్రవ్యాదులను బంపినాఁడఁగదా. మరల నెందుల కేడ్చెదవు? ఆరక్కసులు నాకుం బ్రియముచేయువారు. శత్రువులఁ జంపదక్షులు. అవధ్యులు. వారు నాయానతిని మీఱుదురా? నీ విపుడు వచ్చి యేడ్చుచు సర్పమువలె నేలంబడి పొరలాడుచున్నదానవే? కారణము వినవలతు. నీకు దిక్కుగ నే నుండఁగా ననాథవలె నేల యాక్రోశించుచున్నదానవు? లెమ్ము. లెమ్ము. భీతిల్ల నేల? నిర్భీతి వచింపుము. అని ఖరుఁడు ప్రశ్నింపఁగా నామె యించుకతడవుండి యెట్లు పలికెను. సోదరా! ఇంతకు నించుకమునుపే యిట్లు విరూపనై రక్తము స్రవింపఁగా వచ్చితినిగదా. నన్నాశ్వాసించి పగవారిం జంప రక్కసులం బంపితివి. వారాగ్రహమున రామునిపైఁ బడఁ బోవఁగా నాతఁ డంద ఱ నొకక్షణకాలమునఁ జంపెను. ఆతని శౌర్యముం జూడ నాకచ్చెరువగుచున్నది. రాక్షసవర్యా! నేను భయమున మునింగియున్నదానను. ఎందు దృష్టి నిగుడించి నను రాముఁడే గనంబడుచున్నాఁడు. కనుక మరల నీకడకే వచ్చితిని. దుఃఖగ్రాహ మంతరంగమునఁ బొదలుచుండఁగా భయతరంగములు పెంపొందుచుండఁగా నేనిపుడు మహాత్తర శోకపారావారమున మునింగియున్నదానను. నన్నుఁ గాపాడకూరక వదలుదువా యేమి? నావెంట వచ్చిన మహారాక్షసు

* ఇది యిరువదొకండవ సర్గమునఁ గలదు.

లతనివాడితూపులఁ బొడవడంగిరికదా. నీకు దయ నాపై నున్నయెడలఁ జచ్చినయారక్కసులపైఁ బ్రీతియుండిన నా రామునివంటిపరాక్రమశక్తులు నీకునున్న నీదండకారణ్యమున రాక్షసులకుఁ బరమశత్రువగు నారామునిం జంపుము. నీవట్లు నాపగవానిం జంపవేని నీయెదుట నిపుడే నేను బ్రాణముల వదలుదును. నీవు నీబలములు నారామునియెదుట నిలువఁజాలవని నాకుం దోఁచెడిని. కేవలమానవులగు నాసోదరులఁ జంపఁజాలకున్నవాఁడవే? శూరుఁడనని నీవె నిన్నుఁ బొగడుకొనుచుందువు. అంతియకాని నిక్కమగు శౌర్యము నీకు లేదు బింకములుమాత్రమే పలుకుచుందువు. రాక్షసకులపాంసనా! బలపరాక్రమములచే నీవు రామునకు సాటివత్తువేని దండకారణ్యమందే యున్నరాముని వధింపుము. కనుఁగొందును. నీకంత శక్తిలేదు. శౌర్యము రవంత నీకుఁ గలదేమో. ఇట్టి నీ వీజనస్థానమున నుండ నర్హుఁడవగుదువా? సత్వరమ నీవు బంధువులతోడఁ దొలఁగి యందే వసింపఁబొమ్ము. ఇందే యుండిన నాతనిశక్తిచే నశింతువు. ఆదాశరథి మహాశక్తిమంతుఁడు. నన్నిట్లు విరూపగా నొనరించిన యతనితమ్ముఁడు లక్ష్మణుఁడు మహాపరాక్రమశాలియే. అని పలికి పొట్టపొంగ దుఃఖించి మాటలాడఁజాలక కడుపు చేతుల మోఁదుకొనుచు విలపించెను.

మహామతులారా! ఈభాగమున భగవత్తత్త్వము గలదు. విమర్శించి తెలిసికొందము.

"స పునః పతితాం దృష్ట్వా క్రోధాచ్ఛూర్పణఖాం ఖరః,
ఉవాచ వ్యక్తయా వాచా తామనర్థార్థమాగతాం." ౧

అని మూలము. గతసర్గాభిప్రాయవిశేషమును మఱువకుఁడు. "అనర్థార్థమాగతాం" అనర్థముగ బాహ్యదృష్టికిం దోఁచుచు నిక్కముగఁ బరికింప భగవత్కార్యమును సాధింప నరుగుదెంచిన యాశూర్పణఖం గని ఖరుఁ డిట్లు ప్రశ్నించెను. "అనర్థ అర్థో యస్యాస్తామ్" అని సమాసము. అనర్థమే ప్రయోజనముగాఁగలది. అనఁగా ఖరాదినిర్మూలనమే యామెపుట్టుకకు ఫలమని భావము. భగవత్కార్యము నెఱవేర్ప నరుదెంచినదని సారము. ఎంతకాలమునుండియో వేచియుండు రావణాదులకుఁ బరమపురుషార్థమును గల్పింపనే యామె జన్మించినది. కనుకనే పరమేశ్వరుఁ డామెను జన్మాంతరమునఁ గరుణించెను. ఇపుడే యేల కరుణింపరాదనరాదు. సత్కర్మదుష్కర్మములఫల మనుభవించుతరుణము రావలెను ఆకాలము భావిజన్మమున శూర్పణఖకు వచ్చును. కావున నిపుడు ఫలముల ననుభవించువారల కవ్వానిని భగవంతుఁ డనుగ్రహించు నని మన మెఱుంగవలయును.

"భక్తాశ్చైవానురక్తాశ్చ హితాశ్చ మమ నిత్యశః,
ఘ్నంతోఽపి న నిహంతవ్యా న కుర్యుర్వచనం మమ." 3

అనునది ఖరునివాక్యము.

"మమ సేవకాః భక్తాశ్చ అనురక్తాశ్చ నిత్యశః హితాశ్చైవ భవంతీతి శేషః. తే ఘ్నంతోఽపి పరైర్న నిహంతవ్యాః. మమ వచః న కుర్యురితి న." అని యన్వయము. శూర్పణఖా! నేనంపినదానవులు భక్తులు. మహానురాగముగలవారు. హితమునే చేయువారు నగుదురు సుమీ. ఎవ్వారికిఁగాని జయింప సాధ్యముకానివారు. నా పలుకు తప్పక చేయుదురు. శాపాంతమునఁ బలుకఁదగినమాట

లనే యతఁడు పలికెను. భక్తానురక్తహితశబ్దములే తద్భావమును దేటపఱచును. అజేయులనఁగా నితరయోధులచే ననికదా భావము. భగవంతునకుంగూడ దుర్జయులగువార లుందురా? అట్టివారు నామాటను జేయకపోరు. అనఁగా వారిదేహముక్తి వార్తలఁ దెలుపుమా యని యతఁ డడిగెను.

"కిమేతచ్ఛ్రోతు మిచ్ఛామి కారణం యత్కృతే పునః,
హానాథేతి వినిర్దంతీ సర్పవల్లుఠసి క్షితౌ. ४
అనాథవద్విలపసి నాథే తు మయి సంస్థితే,
ఉత్తిష్ఠోత్తిష్ఠ మా ఖైషీర్వైక్లబ్యం త్యజ్యతామిహ." ५

అని మూలము. "సర్పవల్లుఠసి క్షితౌ" అనుటంజేసి సర్పము భూమింబొరలాడుట సంతోషమునఁ జెలరేఁగి యొరుల బాధించుటకే. అట్లే నీవు పుడమింబడియుండుట మాబాధకొఱకే యనునర్థము తోఁచును. తానంపినరక్కసులు రాక యామె మాత్రము వచ్చుటంజేసి యేదియో అనర్థము దాఁపరించెనని యతఁ డూహించెను. మయి = నాయందు, నాథేతు = భగవంతుఁడు, సంస్థితేసతి=ఉండఁగా, ననఁగా నాయెడ భగవంతుఁ డనుగ్రహించియుండఁగా ననునర్థము తోఁచెడిని. అనాథవద్విలపసి = దిక్కులేనిదానివలె నేడ్చుచున్నదానవు? అనఁగా నెల్లరకు దిక్కగుభగవంతుఁడు నిన్నుమాత్ర ముద్ధరింపఁడా. ఏడువకుము. దుఃఖముచే నిఁక లాభములేదు. లేలెమ్ము. భయంపడకుము. త్వరితముగాఁ గార్యమునకుఁ గడంగుము. భయంపడి లాభమేమి? విచారము వదలుము. అని యూరకుండక ఇహ=ఇపుడనియుఁ బలికెను. ఇపుడు విచారపడ నేల? కాఁగల కార్యము కాకమానదు. నిర్భయముగా నుండుము. రాక్షస

వినాశనకాల మాసన్నమైనను సద్వృత్తిగలవా రుండక పోరు. అట్టిచో భయంపడనేల? అని ఖరునియాశయము.

"క్లైబ్యం మాస్మ గమః పార్థ నైతత్త్వయ్యుపపద్యతే,
క్షుద్రం హృదయదౌర్బల్యం త్యక్త్వోత్తిష్ఠ పరంతప." 3

అని శ్రీకృష్ణుఁ డర్జుననకుఁ దెల్పెనుగదా. అట్లే శాపపరిపాక మున విముక్తికిఁ జెంతనున్న ఖరుఁ డిట్లు పలుకుట యసంగత మని యూహింపరాదు.

"ఇత్యేవ ముక్తా దుర్ధర్షా ఖరేణ పరిసాంత్వితా,
విమృజ్య నయనే సాస్రే ఖరం భ్రాతర మబ్రవీత్." ౬

అను నీమూలమునందుఁగల 'పరిసాంత్వితా' అనుపదమే పైని వ్రాసినభావము సూచించుచున్నది. ఖరుఁడు శూర్పణఖవలె నాతురంపడలేదు. ఏల? విముక్తికాల మాసన్నమగుచున్నది. కనుక నతనిచిత్తవృత్తి భావికర్మ ఫలమునకుఁ దగినట్లు మార్పు నొందుట సహజమే కదా.

"అహమస్మి సముద్విగ్నా విషణ్ణా చ నిశాచర,
శరణం త్వాం పునః ప్రాప్తా సర్వతోభయదర్శినీ." ౧౧

అనునిది శూర్పణఖయుత్తరము. "సర్వతోభయదర్శినీ" = ఎల్ల యెడల భయకారణుఁ డగురామునే చూచుచున్నదాన ననియె. నిన్ను రక్షకునిగ భావించి మరల వచ్చితిని. అనఁగా నన్నుఁ గాపాడవచ్చినవా రచ్చటనే ముక్తినొందిరి. మరల నీకడకు వచ్చితిని. అనుటంజేసి నీకు నద్దాని ననుకూర్పవచ్చితి ననుభావ మామెమాటలవలనఁ దోఁచుచున్నదని యూహింపవచ్చును. శూర్పణదృష్టికి "సర్వం రామమయం జగత్" అన్నట్లు రామ రూపమే యెల్లతావులఁ గనంబడుచుండెను. రాముని

జయింపఁగలవారును గలరా యనుభావ మామె కంనురించె నని తాత్పర్యము.

"విషాదనక్రాధ్యుషితే పరిత్రాసోర్మిమాలిని,
కిం మాం న త్రాయసే మగ్నాం విపులే శోకసాగరే." ౧౩

అని మూలము. విషాద మనఁగా, ఖేదమని నిఘంటువులందుఁ గలదు. ఖేదమనఁగా మనోరోగమని యర్థమగును. ఏ కార్యము చేయుటకుఁ దోఁపకుండుట ఖేద మనంబడును. శోకసాగరము విషాదమను మొసళ్లతో నిండియుండునది. భయమను తరంగమాలికలు గలది. అట్టిసముద్రమున మునింగితిని. నన్నుద్ధరింపుమా యని ఖరుని వేఁడుచున్నది. నిజమునకు నీసమయమున నామెకు భరింపరానికోపమే యుండవలసినది. దానికి బదులుగా రాఁగలరాక్షసమరణమును దెలుపుచు శోకమే యామె నడంచెను. భావిఫలానుసారముగా మనస్సు మాఱుచుండు ననుట కిది యొకదృష్టాంతముకదా.

"మయి తే యద్యనుక్రోశో యది రక్షస్సు తేషు చ,
రామేణ యది తే శక్తి స్తేజో వాస్తి నిశాచర. ౧౪
దండకారణ్యనిలయం జహి రాక్షసకంటకమ్,"

అని మూలము. ఖరుని శూర్పణఖామూలమునఁ గర్మము పురికొలుపుచున్నది! స్త్రీలప్రోత్సాహమున లోకమునఁ బురుషులెంతఘాతుకులైన నగుట మనము చూచుచున్నాము కదా. ఈప్రకరణమునఁ బ్రకృతి యొకస్త్రీమూలమున భగవత్కార్యము నొనఁగూర్పఁ బ్రయత్నించుచున్నది. దానిని దప్పింప నెవరికి సాధ్యము? ఒడలెఱుఁగని శివ మన్నట్లు చుప్పనాతిమాటలసందడిలో రాక్షసకంటకమ్=రాక్షసులకు విరోధి యనియు

బాధించువాఁడనియు నర్థమిచ్చుపదమును బ్రయోగించెను. వీర్యము తేజము రామున కుండునట్టివి కలవా? అని ప్రశ్నించు చున్నది. దండకారణ్యమును నిలయముగాఁగలవాఁ డనఁగా నింతకాల మిందుండఁగా నేల యూరకయున్నాఁడవని నిందించు చున్నది. దీనితరువాతిశ్లోకమునందు

"యది రామం మమామిత్రం న త్వమద్య వధిష్యసి. ౧౫
తవ చైవాగ్రతః ప్రాణాంస్త్యక్ష్యామి నిరపత్రపా,"

కనఁబడు నకారమును జేర్చి "నజహి" అని యన్వయించి తీర్థులు వ్యాఖ్య వ్రాసిరి. అనఁగా నీక మీరు వారిని జయింపఁ జాలరని యామెకుఁ దోఁచెననియే దీనిభావము. భగవద్దర్శనము రెండుసారులు కాఁగా నెంతపాపాత్మురాలైన నించుక మార్పునొందక మానదు కదా!

"బుద్ధ్యాహ మనుపశ్యామి న త్వం రామస్య సంయుగే. ౧౬
స్థాతుం ప్రతిముఖే శక్తస్సబలశ్చ మహాత్మనః,
శూరమానీ న శూరస్త్వం మిథ్యారోపితవిక్రమః. ౧౭
మానుషౌ యౌ న శక్నోషి హంతుం తౌ రామలక్ష్మణౌ,
రాఘవేణ యది తే శక్తి స్తేజో వాస్తి నిశాచర. ౧౮
దండకారణ్యనిలయం జహి తం కులపాంసన,
నిస్సత్త్వస్యాల్పవీర్యస్య వాసస్తే కీదృశస్త్విహ. ౧౯
అపయాహి జనస్థానాత్త్వరితస్సహ బాంధవః,
రామతేజోఽభిభూతో హి త్వం క్షిప్రం వినశిష్యసి. ౨౦
సహి తేజస్సమాయుక్తో రామో దశరథాత్మజః,
భ్రాతా చాస్య మహావీర్యో యేన చాస్మి విరూపితా." ౨౧

అను నివి శూర్పణఖవాక్యములు. మహోపకారమునొందిన యాఁడుది, అందును రాక్షసి పగవానిని బొగడుట లోక

సామాన్యదృష్టిచేఁ గాంచిన సహజ మనందగునా? ఖరునకుఁ గ్రోధముగల్గింప నట్లు పలికెఁగాని వినుతి గాదని కొంద అందురుగాక. ముక్కు సెవులు తెగి రక్తము సోలుచుండుతఱి స్తుతించు టబ్బురమే. కాని యింతశాంతముగాఁ బలుకుట మహా త్మనః అని రామునకు విశేషణ ముపయోగించుటకుఁ గారణ ముండకమానదు.

"న హ్యమ్మయాని తీర్థాని న దేవా మృచ్ఛిలామయాః,
తే పునంత్యురుకాలేన దర్శనా దేవ సాధవః."

అనుభాగవతప్రమాణము ననుసరించి యోజించిన సాధుదర్శ నమే యింతఫలము నీఁజాలినపుడు సాధుశరణ్యుఁ డగుభగ వంతునిదర్శన మెంతఫలము నీయఁజాలునో యోజింపఁదగి యుండును. కనుక భగవంతుని శ్రీరామచంద్రుని నేత్రఫల ముగాఁ గాంచి వాక్ఫలముగా మాటలాడి పాపాపనోదక మగు పాచితము గాంచినదగుటఁ దత్పుణ్యమున నంతఃకర ణము మార్పునొందఁగా నప్రయత్నముగ నిట్లు సంభాషించి యుండును. మహాత్ముఁడగు శ్రీరాము నెదుట యుద్ధమున నిలువఁ జాలవని నాకుఁ దోఁచెడిని. బలము లట్టివే యగును. అనఁగా భావమేమి? బలములంగూడి నీవు రణమునకుఁ బోయినను శ్రీరాము నెదుట నిలువఁ జాలక మృతినొందుదువనియేకదా. 'బుద్ధ్యాహమనుపశ్యామి' అనియెఁ గదా. అనఁగాఁ జక్కఁగా నాలోచించితిననియేకదా భావము.

"ఇంద్రియాణి పరాణ్యాహురింద్రియేభ్యః పరం మనః,
మనసస్తు పరా బుద్ధిర్యో బుద్ధేః పరతస్తు సః." ౪౨
గీ. 3 అధ్యా.

అనుగీతావాక్యము ననుసరించిన నున్న జ్ఞానమునంతయు నుప యోగించి యాలోచించితివనికదా తాత్పర్యము. రామలక్ష్మణులు మానవులుగా నవతరించినవారని యెఱుంగకపోతివి. కనుక శూరమానివి కాని సత్యముగా శూరుఁడవే కావు. శూరుఁడవే యైనచో నీవు పంపినదుర్ధాంతవిక్రములగురక్కసుల నుక్కడంపఁగనే వారిపౌరుష మిట్టిదని యెఱుంగఁ జాలక యుందువా? నీవు కులపాంసనుఁడవు. అనఁగాఁ గుల గౌరవమును బాడుచేయఁ బుట్టినవాఁడవని యర్థము. కనుకనే రాముని మానవసామాన్యునిగా గ్రహించితివి. అట్టిశక్తి అట్టి తేజస్సు నీకుఁ గలదేని ఇంతకాలము దండకాటవిఁ గాఁపుర ముండెఁగదా యేల వధింపకుంటివో యెఱుంగఁజాలనని యామెహృదయగతార్థమనవచ్చును. అల్పవీర్యుఁడవై సత్త్వ రహితుఁడవునగు నీవిందేల కాఁపురమున్నాఁడవు? వీర్యము శరీబలమును సూచించును. సత్త్వము బుద్ధిబలమును దెలుపును. మంచియాలోచనము చేయఁజాలుమెదడుగాని తత్త్వ మెఱుంగఁజాలు బుద్ధిబలముగాని నీకు లేదు. ఈయరణ్యము మహర్షిసంకీర్ణము. అట్టితావున నీవుండఁదగవని యాక్షేపించు చున్నది. త్వరితముగా నీవారలంగూడి పాఱిపొమ్ము. శ్రీరాముని తేజస్సు మిమ్ము దహింపఁగలదు. దశరథసూనుఁ డనఁగానే సామాన్యుఁ డనుకొంటివా యేమి? తేజోరాశిసుమీ రామచంద్రుఁడు. ఆతనితమ్ముఁడో సామాన్యుఁడు కాఁడు. నన్నిట్లు విరూపగా నొనరించిన దతఁడే. అని నీయుపన్యాస మును బరికింపఁగాఁ దెలిసియో తెలియకయో శూర్పణఖ శ్రీరామమహత్త్వమును వినుతింపఁజాలెను. ఖరాద్యభిదానవుల కర్మము తన్నుఁ బురికొలుపఁ గోపమునఁ గొన్నినుడులుగూడఁ

బలికెను. దీనిచే భగవద్దర్శన మెంతటిక్రూరులకైన నించుక విజ్ఞానమును గలిగించి తరింపఁజేయు ననువిషయమును మన మీభాగమునుండి తెలిసికొనవలయును. అధ్యాత్మరామాయణమున నీవిషయమున విశేషము కనఁబడదు. తరువాతి శ్రీరామచరిత్రమును బరిశీలింతము.

ఖరాదిదానవులు సబలులగుచు యుద్ధమునకు వెడలుట

*శూర్పణఖ బంధువులచెంతఁ దన్నిట్లు దూఱఁగా విని ఖరాసురుఁడు క్రూరాకారమొప్పఁగా భయంకరముగా నామె కిట్లు తెలిపెను. నీయవమతి నాకు నిర్భరాగ్రహమును గల్గించెను. పర్వములఁ బొంగుసంద్రమును నిలుపరానియట్టులు నాయాగ్రహమును నిలుపుకొనఁజాలకున్నాఁడను. ఆయువు క్షీణించిన మానవునిపౌరుషమును లెక్కింతునా? ఆతఁడు తన దుష్కృత్యమునకు ఫలముగా నాచే హతుఁడు కాఁగలఁడు. కన్నీరు తుడుచుకొనుము. ఆయన్నదమ్ముల నిపుడే యమపురమునకుఁ బంపెద. వారి వేఁడిరక్తమును ద్రావఁగలవు అన్నంతనే యామె సంతసిల్లి మనస్సునఁ గలయుత్సాహము వెల్లిన ఖరుని బొగడెను. అంత ఖరుఁడు సేనాపతి దూషణునిం గని మనరాక్షసులు పదునాల్గువేలసంఖ్యగలవారు రణకర్మనిపుణులు కదా. వారు యుద్ధమునకు సిద్ధమగునట్లు చేయుము. నారథచాపబాణఖడ్గాదిసాధనములను సిద్ధముచేయింపుము. పులస్త్యవంశోత్పన్నులకెల్ల ముందుగా రణపండితుఁడ నగునేను దుష్టుఁడగురాముని వధింపఁ బోవ నెంచియున్నాను. ఇట్లు ఖరుఁడు చెప్పుచుండఁగనే దూషణుఁ డుత్తమాశ్వములు గట్టి

* ఇది యిరువదిరెండవ సర్గమునఁ గలదు.

సూర్యునివలె మెఱయుచున్న రథము సిద్ధము చేసితినని చెప్పెను. ఆరథము వర్ణనార్హ మై యుండెను. ఆరథమును ఖరాసురుఁ డధిష్ఠించెను. ఎల్లరు నాతనిం జుట్టుకొని రక్కసులు నిలిచిరి. ఖరుఁ డారక్కసులు రణసిద్ధులై యుండఁ గాంచి పయనము చేయుఁడని యాజ్ఞాపించెను. వా రాతనియానతి మెయి సక లాయుధములను ధరించి జనస్థానమునుండి బయలువెడలిరి. వారు ముందుగాఁ బోవుచుండ ఖరునిరథము వెనుకఁబోయెను. సారథి వేగముగాఁ దోలఁగా నట్టహాసము చేయుచు శత్రువుల వధింపఁ బోయెను. ఎపుడెపుడు యుద్ధమగునా యనుతలంపున ఖరుఁడు వడిగాఁ బోవుచుండెను.

మహాశయులారా! ఈభాగమున విశేషములు గలవు. పరిశీలింతము.

"తవావమానప్రభవః క్రోధోఽయమతులో మమ,
న శక్యతే ధారయితుం లవణాంభ ఇవోత్థితం."

అని మూలము. ఖరునివాక్కిది. నాకిపుడు కల్గిన యీకోపము నీయవమానజనితమే కాని వేఱుగాదు. దానిని భరింపఁ జాలకయున్నాఁడను. అనఁగా భావమేమి? నీయవమతిరూప మున నీదుష్కృత్యము నన్నుఁ బ్రోత్సహించి మహాకోపమును గల్గించినది. దానిని భరింపఁజాలను. సముద్రము పొంగినట్లు పొంగుచున్నది. నన్ను నిలువనీయదు.

"క్రోధాద్భవతి సమ్మోహస్సమ్మోహాత్స్మృతివిభ్రమః,
స్మృతిభ్రంశాద్బుద్ధినాశో బుద్ధినాశాత్ప్రణశ్యతి." ౬౩
గీత. ౨ అధ్యా.

అను శ్రీకృష్ణవాక్యము ననుసరించి ఖరుని గోపము రూపు మాపఁ జూచుచున్నది. వాఁడు కాలమాసన్నమగుట నిలువు కొనఁజాల ననుచున్నవాఁడు. కర్మ మెంత బలవత్తరమో చూడవచ్చునుగదా. సర్వాపన్మూలకము క్రోధ మనునదియే యిటఁ గలసారము. ఖరుఁ డిపుడు తదనుగుణముగా మాట లాడుచున్నాఁడు.

"న రామం గణయే వీర్యా న్మానుషం క్షీణజీవితం,
ఆత్మదుశ్చరితైః ప్రాణాన్ హతో యోఽద్య విమోక్ష్యతి." 3

అని మూలము. తొలుతనున్న బుద్ధి ఖరునకు నశించినది. ఆయు వంతమొంద నున్నది కదా. కాననే నారాముని లెక్కింప ననుచున్నాఁడు ఇది ప్రాణులకు నైజము. భయహేతువు నిర్భయహేతువుగాఁ దోఁచుట స్వభావము. "ప్రాయస్సమా పన్నవిపత్తికాలే ధియోఽపి పుంసాం మలినా భవంతి" అన్న సూక్తి కలదు కదా. ముందున్నజ్ఞానము క్రోధోల్బణమునఁ గప్పఁబడినది. యుద్ధము కావలయునుగదా. శాంతము పొనుగు పడవలయు. క్రోధాగ్ని ప్రజ్వలింపవలయును. కనుకనే తదను గుణముగా బుద్ధి మార్పునొందుచున్నదని మన మెఱుంగ వలయును.

"బాష్పస్సంప్రియతామేష సంభ్రమశ్చ విముచ్యతాం,
అహం రామం సహ భ్రాత్రా నయామి యమసాదనం." ౪

అను నీనాలుగుశ్లోకములకు విశేషార్థము లేవనఁగా: రాముని జయింపఁజాలను. ఆరాముఁడే నాప్రాణములను బాపఁగలఁడు. ఓక్రూరురాలా! నీయపచారవ్యాపారములచే నాక్షేమము హతమయ్యెను. నాయైశ్వర్యము క్షుణజీవితము నష్టమయ్యెను.

ఇంకం గన్నీరు వదలనేల? త్వరపడుటయేల? నేను సోదరుం గూడి రాముని చెంతకుం బోయెద యమసదనమునకుం గూడం బోవుదును. సంశయమే లేదు. అను నీయర్థము వాల్మీకిపదముల కూర్పువలనం దేలుచున్నదని మహేశ్వరతీర్థులు వ్రాసిరి. ఈ సందర్భమున మనకొక్క విషయము స్పష్టమగుచున్నది. ఆసన్న మరణులకు బుద్ధి మార్పునొందును. భావిఫలానుగుణముగ నయ్యది మారునని భావము. తత్పూర్వమున్న యూహా లన్నియు నపుడు తారుమారగును. కావున మనకు స్వాతంత్ర్యమే లేదనియుం గలదనుకొనుట వెఱ్ఱితనమనియుం దేలుచున్నది. ఈవిషయమును జక్కంగా నెఱింగితిమేని కర్మము బలవత్తరమనియు మనము పరవశులమనియు నెఱుంగం జాలుదుము. ఈజ్ఞానమున దుఃఖము క్రమముగా క్షీణించును. దుఃఖనివృత్తియే కదా భగవత్సేవకు ఫలము. కావున రామాయణమును బఠించునపుడు దానియర్థమును దత్సారమును విమర్శించి గ్రహింపవలయును.

"అగ్రే నిర్యాతు మిచ్ఛామి పౌలస్త్యానాం మహాత్మనాం,
వధార్థం దుర్వినీతస్య రామస్య రణకోవిదః." ౧౭

అని మూలము. లోపల వ్రాసినతావులం గలవిశేషార్థమును గోవిందరాజులు వ్రాయకపోయినను, ఈశ్లోకమున విధిలేక వ్రాసిరి. కావున లోపలియర్థములుకూడ సమంజసములే యని యొప్పినట్లే యెన్నందగును. "పౌలస్త్యానాం వధార్థమితి దైవీ వాక్ భావిసూచనీ" అని గోవిందరాజులు. "దుర్వినీతస్య దుష్టేషు వినీతస్య రామస్యాగ్రే పౌలస్త్యానాం రాక్షసానాం వధార్థం నిర్యాతుమిచ్ఛామీతి సంబంధః" అని మహేశ్వర తీర్థులు. రామునిముందటఁ బులస్త్యవంశజులగు రావణాది

రాక్షసులవధముకొఱకుఁ బ్రయాణము చేయఁ గోరుచున్నాను.
అనునర్థము నిరువురు నంగీకరించిరి దైవవాక్కు ఖరునినోట
నుండి వెడలెనని గోవిందరాజు లంగీకరించినపుడు పెక్కు
తావుల నట్టియర్థము గలదన్న వాదమునకు వారు బదులుపల
కఁజాలరు. ఖరుఁడు శాపవిముక్తికాలము రాగా భావిఫలము
పురికొలుపుచుండఁగా ముందున్న తలంపులు మాని రావణాది
రాక్షసులకుఁ జావు గోర్పఁగోరి నేను ముందుగాఁ బోవు
చున్నాఁడనని పలికెను. అనునదియేకదా దైవీవాక్యమునది.
భగవతి మహాప్రకృతి ప్రోత్సహింపఁగా నతఁడు శ్రీరాముని
మూలమున మృతిగలదని యెఱింగినట్లే పలికెనని మనము
గ్రహించిన నించుకంతయు బాధలేదు. మొత్తముమీఁద మన
కీభాగము పౌరుషమునకన్న దైవమే బలమైనదని బోధించు
చున్నది. కర్మసిద్ధాంతతత్త్వమును విశదీకరించుచున్నది. ఇఁక
నీకథాఫలభూతమగు శ్రీరామప్రవృత్తిని బరికింతము.

ఖరాదుల కనేకదుశ్శకునములు తోఁచుట.

* మహాసేనయు ఖరాదిదానవోత్తములు జనస్థానము
నుండి పయనము కాఁగానే గార్దభవర్ణముగల గొప్ప మేఘ
మాసైన్యముపయి రక్తజలమును గురిసెను. ఖరునిరథము
నకుఁ గట్టియున్న వేగవంతము లగునశ్వములు నడుచునపుడు
మార్గము సమముగానుండి యుండుఁ బూవులు చల్లఁబడి
యున్నను దైవవశమున నేలఁబడినవి. సూర్యునిమండలము
నకుఁ జుట్టును నల్లగను గొసలయం దెఱ్ఱగను జక్రాకారముగ
నున్నకొఱవివలెఁ బరివేషము పొడసూపెను. పెద్దగ్రద్ద

* ఇది యిరువదిమూఁడవసర్గమునఁ గలదు.

బంగరు స్తంభముపైఁ గట్టఁబడినధ్వజము నాక్రమించి నిలిచెను. మాంసముం దినుమృగములు పక్షులును జనస్థానము చెంతఁ జేరి ఘోరధ్వను లొనరించెను. నక్కలు సూర్యున కభిముఖముగా నుండి యమంగళమును దెలుపుచుఁ గూసెను. పగిలినకొండల పిండువలె భయంకరముగా మేఘములు రక్తజలమును గురి యుచు నెల్లయెడల నల్లుకొనెను. చీఁకటి యెల్లతావుల నిండెను. దిగ్విదిక్కులు నదృశ్యములయ్యెను. సాయంకాలము కాకపోయెను. సాంధ్యరాగము తోఁచెను. క్రూరసత్వములు పక్షులు రాపులుఁగులు నక్కలు గ్రద్దలు ఖరున కభిముఖములై భయము రాఁగలదని తెలుపుచుఁ గూయిడెను. యుద్ధము తప్పక గలిగించునవియు భయమును దెలుపునవియు నగునృగాల ములు సేనలయెదుట నోటినుండి నిప్పుకణములు వెడలుచుండఁ గూయసాగెను. సూర్యునకు దగ్గరఁగా నినుపగుదియవంటి నీల వర్ణముగల మనుష్యశరీరము శిరోహీనమై కనఁబడెను. పర్వ కాలము కాకయున్నను రాహువు సూర్యుని గబళించెను. ప్రతికూలవాయువులు విసరసాగెను సూర్యునికాంతి మాసెను. నక్షత్రము లగపడెను. సరస్సులు చేపలు జలపక్షులు జలముల నడంగఁగాఁ దామర లెండిపోవఁగాఁ గాంతిమాయ నొక వింతగాఁ గనంబడియెను. ఆసేనలయందు గాలి లేకున్నను బూడిదరంగుగలధూళి లేచెను. పారావతములు చీచీ కూచి యను పలుకులు కఠినములుగాఁ బలుకసాగెను. కనులకు భీతి గొలుపుచుఁ బిడుగులు పడసాగెను. వనపర్వతములతో భూమి కంపించెను.

ఖరాసురుఁడు రథముపైనుండి గర్జించుచుండఁగా వాని యెడమ భుజము కంపించెను. కంఠరవము తాఱుమాఱి

య్యెను. వాఁడు నాల్గుప్రక్కలఁ జూడఁగాఁ గారణము లేకయే కన్నులనుండి జలము స్రవించెను. వానిశిరస్సునం దొకవింత మార్పు పొడసూపెను. ఇన్నిదుశ్శకునములు తోఁచుచున్నను యుద్ధాభిలాషము నతఁడు మానఁడయ్యెను. ఆయుత్పాతముల సరకుచేయక నవ్వుచు రాక్షసులం గని యీయుత్పాతముల నే నించుకంతయు లెక్కింపను. నాకుఁ గోపము పొడసూపిన యెడల నానిశాతమార్గణములు నక్షత్రములఁ గూల్పఁగలవు. మృత్యువునకు మృతిని గూర్పఁజాలుదును. వాడిబాణములు వైచి గరువమున విఱ్ఱీఁగురామలక్ష్మణులఁ జంపక మరలి రాను. నాతోఁబుట్టువు చుప్పనాతి వారిరక్తము త్రావి తన వాంఛను దీర్చుకొనుఁగాక. ఆమెమూలమునఁగదా వారలకుఁ గష్టములు గలిగెను. ఇంతదనుక నాకెందు నపజయము కల్గినదే లేదు. ఇది మీకుం గ్రొత్తది కాదుకదా. నే ననృతమాడ లేదు. కోపించితినేని నే నైరావతముపైనున్న వజ్రిని వధింపఁ జాలుదును. ఇఁకఁ దుచ్ఛమానవు లగువారిమాట యేటికి? వా రామాటలకు మృత్యువశమున నున్నవారలౌట సంతోషించిరి.

దేవతలు మునులు లోనగువారు యుద్ధమును జూడఁ గోరి యచ్చోటికి వచ్చిరి. దేవర్షులెల్లరు నొక్కటిగాఁ గూడి పరస్పరము గోవులకు బ్రాహ్మణులకు లోకహితముగోరు మహాత్ములకు శుభమగునుగాక. చక్రపాణి విష్ణువు రణమున నసురుల జయించినరీతి రామమూర్తి పౌలస్త్యుల నందఱ జయించుంగాక. అని చెప్పుకొనిరి. వారెల్లరు విమానారూఢులై గోబ్రాహ్మణులకు మేలు గలుగుఁగాక యనుమొదలగుమాటలు చెప్పుకొనుచు నాయురంతమును గాంచనున్న యారక్కసులం గాంచిరి.

ఖరుఁ డంత రథముపై నుండి సేనలు కొలువఁగా ననికి నడచెను. సేనలు వెడలెను. శ్యేనగామియుఁ, బృథుగ్రీవుఁడు, యజ్ఞశత్రుఁడు, విహంగముఁడు, దుర్జయుఁడు, కరవీరాక్షుఁడు, పరుషుఁడు, కాలకార్ముకుఁడు, మేఘమాలియు, మహామాలియు, సర్పముఖుఁడు, రుధిరాశనుఁడు ననునీద్వాదశసంఖ్యగలమహారాక్షసులు ఖరునిం జుట్టుముట్టి సేవించుచు నడచిరి. మహాకపాలి, స్థూలాక్షుఁడు, ప్రమాథియుఁ, త్రిశిరుఁడు ననునలువురు సేనాపతులు దూషణుని బరివేష్టించి ప్రయాణము సాగించిరి. మహారాక్షసులు వారెల్లఁ గుజాదిగ్రహములు చంద్రసూర్యులం బొందునట్లు శ్రీరామలక్ష్మణులకడకుం బోయిరి.

మహామతులారా! ఈభాగమున నేమి కలదనరాదు. అనేకముఖ్యవిషయము లిందుఁ గలవు. వానిం బరికింతము.

"కాలోఽస్మి లోకక్షయకృత్ప్రవృద్ధో
లోకాన్ సమాహర్తు మిహ ప్రవృత్తః,
ఋతేఽపి త్వాం న భవిష్యంతి సర్వే
యేఽవస్థితాః ప్రత్యనీకేషు యోధాః. 32
తస్మాత్త్వ ముత్తిష్ఠ యశో లభస్వ
జిత్వా శత్రూన్ భుంక్ష్వ రాజ్యం సమృద్ధం,
మయైవైతే నిహతాః పూర్వమేవ
నిమిత్తమాత్రం భవ సవ్యసాచిన్. 33
ద్రోణం చ భీష్మం చ జయద్రథం చ
కర్ణం తథాన్యానపి యోధవీరాన్,
మయా హతాంస్త్వం జహి మా వ్యథిష్ఠా
యుధ్యస్వ జేతాసి రణే సపత్నాన్." 34. గీత. ౧౧ అధ్యా.

అను నీభగవద్వాక్యములు సత్యములు కదా. వారివారికర్మముల ననుసరించి యాయాఫలముల నాయారూపముల భగవంతుఁడే వారికిఁ గల్గించుచుండును. సుఫలదుష్ఫలములకు నొరులు కర్తలు గారు. తమకుఁ దమరే కర్తలు. ఇతరులు నిమిత్తమాత్రముగ నుందురు. ప్రాకృతులు వారిమూలమున నాదుష్ఫలములు తమకుఁ గల్గినవని భావించి వారిని దూషించి మరల నట్టిఫలములనే వారలకుం గల్గింపఁబూనుదురు. అప్రాకృతులు కర్మములతత్త్వ మెఱుంగుదురుగాన నొరుల దూఱక విశేషించి వారలం బొగడుదురు. పండితపామరులకుం గలభేద మీయదియే. కర్మఫలముల నాభగవంతుఁడే కల్గించువాఁడు. ప్రకృత మీసిద్ధాంతమును సమన్వయము చేయుదము భగవంతుఁడు ఖరాదులగుదానవులకు శాపవిముక్తిని బ్రసాదింపనెంచెను. శ్రీరామరూపమున నిలిచెను. శూర్పణఖ యించుక కారణభూతురాలయ్యెను. ఆమెమాటలకు వారు లోఁబడిరి. వారికర్మము క్రోధమును గల్గించెను. దానిచే వారెల్ల నొడలు తెలిసికొనఁజాలకపోయిరి. భావిఫలమును శకునములు తెలుపు నను విషయ మిందుఁ గలదు. కర్మము బలవత్తరముగ నుండఁగా నెన్నిదుశ్శకునము లైనను బ్రాణులు వానిని లెక్కింపరు. అదృశ్యపాశము లవ్వారిని లాగుచుండును. మృత్యువు చెంతకే వారు లాగఁబడుదురు. పరవశులుగావున స్వబుద్ధిబలముపై వా రాధారపడియుండఁజాలరు. లక్షణములు గురూపదేశములు మిత్రహితవాక్కులు వారికి వెగటుగా నవుడు తోఁచును. జ్ఞాని యొక్కనికే అట్టితరుణముల శాంతి నెలకొనును. కాని యాతఁడు కూడఁ గర్మబద్ధుఁడే, కాని సుఖదుఃఖములు సమము

లుగా భావించువాఁడు కానఁ గష్టములయందు దుఃఖింపక దానిని సుఖముగానే యనుభవించును.

"యస్య సర్వే సమారంభాః కామసంకల్పవర్జితాః,
జ్ఞానాగ్నిదగ్ధకర్మాణం తమాహుః పండితం బుధాః. ౧౯
త్యక్త్వా కర్మఫలాసంగం నిత్యతృప్తో నిరాశ్రయః,
కర్మణ్యభిప్రవృత్తోఽపి నైవ కించిత్కరోతి సః." ౨౦. గీత. ౪ అధ్యా.

అను నీగీతావాక్యముల ననుసరించి తత్త్వవేత్త యుండి భగవదనుగ్రహమునకుఁ బాత్రుఁడగును. సామాన్యు లట్లుగాక పలువిధముల వెతలఁ గుడుతురు. ప్రకృత మనుసరింతము.

"జనస్థానసమీపే తు సమాగమ్య ఖరస్వనాః,
విస్వరాన్ వివిధాం శ్చక్రుర్మాంసాదా మృగపక్షిణః. ౫
వ్యాజహ్రుశ్చ ప్రదీప్తాయాం దిశి వై భైరవస్వనం,
అశివం యాతుధానానాం శివా ఘోరా మహాస్వనాః." ౬

అని మూలము. మృగపక్షిజాతులలోఁగూడ మాంసభక్షణము చేయునవి క్రూరములేయని యీరామాయణము తెలుపుచున్నది. మీమాంసము మాకాహారము కాఁగలదు. త్వరగఁ బొందు. అని రాక్షసుల నవి ప్రోత్సహించుచున్నవని మన మూహింపవలయు. సూర్యుఁడున్నదిక్కును జూచుచు ధ్వనిచేయు క్రూరమృగపక్షు లశుభఫలమునే తెలుపుననికదా దీని నుండి మనము గ్రహింపవలయును. ఇందొకవిచిత్రము కలదు. పరికింపుఁడు.

"ప్రభిన్నగిరిసంకాశాస్తోయశోణితధారిణః,
ఆకాశం తదనాకాశం చక్రుర్భీమా వలాహకాః. ౭
బభూవ తిమిరం ఘోరముద్ధతం రోమహర్షణం,
దిశో వా విదిశో వాపి న చ వ్యక్తం చకాశిరే. ౮

క్షతజార్ద్రసవర్ణాభా సంధ్యాకాలం వినా బభౌ,
ఖరస్యాభిముఖా నేదుస్తదా ఘోరమృగాః ఖగాః. ౯
కబంధః పరిఘాభాసో దృశ్యతే భాస్కరాంతికే. ౧౧
జగ్రాహ సూర్యం స్వర్భానురపర్వణి మహాగ్రహః,
ప్రవాతి మారుతశ్శీఘ్రం నిష్ప్రభోఽభూద్దివాకరః. ౧౨
ఉత్పేతుశ్చ వినా రాత్రిం తారాః ఖద్యోతసప్రభాః,

అను నీమూలలము లొకదానికి నింకొకండు విసంవాదములుగా నున్నవి. ఆకాశమంతట మేఘము లావరించెను. అంధకార బంధురముగా నాకాలముండెను. దిక్కులు తెలియకయుండెను. సంధ్యాకాలముననుండు రక్తకాంతి వ్యాపించెను. సూర్యుని చెంత శిరస్సులేని దేహముకనఁబడెను. గాలిగాఢముగావీచెను. సూర్యుఁడు కాంతి హీనుఁడయ్యెను. ఈగుఱుతు లెట్లు కల్గును? ఒకదానికింకొకటి విరోధముకదా. అని ప్రశ్నించువా రుందురు. క్షణకాల మంధకారము. క్షణకాలము రవిప్రకాశము. రవంత సేపు మేఘాడంబరము కలిగెనని మనము గ్రహించినయెడల మనకీచిక్కులుకలుగవు. ఉత్పాతములు క్షణకాలముండునవియే గాని నెలలకొలఁదిగ నుండవుకదా. అర్థము గ్రహించుటలో నీభేదము కనంబడును. ఎల్లతావుల నిందుఁ గలవిషయ మేమి యని పరికింపవలయుఁగాని యెట్లుగా నిందాక్షేపింపవచ్చునా యని పరికింపరాదు. దోషజ్ఞుఁడు కావలయునుగాని దోషైక దృక్కు గారాదు. పున్నమ అమవస కాకపోయినను రాహువు సూర్యుని మ్రింగెననువిషయ మిందుఁగలదు. గ్రహణమనఁగా రాహుకేతువు లను నిరువురు రక్కసులు చంద్రసూర్యుల మ్రింగుదురని పురాణమున గాథలు కలవు పర్వములుకాని యపుడు వారికి వీరిపైఁగోపమేలరాదో తెలియరాదు. పామరు

లకు గ్రహణకాలములయందు సూర్యచంద్రగ్రహములఁగూర్చి ప్రార్థింపవలయు నను విషయమును బోధించుటకే యీ విషయము కల్పింపఁబడినది. అంతియకాని గ్రహణతత్త్వము వారలకుఁ దెలియక కాదు.

"ఛాదకో భాస్కరస్యేందు రధస్థో ఘనవద్భవేత్,
భూచ్ఛాయాం ప్రాఙ్ముఖశ్చంద్రో విశత్యస్య భవేదసౌ."

అని సూర్యసిద్ధాంతము తెలుపుచున్నది.

"ఛాదకః పృథురతస్తతో విధో రర్ధఖండితతనోర్విషాణయోః,
కుంఠితా చ మహతీ స్థితిర్యతో లక్ష్యతే హరిణలక్షణగ్రహే. ౭
అర్ధఖండితతనోర్విషాణయో స్తీక్ష్ణతా భవతి తీక్ష్ణదీధితేః,
స్యాత్స్థితిర్లఘుతరో లఘుః పృథక్ ఛాదకో దినకృతోఽవగమ్యతే. ౮
దిగ్దేశకాలావరణాదిభేదా న్నచ్ఛాదకో రాహురితి బ్రువంతి,
యన్మానినః కేవలగోలవిద్యా స్తత్సంహితా వేదపురాణబాహ్యం. ౯
రాహుః కుభామండలగశ్శశాంకం శశాంకగశ్ఛాదయతీ న బింబం,
తమోమయశ్శంభువరప్రదానా త్సర్వాగమానామవిరుద్ధమేతత్." ౧౦

సిద్ధాంతశిరోమణి. గోళాధ్యాయము.

అని ఖగోళశాస్త్రము తెల్పుచున్నది. పురాణములయందు దీనికి విరుద్ధముగా నుండనేల? అనరాదు. "కథాచ్ఛలేన బాలానాం నీతిస్తదిహ కథ్యతే" అన్నయట్లు పురాణములు విషయము కథారూపముగాఁ దెలుపుచుండును. కాని పురాణకర్తల కీవిషయము తెలియదనుట మహాపచారము. గ్రహణకాలముల రవిచంద్రబింబములను జూడరాదనియు నియతుఁడై మంత్రముల నుపాసింపవలయుననియుఁ బురాణములు హెచ్చరించుచుండును. అట్టికాలముల నుపాసకునకు ధ్యాననిష్ఠనొందు

టయే విధి. గ్రహణము చూడరాదనుటకుఁ గారణముగా సర్పము మ్రింగును. వారు శ్రమంపడుదురు కానఁ జూడ రాదని కల్పింపఁబడినది. ఇంతమాత్ర మాలోచింపక మనము పురాణముల నిందించుట పొరపాటు గాక మఱేమగును? రంధ్రాన్వేషణమునకుఁ బ్రయత్నించు టుత్తమస్వభావము కాదు.

"తాన్ సమీక్ష్య మహోత్పాతానుత్థితాన్ రోమహర్షణాన్,
అబ్రవీద్రాక్షసాన్ సర్వాన్ ప్రహసన్ స ఖర స్తదా." ౧౭

అని మూలము. అవి యుత్పాతము లనఁగాఁ బీడాకరములని యెఱింగియు ఖరుఁడు నవ్వుచు నిట్లు పలికెను. ఖరున కవి శుభకరములే. తుచ్ఛశరీరము నశించి యుత్తమశరీరము రానున్నది. కనుకనే వాఁడు నవ్వెను. ఆగామిఫలముల ననుస రించి స్వభావము మాఱుచుండునుగదా. భావిఫల మత్యుత్త మము. భగవత్సందర్శనము కానున్నది. వారియెదుట మరణము సంభవింపఁబోవుచున్నది.

"అంతకాలే చ మామేవ స్మరన్ ముక్త్వా కళేబరం,
యః ప్రయాతి స మద్భావం యాతి నాస్త్యత్ర సంశయః. ౫
యం యం వాపి స్మరన్ భావం త్యజత్యంతే కళేబరం,
తం తమేవేతి కౌంతేయ సదా తద్భావభావితః. ౬. గీత. ౮ అధ్యా.

అన్న భగవద్వాక్యము వృథ గాదుకదా. భగవంతుని గన్ను లారఁ గాంచుచునే ప్రాణము వదలఁజాలుభాగ్యము రానై యున్నది. వాఁ డానందించుకాలమే యది కావుననే 'ప్రహసన్' అని మహాకవి ప్రయోగించి ధన్యుఁడయ్యెను.

"రాఘవం త్వం బలోత్సిక్తం భ్రాతరం చాస్య లక్ష్మణం,
అహత్వా సాయకైస్తీక్ష్ణైర్నోపావర్తితుముత్సహే." ౨౦

అని మూలము "వస్తుతస్తు. అహత్వా నోపావర్తితుముత్సహే ఇత్యనేన హత్వైవోపావర్తితు ముత్సహే ఇత్యభిప్రాయః. హంతు మసమర్థః. అతో నోపావర్తత ఇతి వ్యజ్యతే." అని మహేశ్వరతీర్థులు. భగవంతు నెఱుంగక మాటలాడ నసంగా భగవంతుని జక్కఁగా నెఱింగి మరలుదునని భావము.

"నను రామస్య అమానుషచరిత్రం జ్ఞాత్వా యుద్ధాగమన [illegible] స్వస్య దుర్నిమిత్తాని దృష్ట్వా చ ఖరో నిర్భీకః ప్రవృత్తః [illegible] శంకాయా ముచ్యతే. పురా తు యాజ్ఞవల్క్యసుతాశ్శిష్యాః శప్తాః [illegible] గృహీతాః రాక్షసత్వమోక్షాయ. తే చ ఖరదూషణత్రిశిరసః [illegible] తచ్ఛాపనివృత్త్యర్థం శివస్త్రిగుణాత్మకే రామే స్వాంశం [illegible] న్యవేశయత్. తస్మా చ్ఛాపనివృత్తి ర్భవిష్యతీతి. తద్వ్యాసనావశాత్ [illegible] జాత ఇత్యవిరోధః. శేషధర్మస్థభీష్మయుధిష్ఠిరసంవాదకోశగ్రంథే [illegible]" అని టీక. ఈకథ ముందే వ్రాసితిని. ఖరాదిసంహారకాలమునందు శంకరుఁడు స్వాంశమును రామునియందుఁ బ్రవేశింపఁజేసెను. అద్దానిచే శాపవిముక్తి యగునని. ఈటీక యాశయము.

"ఆదావభూచ్ఛతధృతీ రజసాస్య సర్గే
విష్ణుస్స్థితౌ క్రతుపతిర్ద్విజధర్మసేతుః,
రుద్రోఽప్యయాయ తమసా పురుషస్స ఆద్య
ఇత్యుద్భవస్థితిలయాస్సతతం ప్రజాసు."

భాగ. ౧౧ స్కం. ౪ అధ్యా.

"యోఽసృజద్దక్షిణాదంగా ద్బ్రహ్మాణం లోకసంభవం,
వామపార్శ్వా త్తథా విష్ణుం లోకరక్షార్థ మీశ్వరం. ౩౫౧

యుగాంతే చైవ సంప్రాప్తే రుద్రమీశోఽసృజత్ప్రభుః." ౩౫౭
అనుశాస. పర్వ. ౧౪ అధ్యా.

"త్రయాణామేకభావానాం యో న పశ్యతి వై భిదాం,
సర్వభూతాత్మనాం బ్రహ్మన్ స శాంతి మధిగచ్ఛతి." ౫౪
భాగ. ౪ స్కం. ౭ అధ్యా.

"స ఏష రుద్రభక్తశ్చ కేశవో రుద్రసంభవః,
సర్వరూపం భవం జ్ఞాత్వా లింగమర్చయతి ప్రభుః." ౯౭
ద్రోణ పర్వ. ౨౦౨ అధ్యా.

అను నీమొదలగు ప్రమాణముల ననుసరించి శివకేశవబ్రహ్మల కభేదము. వీరు మూవు రస్వతంత్రులు. వీరు భగవదంశములే. ప్రకృతివశంగతులు. కనుకనే యొకరిచ్చినవరము నింకొకరు పాలింతురు. ఖరాసురునివధకాలమున శ్రీరామునియందు శంకరునంశము ప్రవేశించెననఁగా శ్రీరాముఁడు తమోగుణప్రధానుఁడుగా నపుడుండెనని భావము. ఇంతమాత్ర మర్థము మనము గ్రహింపఁజాలక పోయినచో మనకు భగవంతుఁడొసంగినబుద్ధి నిరుపయోగ మనవలసినదే. మధ్వవైష్ణవు లిద్దానిం గాంచి యెగిరిపడుదురేమోగాని మతిమంతు లానందింపక మానరు. శ్రీకృష్ణుఁడు శివభక్తుఁడు. శివుఁడు హరిభక్తుఁడు. అని వారివాక్కులనుండియే స్పష్టమయ్యెడిని. ఇరువురకభేదమే యనియుఁ దేలెడిని. భేదము కల్పించువారు మూఢులనియు వారిమాటలనుండియే స్పష్టమగుచున్నది. ఇట్టు లుండఁగా మధ్వవైష్ణవు లులికిపడనేల? శ్రీభాగవతము విష్ణుపురాణము మహాభారతము హరివంశములోనగు గ్రంథములన్నియు నొక్కవిధముగా శివవిష్ణ్వభేదమునే తెలుపుచున్నవి కనుక

శ్రీరామునియందు శివుఁడాత్మాంశమును ఖరాదులవధించు కాలమునఁ బ్రవేశపెట్టె ననువిషయమున ననుమానింపఁదగిన దేదియుఁ గానరాదు.

"సకామా భగినీ మేఽస్తు పీత్వా తు రుధిరం తయోః,
యన్నిమిత్తస్తు రామస్య లక్ష్మణస్య విపర్యయః." ౨౨

అని మూలము.

"యా శూర్పణఖా నిమిత్తం యస్య విపర్యయస్య స తథోక్తః. విపర్యయో నాశః. సా భగినీ యన్నిమిత్త ఇతి. వస్తుతస్తు రామస్య లక్ష్మణస్య చ జయ ఇతి శేషః. మే మమవిపర్యయః నాశశ్చ యన్నిమిత్తః యా శూర్పణఖా నిమిత్తం యస్య సః సా భగినీ తయోస్తాభ్యాం మృతస్య మమేతి శేషః. రుధిరం పీత్వా సకామాస్తు."

అని మహేశ్వరతీర్థులు. నామరణమునకు నేశూర్పణఖ కారణభూతురాలగునో యామె శ్రీరామలక్ష్మణులు జయింపఁగా సఫలమనోరథ యగును. అని ఖరుని భావము. ఈభావము సుసంగతమే యనుటకుమున్ను చూపిన యుదాహరణములే చాలును. దీనిఫలము రాఁగలశ్లోకమునఁ దేలెడిని.

"న క్వచిత్ప్రాప్తపూర్వో మే సంయుగేషు పరాజయః,
యుష్మాకమేతత్ప్రత్యక్షం నానృతం కథయామ్యహం." ౨౩

అని మూలము. ఖరాసురుఁ డిందుమూలమున స్వాభిప్రాయమును విశదీకరించెను. సైనికులారా! యుద్ధములయం దెప్పుడుగాని నాకుఁ బరాజయము పూర్వము కలుగలేదనుమాట మీరెఱింగినదియే కదా. నే ననృతము వచింపను. అనఁగా భావమేమి? ఇంతకుముం దెన్నఁడు యుద్ధములయందు నాకుఁ బరాజయము కల్గినది లేదు. ఇపుడేమో యనియే కదా యా ఖరునిభావము. ఇంకను బరికింపుఁడు.

"దేవరాజమపి క్రుద్ధో మత్తైరావతయాయినం,
వజ్రహస్తం రణే హన్యాం కిం పునస్తౌ కుమానుషౌ." ౨౪

అని మూలము. కుమానుషౌ = నీచమానవులనునది ప్రాతీతికార్థము. వాస్తవార్థము. కు=భూమియందు మానుషౌ=మనుష్యులుగా నవతరించినవారని యర్థము. అవతారపురుషులని యర్థమయ్యెను గదా. ఖరుఁ డిట్లు రెండర్థములుగా మాటలాడెనా యనరాదు. పదములకూర్పునుబట్టి యూహింపవలసి యున్నది. భావికర్మప్రచోదితుఁ డగునరుఁడు పలుకు టసంగతము కాదు.

"సమీయుశ్చ మహాత్మానో యుద్ధదర్శనకాంక్షిణః. ౨౬
ఋషయో దేవగంధర్వాస్సిద్ధాశ్చ సహ చారణైః,
సమేత్య చోచుస్సహితా స్తేఽన్యోన్యం పుణ్యకర్మణః. ౨౭
స్వస్తి గోబ్రాహ్మణేభ్యోఽస్తు లోకానాం యేఽభిసంగతాః,
జయతాం రాఘవస్సంఖ్యే పౌలస్త్యాన్ రజనీచరాన్. ౨౮
చక్రహస్తో యథా యుద్ధే సర్వానసురపుంగవాన్,
ఏతచ్చాన్యచ్చ బహుశో బ్రువాణా పరమర్షయః. ౨౯
జాతకౌతూహలా స్తత్ర విమానస్థాశ్చ దేవతాః,
దదృశుర్వాహినీం తేషాం రాక్షసానాం గతాయుషాం." ౩౦

అని మూలము. ఇందు విశేషాంశ మొక్కఁడు కలదు. "జయతాం జయతు. ఆర్షమాత్మనేపదమ్." అని గోవిందరాజులు. ఋషులప్రయోగమనఁగాఁ దప్పులేదని యాభావము. "ప్రమాదో ధీమతామపి" అనుట యింతకన్న మిన్నయని యెన్నువాఁడను. "సమేత్య చోచుస్సహితా స్తేఽన్యోన్యం" అనుటంజేసి మునులు దేవతాదులు విమానముపై నుండిరనియేకదా భావము. క్రింద మునులు పైన దేవగంధ

శ్వాదు లుండిన మాటలాడు టెట్లు? మును లెందులకో దేవ లోకమునకుంబోయియుండి దేవతలంగూడి వచ్చియుందురను కొనవలయును. గోవులకు బ్రాహ్మణులకు లోకముల కుప కారముచేయు మహాత్ములకును మేలు కలుగునుగాక. అనఁగా రాక్షసభయము నశించి శాంతి నెలకొనుఁగాక యని కోరిరి. తక్కినవారికి నమంగళముం గోరిరా యనరాదు. "గోబ్రాహ్మణేభ్యశ్శుభమస్తు నిత్యమ్." అను పెద్దలవాక్యము పక్షపాత మును సూచింపలేదా యని ప్రశ్నింపరాదు. 'గోమానవేభ్యః' అనిన బాగుండునుగదా యనియు నడుగరాదు.

"స్వస్తి ప్రజాభ్యః పరిపాలయంతాం
న్యాయ్యేన మార్గేణ మహీం మహీంద్రాః,
గోబ్రాహ్మణేభ్యశ్శుభమస్తు నిత్యం
లోకాస్సమస్తాస్సుఖినో భవంతు."

అనునదియే ప్రాచీనులవాక్యము. దీనియర్థమేమని విమర్శింపక పక్షపాతము కదా యనరాదు. గోవులకొఅకు బ్రాహ్మణుల కొఅకు నిరంతరము శుభము కలుగుఁగాక అని యందఱు కోరవలెననియే వాక్యసారము. సమస్తా లోకాః తక్కినవారం దఱు సుఖవంతులుగా నుందురుగాక. అనియుఁ గోరవలయు ననియేకదా దీనితాత్పర్యము. విమర్శింపుఁడు. "శోభత ఇతి శుభం. శుభ శోభనే" అని ధాత్వర్థము. ఒప్పెడునది యని దానియర్థము. 'శుభ దీప్తౌ' అనియు ధాత్వర్థము కలదు. ప్రకాశము కలదని భావము. గోవులకు బ్రాహ్మణులకు శాంతమే యొప్పుఁగాక యని భావము. పశుజాతిలో గోవులకు మానవజాతిలో బ్రాహ్మణులకు శాంత మొప్పియుండవలయు నని భావము. దీప్తి యనునది శాంతమూలకమని భావము.

సుఖమనఁగా "సుఖయతీతి సుఖం. ఆత్మవృత్తిగుణవిశేషః" అని తర్కమతము. 'మనసో ధర్మః' అని వైదాంతికులు. తర్కమతమునందు "జగతాం కామ్యం ధర్మజన్యమిదమ్. సుఖం తు జగతామేవ కామ్యం ధర్మేణ జన్యతే, అధర్మజన్యం దుఃఖం స్యాత్ప్రతికూలం న చేతసామ్. మనోగ్రాహ్యం సుఖం దుఃఖమిచ్ఛాద్వేషౌ మతిః కృతిః." అని శబ్దకల్పద్రుమము. "శోభనాని ఖానీంద్రియాణ్యస్మిన్నితి సుఖమ్." ఇంద్రియముల నాప్యాయనము చేయునది. పదప్రయోగ మెంత చక్కఁగా నున్నదో యూహింపుఁడు.

"విప్రాణాం జ్ఞానతో జ్యైష్ఠ్యం క్షత్రియాణాం తు వీర్యతః,
వైశ్యానాం ధాన్యధనతశ్శూద్రాణామేవ జన్మతః." ౧౫౫

మను. ౨ అధ్యా.

అని మనుస్మృతి విప్రులకు జ్ఞానమువలననే పెద్దతనమని తెలుపుచున్నది. జ్ఞానము శాంతిమూలకము. తేజస్సు జ్ఞానమూలకము. 'బ్రహ్మతేజో బలం బల'మ్మనుసూక్తి ప్రసిద్ధమే కదా. పౌరుషప్రధానులు కారాదనికదా దీనిభావము. తక్కినవారలు "సుఖినో భవంతు" ఇంద్రియసుఖము ప్రధానముగా నొందుదురుగాక యని యాశీర్వాదము. బ్రాహ్మణులకు సుఖమే వలదనియు నితరులకు జ్ఞానమే పనికిరాదనియు దీనితాత్పర్యము కాదు. సామాన్యధర్మమునే యిది తెలుపును. ఇంతయర్థముగల యీప్రాక్తనవాక్యము నీకాలపువా రోర్వఁజాలక మార్పులచే నింపిరి. 'గోబ్రాహ్మణేభ్యః' అనుచోట 'గోభ్యః బ్రాహ్మణేభ్యః అబ్రాహ్మణేభ్యః' అనియు పదవిభాగము చేయవచ్చును. ఎల్లరకు నను నర్థముకూడ నందే కలదు. 'గోసజ్జనేభ్యః' అని మార్చిన

పక్షమున 'గోభ్యస్సజ్జనేభ్యః అసజ్జనేభ్యః' అనియుఁ జెప్ప వచ్చునే. అపుడీవాంఛ దుర్వ్యయముచేసిన ట్లగునుగదా. ప్రాచీనుల కిట్టిదుష్పక్షపాతము లేదు. వారివాక్యములఁ గల యర్థమును గనుఁగొనఁజాలని మనకే యిట్టి పట్టిపక్షపాతము లుండును. మఱియు దేవతలు ఋషులు వచ్చుచున్న రక్కసులు గతాయుషులని తెలిసికొనిరి. భగవంతుని మహత్త్వ మెఱుంగుదురు గావున వారింకఁ బొలియుటకే వచ్చుచున్నారని యెఱింగిరని భావము. తేజోవిశేషమున మహర్షులు భావికర్మ ఫలములఁ గనుఁగొనఁగలరు. విష్ణు వెట్లు రాక్షసులం జంపెనో యట్లే యీరాముఁడు ఖరాదులం జంపుఁగాక యని కోరుటం జేసి శ్రీరామునియందుఁ త్రిమూర్తుల ప్రధానగుణములగు సత్వరజస్తమస్సులు ప్రధానములుగా నెలకొనియున్నవని యేర్పడును. లేకున్న విష్ణువే రాముఁడైనపు డీకోరిక లెందులకు?

"సా భీమవేగా సమరాభికామా మహాబలా రాక్షసవీరసేనా,
తౌ రాజపుత్రౌ సహసాభ్యుపేతామాలాగ్రహాణామివ చంద్రసూర్యౌ" 3 ౫

అని మూలము. అంగారకాదిగ్రహములగుంపు చంద్రసూర్యుల నొందినట్లు రక్కసులసేన శ్రీరామలక్ష్మణులుండు తావును జేరెనని వాక్యగతార్థము. కుజాదిగ్రహములు చంద్రసూర్యులచెంతకుం బోవఁగాఁ గాంతిహీనము లగును. వారి తేజస్సుముం దివి ప్రకాశింపక యడంగునని భావము. అట్లే ఖరుని వాహిని రామచంద్రుని లక్ష్మణుని జేరఁగనే తేజోవిహీనమగుటయే కాని క్షణమైన నిలువఁజాలదని తాత్పర్యము. గమ్యస్థానమును జేరినఖరాదులు వారిబలముకూడ శ్రీరామ తేజోవిశేషమున నైక్యముకావలసిన మహాయోగ మున్నం

దున వారెల్లరు కృతకృత్యులే యనవలయును. భగవంతుఁడే కదా యెల్లరకు సత్యమగు ప్రాప్యస్థానము. దానినే పొందిరి. కనుక సఫలవాంఛితులు శాపనిర్ముక్తులు నగుదురని మన మెన్నవలయును. అధ్యాత్మరామాయణమున నీభాగమున విశేషమేమియు లేదు. ఇఁక శ్రీరామమహత్త్వమును బరికించి యానందింతము.

శ్రీరాముఁడు జయనిమిత్తములం గాంచి యుద్ధమున కాయత్తపడుట.

*ఖరాదులు రామునాశ్రమముకడకు వచ్చుచుండఁగా రాముఁడు సౌమిత్రియు మున్ను చెప్పఁబడినయుత్పాతములనే చూచిరి. దుష్ఫలదములగు నాదుర్నిమిత్తములం గని లక్ష్మణునితో రాక్షసనాశార్థము భూతవ్రాతనాశార్థముగా నీ గొప్పదుర్నిమిత్తములు కనఁబడుచున్నవి. చూడుము. గార్దభవర్ణము రక్తజలము గలిగిన యీమేఘము లెల్లకడల నావరించినవి. నాయాయుధము లెల్ల ధూమము వెడలఁగా సంగరమునే వాంఛించుచున్నవి. నాధనుస్సులు యుద్ధోత్సాహమును గనఁబఱచుచు మెఱయుచున్నవి. ఇపుడు ధ్వనులు చేయు వనపక్షులను బరికింపఁగా ముందు మనకు భయము ప్రాణసంశయము గలుగునని తోఁచెడిని. గొప్పసంగరము మాత్రము సాగును. నిస్సంశయము. నాదక్షిణబాహువు పెక్కుసారులు కంపించుటంబట్టి యాలోచింపఁగా నీయుద్ధము తేటపడినది. ఇఁక వేగమ మనకు జయము శత్రువులకుఁ బరాజయము తప్పక కలుగును. లక్ష్మణా ! నీమోము జూడఁ గాంతి

* ఇది యిరువదినాల్గవ సర్గమునఁ గలదు.

వెలయ సుప్రసన్నముగానున్నది. యుద్ధసమయమున నెవ్వరి మోము కాంతిశూన్యమగునో వారికిఁ బ్రాణహాని సిద్ధము. రాక్షసులసింహనాదములు ఘోరమగునవి భీతిని [illegible] ఇవిగో వినవచ్చుచున్నవి. ఆపదవచ్చునని భయము [illegible] శుభము గోరువాఁడును, బండితుఁడును నగువాఁ డాపద రాకముందే ప్రతీకారము చేయవలయును. కావున నీవు ధను ర్బాణములు ధరించి జానకిం దోడుకొని [illegible] మగు దుర్గమగుహం బ్రవేశించి కాపాడుచుండుము. నా మాటకు నీవు బదులు పలుకకుము. నా పాదములతోడు. ఆల సింపకుము. త్వరగఁ బొమ్ము. శూరుఁడవు, బలవంతుఁడవు నగు నీ వీదానవుల నెల్లరఁ జంపఁజాలుదువు. [illegible] కాని నేనే వీరినెల్లఁ జంపం దలంచియున్నాఁడను.

అనఁగా లక్ష్మణుఁడు శ్రీరామునితోఁగూడ [illegible] ధను శ్శరములఁ దాల్చి దుర్గమగుహం బొచ్చెను. అప్పుడు శ్రీ రాముఁ డాహా సమంజసమగు నుపాయముతోఁ [illegible] నాయానతి నొనరించినాఁడు. అని దివ్యకవచముఁ [illegible] యయ్యది యగ్నివలె మెఱయుచుండఁగా [illegible] ధూమములేక మండునగ్నివలె వెలుంగుచుండెను. [illegible] సనమును శరములను గ్రహించి జ్యాలతఁ గాఘోషమున దిక్కులఁ బ్రతిధ్వనింపఁజేయుచు నుండెను. అంతట మహర్షులు దేవగంధర్వాదులు వచ్చి యచ్చట [illegible] త్రిలోకములఁగల పుణ్యాత్ములందఱు నచ్చోఁ గూడి గోవులకు బ్రాహ్మణులకు లోకోపకారకులకు మంగళమగుఁగాక. దానవ సులను విష్ణువు జయించినట్లు శ్రీరాముఁడు పౌలస్త్యులగు రాక్షసుల నందఱ జయించుఁగాక. అని [illegible]

జెప్పుకొనుచుండిరి. వారు పరస్పరము "క్రూరకర్ములగు రాక్షసులు పదునాలుగు వేలసంఖ్యగా నున్నారు. ధర్మచిత్తుఁడు శ్రీరాముఁ డొక్కఁడే. సంగర మెట్లు సాగునో" అని మెల్లఁగాఁ జెప్పుకొనిరి. దేవత్వమునొందిన రాజర్షులు సిద్ధులు బ్రహ్మర్షులు లోనగువారు తమసాధనములతో విమానారూఢులై సంగరమును జూడ నంబరమున నుండిరి. అత్తఱి నత్యంత తేజస్సమాక్రాంతి మెఱయుచు యుద్ధాగ్రముననుండు శ్రీరాముని గని భూతజాలములు భయంపడినవి. ఇతరులకుఁ గష్ట మించుకయేఁ గల్గింపని శ్రీరాము నసదృశాకార మాతరుణమున మహాత్ముఁ డగురుద్రుఁడు క్రుద్ధుఁడై యుండునపు డుండు నట్టి రూపమువలె మహాభయంకరముగాఁ గనంబడుచుండెను. మింటనుండు దేవతలు మునులు మాటలాడుకొనుచుండునపుడే రాక్షససేనలు సింహనాదములు చెలంగ రాసాగెను. నేను జయింతును నేను గెల్తునని వారొండొరులతోఁ బలుకుచు రాసాగఁగా నాధ్వని యావనమందంతటఁ గ్రమ్ముకొనియె. వన్యమృగము లాధ్వనులకు భీతిల్లి యున్న తావుననే యడఁగి యుండెను. సాగరమువలె నాసేన యాశ్రీరామునిదాపున కరుదెంచెను. శ్రీరాముఁడు రణకౌశలముకలవాఁడు కాన దృష్టి నలుదిక్కులకుం బఱపి యుద్ధముచేయవచ్చు నాఖరసైన్యముం గాంచెను. ధనుస్సు సజ్యము చేసి బాణములంగూర్చి సకలరాక్షససంహారము చేయుకోరికఁ దీవ్రక్రోధ మూని యుండెను. తేజోవిశేషం బావహింప దుర్నిరీక్ష్యుండై వెలుంగు శ్రీరాముని గాంచి వనదేవతలు భయంపడి పాఱిపోయెను. అత్తఱి నాశ్రీరాము నాకారము దక్షాధ్వరధ్వంసమునాఁటి మహాక్రుద్ధరుద్రాకారమువలెఁ జూడఁదరముగాకయుండెను.

ఆరాము నాకృతిం గని భూతజాలములు భయంపడినవి. సకలాభరణములఁ దాల్చి ధ్వజములు మెఱయవచ్చు నాఖరాసురునిసేన నీలమేఘమువలెఁ జెలంగుచునుండెను.

మహాశయులారా! ఈభాగమునఁ గొన్నివిశేషములు గలవు. వాని నెఱుంగుటయే మనకుఁ గృత్యము. అవతారఫలారంభ మీభాగముకదా. ఇందు వాల్మీకిహృదయ మెఱుంగందగును. కాన జాఱవిడువక పరిశీలింతము.

"సధూమాశ్చ శరాస్సర్వే మమ యుద్ధాభినందినః,
రుక్మపృష్ఠాని చాపాని వివేష్టంతే చ లక్ష్మణ." ౫

అని మూలము. "అభినిమంత్రితతత్తద్దేవతాసాన్నిధ్యాచ్ఛాపేషు స్వయమేవ శరాస్సంసక్తా భవంతీత్యర్థః" అని మహేశ్వరతీర్థులు. మంత్రములయుపాసించుమార్గము రెండువిధములు. అస్త్రరూపముగా శత్రుధ్వంసముచేయుకోరిక నుపాసించుట క్షత్రియోచితము. చతుర్విధపురుషార్థములంగోరి దేవతల నుపాసించుట సర్వవర్ణోచితము. అస్త్రమంత్రోపాసనమునకు మఱొక్కదానికిని విధులయందు భేదము కలదు. మంత్రవర్ణములయందు నించుక మార్పుగలదు. అస్త్రవిద్యోపాస మించుక తీవ్రరూపముగ నుండును. తక్కినవి శాంతరూపమున నుండును. విధులు నట్టివే. శ్రీరామునకు విశ్వామిత్రుఁ డుపదేశించినమంత్రాధిదేవతలు పిలిచినపు డరుదెంతుమని పలికి యంతర్ధానములయ్యెను. ఇపుడు యుద్ధమారంభము కానున్నదని యెఱింగియే యవి శరములం బ్రవేశించి యనఁగాఁ దేజోరూపముల నాయుధములయం దావహించి మెఱయుచుండుటయేగాక ధనుస్సున నెక్కుపెట్టినట్లుండెను. తమయంతన తామే ధనుస్సంగతములయ్యె ననుటం జేసి రాక్షససంహారము

నకు సిద్ధముగ నున్నవారము. మమ్ము సాయముగఁ గైకొను మని శ్రీరాముని హెచ్చరించుచున్నవని మనము గ్రహింప వలయును. దేవతల నుపాసించుట కార్యమునఁ దోడుపడ వలయుననియేకదా. రాఁగలకార్యగతుల దేవత లెఱుంగుదు రనుట గొప్పవిషయముకాదు. భగవంతుఁ డగురాముఁ డీవిష యము నే లక్ష్మణునకుఁ దెలుపుమూలమున మన కెల్ల నెఱిం గించెనని మన మెఱింగి దేవతల నుపాసించి తత్కారుణ్యమునకుఁ బాత్రులముకావలయును.

"యాంతి దేవవ్రతా దేవాన్ పితౄన్ యాంతి పితృవ్రతాః,
భూతాని యాంతి భూతేజ్యా యాంతి మద్యాజినోఽపి మాం." ౨౫
గీత. ౯ అధ్యా.

అను నీభగవద్వాక్య మీవిషయము నే సూచించుచున్నది.

"యాదృశా ఇమా కూజంతి పక్షిణో వనచారిణః,
అగ్రతో నో భయం ప్రాప్తం సంశయో జీవితస్య చ." ౬

అని మూలము. లక్ష్మణు నచ్చోటు వదలి సీతను గొనిపొమ్మను టకే యీయుపదేశము. వనములనుండుపక్షులనుటంజేసి మానవులసంపర్కమే లేనివనిభావము. పక్షులు భావిఫలములఁ దెలుపుట సుప్రసిద్ధమే కదా. శత్రువులకుఁ బ్రాణసంశయమని శ్రీరామునితాత్పర్యము. ఈయర్థమును

"అయమాఖ్యాతి మే బాహుస్స్ఫురమాణో ముహుర్ముహుః. ౭
సన్నికర్షే తు నశ్శూర జయం శత్రోః పరాజయం."

అనుమూలము దేటపఱచుచున్నది. పురుషులకు దక్షిణ బాహువు కంపించుట శుభమనియు స్త్రీలకు వామబాహు స్పందనము క్షేమమనియు శాస్త్రము తెలుపుచున్నది.

"సప్రభం చ ప్రసన్నం చ తవ వక్త్రం హి లక్ష్యతే. ౧౦
ఉద్యతానాం హి యుద్ధార్థం యేషాం భవతి లక్ష్మణ,
నిష్ప్రభం వదనం తేషాం భవత్యాయుఃపరిక్షయః." ౧౧

అని మూలము. ముందు మేలుగలుగునెడల శిరస్సు నావరించి యుండు భగవత్తేజము లోనఁ బ్రవేశించును. అనఁగా నవి భగవత్సహాయమని మన కెఱుకపఱచును. జీవితాంతము కలుగువారల కాతేజస్సు క్షీణించును. అనఁగా భగవత్సహాయము వారలకు లేదని భావము. "అసావాదిత్యో బ్రహ్మ" అను శ్రుతివాక్యమే శిరస్సు నావరించి యొక తేజస్సుండునని తెలుపుచున్నది. యోగుల కది కనంబడును. మనవంటివారల కది కనఁబడదు. సత్కర్మముల నాచరించువారల కది వృద్ధియగును. దుష్కర్మముల నాచరించువారల కది క్షీణించును. ఇది సర్వజనులకు ననుభవమున నుండునదియే కాని వేఱు కాదు కదా. ఈరహస్యవిషయము నే శ్రీరాముఁడు సోదరునకుఁ దెలుపునెపమున మన కెఱుకపఱచెనని విశ్వసింపవలయు.

"అనాగతవిధానం తు కర్తవ్యం శుభమిచ్ఛతా,
ఆపదం శంకమానేన పురుషేణ విపశ్చితా." ౧౧

అని మూలము. కష్టములు రాఁగలవని యనుమానించి మతిమంతులు ముందే పరిహారకర్మము నాచరింతురని శ్రీరాముఁడుపదేశించెను. ఇందు వాల్మీకిమహాకవి 'విపశ్చితా' అని ప్రయోగించెను. "విశేషేణ పశ్యన్ చేతతీతి విపశ్చిత్ చితీ సంజ్ఞానే" విశేషముగాఁ జూచుచుఁ దెలిసికొనువాఁడని యర్థము. శాస్త్రోక్తవిధము ననుభవముచే నెఱుంగువాఁడనియే దీనిసారము. అప్పటిపరిస్థితుల నాలోచించి ముందిట్టి కష్టములు కలుగునని యెఱింగి తత్పరిహారముగాఁ దగినకర్మ

ముల నాచరించువాఁడు మతిమంతుఁడని శ్రీరాముని యుపదేశము. అట్టికర్మమున రాఁగలయాపదలు రాకయుండునా యనునది నీచప్రశ్నము. భగవంతుని నమ్మి శాంతిచేయుట మనవిధి. దానిఫలము దైవాధీనము.

"తస్మాదసక్తస్సతతం కార్యం కర్మ సమాచర,
అసక్తో హ్యాచరన్ కర్మ పరమాప్నోతి పూరుషః."

అన్న భగవద్వాక్యము మఱువరాదు. దృఢమూలములగు కర్మములు శాంతిచేసినను ఫలము నీయకమానవు. కాని శాంతిచేఁ గొంత యుపశమించును. అదృఢమూలము లగునవి శాంతిచే నివర్తించును. అనునదియే యిందు నెఱుంగఁదగిన విషయము.

"తస్మాద్గృహీత్వా వైదేహీం శరపాణిర్ధనుర్ధరః,
గుహామాశ్రిత్య శైలస్య దుర్గాం పాదపసంకులాం. ౧౨
ప్రతికూలితుమిచ్ఛామి న హి వాక్యమిదం త్వయా,
శాసితో మమ పాదాభ్యాం గమ్యతాం వత్స మాచిరమ్." ౧౩

అని మూలము. లక్ష్మణునితో సీతను దోడ్కొని గుహఁ బ్రవేశింపుమన నేల? అంతతో మానక యొట్టుపెట్టనేల? అనుశంక రాకమానదు. మహాప్రకృతి సీత. ఆమె చెంతనున్నంతన భయంపడునది కాదు. ఏల పంపెననఁగా లోకమున లోకనీతిఁ దెలుపుటకై యట్టు లొనర్చెను.

"ఇమం హి సర్వవర్ణానాం పశ్యంతో ధర్మముత్తమం,
యతంతే రక్షితుం భార్యాం భర్తారో దుర్బలా అపి. ౬
స్వాం ప్రసూతిం చరిత్రం చ కులమాత్మానమేవ చ,
స్వం చ ధర్మం ప్రయత్నేన జాయాం రక్షన్ హి రక్షతి." ౭

మను. ౯ అధ్యా.

అనుస్మృతివచనములఁబట్టి ప్రధానముగా భార్యను రక్షింప వలయు ననుధర్మము తేటపడును. ఆధర్మమును స్వాచార మునఁ దెలుపుటకే యట్టివిపత్కాలమునందుఁగూడ సోదరుని సాయముకూడఁ గోరక యాతనిఁ దోడిచ్చి పంపెను. అంతి యకాని సీత భయంపడునని కాదు తానే యేల యామెను గాపాడఁగూడదు? లక్ష్మణు నేల యుద్ధమునకుఁ బంపరాదు? అని ప్రశ్నింపరాదు. ఖరాదులకు శాపవిముక్తి రామునివలనఁ గావలయుననికదా శంకరువాక్యము. దానికొఱకుఁ దానే నిలిచి లక్ష్మణుని సీతారక్షణార్థము నియోగించెను. అని మన మెఱుంగవలయును. ప్రవేశింపరానిగుహాలో నుండుమనుట సాధారణము. స్త్రీలు భీరువులు కాన వారిని భయంకరములగు యుద్ధములను జూడనీయరా దనునియమమును లోకులకుఁ దెలుపుటకే యని యెఱుంగవ్లయును.

"త్వం హి శూరశ్చ బలవాన్ హన్యాహ్యేతాన్న సంశయః,
స్వయం తు హంతుమిచ్ఛామి సర్వానేవ నిశాచరాన్." ౧౪

అని మూలము.

"తస్మాద్యః క్రూరరూపేణ దేహేన హరతామృతం,
విష్ణుర్దాశరథిర్భూత్వా మోక్షయిష్యతి సువ్రత."

అని శంకరుఁ డాజ్ఞాపించినందున నాశాపమోక్షకాలము సమీపించినకతన వారినెల్లఁ దానే వధింపఁబూని శ్రీరామచంద్రుఁడు సౌమిత్రీ! మహాశూరుఁడవగు నీవు చంపఁగలవు. కాని నేనే వారిని జంపఁదలఁచితినని స్వాశయమును దెలిపెను. ఈపలుకు లోపల వ్రాసిన శేషధర్మస్థవిషయమును దృఢ ఱచుచున్నది.

"ఆవిష్టం తేజసా రామం సంగ్రామశిరసి స్థితం,
దృష్ట్వా సర్వాణి భూతాని భయాద్విప్రవ్యథిరే తదా. ౨౫
రూపమప్రతిమం తస్య రామస్యాక్లిష్టకర్మణః,
బభూవ రూపం క్రుద్ధస్య రుద్రస్యేవ పినాకినః." ౨౬

అని మూలము. ఇందు గోవిందరాజులు చేయునదిలేక చల్లగా విషయమును వదలెను. 'తేజసా ఆవిష్టం రామమ్' అనుచోఁ దేజోవంతుఁడగు శ్రీరాముఁ డని యర్థము కాదు. "తచ్ఛాపనివృత్త్యర్థం శివస్త్రిగుణాత్మకే రామే స్వాంశం ఖరాదివధకాలే న్యవేశయత్" అన్నవాక్యము ననుసరించి రుద్రతేజస్సుచే నావరింపఁబడినవాఁడనియే యర్థము. ఇందులకుఁ బ్రమాణమును మహేశ్వరతీర్థులు కనఁబఱచిరి.

"రుద్రతేజోవిలసితం దృష్ట్వా రామకళేబరం
శంఖం చక్రం చ శూలం చ పినాకం ఖేటమేవ చ,
ఖట్వాంగం ఘంటాం చ డమరుం బాణపాశాంకుశం తథా,
చాపం వజ్రం చ ఖడ్గం చ పరశుం త్రాసకారణం,
జయశ్రియం చ గంగాం చ దదృశుస్సిద్ధచారణాః."

అని స్కాందమహాపురాణమునఁ గలవిషయమునే చూపిరి. కావుననే వాల్మీకిమహర్షియు "ఆవిష్టం తేజసా రామమ్" అని వాక్రుచ్చెను. కనుకనే యా శ్రీరాము నాకారమును గాంచి సకలభూతములు భీతిచెందెను. లయకాలమునఁ బినాకచాపమును ధరించియున్న క్రుద్ధుఁ డగురుద్రునివంటిరూప మాసమయమున శ్రీరామునకు నొప్పియుండెనని భావము. ఈవిషయము స్కాందమహాపురాణమునందున్నది. కనుకనే వాల్మీకియు నాయర్థమును సూచించెను. రుద్రతేజస్సు రామునందుఁ

ప్రవేశించె ననువిషయమున సారమేమనఁగా శత్రుసంహారము చేయుకాలమునఁ దమోగుణము విజృంభించును. రజోగుణము వృద్ధినొందును సత్వగుణము విజృంభింపదు. ప్రళయ కాలమున శంకరుఁడు కేవలతమోగుణప్రధానుఁడై యుండును. అట్లే శ్రీరాముఁడు కూడఁ దమోగుణప్రధానుఁడు కాఁగాఁ బూర్వము శాంతముగా నుండురామరూపమును జూచిన భూతము లిపుడు రౌద్రముగా నుండఁగాఁ జూచి భయంపడె నని సారము. త్రిమూర్తులును గార్యము ననుసరించి త్రిగుణములలో నేది యుద్రేకించిన నాకార్యము ఫలించునో యద్దానిం బ్రధానముగాఁ గైకొందురని భావము. ఇట్లు గ్రహించి నచోఁ బాషండులకుంగూడ విషాదము తొలఁగు ననుకొనుచున్నవాఁడను.

"తం దృష్ట్వా తేజసావిష్టం ప్రాద్రవన్ వనదేవతాః,
తస్య క్రుద్ధస్య రూపం తు రామస్య దదృశే తదా. 35
దక్షస్యేవ క్రతుం హంతుముద్యతస్య పినాకినః,
ఆవిష్టం తేజసా రామం సంగ్రామశిరసి స్థితం. 36
దృష్ట్వా సర్వాణి భూతాని భయార్తాని ప్రదుద్రువుః."

అని మూలము. మున్ను చెప్పినవిషయమునే ప్రకారాంతరమున మరల వాల్మీకి తెలిపెను. దక్షయజ్ఞము నాశనము చేయఁబూనిన రుద్రునిరూపమువలె శ్రీరామునిరూప మప్పుడొప్పెను. సకలభూతసంహారము చేయఁబూనినట్టు లారాముని శాంతరూప మత్తఱి నుగ్రతరమై చూపట్టెను. ఇపుడు రుద్రాంశమే రామునియం దుద్రేకించెనని మన మెఱుంగవలయు.

భగవంతుఁడు కార్యము ననుసరించి సత్త్వరజస్తమోగుణము లలో నొక్కదానిని బ్రధానముగాఁ జేసికొనును. అంత మాత్రమున నాగుణమే ప్రధానమని మన మూహింపరాదు. భగవద్దృష్టికిఁ ద్రిగుణములు సమానములే. అంచేది యుద్రే కించిన నాకార్యము సాగునో దాని నంగీకరించును. దీనిచేఁ ద్రిమూర్తులును గార్యమునుబట్టి గుణములమార్పు గలవా రలే యగుదురు. అట్టిచో నుత్తమాధమభావము, లెట్లు వారి యెడల నారోపింపవచ్చునో తెలియఁజాలక యున్నాఁడను. సత్త్వగుణము విష్ణువుదనియు నక్కారణమున నుత్కృష్టుఁడన్న మధ్యవైష్ణవులయాశయ మీరామాయణము ననుసరించి నీచ మని తేటపడుచున్నది. శివకేశవులకు భేదము గల్పించువా రజ్ఞులని విష్ణుపురాణశ్రీభాగవత ప్రముఖపురాణములు సకల శ్రుతులు బోధించుచున్నవి. ఇట్లుండిన నింకను భేదముగల దనువారు పాషండశబ్దవాచ్యులు కాక మతేమగుదురు? భగ వత్తత్త్వము నెఱుంగువారు సమబుద్ధులు కావలయును గాని విషమబుద్ధులు కారాదు.

"సర్వభూతస్థమాత్మానం సర్వభూతాని చాత్మని,
ఈక్షతే యోగయుక్తాత్మా సర్వత్ర సమదర్శనః."

అన్న శ్రీకృష్ణవాక్యము వారికిఁ బ్రమాణ మగునేని భేద భావముగలవారు కారాదు. అది ప్రమాణముకాదేని వారు పాషండులు కాకపోరుగదా! అధ్యాత్మరామాయణమునం దీభాగమున విశేషములు గానరావు. ఇఁకఁ దరువాతికథను బఠింతము.

శ్రీరాముఁడు రాక్షసులఁ బొలియించుట.

*అంత ఖరాసురుఁడు తనబలములంగూడి శ్రీరాము నాశ్రమమున కేతెంచి ధనుర్బాణములం బూని శత్రు నిషూదనుఁడుగ నుండురామునిం గాంచెను. వెంటనే యా రక్కసుఁడు ధనుర్ఘోషము పరుషముగా వినంబడఁగా బాణ ముల సంధించి రథము రామాభిముఖముగాఁ బోనిమ్మని సార థిని హెచ్చరించెను. వాఁడట్లె కావించెను. ఖరుఁడు రాముని పైకి నురువడించుటం గని యతనిమంత్రులు శ్యేనగామి లోనగువారు సింహనాదముల నతనివెంట నురువడించిరి. నక్షత్రాంతరమున నంగారకునింబోలి ఖరుఁడు వారినడుమ వెలుఁగుచుండెను. అంత నారక్కసుఁడు రామునిపై సహస్ర బాణములు వైచి నొప్పింపఁగాఁ దక్కినరక్కసులు క్రుద్ధులై దుర్జయుఁడగు శ్రీరామునిమీఁద ననేకాయుధములఁ గురి యించిరి. శూలాదుల నెన్నియేభంగుల రాము నొప్పించిరి. రాము నడంపఁగోరి వారిలోఁ గొందఱు రథములనెక్కియు నశ్వములపైనుండియు గజోపరిగతులయియు రాము నొంపఁ బూనిరి. పర్వతముపై మేఘములు వర్షించునట్లు బాణవర్ష ములఁగురియించిరి. అంత శ్రీరాముఁడు వారిబాణములనడుమ దేజరిల్లుచుండెను. సాగరమున నదులు ప్రవేశించి మాయమగు రీతి రాక్షసులయాయుధములు రాముని బాధింపఁజాలక నశించి నవి. ఆయాయుధములవ్రేటులకు నించుక నొచ్చియుఁ బెడు గులుపడినను గదలనిమహాపర్వతమురీతి బడలకయేయుండెను. అవయవములనుండి రక్తములు చిప్పిలపాఁగఁగా మంచుగ్రమ్మ

---

*ఇది యిరువదైదవసర్గమునఁ గలదు.

నున్న రవిబింబమువలెనుండిన శ్రీరాముని గని మింటనున్న దేవతలు విషాదమునొందిరి.

అంతలో శ్రీరాముఁ డత్యంతక్రుద్ధుఁడై కోదండము మండలాకారముగా నుండ శతములు సహస్రములుగా నర్ధచంద్రాకారబాణములఁ బ్రయోగించుచుండ లక్ష్యశుద్ధిగలిగి వైచినయాబాణములు యమపాశములవలె రక్కసుల ప్రాణములఁ బెక్కింటిని బీల్చెను. వారిదేహములఁ జీల్చుకొని రక్తసిక్తములై వెడలి మండునగ్నివలె వెలుఁగుచుండెను. రథగజాదులయవయవములు తెగిపడుచుండెను. ఎందఱురాక్షసులో యమపురికిఁ బరుగిడుచుండిరి. ఆబాణఘాతములకుఁ దాళఁజాలక వారు పెలుచనార్చిరి. శుష్కారణ్యము నగ్నినాశనముచేయునట్లు బాణములు వారిఁ ద్రుంచుచుండఁగా నుత్సాహము వారియందుఁ గనఁబడదయ్యెను. కొందఱు రాక్షసవీరులు శ్రీరామున కెదురుగా నిలువఁబడి నిశాతసాయకములను బెక్కువిధములగునాయుధములను బ్రయోగించిరి. వానినడుమన యతఁడు వాఁడిబాణములఁ ద్రుంచి శిరస్సుల ఛేదించెను. హతశేషులు భయమున ఖరునికడకుఁ గాపాడుమా యని పరుగిడిరి. దూషణుఁడు వారలభయము వాపి మరలించి రుద్రు నెదిరింపఁబోవుయమునివలె రామభద్రుని దలపడియెను. మరలినరాక్షసులు రామునిపై శిలాద్రుమబాణవర్షములను గురియించిరి. ఆయుద్ధము భయంకరముగా నుండెను. నలుఁగడలఁ గ్రమ్ముకొనిన యారక్కసులయాటోపము గని శ్రీరాముఁడు గాంధర్వాస్త్రముం బ్రయోగించెను. దానినుండి జనించినబాణము లనేకములు దిక్కుల విదిక్కులం గప్పెను. వానిచేఁ బీడితులై యారక్కసులు దిక్కులు తెలియక

యుండిరి. కొంతసేపటికే వారందఱు పొలిసిరి. కొందఱు ప్రాణావశిష్టులు కొందఱు శిథిలాంగులు నై నానాభంగులఁ బడియుండిరి. ఆయుధములు హయగజరథములు సేనలు శిథిలములై యాయుద్ధభూమి నెల్లయెడలఁ బడియుండెను.

రాముఁడు దూషణాదులం ద్రుంచుట.

* శ్రీరామునిచేఁ దనసేనలు పడినపాట్లు గని దూషణుఁడు దుర్జయులగు పంచసహస్రయోధవర్యుల రామునిపై నురవడింప నానతిచ్చెను. వారును రాము నావరించి శూలాద్యాయుధముల వర్షమువలెఁ గురియించిరి. వృక్షవర్షము కురియించిరి. ధర్మమతిగాన రాముఁడు వానినెల్ల బాణములఁ ద్రుంచివైచెను. వృషభరాజము వానకు జడియని రీతి నాయంపవెల్లిని లెక్కగొనక తద్వధమునకుఁ బూని క్రుద్ధుఁడై వారిపై నారాచములఁ బ్రయోగించెను. సేనాపతి క్రుద్ధుఁడై యశనితుల్యము లగుబాణముల శ్రీరామునిపైఁ బ్రయోగించెను. అంత నాదాశరథి తీవ్రనారాచమున నతని ధనుస్సును ఖండించి నాలుగుబాణములచే గుఱ్ఱముల నాలుగింటిని బొలియించెను. వెంటనే సారథి నొక్కయమ్మునఁ జంపెను. అంత మూనక యతనియురమ్ము నారాచముల నొంచెను. విరథుఁడై యతఁడు పరిఘాయుధమును హస్తమునఁ దాల్చెను. అయ్యవి ఘోరతరమై యొందఱినో వధించినదౌట నద్దాని సాయమున రామునిం దలపడియెను. రాముఁ డాతని రాఁక గని రెండుబాణములు వైచి యతని రెండుబాహువులను ఖండించెను. వాఁడును గ్రిందఁబడెను. సకలభూతె

* ఇది యిరువదాఱవసర్గమునఁ గలదు.

ములు శ్రీరాముని బొగడెను. మహాకపాలస్థూలాక్ష ప్రమాథి నామకదానవేంద్రులు మృత్యుపాశబద్ధులై మహాకోపమున రామునిపైఁ బడవచ్చిరి. శూలపట్టిసపరిఘములఁ బూనియుండిరి. రాముఁడు వారిం గాంచి యతిథుల కర్ఘ్యపాద్యాదు లొసంగు చందమునఁ దీవ్రనారాచములం బ్రయోగించి గారవించెను. వెంటనే వాడిగలబాణమున మహాకపాలునిశిరమును ఖండించి పెక్కుశరములచేఁ బ్రమాథియంగమును దునియలుచేసెను. వారిద్దఱు పడఁగనే యాలసింపక స్థూలాక్షుని కన్నులనిండ శరముల నాటెను. దూషణు వెంటవచ్చిన నైదువేలయోధుల నన్నిబాణముల నిమేషమాత్రమునం జంపెను. దూషణుఁడు తద్బలము హతముకాఁగా ఖరుఁడు మహాకోపమునఁ దనసేనా ధీశులం గని కంటిరిగదా దూషణుఁడు ససైన్యముగఁ జచ్చెను. ఇఁక మీరు సకలాయుధములతో సేనలం గొనిపోయి యా నీచమానవుని వధింపుడు. అని యాజ్ఞాపించి తానును రామునిపైకిఁ బోయెను. శ్యేనగామి లోనగువారు పండ్రెండు గురు సేనలతో రాముం దలపడి సకలవిధశరములం బ్రయో గించిరి. రాముఁడు సువర్ణలిప్తబాణముల వైచి మిగిలినసేనను బొలియించెను. శతసంఖ్యరాక్షసులను శతసాయకములం జంపి సహస్రసంఖ్య దానవులను సహస్రాంబకములం బ్రయోగించి యంతకపురికిం బంపెను. ముడులువీడిన వెండ్రుకలచే వారు పడియుండ నాభూమి దర్భలంగూడిన యజ్ఞవేదికరీతి నుండెను. అత్తఱి నాకాననము నరకమువలెఁ గన్పడుచుండెను. రథము కూడ లేక పాదచారిగా నుండురాముఁ డొక్కఁడు పెక్కు వేలరాక్షసులం జంపెను. ఖరత్రిశిరసులు శ్రీరాముఁడు నను మూవురే యపుడు మిగిలి యాయుద్ధభూమి నుండిరి. తక్కిన

దుర్జయదైత్యులు శ్రీరామునిచే హతులైరి. తనసైన్యము హతము కాఁగా ఖరుఁ డత్యంతక్రుద్ధుఁడై మహారథ మెక్కి వజ్రివలె రామునిపై నురవడించెను.

శ్రీరాముఁడు త్రిశిరుని జంపుట.

* ఖరాసురేంద్రుఁడు రాముని దలపడఁ బోవుచుండు తఱి సేనానాయకుఁడగు త్రిశిరుఁడు వానిచెంత కరిగి శౌర్య నిధీ! నన్నాజ్ఞాపింపుము. నీవేల సాహసించెదవు? మరలుము. ఇపుడే రాముని వధించెదను. చూడుము. నేనిపుడు రాక్షసులకు వధ్యుఁడగురాముని జంపెద. ఇటు లొనర్తునని శస్త్రమును స్పృశించి ప్రమాణము చేసెదను. నేను రామునినో నన్ను రాముఁడో గెలువవలయును. నీవు రవంతసేపు సాక్షివిగా నుండుము. రాముఁడు హతుఁడైన సంతుష్టుఁడవై నీవు జనస్థానమునకుఁ బోవఁగలవు. నేనే హతుఁడనైన రాముని దలపడుము. అని వేఁడుకొనఁగా నతఁడు రణయత్న మప్పటి కుడిగి పొమ్మని సెలవిచ్చెను. త్రిశిరుఁడు రాముని మార్కొనఁ బోయెను. ఉత్తమాశ్వములం బూన్చినయరద మధిరోహించి త్రిశిఖరముల నొప్పుకొండవలె మూఁడుతలలతోఁ దేజరిల్లుచు బాణజలధారలఁ గురియించుచు జలములం దడిసినభేరి ధ్వనివలె సింహనాద మొనర్చెను. త్రిశిరునిరాకఁ గాంచి యాతని కెదురేగెను. వారల కిరువురకు సింహామదగజములకుబలె ఘోరరణము సాగెను. త్రిశిరుఁడు నొసట మూఁడు శరములు నాటి బాధింపఁగా రాముఁడు మిగులఁ గ్రుద్ధుఁడై వీనిబలము గొప్పదిగనున్నది. ఈబాణములు నాఫాలమునఁ

* ఇది యిరువదేడవసర్గమునఁ గలదని యెఱుంగవలయును.

బూవులవలె నున్నవి. ఇఁక నాబాణములచవి వీఁడు చూచుఁగాక. అని తలఁచుచు సర్పములువోని క్రూరబాణములఁ బదునాలుగింటిని వైరియురమ్మున నాటనేసి యతనిగుఱ్ఱముల నాల్గునారసములం గూల్చి యెనిమిదింట సారథి వధియించి ధ్వజము నొక్కయమ్మునఁ జక్కడంచి యాతఁడు రథము నుండి దిగఁగా ననేకనారాచముల వర్షము నొంప నతఁడు మూర్ఛిల్లెను. వెంటనే మూఁడుకలంబముల నతనిశిరస్సులను మూఁడింటిని ఖండించెను. మూర్ఛపోయి పడుట శిరములు తెగుట యొక్కపర్యాయమే సాగెను. రక్తము స్రవింప నేలఁగూలి వాఁడు చచ్చెను. అంత ఖరాసురునిబలములలోఁ జావఁగా మిగిలినవారు భీతిల్లి పులికి భయంపడినజింకలవలెఁ బాఱిపోయిరి. ఖరాసురుం డదిగాంచి వారిని మరలించి భయము వాపి రాహువు చంద్రునిపై కరుగుచందమున రామునిపైకిఁ బోయెను.

మహామతులారా! ఈభాగమును బరికింతము.

"మాం నియోజయ విక్రాంత సన్నివర్తస్వ సాహసాత్,
పశ్య రామం మహాబాహుం సంయుగే వినిపాతితం. ౨
ప్రతిజానామి తే సత్యమాయుధం చాహమాలభే,
యథా రామం వధిష్యామి వధార్హం సర్వరక్షసాం. ౩
అహం వాస్య రణే మృత్యురేష వా సమరే మమ,
వినివృత్య రణోత్సాహాన్ముహూర్తం ప్రాశ్నికో భవ. ౪
ప్రహృష్టో వా హతే రామే జనస్థానం ప్రయాస్యసి,
మయి వా నిహతే రామం సంయుగాయోపయాస్యసి." ౫

అను నీమూలమునకు విశేషార్థము మహేశ్వరతీర్థులు తెల్పిరి. దాని ననుసరించి వ్రాసెదను.

"మహాబాహుం రామం చ తేన వినిపాతితం సైన్యం చేతి శేషః. పశ్య. (అత స్త్వం) సాహసాన్నివర్తస్వ. మాం నియోజయ. తర్హి త్వం తం హనిష్యసి కిం? తత్రాహ. ప్రతిజానామీత్యాది. సర్వరక్షసాం వధార్థం సర్వ రక్షసాం హంతారమిత్యర్థః. రామం యథాయథావత్ అహం ప్రతిజానామి, సమ్యగ్జానామీత్యర్థః. అతః తం వధిష్యామీతి. సర్వమాయుధమాలభే గ్రహీ ష్యామి కేవల మిత్యర్థః. హంతుమశక్యశ్చే దనేన కిం తత్రాహ. అహమితి. అస్య రామస్య అహం వా రణే మృత్యుః కింతు ఏషవా ఏష రామఏవ సమరే మమ మృత్యుః అత స్త్వం మహోత్సాహాద్వినివర్తస్వ. ముహూర్తం ప్రాశ్నికో భవేతి సంబంధః. ప్రహృష్ట ఇతి. ప్రహృష్టో వా హత ఇత్యత్ర అహత ఇతి పదచ్ఛేదః. రామేఅహతే సతి మే మయిచ నిహతే సతి ప్రహృష్టస్త్వంరామం ప్రతి సంయుగాయోపయాస్యసి. అథవాజనస్థానంవా ప్రయాస్యసీతి సంబంధః." శ్రీరాముని నతనిచేఁ జంపఁబడిన సేనలం జూడుము. కావున నీవు సాహసము మానుము. నన్నుఁ బొమ్మని యాజ్ఞా పింపుము. సకలరాక్షసహంతయగు శ్రీరామునితత్త్వమును నే నెఱుంగుదు. కాన నతనిం జంపుదునని సర్వాయుధముల నూరక తాఁకుచున్నవాఁడ. నిజముగా నే నాతనిం జంపఁ గలనా? ఈరామునకు నేను మృత్యువునగుదునా? అతఁడే నాకు మృత్యువు. కనుక నీవు యుద్ధోత్సాహమునుండి మర లుము. కొంతసేపు చూచుచుండుము. రాముఁడు నాచేఁ జంపఁబడకపోఁగా సంతుష్టుఁడవై నీవు రాము నుద్దేశించి యుద్ధమునకుం బోవుదువు. జనస్థానమునకైనం బోవుదువు.

ఈయర్థము సమంజసమా కాదా యని విచారింతము. మహాపాపాత్ముఁడగు త్రిశిరసుఁ డిట్లు చెప్పఁగలఁడా యను నదియే మొదట విచారింపవలసినది. బుద్ధిపూర్వకముగా నాతఁడు తెలుపకపోయినను గర్మ మాతనినోట నట్టియర్థమును

దోఁపఁ జేయుమాటలఁ జెప్పించెను. లేకున్న రెండవయర్థమునకు ననుకూలముగా విభజింపఁదగినపదము లేల వానినోటినుండి వెడలును? ఎల్లతావుల నిట్టే మన మెఱుంగవలయును. అతీంద్రియజ్ఞానసంపన్నుఁడగు మహర్షి వాల్మీకి వారివారినోట నిట్లు చెప్పింప నేలపూనును? ప్రాయికముగా మననోటనుండి యొకానొకప్పుడు భావిఫలమును సూచించుమాట లప్రయత్నముగా వెడలును. ఇది పెక్కండ్ర కనుభవము. విధిత్రిప్పులకు లోనుగానివా రెవరు? ఇట్టిమాటలు దుష్టరాక్షసునినోటినుండి వెలువడవనిమాత్రము పలుకరాదు. రెండర్థములగునట్టు లిట్టి తావులనే వాల్మీకివంటిమహాత్ముఁ డేల చెప్పవలెను? అనఁగాఁ గర్మము బలవత్తరమగుట నెన్నిభంగులనైన నది ప్రాణులఁ ద్రిప్పఁగలదనునర్థమును బోధించుటకే మునితాత్పర్యమని మన మెఱింగిన మేలుగాంతుము. ఈవిషయము మీఁది సర్గములయందు స్పష్టముకాఁగలదు.

శ్రీరాముఁడు ఖరుని సకలాయుధముల రూపుమాపుట.

* రామమూర్తి దూషణత్రిశిరసుల వధింపఁగనే ఖరాసురుఁడు మది భీతిల్లెను. ఒక్కనిచే దుర్జయులగు నిందఱు రక్కసులు తెగుటం గాంచి గర్వము తగ్గి నముచిదనుజుఁడు శతమఖునిపైకిఁ బోవునట్లు రామునిపైకిఁ బోయెను. సర్పములంబోని మార్గణముల రామునిపైఁ బఱపెను. రథమున నుండి యాదనుజుఁడు ధనుర్విద్యాకౌశలం బేర్పడ జ్యావల్లిక మొరయించుచు ననేకేషువులవైచెను. ఖరుఁడు విక్రమించు

* ఇయ్యది యిరువదియెనిమిదవసర్గమునఁ గలదు.

టంగని యాకోదండదీక్షాగురుఁడగు రాముఁడు నారి సారించి నిశాతప్రక్ష్వేడనములఁ బఱపెను. అవియన్ని యగ్నిబాణములు నాకసమెల్ల నావరింపఁబడి దిక్కులు ప్రతిధ్వనులఁ జేయునట్లు చేసెను. ఖరుఁడుకూడ నట్లే యంపవెల్లిఁగవియింపఁగా వాని చుట్టునుండు నాకాశమంతయు నిరవకాశమయ్యెను. [illegible] వధేచ్ఛలఁ బోరాడుచుండఁగా వారిబాణములు గప్పినందున రవి ప్రకాశింపకయుండెను. అంకుశమున నేనుఁగు నలయునట్లు రీతి ఖరుఁడు రామమూర్తిని దీప్రకలంబముల నలయించెను. అత్తఱి నాదుష్టదానవుఁడు పాశహస్తుఁడగుయమునివలె నెల్లరకుఁ గనుపట్టెను. శ్రీరామమూర్తి ధీర[illegible] మహాబలులగుయోధులఁ బెక్కువేలను సమయించినవాఁడు గడుబడలియుండునని యాదనుజుఁడు తలంచెను. ఇట్లు నతి క్రమించి వచ్చుచున్న యాఖరుని గని మృగేంద్ర [illegible] మును గని చలింపనట్లు రవంతయుఁ జలింపకుండెను. అంతట శలభ మగ్నిపైఁ బడఁబోవునట్లు ఖరుఁడు రామునిపైఁ బడ చెను. రామమూర్తి యించుకబడలికఁ [illegible] చందమున నుండ దానవుఁ డతని సశరచాపమును ఖండించి వజ్రముంబోని యేడుబాణముల నతనికవచమును ఛేదించెను. అది తునుకలై క్రిందఁబడెను. కవచములేని శ్రీరామ[illegible] భాస్కరునివలె వెలింగెను. ఖరుం డంత సింహనాదము గావిం చుచు సహస్రాంబకముల రామమూర్తిశరీరమంతయు నొప్పిం చెను.

అంత నారామమూర్తి శత్రువుం బరికించి [illegible] గొని యత్యంతభాసురంబగు కోదండవర్యము నందికొని సజ్యము గావించెను. ఆయది యగస్త్యదత్తము [illegible]

చాపము. దాని మొరయించుచు మిగులఁ గ్రుద్ధుఁడై స్వర్ణ పుంఖనారాచములం బఱపి ఖరునిధ్వజమును ఖండించెను. అది శకలములై ధరఁబడి సూర్యకాంతులవలె మెఱయు చుండెను. ఖరుఁ డుచితజ్ఞుఁడు కాన వాడిబాణముల నాలు గింటిని బఱపి రామునిశరీరమెల్ల నొప్పించెను. దాన రామ శరీరమునుండి రక్తము స్రవించెను. దాన రోషాక్రాంత మనస్కుఁడై యాఱుశరము లరివోసి వైరిశిరమున నొక్క టియు బాహువులరెండును వక్షమున నర్ధచంద్రాకారము లగునవిమూఁడును నాటనేసెను. అంత నూరకుండక క్రుద్ధుఁడై వానిని బొలియించుతలంపున సూర్యప్రకాశములగు పదు మూఁడుబాణములఁ గైకొని నవ్వుచున్నరీతిగనే యందొక దానిచే కాఁడిమ్రాకును ఖండించి నాల్గింట నశ్వములఁ బై లోకమునకు సాగనంపి యొకబాణమున సారథిని శిరోహీను నిగాఁ జేసి మూఁడుబాణముల నొగలు తుత్తునియలుగ నొనర్చి రెండుబాణముల దానియిరుసును ధ్వంసముచేసి వజ్రమును దిరస్కరించు నొకబాణమున నతనిచాపమును ఖండించి మిగిలిన పదుమూఁడవబాణముచేత నతనిశరీరము రక్తసిక్తముగావించెను. ఖరుఁ డంత విరథుఁడై నేలపై నిలి చెను. మింటనున్న దేవతలు లోనగువారందఱు సంతుష్టులై దోసిలులొగ్గి శ్రీరాముని బూజించిరి.

మహామనీషులారా! ఈభాగమునుండి యొకవిషయ మును మనము స్మరింపవలయును. పరశురాముఁ డొకధనుస్సు నిచ్చెను. మరల నగస్త్యుఁ డొకచాపము నొసంగెను. ధను ర్విద్య నభ్యసించిననాఁటిధను స్సొకటి కలదు. ఇపుడు శకలము

లైనది ప్రాకృతచాపము. ఈవిషయ మెఱింగియే యగస్త్య మహర్షి

"పూజయిత్వా యథాకామం పునరేవ తతో౽బ్రవీత్,
ఇదం దివ్యం మహచ్చాపం హేమరత్నవిభూషితం.
వైష్ణవం పురుషవ్యాఘ్ర నిర్మితం విశ్వకర్మణా,
అమోఘస్సూర్యసంకాశో బ్రహ్మదత్తశ్శరో త్తమః.
దత్తో మమ మహేంద్రేణ తూణీ చాక్షయసాయకౌ,
సంపూర్ణౌ నిశితైర్బాణైర్జ్వలద్భిరివ పావకైః.
మహారజతకోశో౽యమసిర్హేమవిభూషితః,
అనేన ధనుషా రామ హత్వా సంఖ్యే మహాసురాన్.
ఆజహార శ్రియం దీప్తాం పురా విష్ణుర్దివౌకసాం,
తద్ధనుస్తౌ చ తూణీరౌ శరం ఖడ్గం చ మానద.
జయాయ ప్రతిగృహ్ణీష్వ వజ్రం వజ్రధరో యథా."

ఆరణ్యకాం. ౧౨ సర్గ.

అనురీతిఁ దన్మహాత్వమును దెలిపి యొసంగెను. మహర్షులకు గలభవిష్యత్కాలజ్ఞాన మత్యద్భుతము కదా. ఖరాసురుఁడు రాముని ప్రాకృతచాపమును ఖండింపఁజాలెను. అత్తఱి శ్రీరాముఁడు

"సుమహద్వైష్ణవం యత్తదతిసృష్టం మహర్షిణా,
వరం తద్ధనురుద్యమ్య ఖరం సమభిధావత." ౨౧

ముని యొసంగినవైష్ణవచాపమును గ్రహించెను. ఆధనువును బూనియే మహావిష్ణువు రాక్షసులం జంపి దేవరాజ్యలక్ష్మిని దీసికొని సురల కొసంగెను. ఆధనుస్సును దేవేంద్రున కిచ్చెను. దానిని నింద్రుఁడు సపరికరముగా నగస్త్యున కొసం

గెను. ఈచరిత్రము ననుసరించి యాలోచింపఁగా విష్ణ్వాదులు కార్యము ననుసరించి రణపరికరముల ధరించి యాపని ముగియ గనే వానిని వదలివేయుదురు. కాఁగల కార్యగతుల నెఱింగి వానిని దాఁచియుంచి సురలు వాని నెవరికే నిత్తురు. ఖరాది దానవులు శాపమువలనఁ బుట్టినవారనియు నాశాపవిముక్తి రామునిమూలమున నగుననియు నెఱింగినవారు కాననే రామునకుగా బలవత్తరచాపాదికముల దాఁచియుంచి ముని మూలమున నిప్పించిరి ఇంతప్రయత్నము భావికాలజ్ఞానము గలవారు గాననే యెంతకాలమునుండియో దేవమునులు చేయుచున్నవారనియుఁ గర్మపరిపాక కాలమునుదనుక వేచి యుండి సమయము రాఁగా వాని నుపయోగించిరనియు మన మెఱుంగవలయును.

శ్రీరాముఁడు ఖరునితో న్యాయ్యములు పరుషములు నగుమాటలాడుట.

* విరథుఁడై గద చేతం గొని ఖరుఁడు నిలువఁగాఁ గాంచి శ్రీరామమూర్తి న్యాయ్యములగుట మృదువులు మర్మ ములనలయించుటంజేసి పరుషములు నగుమాట లొప్పఁగా నిట్లు తెలిపెను. చతురంగబలముల కధిపతివగునీవు సకల లోకము లేవగింపఁదగిన క్రూరకర్మములఁ బెక్కింటిఁ గావిం చితివికదా. ప్రాణులకు దుఃఖమును గలుగఁజేయుచు ఘాతు కుఁడై పాపములు చేయుచుండువాఁడు త్రిలోకాధిపతి యైనను బ్రదుకఁడు. ఇఁక నీవంటివాఁ డెంత? దయగలవా రైనను మానవులు దుష్టసర్పమును జంపునట్లుగా లోకవిరుద్ధ

* ఇది యిరువదితొమ్మిదవసర్గమునఁ గలదు.

కర్మ మొనర్చు పరమక్రూరుని నెల్లరు వధింతురు. లోభము కామమునను వానికి లోఁబడి పాపములు చేయుచుఁ దరువాత నెఱింగియుఁ బరితాపపడక యెవ్వరుందురో వారు భ్రష్టులై వడిగల్లు రాయిదిన్న క్రూరసర్పముభంగి దానిఫలమును బొందుదురు దానవా! ధర్మచారులయి దండకాటవినుండు ఋషుల వధించితివి కాదా. వారిని వధించి యేమిఫల మనుభవించితివి? కేవలపాపాచరణులు జన్మాంతరమున దానిఫలము నొందుదురు. పాపకర్ములుగాక క్రూరులై లోకులచే నిందింపఁబడుచు నుండువారన్న రవంతపుణ్యమున నైశ్వర్యమునొంది జీవించినను జాలకాల మట్లు సుఖముగ జీవింపరు. మూలవిహీన మహీజములవలె వేవేగ నశింతురు. ఋతుసమయములయం దుచితరీతిగా వృక్షములు పూవులు గలిగియుండునట్లే పాపము చేయుప్రాణి యేదియైనను సమయము రాఁగాఁ బాపకర్మమునకు దుఃఖరూపముగాఁ గలుగుఘోరఫలము నొందును. విషాన్నమును భుజించినయెడలఁ దత్ఫలమును వేగమ పొందనట్టు లుత్కృష్టపాపము లొనరించువారలకు వానిఫలము తప్పక శీఘ్రకాలముననే కలుగును. ఘోరపాపము లాచరించుచు లోకాపకారమును గోరుచుండుదురాత్ముల ప్రాణములఁ దీయుటకే రాజగుదశరథునియానతిచే వచ్చియున్నాఁడను. ఇత్తఱి స్వర్ణపుంఖములగు బాణములు నాచే విడువఁబడి నిన్ను ఛేదించి సర్పములు వల్మీకములంజొచ్చునట్లే నాతూణీరముల యందుఁ బ్రవేశింపఁగలుగుఁజుమీ. నీవీవనమున నెవ్వరెవ్వరిని భక్షించితివో కదా అట్టి నీవిపుడు యుద్ధమున హతుఁడవై సబలుఁడవై వారికడకే పోవఁగలవు. నీచేత మున్ను చంపఁబడినమహార్షు లిపుడు విమానములపై నంబరమునుండి నాబాణ

నిహతుఁడవై నరకమున దుఃఖములఁ గుడువంగాఁ గాంచఁ గలరు. కులపాంసనా! నీయిష్టానుసారముగ నన్ను బాణములఁ గొట్టుము. నీశక్తినంతయుఁ గనఁబఱపుము. ఇత్తఱిఁ దాళ ఫలమువలె నీశిరస్సు నేలఁ బడఁజేసెదను.

అని పలుకఁగా ఖరాసురుఁడు కోపమున నెఱ్ఱవాఱిన కన్నులతో నవ్వుచు భరింపరానికోపమున నొడలు తెలియక రామునిం గని దాశరథీ! సంగరమున నీవు సాధారణరాక్షసులఁ గొందఱఁ జంపి యంతమాత్రమున స్తోత్రమునకుఁ దగనినిన్ను నీవే పొగడుకొనుచున్నాఁడవే! ఏల? వీరులగు పూరుషులు తమపౌరుషమునకుఁ బొగరెక్కి తమ్ముఁ దామే సుంతయుఁ బొగడుకొనరు. అల్పులై ధైర్యములేనిక్షత్రియాధములు నిష్ప్రయోజనముగాఁ దామే తమ్ముఁ బొగడు కొందురు. ఏవీరుఁడు ప్రవిదారుణమున మరణమాసన్నమగు నంత దుస్థితి చేకూరినను దనకులీనతను బ్రకటించుకొనుచుం దన్నుఁదాఁ బొగడుకొనును? నీవే నిన్ను వినుతించుకొని నందున నీనీచత్వము తెలియనయ్యెను. దర్భలోఁబడిన యగ్ని చక్కఁగా మండినను ద్వరగా నాఱిపోయి మఱియేవస్తువును గాని గాల్పలేనిచందమున నాత్మస్తుతిపరాయణుఁడు తదను గుణమగుశౌర్యమును గనఁబఱుపఁజాలఁడు. ఇదిగో నీమ్రోలఁ గలవిలపాటొందక నిలిచి శత్రురక్తమును రుచిచూచు చున్నగదాయుధమును బట్టుకొనియుండు నన్ను గైరికాది ధాతువులు గలిగియుండు మహాపర్వతమురీతి నప్రకంప్యు నిగా నెఱుంగఁజాలకున్నాఁడవు. కనుకనే నిన్ను వినుతించు కొంటివి. పాశహస్తుఁ డగునంతకునిబోలి గదాయుధధారినై నేను నీప్రాణములేకాక మూఁడులోకములఁ గలవారలప్రాణ

ములను నపహరింప నొక్కఁడనే చాలుదును. ఆత్మస్తుతి చేసి కొనువారివిషయమున నెంతయో పరుషముగాఁ జెప్పవలసియే యున్నది. దాని కిది యదను కాదు. చెప్పఁబూనినయెడలఁ బ్రొద్దు గ్రుంకును. విఘ్నము యుద్ధమునకుఁ గల్గును. చతుర్దశ సహస్రసంఖ్యాకులదానవులఁ జంపితివి. ఇత్తటి నేను నిన్నుఁ గడతేర్చి వారిబంధుజాలముల దుఃఖాశ్రువులఁ దుడిచి వైచెదను. ఆయాయుధము శత్రుమారణమున నెంతయు శక్తి గలదియే యగు ఆఖరదానవేంద్రుఁడు కినుక మిక్కిలి పొంగఁగా నాగదను శ్రీరామునిపైఁ బ్రయోగించెను. ఆమహా గదాయుధము నడుమఁగలతరుగుల్మాదులఁ జూర్ణము చేయుచు రాముని చెంత కడరెను. మృత్యుపాశముంబోలిన యాగద వచ్చుచుండఁగా శ్రీరామమూర్తి దాని నంబరముననే తీవ్రా శుగములఁ బెక్కుశకలములుగ నొనరించెను మంత్రౌషధ ములబలమునఁ బడుసర్పమువలె నది నేలంబడియెను.

మహాశయులారా! ఈభాగమున ననేకవిషయములు విమర్శించి తెలియఁదగినవి కలవు. ఇందు శ్రీరాముఁడు పరుష ముగా మృదువుగను మాటలాడును. ఇది న్యాయ్యమా. అనఁగా శ్రీరామునకుఁ దగునా యని భావము.

"సత్యం బ్రూయాత్ప్రియం బ్రూయాన్న బ్రూయాత్సత్యమప్రియం,
ప్రియం చ నానృతం బ్రూయాదేష ధర్మస్సనాతనః."

అన్నమనుస్మృతివాక్యమునకు శ్రీరాముఁ డుదాహరణ భూతుఁడు కావలయుఁ గదా. అని ప్రశ్నించువారు కలరు. ఇందలిసంభాషణములు శ్రీరామునకుఁ దగినవియే. ఖరాసురు నకు శాపవిముక్తికాలము. పాపములకుఁ బ్రాయశ్చిత్తము ప్రాయికముగాఁ బశ్చాత్తాపము చెప్పఁబడినది. ఉత్తమజన్మము

కలుగఁబోవుచున్న ఖరునకు నతఁడు మున్ను చేసినదోషములఁ దెలుపుట విహితమే. తన్మూలమున నట్టిపాపముల నొనరించిన ఖరునిగతియే పట్టునని లోకులకుఁ దెలుపుటకే యని మన మెఱుంగవలయు. మాయామానుషవిగ్రహుఁడగు శ్రీరామునఁకిజ్ఞానముకలదా యనరాదు భగవంతుఁ డెఱుంగఁడనుట పొరపాటు. కాని శ్రీరామావతారమునఁ దనతత్త్వము తానెఱుంగనట్లు నటించుట సహజము. విశేషవిధుల ననుసరించి తద్వ్యాఖ్యలఁ దేలినవిశేషాంశములు మన మెఱుంగఁదగినవియే కావున నాయాయితావుల శ్రీరాముఁ డెఱింగియే యుండియు నెఱుంగనట్లు నటించునని మనము గ్రహింపవలయును.

"ఉద్వేజనీయో భూతానాం నృశంసః పాపకర్మకృత్,
త్రయాణామపి లోకానామీశ్వరోఽపి న తిష్ఠతి. 3
కర్మ లోకవిరుద్ధం తు కుర్వాణం క్షణదాచర,
తీక్ష్ణం సర్వజనో హంతి సర్పం దుష్టమివాగతం." 4

అని మూలము. పాపకర్మముల నాచరించుచు నితరులను హింసించుచు నెల్లర కేవగింపఁదగినట్లు వర్తించువాఁ డెంతవాఁడైనను జీవింపఁజాలఁడు. అనుటంజేసి అహింసావ్రతము సత్కార్యానుష్ఠానము సుజనహితప్రవర్తనము ముఖ్యములని భావము. దుష్కర్మరతుని నెంతదయగలవారైన హింసింతురు. ఇందొకవిశేషము కలదు. దుష్టసర్పమనఁగా విషవేగమునఁ బ్రాణములఁ దీయునదనియే భావము. అయ్యది కృష్ణసర్పమే. అట్టివానిని జంపుట లోకాచారమనియు దయగలవారు కూడ వానిని బొలియింతురనియు శ్రీరాముఁడు పలికెను. దీనింబట్టి దుష్టసర్పమును జంపవచ్చుననువిషయము తోఁచును.

"ఆత్మార్థం వా పరార్థం వా హత్వా దోషైర్న లిప్యతే,
గృహానిష్టకరాన్ సర్వాపి నాగాఖుబలవృశ్చికాన్. ౬౮
ఏతద్గృహాశ్రమస్థానాం క్రియాఫలమభీప్సతాం,
పశుయజ్ఞో న చాన్యేషామిష్టాపూర్తికరం భవేత్." ౬౯

బ్ర. ౨ అధ్యా.

గృహస్థులు శిశువులు లోనగువారిని రక్షించుకొనవలసిన వారుగాన సర్పాదులను జంపవచ్చును. ఇతరులగు బ్రహ్మచర్యాద్యాశ్రమస్థులు వానింగూడఁ జంపరాదనియుఁ దేలెడిని.

"ఉరగేష్వాయసో దండష్షండకే త్రపుసీసకమ్. ౨౭౩

యాజ్ఞ. ప్రాయ. కాం.

"సరీసృపేషు వ్యాపాదితేషు అయోమయో దండస్తీక్ష్ణప్రాన్తో దేయః."

అని మితాక్షరవ్యాఖ్య.

"అభ్రిం కార్ష్ణాయసీం దద్యాత్సర్పం హత్వా ద్విజోత్తమః,
పలాలభారకం షండే సైసకం చైకమాషకం." ౧౩౩ అధ్యా. ౧౧ మను.

"కృత్వా పాపం హి సంతప్య తస్మాత్పాపాత్ప్రముచ్యతే,
నైవం కుర్యాం పునరితి నివృత్త్యా పూయతే తు సః. ౨౩౦
ఏవం సంచింత్య మనసా ప్రేత్య కర్మ ఫలోదయం,
మనోవాఙ్మూర్తిభిర్నిత్యం శుభం కర్మ సమాచరేత్. ౨౩౧
అజ్ఞానాద్యది వాజ్ఞానాత్కృత్వా కర్మ విగర్హితం,
తస్మాద్విముక్తిమన్విచ్ఛన్ ద్వితీయం న సమాచరేత్." ౨౩౨

మను. ౧౧ అధ్యా.

దుష్టసర్పములవధింపవచ్చునని పురాణోక్తియుఁ జంపినయెడలఁ బ్రాయశ్చిత్తము చేయవలయునని స్మృతులు తెలుపుచున్నవి. ఇట్లు విరుద్ధములుగా నుండునపుడెద్ది పరిగ్రాహ్యమనుశంక

కలుగక మానదు. గృహస్థులు గృహానిష్టకరములగు సర్ప వృశ్చికాదులఁ జంపవచ్చుననునది సామాన్యశాస్త్రము కాదు. విశేషధర్మబోధకమే. ప్రాయశ్చిత్తము తెలిపినస్మృతు లంతకన్న విశేషధర్మమును దెలిపెను. ప్రాణివధము గత్యంతరము లేక చేసి యంతతో నూరకుండక ప్రాయశ్చిత్తము చేసికొను టత్యుత్తమమనియే తేటపడును. హింసాకర్మమున కలవాటు పడరాదనియే యిందలిసారము. ప్రాయశ్చిత్తము చేసికొనుట చేత మరలమరల నట్టికర్మము చేయునలవాటు వరుసగా క్షీణించుననువిశేషమును మన మెఱుంగుట మంచిది. హింసాకర్మము విధివిహితమైనను దానిని మాను టత్యుత్తమమనియే యీభాగము మనకు బోధించెనని యెఱుంగవలయును. ఈ పై రెండుధర్మములు మనకు శ్రీరామమూర్తి బోధించెనని మనము నేర్చుకొనిన రామాయణపారాయణఫలము మనకుఁ జక్కఁగాఁ గలుగును.

"లోభాత్పాపాని కుర్వాణః కామాద్వా యో న బుధ్యతే,
భ్రష్టః పశ్యతి తస్యాంతం బ్రాహ్మణీ కరకాదివ." ౫

అని మూలము. "అప్రాప్తస్య ప్రాప్త్యాశా కామః ప్రాప్తపర్యాశా లోభః. బ్రాహ్మణీరక్తపుచ్ఛికా." అని వ్యాఖ్య. ఎఱ్ఱనితోఁక గలపాము. అనఁగా నలికండ్లపాము. నలికీఁచు అని తుదకుఁ దేలినసారము. నలికిరి అని కొందఱు వాడుదురు. ఈరెండును సాధువులే. వడగండ్లు నలికిరి తినిన నది చచ్చును. అవి దానికి విషతుల్యములని భావము. లభింపనివస్తువులఁ గోరుట కామ మనఁబడును. దొరకినవానిని వదలరాదనునదియే లోభము. ఈరెండింటివలనఁ బాపము లొనరించి వెనుకనైన నయ్యో యిట్టు లొనరించితినిగదా యని యనుతాపపడని

వాఁడు భ్రష్టుఁడై నశించును. ఆపాపము వానిం జంపునని భావము

"కామాత్మానస్స్వర్గపరా జన్మకర్మఫలప్రదాం,
క్రియావిశేషబహుళాం భోగైశ్వర్యగతిం ప్రతి. ౪3
భోగైశ్వర్యప్రసక్తానాం తయాపహృతచేతసాం,
వ్యవసాయాత్మికా బుద్ధిస్సమాధౌ న విధీయతే." ౪౪ అధ్యా. ౨

"కామమాశ్రిత్య దుష్పూరం దంభమానమదాన్వితాః,
మోహాద్గృహీత్వాసద్గ్రాహాన్ ప్రవర్తంతేఽశుచివ్రతాః. ౧౦
ఆశాపాశశతైర్బద్ధాః కామక్రోధపరాయణాః,
ఈహంతే కామభోగార్థమన్యాయేనార్థసంచయాన్." ౧౨ అధ్యా. ౧౬

"కామ ఏష క్రోధ ఏష రజోగుణసముద్భవః,
మహాశనో మహాపాప్మా విద్ధ్యేనమిహ వైరిణం." 3౭ అధ్యా. 3

"లోభః ప్రవృత్తిరారంభః కర్మణామశమస్స్పృహా,
రజస్యేతాని జాయంతే వివృద్ధే భరతర్షభ." ౧౨ అధ్యా. ౧౪

అను నీభగవద్గీతావాక్యముల ననుసరించి కామము లోభము రజోగుణసముద్భవములు వానియుద్రేకమునఁ జేసినకర్మము లధఃపతితునిగా నొనరించును. అవియే వాని వినాశనమునకు హేతువులగునని భావము తేలెడిని.

"అవశ్యం లభతే జంతుః ఫలం పాపస్య కర్మణః,
ఘోరం పర్యాగతే కాలే ద్రుమః పుష్పమివార్తవం. ౮
న చిరాత్ప్రాప్యతే లోకే పాపానాం కర్మణాం ఫలం,
సవిషాణామివాన్నానాం భుక్తానాం క్షణదాచర." ౯

అని మూలము. ఇయ్యది

"యజ్ఞార్థాత్కర్మణోఽన్యత్ర లోకోఽయం కర్మబంధనః,
తదర్థం కర్మ కౌంతేయ ముక్తసంగస్సమాచర." ౯ అధ్యా. 3

"యజ్ఞో నామ ఈశ్వరః తదర్థం యత్క్రియతే తద్యజ్ఞార్థం కర్మ" అని భాష్యము. అను నీగీతావాక్యమునఁ గలయర్థమునే తెలుపును. భగవత్ప్రీతికరమగు కర్మము తప్పఁ దక్కినకర్మమంతయు బంధించునదియే. భగవద్విషయకకర్మము ముక్తిదము. అట్టికర్మము నాచరింపక పాపకర్మము నాచరించితివి. సమయము రాఁగా ననఁగాఁ గర్మఫలానుభవకాలము రాఁగా వృక్షములు ఆయాయిఋతువులు రాఁగాఁ దదుచితపుష్పములుగలవగురీతిఁ దత్ఫలము ఘోరరీతిని బొందును. అత్యుత్కటపాపకర్ముల ఫలము శీఘ్రమే పొందును. విషము కలిపినయన్నమును దినినవాఁడు దానిఫలము నతిశీఘ్రమే పొందునట్లని శ్రీరాముఁడు తెలిపెను. ఈవాక్యమునఁ గలయర్థమే.

"త్రిభిర్వర్షైస్త్రిభిర్మాసైస్త్రిభిః పక్షైస్త్రిభిర్దినైః,
అత్యుత్కటైః పుణ్యపాపై రిహైవ ఫలమశ్నుతే."

అన్నసూక్తియందుఁ గనంబడును. అనఁగాఁ దొలిజన్మమున నీవు శంకరు నాగ్రహమునకుఁ బాత్రుఁడవగు నంతదుష్కర్మము నాచరించితివి. దానిఫలము ననుభవించితివి. ఇఁక శీఘ్రము శాపవిముక్తి రూపఫల మనుభవింపఁగల వనునర్థము సూచింపఁబడుచున్నది. అనఁగా క్రూరకర్ములఫలములు తీవ్రరూపముగా ననుభవమునకు వచ్చునని యే యిటఁగలసారము.

"పాపమాచరతాం ఘోరం లోకస్యాప్రియమిచ్ఛతాం,
అహమాసాదితో రాజ్ఞా ప్రాణాన్ హంతుం నిశాచర." ౧౦

అని మూలము. అయ్యది

"పరిత్రాణాయ సాధూనాం వినాశాయ చ దుష్కృతాం,
ధర్మసంస్థాపనార్థాయ సంభవామి యుగే యుగే."

అనుస్వప్రతిజ్ఞను దెలుపుచున్నది. "రాజ్ఞా అహమాసాదితః" దశరథమహారాజుచే నియోగింపఁబడితిని. అనునది భగవంతుని మాయామానుషవిగ్రహత్వమును దేటపఱచుచున్నది. ఇట్లనుటంజేసి దశరథుఁడిట్టివారిని శ్రీరామునిమూలమునఁ బొలియింపఁజేయుమని వారిదుష్కర్మము ప్రోత్సహింపఁ బంపెననుసిద్ధాంతము సూచింపఁబడుచున్నది. దశరథుఁడిందులకుఁ బంపినట్లు లేదుకదా యని కొందఱడుగుదురు. శ్రీరాముఁడు సాగనున్న పట్టాభిషేకము భంగమగుటయేగాక దానిస్థానమునఁ బదునాలుగేండ్లు వనవాసము సంభవించుటచేత నిట్టు లూహించెననియు నీయూహ సమంజసమే యనియు మనము నిశ్చయింపవచ్చును.

"అద్య త్వాం పతితైర్బాణైః పశ్యంతు పరమర్షయః,
నిరయస్థం విమానస్థా యే త్వయా హింసితాః పురా." ౧౩

అని మూలము. ఈయది కర్మసిద్ధాంతమును దృఢపఱచుచున్నది

"మాముపేత్య పునర్జన్మ దుఃఖాలయమశాశ్వతం,
నాప్నువంతి మహాత్మానస్సంసిద్ధిం పరమాం గతాః. ౧౫
ఆబ్రహ్మభువనాల్లోకాః పునరావర్తినోఽర్జున,
మాముపేత్య తు కౌంతేయ పునర్జన్మ న విద్యతే." ౧౬ అధ్యా. ౮
"ప్రాప్య పుణ్యకృతాన్ లోకానుషిత్వా శాశ్వతీస్సమాః,
శుచీనాం శ్రీమతాం గేహే యోగభ్రష్టోఽభిజాయతే. ౪౧
అథవా యోగినామేవ కులే భవతి ధీమతాం,
ఏతద్ధి దుర్లభతరం లోకే జన్మ యదీదృశం. ౪౨
తత్ర తం బుద్ధిసంయోగం లభతే పౌర్వదైహికం,
యతతే చ తతో భూయస్సంసిద్ధౌ కురునందన." ౪౩ అధ్యా. ౬

అనుగీతావాక్యములు కూడఁ బైని వ్రాసినకర్మసిద్ధాంతమునే సువ్యక్తము చేయుచున్నవి.

"క్షీణే పుణ్యే మర్త్యలోకం విశంతి."

అను నీశ్రుతియుఁ బైని వ్రాసినయర్థమునే తెలుపుచున్నది. మర్త్యలోకమునఁ జేసినసత్కర్మదుష్కర్మములకు ఫలములు స్వర్గాదిలోకముల ననుభవింపవలయును. దుష్కర్మముల నొనరించిన నీవు నరకమునఁ గష్టముల ననుభవించుచుండఁగా మహాతపస్సంపన్నులగు మునులు నీచే వధింపఁబడి విమానములపైనుండి నిన్నుం గాంతురుగాక తపస్వుల కిట్టి దుర్మరణ మేల వచ్చెనని ప్రశ్నింపరాదు. తత్పూర్వజన్మమునఁ జేసిన దుష్కృతఫలశేషమే యది. దానఁ బ్రారబ్ధము నశించెను. మిగిలినది సత్కర్మఫలమే. దీనిచేతఁ గర్మఫలానుభవ మెంత వారికైనఁ దప్పదనియే యేర్పడుచున్నది ఆసిద్ధాంతమునే శ్రీరామమూర్తి ఖరునకుఁ దెలుపునెపమున లోకులకు నుపదేశించెను.

"ప్రాకృతాన్ రాక్షసాన్ హత్వా యుద్ధే దశరథాత్మజ,
ఆత్మనా కథమాత్మానమప్రశంస్యం ప్రశంససి." ౧౬

అనునది ఖరాసురుని వచనము. ఆత్మస్తుతియుఁ బరనిందయు నకృత్యములు అందు రెండింటిని నీవు చేయుచున్నావే అని ఖరుఁడు రాము నాక్షేపించెను ఇవి రెండుకార్యములును ఘాతకములే యని స్మృతులు పురాణములు తెలుపుచున్నవి.

"కామం బహ్వాపి వక్తవ్యం త్వయి వక్ష్యామి న త్వహం,
అస్తం గచ్ఛేద్ధి సవితా యుద్ధవిఘ్నస్తతో భవేత్." ౨౩

అని మూలము. రాత్రించరులకు రాత్రి బలదాయకము. అయినను మాటలతో నిఁకఁ గాలముఁ బుచ్చరాదు. యుద్ధ

విఘ్నమగునని ఖరుఁడు పలికెను. రాముని వధింపఁబూనిన ఖరుఁ డిట్లు పలుకఁ గారణమేమని విచారింతము. శాపాంతకాల మాసన్నమైనది. అతనిమనోభావములు మాఱుచున్నవి. ఆతనికి భావికర్మము ననుసరించి బుద్ధితత్త్వము మార్పు నొందుచున్నది. తనశాపవిముక్తికాల మిదియని వానికిఁ దెలియకపోయినను ప్రాక్కర్మ మాతనిఁ దాఱుమాఱు చేయు చున్నది. కావునఁ దానేమి చేయవలయునో యతఁ డెఱుంగఁడు.

"స్వభావజేన కౌంతేయ నిబద్ధస్స్వేన కర్మణా,
కర్తుం నేచ్ఛసి యన్మోహాత్కరిష్యస్యవశోఽపి తత్.
ఈశ్వరస్సర్వభూతానాం హృద్దేశేఽర్జున తిష్ఠతి,
భ్రామయంత్సర్వభూతాని యంత్రారూఢాని మాయయా."

అను నీగీతావాక్యముల ననుసరించి కర్మమాతనిస్వాతంత్ర్యము నరికట్టుచున్నది. కనుకఁ దానేమి చేయుచున్నాఁడో యతఁ డెఱుంగఁడని భావము. దీనింబట్టి జీవులు కర్మబద్ధులనియు స్వాతంత్ర్యమనునది నామమాత్రమనియుఁ దేలుచున్నది. ఆభావము స్థిరపడుటయే కర్మఫలమని మన మెఱుంగవల యును

ఈభాగమున నధ్యాత్మరామాయణమున విశేషమేదియుఁ గనఁబడలేదు. తర్వాతిరామునికథను బఠింతము.

ఖరాసురుని శ్రీరాముఁడు వధించుట.

* ధర్మవత్సలుఁడగు శ్రీరాముఁడు నిరాయుధుఁడుగా నున్న ఖరాసురునిపై బాణప్రయోగము చేయనొల్లక వేడుకగా

---

*ఇది ముప్పదియవసర్గమునఁ గలదు.

మాటలాడఁబూని యాగదపోయినందునఁ దొట్రుపడుచుండు టెఱింగి యిట్లనియె. రాక్షసాధమా! నీబలమంతయుఁ గనఁ బఱచితివే. ఇఁక నేమి చేయఁజాలుదువు? బలమున నాకంటె నల్పుఁడవయ్యు వ్యర్థముగాఁ బ్రేలెదవు. ఇంతదూరము పలికితివి కదా. వ్యర్థోక్తులయందు ధీరుఁడవే. ఇంతదనుక నీగద శత్రువులఁ జంపుచుండెను. అది నీకు విజయము కల్గించుననియే నమ్మియుంటివి. అది యిదిగో శకలములై పడినదికదా. నిన్ను వధింతునని నాతో నేమో వికత్థనములు పలికితివే. అవియు వ్యర్థములైనవి నీవు కేవలము వావదూకుఁడవు. నీచస్వభావుఁడవు. సదాచారసంపద్విహీనుఁడవు. గరుత్మంతుఁ డమృతమును హరించునట్లు నీప్రాణములు హరింతును. నీవక్షము నా బాణములు భేదింపకంఠము తెగిపడఁజేయ నూత్నరక్తము స్రవింపఁగా దాని భూమి త్రాగఁగలదు. పొరలాడుచు నీవు నలభ్యయువతినిబోలిభూమి నాలింగనము చేసికొని దీర్ఘనిద్ర పోవఁగలవు. నీవు చావఁగా మునుల కీదండకాటవి సుఖనివాసము కాఁగలదు. ఇందుఁగల రాక్షసనివాసములన్నియు మునులకు నివాసములై సుఖదాయకములగునట్లు నేఁజేసెదను. పరభయంకరప్రవర్తనముగల రాక్షసాంగనలు తమవారెల్లరు చావఁగా దుఃఖించుచు భీతిల్లి పాఱిపోవఁగలరు. నీవంటి దుర్వృత్తిగల నీభార్యలు దుఃఖ మేనాఁడు నెఱుంగనివారయ్యు నిపుడద్దానిం జక్కఁగా నెఱిఁగి నిష్కామలగుదురు. నీచవృత్తీ! పరమద్రోహీ! మునులు హోమము చేయునపుడు నీవలన నేమి శంకలు కలుగునో యని శంకించుచుండువారు అట్టిపాపాత్ముని నిన్ను వరియించినందులకు భార్యలు దుఃఖమన నిట్టిదికదా యని యెఱుంగుదురు.

అని విజృంభించి శ్రీరాముఁడు పలుకుచుండఁగా ఖరుఁడు రోషావిష్టుఁడై మహాధ్వనితో నారామునిం గని రామా! గర్వించితివి. కావున భయకాలము దాపున నున్నం గూడ దానిమాని మృత్యువశుఁడ వగుటంజేసి వక్తవ్యావక్తవ్యములు తెలియఁజాలకున్నావు. మృత్యుపాశనిబద్ధులగువారు షడింద్రియవ్యాపారములు తప్పి కర్తవ్య మిదియని తెలియఁజాలరు. అని పలికి భ్రూభంగముగదుర రణముచేయ నాయుధములకై నలుదెసలు పరికించుచుఁ జెంతనున్న మహావృక్షముం గని దాని బలముకొలఁదిగా నూడఁ బెల్లగించెను. మహాధ్వనితో దానిని రెండుచేతులంబట్టి రామునిపై వైచి దీన నీవు మృతినొందితివని పలికెను. దాని నడుమన శ్రీరాముఁడంబుల ఖండించి విగతరణపరికరుఁడయ్యు నించుకయు నను కూలుఁడుగా వాఁడు రాకుండుటంజేసి తీవ్రరోషమున రక్తాంతనయనుఁడై యతనిమేన సహస్రబాణములు నాటెను. రక్తధారలు ఫేనయుతములై వెడలినవి. అప్పుడు వాఁడు దేహము శోషిల్లినను రామునిపై నురవడించెను. ఆయుధములఁ దీసికొని ప్రయోగింప ననువుపడనియంత చెంతకు రాఁగా బాణము ప్రయోగించునంత యంతరము గల్గుటకును, వానిశరీరరక్తము తనకుఁ దగులు ననునేవగింపువలనఁ ద్వరపడి వెనుక కడుగులిడుచు నించుక యరిగెను.

అంతఁ దద్వధేచ్ఛమై నగ్నివలె వెలుంగుచు ద్వితీయ బ్రహ్మదండమువలెనుండు నొకబాణవర్య మందికొనియెను. మతిమంతుఁ డగునింద్రుఁడు భావికాలగతుల నారసి యా బాణము నగస్త్యమునిమూలమున శ్రీరామునకు నిచ్చెను. దానిని సంధించి ఖరాసురునిపైఁ బ్రయోగించెను. అయ్యది

మహానినాదము చెలంగ నద్దానవుని వక్షముం జొచ్చెను. శ్రీరామబాణాగ్నిసందగ్ధుండై పూర్వము శ్వేతారణ్యక్షేత్రమున శ్రీరుద్రనేత్రాగ్నిచే దగ్ధుండగునంధకాసురునిచందమునం బుడమింగూలెను. ఇంద్రప్రయుక్తవజ్రహతుం డగువృత్రుని రీతిగను, ఫేననిహతుం డగునముచిచందమునను, వజ్రమునం బడిన బలాసురునిపగిదిని ఖరుండు నేలంగూలెను. రాజర్షులు బ్రహ్మర్షులు వచ్చి పరమానందమున రాము నారాధించి దేవేంద్రుం డీఖరాదివధార్థమే శరభంగు నాశ్రమమున కరుదెంచెను. వీనిం జంపించునిమిత్తమే మును లుపాయము వెదకి నిన్నీస్థలమున నుండం జేసిరి. దాశరథీ! మాకార్యమే యిది. దీనిం జేసితివి. ఇంక నీయరణ్యమున మునులు సుఖముగా నుండంగలరు. అనునంత దేవతలు చారణులు విస్మయమున భేరికానినాదములు చెలంగం బూలవానం గురియించిరి. సార్థఘటికామాత్రమున మహాపరాక్రములగు పదునాల్గువేలరక్కసులు రామునిచే హతులగుట యెంతయు నాశ్చర్యము. ఎంత గొప్పకార్యమును శ్రీరాముండొనరించెను.అని పలుభంగులం బొగడుచుం దమతమనెలవులకుం బోయిరి.

అత్తఱి శ్రీరామునిపరాక్రమ మెఱింగి సౌమిత్రి సీతాదేవిని బిలుచుకొని పర్వతగుహానుండి వెడలి యాశ్రమమును బ్రవేశించెను. అన్న విజయంబుగొని మహర్షిపూజితుండగుచుండ సౌమిత్రి యెదుర్కొని సేవింప నాశ్రమముం జొచ్చెను. సీతాదేవియు శత్రుసంహార మొనరించి మహర్షి సుఖావహుండై యుండు శ్రీరామభద్రునిగాంచి పరమసంతుష్టురాలై భర్తను సమాలింగన మొనరించెను. ఆజానకి రాక్షసులు హతులగుటకు సంతుష్టినొంది రాముండాహవంబున నుంతయు

గాసినొందకుండుటం గని మహానందము నొందెను. ఇట్లు రక్కసుల నుక్కడంచి మహర్షులు పూజింప నలరారు శ్రీరామ మూర్తిం దిలకించి శీతాంశుముఖియగు నాసీత మరల మరలఁ గౌఁగిలించుకొనెను.

మహాశయులారా! అనేకవిషయములు విమర్శింపఁదగి నవి కల యీభాగమును జక్కఁగాఁ బరిశీలించి నీతుల గ్రహింతము. ఇందు శ్రీరామునిస్వభావ మెట్టిదని తేలఁ గలదు. ఖరాసురునకుఁ బ్రాణపద మనఁదగినదిగద. అనేకశత్రు వులఁ బొరిగొన్నదది. ఆవిశ్వాసమే వానియం దతనికిం గలదు. తొలుత దానిం బ్రయోగింపక పాదచారియైనపుడింక నీతఁడు సామాన్యసాధనములఁ జావఁడని యెఱింగియే దానిం బ్రయో గించెను. అది వైరిబాణముల విదారితమయ్యెను. అత్తఱి నతఁడు విభ్రాంతుఁ డయ్యెను. ధర్మవత్సలుఁ డగురాముఁడు నవ్వుచు మాటలాడెనని రామాయణమునఁ గలదు అట్టితఱి నవ్వుట మహానాయకలక్షణము కాదనవచ్చును. శత్రువధ మునఁ దప్పేమియు లేదు. కాని పరిహాసాలాపములకు శ్రీ రామున కది సమయమా యని కొందఱకుం దోఁచు. ఆసంశ యము మంచిదిగాదు. దాన భగవంతునియందుఁ గల విశ్వా సము తొలంగును.

"భిత్వా తు తాం గదాం బాణై రాఘవో ధర్మవత్సలః,
స్మయమానః ఖరం వాక్యం సంరబ్ధమిదమబ్రవీత్." ౧

అని మూలము. "ధర్మవత్సల ఇత్యనేన నిరాయుధవధోఽను చిత ఇతి శ్రీరామోఽమన్యత ఇత్యవగమ్యతే." అని గోవింద రాజులు వ్రాసిరి. ఇదెంతయు ననుచితము. ఇట్లు వ్యాఖ్యాత

యీతావున వ్రాయరాదు. తుదకు నిరాయుధునే వధించెను గదా. అనుచిత మనునభిప్రాయము రామునకుఁ గలదని మన మూహింపరాదు. కనుక 'ధర్మవత్సలః' అనుదానికి నింకొక్క రీతిగా నర్థము చెప్పవలెను మాయామానుషవిగ్రహుఁడగుట రామావతారలక్షణము. భగవంతుఁ డొకప్పుడైన స్వరూపజ్ఞానవిలసితుఁడు కాఁడని మన మూహించుటయుఁ బొరపాటు. శంకరువాక్యము రామునిమూలమున మీకెల్లరకు శాపవిముక్తి యగుననియేకదా. ధర్మవత్సలుఁ డనఁగా ధర్మమునఁ బ్రీతికలవాఁడని యర్థము సామాన్యము

"వృషో హి భగవాన్ ధర్మస్తస్య యః కురుతే హ్యలం,
వృషలం తం విదుర్దేవాస్తస్మాద్ధర్మం న లోపయేత్." ౧౬. అధ్యా. ౮

అని మనుస్మృతి తెలుపుచున్నది. ధర్మరక్షణమున వత్సలుఁడనునర్థము సముచితము. ధర్మము భగవంతుఁడే. దానియందుఁ బ్రీతి యనఁగా శంకరనామమును ధరించిన తాఁ జెప్పిన శాపవిముక్తి యని దీనిభావము. దానియందుఁ బ్రీతికలవాఁడు. కనుకనే నవ్వుచు నని యర్థము. ఇంతకాలమున కితఁడు పాపకర్మఫలానుభవమునుండి తొలంగఁజాలెఁగదా యనుభావమే నవ్వువచ్చుటకుఁ గల కారణము. "సంరబ్ధం ఖరం ప్రతి ఇదం వాక్య మబ్రవీత్." అని యన్వయక్రమము. భ్రాంతినొందిన ఖరుని ననఁగా నీయాయుధ మిట్లు వ్యర్థమయ్యెనే యని విభ్రాంతుఁడయ్యెను. ఆకాలమున నారాక్షసునిబుద్ధి యెట్లున్నదో యెవరు తెలుపఁగలరు ? శాపవిముక్తికాలము మిక్కిలి దాపుననే యున్నది. సంధికాలమే యది. రాఁగలమహాఫలము నకుఁ దగినయూహాలు క్రమ్ముకొనుచున్నవి. రాక్షసోచితములగునూహాలు వదలిపోవ సిద్ధముగానున్నవి. ఆ రెండింటి కది

సంధికాలము కదా. కావున నతనికి మహోపకారము చేయఁ బూనినరాముఁడు పక్కన నవ్వెను. దీనిచే నతనికిఁ గోపము కలుగఁ దనపై కరుదెంచుఁగాక. అపుడు వధింతుననియే రాముఁడు తలంచెను. ఈనవ్వు పరమానుగ్రహముకాని వేఱు కాదు.

"ఏతత్తే బలసర్వస్వం దర్శితం రాక్షసాధమ,
శక్తిహీనతరో మత్తో వృథా త్వమవగర్జసి." ౭

అని మూలము. "రాక్షసః అధమో యస్మాత్సః తస్య సంబుద్ధిః రాక్షసాధమ" రాక్షసోత్తమా యని యర్థము. నీకుఁగల బలసారమంతయుఁ గనఁబఱచితివి. అది యింతయే కదా. "శక్త్యా అత్యంతంహీనః శక్తిహీనతరః"అని వ్యుత్పత్తి. నీయందుఁ గల ప్రకృత్యంశ మల్పతరము సుమీ 'మత్తః' నాకంటె అనఁగా నిన్నుఁ బ్రకృతిహీనునిగా నొనరించెనని భావము.

"యద్యహంకారమాశ్రిత్య న యోత్స్య ఇతి మన్యసే,
మిథ్యైష వ్యవసాయస్తే ప్రకృతిస్త్వాం నియోక్ష్యతి." ౫౯

అను నీగీతావాక్య మీవిషయమునే తెలుపుచున్నది. ప్రకృతి నీచేత నీపని చేయించుననఁగా భావమేమి? నీవు స్వతంత్రుఁడవు కావు. పరతంత్రుడవు. కాన నీచేత నేయే కార్యములు చేయించవలయునని ప్రకృతి యూహించెనో యవియన్నియు ముందే చేయించినది. ఇఁక నీయందు శక్త్యంశము తొలఁగుచున్నది. కనుకనే వ్యర్థముగా వదరుచున్నాఁడవు. నీగతి నీవే యెఱుంగవే యని రాముఁడు హిత ముపదేశించెను. ఇది పరిహాసమా, కానే కాదు. హితోపదేశము.

మున్ను శ్రీశంకరభగవత్పాదాచార్యులు మతములం జక్కఁజేయఁబూని పండితులను మెప్పించుచుఁ దిరుగుచుండి కాశీనగరమునకుం బోవుచుండెనఁట. అందొకపురమున శక్త్యారాధనము చేయువారితో వాదముచేనపుడు శాక్తమవైదికమగుట హేయమనిరఁట. మఱుదినమే కాశీనగరమున కరుగుచుండఁగా నొకనీటికాలువ కనఁబడెనఁట. అది కడుఁజిన్నదియయ్యు వారిదృష్టికి విశాలముగను గంభీరముగను దోఁచెను. దాఁటఁజాలక కూరుచుండిరఁట. అపు డొకముదసలి పురంధ్రీమణి తా నాకాలున వీరు చూచుచుండఁగనే దాఁటి యేల కూరుచున్నారని ప్రశ్నింపఁగా దీనిని దాఁటుటకు శక్తిలేదని బదులు పలికిరఁట. ఆమె నవ్వుచు నీమతమున శాక్తమే లేదేమో యనుచు నదృశ్యయయ్యెనఁట. స్వాములాలోచించి ముక్కు చెంపలు వైచుకొని భగవతిని ధ్యానించి సర్వమతసారమే శాక్తమని నిశ్చయించుకొని కాలువందాఁటి కాశీనగరముం జేరి సభలో,

"అలింగకమచక్రాంకమజటాస్థ్యసురామిషం,
అరక్తకమనాచ్ఛిష్టం మదస్మాభిరనుష్ఠితమ్."

అని మన్మతధర్మములం దెలిపి భగవతీమాహాత్మ్యమును స్తుతించుచు.

"కదా కాలే మాతః కథయ కవితారక్తకరసం
పిబేయం విద్యార్థీ తవ చరణనిర్ణేజనజలం,
ప్రకృత్యా మూకానామపి చ కవితాకారణతయా
కదా ధత్తే వాణీ ముఖకమలతాంబూలరసతాం.
గిరామాహుర్దేవీం ద్రుహిణగృహిణీమాగమవిదో
హరేః పత్నీం పద్మాం హరసహచరీమద్రితనయాం,

తురీయా కాపి త్వం దురధిగమనిస్సీమమహిమా
మహామాయా విశ్వం భ్రమయసి పరబ్రహ్మమహిషి.
ప్రదీపజ్వాలాభిర్దివసకరనీరాజనవిధి
స్సుధాసూతేశ్చంద్రోపలజలలవైరర్ఘ్యరచనా
స్వకీయైరంభోభిస్సలిలనిధిసౌహిత్యకరణం
త్వదీయాభిర్వాగ్భిస్తవ జనని వాచాం స్తుతిరియం."

అని మహాప్రకృతిమహత్త్వమును విశదీకరించి యందుఁ బ్రకృతి విశిష్టుఁ డగునపుడే భగవంతుఁడు కార్యకరణదక్షుఁ డగు ననియు లేకున్న నేకార్యము నొనర్పఁ బూనకయుండుననియు

"శివశ్శక్త్యా యుక్తో యది భవతి శక్తః ప్రభవితుం,
న చేదేవం దేవో న ఖలు కుశలస్స్పందితుమపి."

అనుమూలము మూలమునఁ దేటపఱచిరి. ఈకథాసర్వస్వము నే శ్రీరాముఁడు ఖరునకు హితముపదేశించునెపమున మనకుఁ దెలిపెను. అనఁగా నీశక్తి హీనమయ్యెను. అది యెఱుంగక యింక నేమేమో ప్రేలుచున్నాఁడవే. రాఁగలసుగతిని దెలిసి కొనరాదా. అనఁగాఁ ద్వరపడి నన్నెదిరించి శరీరమును వదలి సద్గతినొందుమా యని బోధించెననియే యిటఁగలసారము.

"ఏషా బాణవినిర్భిన్నా గదా భూమితలం గతా,
అభిధానప్రగల్భస్య తవ ప్రత్యరిఘాతినీ." 3

అని మూలము. "తవ ప్రత్యయఘాతినీ." అని మహేశ్వర తీర్థులవా రంగీకరించినపాఠము. "తవ ప్రత్యరిఘాతినీ" అని గోవిందరాజులుగారిపాఠము. ఇంచుమించుగా నివిరెండును గథకు సమానోపకారకములే. ప్రత్యయఘాతినీ=నీవిశ్వాసము

నడంచునది. సకలలోకములను జయించుచున్న విశ్వాసము తీఱి పోయెఁగదా. అనఁగా నీకిఁక దేనియందును విశ్వాసము కలుగ రాదు. ఇది నశించినమూలమున నీకుఁగల సకలవిశ్వాసములు నశింపవలసినవే యని భావము. నీదుష్కర్మ ఫలానుభవ కాలము తుదముట్టెనని రాముని మాటలనుండి తేలెననియే యిందుఁ గలసారము.

"పాంసురూషితసర్వాంగస్స్రస్తన్యస్తభుజద్వయః,
స్వప్స్యసే గాం సమాలింగ్య దుర్లభాం ప్రమదామివ." ౭

అని మూలము. "దుర్లభాం ప్రమదామ్. ప్రకృష్టో మదశ్చేతో వికారోఽస్యా ఇతి ప్రమదా." అని యమరము. "ప్రమదో హర్షోఽస్త్యస్యా ఇతి ప్రమదా ఉత్తమయోషిత్." ఇతి మేదినీ కోశః. ఈయర్థమునే కాళిదాసు గ్రహించెను.

"నయనాన్యరుణాని ఘూర్ణయన్ వచనాని స్ఖలయన్ పదేపదే,
అసతి త్వయి వారుణీమదః ప్రమదానామధునా విడంబనా." ౧౨

కుమారసం. ౪ సర్గము.

ఉత్తమకాంతారత్న మతిప్రయత్నలభ్యము. అట్టిది లభించి నపు డాదరాతిశయమున నాలింగనసుఖమునఁ దేలినట్లు భూమిని గౌఁగిలించుకొని శయనింపఁగలవనఁగా నాసాన్నిధ్య మునఁగల్గు నీమృతి నీకు శాశ్వతానందదాయక మగుముక్తి నొసంగునని భావము.

"దుర్లభం ప్రాకృతం వాక్యం దుర్లభః క్షేమకృత్సుతః,
దుర్లభా సదృశీ భార్యా దుర్లభస్స్వజనః ప్రియః." ౫౪

చాణక్యునివాక్యము.

"తమేవమభిసంరబ్ధం బ్రువాణం రాఘవం రణే,
ఖరో నిర్భర్త్సయామాస రోషాత్ఖరతరస్వనః. ౧౩

దృఢం ఖల్వవలిప్తోఽసి భయేష్వపి చ నిర్భయః,
వాచ్యావాచ్యం తతో హి త్వం మృత్యువశ్యో న బుద్ధ్యసే. ౧౮
కాలపాశపరిక్షిప్తా భవంతి పురుషా హి యే,
కార్యాకార్యం న జానంతి తే నిరస్తషడింద్రియాః." ౧౯

అని మూలము. ఖరాసురుఁడు రాము నాక్షేపింపఁ బూనియుఁ గాలకర్మములకు లోనగుబుద్ధిగలవాఁడు కావున స్వాభిప్రాయము నిట్లు తెలిపెను. విశేషార్థమే యిట వ్రాయఁబడును.

"మృత్యువశ్యః ఖరః రామ త్వం వాచ్యావాచ్యం న బుద్ధ్యసే. ఇతి దృఢం అవలిప్తోఽసీతి చ. నిర్భర్త్సయామాస కుతః. లోకే కాలపాశవశం గతాః పురుషా మహాత్మానమపి నిర్భర్త్సయంత్యేవేతి భావః."

అని వ్యాఖ్య. ఈభావ మాతనికుండెనా యనరాదు. ఆయర్థమగునట్లు మాటలకూర్పు పొడకట్టెడు. కర్మము సత్ఫలము నీఁబూనియున్నదికదా. కావున మనోభావములు మాఱుచుండును. ఇది విరుద్ధము కాదు. స్వభావమే. శ్రీరాముని భావము ఖరునిభావము నిపుడు మార్పునొందినవి. పూర్వకర్మసంబంధముననే యని మన మెఱుంగవలయును. లోకమున మరణకాల మాసన్నమయ్యెనని యెఱింగి రోగి తనపగవాఁడు కనఁబడఁగా మంచిమాటలాడును. ఏల? కర్మమే యాతని నట్లులాడించునని మనము నిశ్చయింపవలయును.కనుకనే "మరణాంతాని వైరాణి" అన్నసూక్తి వెలసెను. "నిరస్తషడింద్రియాః" అనఁగా వదలివేయఁబడిన జ్ఞానేంద్రియములయు నంతఃకరణముయొక్కయు వ్యాపారములు గలవారలై కార్యాకార్యముల నెఱుంగఁజాలరు. ఏల? కాలపాశపరిక్షిప్తులయి. అనఁగాఁ

గాలపాశములు తనను బంధింపఁగా జ్ఞానేంద్రియాంతఃకరణ వ్యాపారములు నిలిచిపోవు. అనఁగాఁ దనకు లోఁబడక వాని యిష్టానుసారము ప్రవర్తించునని భావము. కావున నట్టివారు కృత్యాకృత్యముల నెఱుంగఁజాలరు. అనునది న్యాయ్యమే. ఈనియమము ననుసరించి ఖరునిదురూహాలు తాఱుమాఱయ్యె నన నందు విచిత్ర మేమున్నది?

"తమాపతంతం సంరుద్ధం కృతాస్త్రో రుధిరాప్లుతం,
అపాసర్పత్ప్రతిపదం కించిత్త్వరితవిక్రమః." ౨౩

అని మూలము. శూరుఁడు వెనుకంజవేయరాదు. ఇప్రుడు రాముఁడు వెనుక కడుగులు పెట్టెను. వీరధర్మమా యను ప్రశ్నము మంచిది కాదు. ఖరుఁడు బాణములు దేహమున నాటఁగా రక్తధారలు వెడలుచుండఁగా రాముని చెంతకుఁ బరుగిడెను. ఆరక్తదేహమును దానిదుర్గంధమును గాంచి యేవగింపు కలుగఁగా సకలాస్త్రముల శిక్షణమునఁ బండితుఁ డగురామచంద్రుఁడు త్వరగా నడుగులిడుచు బాణమువదలు నంతయే నంతరములేకుండ వాఁడు పైఁబడ రాఁగా నించుక వెనుక కడుగులు పెట్టెను. ఇది భయంపడినజాడను గనఁ బఱచునా? వీరపురుషోచితమే యిదని వ్యాఖ్యాతలు వ్రాసిరి. ఇట్లు ఖరాసురుఁడే చేసియుండినఁ బాఱిపోయె ననుదురుగదా యని కొందఱడుగుదురు. దీనివాస్తవార్థమేది? అనఁగా ఖరా సురుఁడు పడిపోవవలసినచోటునకు వాఁడు రావలయును. ఆచోట నపుడు శ్రీరాముఁ డున్నవాఁడు. మృత్యువాతని నీస్థలమునకుఁ బొమ్మని త్రోయుచున్నది. మృత్యువు పాశములఁ దగిలించి వాని నీడ్చుకొనివచ్చుచున్నది. శ్రీరాముఁ డది యెఱింగి కొన్నియడుగులు వెనుకకు జరగెను. ఇంతకుముందే

రాముఁడు తెల్పియున్నాఁడు. నీవు భూమిని గౌఁగిలించుకొని నిదురింతువని. ఆమాట ప్రకారమే మృత్యుదేవత యీడ్చుకొనివచ్చుచుండఁగాఁ దానేమి చేయవలయునో ఆలోచించెను. ఆతని దీర్ఘనిద్రకుఁ దగినచోటిదియని యెంచెను. అంత దూరము వెనుక కరిగెను. సకలాయుధములు పోవ దుర్బలుఁడై యుండు నాతనికి భయంపడి కాదని మనము గ్రహించుట పొరపాటుగాదు. ఈభాగమునఁగల "అపాసర్పత్ప్రతిపదం కించిత్" అను దానికి మూఁడడుగులు వెనుకకుఁబోయెను అను నర్థమును గ్రహించి ఉత్తర రామచరిత మనునాటకమున భవభూతిమహాకవి

"వృద్ధాస్తే న విచారణీయచరితాస్తిష్ఠంతు కిం వర్ణ్యతే
సుందస్త్రీదమనేప్యఖండయశసో లోకే మహాంతో హి తే,
యాని త్రీణ్యపరాఙ్ముఖాన్యపి పదాన్యాసన్ ఖరాయోధనే,
యద్వా కౌశలమింద్రసూనునిధనే తత్రాప్యభిజ్ఞో జనః."

అని వ్రాసెను 'ప్రతిపదం కించిత్' అనుదానికి "ద్విత్రాణి పదాని కించిత్ప్రష్ఠతో గచ్ఛతీత్యర్థః" అని వ్యాఖ్యాతలు కూడ వ్రాసిరి.

"తతః పావకసంకాశం వధాయ సమరే శరం,
ఖరస్య రామో జగ్రాహ బ్రహ్మదండమివాపరం." ౨౮

అని మూలము. అగ్నివలె వెలుఁగుచు రెండవ బ్రహ్మదండము వలెనున్న యొకబాణమును దీసికొనెను. "బ్రహ్మదండం బ్రహ్మశాపమ్" అని గోవిందరాజులు వ్రాసిరి. బాణమగ్నివలె వెలయు టెట్లనుశంక పొడమవచ్చును. ఇది బ్రహ్మాస్త్రము కాదు. ప్రకృతి బాణమే. ప్రాయికముగా శూరులు యథాశక్తి న్యాయము

ననుసరించి కొన్ని మంత్రముల నుపాసించియుందురు. అవి సిద్ధిం పఁగాఁ దదధిదైవతము ప్రత్యక్షమగు. నాఁటంగోలె నతనియా హ్వానము ననుసరించి యవి సాన్నిధ్య మొసంగుచుండును. వల సినతఱి సాధకుఁ డెట్టిబాణమునైనను గ్రహించి దానియం దా మంత్రము నభిమంత్రించును. అత్తఱి నా దేవత తేజస్సు దాని యందావహిల్లు. కనుక నాకాశమున నది మిక్కిలి తేజోవంత ముగాఁ గనంబడును. ప్రకృత మాబాణము బ్రహ్మదండమంత వీర్యము గలదియగుచు నగ్నివలె మెఱయుచుండెనని భావము.

"స తం దత్తం మఘవతా సురరాజేన ధీమతా,
సందధే చాపి ధర్మాత్మా ముమోచ చ శరం ప్రతి." ౨౪

అని మూలము. దేవేంద్రుఁ డాబాణమును రాఁగలయుద్ధము నెఱింగి యగస్త్యునిమూలమున రామున కిచ్చియుండెను. అనఁగా ఖరాదిదానవులు దుర్దాంతులగుటచేఁ దీవ్రనారాచ ములు వారిం జంపఁగలవాని నేర్పఱచి యింద్రుఁడు దండ కారణ్యమునకు శ్రీరాముఁడు రాఁగా నీయవలయునని యగస్త్యునికడ నుంచియుండెననియు దాని నతఁ డిచ్చె ననియు మన మెఱుంగవలయును.

"వ్యాఖ్యాతల యభిప్రాయము మూలకర్తది కాక పోవచ్చు ననువాదము తుచ్ఛము" అని నేను వ్రాయఁగా దానిని వావిలికొలను సుబ్బరావుగా రుదాహరించి "అను వాక్య మెంతతుచ్ఛాతితుచ్ఛమో కంటిరి కదా యని" తమ శ్రీరామావతారతత్త్వతత్త్వమున వ్రాసిరి. ఇంచుక సమా ధానము వ్రాసెదను. ఇందు బాణమును దేవేంద్రుఁడు రామున కీయలేదు. అగస్త్యముని యిచ్చెను. ఇంద్రుఁ డగస్త్యముని మూలమున నిచ్చెనని వ్యాఖ్యాతలు వ్రాసిరి. "అగస్త్యముఖే

నేతి" శేషః. అని ఇంద్రుఁడు మునియాశ్రమముకడకు రాముఁడు రాఁగాఁ దానాతని నపుడు చూడక పోయెనని లోపలఁ బాఠకులు చదివియే యుందురు. ఇచ్చో భాషాంతరీకరణములం బరిశీలింపుఁడు. పాఠకమహాశయులకు శ్రమమీయ నిష్టము లేక మఱొకచోట వ్రాసినదయ్యు నామూలము నిట మరల వ్రాయుచున్నాఁడను.

"తమాపతంతం సంరబ్ధం కృతాస్త్రో రుధిరాప్లుతం,
అపాసర్పత్ప్రతిపదం కించిత్త్వరితవిక్రమః. ౨౩
తతః పావకసంకాశం వధాయ సమరే శరం,
ఖరస్య రామో జగ్రాహ బ్రహ్మదండమివాపరం. ౨౪
స తం దత్తం మఘవతా సురరాజేన ధీమతా,
సందధే చాపి ధర్మాత్మా ముమోచ చ ఖరం ప్రతి." ౨౫

అను నీమూలములకుఁ బద్యములఁ బరికింపుఁడు.

సీ. "ఖరుఁ డట్లు జృంభించి కార్ముకమున సాయ
కముఁ గూర్చుటకుఁగాని కడఁగిదాని
విడుచుటకుంగాని తడవు లేకుండఁగఁ
దనమీఁదఁబడివచ్చుటను రఘూత్త
ముఁడు చూచి తానప్డు తొడిగినయాసాయ
కము వైచుటకు సందుగల్గుటకును
దనుజునిమేనిరక్తము తనతనువును
నంటునో యనునసహ్యమున నడుగు
తే. లిడుచు నొకకొంత వెనుకకు నేగె; నంత
ఖరునిఁ జంపంగఁ బూని విక్రమము మెఱయ
నగ్నివలె మండుచుఁ బొల్చు యపరమైన
బ్రహ్మదండమువలె నున్న బాణము గొని. ౨౨౫

క. నారిం గూర్చెను మనుజం
భారియు మతివిభవయుక్తుఁ డై రామునకున్
దారాఁదగు కాలస్థితి
నారసి యాశర మగస్త్యుఁ డనుమునివలనన్. ౭౭౬

ఆ. కలుగునట్లుచేసె;" ఆంధ్ర శ్రీమద్రామాయణము.

ఉ. "చిల్లులువోవ మేను వెసఁ జేసిన నెత్తురుకొండవంక నాఁ
బెల్లుగఁ దోర్లవే దనను బెల్కుఱి తాళఁగ లేక మత్తుసం
ధిల్లఁ గృతాస్త్రుపైఁబడఁగఁ బేఁకువ జివ్వన రాఁగ నెత్తు
చి, ప్పిల్లెడు మేనివానిఁ గని వెన్కడుగుంచి జవైక
గామియై. ౭౮౪

ఉ. కాంతిని బ్రహ్మదండమునకంటె ఘనంబగుపావకాభదు
ర్దాంతశరంబు శక్రగము గ్రక్కున వైవఁగఁ బిడ్డువోలె నా
శాంతము మాఱుమ్రోయఁ జని."
అని వావిలికొలను వారి రామాయణము.

"మఘవతా సురరాజేన ధీమతా భావజ్ఞేన దత్తమగస్త్యముఖే
నేతి శేషః" అని వ్యాఖ్య. ఇపుడు వీరు మూలార్థమును బాడు
చేసినారు కదా. వీరిపద్యము దేవేంద్రునిబాణమని యర్థ
మిచ్చును. ఎట్లు వచ్చెనన్న నిందు లేదు. ఇంద్రుఁ డిచ్చినట్లే
యర్థమగు. వ్యాఖ్యానాభిప్రాయము నెఱుంగక నేను బద్యము
పాడు చేసితినని యాక్షేపించిన సుబ్బరావుగారే యీభాగ
మంతయుఁ బాడుచేసిరికదా. తుచ్ఛాతితుచ్ఛమని వ్రాసిన వీరి
వ్రాఁతయే వారిపద్యమును దుచ్ఛాతితుచ్ఛముగా నొనరించు
చున్నది. మాటకుమాట యనునానుడిని బురస్కరించుకొని
వ్రాయవలసివచ్చెఁగదా యని విచారించుచు నింతట నీవిష
యమును వదలి ప్రకృతమునకుం గడంగెద.

"స పపాత ఖరో భూమౌ దహ్యమానశ్శరాగ్నినా,
రుద్రేణేవ వినిర్దగ్ధః శ్వేతారణ్యే యథాంతకః." ౨౭

అని మూలము. "శ్వేతారణ్యం కావేరీ సింధు సంగమ నికట దేశః" అని వ్యాఖ్య. 'రుద్రేణ రుద్ర నేత్రాగ్నినా దగ్ధో౽ంతక ఇవ.' అని వ్యాఖ్య. ఈశ్వరుని తృతీయ నేత్రాగ్ని యప్రతిహతమగు నట్లు శ్రీరాముని బాణాగ్ని యాపరాక ఖరుని గూల్చెనని కదా భావము. ఇపుడు భగవంతుఁడు రుద్రుఁడే యగును. శరాగ్నిచే వాని ప్రాణములఁ దీసెను.

"ఆదావభూచ్ఛతధృతీ రజసాస్య సర్గే
విష్ణుస్స్థితౌ క్రతుపతిర్ద్విజధర్మసేతుః,
రుద్రో౽ప్యయాయ తమసా పురుషస్స ఆద్య
ఇత్యుద్భవస్థితిలయాస్సతతం ప్రజాసు." ౧౧ స్కం. ౪ అధ్యా.

"అహం భవో రుద్ర ఇమే ప్రజేశాః దక్షాదయో యే భవధాదయశ్చ,
స్వర్లోకపాలాః ఖగలోకపాలా నృలోకపాలా స్తలలోకపాలాః,
యత్కించ లోకే భగవన్మహస్వదోజస్సహస్వద్బలవత్క్షమావత్." ౪౫
౨ స్కం. ౬ అధ్యా.

అను శ్రీభాగవత ప్రమాణములకు

"నమోస్తు తే శాశ్వతపుణ్యయోనే బ్రహ్మాధిపం త్వామృషయో వదంతి,
త్వామేవ నారాయణశబ్దసంజ్ఞం నరం చ సత్యం ప్రవదంతి సంతః."
త్వత్తో జాతాని భూతాని స్థావరాణి చరాణి చ,
త్వయా సృష్టమిదం కృత్స్నం త్రైలోక్యం సచరాచరం. ౪౧౪
విద్మః కృష్ణ! పరాం భక్తిమస్మాసు తవ శత్రుహన్,
వృణీష్వాష్టౌ వరాన్ కృష్ణ! దాతాస్మి తవ సత్తమ,
బ్రూహి యాదవశార్దూల యానిచ్ఛసి సుదుర్లభాన్." ౪౩౪
శ్రీమహాభార. అను ౧౪ అధ్యా.

శ్రీకృష్ణుఁడు శంకరుని వినుతించిన యీమహాభారతప్రమాణములకు,

"ఇతి సంచింత్య మనసా పురాణం రుద్రమీశ్వరం. ౨౮
పుత్త్రార్థమారాధితవానహమాత్మానమాత్మనా,
న హి విష్ణుః ప్రణమతి కస్మైచిద్విబుధాయ చ. ౨౯
యత ఆత్మానమేవేతి తతో రుద్రం భజామ్యహం,"

శాంతి. ౩౪౨ అధ్యా.

అని శ్రీకృష్ణుఁడు శంకరుం గూర్చి తపస్సుచేసి శంకరుఁడు ప్రత్యక్షము కాఁగా వినుతించిన యీమహాభారతమునఁ గల ప్రమాణములకు,

"స ఏష రుద్రభక్తశ్చ కేశవో రుద్రసంభవః,
సర్వరూపంభవం జ్ఞాత్వా లింగమర్చయతి ప్రభుః." ౯౭

ద్రోణ. ౨౦౨ అధ్యా.

అని ద్రోణపర్వమున వ్యాసులు తెల్పిన యీవాక్యములకును మధ్యవైష్ణవులు మధ్యదాసులు మధ్యయోగులు నగుపుణ్యాజనులు, రుద్రునకు విష్ణువునకు భేదము కలదనియు, రుద్రుఁడు విష్ణుభక్తుఁడనియు, విష్ణువు రుద్రభక్తుఁడు కాఁడనియుఁ బామరులకు బోధించుచు ధనార్జనముచేయుచుండుజాల్ములు నగు వేదాంతులు సమాధాన మేమి చెప్పుదురో? ఇట్లు గ్రంథములు పరిశీలించుకొలందినిదుర్మతాభిమానపిశాచావేశమున నొడలు తెలియక యుండువావదూకుల ముఖపిధానముచేయుచు వీరిరువురొక్కతత్త్వమునుండి వచ్చినవారనియుఁ గార్యార్థము వేఱురూపములుగా నుండువారే యనియు ఒక్కరికొకరు భక్తులని పురాణములు చెప్పుట యిందొక్కరిని సేవించిన నిరు

వురను సేవించినట్లే యని తెల్పుటకే యగును. వారివారి కర్మము ననుసరించియే దైవమునుగొల్చినను భగవంతుఁ డతఁడే యని భావింపవలయునని సకలశ్రుతిస్మృతిపురాణేతిహాసముల తాత్పర్యమనియు నట్లు భావించువాఁడే భక్తుఁడుకాని భేద భావముగలవాఁడు భక్తుఁడు కాఁడనియు మన మెఱుంగవల యును. ఈ ప్రమాణములయర్థము ననుసరించి యీచోట శ్రీరాముఁడు తనశాంతమును దాఁచి రాక్షసుని శాపవిముక్తి ననుగ్రహించి కృతార్థుని చేయందలంచి రుద్రరూపమును దాల్చెనని మన మర్థముఁ చేసికొనవలయును. దీనిచేఁ బాఠకుల కిసుమంతయుఁ బాపమురాదు. భక్తిదృఢముగా నెలకొనును. రుద్రుఁడే రాముఁడన్నను, రాముఁడే రుద్రుఁడన్న నెగిరిపడు వారు వేఱుగా వారిదుష్కర్మముల ననుసరించి భావింతురు గాక. సర్వేశ్వరుఁ డెల్లర నేకరీతిగా ననుగ్రహించుఁగాక యనియే మన మాపరాత్పరుని బ్రార్థింపవలయును.

"అహో బత మహత్కర్మ రామస్య విదితాత్మనః,
అహో వీర్యమహో దాక్ష్యం విష్ణోరివ హి దృశ్యతే. 3౬
ఇత్యేవముక్త్వా తే సర్వే యయుర్దేవా యథాగతం,"

అని మూలము. 'విష్ణోరివ హి దృశ్యతే'అనుచో నర్థముఁ విష్ణు మూర్తికున్నయట్లే రామునకుం గలదనికదా యర్థము. ఇరువ దేడవశ్లోకమునందు రుద్రుఁడే శ్రీరాముఁడయ్యెనని నావ్రాసిన యర్థ మసంగతమనుమూఢదాసులు క్షుద్ర వేదాంతులు కపట యోగులు ధనదాసులు 'విష్ణోరివ' యను నీచోట నేమందురు? రుద్రునివలె ననునది యుపమానమనినచో నిచ్చోటఁగూడ నంతియకదా. రాముఁడు విష్ణువను టెట్లు? ఇట్టితావుల బుద్ధి మంతులు విష్ణువుతో శ్రీరాముని సాటిచెప్పుట విష్ణుసంబం

థములగుకథలు స్మృతికిం దెచ్చుటకే. ఈయుపవు రాకతత్త్వమే యని మనము భావింపవలయును. మఱియు సర్వరూపములు నాపరమేశ్వరునివే యని తలంపవలయును. కాని మనయొక్క యాకృతినే మది నిల్పుకొనుచు నారూపమున నాభగవంతుఁడు వెలసెనని తలంచుచు ధ్యానింపవలయును. అప్పుడే దేవతాద్వేషము మతద్వేషము నశించును. ఇట్లే యీరామాయణమున నెల్లతావులను శ్రీరాముఁడే భగవంతుఁడుగ సీతయే మూలప్రకృతిగాఁ దలంపవలయును. భిన్నములగు నర్థములు తోఁచుతావులంగూడ నిట్లే సమన్వయము చేసికొనవలయును. దానిచేఁ బరమతములయందుఁ గలయేవగింపు తొలంగును. సర్వమతములు తరణోపాయములను భిన్నభిన్నమార్గములచే బోధించు ననువిషయము తేటపడును. అట్టి నిష్కల్మషజ్ఞానము కలుగుటకే సద్గ్రంథములం బఠించుట ఇంకను మతద్వేషములఁ బెంపొందించుకొనుటకుం గాదు.

"తం దృష్ట్వా శత్రుహంతారం మహర్షీణాం సుఖావహం. ౩౯
బభూవ హృష్టా వైదేహీ భర్తారం పరిషస్వజే,
ముదా పరమయా యుక్తా దృష్ట్వా రక్షోగణాన్ హతాన్. ౪౦
రామం చైవావ్యథం దృష్ట్వా తుతోష జనకాత్మజా,
తతస్తు తం రాక్షససంఘమర్దనం సభాజ్యమానం ముదితైర్మహర్షిభిః,
పునః పరిష్వజ్య శశిప్రభాననా బభూవ హృష్టా జనకాత్మజా తదా." ౪౧

అని మూలము. ఇందు మొదటిశ్లోకమునకు వ్యాఖ్యాతలు విశేషార్థములఁ బెక్కుభంగుల వ్రాసిరి. వానిసారము నా యాంధ్రశ్రీమద్రామాయణమున వ్రాయఁబడినది. ఇందు విశేషములను మాత్రమే పరిశీలించి వానితత్త్వమును గ్రహింపఁదగును. "శత్రుహంతారమ్" దర్శనమూలమున సంభాషణ

మూలమున ఖరాసురుని యంతశ్శత్రువులంగూడి హరించిన వాఁడు. అనఁగా రాముఁడు పలికిన యొక్కొక్కమాటయు నాజన్మమున నతఁ డరిషడ్వర్గమునకు లోనై చేసినదుష్కర్మ ముల నావిష్కరించునదియే. ఏటికది? ఆమూలమున నెల్లరకు శ్రీరాముఁ డుపదేశించెననికదా సారము. బాహ్యశత్రువులఁ బరిమార్చుట యొకగొప్ప యనఁదగునా? బాహ్యశత్రువులం బోలె నంతశ్శత్రువుల నడంచువాఁడు కదా భగవంతుఁడు. కనుకనే "మహర్షీణాం సుఖావహమ్" ఋషతి ప్రాప్నోతి సర్వాన్ మంత్రాన్ జ్ఞానేన పశ్యతి సంసారపారం వా ఇతి ఋషిః. జ్ఞానసంసారయోః పారగంతా" జ్ఞానసారమును సంపూర్ణముగా నెఱింగినవాఁడు. సంసారసాగరమును దరించిన వాఁడు ఋషి యనఁబడును. ఇదియే దీనివ్యుత్పత్తి. లోకమున నీఋషు లేడువిధములఁ బిలువఁబడుదురు.

"సప్త బ్రహ్మర్షి దేవర్షి మహర్షి పరమర్షయః,
కాండర్షిశ్చ శ్రుతర్షిశ్చ రాజర్షిశ్చ క్రమావరాః." రత్నకోశము.

వీరొకరికంటె నింకొకరు తొలుతనుండి యల్పఖ్యాతిగలవారని చెప్పఁబడినది. కాని యది లోకవ్యవహారార్థము. జ్ఞానసారము నెఱింగినవారికి సుఖమును గల్గించువాఁడు. 'ఆనందో బ్రహ్మేతివ్యజానాత్' అనునుపనిషద్వాక్యము ననుసరించి మహర్షులకు సుఖమనఁగా శాశ్వతానందమును గలిగించువాఁడని యర్థము. అరిషడ్వర్గవినాశనమే యానందదాయకము. ఆనందమే బ్రహ్మస్వరూపము. భగవద్దర్శనము సంభాషణము కామక్రోధాదుల నాఱింటిని మొదలంటఁ బెఱికి శాశ్వతానందమును గలిగించునది యనియేకదా యిందలిసారము. 'తం భర్తారం' ఆశ్రీరాముని దృష్ట్వా చూచి,

"ప్రకృతిం పురుషం చైవ విద్ధ్యనాదీ ఉభావపి,
వికారాంశ్చ గుణాంశ్చైవ విద్ధి ప్రకృతిసంభవాన్. ౧౯
య ఏవం వేత్తి పురుషం ప్రకృతిం చ గుణైస్సహ,
సర్వథా వర్తమానోఽపి న స భూయోఽభిజాయతే. ౨౩
సమం సర్వేషు భూతేషు తిష్ఠంతం పరమేశ్వరం,
వినశ్యత్స్వవినశ్యంతం యః పశ్యతి స పశ్యతి." ౨౭ గీత. ౧౩ అధ్యా.

అను శ్రీకృష్ణోపదేశము ననుసరించి తన్నెడఁబాయక భరించునట్టి యీశ్వరుని, రామనామమున నిప్పు డలరు భగవంతుని, దా వ్యాపింపకున్న నామరూపక్రియలు లేక తా వ్యాపింప నామరూపక్రియావంతుఁడై యుండు నద్వితీయుని, లీలార్థము భిన్నరూపముననున్న సీత యను పేరఁ బిలువంబడు నామహాప్రకృతి చూచి తానపుడు వైదేహి గావున మహానందమంది 'పరిషస్వజే' =కౌఁగిలించుకొనెను. అనఁగాఁ దేజోరూపమున నతనియం దైక్యమయ్యెనని యర్థము. లక్ష్మణుఁడు చూచుచుండఁగా రక్తసిక్తాంగుఁడై యుండు

"స రామో బహుభిర్బాణైః ఖరకార్ముకనిస్సృతైః,
విద్ధో రుధిరదిగ్ధాంగో బభూవ రుషితో భృశం." ౨౪ స్కం. ౨౮

వానిని గౌఁగిలించుకొనెనన లోకాచారవిరుద్ధము గాదా. కావున దగ్గరకుఁ బోయి నిలిచెనని ప్రాతీతికార్థము చెప్పవలయును. వాస్తవార్థము. ప్రకృతిపురుషుల కభేదమే కాన నందైక్యమయ్యెనని గ్రహింపవలయును. ప్రకృతిపురుషులు వేఱుగా నుండరాదా యనువారుండ రనుకొందును. ప్రకృతి యన భగవదిచ్ఛయే. అగ్నికి దాహికాశక్తికి భేదము చేయరానియట్లు ప్రకృతిపురుషులకు వాగర్థములకు భేదము వచింపరాదు. కార్యార్థము వేఱువేఱుగా జగమున నవతరించిరి.

సకలరూపములు తదంశములే కదా. ఇది "తం దృష్ట్వా" అను మొదటిశ్లోకమునకర్థము. ఇచ్చోటఁ దేజోరూపమున నాత నిం బ్రవేశించె ననునర్థము సంగతమా యనువా రుందురు.

'రామం వినా గుహాగతా సీతా తతో నిర్గత్య నిరస్తసమస్తశత్రుం రామం పరిషస్వజ ఇత్యనేన హృదయగుహాగతో జీవః పరతంత్రః ఆచార్య ముఖేన పరమశేషిణం దృష్ట్వా తేన సకలవిరోధివర్గే నివర్తితే తతో నిర్గత్య సూరిపరిషదాసీనం శేషిణమాసాద్య తద్భోగపరివాహానమనుబభూవేతి ధ్వన్యతే.'

అని గోవిందరాజులు వ్రాసిరి. ఈభావ మెట్లు వారికిఁ దోఁచెనో యట్లే నేవ్రాసినయర్థము కూడ నని గ్రహింపఁ దగుననియే ప్రశ్నమునకు సమాధానము.

ఇఁక రెండవదగు "ముదా పరమయా యుక్తా" అను దానికి విశేషార్థ మేమనఁగా. హతులగురాక్షసులం గని పరమప్రీతినొంది, యించుకేనియు వ్యథనొందకున్న రాముం గాంచి జానకి తుష్టినొందెను. తమయవతారఫల మాపన్న పరిత్రాణమే కనుక శాపాగ్నిదహ్యమానులగు చతుర్దశసహస్ర సంఖ్యాకుల రాక్షసకులజనితుల శీఘ్రకాలమున శాపవిముక్త లనుగా నొనరించి హాయిగూర్చినందులకే యానందించెను. ఆఘోరయుద్ధమున శ్రీరామమూర్తి యించుకేనియు వ్యథ నొందకయే యుండెను. అందఱఁ జంపి యయ్యో యనక సం తోషమున రాముఁడుండెను. ఏల? దుర్గతుల నలయువారికి సుఖము చేకూర్చితిననియే రాముని యానందము కాన మన శ్చింత నొందకుండెను. అనఁగా వారికర్మమున వారే హతు లైరి ఉత్తమఫలములఁ దనసందర్శనసంభాషణముల నొందఁ గల్గిరి. ఇఁక మనశ్చింత యేటికి?

"అంతవంత ఇమే దేహా నిత్యస్యోక్తాశ్శరీరిణః,
అనాశినోఽప్రమేయస్య తస్మాద్యుధ్యస్వ భారత. ౧౮
య ఏనం వేత్తి హంతారం యశ్చైనం మన్యతే హతం,
ఉభౌ తౌ న విజానీతో నాయం హంతి న హన్యతే." ౧౯

అను నీగీతోపదేశసారము నెఱింగినపండితులకే విచారము కలుగదన నిఁక నట్టియుపదేశములు చేసినభగవంతునకు విచార మేల కలుగును? అందు మృతినొందిన దనఁబడునది తుచ్ఛశరీరము. భగవత్కళ నశించునది కాదు. శాశ్వతము కదా. ఇఁక దుఃఖ మెందులకు? అను నీగీతోపదేశమును జక్కఁగా నెఱింగినవారికి విచారమే యుండదని భావము.

మూఁడవశ్లోకమగు "తత స్తు తం రాక్షససంఘమర్దనమ్." అనుదాని భావమేమని విచారింతము. "ముదితైర్మహర్షిభిః" సంతుష్టులగుమహర్షులచేఁ గొనియాడఁబడుచున్న రామభద్రుని గాంచి సీత చెంతకేగి యానందించెనని ప్రాతీతికార్థము. పరమ కరుణాళువులగు మహర్షుల కందఱు చచ్చి పడియుండఁగా నానంద మేల యనుశంక కలుగవచ్చును. కష్టఫలముల ననుభవింపఁజేసిన భగవంతుని గన్నులారఁ గాంచఁగల్గిరికదా మహర్షులు.

"సుదుర్దర్శమిదం రూపం దృష్టవానసి యన్మమ,
దేవా అప్యస్య రూపస్య నిత్యం దర్శనకాంక్షిణః. ౫౨
మత్కర్మకృన్మత్పరమో మద్భక్తస్సంగవర్జితః,
నిర్వైరస్సర్వభూతేషు యస్స మామేతి పాండవ." ౫౫ గీత.౧౧ అధ్యా.

అన్న గీతావాక్యముల ననుసరించి యప్పటి శ్రీరాముని యాకారము సుదుర్దర్శమే. అనఁగా దివ్యతేజోవిరాజమానమయ్యుఁ గల్పితాకస్మికక్రోధసంయుతము. కాని దివ్యదృష్టిగలమహర్షు

లకు సుదర్శనమే. దేవతలుకూడ సర్వదేవతాత్మకమగు నారూప
మును జూడఁగోరుదురు. ఆ తేజ స్సద్భుతము. అట్టిరూపమును
గాంచినవారు ప్రాణులకుం గలశక్తియుక్తుల నెఱుంగుదురు.
అపుడు "మత్కర్మకృన్మత్పరమః" అన్నయట్లు భగవత్కా
ర్యాదరులే యగుదురు. కనుకనే మహర్షు లాఘోరయుద్ధ
మును జూడఁగోరి వచ్చిరి. అహింసావ్రతము నవలంబించిన
వారలయ్యుఁ గర్మసిద్ధాంతమును బ్రత్యక్షముగా నెఱుంగఁ
గోరి యరుదెంచిరి. వారికర్మము వారిఁ బురికొలుపుట. వారి
యుద్రేకము లోనగునవి కాంచినపుడు పరమేశ్వరునియాశ
యము స్పష్టమయ్యెను. కాననే మహానందమంది భగవంతు
నారాధించిరి. "శశిప్రభాననా" అనువిశేషణము జానకి కీయఁ
బడినది. "తదా శశిప్రభాననా జనకాత్మజా హృష్టా బభూవ"
అని యన్వయము. ఇచ్చో "శశిబింబాననా" యనక "శశిప్రభా
ననా" యని మహాకవి యేల ప్రయోగించెనని విచారింతము.

"ముక్తా ధ్యేయా శశిజ్యోత్స్నా ధవళాకృతిరంబికా. ౭౧
రక్తసంధ్యకరోచిస్స్యాద్వశీకరణకర్మణి,
కవిత్వే విశదాకారా స్ఫటికోపలనిర్మలా. ౭౨
ధనలాభే సువర్ణాభా చింత్యతే లలితాంబికా,
సర్వసంపత్తిలాభే తు శ్యామలాంగీ విచింత్యతే. ౭౩
నీలా చ మూకీకరణే పీతా స్తంభనకర్మణి,
ఆమూలమాబ్రహ్మబిలం జ్వలన్మాణిక్యదీపవత్. ౭౪
యే ధ్యాయంతి మహః పుంజం తే స్యుస్సంసిద్ధసిద్ధయః,
ఏవం బహుప్రకారేణ ధ్యానభేదేన కుంభజ. ౭౫
విభావయంతశ్శ్రీదేవీం భజంతే మహతీం శ్రియం,
ప్రాప్యతే సద్భిరేవైషా నాసద్భిస్తు కదాచన." ౭౬

బ్రహ్మాండ. ౪౨ అధ్యా.

"శ్వేతవర్ణా సాంఖ్యాయనసగోత్రా గాయత్రీ" అనుట క్రొత్తది కాదు కదా. ఆకాశమున నిలిచి భగవంతునిఁ గాంచువారు మహర్షులు ఫలాభిసంధిరహిత కర్మాచరణపరాయణులు. వారు కోరఁదగినది ముక్తి. అచ్చోఁ బ్రకృతిపురుషు లిరువురు లీలార్థము వేఱురూపముల నున్నవారు. ఇట్టులుండు టరుదు. విపన్నులగు యాజ్ఞవల్క్యమునితనయులను వారిపరివారమును శాపవిముక్తులను జేసి తమయవతారఫలమును బ్రసాదించియున్నారు. అట్టిచోట వారిని గన్నులారఁ గాంచు మునులు ధ్యానింపవలయును. శ్రీరాముని తేజస్సిపుడు రుద్రతేజస్సుగనే యున్నది. చెంతనే మహాప్రకృతి యున్నది. ఆమెను "ముక్తౌ ధ్యేయా శశిజ్యోత్స్నా" యనుశాస్త్రము ననుసరించి వెన్నెలవంటి తేజస్సుగలదానినిగా ధ్యానింపవలయును. కనుకనే మహర్షియు మహాకవియునగు వాల్మీకి "శశిప్రభాననా" అని వచించెను. కనుకనే,

> "లౌకికానాం హి సాధూనామర్థం వాగనువర్తతే,
> ఋషీణాం పునరాద్యానాం వాచమర్థోనుధావతి."

అన్నసూక్తి ప్రసిద్ధమయ్యెను.

> "ఏతస్మిన్నంతరే విష్ణురుపయాతో మహాద్యుతిః."

అని బాలకాండమునందుఁ గలదు కదా. 'మహాద్యుతిః' అనునదియే యందునుఁ గనంబడును. ఉపాసకు లిష్టదేవతారూపమును ధ్యానించునపుడు తమవాంఛల ననుసరించి కాంతిగల బింబమును ధ్యానింపవలయును. దేవతాకాంతి మాఱుచుండునా యనరాదు.

> "ఉపాసకానాం కార్యార్థం బ్రహ్మణో రూపకల్పనా."

అన్న ప్రమాణము ననుసరించి భగవంతునకు రూపమును గల్పించుట ధ్యానార్థమే. ఏభక్తున కెట్టిరూప మెట్టినామధేయ మెట్టిచిహ్నము లిష్టములగునో వారట్లు కల్పించుకొనవచ్చును. ఆస్థితియుఁ గొంతకాలమే ఆవల ననఁగా నాసిద్ధి కుదిరిన పిదప

"సర్వభూతస్థమాత్మానం సర్వభూతాని చాత్మని,
ఈక్షతే యోగయుక్తాత్మా సర్వత్రసమదర్శనః."

అన్న గీతావాక్యము ననుసరించి పరబ్రహ్మమే యెందును గనంబడునంతస్థితికి నుపాసకుఁడు రాఁగా దృశ్యమంతయు భగవంతుఁడుగానే భావింపఁదగుననికదా శ్రీకృష్ణునాశయము. 'భావనామాత్రసంతుష్టహృదయః పరమేశ్వరః' అనునది యెల్లరకుం గ్రొత్తది కాదు కదా. ఈవిషయమును శ్రీశంకర భగవత్పాదులు,

"కిరంతీమంగేభ్యః కిరణనికురుంబామృతరసం
హృది త్వామాధత్తే హిమకరశిలామూర్తిమివ యః,
స సర్పాణాం దర్పం శమయతి శకుంతాధిప ఇవ
జ్వరప్లుష్టాన్ దృష్ట్యా సుఖయతి సుధాధారసిరయా." ౨౦

"దృష్ట్వైవ చాతుర్థికాదీంశ్చ జ్వరాన్నాశయతే క్షణాత్, చంద్రకాంతశిలామూర్తిం చింతయిత్వా వినాశయేత్. తాపజ్వరానశేషాంశ్చ శీఘ్రం తార్క్ష్య ఇవాపరః, గరుడధ్యానయోగేన స్మరణాన్నాశయేద్విషమ్."

చతుశ్శతి. అనివ్యాఖ్య.

అని తేటపఱచిరి.

" యేత్వక్షరమనిర్దేశ్య మవ్యక్తం పర్యుపాసతే,
సర్వత్రగమచింత్యంచ కూటస్థమచలం ధ్రువం. ౩

సన్నియమ్యేంద్రియగ్రామం సర్వత్ర సమబుద్ధయః,
తే ప్రాప్నువంతి మామేవ సర్వభూతహితే రతాః." ౪

అను నీగీతావాక్యముల సారమేమి? ధ్యానయోగమునే యాశ్రయించి సమబుద్ధులై యుండువారు నన్నే పొందుదురని భగవంతుఁ డనెను. విషమబుద్ధులై లోకవంచకులై బహువిధోపాయముల ధనార్జన మొనరించి రహస్యపుత్త్రులను బోషించుచు ధనమీయనివారలఁ దోఁచినట్లు దూషించుచు ధన మొసంగినవారి నింద్రుఁడవే నీవని భూషించుచు యోగులమని చెప్పుకొనుచుఁ బామరుల కేవో చచ్చువేదాంతముల నుపదేశించుచుఁ దిరుగువారు నన్నుఁ గాంతురని భగవంతుఁడు చెప్పెనా? లేదుకదా. అట్టివారు పాషండులే యనవలయునుగదా. ప్రకృతమున సీతమోము చంద్రికాధవళముగ నుండెను. మహర్షులు ముక్తికాములుగదా. వారు ధ్యానింపఁ దగుననియే మహాకవి భావమని మన మెఱుంగందగును. అంతియకాక మనము భగవంతుని ధ్యానించునపుడు శ్వేతకాంతిగలవానినిగా మనఃపంకజమున నిష్టరూపకల్పితుని నిలిపి తదేకదృష్టులమై యుండవలయును. అదియే చక్కని యుపాసనము. విగ్రహపూజ యత్యల్పఫలప్రదమగుట నద్దానికే మన మలవాటుపడరాదు. కొలఁదికాల మొనరించినను దానిని వదలి యాత్మధ్యానమున కలవాటుపడవలయును. ఇదియే యిందుఁగల ముఖ్యాంశము. కథమాత్రమే విని యానందింపక యందుఁగలవిశేషాంశముల నెఱింగి యాపరమేశ్వరుని ధ్యానింప నభ్యసింపవలయును. అదియే శ్రీరామాయణపారాయణ ఫలము. ఈభాగమును బఠించినందులకు

ఫలము స్కాందమహాపురాణమునుండి మహేశ్వరతీర్థు లుదాహరించిరి.

"శ్రుత్వా శ్రీరామవిజయం పాపబంధాత్ప్రముచ్యతే,
తత్రైవ శృంఖలాబంధాదృణబంధాద్విముచ్యతే.
శ్రుత్వా పుష్పవతీ నారీ తనయం వంశవర్ధనం,
లభతే రాఘవేంద్రస్య ప్రసాదాత్కీర్తివర్ధనమ్."

అనఁగా భావమేమి? ఈసర్గములు విన్నంతమాత్రముననే సకలపాపములు నశించునని కాదు. ఆయర్థమే తప్పు. మహాపాపము లొనరించి యీనాలుగుసర్గము లొకగడియకాలము చదివించుకొని విని మాపాపములు పోయెను. పరిశుద్ధులమే యని భావించువారు మూఢులు.

"శ్రీరామ రామ రామేతి రమే రామే మనోరమే,
సహస్రనామతస్తుల్యం రామనామ వరాననే."

అనున దెంతయో.

"కోటయో బ్రహ్మహత్యానామగమ్యాగమకోటయః,
సద్యః ప్రళయమాయాంతి మహాదేవేతి కీర్తనాత్."

అనునదియు నంతయె. ఈఫలస్తుతులన్నియుఁ గామ్యఫలరూపముగా భగవంతునియందు భక్తిని గల్గింపఁ దోడ్పడును. అంతియకాని సకలపాపము లొనరించుచు భగవంతునామస్మరణము చేసినంతన యవి నశించు ననుభావము కలవారలకుఁ దోడుపడవు. ఇట్టి ఫలస్తుతులం దెలిపి పామరులను వంచించి ధనము నార్జించు పరమదాంభికశిరోమణులు దాసులు యోగులు వేదాంతులును.

"ధర్మధ్వజీ సదా లుబ్ధశ్ఛాద్మికో లోకదంభకః,
బైడాలవ్రతికో జ్ఞేయో హింస్రస్సర్వాభిసంధకః.

అధోదృష్టిర్నైష్కృతికస్స్వార్థసాధనతత్పరః,
శఠో మిథ్యావినీతశ్చ బకవ్రతచరో ద్విజః. ౧౯౬
యే బకవ్రతినో విప్రా యే చ మార్జారలింగినః,
తే పతంత్యంధతామిస్రే తేన పాపేన కర్మణా. ౧౯౭
న ధర్మస్యాపదేశేన పాపం కృత్వా వ్రతం చరేత్,
వ్రతేన పాపం ప్రచ్ఛాద్య కుర్వన్ స్త్రీశూద్రదంభనం. ౧౯౮
ప్రేత్యేహ చేదృశా విప్రా గర్హ్యంతే బ్రహ్మవాదిభిః,
ఛద్మనా చరితం యచ్చ వ్రతం రక్షాంసి గచ్ఛతి. ౧౯౯
అలింగీ లింగివేషేణ యో వృత్తిముపజీవతి,
స లింగినాం హరత్యేనస్తిర్యగ్యోనౌ చ జాయతే." ౨౦౦ అధ్యా. ౪

అను నీమనుస్మృత్యుక్తఫలములకుఁ బాత్రులగుదురు. అంతియకాని భక్తులకు లభించుఫలములకుఁ బాత్రులు కాఁజాలరు. అట్లు సీతాదేవి భగవంతుని యప్పటిరూపమును రజోగుణ ప్రధానమని తోఁపఁజేయుదానిం గాంచి

"దైవీ హ్యేషా గుణమయీ మమ మాయా దురత్యయా"

అనుభగవదుక్తరీతిగా స్వాంశ ముద్రేకించి లోకోపకారకార్యమును జేసినందులకుఁ బరమానందభరితురాలయ్యెను. 'తదా' అని మూలమునఁ గలదు. ఈయవతారమునం దింతదనుక నిట్టియానందము ననుభవింపలేదని దానిభావము. పదునాల్గు వేల ప్రపన్నుల నుద్ధరించుటకంటె భగవంతునకుఁ దదభిన్న మహాప్రకృతికిఁ గల యానందజనకకార్యము వే ఱెద్ది యుండును? ఆకాలమునకు నీశ్వరానుగ్రహరూపమగు శాపనివృత్తిమహాఫలముం గాంచి యారాక్షసులెల్లరుఁ గృతార్థులై పూర్వకర్మశేషోచితఫలము లందఁబోయిరి. కాని తమవలెఁ బ్రపన్నులగు రావణాదులకు మహోపకారము చేయ

మార్గదర్శకులు కూడ నైరి. ఈమహాయుద్ధమే రావణాసుర ప్రాణాపహారణ మహాయజ్ఞమునకు నంకురారోపణమువంటి దయ్యెనని మన మెఱుంగవలయు. ఎంతటిక్రూరాత్మకులైనను దుదకు భగవద్దర్శన సంభాషణము లొనరించుచుఁ బ్రాణములు వదలినయెడల

"అంతకాలే చ మామేవ స్మరన్ ముక్త్వా కళేబరం,
యః ప్రయాతి స మద్భావం యాతి నాస్త్యత్ర సంశయః. ౫
యం యం వాపి స్మరన్ భావం త్యజత్యంతే కళేబరం,
తం తమేవేతి కౌంతేయ సదా తద్భావభావితః. ౬
తస్మాత్సర్వేషు కాలేషు మామనుస్మర యుధ్య చ,
మయ్యర్పితమనోబుద్ధిర్మామేవైష్యస్యసంశయః." ౭ అధ్యా. ౮

అను నీగీతావాక్యముల ననుసరించి భగవదనుగ్రహమునకుఁ బాత్రులగుదురనియు మనము నమ్మి యట్టికాలమున నట్టి సచ్చింతనము కలుగున ట్లనుగ్రహింపుమా యని భగవంతుని సర్వదా ప్రార్థింపవలయును. భక్తుఁ డెట్టి సద్వాంఛలనైనఁ గోరవచ్చు ననుట కుదాహరణముగా నొకభక్తాగ్రేసరుని పద్యము తద్దయు హృద్యమని వ్రాయుచున్నాఁడను.

మ. "తనువే నిత్యముగా నొనర్పు మది లేదా చచ్చి జన్మింపకుం
డనుపాయంబు ఘటింపుమీగతుల రెంట న్నేర్పు లేకున్న లే
దని నాకిప్పుడె చెప్పు చేయఁగలకార్యంబున్న సంసేవ చే
సి నినుంగాంచెదఁగాక కాలముననో శ్రీకాళహస్తీశ్వరా."

ఇది వ్యంగ్యకావ్యోత్తమ మనఁ దగుపద్యము. ఎంత తఱచిన నంతయర్థవిశేష మిందుఁ గనవచ్చును. ఈభక్తవర్యునివలె మనము కూడ భగవంతుని నెంతకఠినభావముననైన నీయను

గ్రహపాత్రునిగఁ జేయుమా యని వేఁడుకొనవచ్చును. కాని వాంఛలు శాస్త్రవిహితములు మాత్రము కావలయును

"తస్మాచ్ఛాస్త్రం ప్రమాణం తే కార్యాకార్యవ్యవస్థితౌ,
జ్ఞాత్వా శాస్త్రవిధానోక్తం కర్మ కర్తుమిహార్హసి."

అను శ్రీకృష్ణోపదేశమునందు విశ్వాసము లేనివారు గలరా? భగవంతుని ప్రతిజ్ఞకూడ

"అనన్యాశ్చింతయంతో మాం యే జనాః పర్యుపాసతే,
తేషాం నిత్యాభియుక్తానాం యోగక్షేమం వహామ్యహం."

అనునదియే కదా. అనఁగా ఫలాభిసంధిరహిత కర్మానుష్ఠానమున భగవంతుఁడు తృప్తుఁడై భక్తునకుఁ బ్రాక్కర్మానుసారముగా ఫలముల నొసంగును. వానిఁ గావలయునని మన మడుగనేల? అట్టివిశ్వాసములేనివారే మహాసంకల్పపూర్వముగాఁ గర్మము నాచరింప నారంభించిన నది భగవత్సంతృప్తికరము కానేరదు. ఏల? తనవాక్యమునందు భక్తునకు దృఢవిశ్వాసము లేదని భగవంతునకుఁ దోఁచుటయే యందులకుఁ గారణము. ఇఁక నీభాగమున నధ్యాత్మరామాయణమునఁ గల విశేషములఁ బరికింతము.

"లక్ష్మణోఽపి గుహామధ్యాత్సీతామాదాయ రాఘవే,
సమర్ప్య రాక్షసాన్ దృష్ట్వా హతాన్విస్మయమాయయౌ.
సీతా రామం సమాలింగ్య ప్రసన్నముఖపంకజా,
శస్త్రవ్రణాని చాంగేషు మమార్జ జనకాత్మజా." ౫ సర్గము.

లోకాచారము ననుసరించి యాలోచించినచో నట్లు శవాంతరమున నిలిచి శస్త్రవ్రణితదేహుఁడై రక్తధారలు వెలువడుచుండు భర్తను జూడఁగానే నిలువున నట్లే పడి మూర్ఛిల్లి

స్మృతి రాఁగా సీత నిశ్చేష్టురాలు కాఁబడాయెను [illegible]
కాని యది లోకమునఁ గలవారు సత్పురుష [illegible]
నిర్ణయింపవలయును. జగదేకజననియగు సీత [illegible]
నొందునా? వగచునా? [illegible]
గల్గించుకొలఁ మఱచెంచెను గదా యని [illegible]
యానందించెను. సర్వ సుఖరాజితమునఁ [illegible]
లించుకొని ఆయుధముల చేఁ [illegible]
అనఁగా సారమేమి? హస్తస్పర్శమాత్రమున [illegible]
గాక. యథాపూర్వముగా [illegible]
గాక యనుసంకల్పమునఁ [illegible]
తత్స్పర్శమాత్రమున సయ్యవి [illegible]
నిరీహుఁడు. ఆమహాసీయుని బాధింపనిమును [illegible]
ఆయుధములును దత్స్వరూపమునుతి [illegible]
బాధించు టెట్లు? సర్వశక్తులు తదధీనములు. [illegible]
ములు బాహ్యదృష్టిగోచరములు. [illegible]
సర్వేశ్వరుఁ డందు మహానంద మనుభ [illegible]
ప్రకృతికి లోఁబడినట్లు నటించుచున్నాఁడు. [illegible]
నామహాప్రకృతియుఁ గల్పితరూపాంతరము [illegible]
నున్నట్లు నటించుచుఁ బ్రాణేశ్వరుని ప్ర [illegible]
యానందించుచు మోముఁదమ్మి [illegible]
మున నిమిరెను. దాసనని యుడంగెను. [illegible]
ఈనటన మేల? లోకులకు మంచియులు [illegible]
కష్టదశలో నుండినపుడు సాధ్వి [illegible]
నతని కాకష్టము కనఁబడక యుండఁజేయవలయును.

"అపత్యం ధర్మకార్యాణి శుశ్రూషా రతిరుత్తమా,
దారాధీనస్తథా స్వర్గః పితౄణామాత్మనశ్చ హా." ౹౨౮ అధ్యా. ౯

అను నీస్మృతివాక్యము ననుసరించి పతిని శుశ్రూషలం దన్పుట భార్యాకృత్యము. దానిని నెఱపి జానకీదేవి స్త్రీలకు సదాచారమును నేర్పెను. భార్య చెంతనుండఁగా నామె చేయఁదగిన కార్యమును వేఱొకఁడు చేయరాదనునీతిని లక్ష్మణునిచరిత్రమే తెల్పెడిని. సీత ప్రాణములను జేనిముఱుట అవి యడంగుట యనునదియే సీతామహాత్త్వమును దెలిపెడిని. ఈవిషయమామెకు గొప్పదికాదని శ్రీశంకరభగవత్పాదులవారిశ్లోకము తెల్పుచున్నది.

"సుధామప్యాస్వాద్య ప్రతిభయజరామృత్యుహారిణీం
విపద్యంతే విశ్వే విధిశతమఖాద్యా దివిషదః,
కరాళం యత్క్ష్వేళం కబళితవతః కాలకలనా
న శంభోస్తన్మూలం తవ జనని తాటంకమహిమా." ౹౨౮

ఇందొక్కవిశేషము కలదు. స్త్రీలకుఁ దాటంకములే ప్రధానాభరణములు. సౌమంగల్యద్యోతకములు. పతియోగక్షేమములు తదధీనములు. అవి కూడ లేకుండుట స్త్రీలకు వేఱొకకాలమున నలంకారమగునేమో. కాని సర్వకాలము వారికిఁ దాటంకము లుండవలయును. ఇందు శ్రీశంకరభగవత్పాదులు భగవంతుని నిరీహత్వము ప్రకృతిమహాత్త్వము తేటపఱచిరి. అట్టి మహాప్రకృతికి శ్రీరాముని మేనఁగల శస్త్రకృతవ్రణనిర్మూలన మొకలెక్కగాదని మన మెఱింగి యామాదిమదంపతుల నారాధింపవలయును. ఇఁకఁ దరువాతి శ్రీరామచరిత్రమును బఠింతము.

అకంపనుఁడు ఖరాదినిధనమును రావణునకుఁ దెలుపుట.

*రావణాసురునిగూఢచారుఁ డకంపనుఁ డనురక్కసుఁడు జనస్థానము వదలి త్వరపడి లంక కరిగి తమప్రభువును దర్శించి యిట్లు పలికెను. రాక్షసేంద్రా! జనస్థానమున వసించియుండు రక్కసులు ఖరదూషణాదులును హతులైరి. ఎట్లో వారివలెఁగాక తప్పించుకొని నేను రాఁగల్గితిని. అనుపలుకులు చెవిసోఁకినంతనే సహజరక్తాంతనేత్రుఁడగు నారావణాసురుఁడును మఱింత కోపమూనుటంజేసి నేత్రము లగ్నిగోళములవలె నుండఁగా లోకములఁ గాల్పఁబూనిన ట్లగపడుచు నిట్లు ప్రశ్నించెను. చావఁదలఁచుకొన్న యెవ్వఁడు నాజనస్థానమును రాక్షసశూన్యము గావించెను? వాఁడేలోకమునఁగాని యిఁక నిలువఁగలఁడా? నా కపకారమే చేసినచో నింద్రకుబేరయములుగాని విష్ణుమూర్తిగాని సుఖ మేమాత్రము పొందఁజాలరు. యమునకు యముఁడను జుమా. అగ్నిని దహింపఁగలను. మృత్యువునకు మృత్యువును గల్పింతును. నేనే యొకప్పుడు క్రుద్ధుఁడనగుదునేని నాతేజోవిశేషమున సూర్యాగ్నులను దహింతును. నాజవశక్తిచే వాయువేగము నడంతును. అని కోపవేగమునఁ బలుక నకంపనుఁడు చేమోడ్పుతో భయమునఁ బలుకులు సరిగ వెడలకయుండఁగా నభయదానము నాతని యాచించెను. పిదప నించుక ధైర్యము తెచ్చుకొని కంఠమును సవరించుకొని ప్రభు వభయమీయఁగా నిట్లు విన్నవించెను.

* ఇది ముప్పదొకఁడవసర్గమునఁ గలదు.

మహాప్రభూ! దశరథకుమారుఁడు శ్రీరాముఁడు కలఁడు. లోకోత్తరరూపవంతుఁడు. వయస్స్ఫురితుఁడు. సర్వలక్షణసంపన్నుఁడు. అతఁడే జనస్థానము రాక్షసశూన్యముఁగా నొనరించెను. అను నకంపనుని పలుకుల నుగ్రుఁడై ఫణిపతి వలె నిట్టూర్పులుపుచ్చుచు నోయకంపనా! ఆరాముఁ డింద్రాదులంగూడివచ్చెనా? అట్లు లేకున్న నెవ్వఁడే నింతకార్యమును సాధింపఁగలఁడా? విశదీకరింపుమని ప్రశ్నించెను. వాఁ డిట్లు విన్నవించెను. శ్రీరాముఁడు పరమతేజస్వి. కోదండధారులలోఁ బ్రథమగణ్యుఁడు దివ్యాస్త్రసంపన్నుఁడు. సమస్తకళ్యాణగుణ విరాజితుఁడు. రణమున నింద్రునితో సాటియే. ఆతని కనురూపుఁడుగా లక్ష్మణుఁ డనుసోదరుఁడు కలఁడు. అట్టితమ్ము నింగూడి శ్రీరాముఁడు వాయు వగ్నింగూడునట్లున్నాఁడు. ఆరాముఁడే మనజనస్థానము నిర్మూలించెను. దేవత లించుకయు దోఁడుసూపలేదు సంశయ మిందు నించుకంతయు లేదు. స్వర్ణపుంఖములగు నారాముని బాణభుజంగములు జనస్థానమునఁగల మనవారి నెల్లర భక్షించెను. ఎందేని రక్కసులు పాఱిపోవుదురో అందెల్ల రాముఁడే కాన్పించెను. మహాప్రభూ! ఈరీతి నారాముఁడు జనస్థానమున నొందునకైన రక్కసు లుండక యుండఁజేసెను.

అను నకంపనునిమాటల నాలకించి నేను వారినిరువుర వధింప జనస్థానమున కేగెద ననెను. ఆమాట విని యాయకంపనుఁడు మహారాజా! ఆరామునిబలపౌరుషముల నొక్కయక్షరమైనఁ దప్పకుండ వచింతు. ఆలకింపుఁడు. ఆరాముఁడు పరాక్రమింపఁబూనిన నతని నాప నెవ్వరి కలవిగాదు రాముఁ డాగ్రహించెనా నదీవేగము నిలుపఁగలఁడు. గ్రహమండ

లముతో నక్షత్రరాశితో నితరజ్యోతిస్సులతో నంబరమును జీకాకుపఱుపఁగలఁడు. సముద్రమును భూమి మునిఁగినయెడల దాని నుద్ధరింపఁగలఁడు. స్వతంత్రుఁడౌట నారాముఁడు చెలియలికట్టను బ్రద్దలుచేసి సముద్రోదకముల లోకముల ముంచఁగలఁడు. సముద్రవిజృంభణమును వాయువేగమును బాణముల నిలుపనేర్చును. పరాక్రమమున లోకములంగూల్చి మరలఁ బ్రజలను సృజింప నేర్పుగలవాఁడగును. రాక్షసేంద్రా! పాపులకు స్వర్గము పొందరానిదగునట్లు నీకును రాక్షసులకును సంగ్రామమున నారాముని జయింప శక్యమే కాదు. దేవదానవులందఱు నొక్కటిగాఁగూడిన నాతని వధింప నశక్యము. రాముని వధించునుపాయ మొకఁడు నాకుఁ దోఁచినది దాని సావధానముగ నాకర్ణింపుము. ఆతనిభార్య సీత. మహోత్తము రాలు. ఆమెయందము వర్ణనాతీతము. ఆమెవంటివనితయే లోకమున నెవ్వరియందును గానరాదు. నీ వాఘోరారణ్యమున బలాత్కారముగ నామె నపహరించి తీసికొనిరమ్ము. ఆమెయందే ప్రాణముల నునుచువాఁడు కాన నెడఁబాసియుండఁ జాలక యతఁ డసువులం బాయు. ఇదితప్ప వేఱొండుమార్గము లేదు.

అంతట రావణుఁ డాచారునిమాటలఁ బాటించి యోజించి యతనితో నేనొక్కండనే రథము నెక్కిపోయి నీచెప్పినయట్లాసీత నపహరించి తెత్తును. అని పలికి యప్పుడే రథము నెక్కి ప్రయాణమయ్యెను. మారీచుఁడుండు నాశ్రమమునకుం బోయి రథమునుండి యవతరించి తాటకానందనుని కడ కరిగెను. మారీచుఁడు దుర్లభములగుపదార్థముల నాతని సత్కరించెను. ఆతిథేయసత్కారముల నాచరించి మంచి

మాటలతో రాక్షసరాజేంద్రా! కుశలమా? నీ విట్లరుదెంచుట నాకు సంశయింపఁదగియున్నది. అనఁగా మహాతేజుఁడగు నా రావణుఁడు మాటలయందుఁ జమత్కారముకలవాఁడగుట నిట్లు బదులు పలికెను. వత్సా! రాముఁడు ఖరుని బొలియించెఁ గదా. జనస్థానమునఁ గలదుర్జయాసురుల రూపడంగించెను గదా. కాన వానిభార్యను దొంగిలింప నరుదెంచితిని. బంధువులం బోఁగొట్టుకొనియుండు నాకు నీ వీవిషయమునఁ దోడు పడవలయును. అని రావణుఁడు పలుకఁగానే తత్తఱంపడుచు మారీచుఁ డిట్లు పలికెను. కృత్రిమమిత్త్రుఁ డెవ్వాఁడు నిన్నుఁ బాడుచేయందలంచి యాసీతపేరు నీకుం దెల్పెను? నీ వవమానింప నెవ్వాఁడు నీభాగ్యమున కోర్వఁజాలకయున్నాఁడు? సీతను దెమ్మని నీకుఁ దెల్పువాఁ డెవ్వఁడు? వానిపేరు నాకుఁ దెల్పుము. ఎవ్వఁడు రాక్షసులకెల్ల దిక్కుగానుండు నిన్ను జంపఁ దలఁచినాఁడు? ఈకార్యము చేయ నిన్నుఁ బురికొలుపువాఁడే నీకు శత్రువని నమ్ముము. నిస్సంశయము. క్రూరభుజంగము మోమునుండి దంష్ట్ర నూడఁదీయింపఁ నెవ్వఁడు చూచుచున్నాఁడు? ఈపనిచేయుమని నిన్నుం బురికొల్పి కీడుగల్గఁ జేయుమార్గము నిన్నుఁ ద్రొక్కింప నెవ్వాఁడు పూనినాఁడు? రావణా! హాయిగా నిదురించుచుండఁగా నెవ్వఁడు నీశిరస్సులపైఁ గొట్టినాఁడు? పావనవంశమున జన్మించుటయే తుండముగా నుండఁగాఁ బ్రతాపమదము వెలయఁగా విశాలబాహువులే పొడవుగానుండుదంతములుగా నుండఁగాఁ దనవాసన సోఁకినంత నితరగజములఁ బరువెత్తఁజేయఁజాలు శ్రీరామ మదగజమును దేఱిచూడ శక్యముకాదు. యుద్ధముమాట శక్యమని చెప్పవలయునా? శ్రీరాముఁడే సింహమనుకొమ్ము.

అయ్యది యిపుడు నిద్రపోవుచున్నది. దాని నీసమయమున మేలుకొలుపరాదు. నీ వా రాముని బాణముల వాతఁబడకుము. ఆయాలోచనము వదలుము. లంకకు వేగమ పొమ్ము. భార్య లంగూడి హాయిగా నుండుము. రాముఁ డడవుల భార్యం గూడి క్రీడించుంగాక. అని మారీచుఁడు పలుకఁగా నారావణుఁడు బదులు పలుకక లంకకుంబోయి యంతఃపురముఁ జొచ్చెను.

మహాశయులారా! ఈభాగమునఁ గలవిశేషముల నరయుదము. ఈరామాయణము శరణాగతిమంత్రవివరణ రూపమని గోవిందరాజులతాత్పర్యము. ధర్మరక్షణార్థ మవతరించిన పరమేశ్వరచరిత్రమని మహేశ్వరతీర్థులమతము. ఈరెండు నించుమించుగా సమానములే. కాని మొదటిదాని యందు శిష్యసంపాదనము తన్మూలమున ధనార్జనము ప్రధానములు. రెండవదానియం దవి లేవు. కావున మనము ప్రకృతిపురుషు లొనరించిన ధర్మరక్షణరూప మహాకార్యము విని యానందించుచు వారి నుపాసింతము. ఆచార్యుల నుపాసించుటే ముఖ్యమనియు భగవంతు నారాధించిన నతఁడు కర్మమున భక్తుని బడఁద్రోయుననియు నాచార్యు నమ్మినఁ దరణోపాయమును బోధించుననియుఁ గావున భగవదారాధనము కంటె నాచార్యు నారాధించుటే యుత్తమమగునను వంచకుల యుపదేశమును వీటిఁబుచ్చి సకలపురుషార్థసాధకులగు ప్రకృతిపురుషుల నారాధింతము. ఆచార్యు నారాధించుట నీచమని మనము భావింపరాదు. కాని భగవంతుఁడు సంసారమునఁ బడఁద్రోయునని ఆచార్యుఁడు ముక్తిమార్గమును జూప దాసుని బిలుచుకొని యాముక్తి మండపకవాటమును దెఱచి

జుట్టుపట్టుకొని వీనిఁ ద్రోసివేసి తలుపు మూయును గాన నాచార్య సేవ ముఖ్యమను నాశయము నీచమే యనియు దాని దూరముగా వదలవలయుననియు భావింపవలయును శిష్యవిత్తాపహారకులగు దాసులమాటలు వేదాంతులయుపదేశములు యోగుల ఛాయాపటములు హేయములని నిశ్చయింపవలయును. భక్తుఁ డెక్కాలమునందు ధనార్జనైకతత్పరుఁడు కాఁడు. యదృచ్ఛాలాభసంతుష్టుఁడు. ద్వంద్వసహిష్ణువుగా నుండును. ధనము కొలఁదిగ నిచ్చినఁ దెగఁదిట్టి ధన మధికమొసంగిన నోడలెఱుఁగక భూషించుచు, దేవతాదూషణము చేయుచుఁ, బరమతముల దూషించుచుండువారు భక్తులు కాఁజాలరు. వారు కపటనాటకసూత్రధారులు, మధ్యవైష్ణవులు, మధ్యశైవులు, మధ్యశాక్తులు నగుదురు. వారి నస్పృశ్యులుగా మనము భావింపవలయును. ఇఁక విషయము నెఱుంగఁ బ్రయత్నింతము.

అకంపనుఁడు రావణుని గూర్చి చారుఁడు. ఖరాదివధ వృత్తాంతమును రావణునకుఁ దెలుపఁబోయెను. వార్తాహరుఁడు జనస్థానమున లేఁడని యీమూలమునఁ దేలును. అనఁగా రాక్షసుఁ డొక్కఁడైన మిగుల లేఁడనికదా దీని భావము. ఖరదూషణాదులు రావణునకు మేలుఁగూర్చువారు. సాయముగ నుండువారు. దుర్జయులు నగుదురు. వారినెల్ల నొక్కఁడే రాముఁడు వధింపఁగాఁ గాంచి సత్వరమ లంకకుఁ బోయెను.

“జనస్థానస్థితా రాజన్ రాక్షసా బహవో హతాః,
ఖరశ్చ నిహతస్సంఖ్యే కథంచిదహమాగతః.”

అని మూలము. "కథంచిదితి స్త్రీవేషధారిణీతి భావః. అత ఏవ శూర్పణఖా వక్ష్యతి. 'ఏకా కథంచిన్ముక్తాహం పరిభూయ మహాత్మనా, స్త్రీవధం శంకమానేన రాఘవేణ మహాత్మనా' ఇతి" అని గోవిందరాజులు. వీరివెనుకఁ జేరి తనిశ్లోకి తాళము వేసెను. "కథంచిదహమాగతః కేవలం ప్రేక్షకతయా స్థితత్వా త్రా శరావిషయీకృత ఇత్యర్థః" అని మహేశ్వరతీర్థులు. బుద్ధిమదగ్రగణ్యులగుపాఠకులు నుంతె యోచించిన ... కింతురుగాక. కథంచిత్ = అతిప్రయాసముగా, అహం = నేను, ఆగతః = వచ్చినాఁడను. అని యర్థము. జనస్థానము నిశ్శేష రాక్షసబృందమైనది. అందుఁగల పదునాలుగువేలరాక్షసులు బ్రహ్మచారులుగాని యపత్నీకులుగాని కారు. ఏల ... జందు రేమో.

> "అద్య విప్రసరిష్యంతి రాక్షస్యో హతబాంధవాః,
> బాష్పార్ద్రవదనా దీనా భయాదన్యభయార్దితాః. ౧౮
> అద్య శోకరసజ్ఞాస్తా భవిష్యంతి నిరర్థకాః,
> అనురూపకులాః పత్న్యో యాసాం త్వం పతిరీదృశః." ౧౯
>
> సర్గము. 30

అని పూర్వసర్గముననే రామవాక్యములు గలవు. శూర్పణఖ నే నొక్కతుకను విడువఁబడితినని రావణునితోఁ బల్కుట దానిదురుద్దేశముననే కాని వేఱు కాదు. యుద్ధమునఁ గనుపడ నోహటించువారింగూడ రాముఁడు వధింపఁడనుటసత్యము. ఇందులకు.

> "తిష్ఠత్త్వైవాత్ర సంతుష్టా నోపావర్తితుమర్హథ,
> యది ప్రాణైరిహార్థో వా నివర్తధ్వం నిశాచరాః." ౧౧ సర్గము ౨౦.

అనురామునివాక్కులు ప్రమాణములు గాఁగలవు. కావున నకంపనుఁడు స్త్రీవేషమునఁ బోయె ననునది యంత యుక్తముగాఁ దోఁపలేదు. యుద్ధము చూచువారిని వధించుట యెట్టిరాజులకును ధర్మము కాదన నిఁక శ్రీరామునివిషయమున వచింపనేల? ఖరాది నిఖిలదానవులు చావఁగా నా ఘోరవార్తను దెలుప నకంపనుఁడు లంక కరిగెననుటయే యుక్తము. శూర్పణఖావాక్యమగు "ఏకాకధంచిన్ముక్తాహమ్" అనుదాని నుదాహరించి యకంపనుఁడు స్త్రీవేషముననే లంకఁ జేరెననుట "పృష్ఠతాడనాద్దంతభంగః" అనున్యాయమున కుదాహరణ మనవచ్చును ఇందుఁ గలసారమేమి? భగవంతు నుద్దేశము ననుసరించి రావణాసురుని భావిఫలప్రదానదక్షమగు కర్మ మకంపనుని లంకకుంబోవఁ బురికొలిపెను. అంతియ గాక సీతాహరణరూపదుష్కర్మమున కతనిఁ బ్రోత్సహింపఁ జేయునూహల నకంపనునకుఁ దోఁపఁజేసెను. దీనిచే "కర్తుం నేచ్ఛసి యన్మోహాత్కరిష్యస్యవశోఽపి తత్" అనుగీతాశాస్త్రవిహితకర్మసిద్ధాంతము స్పష్టమగుచున్నది. కర్మసిద్ధాంతమునే యీరామాయణము తేటపఱచుచున్నది.

"న హి మే విప్రియం కృత్వా శక్యం మఘవతా సుఖం,
ప్రాప్తుం వైశ్రవణేనాపి న యమేన న విష్ణునా." ౫

అని మూలము. ఇది యొడలు తెలియక పలికిన రావణవాక్యము ఈకాండమునఁ బండ్రెండవసర్గమున నగస్త్యాశ్రమమును శ్రీరాముఁ డాయాదేవతాస్థానములం గాంచుచుఁ బోవుచుండఁ దటి రుద్రస్థానము చెప్పఁబడలే దనుకారణమున "రుద్రస్యాపూజ్యత్వమాహ" అని సర్గాదియందే యారంభించి "తత్ర

పూజ్యదైవతేషు రుద్రస్యానుపాదానాదపూజ్యత్వముక్తమ్" అని వ్రాసిన గోవిందరాజు లిందు మూకత్వమువహింప నేమి గ్రహచారమో తెలియఁజాలకున్నాఁడను. ఇందు నింద్రకుబేర ధర్మరాజులతోడ విష్ణువును బేర్కొనుటంజేసి యపూజ్యత్వము విష్ణువున కేల ప్రాప్తింపదు? ఇందీశ్వరుని బేర్కొనని నందున నగణ్యత్వమేల ప్రస్తావింపఁబడలేదు? దుర్మతాభిమాన మెంతపండితులనైన నీచమార్గమునఁ బ్రవర్తింపఁజేయక మానదు కదా. ఈచోట బ్రహ్మ శంకరుఁడు పేర్కొనఁబడక పోవుటచే మహాపూజ్యులనియుఁ బేర్కొనఁబడుటంజేసి విష్ణువపూజ్యుఁడనియుఁ బలుకవచ్చునా? అట్లు లారోపించు వారికి శ్రీరామాయణము దుష్ఫలమునే ప్రసాదించునుగాని సత్ఫలమును బ్రసాదింపదు. విష్ణువునందు నిరతిశయభక్తి యుండవచ్చునుగాని శంకరద్వేష మనునది యుండవచ్చునా? ఈయిరువురు భగవదంశసంభూతులను భాగవతవాక్యము పనికిరాదనువా రుండరని నానమ్మకము. మహాభారతమున శివసహస్రనామము లుపదేశించుఘట్టమున శ్రీకృష్ణవాక్యములు స్మరించిన నిట్టిదుర్మతాభిమానము తొలఁగును. కొందఱాఘట్టమును బురాణముఁ జెప్పుచు నిది చమత్కారముగా వ్యాసులు చెప్పిరికాని వారిభావ మదికాదని పలికిరి. విష్ణుసర్వోత్తమత్వము చెప్పుఘట్టమునఁగూడ నిట్టిసమాధానమే చెప్పినపుడు వారేమందురో తెలియఁజాలకున్నాఁడను. ఇట్టివారు దుష్కర్మ ఫల మనుభవించువారని మనము నిశ్చయించుకొనవలయును. మనముమాత్రము విష్ణుశంకరాదు లాపరమేశ్వరు నంశభూతులనియు, వారిలో నెవరి నారాధించినను దన్నామమున వెలసిన

భగవంతుఁడే యతఁడనియు నారాధించిన, నేకాంతలును గలుగక సత్ఫలములు గలుగుంగాన, యట్లు చేయవలయును. పరమతదూషణము కాని పరదేవతానిందగాని యొకప్పుడైనఁ జేయరాదు. అది భక్తి నున్మూలించుటయేగాక పాపమును గూడఁ గల్గించును.

"స సురేంద్రేణ సంయుక్తో రామస్సర్వామరైస్సహ,
ఉపయాతో జనస్థానం బ్రూహి కచ్చిదకంపన. ౧౩
రామో నామ మహాతేజాశ్శ్రేష్ఠస్సర్వధనుష్మతాం,
... ...
కనీయాన్ లక్ష్మణో నామ భ్రాతా శశినిభాననః. ౧౬
స తేన సహ సంయుక్తః పావకేనానిలో యథా,
శ్రీమాన్ రాజవరస్తేన జనస్థానం నిపాతితం. ౧౭
నైవ దేవా మహాత్మానో నాత్ర కార్యా విచారణా."

అని మూలము. ప్రాక్కర్మ మెంతటివానినైన బాధించును రాముఁడు జనస్థానము నాశనమొనర్చె నన్నంతనే యింద్రాదులంగూడి వచ్చి పాడుచేసెనా యనియే రావణుఁడు ప్రశ్నించెను. మనమున నిరంతరద్వేషము దేవతలపై నున్నదిగాన వారిమూలముననే తనవారలకుం గల్గెనని యతఁ డూహించెను. అకంపనుఁ డాశంక నివారించెను. కాని భగవద్దర్శనమున నకంపనునిచిత్తము మార్పునొందెను. తమవారిం జంపినందులకై రాముని దూషించుటకు మాఱుగా నొడలు తెలియక పొగడెను. అగ్నితోడంగూడినవాయువువలె లక్ష్మణునిం గూడినరాముఁ డింతటికార్యము నొనరించెనని యకంపనుఁడు తెలిపెను. లక్ష్మణుఁ డగ్నితోఁ బోల్పఁబడియెను. శ్రీరాముఁడు వాయువుగాఁ దెల్పఁబడియెను. శ్రీరాముఁడు రూపధారిగా

నున్నవాఁడుకాని యరూపుఁడు. అనఁగా నారూప మతని సత్యరూపము గాదని భావము. దీనిచేఁ బరమేశ్వరత్వము సూచింపఁబడినది. సర్వవ్యాపకత్వముకూడ నిందుమూలమున సూచింపఁబడినది. లక్ష్మణునియందుఁ దీక్ష్ణత్వ మారోపితము. భగవంతునియం దది యుండరాదుకదా. రామున కపుడపుడు కలుగుకోపము లక్ష్మణునిసంగతిం జేసియే కాని స్వాభావికము గాదనియే దీనిఫలము.

"సమోఽహం సర్వభూతేషు న మే ద్వేష్యోఽస్తి న ప్రియః,
యే భజంతి తు మాం భక్త్యా మయి తే తేషు చాప్యహమ్. ౨౯
అపి చేత్సుదురాచారో భజతే మామనన్యభాక్,
సాధురేవ స మంతవ్యస్సమ్యగ్వ్యవసితో హి సః." ౩౦ గీత. ౯ అధ్యా.

అను నీశ్రీకృష్ణవాక్యమే యిందుఁ గూడఁ గలదు. కనుకనే యకంపనుఁడు క్రూరరాక్షసానుచరుఁడైనను ప్రాక్సుకృతవిశేషమున భగవంతునిం గాంచినంతనే సత్కర్మఫలముగా మనస్సు మార్పునొందఁగా నా శ్రీరామునిం బొగడెను. కావున భగవత్సందర్శన మించుకయైన సత్ఫలము నెంతక్రూరునకైన నొసంగును. ఇఁక సజ్జనునకు ముక్తి నొసంగునని వేఱుగాఁ జెప్పనేల?

"శరా రామేణ తూత్సృష్టా రుక్మపుంఖాః పతత్త్రిణః. ౧౮
సర్పాః పంచాననా భూత్వా భక్షయంతి స్మ రాక్షసాన్,
యేన యేన చ గచ్ఛంతి రాక్షసా భయకర్శితాః ౧౯
తేన తేన స్మ పశ్యంతి రామమేవాగ్రతః స్థితమ్,
ఇత్థం వినాశితం తేన జనస్థానం తవానఘ." ౨౦

అని మూలము. విశేషార్థ మిందేదిగలదని విచారింతము.

రామునిబాణము లైదుతలలుగల పాములై రాక్షసుల భక్షించెననునది ప్రాతీతికార్థము. విశేషార్థ మేమనఁగా 'సర్పతీతి సర్పః' అనువ్యుత్పత్తిచే సంచరించునది యని దాని యర్థము. ఈరామాయణమునఁ బెక్కుతావుల నైదుతలల పాములు చెప్పఁబడును. ఇచ్చోటనది యర్థము కాదు. రాముఁడు వైచిన బాణములు "పంచాననాస్సర్పా భూత్వా" రుద్రరూపములై 'రాక్షసాన్ భక్షయంతిస్మ' రక్షసుల ప్రాణములఁ దీయుచుండెను. రామమూర్తి నిమిత్తమాత్రమే. మృత్యుంజయుఁడగు రుద్రుఁడు బాణరూపమునఁ బోయి వారి నాశనము చేసెను.

"ఋతేఽపి త్వా న భవిష్యంతి సర్వే
యేఽవస్థితాః ప్రత్యనీకేషు యోధాః. 32
తస్మాత్త్వముత్తిష్ఠ యశో లభస్వ
జిత్వా శత్రూన్ భుంక్ష్వ రాజ్యం సమృద్ధమ్,
మయైవైతే నిహతాః పూర్వమేవ
నిమిత్తమాత్రం భవ సవ్యసాచిన్. 33
ద్రోణం చ భీష్మం చ జయద్రథం చ
కర్ణం తథాన్యానపి యోధవీరాన్,
మయా హతాం స్త్వం జహి మా వ్యథిష్ఠా
యుధ్యస్వ జేతాసి రణే సపత్నాన్." 34 గీత. ౧౧ అధ్యా.

అన్న భగవద్వాక్యములు వ్యర్థము లగునా? భగవంతుఁడు కర్మానుసారమే ఫలముల నొసంగును. నిస్సంగుఁడగువాఁడెట్లు ఫలముల నీయఁబూనుననరాదు. తదిచ్ఛాశక్తియగు మహాప్రకృతియే సకలకార్యముల నొనరించును.

"నిజాజ్ఞారూపనిగమా పుణ్యాపుణ్యఫలప్రదా."
అను ప్రమాణము కలదుకదా. శ్రీశంకరభగవత్పాదులుకూడ

"త్వదన్యః పాణిభ్యామభయవరదో దైవతగణ
స్త్వమేకా నైవాసి ప్రకటితవరా భీత్యభినయా,
భయాత్త్రాతుం దాతుం ఫలమపి చ వాంఛాసమధికం,
శరణ్యే లోకానాం తవ హి చరణావేవ నిపుణౌ." ౪

అనుశ్లోకమునఁ దెలిపియే యున్నారు ఆపరాశక్తి సంహరించు నపుడు రుద్రాంశమగు తమోగుణమును బ్రధానముగా నంగీకరించును. కనుకనే రుద్రాణి యనునామ మొకసమయ మునఁ గలిగెను. ఇట్లే బ్రహ్మావిష్ణ్వంశములను గూడ నంగీ కరించును. అనఁగాఁ ద్రిమూర్తులును ద్రిగుణజనితులే యగుట నా కార్యమున నా పేరఁబరఁగునని సారము.

"త్రయాణాం దేవానాం త్రిగుణజనితానాం తవ శివే
భవేత్పూజా పూజా తవ చరణయోర్యా విరచితా,
తథా హి త్వత్పాదోద్వహనమణిపీఠస్య నికటే
స్థితా హ్యేతే శశ్వన్ముకుళితకరోత్తంసమకుటాః." ౨౫

అని శ్రీశంకరాచార్యవర్యు లుపదేశించియే యున్నవారుకదా. ఇపుడు రామబాణములుగా నారుద్రమూర్తులు పరుగిడి వారిని సంహరించెననుట సమంజసమనియే యంగీకరింపవల యును. రుద్రుఁ డనఁగా మృత్యుంజయుఁడు కదా. ఈవిష యము మహాభారతమునందుఁ గలదు. వ్యాసు లగపడఁగా నర్జునుఁ డిట్లు ప్రశ్నించెను.

"యదృచ్ఛయాఽగతం వ్యాసం పప్రచ్ఛ భరతర్షభ. 3

అర్జునః.

సంగ్రామే న్యహనం శత్రూన్ శరౌఘైర్విమలైరహం,
అగ్రతో లక్షయే యాంతం పురుషం పావకప్రభం. ౪
జ్వలంతం శూలముద్యమ్య యాం దిశం ప్రతిపద్యతే,
తస్యాం దిశి విశీర్యంతే శత్రవో మే మహామునే. ౫
తేన భగ్నానరీన్ సర్వాన్మద్భగ్నాన్ మన్యతే జనః,
తేన భగ్నాని సైన్యాని పృష్ఠతో నుదబామ్యహం. ౬
భగవంస్తం మమాచక్ష్వ కో వై స పురుషోత్తమః,
శూలపాణిర్మయా దృష్టస్తేజసా సూర్యసన్నిభః. ౭
న పద్భ్యాం స్పృశతే భూమిం న చ శూలం విముంచతి,
శూలాచ్ఛూలసహస్రాణి నిష్పేతుస్తస్య తేజసా. ౮

వ్యాసః.

ప్రజాపతీనాం ప్రథమం తేజసాం పురుషం ప్రభుం,
భువనం భూర్భువం దేవం సర్వలోకేశ్వరం ప్రభుం. ౯
ఈశానం వరదం పార్థ దృష్టవానసి శంకరం,
తం గచ్ఛ శరణం దేవం వరదం భువనేశ్వరం. ౧౦

... ...

స శివస్తాత తేజస్వీ ప్రసాదాద్యాతి తేఽగ్రతః. ౨౦
కస్తాం సేనాం తదా పార్థ మనసాపి ప్రధర్షయేత్,
ఋతే దేవాన్మహేష్వాసాద్బహురూపాన్మహేశ్వరాత్."

ద్రోణపర్వము. ౨౦౩ అధ్యాయము.

అని వ్యాసు లుపదేశించెను. భగవద్గీతలలో శ్రీకృష్ణ మూర్తియే.

"మయైవైతే నిహతాః పూర్వమేవ నిమిత్తమాత్రం భవ సవ్యసాచిన్,"
అని పలికెను. అర్జునునకు శూలపాణిగాఁ గనఁబడినవాఁ

డెవఁడు? శంకరుఁడు. ఇపు డీయిరువురమాటలలో నేది సత్యము? ఈరెండుభాగములు వ్యాసప్రోక్తములే. పరస్పర విరుద్ధములుగా నున్నవే యని ప్రశ్నింప నవకాశము కలదు. కాని బుద్ధిమంతు లించుక యోజించిన నింతకుముందు వ్రాసినదే సమాధానమని విశ్వసింపఁగలరు. విష్ణుమూర్తి మావాఁడని పలుకు మధ్వవైష్ణవులకు నిట్టిపుట్టముల విరుద్ధముగా సమాధానము తోఁచును. దుర్మతాభిమానపిశాచ మావేశింప వారు పాషండులగుదురు. వారికిం దోఁచునది కుమార్గమే. ఏగ్రంథములం బరిశీలించినను శివకేశవులకు భేదము గాన రాదని తోఁచును. అజ్ఞానాంధకారము కన్నులకుం గప్ప నిరువురకు భేదము కలదనియు నందెవరినో యొకరిని దూషించు నిరుతెగల పాషండులు గలరు. వారలకుఁ బూర్వజన్మకృత దుష్కర్మవశమున

"అవిద్యామోహితాత్మానః పురుషా భిన్నదర్శినః,
వదంతి భేదం పశ్యంతి చావయోరంతరం హర."

అను విష్ణుపురాణవచనము,

"త్రయాణామేకభావానాం యో న పశ్యతి వై భిదాం,
సర్వభూతాత్మనాం బ్రహ్మన్ స శాంతిమధిగచ్ఛతి."

అను భాగవతవాక్యము,

"రుద్రో నారాయణశ్చైవ సత్త్వమేకం ద్విధాకృతం,
లోకే చరతి కౌంతేయ వ్యక్తిస్థం సర్వకర్మసు."

అను శాంతిపర్వమునఁగల శ్రీకృష్ణవాక్యము, మఱియు నిట్టి వెన్నివాక్యములైన రుచించునా?

"తావుభౌ నరకం యాతో యావచ్చంద్రదివాకరౌ"

అన్నవాక్యమున కుదాహరణభూతులగుదురు!

ఇఁక నీశ్లోకార్థసారమును బరిశీలింతము. శివుఁడు భక్తులకు నుపదేశించునపుడు విష్ణువే భగవంతుఁడని తెల్పును. విష్ణువు భక్తులకు హితోపదేశముచేయునపు డీశ్వరుఁడే భగవంతుఁడని తెల్పును. దీనింబట్టి వీరిరువుర కభేదమనియే తేలును. అనఁగా నొక్కతత్త్వమే కార్యవశమున రెండు రూపములుగా నయ్యెనని మన మెఱుంగవలయును. అజ్ఞానము గలిగిన భేదబుద్ధి నశించును. పరమతద్వేషమున కవకాశ మెక్కడిది? కనుక మనము పరమతద్వేషము దేవతాంతరదూషణము ననువానికి మనసునఁ జోటీయరాదు. మధ్యవైష్ణవాది పాషండుల మాటలకుఁ జెవియొగ్గరాదు. "యేన యేన చ గచ్ఛంతి" అనుమూలమునఁ గలవిశేషార్థములఁ బరిశీలింతము. శ్రీరాముని కల్పితరౌద్రాకారముం గని భయంపడి రక్కసులేయేవస్తువుల నాశ్రయించి ప్రాణములఁ దక్కించుకొనఁ జూచిరో ఆదృష్టిచే నావస్తువులయందంతట శ్రీరామునే చూచిరి. రామావతారమున మీకు శాపవిముక్తి కలుగునని యీశ్వరుఁడు చెప్పినపల్కు వారి కయ్యదనున ననుభవమునకు వచ్చెను. ప్రళయకాలరుద్రు నాకారమే యప్పటిరాము నాకారము. భయంపడి యేచాటుననో దాఁగియుందు మనుకొని పోవఁగా నచ్చోటను వారి ముందు శ్రీరాము నాకారమే గోచరించెను. రతికమనుభావమున రక్కసు లెందుఁ బోయిన నయ్యది వారికి రామునాకృతిగనే కనంబడెనని తాత్పర్యము. గాఢభయము భక్తిగా మాఱెను గానఁ బ్రాణభయమునం బరుగిడి శ్రద్ధచే నేవస్తువు నాశ్రయించి రామునకుం గనఁబడక యుండ నుందమన్న నావస్తువులెల్ల భగవద్రూపములే యయ్యెనని సారాంశము.

"యో యో యాం యాం తనుం భక్తశ్శ్రద్ధయార్చితుమిచ్ఛతి,
తస్య తస్యాచలాం శ్రద్ధాం తామేవ విదధామ్యహం. ౨౧
స తయా శ్రద్ధయా యుక్తస్తస్యారాధనమీహతే,
లభతే చ తతః కామాన్ మయైవ విహితాన్ హితాన్." ౨౨

గీత. ౭ అధ్యా.

అను నీగీతావాక్యము పైభావమునే తెలుపుచున్నది. ఇయ్యది సత్యమైన వారేల మృతినొందిరని ప్రశ్నింపరాదు. వారికి రానున్నది సత్ఫలము అయ్యది యీతనువున్న ననుభవింపఁ దగినది కాదు. కావున నావస్తువులన్నియు శ్రీరాము నాకృతులం దాల్చి మహోపకారము చేయఁబూని వారితుచ్ఛతనువుల ఛేదించి యానందసంధాయకములగు తనువులం గల్గఁజేసెనని మన మీభాగమున గ్రహింపఁదగును. దీనిచే భగవంతుని సర్వవ్యాపకత్వముఁ వ్యక్తమగుచున్నది. ఒక్కరూపము, ఒక్కస్థలము, ఒక్కనామము భగవంతునకుఁ బ్రీతిదాయకము లన్న తుచ్ఛభావము దీనిచే విధూతమయ్యెను. అనఁగా శ్రద్ధాభక్తులచే నేరూపనామములు గలవానినిగాఁ దన్ను ధ్యానించిన నారూపమునఁ బొడసూపి వారి ననుగ్రహించుట భగవంతుని స్వభావమని మన కీభాగము తెలుపుచున్నది.

"ఇత్థం వినాశితం తేన జనస్థానం తవానఘ." ౨౧

అని మూలము. అనఘ! అని రావణు నకంపనుఁడు సంబోధించెను. ఆతనిచిత్తవృత్తి యిపుడు మాఱియున్నది. భగవద్దర్శనజనితానందము ననుభవించుచున్నది. కాననే పాపరహితా! అని సంబోధించెను. ఇట్లు జనస్థానము రామునిచే వినాశము నొందింపఁబడినదనియె. దీనిభావ మేమి? ఇందుపల

క్షణ విధిచే జనస్థాననునఁగా జనస్థానగతరాక్షసబృందమని యర్థము గ్రహింపవలెను. జనస్థానమును శ్రీరాముఁడు పాడు చేయలేదు. అందలి ఖరాదిరాక్షసులనే కదా. ఇట్లు వినాశ మొందింపఁబడియె ననఁగా భావమేమి? శాపవిముక్తిరూపమునఁ శాపులకెల్లఁ బుణ్యరూపములు ప్రసాదింపఁబడెనని భావము. వి = పోయిన, నాశితం = నాశనముగలదిగాఁ జేయఁబడినది. నాశరహితపుణ్యలోకప్రాప్తిగలవారుగాఁ జేయఁబడిరనియే కదా దీనియర్థము. మరల నిట్టిపాపములు చేయునూహలు గలుగని తనువులు ప్రసాదింపఁబడియెననియే దీనిసారము. ఇచ్చోట నాంధ్రీకరణము లెట్లున్నవని పరికింతము.

"యేన యేన చ గచ్ఛంతి రాక్షసా భయకర్శితాః, ౨౦
తేన తేన స్మ పశ్యంతి రామమేవాగ్రతస్థితం,
ఇత్థం వినాశితం తేన జనస్థానం తవానఘ." ౨౧

అనుమూలమునకు నింతదనుక నర్థవిశేషములు వ్రాసితిని గదా. వ్యాఖ్యాతలభావములఁగూడఁ దెల్పితిని. ఈయర్థవిశేషముల నెట్లు గ్రహించి తెలిఁగించిరో పరికింపుఁడు. ఇది విమర్శకులకు సమాధానము కాదు. వాసుదాసుగారే నేను విశేషార్థములఁ దెలిసికొనఁజాలకపోతినని వ్రాసినందున వ్రాయవలసివచ్చెను.

క. "ఏయే తెఱఁగుల దిగులున
నేయే తెరువులను బోవు నెల్లపగఱక
య్యాయి తెఱంగుల మఱి నా
యాయిపథంబులును దోఁచు నని రాముండున్.

క. ఈనెఱిఁ బాడయ్యె జన, స్థానంబన; నాలకించి"

వావిలికొలనువారి రామాయణ

మఱినాయాయి = మఱి ద్రుతప్రకృతికముగాఁ బడుట పొర పాటుగ నుండును.

మ. "దనుజేంద్రాళిఁ గ్రసించె; సాధ్వసమునన్ దారెంతయుం దూలి యుద్దనుజవ్రాతము లెన్నిత్రోవలను నుద్దామార్తిచేఁ బాఱెనో. 　　౮౦౮

సీ. శ్రీరాముఁడే మిాఱి వారికాయాయిత్రో
　　వల ముందుగా నిల్చి వరుసఁ గానఁ
బడుచుండె ననఘాత్మ! ప్రబలుఁడై తగు రాముఁ
　　డిట్లు జనస్థాన మెల్లనంత
మొందించె; ..." 　　ఆంధ్రశ్రీమద్రామాయణము.

మహాశయు లీతెనుంగులఁ బరికించి యిందలిగుణాగుణముల నిర్ణయించి మనసుల నానందింతురుగాక. ఏపదములు మానిన రసహీనమగునో యనువిషయము పెద్దలగుమిారలే యెఱుంగుదురు.

"అథైవముక్తే వచనే ప్రోవాచేదమకంపనః,
శృణు రాజన్ యథావృత్తం రామస్య బలపౌరుషమ్.
... ...
సంహృత్య వా పునర్లోకాన్ విక్రమేణ మహాయశాః,
శక్తస్స పురుషవ్యాఘ్రస్స్రష్టుం పునరపి ప్రజాః. 　　౨౬
న హి రామో దశగ్రీవ శక్యో జేతుం త్వయా యుధి,
రక్షసాం వాపి లోకేన స్వర్గః పాపజనైరివ. 　　౨౭
న తం వధ్యమహం మన్యే సర్వైర్దేవాసురైరపి,"

అని మూలము. ఇవి యకంపనునిమాటలు. యుద్ధమున రాముని జయింపఁబోవు రావణున కుపదేశించుచున్నాఁడు. అకంపనుఁడు కన్నులార భగవంతుని రుద్రాకృతిం గాంచెను. కావున నే

కన్నుమిన్నెఱుంగక తన ప్రభువు నెదురఁ బొగడుచున్నాఁడు. ఇపుడు రావణునికర్మమే యకంపనునినోట నీమాటలఁ బలికించుచున్నది. రావణుఁడు యుద్ధముచేయఁ బ్రయత్నింపక యుండఁ బలికించుచున్నది. ఆమాటల నాలకించి రావణుఁడు భయంపడఁజేయుచున్నది. ఇందు భగవంతుఁడు సర్వకార్యకరణశక్తుఁ డనుభావము స్పష్టమగుచున్నది. ప్రాయికముగా నసాధ్యకార్యములని మనకుఁ దోఁచునవి భగవంతునకుఁ దృణప్రాయములని మనమెఱుంగవలయును. నిశ్చయముగా నకంపనుఁ డనునల్పసేవకుఁడు దిక్పాలకుల గెల్చినరావణు నెదుర యుద్ధమున నీ వారాముని జయింపఁజాలవనెను. పాపము చేసినవారలకు స్వర్గము సాధ్యముకానియట్లు స్వర్గము రాముఁడుగను, పాపజనుఁడు రావణుఁడుగను జెప్పఁబడినది. నీపాపము నశించుసమయము వచ్చినఁగాని శ్రీరామునితో సంగతి కుదురదని తాత్పర్యము దేవాసురులచే నారాముఁడు చంపఁబడ నర్హుఁడు కాఁడని నేనెంచెదననియె. అనఁగా సర్వథా సర్వదా అవధ్యుఁడనియేకదా యతనిభావము. భగవంతుఁడనియేకదా దీనిసారము. అకంపనున కంతటిజ్ఞానము లేకున్నను భగవద్దర్శనసుకృతమే యాతని నట్లు పలికించెనని మన మూహింపవలయును.

"అయం తస్య వధోపాయస్తం మమైకమనాశ్శృణు. ౨౮
భార్యా తస్యోత్తమా లోకే సీతా నామ సుమధ్యమా,
శ్యామా సమవిభక్తాంగీ స్త్రీరత్నం రత్నభూషితా. ౨౯
నైవ దేవీ న గంధర్వీ నాప్సరా నాపి దానవీ,
తుల్యా సీమంతినీ తస్యా మానుషీషు కుతో భవేత్. 30
తస్యాపహర భార్యా త్వం ప్రమథ్య తు మహావనే,

సీతయా రహితః కామీ రామో హాస్యతి జీవితం." ३०

అని మూలము. అకంపనుఁ డిట్టి దురుద్దేశము కలవాఁడుకదా. అట్టివాఁడు పైనఁ జెప్పినరీతి శ్రీరామమాహాత్మ్యము నెట్లు బోధించును? అని ప్రశ్నింపవచ్చును. ఇంతదనుక నాయకంప నుని పూర్వసుకృతకర్మమే యాతనిం బలికించెను. భగవ దిచ్ఛయు రావణాసురునికర్మము నాతనినోట నిట్లు పలికించి దానిని రావణుఁడు సమ్మతింపఁజేసెనని మన మూహింపవల యును. ఈకర్మసిద్ధాంతము నెఱింగినయెడల నిందసంగతమగున దించుకంతయు లేదని తోఁచును. రాముని వధించునుపాయ మియ్యదియే. దాని నేకాగ్రచిత్తుఁడవై యాలకింపుమని యకంపనుఁ డనియెను. విశేషార్థ మేమనఁగా 'అయం మమ' నాకుఁ దోఁచిన వధోపాయః=చంపునుపాయము,తస్య=ఆరాము నకు, పరాకులేక వినుము. అతని కిదియే వధోపాయము.'తవ' అనునది యధ్యాహారము. నీవధోపాయ మారామున కిదియే. నాయొక్క మనస్సునకుఁ దోఁచినది. నాయూహ నాలకించి యట్లు లొనరించితివేని నీ కీతనుభరణభావము తొలఁగును. ఈయర్థము ద్రావిడప్రాణాయామమువంటిది గాదాయన్నఁ గావచ్చును. ముందు సాగుకథ ననుసరించి యిట్లూహింప నవ కాశముకలుగవచ్చును తాఁజెప్పునదితనకే తెలియక వాఁడట్లు పలికెనని మన మెంచవలయును. ఆతఁడు సీతను వర్ణించెను. లోకమున నుత్తమకాంత లేయేజాతులలోఁ గలరని యతఁ డూహించెనో వారినెల్లరఁ దెలిపెను. వారిలో నట్టిసీమంతినీ రత్నము లేదనియె. సుందరీకాంతేత్యాదిపదముల నుపయో గింపక యతఁడు సీమంతినీశబ్దము పలికెను. దేవతలలోనే యట్టి

సీమంతిని లేదన నీఁక మనుజస్త్రీలయం దెట్లుండును? అని ప్రశ్నించెను. సీమంతమనఁగా కేశవీథి అని యర్థము. నాసిక నుండి చక్కఁగా బ్రహ్మరంధ్రముదనుక నొకసరళ రేఖ లిఖించిన యెడల నది కురులను సమముగా విభజించుమార్గముగా నుండును. దానికే పాపట యందురు. ఇక్కాలమున నయ్యది తాలుమాలుగా నుండును. అయ్యది యీకాలమున నొక శృంగారముగా నెంచఁబడుచున్నది. కాని యద్దాని కర్థము వేఱు. అయ్యది ప్రకృతిపురుషసమష్ట్యారాధనరహస్యముం దేటపఱచును. శ్రీశంకరభగవత్పాదు లీవిధముగాఁ దెల్పి యున్నారు:

“మహీం మూలాధారే కమపి మణిపూరే హుతవహం
స్థితం స్వాధిష్ఠానే హృది మరుతమాకాశముపరి
మనోఽపి భ్రూమధ్యే సకలమపి భిత్వా కులపథం
సహస్రారే పద్మే సహ రహసి పత్యా విహరసి.” — సౌందర్యలహరి.

“సజీవః ప్రాకృత ఏవ. శుద్ధవిద్యాతు సదాశివేన సంయుక్తా సతీ సాదాఖ్యకళేతి వ్యవహ్రియతే. అతో భగవతీ చతుర్వింశతితత్త్వాన్యతిక్రాంతా సదాశివేన పంచవింశేన సార్థం విహరంతీ షడ్వింశతితత్త్వమాపన్నా పరమాత్మేతి గీయతే, ఏత దుక్తం భవతి. సాదాఖ్యకళా పంచవింశేన సదాశివేన మిళితా షడ్వింశా భవతి మేళనస్య తత్త్వాంతరత్వాత్. న చోభయోర్మేళన ముభయాత్మకం. తస్య తదాత్మరూపత్వాత్తత్త్వాంతరమేవేతి రహస్యం. యత్తు శ్రుతివాక్యం. పంచవింశ ఆత్మా భవతీతి, తత్తు సదాశివతత్త్వప్రతిపాదనపరం న మేళన పరమితి జ్ఞేయం.”

అని వ్యాఖ్య. ప్రకృతిపురుషైక్యమే బ్రహ్మరంధ్రస్థానమని యోగమతము. బ్రహ్మరంధ్రమునఁ దేజోరూపమున వెలయు వారిని ధ్యానింపవలయు నను నదియే సమయమతము. సమయ

మతమున బాహ్యపూజాదులు లేవు. మానసికధ్యానమే యని యెఱుంగవలయు. యోగమతము నదియేయని యిందలి రహస్యము ప్రకృతము సీమంతిని యనఁగా భగవంతుని ధ్యానించుస్థానమే యలంకారము గాఁగలది. అనఁగా సాధకుని బరమానందజనకమగు పరతత్త్వమున ధ్యానించుమార్గమును సుబోధముగాఁ దెలుపునది యని సారము.

"దైవీ హ్యేషా గుణమయీ మమ మాయా దురత్యయా,
మామేవ యే ప్రపద్యంతే మాయామేతాం తరంతి తే."

అని గీతావాక్యముకూడ నీయర్థమునే బోధించును. నామాయ దురత్యయ. నన్నుఁ బొందువారు మాయను దరింతు రనఁగా భావమేమి? మాయ నుపాసించి తదనుగ్రహమునకుఁ బాత్రుఁడైనవాఁడు నన్నుఁ జేరఁగలఁడు. ఆతని మరల మాయ బాధింపదు. భగవత్సుపాసన మజ్ఞానధ్వాంతభాస్కరోదయమనియుఁ దన్మూలమున నిర్మలజ్ఞానము కలుగుననియు వీనియంతరార్థము. ప్రకృత మనుసరింతును. సీమంతినీరత్నము సీత యని యతఁడు తెలిపెను సీమంత మనుదానియర్థమును శ్రీశంకరభగవత్పాదాచార్యు లిట్లు వివరించిరి.

"తనోతు క్షేమం న స్తవ వదనసౌందర్యలహరీ
పరీవాహస్స్రోతస్సరణిరివ సీమంతసరణిః,
వహంతీ సిందూరం ప్రబలకబరీభారతిమిర
ద్విషాం బృందైర్బందీకృతమివ నవీనార్కకిరణం." ౪౪

అని పాపట నిట్లు శ్రీమచ్ఛంకరాచార్యులుగా రిట్లు వినుతించుటకేదేని హేతువుండవలయును. కానఁ దదుక్తమగుపూర్వశ్లోకము నన్వయించుకొనవలయును. సీమంతసరణి మాకు

క్షేమము నొసంగుఁగాక యనఁగా దానియం దేదో మహత్త్వ ముండియే యుండును.

ఆ రామునకు నిన్ను వధించునుపాయ మిదియే యను నర్థము ఆశబ్దములవరుసనుండి తేలదని మొండివాదము చేసి నను ఆయర్థమేమో సత్యమే కాన నద్దాని కనుకూలముగా నతఁడుమాత్ర మాలోచనము చెప్పెను. "మహావనే ప్రమథ్య తస్య భార్యాం త్వం అపహర." సామాన్యార్థము స్పష్టము. విశేషార్థము పరిశీలింతము. నిర్మనుజమగువనమున నేయుపా యము చేనైన శ్రీరాముని వంచించి యామహాదేవిని బలా త్కరించి కొనితెమ్ము. అపహరింపుమని తాత్పర్యము. భార్య ననఁగా భా=అన దీప్తి. దానిచేఁ బూజ్యురాలు. అనఁగా స్వప్రకాశముచేఁ బూజ్యురాలు. తేజస్స్వరూపిణి యని భావము. రావణా! తేజస్స్వరూపిణియగు నాసీతాదేవి నపహ రింపుము. భక్తులు నాచిత్త మపహరించికొని పోవుదురని భగ వంతుఁ డెన్నియోసారులు తెల్పియున్నట్లు పురాణములు తెలుపును. శ్రీరాము నిచ్ఛాశక్తి యగుసీతాదేవిని గొనిరమ్ము. అనఁగా నామె నీయింటనున్నయట్లు భావింపుము. రూపనామ రహిత నపహరించుటెట్లు? నటింపుమని భావము. లోకుల కట్లు కనంబడఁజేయుము. దాన నీకు మేలు గలదు. సీత యెట కో పోవఁగాఁ గాముకుఁడగు నారాముఁడు జీవితమును వద లును. మృతినొందునని సామాన్యార్థము. జీవిత మనఁగాఁ బ్రాణము. ప్రాణాధిదేవత వాయువు. వాయువును వదలు ననఁగా వాయుపుత్త్రుని బంపునని భావము. లక్షణచే నీయ ర్థము సిద్ధింపఁగలదు. సీతలేక రాముఁ డారూపమున నుండఁ డనియుఁ జెప్పవచ్చును. సారమేమనఁగాఁ బ్రకృతివిశిష్టుఁడైన

చో రూపవంతుఁడగును. తద్విరహితుఁడైన నిర్వికారుఁ డగు ననియేకదా. కనుక సీతం గొనిపోయిన నామెంగూడి యాయ నయు నీవు దక్కునని యర్థము తేలెడిని అకంపనుఁ డింతయుఁ దెలిసి చెప్పెనని నాయూహ కాదు. వానినోటఁ గర్మవశమున వెడలినమాట లిట్టియర్థమున కవకాశము గల్గించునని మన మూహింపఁదగు. దాన దోషమేమియు లేదు.

"ఆరోచయత తద్వాక్యం రావణో రాక్షసాధిపః,
చింతయిత్వా మహాబాహురకంపనమువాచ హ." 3౨

అని మూలము. "గహనా కర్మణో గతిః" అను భగవద్వాక్యము సార్థకమే యగును గాని యన్యథా యేలయగును. అకంపనుని మాటలు రావణునకు రుచించెను. చాలనే పాలోచించెను. త్రేతాయుగమున శ్రీరామనామమున భగవంతుఁ డవతరించును నిన్ను వధించును. అని సనత్కుమారుఁడు చెప్పిన వాక్యము మదికిం దోఁచెను. కనుక రాముని చేఁ దావధింపఁబడుదునని యెంచెను. దానినే కోరువాఁడు కావున నాదూత వాక్యముల నామోదించెను.

"ఏతదర్థం మహాబాహో రావణేన దురాత్మనా,
సుతా జనకరాజస్య హృతా రామ మహామతే,
లంకామానీయ యత్నేన మాతేవ పరిరక్షితా,"

అని యగస్త్యముని రామునకు నుత్తరకాండమునఁ దెల్పెను. దీనింబట్టి రావణాసురుఁడు తనకు భగవంతునిచే మృతిగలుగ వలయుననికోరుచుండెననియుఁ దదనుగుణముగా నకంపనుఁడు తెల్పినమాట యతనికి రుచించెననియు మన మిట గ్రహింప

వలయును. "బుద్ధిః కర్మానుసారిణీ" అనుసూక్తి యందలి తాత్పర్యము నదియే కదా.

"కర్మణైవ హి సంసిద్ధిమాస్థితా జనకాదయః,
లోకసంగ్రహమేవాపి సంపశ్యన్ కర్తుమర్హసి."

అనుగీతావాక్యమురీతి మహాజ్ఞానులుకూడఁ గర్మాధీనులై తరించిరి. సామాన్యులు కర్మాధీనులు కాక తద్విరుద్ధముగాఁ బ్రవర్తింపఁగలరనుట పాటింపరానిమాట. అకంపనుఁడు పల్కిన మాటలు వానిని రావణుఁ డంగీకరించుట యను నీభాగము మనకుఁ గర్మమునకు సర్వము వశమే యని తెలుపుచున్నది. కర్మముల నాచరింపక భగవంతుని సేవించినఁ దరింతు మను మధ్యవైష్ణవులమాటలు స్వార్థలాభమును గోరినవని మన మెఱుంగవలయుఁగదా.

"అర్థోపహితయా వాచా మారీచో వాక్యమబ్రవీత్. 3౭
కచ్చిత్సుకుశలం రాజన్ లోకానాం రాక్షసేశ్వర,
ఆశంకే నాథ జానే త్వం యతస్తూర్ణమిహాగతః." 3౮

అని మూలము. రావణాగమనమున మారీచున కేద్దియో యపమృత్యువు కలుగునని తోఁచెను. కాననే యతఁడు తన మాటలలో నెంతయో విశేషార్థ మిమిడియుండునట్లు పలికెను. ఏలయనఁగా మారీచునకు మృత్యు వాసన్నమగుచున్నది. తలవనితలంపుగా రావణుఁడు తనయున్నతావున కరుదెంచెను. ఆతనిం జూడఁగనే యేదోకార్యము నావలనఁ గాఁదగినది యుండియే వచ్చియుండునని యూహించెను. రాక్షసరాజా! మనజాతికిం గుశలమా? నీవిట్లు తటాలున వచ్చుటంజేసి యద్దాని ననుమానించెదను. అని మారీచుఁ డనియెను. దీనిని

బట్టి యాతనిమనస్సు తత్తఱపాటొందెనని మన మూహింప వలయును. ఆసన్నమృతిగలవానిలక్షణములలో నిది యొకటి. మార్గవశమున బాంధవము ననుసరించి యతఁడు వచ్చెనని యూహింపఁగూడదా. అట్లూహింప లేదు. రాక్షసులకుం గుశలమా యని యడిగెను. అందఱకు మృతిని గల్పించు ప్రయత్నమేదో రానున్నదని యతఁ డూహించెనని మన మెఱుంగ వచ్చునుగదా.

"ఆరక్షో మే హతస్తాత రామేణాక్లిష్టకర్మణా,
జనస్థానమవధ్యం తత్సర్వం యుధి నిపాతితం.
తస్య మే కురు సాచివ్యం తస్య భార్యాపహారణే." ౪౦

అనునిది రావణవాక్యము. తమబంధువులనెల్లరఁ జంపె నన్న కోపమున మండుచున్నహృదయముగల రాక్షసుఁడు 'అక్లిష్ట కర్మణా రామేణ' అని పలికెను. ఎవరికిఁ గష్టమును గలిగింపని కార్యములు చేయు రాముఁడు. అనికదా యర్థము. ఈమాట ఏల వెలువరించెను? సనత్కుమారోపదేశమున రామావతార మున కెదురుచూచుచుండువాఁడని యీమాటలంబట్టి తేలెడిఁ గదా. "అవధ్యం జనస్థానం సర్వం యుధి నిపాతితమ్" అని యెను. ఎవ్వారికిఁగాని వధింపరానిదానవుల వధించి జనస్థానమును బాడుచేసెననఁగా భావమేమి? అక్లిష్టకర్ముఁడగురాముఁడు భగవంతుఁడగునుగాని సామాన్యుఁడు కాఁడని యాతని యాశయముకదా. దీనిచే నతనిమూలమున మృతిని గోరియే యీ యకార్యమునకుఁ గడంగెనని మన మెన్నవలయును.

"సీతామిహానయస్వేతి కో బ్రవీతి బ్రవీహి మే,
రక్షోలోకస్య సర్వస్య కశ్శృంగం ఛేత్తుమర్హతి." ౪౩

ప్రోత్సాహయతి కశ్చిత్త్వాం స హి శత్రురసంశయః,"
అని మూలము. ఇది మారీచవచనము. జ్ఞానశూన్యుఁడయ్యు నతఁడు రామునిశక్తి స్వానుభవమున నెఱింగినవాఁడు కావున హిత ముపదేశించుచున్నాఁడు. ఎవ్వఁడు నీ కీయుప దేశము చేసెనో వాఁడు రాక్షసులశిరస్సుల ఛేదింపఁగోరిన వాఁడు. అతఁడే నీకు శత్రువు. అనఁగా రామున కపకారము చేయఁబూనినవాఁడు బ్రదుకఁడనికదా భావము. రాక్షసు లలోఁగూడ శ్రీరామునకుఁ గలశక్తి నెఱింగినవారు కలరు. కాని వారెల్లరుఁ గర్మబద్ధులయి బుద్ధిపూర్వకముగాఁ జావ నెంచియే యపకార మొనరించిరి. దీనిచే శ్రీరాముని సర్వేశ్వ రత్వము స్పష్టమగుచున్నది.

"ప్రసీద లంకేశ్వర రాక్షసేంద్ర లంకాం ప్రసన్నో భవ సాధు గచ్ఛ,
త్వం స్వేషు దారేషు రమస్వ నిత్యం రామస్సభార్యో రమతాం వనేషు."

అనునది మారీచోపదేశసారము. 'లంకేశ్వర రాక్షసేంద్ర' యనునవి సాభిప్రాయములు. లంకేశ్వరా! రాక్షసేంద్రా! ప్రసన్నుఁడవు కమ్ము. అనఁగా నీవు కుటిలబుద్ధివైతివేని లంకకు రాక్షసులకు సిరితొలంగుననికదా భావము. 'ప్రసన్నో భవ' అనఁగా నిర్మలాంతఃకరణుఁడవు కమ్మా. అనఁగా శ్రీరాముని తత్త్వ మెఱుంగుము. కృతకృత్యుఁడ వగుదువు. నీపత్నుల యందే ప్రీతిగలవాఁడవుకమ్ము. నిత్యమ్మనునది సాభిప్రాయము. కాల మెంతయో లేదు. సర్వకాలము భార్యలంగూడియుం డుము. ఆకాంక్షలం దీర్చుకొమ్ము. అనునర్థము సూచింపఁ బడును. ఈజన్మమున భార్యలంగూడి చాలకాల ముండఁ జాలవు. కాన నితరచింతల మానుమని భావము. మహాకవి

వాల్మీకి మారీచునినోటంగూడ నీమాటను జెప్పించి కృత కృత్యుండయ్యెను. "సభార్యస్సః రామః వనేషు రమతామ్" శ్రీరాముఁడు భార్యంగూడి వనముల విహరించుఁగాక. అని మారీచుఁ డనియెను. రామభార్యాపహరణప్రయత్నము మానుమనునది సామాన్యము. శ్రీరాముఁడు భార్యంగూడియే యుండును. ఆమె నెడఁబాసియుండు టసంభవము. ఆనందమున నుండుటయే యామహానీయుని నైజము. సీతాపహరణాదులు మిథ్యలనియు శ్రీరామునిదుఃఖము నటనమనియు సూచితము. ఇట్లు మారీచుఁడు హితముపదేశించి సాగనంపెను. మారీచుని మృతి కించుక యవకాశము కలదుగాన రావణుఁ డాతని మాటల నాలకించి వెనుకకు మరలెనని మన మూహింపవల యును. అకంపనునిలంకాగమనము రావణుఁడు వచ్చి మారీ చుని పలుకులవిని మరలి లంక కరుగుట యధ్యాత్మరామాయ ణమునఁ గానరాదు ఇఁకఁ దరువాతికథను బఠింతము.

శూర్పణఖ లంకకుం బోవుట.

* అంతట శూర్పణఖ యొక్కఁడే రాముఁడు పదునాల్గు వేలరాక్షసుల ఖరాదులం దునుముటఁ గన్నులారఁ జూచి మహాధ్వనిచేయుచు రాముని పరాక్రమమునకు నోర్వఁజాలక లంకకుం బోయెను. అత్తఱి విమానముపై మంత్రులంగూడి రావణుఁడు కూరుచుండియుండెను. మహావైభవమున నతఁ డుండఁగా మహాపరాక్రమశాలియై దేవాసురులకు జయింప నలవిగాక సకలాభరణభూషితాంగుఁడై యుండెను. పరస్త్రీ హరణాదులయం దాఱితేఱినవాఁడు. ఘోరతప మాచరించి

* ఇయ్యది ముప్పదిరెండవసర్గమునఁగల కథాభాగము.

బ్రహ్మను మెప్పించి మనుజులవలనఁ దప్పఁ దక్కినవారివలన మృతిలేకయుండ వరముల నందెను. దేవతాప్రీతికరములగు యజ్ఞములు సాగకుండఁ జేయువాఁడు. ఎట్టిపాపకర్మములకుఁ గాని వెనుదీయనివాఁడు. అట్టి తనతోఁ బుట్టువును శూర్పణఖ చూచి లోకసంహారము చేయఁబూనిన మృత్యువుంబోలి యుండఁగా దగ్గరకుఁ బోయి భయమున నవయవములు చెదరి పోవుచుండఁగా నిట్లు పలుకరించెను ఎల్లలోకములయందు నేభీతియులేక చరించు నాశూర్పణఖ లక్ష్మణుఁడు తన్ను విరూపము గలదానిం జేయఁగా దిక్కులేనిదై పోయి వినువార లకు భయముగలుగునట్లుగా నిట్లు పలికెను.

మహామతులారా! ఈభాగమున విశేషములు లేవని వదలరాదు.

"విష్ణుచక్రనిపాతైశ్చ శతశో దేవసంయుగే,
అన్యైశ్శస్త్రప్రహారైశ్చ మహాయుద్ధేషు తాడితం." ౧౦

అని మూలము. ఇంతదనుక విష్ణువుతో రావణుఁడు యుద్ధము చేసినజాడ గానరాదు రావణుఁడు స్వర్గమును ముట్టడింపఁగా నింద్రుఁడు విష్ణుమూర్తిం గానఁబోయి,

"అపి చక్రసహాయస్త్వం యోత్స్యసే రావణం ప్రభో. ౧౩
ఏవముక్తస్తు శక్రేణ దేవో నారాయణః ప్రభుః,
అబ్రవీన్న పరిత్రాసః కార్యస్తే శ్రూయతాం చ మే. ౧౪
న తావదేష దుర్వృత్తశ్శక్యో జేతుం సురాసురైః,
హంతుం యుద్ధే సమాసాద్య వరదానేన దుర్జయః. ౧౫
సర్వథా తు మహత్కర్మ కరిష్యతి బలోత్కటః,
రాక్షసః పుత్త్రసహితో దృష్టమేతన్నిసర్గతః. ౧౬
యత్తు మాం త్వమభాషిష్ట యుంధ్యస్వేతి సురేశ్వర,

నాహం తం ప్రతియోత్స్యామి రావణం రాక్షసం యుధి. ౧౭
నాహత్వా సమరే శత్రుం విష్ణుః ప్రతినివర్తతే,
దుర్లభశ్చైవ కామోఽద్య వరగుప్తాద్ధి రావణాత్. ౧౮
ప్రతిజానామి దేవేంద్ర త్వత్సమక్షం శతక్రతో,
భవితాస్మి యథాస్యాహం రక్షసో మృత్యుకారణం. ౧౯
అహమేవ నిహంతాస్మి రావణం ససుతం యుధి,
దేవతాస్తోషయిష్యామి జ్ఞాత్వా కాలముపస్థితం." ౨౦

ఉత్తరకాండము. ౨౭ సర్గము.

తో డురస్మని వేఁడఁగా నిపుడు పోరి జయింప శక్యము కాదనియు భావ్యవతారమున వానిం బొలియింతుననియుఁ జెప్పి మెల్లఁగా నతని సాగనంపెను. కావున నిచ్చోఁగలవిష్ణు శబ్దమునకు వేఱొకయర్థము గ్రహింపవలయును. దేవతలలో నాదిత్యులను తెగవారు పండ్రెండుగురు కలరు. ఇంద్ర ధాతృ పర్జన్య త్వష్ట్రు పూషార్యమ భగవివస్వద్విష్ణ్వంశు మద్వరుణ మిత్రులని వారి పేరులు. ఇంద్రునింగూడి వారు రావణునితో యుద్ధము చేసిరి విష్ణుశబ్దమునకు వాయువుకూడ నర్థమే. సప్త మరున్నాయకులు నతనితోఁ బోరాడిరి. కావున నిట విష్ణు చక్రమునకు మరుదాదిత్యుల చక్రములవ్రేటులు పెక్కు సారులఁ బడసినవాఁడని యర్థము చెప్పవలయును.

"తక్షకస్య ప్రియాం భార్యాం పరాజిత్య జహార యః,
మంత్రైరభిష్టుతం పుణ్యమధ్వరేషు ద్విజాతిభిః. ౧౯
హవిర్ధానేషు యస్సోమముపహంతి మహాబలః,
ఆప్తయజ్ఞహరం క్రూరం బ్రహ్మఘ్నం దుష్టచారిణం. ౨౦
కర్కశం నిరనుక్రోశం ప్రజానామహితే రతం,

రావణం సర్వభూతానాం సర్వలోకభయావహం." ౨౧
అని మూలము.

"అకుర్వన్ విహితం కర్మ నిందితం చ సమాచరన్,
ప్రసక్తశ్చేంద్రియార్థేషు ప్రాయశ్చిత్తీయతే నరః. ౪౪
ఇహ దుశ్చరితైః కేచిత్కేచిత్పూర్వకృతైస్తథా,
ప్రాప్నువంతి దురాత్మానో నరా రూపవిపర్యయం." ౪౮

మను. ౧౧ అధ్యా.

అను నీమనుస్మృతివాక్యముల ననుసరించి రావణుఁడు యజ్ఞములఁ బాడుచేయుట పరభార్యల నపహరించుట లోనగు మహాపాతకముల నొనరించినందునఁ దత్ఫలము ననుభవించు సమయము రాఁగా శూర్పణఖ యరుదెంచెను. రావణుని దుష్కర్మజాలములు పురికొలుపఁగా నాశూర్పణఖవచ్చెననియు, నామాటలకు నతఁ డంగీకరించెననియు మన మూహింపవలయును. పాపములు త్రివిధములు. మనోవాక్కాయకృతములు. వానికన్నింటికి మనస్సే కారణము.

"తస్యేహ త్రివిధస్యాపి త్ర్యధిష్ఠానస్య దేహినః,
దశలక్షణయుక్తస్య మనోవిద్యాత్ప్రవర్తకమ్. ౪
పరద్రవ్యేష్వభిధ్యానం మనసానిష్టచింతనం,
వితథాభినివేశశ్చ త్రివిధం కర్మ మానసం. ౫
పారుష్యమనృతం చైవ పైశున్యం చాపి సర్వశః,
అసంబద్ధప్రలాపశ్చ వాఙ్మయం స్యాచ్చతుర్విధం. ౬
అదత్తానాముపాదానం హింసా చైవావిధానతః,
పరదారోపసేవా చ శారీరం త్రివిధం స్మృతం. ౭
మానసం మనసైవాయముపభుంక్తే శుభాశుభం,

వాచావాచాకృతం కర్మ కాయేనైవ చ కాయికం." ౮
మను. ౧౨ అధ్యా.

అను నీమనుస్మృతి వాక్యములంబట్టి రావణుఁ డీత్రివిధ దుష్కర్మముల నాచరించినందున నాయాయి ఫలముల మనోవాగ్దేహములచే ననుభవింపఁదగియున్నాఁడు. వాని ననుభవించుకాల మాసన్నమయ్యెను. దానికిం గారణభూతురాలుగా శూర్పణఖ వచ్చెను. కావున "ప్రాయస్సమాపన్న విపత్తికాలే ధియోఽపి పుంసాం మలినా భవంతి" అన్నసూక్తి సార్థకమే యని మన మెఱుంగవలయును. పాపకర్మఫలానుభవకాలము రాఁగాఁ బుణ్యకర్మములు వానిని మరలింపఁజాలవనియు మనము తెలిసికొనవలయును. ఇన్నివరములుగల రావణుఁడే దుష్కర్మఫలముల ననుభవింపనుండ మన మెంతవార మనుబుద్ధి గలిగి మనము మెలంగవలయు ననుభావము నీభాగము బోధించుచున్నది. తరువాతికథను బఠింతము.

రావణుని శూర్పణఖ దూఱుట

*శూర్పణఖ విరూపిత యగుటచే దుఃఖితయగుచు నన్నంగని పట్టరానికోపమునఁ బరుషభాషణముల నిట్లనియె. రావణా! గర్వమున నెదురులేక కోరినసుఖముల నొందుచున్నాఁడవు. కాని యిప్పుడు రానున్నమహాభయము నెఱుంగలేకున్నాఁడవు. చారులమూలమున దీని నీవే తెలిసికొనవలసినదే. గర్వివికాన నాపని చేయకున్నాఁడవు. విషయభోగపరుఁడగుచుఁ దోఁచినట్లు వర్తించురాజును బ్రజలు శ్మశానాగ్నినిగాఁ దలంతురు. రవంతయు మన్నింపరు. ఏరాజు

* ఇయ్యది ముప్పదిమూఁడవసర్గమునఁ గలదు.

తగినకాలమునఁ దనకార్యములఁ దానే యొనరింపకుండునో యతఁడు వానిం బోఁగొట్టుకొనుటయేగాక రాజ్యమును గూడఁ బోఁగొట్టుకొని తాఁగూడ నశించును. ఏటియందుండి తనయందు మెలంగువానికి లోకువగాక కనఁబడకయుండు నడుసులోనికి నేనుఁగులు పోయినఁ దగులుకొందు మన్న భయమున దూరముననే నిలుచునట్లు స్వపరరాజ్యవృత్తాంతములపై గూఢచారుల నియోగింపక యర్హకాలమునఁ బ్రజలకు దర్శనమీయక స్త్రీలకు లోఁబడి స్వబుద్ధిపోవ నితరులమాటలకు లోఁబడియుండు రాజును బ్రజలు వానిసంగతిని దాముఁ జెడుదుమని వానిం ద్యజింతురు. స్త్రీపరతంత్రులగుచుఁ జక్కని రీతి రాజ్యము నేలని రాజులు వృద్ధిఁగాంచుచున్నను సముద్రజలనిమగ్నపర్వతములంబోలి వెలుంగరు. దేవగంధర్వాదులు సర్వదా నీకపకారముచేయనే పూనియున్నవారు. నీవన్నో చారులమూలమున విషయములం దెలిసికొనక యింద్రియసుఖరతి నున్నాఁడవు. అట్టి నీవు సురలతోఁ బగఁబెట్టుకొని యెట్లు రాజ్యము నిల్పుకొనఁగలవు? నీవు కడుంగడుం బాలస్వభావముగలవాఁడవు. వివేకవిహీనుఁడవు. అల్పబుద్ధివి. ముఖ్యముగా దేని నెఱుంగవలయునో దానినైనఁ దెలిసికొనకున్నాఁడవుకదా! నీవెట్లు లింకఁ బ్రభువుగా నుండఁగలుగుదువు? జయముగలవారలలో నీవే మొదటివాఁడవు. చారులను గోశమును నీతిని దమవశమున నుంచుకొనని రాజులు వారు సామాన్యమనుజులతో సమానులే. చారచక్షువులుగదా రాజులు. నీవట్లుగాక జనస్థానవార్తల నెఱుంగకయున్నాఁడవే. క్రూరకర్ములగు చతుర్దశసహస్రదనుజవీరులు ఖరదూషణులు త్రిశిరుఁడు నొక్కనిచేతనే తెగిరి. ఆరాముఁడు ఋషుల కభయ

దానము చేసినవాఁడు. దండకారణ్యమంతయు మునులకు సుఖస్థానముగఁ గావించినాఁడు. నీవు లుబ్ధుఁడవగుచుఁ జారుల వదలుకొంటివి. స్త్రీలకు లోఁబడితివి. కాన నీరాజ్యమునఁ గల్గినమహాభయమునైనఁ దెలియకయున్నాఁడవు. క్రూరుఁడు, కార్యమునకుఁ దగినపసదన మీయనివాఁడు, ప్రమత్తుఁడు, గర్వి, రహస్యముగా నప్రియము గావించువాఁడు నయియుండు రాజునకుఁ గష్టకాలమున మంత్రులు లోనగువా రెవ్వారును దోడ్పడరు. మఱియు నిట్టివేయగు నవగుణములుగలరాజును వానిప్రజలే వధింతురు. జాగరూకుఁడై యుండనిరాజు రాజ్యభ్రష్టుఁడగు. తృణప్రాయునిగా నాతని నెల్లరుం జూతురు. ఎండిన కొయ్యలచేతను మట్టిగడ్డలచేతను ధూళిచేత నేదే నొకపని యగును. కాని పదభ్రష్టువగురాజులమూలమున నేకార్యము కాఁజాలదు. కట్టివిడిచినగుడ్డయు, ధరించినందున నలంగిన పూవులుఁ బనికిరానిచందమున రాజ్యభ్రష్టుఁడగురాజు ధీరుఁడైనను బనికిరానివాఁడే యగును. ప్రమాదముం బొరయక జితేంద్రియుఁడై కృతజ్ఞుఁడై ధర్మశీలుఁడై యుండురాజు చాల కాలము సుఖవృద్ధిగలిగి రాజ్యము నేలును. మాంసనేత్రములచే నిదురించుచున్నను నీతినేత్రమున జాగరూకుఁడై యుండి కోపానుగ్రహముల వెల్లడించుచు నుండువాఁడు సర్వజనపూజితుండగును.

ఓ రావణా! జనస్థానరాక్షసవినాశ మెఱుంగకున్నాఁడవే. దుర్బుద్ధివనియు రాజయోగ్యగుణహీనుఁడవనియు దీనిమూలమున స్పష్టము కాలేదా ? దేశకాలపాత్రాపాత్రముల నెఱుంగఁజాలనివాఁడవు. కాన నీవు త్వరగ రాజ్యమును బోఁగొట్టుకొని దుఃఖము లనుభవింపఁగలవు. అని శూర్పణఖ

పలుకఁగా ధనబలగర్వమున విఱ్ఱవీఁగునా రావణుఁడు శూర్పణఖ స్పష్టముగాఁ దెలిపిన యాదోషముల నన్నింటిని స్వబుద్ధి నాలోచించుచు నూరకుండెను.

మహాశయులారా! ఈభాగమునందు వాల్మీకిమహాకవి శూర్పణఖావాక్యములమూలమున రాజధర్మములఁ గొన్నింటిఁ దెల్పెను. సామాన్యదృష్టిం బరిశీలింపఁగా నిది యసంగతము గనే తోఁచును. ముక్కు చెవులు మూలముట్టుగాఁ దెగిపోవఁగాఁ దనబంధువులెల్లరు నశింపఁగా దుఃఖమున మునింగి నిరంతరము యథేచ్ఛముగా విహరించినశూర్పణఖ యింత యోర్పుగలిగి యిన్ని రాజనీతులు తెలుపఁబూనె నన్న నవ్వు రాకమానదు. కాని సమయోచితముగా సకలధర్మములు తెలుపుటయే రామాయణకావ్యకర్తృతాత్పర్యము. శూర్పణఖ యిన్ని నీతులు నేర్చెనా యన్నప్రశ్నము రాఁగూడదు. ఆమె నోటఁ జెప్పించినవి రాజనీతులా కావా యనునదియే విచారింపఁదగినది. ఈసమయ మాధర్మముల నుపదేశింపఁ దగినది యా కాదా యన్నఁ దగినదే యనవలయుఁగదా.

"ప్రమత్తః కామభోగేషు స్వైరవృత్తో నిరంకుశః,
సముత్పన్నం భయం ఘోరం బోద్ధవ్యం నావబుధ్యసే. ౨
సక్తం గ్రామ్యేషు భోగేషు కామవృత్తం మహీపతిం,
లుబ్ధం న బహుమన్యంతే శ్మశానాగ్నిమివ ప్రజాః. ౩
స్వయం కార్యాణి యః కాలే నానుతిష్ఠతి పార్థివః,
స తు వై సహ రాజ్యేన తైశ్చ కార్యైర్వినశ్యతి. ౪
అయుక్తచారం దుర్దర్శమస్వాధీనం నరాధిపం,
వర్జయంతి నరా దూరాన్నదీపంకమివ ద్విపాః." ౫

అని మూలము.

"ఇంద్రియాణాం జయే యోగం సమాతిష్ఠేద్దివానిశం,
జితేంద్రియో హి శక్నోతి వశే స్థాపయితుం ప్రజాః. ౪౪
కామజేషు ప్రసక్తో హి వ్యసనేషు మహీపతిః,
వియుజ్యతేఽర్థధర్మాభ్యాం క్రోధజేష్వాత్మనైవ తు. ౪౬
మృగయాక్షో దివాస్వాపః పరివాదస్స్త్రియో మదః,
తౌర్యత్రికం వృథాట్యా చ కామజో దశకో గణః. ౪౭
పైశున్యం సాహసం ద్రోహ ఈర్ష్యాసూయార్థదూషణం,
వాగ్దండజం చ పారుష్యం క్రోధజోఽపి గణోఽష్టకః. ౪౮
ద్వయోరప్యేతయోర్మూలం యం సర్వే కవయో విదుః,
తం యత్నేన జయేల్లోభం తజ్జావేతావుభౌ గణౌ. ౪౯
దూతం చైవ ప్రకుర్వీత సర్వశాస్త్రవిశారదం,
ఇంగితాకారచేష్టజ్ఞం శుచిం దక్షం కులోద్గతం. ౬౩
సవిద్యాదస్యకృత్యేషు నిగూఢేంగితచేష్టితైః,
ఆకారమింగితం చేష్టాం భృత్యేషు చ చికీర్షితం. ౬౭
బుద్ధ్వా చ సర్వం తత్త్వేన పరరాజచికీర్షితం,
తథా ప్రయత్నమాతిష్ఠేద్యథాత్మానం న పీడయేత్." ౬౮

మను. ౭ అధ్యా.

అను నీమనుస్మృతి వాక్యములయర్థమే రామాయణమునందుఁ గలదు. రాజు దేహసుఖమున నాసక్తుఁడుగ నుండరాదనియు, స్వేచ్ఛావర్తకుఁడు కారాదనియుఁ దన్ను దండించువారు లేరని విఱ్ఱవీఁగరాదనియు, సన్మానింపఁదగినవారి నాదరింపక ధనముఁ గూడఁబెట్టరాదనియు, నట్టులుండు రాజును బ్రజ లాదరింపరనియుఁ దాత్పర్యము. సకాలమునఁ బని నాచరింపని రాజు రాజ్యమునే పోఁగొట్టుకొనును.

"ఆదానస్య ప్రదానస్య కర్తవ్యస్య చ కర్మణః,
క్షిప్రమక్రియమాణస్య కాలః పిబతి సంపదః."

అను సూక్తి రామాయణార్థమునే బోధించును.

"ప్రేషయేచ్చ తతశ్చారాన్ స్వేష్వన్యేషు చ సాదరాన్"

అని యాజ్ఞవల్క్యస్మృతి తెల్పుచున్నది. "రాజానశ్చారచక్షుషః" అన్నసూక్తి ప్రసిద్ధమేకదా. ఈనీతిసార మేమనఁగా రాజు లుబ్ధు వనిపించుకొనక జితేంద్రియుఁడై స్త్రీసుఖనిమగ్నుఁడు కాక దేశవృత్తాంతముల నరయుచుఁ జేయఁదగు పనుల నాలసింపక చేయుచు నప్రమత్తుఁడై యుండవలయు ననియే. రావణా! నీవట్లుగాక స్త్రీలోలుఁడవై సర్వకాలము గ్రామ్యసుఖములయందే గడపుచు రానున్న భయము నెఱుఁగఁ జాలకున్నాఁడవని హెచ్చరించెను. దీనిచే భవిష్యల్లంకా భయము సూచింపఁబడినది. ఇందు జితేంద్రియత్వము రాజులకుంగూడఁ బ్రధానమని తెల్పఁబడినది. మనుస్మృతియు నీయర్థమునే వెల్లడించినది. దీనిమూలమున యోగాభ్యాసము ప్రధానమనుభావము తేలెడిని. జితేంద్రియుఁడు కానివాఁ డే కార్యమును జేయఁజాలఁడని సారము తేలుచున్నది. ఇంద్రియజయ ముత్తమోత్తమమని మన మెఱుంగవలయును.

"యే న రక్షంతి విషయమస్వాధీనా నరాధిపాః,
తే న వృద్ధ్యా ప్రకాశంతే గిరయస్సాగరే యథా." ౬

అని మూలము. స్త్రీలకు లోఁబడి చక్కఁగా దేశమును బాలింపనిరాజులు సంపద్యుక్తులైనను సాగరమున మునింగిన పర్వతములవలెఁ బ్రకాశింపరనునది ప్రాతీతికార్థము. బుద్ధినిజయింపక యేరాజు లింద్రియార్థమును రక్షించుకొనరో వారెంతగా

శాస్త్రాదులయందుఁ గృషి చేసినను జ్ఞానప్రసిద్ధులు కారను నదియే యిట విశేషార్థముగా మనము గ్రహింపవలయును. ఇందుఁ బర్వతము లెంతగొప్పవైనను సాగర నిమగ్నములై ప్రకాశింపనట్లని యుపమానము చెప్పఁబడినది. దీనిచే విషయ సుఖము శాస్త్రజ్ఞాన మెంతగొప్పదిగానున్నను లోఁగొనునని తేలెడిని. "బలవా నింద్రియగ్రామో విద్వాంస మపి కర్షతి" అనుసూక్తి యేనాఁటికి వ్యర్థము కాదుకదా. విషయసుఖము నకు లోఁబడక దాని నియమించుచుండవలయునని మన మెఱుంగవలయును.

"ఆత్మవద్భిర్విగృహ్యాత్వం దేవగంధర్వదానవైః,
అయుక్తచారశ్చపలః కథం రాజా భవిష్యసి. ౬
త్వం తు బాలస్వభావశ్చ బుద్ధిహీనశ్చ రాక్షస,
జ్ఞాతవ్యం తు న జానీషే కథం రాజా భవిష్యసి." ౭

అని మూలము. "ఆత్మవద్భిః=ప్రశస్తధైర్యైః" అనియు "యత్న వద్భిః" అనియు వ్యాఖ్యాత లర్థము వ్రాసిరి. దుష్కార్య రతుఁడై ప్రమత్తుఁడగువానిని బంధువులు కూడ వదలుదు రనున్యాయ మియ్యది బోధించును. "బాలస్యేవ స్వభావో వివేకశూన్యత్వం యస్య" అని వ్యాఖ్య. 'గ్రహణధారణపటు ర్బాలః' అని తర్కమతము. బాలస్వభావమనఁగా నిట వివేక శూన్యత్వమే యర్థము. 'వివేకహేతుర్బుద్ధిః' అని యర్థము. అట్టి నీవు తెలియఁదగినవిషయమును దెలియఁజాలకున్నాఁ డవే నీవెట్లు రాజుగా నుండఁగలవని శూర్పణఖ యధిక్షే పించెను. రాజుగా నుండువాఁ డెంతయోగ్యుఁడుగ నుండ వలయునో దీనిమూలమున స్పష్టము కాఁగలదు.

"ఇంద్రియాణి పరాణ్యాహురింద్రియేభ్యః పరం మనః,
మనసస్తు పరా బుద్ధిర్యో బుద్ధేః పరతస్తు సః."

అనుగీతాశాస్త్ర ప్రకారము బుద్ధిమంతుఁడు కావలయును. ఇందు బుద్ధి యనఁగా "బుద్ధి ర్నిశ్చయాత్మికా" అని శంకరాచార్యులు వ్రాసిరి. కాన నట్టిబుద్ధిమంతుఁడు కావలయునని భావము. దీనింబట్టి రాజు ఋషికంటె నధికుఁడని తేలెడిని. ఇన్నివిధములఁ బరిజ్ఞానము కలవాఁడుగదా రాజుగ నుండవలయును. కనుకనే

"బాలోఽపి నావమంతవ్యో మనుష్య ఇతి భూమిపః,
మహతీ దేవతా హ్యేషా నరరూపేణ తిష్ఠతి."

అని మనుస్మృతి బోధించుచున్నది. ఇట్టిరాజు పాలించుదేశము రాజన్వంత మనంబడును. ధర్మపాలనము ప్రధానకృత్యమనుటయే రాజధర్మసారము.

"అప్రమత్తశ్చ యో రాజా సర్వజ్ఞో విజితేంద్రియః,
కృతజ్ఞో ధర్మశీలశ్చ స రాజా తిష్ఠతే చిరం." ౨౦

అని మూలము. ఈశ్లోకమునఁ జెప్పఁబడినగుణములే మహామానికిని జెప్పఁబడినవి. వీరల కిరువురకు సర్వజ్ఞత్వ జితేంద్రియత్వ కృతజ్ఞత్వ ధర్మశీలత్వములు సమానములు. అట్టిరాజే చిరకాలము నివసింపఁగలఁడు.

"ఇతి స్వదోషాన్ పరికీర్తితాం స్తయా సమీక్ష్య బుద్ధ్యా క్షణదాచరేశ్వరః,
ధనేన దర్పేణ బలేన చాన్వితో విచింతయామాస చిరం స రావణః."

అని మూలము. శూర్పణఖ ప్రమత్తుఁడై రాజధర్మముల వదలియుండుటచేఁ బాడగుచున్నాఁడని పరితాపపడి యన్నచిన్నతనమునుండి చేసినదోషముల వెలువరింపఁగా రావణుఁడు తన

బుద్ధిబలమున నన్నింటిని స్మరించి తత్కాలమునఁ దన్నుఁ గ్రమ్మి యున్న ధనదర్పబలములచేఁ జాలనే పాలోచించెను. ఏమని? సనత్కుమారుని హితోపదేశ మీ కాలమున ఫలింపనున్నదని. తాఁ బాపకార్యములను విశేషించి యొనరించుటయు భగవంతునిచే మృతిని గోరియే కావున నత్తఱి జరగినవిషయముల నెల్ల మరల మరల స్మరించెనని మన మూహింపవలయును. మృతిని గోరువారును గలరా యందు లేని యాతనిపుట్టుకకు హేతువగుశాపము మృతిమూలమునఁగాని పూర్వస్థితి రాఁజాలదు కదా. కావున స్వకర్మములు ఫలింపనున్నవని యతఁడెఱింగెనని భావము. ఈభాగమున నధ్యాత్మ రామాయణమున విశేషము లేవియు లేవు.

శూర్పణఖ శ్రీరామాదులసౌందర్యాదుల వర్ణించి రావణుని సీత నపహరింపఁ బురికొలుపుట.

*దశకంఠుఁడు ఖరాదులు పొలియుట నాలకించి మహాకోపమునఁ దనతో నొడలు తెలియనంతయాగ్రహమునఁ బలుకు సోదరిం గని యిట్లనియె. రాముఁ డెవ్వఁడు? వానివీర్యాదు లెట్టివి? రూప మెట్లుండును? ఏపాటిపరాక్రమముగలవాఁడు? దుర్గమదండకాటవులకు వాఁడు రానేల? ఏయాయుధములచే రాక్షసులను ఖరాదివీరాగ్రేసరులం దునిమెను? అని ప్రశ్నింపఁగా నాశూర్పణఖ రామాదులరూపవిశేషములు లోనగు వానిని వినిపింపఁ దలంచి కోప మందులకుఁ దోడుపడఁగా నిట్లనియె. దశరథకుమారుఁడు సుమీ రాముఁడు. ఆజాను

* ఇది ముప్పదినాల్గవ సర్గమునఁ గలదు.

బాహుండు. విశాలాక్షుండు. జటావల్కలములం దాల్చి మన్మథునిమించిన యాకారము గలిగియున్నవాఁడు. ఇంద్ర చాపముం బురుడించు కోదండము నాకర్షించి యాశీవిషములం బోని నారసములవైచువాఁడు. ధనుస్సు నాకర్షించుట, బాణ మును సంధించుట, దానిని వైచుట కనఁబడదు. కాని యా యుద్ధమున నాబాణవర్షమున రక్కసులు చచ్చిపడుచుండుటయే నాకుఁ గనంబడియె. పదాతియగు నతఁ డొక్కఁడే సార్ధ ముహూర్తకాలమునఁ బదునాల్గువేలరక్కసుల నుక్కడంచి ఖరదూషణులం గూల్చెను. అంతియగాదు మునివరుల కభయ దానమిచ్చెను. మహాత్ముఁడుగాన స్త్రీవధమున కిష్టపడక నన్ను మాత్ర మవమానించి వదలఁగా నతిప్రయాసమున వచ్చితిని. రామునకు లక్ష్మణుఁడను పేరుగల యనుజుఁడు కలఁడు. అన్ని విషయములయందు నన్నను బోలువాఁడు. ప్రేమాతిరేకమున నన్న సేవించుచుండును. పరాక్రమాదుల రామునకుఁ గుడి భుజముగా నుండును. ఆ రామునకు ధర్మపత్ని యొకతుక కలదు. ఆమెయందము వర్ణనాతీతము. ప్రేమమునఁ బతికి హితమునే కావించుచుండును. ఆయమ దండకారణ్యదేవ తయో లేక యపరలక్ష్మియో యనఁదగి యొప్పును. ఉత్త మోత్తమ పురంధ్రులకు నుండఁదగులక్షణము లన్నియుఁ గొఱంతయనునది లేక యామెయందు నెలకొనియున్నవి. ఆమె నామము సీత. విదేహదేశపురాజున కామె కూఁతురు. అట్టి సుందరాంగి యేజాతియందు నేలోకమునందును లేదు. ఆలింగనసౌఖ్య మొక్కసారియే నబ్బకయున్నను భార్యగా సీత యెవ్వనికి నుండునో యంతమాత్రముననే యతఁడు సమస్తలోకములయందును బరమసుఖజీవనముఁ బడయుఁ

శూర్పణఖ రావణుని సీత నపహరింపఁ బురికొలుపుట. నీకు గల్గును. ఆసీత భార్యగానుండ నంగీకరింపక పోయినను ఒక్కమారు ఆదివ్యాని నాలింగనము చేసికొనిన నీవు దేవేంద్రునిమించి సుఖముగా బ్రదుకుదువు. ఆసీత సుశీల. ఆమె శరీరము నేమని వర్ణింతును? ఎవ్వరును వర్ణింపలేరు! ఆమెసౌందర్యము లోకాతీతము. అట్టి కాంతామణి నీకుఁ దగినది. నీవు నామెకుఁ దగినభర్తవు. ఆమె యనుపమసౌందర్యవతి గాన నీకు భార్యగా నుండిన మేలని నేనెంచి యామెను దేఁ బ్రయత్నించితిని. నే నాయత్నము సేయుచుండఁగా, రామానుజుఁడగు నాలక్ష్మణుఁడు నన్ను నిట్లు విరూపాకృతినిగాఁ గావించినాఁడు. ఆపూర్ణచంద్రబింబాననఁ గాంచితివేని యప్పుడే మన్మథాస్త్రములకు లక్ష్యమగుదువు. ఆమెను స్త్రీరత్నమును భార్యఁగాఁ గోరుదువేని యీయన్నదమ్ముల జయింప దక్షిణపాదమును ముందుపెట్టి మాటలాడుము. పరమఘోరమగు [illegible] యాశ్రమములయందు నివసించు రాముని వధించి వానిచేఁ జచ్చిన మనవారలకుఁ దృప్తిగావింపుము. పతి చావఁగా నామె యనాథయగును గాన నామెం దెచ్చుకొని సుఖముగఁ గాలముం బుచ్చుము. సౌమిత్రినిగూడ వధించినఁగాని మన కార్యము సాగదు. నా యీమాటలు నీకు హితములగునేని సంశయింపక యీకార్యముఁ జేయుము. నీకుఁ గలబలము నెఱింగి యాసీతను బలాత్కారముగఁ గొనితెచ్చుకొమ్ము. జనస్థానమును ధ్వంసముగావించినవార్త నాలకించియు ఖరాదులను వధించు టెఱింగియు నీకుఁ జేయవలసినకార్యములివియని నిశ్చయించుకొనుము.

ఆర్యులారా! ఈభాగమునఁ గలవిశేషములఁ బరిశీలింతము. శూర్పణఖ రావణాసురుని ముక్తికి హేతువగును.

రావణునకుఁ గాలము సమీపించుచున్నది. దుష్కర్మఫలశేష మనుభవించి సత్కర్మఫల మనుభవింపవలయును గదా. దానికిం బరికరములన్నియు సిద్ధములగుచున్నవి. అందుఁ బ్రేరకురాలు శూర్పణఖయే యగునట్లు కర్మ మాలోచించెను. అకంపనుఁడు తెలిపినపుడు రావణుఁడు ప్రయత్నించి మారీచునిహితము నాలకించి నివృత్తప్రయత్నుఁ డయ్యెను. ఏల? ప్రధానప్రేరకురాలు శూర్పణఖ. కాన నామెమూలమునఁ గాని యాకార్యము సాగరాదను కర్మసిద్ధాంతము వ్యర్థము కారాదుకదా. ఇప్పు డతఁడు కార్యమును సాధించుటకే శ్రద్ధగలవాఁడగును. ఎవ్వరి యుపదేశములు పనికిరానంతపట్టుదల యాతనికిం గలుగఁదగి యుండవలయును. ఆవిధమే యీభాగమునఁ గలదు. మహామతులారా! అకంపనుని మూలమునఁ దెల్లమైనవార్తను గూడఁ గ్రొత్తదానినిగా నాలకించి వాఁడెట్లు లామెను బ్రశ్నించెనో యారయుఁడు. విన్నదానియందుఁ గలవిశేషముల నడుగుటయే ప్రాయికముగా నెల్లర కలవాటుగాని క్రొత్తదాని వినఁగోరి ప్రశ్నించునట్లడుగుట యస్వాభావము. ఈవిషయ మీక్రింది మూలమునుబట్టి తేలును. బలవంతముగా నతనికర్మము పురికొలిపి వానిచే నాకార్యమును జేయింపఁ దలంచెను.

"యద్యహంకారమాశ్రిత్య న యోత్స్య ఇతి మన్యసే,
మిథ్యైష వ్యవసాయస్తే ప్రకృతిస్త్వాం నియోక్ష్యతి. ౫౯
స్వభావజేన కౌంతేయ నిబద్ధస్స్వేన కర్మణా,
కర్తుం నేచ్ఛసి యన్మోహాత్కరిష్యస్యవశోఽపి తత్." ౬౦ అధ్యా. ౧౮

అను నీభగవద్గీతావాక్యము లివిషయమునే సిద్ధాంతము చేయుచున్నవి.

శూర్పణఖ రావణుని సీత [illegible]

"కశ్చ రామః కథం వీర్యః [illegible]
కిమర్థం దండకారణ్యం ప్ర[illegible]
ఆయుధం కిం చ రామస్య [illegible]
ఖరశ్చ నిహతస్సంఖ్యే [illegible]"

అని మూలము. మునివే[illegible] హాముకలుగునని యిట్లు ప్ర[illegible] అనవచ్చును. కాని [illegible] సోదరిం గాంచినంతనే [illegible] ననే యున్నాడేసని [illegible] ప్రశ్నింపరాదు. [illegible] యజ్ఞానము [illegible] మూఢుఁడుగ నున్న [illegible] నుట కింతకంటె నుదాహర[illegible] "కరిష్యస్యవశో౽పి తత్" అను[illegible] తెలియవచ్చుఁగదా.

"దీర్ఘబాహుర్విశాలాక్ష[illegible]
కందర్పసమరూపశ్చ రా[illegible]
నాదదానం శరాన్ [illegible]
న కార్ముకం వికర్షంతం [illegible]
హన్యమానం తు తత్సైన్యం [illegible]
ఇంద్రేణేవోత్తమం సస్య[illegible]"

అని మూలము. బంధువుల సందేశ[illegible] దూషించి చెప్పుటకుబదులుగా నాతని [illegible] క్రమమును వర్ణించి యట్టివాఁడుండఁగా [illegible] ముగల నీవేల యూరకున్నాఁడవని [illegible]

కాని శ్రీరాముని సౌందర్యము వినుతించు టేల? ఇందలితత్త్వమేమనఁగా శూర్పణఖ కాముకురాలై శ్రీరామునిం గాంచెను. "ఉపాసకానాం కార్యార్థం బ్రహ్మణో రూపకల్పనా" యన్నట్టులామె కామము దృష్టిం బ్రవేశించి యాభగవంతుని సౌందర్యమును మాత్రమే కోరునట్టు లొనరించెను. కనుకనే యామె రావణునకుఁ గామోద్దీపనమునే చేయంబూనెను. భక్తునిచిత్తవృత్తి ననుసరించి భగవంతుఁడు దర్శనమిచ్చును. మహాఘోరరూపముగ నుండుమహాకాళి భక్తునివాంఛ నెఱింగి వీణాధారిణియై కనంబడఁగాఁ గాళిదాసు,

"మాణిక్యవీణాముపలాలయంతీం మదాలసాం మంజులవాగ్విలాసాం,
మాహేంద్రనీలద్యుతికోమలాంగీం మాతంగకన్యాం మనసా స్మరామి."

అని వినుతించెను. దీనింబట్టి ప్రకృతిపూరుషు లరూపులు సర్వరూపులునని స్పష్టమగును. వారిరూపము భక్తునికర్మము ననుసరించియే యుండుననియుఁ దేటెడిని. ఈసిద్ధాంత మెఱింగినవాఁ డెవ్వఁడైన నొకదేవత నెట్లు దూషింపఁజాలును? ఈ తత్త్వ మెఱుంగనిమధ్యవైష్ణవుఁడే శంకరుని దూషించును. అట్టి మధ్యశైవుఁడే విష్ణువును దూషించును. వారిరువురు పాషండులే యనఁదగుదురు.

"మద్భక్తశ్శంకరద్వేషీ మద్ద్వేషీ శంకరప్రియః,
తావుభౌ నరకం యాతో యావచ్చంద్రదివాకరా."

అన్నసూక్తి తప్పదుకదా! 'విశాలక్షః కందర్పసమరూపశ్చ' అను నీవిశేషణము లాశూర్పణఖ యుపయోగింపనేల? తనకుఁగల కామమును మాత్రమే తీర్ప నాతనిం గోరెను. తుదకు శ్రీకృష్ణావతారమున నామనోరథమునే పడయం గల్గెను.

శూర్పణఖ రావణుని సీత [illegible]

"యే యథా మాం ప్రపద్యన్తే [illegible]
మమ వర్త్మానువర్తన్తే [illegible]"

అను శ్రీకృష్ణ [illegible]
ధనుస్సు నాకర్షించుట [illegible]
చుట నాకగపడ లేదు. [illegible] ?
రుద్రుండే వారిం జంపును. శ్రీ [illegible]
అనంగా సారమేమి? శూర్పణఖ [illegible]
కార మపుడు గోచరించదు [illegible]. ఏల! [illegible]
నుండై యెపుడు [illegible]
మానుజాంగనను [illegible]
దానవులు పడిరనియు [illegible]
నుండి తెలెడిసారము.

"మద్యైవైతే నిహతాః పూర్వమేవ [illegible]"
అను భగవదుక్తి [illegible]
"మన్మైవైతే నిహతాః పూర్వమేవ" [illegible]
రూపిణా మయా ఏతే పూర్వమేవ నిహతాః" [illegible]
యర్థము. లేకున్న భగవంతుని [illegible]

"ఋషీణామభయం సత్యం [illegible]
ఏకా కథం [illegible]
స్త్రీవధం శంకమానేన [illegible]"

అని మూలము. 'మహో[illegible]' [illegible]
పణములు శూర్పణఖ [illegible]
మహోపకార మొనరించినను [illegible]
గలకారణము పైన వ్రాసినదిగా [illegible] ?

కాకవులు కొందఱు వాల్మీకి యుక్తాయుక్తపరిజ్ఞానశూన్యుం డగుటచే రహస్యార్థముల వెలిపుచ్చరాదనిరి. ఈవర్ణనము వారిగ్రుడ్డికను రామాయణమునం గనంబడలేదు కాంబోలు! బుద్ధిబలములేక యథార్థమును గ్రహింపంజాలకపోయినవా రముకదా యని మనలనే మనము దూషించుకొనవలయుం గాని మహాకవియగువాల్మీకిని నిందింపనచ్చునా? భక్తుల కభయదానము చేయుచుం దన్నులమున దుర్గమారణ్యముల సుగమములుగా నొనరించెను. స్త్రీ యెట్టిపాపముల నొనరించి నను వధింపరాదనున్యాయము నెఱింగిన మహాత్ముఁడు కాన నారాముఁడు నన్నవమానించి వదలిపెట్టెను. 'ఏకా కథంచిన్ముక్తాహమ్'=ఒక్కదాననే యెట్లో వదలివేయఁబడితిని. తక్కినస్త్రీల వధించెనని భావము కాదు. నీకొఱకుగా నేనొక్కతుకనే వదలి పెట్టఁబడి వచ్చితిననియే యామె తెల్పెనని మన మూహింప వలయును.

"అపహృత్య చ నిక్షేపం కృత్వా చ స్త్రీసుహృద్వధం." ౧౧

మను. ౧౧ అధ్యా.

"అప్రదుష్టాం స్త్రియం హత్వా శూద్రహత్యావ్రతం చరేత్." ౨౬౯

యాజ్ఞ. ప్రాయశ్చిత్త.

అను నీలోనగుస్మృతుల ననుసరించి స్త్రీవధము మహాపాపము నొసంగునదికాన విశేషించి వారు చేయుపాపములకుం బ్రాయశ్చిత్తము.

"స్త్రీబాలోన్మత్తవృద్ధానాం దరిద్రాణాం చ రోగిణాం,
శిఖావిదలరజ్వాదైః శిక్షాదత్త్వా స్వపతిర్ద మ్యః."

అను స్మృతివాక్యానుసారము దండింపవలయునని భావము. ఈభావమే రామాయణమున శూర్పణఖను రామమూర్తి దండించి యెఱింగించెనని మన మెఱుంగవలయును.

"రామస్య తు విశాలాక్షీ పూర్ణేందుసదృశాననా,
ధర్మపత్నీ ప్రియా భర్తుర్నిత్యం ప్రియహితే రతా. ౧౪
సా సుకేశీ సునాసోరుస్సురూపా చ యశస్వినీ,
దేవతేవ వనస్యాస్య రాజతే శ్రీరివాపరా. ౧౫
నైవ దేవీ న గంధర్వీ న యక్షీ న చ కిన్నరీ,
నైవం రూపా మయా నారీ దృష్టపూర్వా మహీతలే," ౧౬

అనునవి శూర్పణఖమాటలు."ధర్మపత్నీ, భర్తుః ప్రియా నిత్యం ప్రియహితే రతా" అను నీవాక్యములు రావణునకుఁ గామోద్దీపనార్థము చెప్పఁబడినవి కావు. తటాలున నాదానవినోట సీతాసందర్శనపుణ్యావిశేషమున వెలువడినవి 'నిత్యం ప్రియహితే రతా' అనునది భగవంతున కామె యనపాయిని అనునర్థమును దేటపఱచుచున్నది. 'యశస్వినీ' అనునది సీతామహత్త్వమును బోధించును. వనదేవతవలె రెండవలక్ష్మివలెఁ బ్రకాశించుచున్నది. వనదేవత యనఁగా మహారణ్యములయందు వృక్షాధిదేవతలై దేవతాస్త్రీ లుందురు. ఒంటరిగాఁ బట్టపగటివేళ నడికిరేయి యందు నెవ్వరైనఁ బోవుచున్న వార లగపడుదురు వారిం గాంచఁగనే యద్భుతంపడి యతఁడు ప్రాణముల వదలును. వారు స్త్రీలకుంగూడ దర్శనమిచ్చుట కలదు. నిర్మల తరుగుల్మములచెంతఁ గూర్చుండియుండఁగా స్త్రీపురుషులలో నెవరికే నగపడుటయుఁ గలదు. వారిం గాంచినంతనే నవ్వుచు స్మృతిదప్పి పడిపోవుదురు. ముహూర్తమాత్రమునఁ బ్రాణము లెడఁబాయఁగలవు. వనదేవతాదర్శనము హానికరమని యీ

ప్రాంతవలనఁ దెలిసినదికదా. ఉపాసకుల కత్యంతశుభములు తద్దర్శనమునఁ గలుగును. ఈవిషయము స్వానుభవమున నెఱుఁగందగియుండును. ప్రమాణము లెందే వెదకవలయును. వనదేవత లున్నవారనుట కెన్నియో ప్రమాణములు చూపవచ్చును. ఈరామాయణమున భావికథయంచవి కానఁబడును. కాన నిందు వదలుచున్నాఁడను. 'శ్రీరివాపరా' = శ్రీదేవి రూపాంతర మనఁదగియున్నది. అనఁగా శ్రీదేవియే యీలోకమున నవతరించెననికదా యామె భావము. ఆమెకన్నుల కట్టి వనిత లేలోకమున నుండరనియేకదా తోఁచియుండును. అదియే యామె పుణ్యవిశేషఫలమని మన మెఱుంగవలయును. ఇట్టి రూపముగల నారీమణి నే నిదివఱ కెన్నఁడు చూడ లేదనఁ గారణమేమి? అనేకజన్మములయందుఁ జేసియున్న పుణ్యకర్మములఫలమే యది. శూర్పణఖ కూడఁ బుణ్యకర్మముల నాచరించియుండునా యను ప్రశ్న యసంగతము. పుణ్యకర్మములకు ఫలమేకదా భగవద్దర్శనము. కానిచో నద్దానిమహత్త్వమేమి?

"మాం హి పార్థ వ్యపాశ్రిత్య యేఽపి స్యుః పాపయోనయః,
స్త్రియో వైశ్యాస్తథా శూద్రాస్తేఽపి యాంతి పరాం గతిం." ౩౨

భ. గీ. ౯ అధ్యా.

ఈగీతావాక్యమున నొక్కసంశయము పొడముచున్నది. పాపపుఁబుట్టుకగలవార లెవరో వారుకూడ నన్నాశ్రయించి పరమగతి నొందుదురు. స్త్రీలు వైశ్యులు శూద్రులుకూడ నన్నాశ్రయించిన ముక్తు లగుదురనియే శ్లోకార్థము. పాపజన్ములకు భగవదారాధనము చేయుబుద్ధి కలుగు టెట్లు? పుణ్యకర్మఫలము సద్బుద్ధి. పాపకర్మఫలము దుర్బుద్ధియు నగుం

గదా. ఏకాలమునందు నట్టిపాపజన్ములకు భగవదారాధ
నము చేయువాంఛ పొడమకయే పోవలయుఁ గదా.
అప్పుడు గీతావాక్యము వ్యర్థమేకదా కావలయును? అట్ల
గునా? సమాధాన మేలాగు? ఏప్రాణియుఁ గేవలపాపకర్మ
ములనే యాచరింపఁజాలదు. రవంతయేఁ బుణ్య మాచ
రించును. దానిఫల మల్పముకానఁ బాపకర్మఫలానుభవమున
నది తెలియదు. ఆయల్పపుణ్యకర్మముల ఫలముగాఁ బూర్వ
జన్మాధికపుణ్యకర్మనిరతిఁ గల్గు. ఇట్లు కొన్ని జన్మములకుఁ బుణ్య
కర్మనిరతియుఁ బాపకర్మవైముఖ్యము పొడసూపు. అత్తఱి
భగవదనుగ్రహపాత్రునిగాఁ జేయఁదగిననిష్కామకర్మముల
నాచరించుశ్రద్ధ యుప్పతిల్లు. దాన నిర్మలజ్ఞానము గలిగి ముక్తి
దొరకును. అనుభావమే యీభగవద్గీతావాక్యమున నిమిడి
యున్నది. ఇట్లర్థమును గ్రహించిన నేశంకలకు నవకాశము
కలుగదు. శూర్పణఖయు ననేకజన్మములనుండి పాపకర్మము
లొనరించుచున్న నేవో పుణ్యకర్మముల నాచరించియుండును.
తత్ఫలముగా భగవద్దర్శనము. భగవంతునిమూలమునఁ బాప
కర్మఫలమగు కర్ణనాసికాచ్ఛేదనరూపప్రాయశ్చిత్తము కుది
రెను. అట్లయిన నిర్మలజ్ఞానము కలుగవలదా యందురేని
భగవత్సంకల్పమగు దుష్టదానవవధరూపాధర్మనిర్మూలనము
నకుఁ దోడుపడుటకే రావణు నిట్లు ప్రోత్సహించెను. కాని
భగవంతుని వినుతించుమహాభాగ్యము కూడఁ గలదయ్యెను.
అని మన మెఱుంగవలయును. అట్టిభాగ్యవంతురాలు కను
కనే మహాపతివ్రతయు నిరుపమానలావణ్యవతియు నగుమహా
ప్రకృతి నీలోకమున నెన్నఁడు చూడలేదనియెను. అనఁగా
నారూపము శూర్పణ కశ్రుతాదృష్టచరమనియే భావము.

"యస్య సీతా భవేద్భార్యా యం చ హృష్టా పరిష్వజేత్,
అతిజీవేత్స సర్వేషు లోకేష్వపి పురందరాత్. ౧౮
సా సుశీలా వపుశ్శ్లాఘ్యా రూపేణాప్రతిమా భువి,
తవానురూపా భార్యా స్యాత్త్వం చ తస్యాస్తథా పతిః. ౧౯
తాం తు విస్తీర్ణజఘనాం పీనశ్రోణీపయోధరాం,
భార్యార్థే చ తవానేతుముద్యతాహం వరాననాం. ౨౦
విరూపితాస్మి క్రూరేణ లక్ష్మణేన మహాభుజ."

అని మూలము. పైన వ్రాసిన భావము నీమూలమున యర్థము తేటపఱుచుచున్నది. సామాన్యార్థము సుగమము. 'భార్యా'= తేజోవిశేషమునఁ బూజ్యురాలగు, 'సీతా' = మహాప్రకృతి, 'యస్య భవేత్'=ఎవనికగునో (ఎవని చెంతనుండునో) యనఁగా నేభక్తునియం దనుగ్రహించునో యని భావము. మఱియు 'హృష్టా'=సంతోషముగలదియై, పరిష్వజేత్=శరీరమునం దెల్లయెడల నావేశించునో. అనఁగాఁ దన తేజశ్శరీరము నెవనియందావేశింపఁజేయునో యని భావము. 'సః' ఆతఁడు. అనఁగా ధన్యుఁడగు నాపుణ్యపురుషుఁడని భావము. 'సర్వేష్వపి లోకేషు' సకలలోకములయందు అనఁగా స్వర్గమర్త్యపాతాళములయందని భావము. చతుర్దశభువనము లీలోకత్రయమున నంతర్భూతములే యని యార్యులమతము. 'పురందరాత్' = ఇంద్రునికంటె, 'అతిజీవేత్'=అతిశయించియుండును. అనఁగా నేపుణ్యాత్ముఁ డాపరమేశ్వరికటాక్షపాత్రుఁడగునో యతని కంటెఁ ద్రిలోకాధిపతియగు నింద్రుఁ డధముఁడని తాత్పర్యము. 'వపుశ్శ్లాఘ్యా' = శరీరముచేఁ బొగడఁదగినది. వపు వనఁగా, 'ఉప్యతే ప్రాక్కర్మభిరితి వపుః.' తాఁ జేసినకర్మము లనఁగా సృష్ట్యాదులు. వానిచేతఁ బుట్టింపఁబడునది. అనఁగా

వానికోఱకు ధరించినదని యర్థము. సృష్టిపాలనసంహారాదుల కొఱకుఁ దాల్చినదని భావము. దానిచే శ్లాఘింపఁదగినది. అనఁగా నాయాయి కార్యములను సాధించుటంజేసి మహాత్ముల మెప్పుగాంచినదని భావము. 'సుశీలా.' మంచివర్తనముకలది. అనఁగా ధర్మమార్గముననే వర్తించునది. ధర్మమార్గమునే వృద్ధి చేయఁబాటుపడునదని సారము. "భువి రూపేణ అప్రతిమా"= "సర్వంభవత్యస్యామితిభూః తస్యాంభువి." సకలమును నుత్పత్తి చేయుశరీరమునందని యర్థము. "రూపేణ" = స్వభావముచేత "అప్రతిమా"=సాటిలేనిది. "రూపం స్వభావే సౌందర్యే నామ కేపశుశబ్దయోః" అని మేదినీకోశము. "రూపమ్ స్వభావః సౌందర్యం నామకం పశుః శబ్దః గ్రంథావృత్తిః నాటకాదిః ఆకారః" అని శబ్దకల్పద్రుమము. 'సా'=అట్టి యామహాదేవి. (సీతానామముదాల్చిన మహాప్రకృతి)'తవ'=నీకు. (రావణునకు) 'భార్యా' = దీప్తిచేఁ బూజింపఁదగిన, 'అనురూపా' = తగిన రూపము కలది. 'స్యాత్' = అగును. నీ వాపరదేవిని దేజస్స్వరూపిణిగా ధ్యానింపఁదగినది. నీకుఁ దగినది. ఇప్పటి నీకర్మమునకుఁ దగినదని భావము. అనఁగా

"సుధాధారాసారైశ్చరణయుగళాంతర్విగళితైః,
ప్రపంచం సించంతీ పునరపి రసామ్నాయమహసః,
అవాప్య స్వాం భూమిం భుజగనిభమధ్యుష్టవలయం,
స్వమాత్మానం కృత్వా స్వపిషి కుళకుండే కుహరిణి." ౧౦

అను శ్రీశంకరభగవత్పాదప్రతిపాదితధ్యానయోగము ననుసరించి యధ్యింపఁదగినదని సారము. 'తస్యాః' = ఆపరదేవికి, 'త్వంచ' = నీవును, 'తథా'=అట్లే. అనఁగా ననురూపుఁడవగు 'పతిః'=పాలకుఁడవు. 'పాతీతి పతిః.' అనువ్యుత్పత్తి ననుసరించి

నీయింటనుండు నంతకాలము రక్షింపఁదగినవాఁడవు. తచ్చరణకమలయుగళ నిష్యందామృతమును ద్రాగఁదగినవాఁడవని సారము. (పా=పాలనే. పానే చ) "విస్తీర్ణజఘనాం పీనశ్రోణీ పయోధరాం వరాననాం తాం తవభార్యార్థే ఆనేతు మహాముష్యతా" అని యన్వయము. అను నీవర్ణనము కేవలస్త్రీవర్ణనము కాదు. ప్రపంచోత్పత్తినిరత యగుభగవతీరూపము.

"జంఘాయాః పంచభూతాని జగన్మాతుశ్చ జజ్ఞిరే. ౧౯
గుల్ఫేన సప్తజలధీన్పార్ష్ణినా చక్రవాళకం,
పాదాంబుజతలేనాపి రసాతలమథాసృజత్. ౨౦
పాదేన పాదగుల్ఫేన జంఘయా జానునాపి చ,
ఊరుణా చోరుమూలేన నితంబాజ్జఘనేన చ. ౪౧
మధ్యేన స్తనయుగ్మేన బాహుభ్యామంసదేశతః,
కంఠేన శిరసా చైవ యథాసంఖ్యం ససర్జ సా. ౪౨
మహాపాతాళకం లోకం తథా పాతాళమప్యథ,
... ..."

లలితోపాఖ్యానము. ౨౨ అధ్యా.

"ద్యావాపృథివ్యోరిదమంతరం హి
వ్యాప్తం త్వయైకేన దిశశ్చ సర్వాః,
దృష్ట్వాద్భుతం రూపమిదం తవోగ్రం
లోకత్రయం ప్రవ్యథితం మహాత్మన్. ౨౦
రూపం మహత్తే బహువక్త్రనేత్రం
మహాబాహో బహుబాహూరుపాదం,
బహూదరం బహుదంష్ట్రాకరాళం
దృష్ట్వా లోకాః ప్రవ్యథితాస్తథాహం."

గీత. ౧౧ అధ్యా.

"నాభ్యా ఆసీదంతరిక్షం శీర్ష్ణో ద్యౌస్సమవర్తత,
పద్భ్యాం భూమిర్దిశశ్శ్రోత్రాత్ తథాలోకాగ్ం అకల్పయన్." ౬
పురుషసూక్తము.

ఇవన్నియు నాపరమతత్త్వము సృష్టిక్రమమునే తెలుపును గదా. అట్టిమహాప్రకృతిని నీ వారాధింపఁదగినట్టు లున్నరూపవతిని దేఁబ్రయత్నించితిని. "వరాననాం"=వరములనిచ్చు ముఖముగలదని యర్థము. మధ్యమపదలోప కర్మధారయసమాసము. ఇట్టి ప్రయత్నము చేసిన నేను "క్రూరేణ లక్ష్మణేన విరూపితాస్మి" లక్ష్మణుఁడు క్రూరుఁడై రూపమునఁ గొఱంత కల్గించెను. ఇట్లు విశేషార్థము గ్రహింపవలయును. ఇట్లు భగవద్దర్శనజనితపుణ్యవిశేషమున శూర్పణఖ పలికెననుట యుక్తము కాదను వారు పామరులు. తత్త్వార్థమును గ్రహించిననే రామాయణార్థము తేటపడును.

"తాం తు దృష్ట్వాథ వైదేహీం పూర్ణచంద్రనిభాననాం. ౨౧
మన్మథస్య శరాణాం వై త్వం విధేయో భవిష్యసి,
యది తస్యామభిప్రాయో భార్యార్థే తవ జాయతే. ౨౨
శీఘ్రముద్ధ్రియతాం పాదో జయార్థమిహ దక్షిణః,"

అని మూలము. "తాం యదృచ్ఛయా రూప మాపన్నాం పూర్ణచంద్రనిభాననాం, వైదేహీం తు దృష్ట్వా" అని అన్వయము. తచ్ఛబ్ద మిటఁ బ్రసిద్ధార్థబోధకము. పున్నమచంద్రతుల్య వక్త్రముగల యాపరదేవిని గాంచి 'మన్మథస్య శరాణాంవై' = మన్మథబాణములకు, 'త్వం' = నీవు 'విధేయో భవిష్యసి'=లోఁబడఁగలవు.

"అరవిందమశోకం చ చూతం చ నవమల్లికా,
నీలోత్పలం చ పంచైతే పంచబాణస్య సాయకాః."

అను నీపుష్పములను లోఁబడఁగలననుటం జేసి వాసంతకాలిక పూజానిరతుఁడ నగుదునని భావము. వాసంతోత్సవము దేవీ ప్రీతికరమనుట సుప్రసిద్ధము. ఆమహాదేవిని నిర్మలప్రసూనముల నారాధింపఁగలనని సారము. మన్మథుఁడు శివుని కంటిమంట భస్మమయ్యెను. అతనికి బ్రహ్మశాపము కలదు.

"తమాహం కమలాసంభూతో దివ్యధామా పితామహః,
అహో దురాత్మన్ మదాంధ మహాన్యాయప్రవర్తినం. ౯౦
కృతవానసి దుష్కర్మ దుర్హితోద్భవమోహితం,
తస్మాద్విష్యసి సంక్రుద్ధనీలకంఠలలాటజైః. ౯౧
జ్వాలాజాలైర్దగ్ధదేహో భస్మసాత్ప్రభను స్మర,
అథ భీతేన కామేన రత్యా చ భయలోలయా. ౯౨
శాపాంతం పద్మభూః పృష్ట ఇదమాహ మదాంగజం.

... ...

ఉద్భూయ సా మహాదేవీ లలితా పరమేశ్వరీ,
కామేశ్వరాంకనిలయా త్వాం స్మరోత్పాదయిష్యతి." ౯౬

బ్రహ్మాండ. ౧౯ అధ్యా.

లలితాంబాకరుణచేఁ బునరుజ్జీవితుఁడగు మన్మథుఁడు భగవతీభక్తుఁ డయ్యెను. తత్ప్రియసూనము లనఁబడు పంచప్రసూనములు కమలాదులు భగవతీప్రీతికరములని యెఱుంగవలయును రావణా! నీ వాసీతాదేవిని దర్శించినంతనే భక్తుఁడవై దివ్యకుసుమముల నారాధింపఁగలవని శ్లోకగతతత్త్వము. "తస్యాం భార్యార్థే అభిప్రాయస్తవ యది జాయతే, శీఘ్రం పాద ఉద్ధ్రియతామ్" ఆదేవి నారాధించుకోరిక నీకుం గలదేని, ఆలసింపక ప్రయాణముచేయఁ గుడిపాదమును ముందుగఁ బెట్టుము. ఎందులకు? 'జయార్థమ్' = స్వకార్యసిద్ధికొఱకు.

స్వకార్యసిద్ధియేది ? శీఘ్రకాలమున సీతుచ్ఛదేహవిముక్తి కావలయుననునదియే. ఇన్నివిషయములు తెలిసి శూర్పణఖ తెలిపెనా యందురేని శ్రీరామరూప పరమేశ్వరసందర్శన జనిత పుణ్యవిశేష మామె నట్లు పలికించెననియు రావణుని వాంఛయు నదియే యనియుఁ గావుననే అకంపనుఁడు చెప్పి నపుడు ప్రయత్నించి వెనుకకు నిస్పృహుఁడై పోయినరావణుఁ డీసంబోధనమున మరలనిప్పూన్కి కలవాఁడయ్యెననియు మన మూహింపవలయును.

"నిశమ్య రామేణ శరైరజిహ్మగై
ర్హతాన్ జనస్థానగతాన్నిశాచరాన్,
ఖరం చ బుద్ధ్వా నిహతం చ దూషణం
త్వ మత్ర కృత్యం ప్రతిపత్తుమర్హసి." ౨౭

అను నీమూలము పైనవ్రాసినభావమును దృఢపఱుచుచున్నది. ఎట్లనఁగా: ఘోరబాణములు వైచి జనస్థానగతదనుజేంద్రుల నెల్లర శ్రీరాముఁడు వధించినవార్త విని, ఖరదూషణులు దుర్జయులయ్యు రాముని బాణములతాఁకున మృతినొందు టెఱింగి, యిప్పుడు చేయఁదగినదేది యని యోజింపఁదగు దువు. అని శూర్పణఖ తెలిపెను. రావణా! ఖరాదిదానవ వర్యులు మడిసిరి. వారిసాయమేకదా నీకు హెచ్చుగానుం డెను. వారు మరణించిరి. ఇఁక నారామునకుఁ బ్రతికార మేమి చేయఁదగునో యోజించుకొమ్ము. నీగతియేమి యనియు నాలో చించుకొనుము అనఁగా భావమేమి ? మునుల కభయమిచ్చి రన్నవార్తఁ దెలిపితినిగదా. దానియుద్దేశమేమి ? దానవ సంహార మొనరింతుననియే కదా. కావునఁ జక్కఁగా నెన్ని పనికిఁ బూనుమని సోదరి ప్రోత్సహించెను. ఈయుపదేశముం

బట్టిచూడఁగా నక్కఱకు రక్కసినోట రావణునికర్మమే నిలిచి యట్లు భాషింపఁజేసెనని సంభావించుటకంటె వేఱుగా నాలోచింపఁదగిన దేమున్నది? ఇప్పట్టున నధ్యాత్మరామాయణమునఁ గలవిశేషముల నరయుదము.

"యది రామో మనః కుర్యాత్త్రైలోక్యం నిమిషార్ధతః,
భస్మీకుర్యాన్న సందేహ ఇతి భాతి మమ ప్రభో.
యది సా తవ భార్యా స్యాత్సఫలం తవ జీవితం,
అతో యతస్వ రాజేంద్ర యథా తే వల్లభా భవేత్.
సీతా రాజీవపత్రాక్షీ సర్వలోకైకసుందరీ,
సాక్షాద్రామస్య పురతస్థ్సాతుం త్వం న క్షమః ప్రభో.
మాయయా మోహయిత్వా తు ప్రాప్స్యసే తాం రఘూత్తమం,
శ్రుత్వా తత్సూక్తవాక్యైశ్చ దానమానాదిభిస్తథా.
ఆశ్వాస్య భగినీం రాజా ప్రవివేశ స్వకం గృహం,
తత్ర చింతాపరో భూత్వా నిద్రాం రాత్రౌ న లబ్ధవాన్.
ఏకేన రామేణ కథం మనుష్యమాత్రేణ నష్టస్సబలః ఖరోఽద్య మే,
భ్రాతా కథం మే బలవీర్యదర్పయుతో వినష్టో బత రాఘవేణ.
యద్వా స రామో మనుజః పరేశో
మాం హంతుకామస్సబలం బలౌఘైః,
సంప్రార్థితోఽయం ద్రుహిణేన పూర్వం
మనుష్యరూపోఽద్య రఘోః కులేఽభూత్.
వధ్యో యది స్యాం పరమాత్మనాహం
వైకుంఠరాజ్యం పరిపాలయేఽహం,
నో చేదిదం రాక్షసరాజ్యమేవ
భోక్ష్యే చిరం రామమతో వ్రజామి.

ఇత్థం విచింత్యాఖిలరాక్షసేంద్రో
రామం విదిత్వా పరమేశ్వరం హరిం,
విరోధబుద్ధ్యైవ హరిం ప్రయామి
ద్రుతం న భక్త్యా భగవాన్ ప్రసీదేత్." ౬౧
అరణ్యకాం. ౫ సర్గము.

ఈ వాక్యములన్నియు వాల్మీకి గూఢముగాఁ జెప్పినయర్థము నే స్పష్టముగాఁ దెలుపుచున్నవి. పూర్వకర్మము ననుసరించి విరోధబుద్ధిగలవాఁ డయ్యెను. భక్తిచే భగవంతుఁడు శీఘ్రమునఁ బ్రసన్నుఁడు కాఁడని యిందుఁ గలదు.

"భక్త్యా త్వనన్యయా శక్య అహమేవంవిధోఽర్జున,
జ్ఞాతుం ద్రష్టుం చ తత్త్వేన ప్రవేష్టుం చ పరంతప. ౫౪
మత్కర్మకృన్మత్పరమో మద్భక్తస్సంగవర్జితః,
నిర్వైరస్సర్వభూతేషు యస్స మామేతి పాండవ." ౫౫
గీత. ౧౧ అధ్యా.

అని గీతావాక్యములు కనంబడుచున్నవి. ఇందేది ప్రమాణమగునాశయము? అనఁగా నధ్యాత్మరామాయణమునఁ దెల్పఁబడుభావము సామాన్యము. గీతాశయము విశేషము. రావణునికోరిక యల్పము. గీతాశాస్త్రమునఁగల భక్తిమార్గము ముక్తిప్రదము. రావణుఁడు ముక్తిని గోరువాఁడు కాఁడు. రాక్షసదేహవిముక్తి నభిలషించువాఁడు. కావున నీరెండును విరుద్ధములుకావని మన మెఱుంగవలయును. మార్గములు భిన్నములుగా నున్నను లక్ష్య మొక్కటియే యగునని మనము నిశ్చయించుకొనవలయు. అట్టినిశ్చయజ్ఞానమున భేదభావము నశించును. దాన మతధర్మములతత్త్వ మొక్కటియే యని తేలును. మఱియు దేవతాదూషణము నశించును. ఇంత

కన్నఁ గావలసినదేమి? భేదభావములేకదా భగవత్కారుణా
లాభ ప్రతిబంధకములు. ఎన్ని వేషములు వేసినను, ఎన్ని ఛాయా
పటములు తీయించుకొన్నను, యోగులమని దాసులమని
జ్ఞానులమని యెన్నియుపన్యాసము లిచ్చుచున్నను సమదర్శి
త్వము లేదేని నిరర్థకములే యివియన్నియు ననుట స్పష్టము.

"జటిలో ముండీ లుంఛితకేశః కాషాయాంబరబహుకృతవేషః,
పశ్యన్నపి చ న పశ్యతి మూఢో హ్యుదరనిమిత్తో బహుకృతవేషః. ౨
అంగం గళితం పలితం ముండం దశనవిహీనం జాతం తుండం,
వృద్ధో యాతి గృహీత్వా దండం తదపి న ముంచత్యాశాపిండం. ౩
కురుతే గంగాసాగరగమనం వ్రతపరిపాలనమథవా దానం,
జ్ఞానవిహీనస్సర్వమతేన ముక్తిం న భజతి జన్మశతేన." ౪

అను నీసూక్తులంబఠించి వేషధారులు కపటయోగులు కల్పిత
భక్తులు ధనాశాపరవశులు తమదుష్ప్రథమును విడనాడి పెద్దలం
గాంచి సదభ్యాసముల నలవఱచికొని భగవత్కరుణకుం
బాత్రు లగుదురుగాక. కపటనాటకసూత్రధారులు గాక
యుందురుగాక.

భగవంతు నారాధించుమార్గము లనేకములు. అందు
భగవచ్చరిత్రమును బఠించుటయు నొకమార్గమే. కాని కేవల
పారాయణము మంచిదిగాదు. దానియం దిమిడియుండు విశే
షార్థమూలమునఁ దత్త్వమును గ్రహించుటయే ప్రధానము.
ఎన్నిసారులు పారాయణము చేసిన నందలిసారము తెలియ
దేని బిచ్చగాండ్రపాటవలె నుండును. ఫలము తావన్మాత్రమే.
"యో౽ర్థవిత్సకలం భద్రమశ్నుతే" అని శ్రుతి చాటు
చున్నది. అధీతిబోధాచరణప్రచారణము లుండినఁగాని ఫలము
కలుగదు. భగవచ్చరిత్రమును బఠించి దానియర్థము నెఱింగి

తదనుసారముగఁ దాఁ బ్రవర్తించి యితరుల కావిధమును దెలిపి వారు ప్రవర్తించునట్లు చేయవలయును. తానాచరింపక వేషధారియై యితరులకుఁ దెలుపుచుఁ దానాచరించినట్లు నటించుచు నుండువాఁడు వంచకుఁ డనంబడు. అట్టివారికి భగవత్కృప గగనకుసుమమే యనవలయు. అట్టివారి కపటోక్తుల నాలకించి చెడక సాధువుల నాశ్రయించి భగవంతు నారాధించు నుత్తమమార్గము నెఱింగి తరింపవలయును. మతభేదములను బరమేశ్వరుఁడు పాటింపఁడు. మతదూషకుల నాదరింపఁడు. దేవతాదూషకులకుం బొడసూపఁడు. వేషములకు లొంగఁడు. కపటనాటకసూత్రధారులఁ బ్రేమింపఁడు. సమదృష్టిగలవారినే యాదరించును. నిష్కపటులఁ బ్రేమించును. సద్భక్తిగలవారలచెంతనే యుండును. అట్టిభగవంతు నాశ్రయించి కృతార్థులము గావలయును. దేవు నాశ్రయించుటకు సాధనము లక్కఱలేదు. భక్తిసాధన మొక్కఁడు చాలును. అదియు నిష్కపటముగ నుండవలయును. శ్రద్ధయు దానికిఁ దోడుపడవలయును. అవి రెండును గుదిరినచో ఫలాభిసంధిరహిత సత్కర్మానుష్ఠాన తత్పరుండగును. దానఁ జక్కని జ్ఞానము తనంతన యలవడును. అయ్యది ముక్తిని గలిగించును. కావున మనమందఱము సీతారామచంద్రులను బ్రకృతిపురుషులని నమ్మి వారిచరిత్రములఁ దెలిసికొనుచు భవ్యతమమార్గమున వారల నారాధించుచునుండుటయే యత్యుత్తమమార్గము. అనపాయమగు నీమార్గమున వర్తించి శ్రీసీతారాములకరుణ కెల్లరు పాత్రులుగావలయును.

జగతి విశదమంత్రం జానకీప్రాణమంత్రం
విబుధవినుతమంత్రం విశ్వవిఖ్యాతమంత్రం,

దశరథసుతమంత్రం దైత్యసంహారమంత్రం
రఘుపతినిజమంత్రం రామరామేతి మంత్రం.

బ్రహ్మామృతానందఫలప్రదాయినం
వేదాంతవిజ్ఞానసుగంధపుష్పితం,
సీతాశుభాంగాంచితబాహుశాఖినం
శ్రీరామకల్పద్రుమమాశ్రయామః.

కనకనికషభాసా సీతయాలింగితాంగో
నవకువలయదామశ్యామవర్ణాభిరామః,
అభినవయుతవిద్యున్నందితో మేఘఖండ
శ్శమయతు మమ తాపం సర్వదా రామచంద్రః.

అలం శాస్త్రాభ్యాసై రలమసకృదామ్నాయపఠనై
రలం తీర్థస్నానై రలమఖిలయాగవ్రతజపైః,
అలం యోగాభ్యాసై రలమపి మహాపాతకభియా
యదస్మాకం రామస్మరణమహిమా సోఽ విజయతే.

సీతామనోమానసరాజహంస సంసారసంతాపహరక్షమావన్,
శ్రీరామదైత్యాంతకశాంతరూప శ్రీతారకబ్రహ్మ నమోనమస్తే.

శరణాగతరక్షణరూపధర్మ నిర్వాహణమను

నాలవ ప్రకరణము

సంపూర్ణము.

శ్రీ. శ్రీ. శ్రీ.

చెన్నపురి: వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్‌వారి
'వావిళ్ల' ప్రెస్సున ముద్రితము.—1934.